# పారిశ్రామిక అర్థశాస్త్రం

## ఎం.ఏ., ఎకనామిక్స్, రెండవ సంవత్సరము, పేపరు - 5, (OPTIONAL - A)

## PART - I


రచయితలు

ప్రొఫెసర్ కె. శివప్రసాద్, M.A., Ph.D.,
డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్
స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్
ఆంధ్రా యూనివర్శిటి, విశాఖపట్నం

డా॥ కె. పరమేశ్వరరావు M.A., Ph.D.,
అసోసియేట్ ప్రొఫెసర్
స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్
ఆంధ్రా యూనివర్శిటి, విశాఖపట్నం

ప్రొఫెసర్ పి. క్రిష్ణబాబు M.A., Ph.D.,
డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్
డా॥ బి.ఆర్. అంబేద్కర్ ఏ.యు పి.జి. సెంటర్
ఎచ్చెర్ల, శ్రీకాకుళం

డా॥ ఎస్. సూర్యనారాయణ, M.A., Ph.D.,
హెడ్ & అసోసియేట్ ప్రొఫెసర్
డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్
ఎం.ఆర్. పి.జి. సెంటర్, విజయనగరం

డా॥ ఎం. ప్రసాదరావు, M.A., B.L., D.A.S., Ph.D.,
అసోసియేట్ ప్రొఫెసర్
డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్
ఆంధ్రా యూనివర్శిటి, విశాఖపట్నం

సంపాదకులు

డా॥ ఎం. కోటేశ్వరరావు LL.B., M.A., M.A., M.A., Ph.D.,
అసోసియేట్ ప్రొఫెసర్
డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ & అప్లైడ్ ఎకనామిక్స్
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

Director
**Prof. P. VARA PRASADA MURTHY**
M.A. Sahitya Acharya, Visaradha (Hindi), Vidhya Varadhi (Ph.D)
**PROFESSOR IN SANSKRIT**
**Head, Department of Telugu & Oriental Languages**



సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
నాగార్జుననగర్ - 522 510

**Industrial Economics**

**Edition : 2019**

**No. of Copies : 200**

This book is exclusively prepared for the use of students o Centre for Distance Education, Acharya Nagarjuna University and this book is meant for limited circulation only.

**Published by :**

**Prof. P. Vara Prasada Murthy,**
*Director*
Centre for Distance Education,
Acharya Nagarjuna University

*Printed at :*

**M/s. Romith Technologies**
**Guntur.**

# FOREWORD

Acharya Nagarjuna University, since its establishment in 1976, has been moving ahead in the path of academic excellence, offering a variety of courses and research contributions. The University achieved recognition as one of the eminent universities in the country by gaining A grade from the NAAC 2016. At present Acharya Nagarjuna University is offering educational opportunities at the UG, PG levels to students of 447 affiliated colleges spread over the two districts of Guntur and Prakasam.

The University had started the Centre for Distance Education in 2003-04 with the aim to bring Higher education within the reach of all. The Centre has been extending services to those who cannot join in colleges, cannot afford the exorbitant fees as regular students, and to housewives desirous of pursuing higher studies to study B.A., B.Com, and B.Sc., Courses at the Degree level and M.A., M.Com., M.Sc, M.B.A. and LL.M. courses at the PG level.

For better understanding by students, self-instruction materials have been prepared by eminent and experienced teachers. The lessons have been prepared with care and expertise. However constructive ideas and scholarly suggestions are welcome from students and teachers. Such ideas will be incorporated for the greater efficacy of the distance mode of education. For clarification of doubts and feedback, Weekly classes and contact classes are arranged at UG and PG levels respectively.

I wish the students who pursue higher education through Centre for Distance Education will not only be personally benefited by improving their qualifications but also strive for nation's growth by being a member in Knowledge society. I hope that in the years to come, the Centre for Distance Education will grow in strength by introducing new courses, catering to the needs of people. I congratulate all the Directors, Academic coordinators, Editors, Lesson - Writers, and Academic Counsellors and Non-teaching staff of the Centre who have been extending their services in these endeavours.

**Prof. KOONA RAMJI**
Vice-Chancellor I/C
Acharya Nagarjuna University

## SYLLABUS

M.A , Economics : Centre for Distance Education

## Paper - V : INDUSTRIAL ECONOMICS

1. Factors determining the size of Firm and Industry.
2. Theories of location - Factors influencing location of Industries Control and regulation of location of Indian Industries Balanced regional Development of Industries.
3. Control of Industry, Industrial combinations - Control and regulating monopoly in Indian Industries - Indian Industrial policy Government control over private sector.
4. Industrial Finance - problems in raising short term and long term capital - Role of Government in Industrial finance - Recent developments in Indian industrial Finance.
5. Industrial Policy - Indian Industrial policy since independence proprieties - licencesi industrialisation and five year plans - Industrialisation and five year plans - Industrialisation and import substitution.
6. Need for public enterprises in under - developed economics - public enterprises in India - Evaluation - Performance.

## READING LIST :


1. Robinson E.A.G. structure of competitive Industry
2. Beacham, A. Economics of Industrial organization
3. Sharma T.R. Location of Industries in India
4. Balakrishna R. Regional Planning in India
5. Robinson, E.A.G. Monopoli
6. Govt. of India, Report of the Monopoly Enquiry Committees 1966.
7. Basu, S.K. Industrial Finance in India.

M.A. (Final) Degree Examination,

**Economics**

# Paper - V (a) - INDUSTRIAL ECONOMICS

Time : Three hours

Maximum : 100 marks

**SECTION - A** (4 x 5 = 20 marks)

***Answer any FOUR questions. Give only short answers not exceeding 8 sentences***
***All questions carry equal marks.***

1. Significance of optimum firm in industrial economics.
   పారిశ్రామిక అర్థశాస్త్రములో అభిలషణీయ సంస్థ యొక్క ప్రాముఖ్యత.
2. Main features of Industrial policy of 1977.
   1977 పారిశ్రామిక విధానములోని ప్రధాన లక్షణాలు
3. Types of Industrial combinations
   పారిశ్రామిక సమ్మేళనములోని రకాలు.
4. Objectives of MRTP Act, 1969.
   1969 MRTP చట్టము యొక్క లక్ష్యాలు
5. Objectives of balanced regional development of industries.
   సంతులిత ప్రాంతీయ పరిశ్రమల అభివృద్ధి యొక్క లక్ష్యాలు
6. Functions of IDBI.
   భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు యొక్క విధులు.
7. Need for public enterprises in underdeveloped economics.
   వర్ధమాన దేశాలలో ప్రభుత్వ సంస్థల యొక్క ఆవశ్యకత.
8. Problems faced by the industries in raising short-term capital.
   స్వల్పకాలిక మూలధనమును సమకూర్చుకొనుటలో పరిశ్రమలు ఎదుర్కొనే సమస్యలు.

**SECTION - B** (5 x 7 = 35)

***Answer any FIVE questions. Answer should not exceed 12 sentences.***
***All questions carry equal marks.***

9. State the essence of Weber's theory of Industrial location.
   వెబర్ ప్రతిపాదించిన పారిశ్రామిక స్థల నిర్ణయ సిద్ధాంతము యొక్క సారాంశాన్ని తెలుపుము.
10. What are the factors influencing the location of industries?
    పరిశ్రమల స్థల నిర్ణయమును ప్రభావితం చేసే అంశాలేవి?
11. What are the causes for the growth of monopolies in India?
    భారతదేశంలో గుత్తాధిపత్యాల పెరుగుదలకు గల కారణాలేవి?

12. What are the problems faced by the industries in raising long-term capital?
దీర్ఘకాలిక మూలధనమును సమకూర్చుకొనుటలో పరిశ్రమలు ఎదుర్కొనే సమస్యలేవి?

13. Explain the role of Government in providing industrial finance in India.
భారతదేశంలో పారిశ్రామిక విత్తమును సమకూర్చుటలో ప్రభుత్వము యొక్క పాత్రను వివరించుము.

14. Analyse the relationship between industrialisation and import substitution in India.
భారతదేశములో పారిశ్రామికీకరణకు మరియు దిగుమతి ప్రత్యామ్నాయమునకు మధ్యగల సంబంధమును విశ్లేషించుము.

15. State how far industrial combinations are responsible for concentration of economic power in India.
భారతదేశంలో పారిశ్రామిక సమ్మేళనములు ఆర్థిక శక్తి కేంద్రీకరణకు ఎంతవరకు దోహదము చేయుచున్నదో తెలుపుము.

16. What are the problems faced by the public enterprises in India?
భారతదేశంలో ప్రభుత్వ సంస్థలు ఎదుర్కొనే సమస్యలేవి?

17. What are the main features of the Industrial Policy of 1980?
1980 పారిశ్రామిక విధాన తీర్మానము యొక్క ముఖ్య లక్షణాలేవి?

18. Comment on the performance of Public sector enterprises in India.
భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థల పనితీరుపై వ్యాఖ్యానించుము.

## SECTION - C (3 x 15 = 45)

***Answer any Essay type questions. THREE of the following***

***All questions carry equal marks.***

19. Explain the factors determining the size of industry.
పరిశ్రమ యొక్క పరిమాణమును నిర్ణయం చేయు అంశాలను వివరించుము.

20. Examine the policy of regulating industrial location by the Government of India.
పారిశ్రామిక స్థల నిర్ణయంను క్రమబద్ధం చేయుటకు భారతదేశ ప్రభుత్వము అనుసరించు విధానమును పరిశీలింపుము.

21. Discuss the measures taken to control the growth of monopoly in industries in India.
భారతదేశ పరిశ్రమలలో గల గుత్తాధిపత్యము యొక్క వృద్ధిని నియంత్రించుటకు తీసుకొన్న చర్యలను చర్చించుము.

22. Critically examine the recent developments in Indian Industrial Finance.
పారిశ్రామిక విత్తములో ఇటీవల వచ్చిన అభివృద్ధిని విమర్శనాత్మకంగా పరిశీలించుము.

23. Evaluate the main features of the New Industrial Policy, 1991.
1991 నూతన పారిశ్రామిక విధానము యొక్క ప్రధాన లక్షణాలను మదింపు చేయుము.

24. Explain the growth of public enterprises in India.
భారతదేశములో ప్రభుత్వ సంస్థల వృద్ధిని వివరించుము.

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | సంస్థ మరియు పరిశ్రమ పరిమాణాన్ని నిర్ణయించే కారకాలు | 1.1 - 1.8 |
| 2. | స్థల నిర్ణయ సిద్ధాంతాలు | 2.1 - 2.9 |
| 3. | పరిశ్రమల స్థల నిర్ణయాన్ని ప్రభావితంచేసే కారకాలు మరియు ఇండియాలో పరిశ్రమల స్థల నిర్ణయ క్రమబద్ధీకరణ మరియు నియంత్రణలు | 3.1 - 3.13 |
| 4. | సమతల ప్రాంతీయ పారిశ్రామికాభివృద్ధి | 4.1 - 4.6 |
| 5. | పారిశ్రామిక సముదాయాలు | 5.1 - 5.7 |
| 6. | పారిశ్రామిక విధానం - ఆర్థికశక్తి కేంద్రీకరణ | 6.1 - 6.12 |
| 7. | పారిశ్రామిక విధానము- ప్రయివేటు పరిశ్రమలపై ప్రభుత్వ క్రమబద్ధీకరణ | 7.1 - 7.17 |
| 8. | పారిశ్రామిక విత్తం | 8.1 - 8.8 |
| 9. | పారిశ్రామిక విత్తం - ప్రభుత్వ పాత్ర | 9.1 - 9.35 |
| 10. | భారత పారిశ్రామిక విత్తాలలో నూతన అభివృద్ధిపోకడలు | 10.1 - 10.17 |
| 11. | స్వతంత్ర్యానంతరం భారతదేశ పారిశ్రామిక విధానం | 11.1 - 11.17 |
| 12. | భారతదేశ పారిశ్రామిక విధానం - పరిశ్రమలైసెన్సింగ్‌లో గల భావనలు | 12.1 - 12.12 |
| 13. | పంచవర్ష ప్రణాళికల కాలంలో పారిశ్రామిక ప్రగతి | 13.1 - 13.27 |
| 14. | పారిశ్రామికీకరణ - దిగుమతి ప్రతి స్థాపనం | 14.1 - 14.11 |
| 15. | ప్రభుత్వరంగ సంస్థల ఆవశ్యకత | 15.1 - 15.8 |
| 16. | భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థల పనితీరు | 16.1 - 16.11 |

పాఠం - 1

# సంస్థ మరియు పరిశ్రమ పరిమాణాన్ని నిర్ణయించే కారకాలు

## 1.0 లక్ష్యం :

పారిశ్రామిక సంస్థ యొక్క సామర్థ్యం నిర్ణయించే అంశాలలో పరిమాణం (Size) అత్యంత కీలకమైనది. అందువలన సంస్థ యొక్క సముచిత పరిమాణం ఎలా వుండాలన్నదీ తెలుసుకోవటమే ఈ పాఠ్యాంశం యొక్క ముఖ్యోద్దేశం

## విషయ సూచిక :


1.1 ఉపోద్ఘాతం

1.2 స్వరూప స్వభావం

1.3 అర్థం

1.4 ప్రాముఖ్యత

1.4.1. నిర్వచనం

1.4.2. సారాంశము

1.4.3. ముఖ్య పదాలు

1.4.4. నమూనా ప్రశ్నలు

1.4.5. చదువవలసిన గ్రంథాలు


## 1.1 ఉపోద్ఘాతం

ఒక వస్తువు ఉత్పత్తికి అవసరమైన ఉత్పత్తి కారకాలన్నింటినీ సమీకరించి సమన్వయంతో ఉత్పత్తి కార్యక్రమాలను చేపట్టే సంస్థ యొక్క పరిమాణం ఎలా వుంటే బాగుంటుందనే అంశం, ఆర్థిక శాస్త్రవేత్తలలో చర్చనీయాంశమయ్యింది. ప్రతీ పారిశ్రామిక సంస్థ, తన లాభాలను వీలైనంత ఎక్కువగా పెంచుకోవాలనే ప్రయత్నిస్తుంది. అయితే లాభాపేక్షతో సంస్థ యొక్క పరిమాణం విపరీతంగా పెంచిన యెడల నష్టాలు సంభవించవచ్చును. ఈ సందర్భంలో ఆల్‌ఫ్రెడ్ మార్షల్ (Alfred Marshall) "ప్రాతినిత్యము గల సంస్థ" (Representative Firm) అనే భావన సూచించెను. కానీ ఇది నిశ్చలముగానూ, అవ్యవహారికముగానూ, ఆచరణయోగ్యముగానూ లేకపోవడం వలన చాలా విమర్శలకు గురి అయ్యింది. కానీ ఇ.ఎ.డి రాబిన్ సన్ ప్రతిపాదించిన "అభిలషణీయ సంస్థ" (Optimum Firm) ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది.

## 1.2 స్వరూప స్వభావము (Nature and Scope) :

ఒక సంస్థ యొక్క పరిమాణం ఎంత వరకూ పెరిగితే మంచిది ? ఈ సముచితమైన పరిమాణాన్ని నిర్ణయించే అంశాలు ఏమిటి ? అన్న దానిని కూలంకషంగా అన్వేషించి తగిన మార్గాలను సూచించడం ద్వారా అభిలషణీయ సంస్థ పరిమాణాన్ని నిర్ణయించవలెను.

## 1.3 అర్థం (Meaning) :

అభిలషణీయ సంస్థను నిర్ణయించే శక్తులను అవగాహన చేసుకొని, అర్థవంతమైన పరిమాణాన్ని రూపొందించడమని అర్థం.

## 1.4. ప్రాముఖ్యత :

ఆధునిక కాలంలో పారిశ్రామిక సంస్థలు ఎక్కువగా పెరగటం వలన, సంస్థ పరిమాణం పై అవగాహన లేక సంస్థలు నష్టాలకు గురి అవుతున్నాయి. ఒక సంస్థ యొక్క పరిమాణ నిర్ణయం ఆ సంస్థ యొక్క సామర్థ్యాన్ని ఎంతగానో ప్రభావితం చేస్తుంది. అందువలన పారిశ్రామిక సంస్థలలో "అభిలషణీయ సంస్థ" అనే భావన ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది.

1.4.1. నిర్వచనం (Definition) : అభిలషణీయ సంస్థ గురించి ప్రొఫెసరు ఇ.ఎ.జి. రాబిన్ సన్ ఇచ్చిన నిర్వచనం చాలా ప్రాముఖ్యమైనది. దీర్ఘకాల వ్యవధి (Long - Term) లో భరించవలసిన ఖర్చులన్నింటినీ గణనలోనికి తీసుకున్నా, వర్తమాన సాంకేతిక, నిర్వాహక సామర్థ్యం పరిస్థితులలో (Existing Conditions of Technique and Organising Ability) సగటు ఉత్పత్తి వ్యయము కనిష్ట స్థాయిలో వుండే తరహాలో కొనసాగుతూ వుండే సంస్థనే అభిలషణీయ సంస్థని ప్రొఫెసరు రాబిన్ సన్ నిర్వచించెను. ఆ పరిమాణమే అభిలషణీయ పరిమాణం. ఈ పరిమాణము కంటే పెరుగుట కానీ, లేదా ఈ పరిమాణము మేరకు పెరగక పోవటం కానీ అనుచితము. సంపూర్ణ పోటీ పరిస్థితులుంటాయన్న దృష్టిలో ఈ అభిలషణీయ సంస్థ భావనను రూపొందించడం జరిగింది.

అభిలషణీయమనేది సంస్థ యొక్క మొత్తం పరిమాణానికే గాక, దానికి సంబంధించిన వివిధ రకాల విభాగాలకు కూడా విడివిడిగా వర్తిస్తుంది. ఒక అభిలషణీయ సంస్థ యొక్క ఉత్పత్తినంతయూ మార్కెట్టు ఇముడ్చుకోగలదన్న ప్రమేయం (Assumption) ఆధారంగా, ప్రొఫెసరు ఇ.ఎ.జి. రాబిన్‌సన్ ఒక వ్యాపార విభాగం యొక్క అత్యుత్తమ పరిమాణాన్ని, అంటే అభిలషణీయ పరిమాణాన్ని నిర్ణయించే శక్తులను ఐదు రకాలుగా వర్గీకరించెను. అవి 1) సాంకేతిక శక్తులు (Technical Forces), 2) నిర్వాహణా శక్తులు (Managerial Forces), 3) విత్త శక్తులు (Financial Forces), 4) క్రయ విక్రయ శక్తుల ప్రభావాలు (Influences of Marketing Forces), 5) నష్ట భయం మరియు మార్కెట్టులో అస్థిరత్వాన్ని కలిగించే శక్తులు (Forces of Risk and Fluctuations).

ప్రొఫెసరు ఇ.ఎ.జి. రాబిన్‌సన్ అభిప్రాయంలో సాంకేతిక శక్తులు సాంకేతికంగా అభిషణీయమైన విభాగాన్ని (Optimum Technical Unit) సమకూరుస్తాయని, నిర్వాహణ శక్తులు అభిలషణీయ నిర్వాహణా విభాగాన్ని (Optimum Managerial Unit) కల్పిస్తాయని, విత్త శక్తులు అభిలషణీయ విత్త విభాగాన్ని (Optimum Financial Unit) రూపొందిస్తాయని, క్రయ విక్రయ శక్తుల ప్రభావాలు అభిలషణీయ విక్రయ విభాగాన్ని (Optimum Sales Unit) సృష్టిస్తాయని పేర్కొన్నాడు. నష్టభయం, మార్కెట్టులో అస్థిరత్వాన్ని కలిగించే శక్తులు పారిశ్రామిక ఒడిదుడుకులను (Industrial Vicissitudes) తట్టుకుని మనగలిగే అత్యంత శక్తివంతమైన (Greatest Power of Survival) అభిలషణీయ విభాగాన్ని కల్పిస్తాయి.

ఈ ఐదు శక్తుల తీరు వేరు వేరుగా వున్నా, అవి అన్నీ కూడా సుమారుగా ఒకే రకమైన అభిలషణీయతా పరిమాణాన్ని సూచించవచ్చును. కానీ ఎల్లప్పుడూ ఈ శక్తుల ప్రవర్తన ఒకే రకమైన సమౌచిత్యాన్ని సూచిస్తాయని చెప్పలేము. అంటే ఈ శక్తులు సూచించే అభిలషణీయతలో విభేదాలు రావచ్చును.

ఈ సమస్యల కారణంగా ఈ శక్తుల యొక్క వివిధ అభిలషణీయతా స్వరూపమూ, వాటి సమన్వయమునూ ఇ.ఎ.జి. రాబిన్ సన్ ఈ క్రింది విధంగా విశదీకరించెను.

**1) సాంకేతిక శక్తులు :** సంస్థ పరిమాణాన్ని పెంచుటలో సాంకేతిక శక్తులు దోహదపడతాయి. ప్రత్యేకీకరణ (Specialisation) మరియు శ్రమ విభజన (Division of Labour) ద్వారా వచ్చే ఎన్నో ఆదాలను, ప్రయోజనాలనూ పొందుటకు సంస్థ యొక్క పెరుగుతున్న పరిమాణం అవకాశం కల్పిస్తుంది. ఒక వస్తువు యొక్క ఉత్పత్తి ప్రక్రియను వివిధ విభాగాలుగా విభజించి, ఒక్కొక్క విభాగమునందు శ్రామికులను నియమిస్తే దానిని శ్రమ విభజన అంటారు. దీనిని ఏడమ్ స్మిత్ (Adam Smith) దేశాల సంపద అనే గ్రంథంలో వివరించెను. శ్రమ విభజన ద్వారా సంస్థకు ఉపయోగకరమైన ప్రయోజనాలు చాలా లభిస్తాయన్న సంగతి మనం తెలుసుకోవాలి.

శ్రమ విభజన ప్రయోజనాలు : శ్రమ విభజన వలన అధికోత్పత్తి రావటానికి అవకాశం వుంటుంది. దీనికి ఏడమ్ స్మిత్ ముఖ్యంగా మూడు కారణాలను సూచించాడు. శ్రామికులలో నైపుణ్యం (Dexterity) పెరుగుతూ వుండడం. శ్రమ విభజనల ద్వారా సాధ్యమవుతుంది. ఒకే వ్యక్తి అదే పనిని చేస్తూ వుంటే ఆ పనిలో ఒక సులువు పద్దతిని కనిపెట్టగలుగుతాడు. క్రమేపీ అతడు అంత శ్రమ పడకుండానే ఆ పనిని అవలీలగా చేయగలుగుతాడు. నిత్యమూ అతడు అదే పనిలో నిమగ్నమైయుండటం వలన అప్రయత్నంగానే ఒక కదలిక తరువాత మరొకటి జరిగిపోతూ వుంటుంది. సాధారణ వ్యక్తి కూడా స్వల్పకాలంలోనే మంచి ప్రావీణ్యం సంపాదిస్తాడు. దీని వలన ప్రత్యేకీకరణ సాధ్యమౌతుంది. ప్రత్యేకీకరణ సాధించిన పిమ్మట కార్మికుడు తన శక్తి సామర్థ్యాలన్నింటినీ వినియోగించకుండానే తన పనిని పూర్తి చేస్తాడు.

అందువలన శ్రమ విభజనలోని ప్రత్యేకీకరణ వలన తగిన వ్యక్తికి తగిన పని అప్పగించడానికి అవకాశం ఏర్పడుతుంది. అధిక శక్తి సామర్థ్యాలు కలిగిన వ్యక్తికి క్లిష్టమైన పని, తక్కువ సామర్థ్యం కలిగిన వ్యక్తికి అంతకు తగిన పనిని ఇవ్వటానికి వీలవుతుంది. దీని వలన శ్రామికుని యొక్క శక్తిని గానీ, కాలాన్ని గానీ వృధా చేయడం వుండదు. శ్రామకుని నుండి పూర్తి స్థాయి పనిని రాబట్టుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. శ్రమ విభజనను చక్కగా వినియోగించుకుంటే, అంగ వైకల్యం గలవారు కూడా తమకు అనుకూలమైన పనులలో ప్రవేశించి, నైపుణ్యం సాధించి, సమర్థవంతంగా పనిచేయగలుగుతారు. పారిశ్రామిక సంస్థలలో వున్న వేతన వైవిధ్యాలను శ్రమ విభజన భావన ద్వారా సమర్థించవచ్చును. శ్రమ విభజన సమర్థవంతంగా ప్రవేశపెట్టడం వలన ఉత్పత్తి పెరగటమే కాకుండా ఉత్పత్తి వ్యయాలు కూడా తగ్గుతాయి.

ఉత్పాదక కాల వ్యవధి తగ్గటమనేది శ్రమ విభజన యొక్క రెండవ ప్రయోజనంగా ఏడమ్ స్మిత్ పేర్కొన్నాడు. "శ్రమ విభజనను అమలు పరచని సంస్థలో ఒక వస్తువు ఉత్పత్తికి అవసరమయిన అన్ని పనులనూ ఒకే వ్యక్తి చేయవలసి వుంటుంది. అప్పుడు ఒక కార్యక్రమం తరువాత మరొక దానిని అతడే చేస్తూ వుండవలెను. ఆ విధంగా అన్ని పనులనూ అతడే చేస్తుండటం వలన మధ్య మధ్య కాలం వృధా అవుతుంది. కానీ శ్రమ విభజన ప్రవేశపెట్టిన చోట ఒకే వ్యక్తి వరసపెట్టి ఒకే రకం పని చేస్తూ వుండటం వలన ఒక్క నిమిషం కూడా వృధా కాదు. పని నిరంతరం జరుగుటకు అవకాశం వుంటుంది. దీని వలన కార్మికుడు తన పని మీద పూర్తి ఏకాగ్రతతో దృష్టిని కేంద్రీకరించగలుగుతాడు. పనిలో మార్పు జరగడమంటే దృష్టి చెదిరి పోవడమన్నమాట. దాని వలన ఉత్పత్తిదారునకు నష్టము వాటిల్లుతుంది. దీనిని ఏడమ్ స్మిత్ ఈ క్రింది విధంగా ఉదహరించెను.

ఒక గుండు సూది ఉత్పత్తి ప్రక్రియను ఒకే వ్యక్తి చేపడితే, ఒక రోజుకు కేవలం 18 గుండు సూదులు మాత్రమే ఉత్పత్తి చేయవచ్చును. కానీ గుండు సూది ఉత్పత్తి ప్రక్రియలో శ్రమ విభజనను ప్రవేశపెట్టడం వలన పది మంది కార్మికులు కలసి ఒక రోజుకు 4,800 గుండు సూదులను తయారు చేయగలుగుతారు. అంటే ఒక వ్యక్తి ఉత్పత్తి సామర్థ్యం రోజుకు 480 గుండు సూదులన్నమాట.

నూతన యాంత్రీకరణ పద్ధతులను కనుగొనటం శ్రమ విభజనలో కలిగే మూడవ ప్రయోజనం. ఒక కార్మికుడు అదే పనిగా ప్రతిరోజూ ఒకే పనిని చేయటం వలన, కొన్నాళ్ళకు ఒక యాంత్రిక సౌకర్యం కోసం వెతకటం ప్రారంభిస్తాడు. అట్లా వెతకటం వలన ప్రతి సారీ పెద్ద పెద్ద యంత్రాలను కనిపెట్టకపోవచ్చును. కానీ కార్మికుడు తన పనికి అనుగుణంగా చిన్న చిన్న సులువులు మాత్రం కనుగొని, తన బుద్ధి కుశలతతో, నిర్మాణాత్మక దృష్టితో ఒక నవ కల్పన (Innovation) చేసి, ఒక కొత్త యంత్రమును తయారు చేస్తాడు. ఈ యంత్రాలు క్లిష్టతరమైన పనులను కార్మికులు సులభంగా చేయడానికి సహాయపడటమే కాకుండా, ఉత్పత్తి పెరటానికి దోహదపడతాయి. శ్రమ విభజన ప్రవేశపెట్టటం వలన సంస్థకు అనేక ప్రయోజనాలు సమకూరుతాయనుటలో సందేహం లేదు. అయితే సంపూర్ణమైన శ్రమ విభజనను అవలంభించి, పొందవలసిన ఆదాయాలన్నింటినీ పొందవలనంటే సంస్థ యొక్క సాంకేతిక పరిజ్ఞానంతోపాటూ, ఇతర విభాగాలు కూడా ఇందుకు సహకరించాలి. శ్రమ విభజన లాభదాయకమే అయినప్పటికీ, అపరిమిత శ్రమ విభజన శ్రేమోదాయకం కాదు. ఏదో ఒక సముచిత స్థాయి వద్ద శ్రమ విభజనకు ఒక పరిమితి. అర్థ రహితంగా విపరీతమైన శ్రమ విభజన వలన మొత్తం ఉత్పత్తి ప్రక్రియలో గందరగోళం నెలకొంటుంది. ఫలితంగా ఉత్పత్తి దెబ్బతింటుంది.

మార్కెట్టు పరిమాణం (Extent of Market) శ్రమ విభజనకు ఇంకొక ముఖ్యమైన పరిమితి. ఎందువలనంటే శ్రమ విభజన ద్వారా పెరిగే ఉత్పత్తిని విక్రయించటానికి తగిన మార్కెట్టును సంస్థ సృష్టించుకోవాలి. లేని ఎడల శ్రమ విభజన ద్వారా పెరిగిన ఉత్పత్తి నిష్ప్రయోజనంగా మారి, సంస్థకు నష్టాలు సంభవించవచ్చును. అనగా, శ్రమ విభజనకు అవకాశమున్నప్పుడు ఉత్పాదిత వస్తువులకు తగిన మార్కెట్టు కూడా వుండి తీరాలి.

ఉత్పాదక ప్రక్రియల విలీనీకరణ (Integration of Processes) : శ్రమ విభజన చర్యకు వ్యతిరేక ప్రక్రియే ఉత్పాదిక ప్రక్రియల విలీనీకరణంగా చెప్పుకోవచ్చును. ఉదాహరణకు శ్రమ విభజనలో ఒక పనిని మూడు నాలుగు ప్రక్రియలుగా విడగొట్టగా, ఉత్పాదక ప్రక్రియల విలీనీకరణలో ఈ మూడు నాలుగు ప్రక్రియలనూ కలిపి, యంత్ర సహాయంతోనే ఈ మొత్తం పనిని పూర్తి చేయటం జరుగుతుంది. ప్రొఫెసర్ ఇ.ఎ.జి. రాబిన్‌సన్ ప్రకారం ఉత్పత్తి విధానంలో ఇమిడి ఉన్న కొన్ని విభిన్న ప్రక్రియలను, కొందరు కార్మికుల ద్వారానో లేదా తక్కువ స్థాయిలో నున్న చిన్న చిన్న సున్నితమైన యాంత్రిక పద్ధతులలోనో చేయించడానికి బదులుగా, ఒక పెద్ద యంత్రం ద్వారా ఈ పనినంతా పూర్తి చేయటం అన్నమాట. ఈ విధంగా ఉత్పాదక ప్రక్రియల విలీనీకరణను అనుసరించడం ద్వారా కార్మికుల సంఖ్యను తగ్గించుకోవటమేకాకుండా, త్వరితగతిని పనిని పూర్తి చేయవచ్చును. అయితే అటువంటి యంత్రాలనుపయోగించటం పెద్ద సంస్థలకే సాధ్యమౌతుంది. అంతే కాకుండా, ఇటువంటి పెద్ద పెద్ద యంత్రాలకు తగినంత పనిని సమకూర్చే ఇతర యంత్ర సామాగ్రి కూడా వుంటేనే పెద్ద యంత్రాల వినియోగం సఫలమౌతుంది. వీటిని నిర్వహించటానికి ఆర్థిక స్తోమతతో పాటు సాంకేతిక నైపుణ్యం కూడా చాలా అవసరమవుతుంది.

ఉత్పత్తి కార్యక్రమాల క్షితిజ విభజన (Vertical Disintegration) : ఒక సంస్థ తన అంతిమ వస్తువును (Finished Product) రూపొందించుట అనేది చాలా దశల వారీగా వుంటుంది. అందువలన ఒక సంస్థ వస్తువుల ఉత్పత్తి ప్రక్రియను ఒక స్థాయి వరకూ చేసి, ఇలా కొంత వరకూ తయారైన వస్తు సామాగ్రిని ఇతర సంస్థల వద్దనున్న ప్రత్యేక యంత్రాలకు పంపి, అక్కడ కావలసిన ప్రత్యేక ప్రక్రియలు పూర్తి కాగానే, తిరిగి ఆ వస్తువులను తెప్పించుకొని, తదుపరి దశలను పూర్తి చేసి అంతిమ వస్తువును తయారు చేయటాన్ని ఉత్పత్తి కార్యక్రమాల క్షితిజ విభజన అంటారు. అయితే ఇలా కొన్ని ప్రత్యేక పనులను చెయ్యగల ప్రత్యేక యంత్రాలు చాలా వ్యయంతో కూడుకున్నవి. అందువలన ఇటువంటి ప్రత్యేక యంత్రాలను ప్రతీ సంస్థ సమకూర్చుకోలేవు. ఇవి కేవలం పెద్ద తరహా సంస్థలకు మాత్రమే అందుబాటులో వుండవచ్చును. కానీ క్షితిజ విభజన ద్వారా చిన్నతరహా సంస్థలు సహితం ఇటువంటి ప్రత్యేక యంత్రాల ద్వారా లభించే లాభాలను పొందవచ్చును. ఉదాహరణకు వస్త్ర పరిశ్రమను తీసుకుంటే, ఇందులో రంగులు అద్దడం వంటి ప్రక్రియను కొన్ని ప్రత్యేక యంత్రాల సహాయంతో చేయవలసి ఉంటుంది. ఇటువంటి యంత్రాలు అధిక వ్యయంతో కూడుకుని వుండటం వలన అన్ని సంస్థలూ వీటిని కొనుగోలు చేయలేవు. ముఖ్యంగా చిన్న సంస్థలకు ఇటువంటి యంత్రాలు అందుబాటులో లేకపోవచ్చును. ఇటువంటి పరిస్థితులలో, ఈ చిన్న సంస్థలు ఉత్పత్తి దశలోని ఈ ఒక్క ప్రక్రియను తాము చేపట్టకుండా, ప్రత్యేక నైపుణ్యం కలిగిన బయట సంస్థల ద్వారా (Outside Specialist Firm) ఈ దశను పూర్తి చేయించుకుంటారు. ఈ విధంగా ఉత్పత్తి కార్యక్రమాల క్షితిజ విభజన జరుగుతుంది. అయితే ఈ విధానం అన్ని పరిశ్రమలకూ అనుగుణముగా వుండకపోవచ్చును. ఎందుకంటే సగం తయారైన వస్తు సామాగ్రిని, వేరొక చోటకు పంపించుట, మరల తెప్పించుకొనుట కొన్ని ఇబ్బందులకు దారి తీయడమే గాకుండా, వ్యయాలు కూడా పెరుగుతాయి.

ఇక్కడ మనం ఒక ముఖ్యమైన విషయం మననం చేసుకోవాలి. శ్రమ విభజన, ఉత్పాదక ప్రక్రియల విలీనీకరణవంటి కార్యక్రమాల ద్వారా ఆదాలు కలుగుచున్నప్పటికీ, ఒక స్థాయి వద్ద వీటి అమలును నిలిపివేయవలెను. ఎందువలనంటే ఒక స్థాయి దాటిన తరువాత ఈ ప్రక్రియలను ఇంకను కొనసాగించిన యెడల, ఆ సంస్థ దుష్పరిణామాలను ఎదుర్కొనవలసి వస్తుంది. ఉదాహరణకు రెండు అంతస్థుల (Double - Decker) బస్సును నిర్మించుటలో వ్యయం రెండింతలు పెరగక పోయినప్పటికీ, రెట్టింపు ప్రయాణీకులను తీసుకుని పోవచ్చును. అందుకని, మూడు నాలుగు అంతస్థులు కల బస్సును నిర్మిస్తే మరిన్ని ఆదాయాలు రావు సరికదా ఎక్కువ ప్రమాదాలు సంభవించవచ్చును.

2) నిర్వాహణా శక్తులు : ఒక సంస్థలో సాంకేతిక శక్తులు విస్తరిస్తున్నప్పుడు ఆ సంస్థ యొక్క పరిమాణం పెరుగుతుంది. కాబట్టి, దీని ప్రభావం నిర్వాహణా విభాగంపై కూడా పడుతుంది. నిర్వాహణా విభాగం విభిన్న ప్రక్రియల కూడిక. ఒక సంస్థ స్థాపించదలచినప్పటి

నుండి అంతిమ వస్తువును మార్కెట్టులో ప్రవేశపెట్టే వరకూ అనేక దశలలో కీలక నిర్ణయాలను తీసుకోవాలసి వుంటుంది. అనగా ఏ రకమైన పరిశ్రమను స్థాపించవలెనూ, ఎక్కడ యంత్రాంగాన్ని నెలకొల్పవలెనూ, ఎంత పెట్టుబడితో మొదలు పెట్టవలెనూ, పెట్టుబడికి అవసరమైన ద్రవ్య నిధులను ఏ విధంగా సేకరించవలెనూ, ఉత్పాదన ఏ రూపంలో వుండవలెనూ, ఉత్పత్తి ఎంత పరిమాణంలో జరగవలెనూ, రవాణా సౌకర్యాలు ఏ విధంగా సమకూర్చుకొనవలెనూ, వ్యాపార ప్రకటనలను టోకు మరియు చిల్లర అమ్మకాల విషయంలో ఏ విధంగా వుండవలెనూ. ముడిపదార్థాల సేకరణ, వాటి వినియోగం వంటి విషయాలలోనూ, సంస్థకు సంబంధించిన పన్నుల చెల్లింపుల విషయంలో, ఆదాయ వ్యయ పట్టికల నిర్వాహణలోనూ సరియైన నిర్ణయాలు తీసుకొనవలెను. కార్మికుల నుండి ఎదురయ్యే సమస్యలను అధిగమించి, వారితో సత్సంబంధాలు నెలకొల్పుట వంటి అనేక కరకాలైన సమస్యలను పరిష్కరించుకుంటూ సరియైన నిర్ణయాలను తీసుకొనవలెను. అయితే ఒక పెద్దతరహా సంస్థ నిర్వాహణా విభాగంలో వివిధ కార్యక్రమాలను విభజించి, ఒక్కొక్క విభాగమునందు ప్రత్యేక నైపుణ్యం గలిగిన వ్యక్తులకు నియమించుకోగలుగుతుంది. అంటే శ్రమ విభజనను నిర్వాహణా విభాగంలో కూడా ప్రవేశపెట్టవచ్చునన్న మాట. కానీ చిన్నతరహా పరిశ్రమలలో ముడి పదార్థాల కొనుగోలునూ, అమ్మకాల పర్యవేక్షణనూ, ఉత్పత్తి నాణ్యతను పెంచడమూ, సాంకేతిక పర్యవేక్షణ చేయటమూ, వస్తూత్పత్తిని రూపొందించడమూ వంటి పనులన్నియూ ఉద్యమదారుడే నిర్వహించుకొనవలెను. అయితే చిన్న తరహా పరిశ్రమలలో ఒకే వ్యక్తి ఇన్ని పనులను సమర్థవంతంగా నిర్వహించగలగడం సందేహమే.

శ్రమ విభజన వలన ఏర్పడే లాభాలు వంటివే ఉత్పాదక ప్రక్రియల విలీనీకరణం వలన కూడా ఏర్పడతాయి. ఇది ముఖ్యంగా యంత్రాల ద్వారా ఏర్పడుతుంది. సాధారణంగా నలుగురైదుగురు వ్యక్తులు చేసే లెక్కలు కలపటం, తీసివేయటం, గుణకారము, భాగహారము, బిల్లులను టైపు చేయడం వంటి పనులను ఒక యంత్ర సహాయంతో అవలీలగా చేయవచ్చును. యంత్రాల వినియోగం వలన, విసుగు, విరామం లేకుండా నిర్దిష్టంగా విశ్వాశనీయంగా పని జరుగుతుంది. ఆలోచించి చేయవలసిన చాలా పనులు నిశ్చితంగా ఈనాటి కంప్యూటర్లు సహాయంతో చేయవచ్చును.

నిర్వాహణకు సంబంధించి పరిమాణం కూడా అపరిమితంగా పెరగరాదు. పరిమాణపు పెరుగుదల ఒక స్థాయి దాటిన తరువాత శ్రమ విభజన ఉత్పాదక ప్రక్రియల విలీనీకరణ వంటి వాటి ద్వారా లభించే ప్రయోజనాలు కూడా పరిమితమై పోతాయి. ఆ తరువాత సంస్థకు లాభాలకు బదులు అనర్థాలు వస్తాయి. సంస్థ పరిమాణం నిర్వాహణ ద్వారా పెరిగిన కొలదీ ముఖ్యంగా సంవిధానం (Co-Ordination) అదుపు తప్పుతుంది. ఈ విషయంలో చిన్నతరహా సంస్థలకు సమస్యలు తక్కువ. సంవిధానంలోనూ, పర్యవేక్షణలోనూ ముఖ్యమైన నిర్ణయాలను తీసుకోవటంలో చిన్న సంస్థలకు ఎక్కువ వెసులుబాటు వుంటుంది. ఒక్కరిద్దరం కలసి నిర్ణయాలను తీసుకోవటం సులభం. కానీ పెద్ద తరహా సంస్థలలో నిర్వాహణ కర్తలు అత్యధికమౌతున్న కొలదీ నిర్ణయాలను ఒకరిద్దరు తీసుకొనుటకు వీలుపడదు. ఫలితంగా నిర్మాణాత్మకమైన తీర్మాణాలు త్వరితగతిని జరగవు.

**3. విత్త శక్తులు :** ఒక సంస్థ పరిమాణం మీద విత్త సేకరణాశక్తి యొక్క ప్రభావం చాలా వుంటుంది. ఒక విధంగా చెప్పాలంటే సంస్థకు విత్తము దేహములోని రక్త ప్రసరణ వంటిది. స్వంత విత్తంతోనే సంస్థను స్థాపించడం, నడిపించడం విస్తరించడం అన్ని సంస్థలకూ సాధ్యం కాదు. చాలా సంస్థలు వాటికి అందుబాటులో వున్న ఇతర మార్గాల ద్వారా కూడా అదనపు మూలధన సేకరణకు పూనుకుంటారు. అంటే రుణాల ఆధారంగా సంస్థను వ్యాప్తి చేసి అభివృద్ధి చేయటం జరుగుతుంది.

కొన్ని చిన్నతరహా పరిశ్రమలలో పెట్టుబడిని దశల వారీగా పెడుతూ సంస్థను అభివృద్ధి చేసుకొనవచ్చును. ఉదాహరణకు సబ్బుల తయారీ కంపెనీలో మొదట స్నానం చేయటానికి వినియోగించే సబ్బులతో ప్రారంభించి, క్రమేపీ బట్టలు ఉతికే సబ్బులను, తరువాత గృహ వుపయోగకరణ వస్తువులను శుభ్రపరచటానికి కావలసిన సబ్బు పొడులను దశల వారిగా చేపట్టవచ్చును. కానీ మోటారు కార్లు, రైలు ఇంజన్లు వంటి పెద్ద తరహా సంస్థలకు ప్రారంభంలోనే పెద్ద ఎత్తున పెట్టుబడి అవసరమౌతుంది. ఇందుచేత ఇటువంటి సంస్థలు ప్రభుత్వ రంగ సంస్థలుగా గానీ, ఉమ్మడి వాటాల కంపెనీలుగా గానీ ప్రారంభించడం జరుగుతుంది.

అదనపు మూలధనం ఎక్కువగా సేకరించడంలో పెద్ద సంస్థలకే ఎక్కువ సౌలభ్యం వుంటుంది. పెద్ద సంస్థలకున్న పరిమాణం పరపతిని బాగా పెంచుతుంది. కాబట్టి, ఇటువంటి సంస్థలు పెద్ద ఎత్తున బ్యాంకుల నుండి, ఇతర సంస్థల నుండీ రుణాలు

సంపాదించుకోవటానికి గానీ, అనుకూలమైన వడ్డీరేటును పొందటానికి గానీ ఎక్కువ అవకాశాలుంటాయి. ఎందుకంటే ఒక సంస్థ యొక్క పరిమాణం ఆ సంస్థ యొక్క విస్తరణకు, భద్రతకూ మనుగడకూ చిహ్నాలు. ఒకానొక సందర్భంలో ఎప్పుడైనా ఒక పెద్ద సంస్థ (Large Firm) మనుగడ ప్రశ్నార్థకంగా వుంటే, దానిలో పెద్ద సంఖ్యలో పని చేస్తున్న కార్మికుల భద్రత దృష్ట్యా ప్రభుత్వం నిర్లిప్తంగా చూస్తూ వూరుకోలేదు. విత్త సహాయ సంస్థలపై ఒత్తిడి ద్వారా ఈ పెద్ద సంస్థకు ద్రవ్య సహాయం చేకూర్చుటగానీ, ప్రభుత్వమే ప్రత్యక్షంగా విత్త సహాయ కార్యక్రమాలు అనుకూలమైన ఒప్పందాలతో సమకూర్చడం గానీ చేస్తుంది.

పైన వివరించిన దానిని బట్టి విత్త అభిలషణీయత సాధించటానికి పెద్ద సంస్థలకే ఎక్కువ అవకాశం వుంది.

**4)** క్రయ విక్రయ శక్తుల ప్రభావాలు : సాధారణంగా ప్రతీ పారిశ్రామిక సంస్థకూ ముడిపదార్థాలను కొనుగోలు చేయుటం, తయారైన వస్తువులను (మార్కెట్టులో) విక్రయించడం పరిపాటి. అయితే కొన్ని సంస్థలు ఉత్పత్తి వ్యయంలో అధిక భాగం ముడి పదార్థాల కొనుగోలు పైనే ఖర్చు చేయవలసి వుంటుంది. అటువంటప్పుడు, ఇటువంటి సంస్థల ఉత్పాదిత వస్తువు ధరలో ఎక్కువ భాగం ముడి పదార్థాలకయ్యే వ్యయమే చోటు చేసుకుంటుంది. ఇందువలన సంస్థలకు ఉత్పత్తి వ్యయంలో ఆదా జరగవలెనంటే, ముడి పదార్థాలకు కొనుగోలు వ్యయం తగ్గించుకొనుటకు వీలైన మార్గాలను అన్వేషించుకోవాలి. ఫలితంగా వస్తువు యొక్క ఉత్పత్తి వ్యయం తగ్గి, వస్తువును తక్కువ ధరలోనే అందుబాటులో వుంచడం వలన అమ్మకాలు పెరిగి సంస్థకు లాభాలు చేకూరుతాయి.

పెద్ద సంస్థలు భారీ ఎత్తున ముడి పదార్థాలను కొనవలసి వుంటుంది. అందువలన తగిన నైపుణ్యం గల వ్యక్తులను తమ సంస్థలో నియమించినట్లయితే సంస్థకు పెద్ద ఎత్తున కావలసిన ముడి పదార్థాలను వీలైనంత చౌకగానే కాకుండా, నాణ్యతగల ముడిపదార్థాలను కూడా ఎంపిక చేసి కొంటారు. పెద్ద సంస్థలకు బేరమాడే శక్తి కూడా మెండుగా వుంటుంది. పెద్ద మొత్తంలో ముడిపదార్థాలను ఒకే దగ్గర నుంచి కొంటే, ముడిపదార్థాలను విక్రయించే వారు ధరను తగ్గించి చౌకగా ఇవ్వటానికి వీలవుతుంది. అయితే చిన్న సంస్థలకు ముడిపదార్థాల నాణ్యతను నిర్ణయించటానికి నైపుణ్యం గల వ్యక్తులను నియమించుటకుగానీ, పెద్ద సంస్థలవలె బేరమాడే శక్తిగానీ, షరతులను నియమించే అవకాశంగానీ వీలుండదు.

ముడిపదార్థాలను కొనుగోలు చేయటంలోనే కాకుండా, ఉత్పాదిత వస్తువులను అమ్మటంలో కూడా పెద్ద సంస్థలకే ఎక్కువ ఆదాయాలుంటాయి. ఎందుకంటే పెద్ద సంస్థలు ముడిపదార్థాల కొనుగోలు విషయంలో నిపుణులను నియమించుకున్నట్లే, ఉత్పాదిత వస్తువులను అమ్మటానికి కూడా ఒక విక్రయ వ్యవస్థ (Selling Organisation) ను సమకూర్చుకొని విక్రయ సామర్థ్యాన్ని పెంచుకుంటాయి.

**5)** నష్ట భయం, మార్కెట్టులో అస్థిరత్వాన్ని కలిగించే శక్తులు : ఒక సంస్థ యొక్క పరిమాణం నిర్ణయించేటప్పుడు, ఉద్యమదారుడు ఆ వస్తువుకు సంబంధించిన డిమాండులో మార్పులను పరిగణనలోనికి తీసుకోవలసి వుంటుంది. ఎందుకనగా వస్తువు యొక్క డిమాండు అనిశ్చితత్వంతోనూ, నష్ట భయంతోనూ మిళితమై వుంటాయి. ముఖ్యంగా తన ఉత్పత్తికి డిమాండు తగ్గిపోతుందేమోనీ భయం, సంస్థ పెరుగుదల ప్రణాళికలను సజావుగా ముందుకు సాగనివ్వదు. సాధారణంగా ఒక వస్తువు యొక్క డిమాండులో వచ్చే మార్పులను నాలుగు విధాలుగా చెప్పవచ్చునని ఇ.ఎ.జి. రాబిన్‌సన్ అభిప్రాయపడ్డాడు. అవి :

1) ప్రజల యొక్క అభిరుచులలో, అలవాట్లలో మార్పులు రావటం వలన ఉత్పాదిత వస్తువులకు డిమాండు తగ్గి, కొత్త వస్తువులపై ప్రజాదరణ పెరగటం, డిమాండులో శాశ్వతమైన మార్పుగా (Premanent Changes of Demand) దీనిని అంటారు.

2) ప్రజల కొనుగోలు శక్తిలో హెచ్చు, తగ్గులు రావటం వలన డిమాండులో కలిగే మార్పులను చక్రియ అస్థిరత్వాల డిమాండు (Cyclical Variations of Demand) గా చెప్పవచ్చును. ముఖ్యంగా ఆర్థిక మాంద్యం (Economic Depression) పరిస్థితులలో ప్రజల కొనుగోలు శక్తి తగ్గినప్పుడు, సంస్థ ఉత్పత్తి చేసే వస్తువు డిమాండు మీద దాని ప్రభావం ఎక్కువగా వుంటుంది.

3) ఋతు సంబంధమైన పరిస్థితుల ప్రభావం వలన కొన్ని వస్తువుల డిమాండులో మార్పులు వస్తే, దానిని ఋతు సంబంధమైన (Seasonal) డిమాండులో మార్పుగా పరిగణించవచ్చును.

4) ఒక వస్తువు యొక్క డిమాండులో కాలనుగుణంగా వచ్చే మార్పుల విషయంలో అంతగా సమస్యలుండవు. కానీ అవ్యవస్థిత డిమాండు (Erratic Demand) గల వస్తువులను తయారు చేసే సంస్థ ఏ కారణం వలనైనా మార్పు సంతరించుకోవచ్చును. ఈ విధమైన పరిస్థితివి అవ్యవస్థితమైన డిమాండుగా చెప్పవచ్చును. పై అంశములను పరిశీలించిన ఎడల చిన్న పరిమాణము గలిగిన సంస్థలే డిమాండులో వచ్చే మార్పులను సులభంగా జీర్ణించుకుని, ఒడిదుడుకులను తట్టుకుని మనగలిగే శక్తివంతమైన అభిలషణీయ విభాగాన్ని సాధారణంగా రూపొందించుకోగలవు. అయినప్పటికీ, నాలుగైదు పెద్ద సంస్థల ఉద్యమదారులు కలిసి, ఒకరితో ఒకరు సహకరిస్తూ ఉమ్మడిగా వ్యవహరిస్తే, డిమాండులో తీవ్రమైన మార్పులు సంభవించినప్పుడు కూడా నష్ట భయాన్ని తగ్గించుకోగలవు.

వివిధ రకాల అభిలషణీయాల సమన్వయము (Reconciliation of Different Optima) : పైన పేర్కొన్న అయిదు శక్తులూ ఎల్లప్పుడూ ఒకే పరిమాణాన్ని, అభిలషణీయతా పరిమాణంగా సూచిస్తాయని చెప్పలేము. ఒక్కొక్కప్పుడు సాంకేతిక శక్తులు సూచించే, అభిలషణీయత నిర్వాహక శక్తులు సూచించే అభిలషణీయతా పరిమాణం కంటే రెట్టింపు వుండవచ్చును. అటువంటప్పుడు అభిలషణీయతల మధ్య సమన్వయము చేయవలసివుంటుంది. ఉదాహరణకు 2X పరిమాణం సాంకేతిక పరంగా అభిలషణీయతా పరిమాణం కావచ్చును. కానీ కేవలం X పరిమాణం మాత్రమే నిర్వాహణపరంగా అభిలషణీయము కావచ్చును. అంటే సాంకేతిక శక్తుల దృష్ట్యా అభిలషణీయంగా నిర్ణయించబడిన 2X పరిమాణం, నిర్వాహణాశక్తుల దృష్ట్యా అభిలషణీయంగా నిర్ణయించబడిన X పరిమాణమునకు రెట్టింపు అన్న మాట. అటువంటప్పుడు సాంకేతిక పరమైన అభిలషణీయత పాటించిన ఎడల, నిర్వాహణా విభాగం యొక్క అభిలషణీయత నష్టానికి గురి కావచ్చును. అటువంటప్పుడు ఈ క్రింది చెప్పిన రీతిలో సమన్వయ సమస్యలను పరిష్కరించుకోవాలి. నిర్వాహణా శక్తుల దృష్ట్యా సూచించబడే అభిలషణీయతను శ్రమ విభజన ద్వారా నిర్వాహణా విభాగములోనికి ప్రవేశపెట్టి, పరిమాణాన్ని తగురీతిలో పెంచుకుంటూ సమన్వయం సాధించాలి. ఇది సాధ్యం కాని పక్షంలో సాంకేతిక శక్తులచే సూచించబడిన అభిలషణీయ పరిమాణాన్ని ఉత్పత్తి కార్యక్రమాల క్షితిజ విభజనను ప్రవేశపెట్టడం ద్వారా తగు మేరకు తగ్గించుకుంటూ సమన్వయాన్ని సాధించాలి. ఈ ప్రక్రియనే అభిలషణీయ పరిమాణాల సమన్వయంగా చెప్పవచ్చును.

పరిశ్రమ - అభిలషణీయత : ఒక పరిశ్రమ యొక్క ఉత్పత్తి వ్యయం ఆ పరిశ్రమ యొక్క పరిమాణంపైనే కాకుండా ఆ పరిశ్రమలో వున్న మొత్తం సంస్థల సంఖ్యపై కూడా ఆ గారపడివుంటుంది. ఒక సంస్థ ఒంటరిగా ఆర్జించలేని ఆదాయాలను (బహిర్గత ఆదాయాలు) కూడా ఆ పరిశ్రమలోని సంస్థలు సమిష్టి కలసినప్పుడు ఆర్జించగలవు. పరిశ్రమలోని ప్రతీ సంస్థ కొన్ని ముడి పదార్థాలనూ, కొన్ని ప్రత్యేకమైన ప్రక్రియలకు అవసరమైన వస్తు వలనూ బయట నుంచి కొనుగోలు చేసుకోవలసి వుంటుంది. ఇటువంటప్పుడు ఒక పరిశ్రమలోని సంస్థలన్నీ కలసి కట్టుగా ఏర్పడితే, కొన్ని ప్ర త్యేకమైన ఆదాలు పొందగలవు. ఇటువంటి ఆదాలు చాలా వరకు పరిశ్రమ యొక్క పరిమాణం పెద్దదిగా వున్నప్పుడే ఏర్పడుతుంటాయి. రిశ్రమ అభిలషణీయత అనే భావనను ఇతి మిద్ధంగా నిర్వచించుట చాలా కష్టం. ముఖ్యంగా పరిశ్రమ అభిలషణీయత అనేది ఆ పరిశ్ర మలోని సంస్థల యొక్క అవసరార్థం, నెలకొనియున్న ప్రత్యేక సంస్థలపైన మరియు సంస్థల ఉమ్మడి నిర్వాహణా తీరుపై ఎంత వరకూ ఆ ధారపడి వుంటాయన్న అంశాలే, పరిశ్రమ అభిలషణీయతను ప్రభావితం చేస్తాయి. ఇంతేకాకుండా, పరిశ్రమ అభిలషణీయత బహిర్గత ఆదాల యొక్క గమన శీలతపై కూడా ఆధారపడివుంటుంది.

## 1.4.2. సారాంశము :

సగటు ఉత్పత్తి వ్యయము కనిష్ఠ స్థాయిలో వున్నప్పుడు, అది సముచిత లేదా అభిలషణీయ పరిమాణము అని ఈ విశ్లేషణ ద్వారా తెలుస్తుంది.

## 1.4.3. ముఖ్య పదాలు

1. అభిలషణీయ సంస్థ
2. ప్రత్యేకీకరణ
3. నవ కల్పన

4. ఉత్పాదక ప్రక్రియల విలీనీకరణ
5. ఉత్పత్తి కార్యక్రమాల క్షితిజ విభజన
6. అవ్యవస్థిత డిమాండు
7. సమన్వయము

## 1.4.4. నమూనా ప్రశ్నలు :

1. అభిలషణీయ సంస్థను నిర్వచింపుము ?
2. శ్రమ విభజన యొక్క ప్రయోజనాలను వివరింపుము ?
3. శ్రమ విభజన యొక్క పరిమితులను పేర్కొనుము ?
4. ఉత్పాదక ప్రక్రియల విలీనీకరణమనగానేమి ?
5. ఉత్పత్తి కార్యక్రమాల క్షితిజ విభజన ఆవశ్యకతను వివరింపుము ?
6. సంస్థ యొక్క పరిమాణం మీద విత్త శక్తుల ప్రభావాన్ని విశదీకరించుము ?
7. నిర్వాహణ విభాగంలో పరిమాణం అపరిమితంగా పెరిగిన ఎడల సంభవించే పరిణామాలను తెలియజేయుము. ?
8. సంస్థ పరిమాణంపైన నష్ట భయం మరియు మార్కెట్టులో అస్థిరత్వాన్ని కలిగించే శక్తుల ప్రభావమును తెలియజేయుము ?
9. అవ్యవస్థిత డిమాండు అనగానేమి ?
10. వివిధ రకాల అభిలషణీయాల మధ్య సమన్వయ సమస్యలను ఏ విధంగా పరిష్కరించవచ్చును ?

## 1.4.5. చదువదగిన గ్రంథాలు


| | | | |
|---|---|---|---|
| 1. | E.A.G. Robinson | : | The Structure of Competitive Industry |
| 2. | A. Beacham | : | Economics of Industrial Organization |
| 3. | Schumpeter | : | Capitalism, Socialism and Democracy |
| 4. | P.S. Lokanathan | : | Industrial Organisation in India |
| 5. | K.V. Sivayya & V.B.M. Das, | : | Indian Industrial Economy |
| 6. | S.C. Kuchhal, | : | The Industrial Economy of India |


ఆచార్య. కె. శివప్రసాద్

పాఠం - 2

# స్థల నిర్ణయ సిద్ధాంతాలు

## (Theories of Location)

### 2.0 లక్ష్యం :

సాధారణంగా పారిశ్రామిక సంస్థకు అభిలషణీయమైన పరిమాణం మాత్రమే కాకుండా, సముచితమైన స్థలం కూడా నిర్ణయం కావలెను. ఒక సంస్థ స్థలనిర్ణయం శాస్త్రీయంగా జరగడం వలన ఆ సంస్థ సామర్థ్యం పెరుగుతుంది. కాబట్టి పరిశ్రమల స్థల నిర్ణయంలో శాస్త్రీయ స్థలనిర్ణయ సిద్ధాంతముల విశ్లేషణే ఈ పాఠ్యాంశం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

### విషయసూచిక :


2.0 లక్ష్యం
2.1 ఉపోద్ఘాతము
2.2 స్వరూప స్వభావాలు
2.3 అర్థం
2.4 ప్రాముఖ్యత
  2.4.1 వెబర్ స్థలనిర్ణయ సిద్ధాంతం
  2.4.2 ప్రాథమిక కారణాలు
  2.4.3 ప్రమేయాలు
  2.4.4 రవాణా వ్యయాలు
  2.4.5 శ్రామిక వ్యయాలు
  2.4.6 ద్వితీయ కారకాలు
  2.4.7 జోడి స్థల నిర్ణయం
  2.4.8 విమర్శ
2.5 ఫ్లొరెన్సు స్థలనిర్ణయ సిద్ధాంతం
  2.5.1 స్థల నిర్ణయ భాగఫలము
  2.5.2 స్థానికీకరణ గుణకము
  2.5.3 విమర్శ
  2.5.4 సమన్వయము
2.6 సారాంశము
2.7 ముఖ్య పదాలు
2.8 నమూనా ప్రశ్నలు
2.9 చదువదగిన గ్రంథాలు

## 2.1 ఉపోద్ఘాతము :

అర్థశాస్త్ర పితామహుడైన ఏడమ్ స్మిత్ (Adam Smith) స్థలనిర్ణయ సిద్ధాంతం గురించి ప్రత్యక్షంగా ప్రస్తావించనప్పటికీ, తన ఆర్థిక విశ్లేషణలో మార్కెట్టు పరిమాణం, శ్రమ విభజన వంటి అంశములను ప్రస్తావించడం వలన స్థలనిర్ణయ అంశాన్ని విస్మరించలేదని చెప్పవచ్చును. పరిశ్రమల స్థానికీకరణను గురించి ఆల్‌ఫ్రెడ్ మార్షల్ (Alf ed Marshall) కూడా చాలా విషయాలను ప్రస్తావించాడు. అయినప్పటికీ 19వ శతాబ్దం చివరి వరకూ నిర్దిష్టమైన సిద్ధాంతములేవీ రూపొందించబడలేదు. పారిశ్రామిక విప్లవ ఫలితంగా ఏర్పడిన పరిణామాల దృష్ట్యా పారిశ్రామిక స్థలనిర్ణయ అంశాలు మరింత ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. ఈ సందర్భంలో ఆల్‌ఫ్రెడ్ వెబర్ (Alfred Weber), సార్జంట్ ఫ్లొరెన్సు (Sargent Florence) రూపొందించిన స్థల నిర్ణయ సిద్ధాంతాలు ముఖ్యమైనవి.

## 2.2 స్వరూప స్వభావాలు :

పారిశ్రామిక స్థలనిర్ణయ సిద్ధాంతాలు 'నిగమన పద్ధతి' (Deductive Method) మరియు 'ఆగమన పద్ధతి' (Inductive Method) అను రెండు పద్ధతుల ప్రాతిపదికపై రూపొందించబడినవి. వీటిలో బహుళ ప్రాచుర్యము పొందిన ఆల్‌ఫ్రెడ్ వెబర్ సిద్ధాంతం నిగమన పద్ధతిలో విశ్లేషించబడగా, ప్రయోగాత్మక దృష్టితో రూపొందించిన సార్జంట్ ఫ్లొరెన్సు సిద్ధాంతం ఆగమన పద్ధతిలో రూపొందించబడినది. పారిశ్రామిక స్థలనిర్ణయ సమస్య అవగాహనకు ఈ రెండు సిద్ధాంతాలు ఎంతో ప్రయోజనకరంగా వుంటాయి.

## 2.3 అర్థం :

పరిశ్రమ స్థాపనకు ఆర్థికంగా ఏవి సముచితమైన స్థలనిర్ణయ కారకాలు, మరియు పారిశ్రామిక స్థానికీకరణ ఏవిధంగా వుందీ - అనే అంశాలు రూఢిగా అర్థం చేసుకోవడం.

## 2.4 ప్రాముఖ్యత :

స్థిరపడిన పరిశ్రమల వైఖరులను తెలుసుకోవటానికీ, ప్రాంతీయ అభివృద్ధి దృష్ట్యా ఎటువంటి పరిశ్రమలను ఏ ప్రదేశాలకు తరలించవచ్చో తెలుసుకోవటానికీ పారిశ్రామిక స్థలనిర్ణయ సిద్ధాంతాలు ఉపకరిస్తాయి.

### 2.4.1 వెబర్ స్థలనిర్ణయ సిద్ధాంతం :

ప్రప్రథమంగా ఆల్‌ఫ్రెడ్ వెబర్ అను జర్మన్ శాస్త్రవేత్త 1909 లో సంపూర్ణమైన స్థలనిర్ణయ సిద్ధాంతాన్ని ప్రతిపాదించెను. ఈ సిద్ధాంతం మొదట జర్మన్ భాషలో వ్రాయబడింది. ఈ సిద్ధాంతమును కార్ల్ జె. ఫ్రెడరిక్ (Carl J. Frederich) 1929లో ఆంగ్లంలోనికి అనువదించే వరకూ, జర్మనేతర భాషల వారికి ఈ సిద్ధాంతం గూర్చి తెలియలేదు. వెబర్ సిద్ధాంతమును 'శుద్ధ సిద్ధాంతం' (Pure Theory)) అని కూడా పిలుస్తారు.

వెబర్ తన సిద్ధాంతమును 'నిగమన పద్ధతి'లో విశ్లేషించెను. ప్రాంతీయ విభేదాల వలన విభిన్నంగా వుండే ఉత్పత్తి వ్యయాలే స్థలనిర్ణయానికి ప్రధాన కారణమని వెబర్ తన సిద్ధాంతంలో సూచించెను.

పరిశ్రమల స్థలనిర్ణయానికి రెండు రకాల కారణాలను వెబర్ సూచించెను. అవి 1) ప్రాథమిక కారణాలు (Primary Causes), 2) ద్వితీయ కారణాలు (Secondary Causes). ఈ కారణాలను ఈ క్రింది విధంగా వివరించవచ్చును.

### 2.4.2 ప్రాథమిక కారణాలు :

ఉత్పత్తి వ్యయాలు ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా వుంటాయి. వెబర్ స్థలనిర్ణయ సిద్ధాంతంలో ప్రాంతాన్ని బట్టీ మార్పు చెందే ఉత్పత్తి వ్యయాలకు ప్రాముఖ్యం ఇవ్వబడింది. పరిశ్రమల ఉత్పత్తి వ్యయాలలో కొన్ని అంశాలు మాత్రమే ప్రాంతీయ విభేదాలు కలిగి వుంటాయని వెబర్ అభిప్రాయం. ఉత్పత్తి వ్యయాలలో తరుగుదల, రుణ విమోచన వంటివి కూడ అంశాలే అయినప్పటికీ ఇవి స్థలాన్ని బట్టి మార్పు చెందవని వెబర్ అభిప్రాయపడెను. ఇంతే కాకుండా వడ్డీరేటు, స్థలం వెల కూడ వెబర్ పరిగణనలోనికి తీసుకొనలేదు. రవాణా వ్యయాలు (Transport costs), శ్రామిక వ్యయాలు (Labour costs) మరియు ముడిపదార్థాల ధరలు (Raw Material costs) అనే మూడు వ్యయాలను ముఖ్యమైనవిగా గుర్తించెను. ఈ మూడింటిలో ముడిపదార్థాల ధరలు స్థలనిర్ణయాన్ని ఎక్కువగా ప్రభావితం చెయ్యదని వెబర్ తలంచెను. ఎందుకంటే ముడిపదార్థాలు లభించే స్థలం నుంచి మరొక స్థలానికి రవాణా చెయ్యటంలో, రవాణా ఖర్చులు మినహాయిస్తే అసలు ధరలలో అంత పెద్దగా మార్పు వుండదని వెబర్ అభిప్రాయం. కనుక రవాణా వ్యయాలు, శ్రామిక వ్యయాలు అత్యంత ముఖ్యమైనవిగా భావించెను. ఈ అంశాలను ప్రాంతీయ అంశాలుగా పేర్కొనటం జరిగింది. వెబర్ తన స్థల నిర్ణయ సిద్ధాంతంలో ఈ దిగువ పేర్కొన్న ప్రమేయాలను చెయ్యటం జరిగింది.

### 2.4.3 ప్రమేయాలు :

ఎ) ముడిసరుకులు లభ్యమయ్యే ప్రదేశాలు స్థిరమైనవిగా వుంటాయి.

బి) ఉత్పత్తికి సంబంధించిన వినియోగ కేంద్రాలు, వాటి పరిమాణం తెలిసినవై వుండాలి.

సి) శ్రామికులను అందుబాటు చేయుటకు గాను కొన్ని నిర్దిష్టమైన స్థావరాలు వుంటాయి.

డి) శ్రామికులకు గమనశీలత (Mobility) వుండదు.

ఇ) ప్రతీ శ్రామిక స్థావరం నుంచీ అపరిమితమైన శ్రమ సప్లయి స్థిరరేటు వద్దనే అందుబాటులో వుంటుంది.

ఎఫ్) కొన్ని స్థిర వినియోగ కేంద్రాలు వుంటాయి.

### 2.4.4 రవాణా వ్యయాలు :

రవాణా వ్యయాలు 1) రవాణా చేయవలసిన బరువును బట్టి (Weight to be Transported) మరియు 2) రవాణా చేయవలసిన దూరమును బట్టి (Distance to be covered) నిర్ణయింపబడుతుంది. ముడిపదార్థాలు, మార్కెట్టు పరిమాణాల దృష్ట్యా ఎక్కడైతే అనుకూలమైన రవాణా వ్యయాలుంటాయో ఆ ప్రదేశంలో పరిశ్రమ నెలకొల్పబడుతుంది. అంటే ముడిపదార్థాలు లభ్యమయ్యే కేంద్రాన్ని బట్టీ, వినియోగ కేంద్రాన్ని బట్టీ "స్థల నిర్ణాయక ఆకృతి" (Location Figure) ప్రతీ పరిశ్రమకు ఏర్పడుతుంది. ఇటువంటి ఆకృతికి చెందిన ప్రదేశంలో పరిశ్రమ తన ఉత్పత్తిని చేస్తుంది. ఈ స్థల నిర్ణాయక ఆకృతి రెండు నిబంధనలపై ఆధారపడి వుంటుంది. మొదటిది ఏ రకమైన ముడిపదార్థాలను ఉపయోగిస్తున్నారు; రెండవది ఉత్పత్తిలో ముడిపదార్థాలు మార్పు చెందే పరిణామ క్రమం. పరిశ్రమలలో ఉపయోగిస్తున్న ముడిపదార్థాలను ఎ) సార్వత్రికాలు (Ubiquities) బి) ప్రాదేశికాలు (Localised) గా విభజించవచ్చును. సార్వత్రికాలు అనగా ఎక్కడైనా సర్వ సామాన్యంగా లభ్యమయ్యే ముడిపదార్థాలు. ఉదాహరణకు ఇటుకలు, మట్టి, నీరు. కేవలం ప్రత్యేక ప్రదేశాలలోనే లభ్యమయ్యే ముడిపదార్థాలను ప్రాదేశికాలని అంటారు. ఉదాహరణకు ఇనుప రజను, కలప, బొగ్గు వంటివి. ఈ విభజనను బట్టే సార్వత్రిక పదార్థాల ప్రభావము స్థల నిర్ణయంపై వుండదనీ, ప్రాదేశిక పదార్థాలే స్థలనిర్ణయానికి ముఖ్య కారణమని తెలుస్తుంది. ఉత్పాదనలో ఈ ముడిపదార్థాలు మార్పు పొందే

క్రమం ఆధారంగా వీటిని మళ్ళీ రెండు వర్గాలుగా విభజించవచ్చును. ఇవి (1) శుద్ధ పదార్థాలు (Pure Material) (2) స్థూల పదార్థాలు (Gross Material). ఉత్పాదనా కార్యక్రమంలో, ఏ పదార్థాలైతే వాటి బరువును కోల్పోకుండా ఉత్పాదిత వస్తువులలోకి చోటుచేసుకుంటాయో వాటిని శుద్ధ పదార్థాలుగా చెప్పవచ్చును. ఉత్పత్తి ప్రక్రియలో వాటి బరువును కోల్పోయేవి స్థూల పదార్థాలుగా పరిగణించవచ్చును. కలప, ప్రత్తి, ఉన్ని వంటివి శుద్ధ పదార్థాలకు ఉదాహరణలు కాగా, బొగ్గు, ముడి ఇనుము వంటి ఖనిజాలను స్థూల పదార్థాలకు ఉదాహరణలుగా చెప్పుకోవచ్చును. శుద్ధ పదార్థాలను ఉపయోగించే పరిశ్రమ ముడిపదార్థాల కేంద్రం వద్ద నెలకొల్పినా, లేదా వినియోగ కేంద్రం వద్ద నెలకొల్పినా రవాణా ఖర్చుల విషయంలో తేడా అంతగా వుండదు. కానీ స్థూల పదార్థాలనుపయోగించే పరిశ్రమ రవాణా ఖర్చులలోని తేడాల దృష్ట్యా ముడిపదార్థాల స్థావరం వైపు మొగ్గు చూపుతుంది. ఇందుకనే ఉక్కు పరిశ్రమను బొగ్గు గనులకూ, ఇనుప గనులకూ దగ్గరగా నెలకొల్పుతారు. స్థల నిర్ణయ పరంగా చూస్తే, ఒక పరిశ్రమకు తన స్థల నిర్ణాయక ఆకృతిలోని ముడిపదార్థాల ఆధారమైనా కావాలీ లేదా వినియోగ కేంద్రాలైనా ఆధారం కావాలి. పరిశ్రమలకు సంబంధించి ఈ స్వభావాన్ని తెలుసుకోవటానికి వెబర్ ఒక పరిభాషిక పదాన్ని పరిచయం చేస్తాడు. దీనిని "ముడి సరుకు సూచి" (Material Index) అని అంటాడు.

$$\text{ముడిసరుకు సూచి} = \frac{\text{కేంద్రీకృత ముడిసరుకు బరువు}}{\text{పూర్తయిన వస్తువుల బరువు}}$$

అంటే ముడిసరుకు సూచీ ఒకటి (1) కంటే అధికంగా వుంటే ఆ పరిశ్రమ ముడిపదార్థాల కేంద్రాలచే ఆకర్షింపబడతాయన్నమాట. అదేవిధంగా ముడిసరుకు సూచీ ఒకటి (1) కంటే తక్కువగా వున్న పరిశ్రమ, వినియోగ కేంద్రాలచే ఆకర్షింపబడతాయి. ఈవిధంగా అభిలషణీయమైన కనీస - రవాణా స్థలమును తెలుసుకొనవచ్చును.

### 2.4.5 శ్రామిక వ్యయాలు :

కనీస రవాణా-వ్యయస్థలం అభిలషణీయమైనప్పటికీ, పరిశ్రమ మరి ఇంకొక ప్రాంతం వైపుకు చేరువయ్యే అవకాశం కూడా వుంది. ఇందుకు ముఖ్య కారణం శ్రామిక వ్యయాలు. అంటే శ్రామిక వ్యయాలు అతి తక్కువగా వున్న శ్రామిక స్థావరాల వైపు పరిశ్రమ ఆకర్షించబడుతుంది. కానీ ఈవిధంగా పరిశ్రమ స్థల నిర్ణయం జరిగితే రవాణా వ్యయాలు మరికొంత పెరుగవచ్చు. కనీస రవాణా వ్యయస్థలం నుండి శ్రామిక స్థావరాల వైపుకు పరిశ్రమను తరలించినపుడు కలిగే అదనపు రవాణా వ్యయాలు శ్రామిక వ్యయంలో వచ్చే పొదుపు కంటే తక్కువగా వుంటే, ఆ పరిశ్రమ శ్రామిక స్థావరాలకు చేరువలో స్థాపించబడుతుంది. శ్రామిక స్థావరం వైపు పరిశ్రమ ఆకర్షించబడటం ఈ క్రింది రెండు అంశాలపై ఆధారపడి వుంటుంది.

1) శ్రామిక వ్యయ సూచిక మరియు 2) స్థల నిర్ణాయక భారము.

శ్రామిక వ్యయానికీ ఉత్పాదిత వస్తువు బరువుకు మధ్య వున్న నిష్పత్తిని శ్రామిక వ్యయసూచిక అంటారు. ఉత్పాదనా కార్యక్రమం అంతటిలోనూ రవాణా చేయవలసిన బరువును స్థలనిర్ణాయక భారము అంటారు. శ్రామిక వ్యయ నిష్పత్తికీ స్థలనిర్ణాయక భారానికి మధ్య వున్న నిష్పత్తిని "శ్రామిక గుణకము" (Co-efficient of Labour) అంటారు. శ్రామిక గుణకము ఎంత అధికంగా వుంటే పరిశ్రమలు అంత ఎక్కువగా, శ్రమ వ్యయాలు తక్కువగా వున్న చోటుకు ఆకర్షింపబడతాయి. అంటే పరిశ్రమను కనిష్ట - రవాణా - వ్యయ స్థావరం నుంచి పారిశ్రామిక స్థావరాల వైపుకు తరలించడం శ్రామిక వ్యయాల వైవిధ్యాలను బట్టే ఉంటుంది.

### 2.4.6 ద్వితీయ కారణాలు :

వెబర్ స్థలనిర్ణయానికి గల కారణాలను విశ్లేషిస్తూ, కేంద్రీకృత కారకాలు (Agglomerative Factors), వికేంద్రీకరణ కారకాలను (Deglomerative Factc rs) తరువాతి అంశాలుగా పేర్కొన్నాడు. పరిశ్రమలను ఒకే దగ్గర కేంద్రీకృతమయ్యే విధంగా ఆకర్షించడాన్ని కేంద్రీకృత అంశంగా పరిగణించాడు. పరిశ్రమలు ఒకే ప్రాంతంలో గుమిగూడే విధంగా కాక, ఆ ప్రదేశం నుంచి చెదరగొట్టి ఇతర ప్రాంతాలకు మళ్ళించడాన్ని వికేంద్రీకరణ అంశంగా పేర్కొన్నాడు. కేంద్రీకరణ శక్తుల వలన ముఖ్యంగా బహిర్గత ఆదాయాలు పరిశ్రమకు లభిస్తాయి. అయితే కేంద్రీకృత, వికేంద్రీకృత ధోరణులు రెండూ రెండు వ్యతిరేక శక్తులుగా ప్రభావం చూపిస్తాయి. అందుచేత కేంద్రీకరణ వలన ఉత్పన్నమయ్యే అత్యధిక స్థలం ధర వగైరా వంటి అనర్థాలే వికేంద్రీకరణ శక్తి పెరగటానికి ముఖ్య కారణం.

### 2.4.7 విభిన్న స్థల నిర్ణయం (Spl.. - in - Location) :

ఒకే పరిశ్రమను విభజించి, విభిన్నమైన స్థలాలలో నెలకొల్పే అవకాశం వుందని వెబర్ తన సిద్ధాంతంలో సూచించాడు. అంటే ఉత్పత్తిలో ప్రథమ దశను ముడిసరుకు లభించే చోటులోనూ, తరువాత దశలు మార్కెట్టు కేంద్రాలకు చేరువలోనూ నిర్వహింపబడతాయి. ఉదాహరణకు కాగితపు పరిశ్రమలో ఉపయోగించే కాగితపు గుజ్జు (Pulp) దొరికేచోట ప్రథమ దశనూ, వినియోగ కేంద్రానికి దగ్గరగా తరువాత దశలనూ చేపడ్తారు. విభిన్న స్థల నిర్ణయం ప్రస్తావించిన తరవాత వెబర్ జోడీ స్థల నిర్ణయం గురించి వివరిస్తాడు.

### 2.4.7 జోడీ స్థల నిర్ణయం (Locati onal Coupling) :

జోడి స్థల నిర్ణయం వెబర్ అభిప్రాయంలో ఈ క్రింది రెండు రకాలుగా వుంటుంది.

1) ముడిసరుకులకు సంబంధించిన జోడీ స్థల నిర్ణయం (Locational coupling in connection with Raw materials), మరియు
2) వినియోగ కేంద్రాలకు సంబంధించిన జోడీ స్థల నిర్ణయం (Locational coupling in connection with Markets).

మొదటి పరిశ్రమ ముడిసరుకు రెండవ పరిశ్రమకు ఉపవస్తువు (By-Product) అయినప్పుడు, మొదటి పరిశ్రమ స్థలనిర్ణయం రెండవ పరిశ్రమకు చేరువలో నెలకొల్పిన ఎడల దానిని ముడిసరుకులకు సంబంధించిన జోడీ స్థలనిర్ణయం అంటారు. మొదటి పరిశ్రమ, రెండవ పరిశ్రమ వినియోగ కేంద్రపు సృష్టికి కారణమయినప్పుడు, మొదటి పరిశ్రమకు చేరువలో రెండవ పరిశ్రమ నెలకొల్పితే, దానిని వినియోగ కేంద్రాలకు సంబంధించిన జోడీస్థల నిర్ణయమని అంటారు.

### 2.4.8 విమర్శ :

వెబర్ సిద్ధాంతం ఎంతో ఉపయోగకరమయినప్పటికీ, ఈ స్థల నిర్ణయ సిద్ధాంతంలో వున్న కొన్ని లోపాల వలన ఈ క్రింది విమర్శకులకు గురి అయ్యింది.

1) రవాణా వ్యయాలు వెబర్ సిద్ధాంతం ప్రకారం, రవాణా చేయవలసిన బరువును బట్టీ మరియు రవాణా చేయవలసిన దూరమును బట్టీ నిర్ణయింపబడుతుంది. కానీ వాస్తవంలో స్థల ఆకృతి రవాణా చేయు వస్తువు నాణ్యత (Quality of the goods to be transpoi ted), రవాణా సౌకర్యాన్ని (Type of Transportation) బట్టి కూడా రవాణా వ్యయాలు మారతాయి.

2) ముడిసరుకులకు సంబంధించి వెబర్ చేసిన వర్గీకరణ వాస్తవానికి దూరంగానూ, కృత్రిమంగానూ వుందని విమర్శింపబడింది.
3) శ్రామిక సప్లయికీ కొన్ని నిర్దిష్టమైన శ్రామిక స్థావరాలుంటాయన్న ప్రమేయం విమర్శకు గురి అయ్యింది. శ్రామిక స్థావరాల వద్ద పారిశ్రామిక అభివృద్ధి కొనసాగుతున్నప్పుడు స్థిరవేతనం వద్దనే అపరిమిత శ్రామిక సరఫరా లభ్యమవుతుందన్న ప్రమేయం వాస్తవ విరుద్ధం.
4) స్థిర వినియోగ కేంద్రాలుంటాయని వెబర్ సిద్ధాంతంలోని మరొక ప్రమేయం. కానీ ఉత్పత్తిదారుల మధ్య పోటీ వలన మార్కెట్ల విస్తృతి జరుగుతుందని ఆస్టిన్ రాబిన్సన్ (Austin Robinson) అభిప్రాయపడ్డాడు. సాధారణంగా వినియోగదారులు దేశ వ్యాప్తంగా వుంటారు. అందువలన వినియోగ కేంద్రాలు కొన్ని నిర్దిష్టమైన చోట్లుకే పరిమితమై వుండవు.
5) స్థల నిర్ణయంలో సాంకేతిక గుణకాలు (Technical Co-efficients) ముఖ్య పాత్రను వహిస్తాయని వెబర్ అభిప్రాయపడ్డాడు. కానీ వాస్తవానికి ఒక పరిశ్రమ నెలకొల్పడంలో సాంకేతిక గుణకాలే కాక అన్ని వ్యయాలూ, ధరలూ కూడ ముఖ్య భూమిక వహిస్తాయి.

## 2.5 ఫ్లొరెన్సు స్థలనిర్ణయ సిద్ధాంతం :

ఆగమన పద్ధతి ప్రాతిపదికపై సార్జంటు ఫ్లొరెన్సు తన పారిశ్రామిక స్థల నిర్ణయ సిద్ధాంతాన్ని రూపొందించెను. ఫ్లొరెన్సు తన సిద్ధాంతంలో ఒక ప్రాంతానికి, పరిశ్రమకు వున్న సంబంధం కన్నా పరిశ్రమకూ వృత్తి ఉద్యోగాలలో వున్న మొత్తం శ్రామిక జనాభా వ్యాప్తికీ మధ్య గల సంబంధం అత్యంతో కీలకమైనదని భావించెను. పారిశ్రామిక స్థల నిర్ణయాంశాలను కొలవడానికి స్థలనిర్ణయ భాగఫలము (Location Quotient) మరియు స్థానికీకరణ గుణకము (Co-efficient of Localisation) అను రెండు కొలమానాలను సాంఖ్యాక పంథాలో సూచించెను. స్థల నిర్ణయ భాగఫలమునుపయోగించి ఒక పరిశ్రమ ఒక ప్రాంతంలో ఎంతమేరకు కేంద్రీకృతమైవుందన్న (Degree of Concentration) అంశాన్ని తెలుసుకొనవచ్చును. స్థానికీకరణ గుణకము ద్వారా కేంద్రీకృతమవ్వడానికి గల పరిశ్రమల ప్రవృత్తిని (Propensity to concetrate) కనుగొనవచ్చును.

### 2.5.1 స్థల నిర్ణయ భాగఫలము :

స్థలనిర్ణయ భాగఫలమును స్థలనిర్ణయాంశము (Location Factor) అని కూడా అనవచ్చును. ఒక ప్రాంతంలో పారిశ్రామిక కేంద్రీకరణ స్థాయిని సూచించేది-స్థలనిర్ణయ భాగఫలము. దీనిని తెలుసుకునేందుకు ఈ క్రింది రెండు పద్ధతులను ఉపయోగిస్తారు.

1. పరిశ్రమలో వున్న మొత్తం ఉద్యోగితలో ఒక ప్రదేశపు వాటాను మొత్తం ఉద్యోగిత జనాభాలో ఆ ప్రదేశపు వాటా చేత భాగించడం.
2. ఒక ప్రదేశపు ఉద్యోగితలో ఒక పరిశ్రమ వాటాను దేశ మొత్తం ఉద్యోగిత జనాభాలో ఆ పరిశ్రమ ఉద్యోగిత వాటా చేత భాగించడం.

అయితే ఈ రెండు పద్ధతులూ ఒకే విధమైన ఫలితాన్ని ఇస్తాయన్న విషయం ఈ దిగువ సమీకరణ ద్వారా వివరించవచ్చును.

$$\therefore \frac{A}{C} x \frac{B}{D} = \frac{A}{B} x \frac{C}{D}$$

A = పరిశ్రమ మొత్తం ఉద్యోగితలో ఒక ప్రదేశపు వాటా

B = పరిశ్రమలో వున్న మొత్తం ఉద్యోగిత

C = మొత్తం ఉద్యోగితాజనాభాలో ప్రదేశపు వాటా

D = మొత్తం ఉద్యోగితా జనాభా

ఒక పరిశ్రమ స్థలనిర్ణయ భాగఫలము ఒకటి (1) అయితే, అప్పుడు ఆ పరిశ్రమ హెచ్చు తగ్గులు లేకుండా అన్ని ప్రాంతాలకూ సమవ్యాప్తంగా వుందనీ, భాగఫలము ఒకటి (1) కన్నా తక్కువగా వుంటే ఆ ప్రాంతానికి ఆ పరిశ్రమలో ప్రాధాన్యత లేదనీ, భాగఫలము ఒకటి (1) కన్నా ఎక్కువగా వుంటే ఆ పరిశ్రమ ఆ ప్రాంతంలోనే కేంద్రీకృతమై వుందని అర్థం.

ఈ విధంగా స్థలనిర్ణయ భాగఫలంతో ఒక ప్రాంతంలో పరిశ్రమ ఎంత మేరకూ కేంద్రీకృతమై వుందో తెలుసుకొని, తద్వారా పారిశ్రామిక ప్రాంతీయ వ్యాప్తి విధానాన్ని రూపొందించవచ్చును.

### 2.5.2 స్థానికీకరణ గుణకము :

స్థానికీకరణ గుణకముతో పరిశ్రమల స్థానికీకరణ ప్రవృత్తిని తెలుసుకొనవచ్చును. ఫ్లొరెన్సు తన సిద్ధాంతంలో స్థానికీకరణ గుణకమును లెక్కించుటకు ఈ దిగువ పద్ధతిని సూచించాడు.

మొదట ఒక పరిశ్రమకు సంబంధించి ఆ పరిశ్రమలో నున్న కార్మికుల ప్రాంతీయ శాతాన్ని లెక్కకట్టాలి. తరువాత అన్ని ప్రాంతాలకూ సంబంధించి కార్మికుల ప్రాంతీయ శాతాన్ని లెక్కకట్టాలి. ఈ రెండు శాతాల మధ్య విచరణలను (Deviations) తీసి, అప్పుడు వాటిలో ధనాత్మక విచరణలను (Positive Deviations) అన్నింటినీ కలిపి, ఆ వచ్చిన మొత్తాన్ని నూరు (100) తో భాగించిన ఎడల వచ్చేదే స్థానికీకరణ గుణకం అంటారు.

పరిశ్రమలను, స్థానికీకరణ గుణకమును బట్టి

ఎ) తక్కువ స్థానికీకరణ గల పరిశ్రమలని,

బి) అధిక స్థానికీకరణ గల పరిశ్రమలని,

సి) మాధ్యమిక స్థానికీకరణ గల పరిశ్రమలని మూడు వర్గాలుగా విభజించవచ్చును.

స్థానికీకరణ గుణకం చాలా స్వల్పంగా వుంటే పరిశ్రమ దేశవ్యాప్తంగా వ్యాప్తి చెందే ప్రవృత్తినీ, ఈ గుణకం అధికంగా వుంటే ఆ పరిశ్రమ కొన్ని ప్రాంతాలలో మాత్రమే కేంద్రీకృతమయ్యే ప్రవృత్తిని కలిగి వుంటాయి. మాధ్యమిక స్థానికీకరణ గుణకం గల పరిశ్రమలు కూడా చాలా చోట్ల మనగలవు.

### 2.5.3 విమర్శ :

ఫ్లొరెన్సు సిద్ధాంతం, వెబర్ సిద్ధాంతం కన్నా వాస్తవిక దృష్టితో విశ్లేషించబడినప్పటికీ, ఈ సిద్ధాంతము కొన్ని విమర్శలకు గురి అయ్యింది. ముఖ్యంగా వాటిని ఈ క్రింది విధంగా చెప్పుకోవచ్చును.

1) ఫ్లొరెన్సు సూచించిన కొలమానాలతో నెలకొనివున్న పరిశ్రమల ప్రాంతీయ పంపిణీ ఏవిధంగా వుందో తెలుసుకోవచ్చునే కానీ, ఒక పరిశ్రమ ఒక ప్రాంతంలో ఏ కారణాల వల్ల స్థిరపడివుందో తెలుసుకోవటానికి అవకాశం లేదు.

2) ఫ్లొరెన్సు ప్రతిపాదించిన స్థలనిర్ణయ భాగఫలం బట్టి ఒక పరిశ్రమ ఒక ప్రాంతంలో ఎంతమేరకు కేంద్రీకృతమై వుందన్న అంశాన్ని కూడా ఖచ్చితంగా ప్రతిసారీ తెలుసుకోలేము. ఎందుకంటే స్థలనిర్ణయ భాగఫలం కేవలం కార్మికుల సంఖ్యపైనే ఈ సిద్ధాంతం ప్రకారం ఆధారపడి వుంటుంది. కార్మికుల సంఖ్యకు బదులు ఒక్కొక్క ప్రాంతంలోని ఉత్పత్తిని ఆధారంగా చేసుకుని లెక్కకడితే, ఫ్లొరెన్సు సూచించిన కొలమానాలు మెరుగైన ఫలితాలను ఇస్తాయి.

3) దేశమంతటికి ఆ పరిశ్రమకు సంబంధించిన స్థానికీకరణ గుణకము ఒక్కటే వుంటుంది. అందుచేత దీనిని లెక్కించిన తరువాత ఆ దేశంలోని పారిశ్రామిక రీతి (Pattern) మార్పు చెందినట్లయిన ఈ గుణకము ఆ దేశానికి నిరుపయోగకరంగా తయారవుతుంది. అందుచేత ఈ గుణకం ద్వారా వాస్తవిక పరిస్థితులను అంచనావేసి, సరి చూచుకోవడానికి మాత్రమే సహకరిస్తుంది.

### 2.5.4 సమన్వయము :

వెబర్, ఫ్లొరెన్సు ప్రతిపాదించిన సిద్ధాంతాలు రెండూ కొన్ని విమర్శలకు గురి అయినప్పటికీ, వారిరువురూ ఈ సిద్ధాంతాలలో పొందుపరచిన అంశాలు, పారిశ్రామిక స్థలనిర్ణయ సమస్యను అవగాహన చేసుకోవటానికి ఎంతగానో సహకరిస్తాయి. నెలకొనివున్న పరిశ్రమల నైఖరులకు గల కారణాలను అర్థం చేసుకోవటానికి వెబరు సిద్ధాంతం సహాయపడుతుంది. ప్రాంతీయాభివృద్ధిని దృష్టిలో వుంచుకొని ఎటువంటి పరిశ్రమలను ఏ ప్రాంతాలకు తరలించవచ్చునన్న సమస్యలను పరిష్కరించటానికి ఫ్లొరెన్సు అందించిన కొలమానాలు మార్గదర్శకంగా వుంటాయి. అందుచేత ఈ రెండు సిద్ధాంతాలలోనూ పేర్కొని వున్న ముఖ్యమైన అంశాలను జాగ్రత్తగా జత చేసుకుంటూ వినియోగించినట్లయితే మంచి ఫలితాలు పొందవచ్చును.

## 2.6 సారాంశము :

పారిశ్రామిక స్థలనిర్ణయంలో వెబర్ సిద్ధాంతమూ, ఫ్లొరెన్సు సిద్ధాంతమూ ఎంతో ప్రాముఖ్యం సంతరించుకున్నాయి. వెబర్ ప్రతిపాదించిన "శుద్ధ సిద్ధాంతం" "నిగమన పద్ధతి" ని అనుసరించి వ్రాయబడింది. ఫ్లొరెన్సు సిద్ధాంతంలో పొందుపరచిన సూచీ సంఖ్యల పద్ధతి "ఆగమన పద్ధతి" లో రూపొందించబడింది. ఈ రెండు సిద్ధాంతాల సారాంశాన్ని జాగ్రత్తగా జోడించి ఉపయోగించుకుంటే మన దేశం యొక్క స్థలనిర్ణయ సమస్యను శాస్త్రీయంగా తర్కించుకొనవచ్చును.

## 2.7 ముఖ్య పదాలు :

నిగమన పద్ధతి
ఆగమన పద్ధతి
సార్వత్రికలు
ప్రాదేశికాలు
స్థలనిర్ణాయక ఆకృతి
శుద్ధ పదార్థాలు
ముడి సరుకు సూచీ
కేంద్రీకృత కారకాలు
వికేంద్రీకృత కారకాలు
విభిన్న స్థల నిర్ణయం
జోడీ స్థలనిర్ణయం
స్థల నిర్ణయ భాగఫలము
స్థానికీకరణ గుణకము

## 2.8 నమూనా ప్రశ్నలు :

1) వెబర్ పరిశ్రమ స్థలనిర్ణయ సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా వివరింపుము.
2) పారిశ్రామిక స్థలనిర్ణయ విశ్లేషణ దృష్ట్యా ముడిసరుకుల వర్గీకరణలను నీవు సమర్థిస్తావా?
3) సార్జంటు ఫ్లొరెన్సు యొక్క పారిశ్రామిక స్థలనిర్ణయ సిద్ధాంతమును తెలుపుము?
4) స్థలనిర్ణయ భాగఫలము, స్థానికీకరణ గుణకమును గూర్చి సంక్షిప్త వ్యాఖ్య వ్రాయుము.
5) పారిశ్రామిక స్థలనిర్ణయ సిద్ధాంతం దృష్ట్యా స్థలనిర్ణయాన్ని ప్రభావితం చేసే కారకాలను వివరింపుము.

## 2.9 చదువదగిన గ్రంథాలు :


1. R. Bala Krishna„ : "Regional Planning in India", (Banglore Printing and Publishing Co., Ltd.., Bangalore), 1948.
2. M.M. Mehta, : "Structure of Indian Industries" (Popular Book Depot, Bombay), 1961.
3. M.M. Mehta : "Theory of Location - A critical Analytical Study" (Allahabad), 1948.
4. Barthwal, R.R. : "Industrial Economics" (Wiley Eastern Limited), New Delhi. (1984).
5. Sandesara, J.C. : "Industrial Policy and Planning, 1947-91". Sage Publications, New Delhi (1992).
6. S.C. Kuchhal : "The Industrial Economy of India", Chaitanya Publishing House, Allahabad. (1989).
7. K.V. Sivayya & V.B.M. Das : "Indian Industrial Economy" (S. Chand & Company Ltd., New Delhi), 2001.


- ఆచార్య కె. శివప్రసాద్

పాఠం - 3

# పరిశ్రమల స్థల నిర్ణయాన్ని ప్రభావితం చేసే కారకాలు మరియు ఇండియాలో పరిశ్రమల స్థలనిర్ణయ క్రమబద్ధీకరణ మరియు నియంత్రణలు

విషయక్రమం :


3.0 లక్ష్యం

3.1 ఉపోద్ఘాతము

3.2 పరిశ్రమల స్థల నిర్ణయాన్ని ప్రభావితం చేసే కారకాలు - సంక్షిప్త వివరణ

3.2.1 సాంకేతిక కారకాలు

3.2.2 ఆర్థిక మరియు అవస్థాపనా కారకాలు

3.2.3 ఇతర అంశాలు

3.3 పరిశ్రమల స్థల నిర్ణయాన్ని ప్రభావితం చేసే కారకాలపై సమగ్ర వివరణ

3.4 ఇండియాలో పరిశ్రమల స్థల నిర్ణయ క్రమబద్ధీకరణ మరియు నియంత్రణలు

3.4.1 సంస్కరణ ముందు కాలంలో పరిశ్రమల స్థలనిర్ణయ క్రమబద్ధీకరణ మరియు నియంత్రణలు

3.5 సారాంశము

3.6 ముఖ్య పదాలు

3.7 స్వయం సమీక్షా ప్రశ్నలు

3.8 చదవవలసిన పుస్తకాలు


## 3.0 లక్ష్యము :

ఈ పాఠ్యభాగము చదువుట ద్వారా క్రింది అంశాలను తెలుసుకోగలము :

- పరిశ్రమల స్థల నిర్ణయాన్ని ప్రభావితం చేయు అంశాలు
- ఇండియాలో పరిశ్రమల స్థల నిర్ణయంల్లో క్రమబద్ధీకరణ మరియు నియంత్రణలు
- స్థల నిర్ణయంలో ఆయా పారిశ్రామిక తీర్మానాల కాలంలో తీసుకున్న చర్యలు మొదలగునవి.

పారిశ్రామిక అర్థశాస్త్రము అభ్యసించు వారికి తప్పనిసరిగా ఈ విషయాలపై అవగాహన అవసరం.

## 3.1. ఉపోద్ఘాతము :

ఆధునిక కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే అంశాల్లో పరిశ్రమల స్థాపన మరియు వాటి విస్తరణలు ప్రధానమయిన అంశాలుగా చెప్పవచ్చును. వెనుకబడిన దేశాల అభివృద్ధి వేగవంతమగుటకు పారిశ్రామికీకరణ ఆవశ్యకత అత్యంత ముఖ్యమయిన అంశం. అభివృద్ధిచెందిన దేశాల జాతీయాదాయాల్లో పరిశ్రములు లేదా పారిశ్రామిక రంగం నుండి

సుమారుగా 50 శాతం ఉండగా వెనుకబడిన దేశాల్లో 20శాతం మించిలేదంటే అతిశయోక్తి కాదు. ఈ దేశాల్లో పారిశ్రామికీకరణకు అనుకూలమయిన పరిస్థితులను ఏర్పరచుకోవడంలో ప్రారంభస్థాయిలోనే ఉన్నాయని చెప్పవచ్చు. పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం, మూలధనకల్పన, అవస్థాపన సౌకర్యాలు వెనుకబడిన అల్పాదాయ దేశాల్లో తక్కువగా ఉంటాయి. మనదేశంలో బ్రిటిష్ పాలనా కాలం నుండి పరిశ్రమల స్థాపన విషయంపై అనేక విధానాలు రూపొందించినా 'స్వేచ్ఛా వ్యాపార విధానాలు' (Laisset faire) వల్ల ఒడిదుడుకులకు లోనయినాయి. బ్రిటిష్ పాలనాకాలంలో పరిశ్రమల స్థల నిర్ణయాన్ని, ఉత్పత్తి చేయవలసిన వస్తువులను ప్రభుత్వమే నిర్ధారించే పరిస్థితులు ఎక్కువగా కనిపిస్తాయి. కలకత్తా, మద్రాసులలో పారిశ్రామిక ప్రదర్శనా కేంద్రాలను ఏర్పరచి కొన్ని పరిశ్రమలను నెలకొల్పారు. తరువాత కాలంలో బ్రిటన్‌లో ఏర్పడిన పరిణామాలు దేశీయంగా పరిశ్రమల స్థాపనకై ప్రభావం చూపింది. చేతివృత్తి, హస్తకళా తయారీ వస్తు ఉత్పత్తుల విషయంలో కూడా మార్పులు సంభవించి వ్యవసాయరంగం వైపు శ్రామికులు తరలివెళ్ళారు. ఆ విధంగా పాలనా పరమయిన అంశాలు నూతన పరిశ్రమల స్థాపనకు ఆటంకాలుగా ఏర్పడనవి. ప్రస్తుత పరిస్థితుల్లో కూడా పరిశ్రమల విషయంలో ముఖ్యంగా వాటి స్థల విషయంలో పాలనాపరమయిన అంశాలేకాక చాలా కారకాలు ప్రభావితం చూపుతున్నాయి. వీటి గురించి తెలుసుకోవడం ఎంతైనా అవసరం.

## 3.2 పరిశ్రమల స్థలనిర్ణయాన్ని ప్రభావితం చేసే అంశాలు గూర్చి సంక్షిప్త వివరణ :

పరిశ్రమల స్థాపన లేదా ఒక ప్రాంతంలో పరిశ్రమల కేంద్రీకరణకు అనేక అంశాలు ఆకర్షిస్తాయి. పరిశ్రమల స్థాపనలో ఉత్పత్తి కారకాల యొక్క ఆవశ్యకత చాల ఉంటుంది. పరిశ్రమల యాజమాన్యం ఉత్పత్తికి అవసరమయిన ఉత్పత్తి కారకాలను వేరు వేరు ప్రదేశాల నుండి సేకరించుట జరుగుతుంది. ఆ సందర్భాలలో రవాణా మరియు ఇతర వ్యయాలు మిళితమై ఉంటాయి. కారకాల సమీకరణతో పాటుగా ఉత్పత్తిని ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతాలకు తరలించి విక్రయించవలసి వుంటుంది. ఇతర ప్రాంతాల్లో వస్తువులను తరలించి విక్రయించుటలో రవాణా మరియు అమ్మకం వ్యయాలను భరించవలసి ఉంటుంది. ఈ కారకాలే కాకుండా అన్ని ప్రదేశాలు పరిశ్రమలకు ఆర్థికంగా సమర్ధవంతంగా ఉండకపోవచ్చు. అందువల్ల ఏదో ఒక అనుకూల అంశాన్ని పరిగణనలోనికి తీసుకొని పరిశ్రమ స్థాపనకు స్థల నిర్ణయాన్ని చేసుకోవలసి ఉంటుంది. అయితే ఏ అంశాన్ని పరిగణనలోనికి తీసుకోవాలి అనే విషయం ఎంపిక అంత సులభమయిన విషయం కాదు. అనేకమైన సాంకేతిక అంశాలు ఆర్థిక మరియు సంస్థాగత కారకాలు వాటిని ప్రేరేపించుట లేదా ఒత్తిడి చేయుట జరుగుతుంది. అందువల్ల వాటిని విస్తృతంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది.

ముందుపాఠాల్లో పరిశ్రమల స్థలనిర్ణయాన్ని గురించి సిద్ధాంతపరంగా వివరించుట జరిగింది. ఆయా ఆర్థికవేత్తల విశ్లేషణను గ్రహించినట్లయితే పరిశ్రమల స్థలనిర్ణయాన్ని అనేక అంశాలు ప్రభావితం చేస్తాయని, ఏదో ఒక కారకంవల్ల వాటి స్థలనిర్ణయం వీలుకాదని తెలుస్తుంది. సిద్ధాంతాల విశ్లేషణలో జర్మనీ దేశ ఆర్థికవేత్త వెబర్ మహాశయుడు ప్రముఖులుగా చెప్పవచ్చు. పరిశ్రమలకు కావలసిన ముడిపదార్థాలు మరియు తయారీ వస్తువుల మార్కెటింగ్‌కు అయ్యే రవాణా ఖర్చులు శ్రమవ్యయాలలో ఆదాలు మొదలైన ప్రధాన అంశాలు పరిశ్రమల స్థలనిర్ణయాన్ని ప్రభావితం చేస్తాయని వివరించగా పారిశ్రామిక కేంద్రీకరణ వల్ల వచ్చే బహిర్గత ఆదాలు స్థల నిర్ణయంలో ప్రధాన కారకాల పాత్ర పోషిస్తాయని వివరించాడు. మరో కోణంలో సార్జెంటు ఫ్లారెన్సు పరిశ్రమల స్థల నిర్ణయ సిద్ధాంతాన్ని వివరించాడు. ఈయన ప్రకారం ఒక పరిశ్రమలో ఎంతమంది శ్రామికులు ఆ ప్రదేశంలో పనిచేస్తున్నారో తెలుసుకొని ఆ సంఖ్యను మొత్తం శ్రామిక జనాభాతో భాగిస్తే వచ్చే లొకేషన్ కోషంటు మరియు ప్రాంతీయకరణ గుణకను పరిశ్రమల స్థల నిర్ణయంలో ప్రధాన అంశాలుగా పేర్కొన్నాడు. ఈ రెండు సిద్ధాంతాల్లో గల అంశాలు పరిశ్రమల స్థల నిర్ణయంలో కారకాలుగా భావించినప్పటికీ వీటితోపాటు అనేక అంశాలు పరిశ్రమల స్థాపన, స్థల నిర్ణయాన్ని ప్రభావితం చేస్తాయి.

పరిశ్రమల స్థాపనకు గల ప్రధానకారణం లాభాల ఆర్జన. వ్యవస్థాపకుడు లాభాలే ప్రధాన ధ్యేయంగా పరిశ్రమలను నెలకొల్పుతాడు. లాభాలు అధికం కావాలని భావించినపుడు వీలయినంతవరకు తక్కువ ఉత్పత్తి వ్యయాలు ఉండేలా జాగ్రత్త పడతాడు. ప్రొఫెసర్ ఇ.ఎ.జి. రాబిన్‌సన్ మహాశయుడు భావించినట్లుగా వ్యవస్థాపకుడు తన సంస్థ కనిష్ఠ వ్యయస్థాయి వద్ద సంస్థ ఉత్పత్తి కొనసాగేలా జాగ్రత్తపడతాడు. కనిష్ఠ వ్యయాలు ఉండాలంటే ఉత్పత్తి కారకాలను పరిగణనలోనికి తీసుకోవలసి ఉంటుంది. ఉత్పత్తి కారకాల లభ్యత దేశీయ పరిస్థితులను బట్టి ఉంటుంది. అభివృద్ధిచెందుతున్న దేశాల్లో ముఖ్యంగా ఇండియాలో పరిశ్రమ స్థాపనకు అనేక కారకాలు ప్రభావం చూపుతాయి. నిర్దిష్ట ప్రదేశం లేదా ప్రాంతీయ పరిశ్రమల స్థాపన అనునది కాలానుగుణముగా కలిగే మార్పులు కూడా ప్రభావితం చేస్తాయి. ఎందుకంటే అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రణాళికల ద్వారా ప్రాంతీయ సమతౌల్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని వేరు వేరు ప్రదేశాల్లో పరిశ్రమల స్థాపన జరుగుతుంది. ప్రయివేటు రంగంలో స్థాపించే పరిశ్రమల స్థల నిర్ణయంలో ప్రభుత్వ సంస్థల స్థాపన కన్నా కొంచెం భిన్నంగా ఉంటుంది. అందువల్ల ప్రయివేటు రంగ పరిశ్రమలను దృష్టిలో ఉంచుకొని పరిశ్రమల స్థలనిర్ణయాన్ని ప్రభావితం చేయు కారకాలను పరిశీలించుట సమంజసంగా ఉంటుంది.

పరిశ్రమల స్థలనిర్ణయాన్ని నిర్ధారించు అంశాలను సాధారణంగా 3 రకాలుగా విభజించవచ్చును. వాటి స్వభావాన్ని బట్టి ఈ వర్గీకరణ చేయవచ్చు. అవి 1. సాంకేతికపరమయిన కారకాలు 2. ఆర్థిక మరియు అవస్థాపనా కారకాలు 3. ఇతర కారకాలు. వీటి గురించి క్లుప్తంగా తెలుసుకుందాం.

### 3.2.1 సాంకేతిక పరమయిన అంశాలు :

సాంకేతిక పరమయిన అంశాలు ఇంచుమించుగా అన్నీ కూడా భౌతికపరమయినవే. భౌగోళికపరమయిన భూమి, కొన్ని పరిశ్రమలకు అనుకూలమయిన నేల, ముడి సరుకులు, ప్రజలు (శ్రామిక, వినియోగ వర్గం), అనుకూలమయిన వాతావరణ పరిస్థితులు మొదలయిన భౌతిక పరమయిన సాంకేతిక అంశాలు. పరిశ్రమలకు అవసరమయిన భూమి లభించే ప్రదేశాలకు పరిశ్రమలు తరలివెళతాయి. భూమి నుండి లభించే ముడిసరుకులు నాణ్యత కలిగి ఉంటే ఉత్పత్తిదారునికి గల ఉపాంత మూలధన సామర్థ్యం పెరుగుతుంది. అటవీ ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తికారకాలు, ఖనిజాలు మరియు ఆయా పరిశ్రమలలో పూర్తికాని వస్తువులు మొదలగునవి కూడా మొదలగనవి కూడా పరిశ్రమలపరంగా సాంకేతిక అంశాలు. రవాణా సౌకర్యాలకు సంబంధించిన రైల్వే, రోడ్డు, నీరు, గాలి /వాయుమార్గాలు, నైపుణ్యం గల నాణ్యత మరియు పరిమాణం గల మానవవనరులు, శక్తివనరులు లభ్యత, త్రాగునీరు మరియు పరిశ్రమలకు అవసరమయిన నీటి సరఫరా సౌకర్యాలు, వాతావరణ పరిస్థితులు మొదలయినవి సాంకేతిక అంశాలుగా పేర్కొంటారు.

### 3.2.2. ఆర్థిక మరియు అవస్థాపనా కారకాలు :

పరిశ్రమల స్థల నిర్ణయంలో ప్రభావితం చేసే రెండవ అంశం ఆర్థిక మరియు అవస్థాపనా కారకాలు. వీటిలో ప్రధానమయినవి ఉత్పత్తికారకాల ధరలు, ప్రభుత్వం విధించే పన్నుల రేటు లేదా స్థాయి, పరిశ్రమల స్థాపించవలసిన ప్రదేశాల్లో గల మార్కెటు పరిస్థితులు, (దేశీయంగాను మరియు అంతర్జాతీయంగాను) శ్రామికశక్తి నాణ్యత, అవస్థాపనా సౌకర్యాల లభ్యతాస్థాయి, విద్య, వైద్యపరమయిన సౌకర్యాలు, విత్త సౌకర్యాలు - బ్యాంకులు, పెట్టుబడి సంస్థలు, మూలధన మార్కెట్లు మొదలగునవి. వీటి లభ్యత మరియు అనుకూల పరిస్థితులనుబట్టి పరిశ్రమల స్థలనిర్ణయం ఆధారపడి ఉంటుంది. వీటితోపాటుగా క్రింది అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. స్థానికంగా గల మార్కెట్లు, ఎగుమతీ దిగుమతులకు గల మార్కెటు పరిస్థితులు, భూమి మరియు భవనాల ధరలు, అవస్థాపనా సౌకర్యాల ధరల (రవాణా ఛార్జీలు, శక్తి టారిఫ్, నీటి సరఫరా ధరలు మొదలగునవి) నాణ్యతను, నైపుణ్యాన్నిబట్టి చెల్లించవలసిన వేతన, జీతభత్యాలు, స్థానిక జీవన వ్యయస్థాయి, పన్ను రాయితీలు, విత్తవనరుల

సమీకరణకు అవసరమయ్యే వ్యయాలు, పరిశ్రమల నిర్మాణ పరిస్థితులు, పరిశ్రమలు స్థాపించదలచిన ప్రదేశాల్లో గల పారిశ్రామిక సంబంధాలు మరియు శ్రామిక సంఘాల పనితీరు, జనాభా సంబంధమయిన అంశాలు (వయస్సు, సెక్స్ కాంపోజిషన్, అక్షరాస్యత, వృత్తిపరమయిన నైపుణ్యం మొదలగునవి) స్థానికంగా లభించే ఆరోగ్యపరిస్థితులు, గృహవసతి సౌకర్యాలు, పాఠశాలలు, క్లబ్బులు మరియు ఇతర పునః నిర్మాణ సెంటర్ల సౌకర్యాలు మరియు సమాచార సౌకర్యాలు మొదలగునవి కూడా ఆర్థిక మరియు అవస్థాపన కారకాలుగా చెప్పవచ్చును. ఈ అంశాలన్నీ పరిశ్రమల స్థల నిర్ణయాన్ని ప్రభావితం చేస్తాయి.

### 3.2.3 ఇతర అంశాలు లేదా కారకాలు :

పైన వివరించిన సాంకేతిక పరమయిన అంశాలు మరియు ఆర్థిక మరియు అవస్థాపనా కారకాలు మినహా మిగిలిన అంశాలను ఇతర అంశాలు లేదా కారకాలుగా పేర్కొనవచ్చు. వీటిని కూడా 2 రకాలుగా విభజించవచ్చును. ఒకటి నూతన సంస్థల స్థాపనకు సంబంధించిన ప్రభుత్వ విధానాలు, రెండు వ్యక్తిగత కారణాలు. అనేక దేశాల ప్రభుత్వాలు వేగవంతమయిన పారిశ్రామికీకరణకు గాను నూతన పారిశ్రామిక విధానాలను ప్రవేశపెడుతున్నాయి. అందులో భాగంగా అనేక రూపాల్లో ప్రోత్సహిస్తున్నారు. పరిశ్రమ స్థాపనలో ఉ ్యమదారుడు విధానాలను జాగ్రత్తగా ముందుగా పరిశీలించాలి. ఒక వేళ ఉద్యమదారుడు స్థల నిర్ణయంలో తన సొంత నివాస స్థ ం లేదా నగర/పట్టణ ప్రదేశాన్ని ఎన్నుకునేటపుడు ఆర్థిక అంశాలను విస్మరించవలసి ఉంటుంది. చారిత్రాత్మక సంఘటనా ్థలాలలో పరిశ్రమల స్థాపనలో వివిధ అంశాలను విస్మరించవలసి ఉంటుంది. Jord Deterait ఆటోమొబైల్ పరిశ్రమ Mor ies Oxfort పరిశ్రమ వీటికి ఉదాహరణలుగా చెప్పవచ్చును.

### 3.3 పరిశ్రమల స్థల నిర్ణయాన్ని ( ్రభావితం చేసే అంశాలు - సమగ్ర వివరణ :

పరిశ్రమల స్థల నిర్ణయాన్ని ప్ర ానంగా భూమి మరియు ముడిసరుకుల లభ్యత ప్రభావితం చేస్తాయి. భూమి అన్ని కారకాల కన్నా ప్రత్యేక భూమిక కలిగి ఉంటుంది. పరిశ్రమల స్థల నిర్ణయంలో భూమి అత్యవసరం. ఆర్థిక పరిభాషలో భూమి అనగా కేవల భూ ఉపరితలం యొక్క ారవంతమయిన మరియు పటిష్టం కలిగిన మట్టి మాత్రమే కాకుండా నీరు, ఖనిజాలు, అటవీ సంపదలు, నదులు మరియు స ముద్ర తీర ప్రాంతము మొదలైనవన్నీ భూమిగానే పరిగణించబడుతుంది. పరిశ్రమల స్థాపనకు సమాంతరమయిన భూమి (F lat land) ఉండాలి. రవాణాకు సంబంధించిన నిర్మాణాలకు (Construction of Transport networks) కూడా సమ ్తమయిన భూమి అవసరం. భూమిలో లభించే ఖనిజాలు అన్ని ప్రాంతాల్లో ఒకేలా లభించవు. అందువల్ల ఒక ప్రాంతము నుండి మరో ప్రాంతానికి రవాణా దృష్ట్యా కూడా సమాంతర మట్టం గల ప్రదేశాలే అనువయినవి. పరిశ్రమల స్థాపనకు ఖని ాలు అవసరం ఉన్నపుడు పరిశ్రమల స్థాపన వాటి లభ్యత ప్రాంతంలో ాధ్యపడుతుంది. ఈ విధంగా నాణ్యత కలిగిన మరియు అధిక మొత్తంలో ఖనిజాలు కలిగిన ప్రాంతాలనే పరిశ్రమలు ఆకర్షించబడతాయి. వీటితో పాటు పరిశ్రమల స్థల నిర్ణయా ి ప్రభావితం చేయు మరో కారకం నీటి లభ్యత. కొన్ని పరిశ్రమలకు నీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. అటువంటి పరిశ్ర ులకు నీరు ఒక ప్రధాన ఉత్పత్తి కారకం (Input) గా ఉంటుంది. ఎడారిలో నీరులేకపోవడం వల్ల ఆ ప్రదేశాలు ఉపయోగపడకుండా ిరుపయోగంగా ఉన్నాయి. లేకుంటే ఎంతో విస్తారమయిన సమాంతర ప్రదేశం వల్ల ప్రయోజనముండేది. అవి పరిశ్రమలను ఆకర్షించలేకపోతున్నాయి. భూమి, ఖనిజాలు నీటి లభ్యతతో పాటుగా వాతావరణ పరిస్థితులు కూడా స్థల నిర్ణయకాంశాల్లో ఒకటిగా పేర్కొనబడుచున్నవి. ఉదాహరణకు తేమతో నిండిన వాతావరణ పరిస్థితుల వల్ల ముంబాయి ప్రాంతాల్లో కాటన్ టె ్స్టైల్స్ పరిశ్రమలు స్థాపనకు కారణమయింది. తేమతో నిండిన వాతావరణం వల్ల కాటన్ దారాలు తెగిపోవుటకు అవకాశం చాలా తక్కువ. అలాగే కొన్ని ప్రదేశాల్లో విపరీతమయిన వేడి వల్ల పరిశ్రమల స్థాపన వీలుకాదు. అందువల్ల వాతావరణ ప ిస్థితులు పరిశ్రమల స్థాపనలో లేదా స్థల నిర్ణయంలో గుర్తించదగిన భూమిక కలిగి ఉంటుంది.

ఆధునిక కాలంలో పరిశ్రమలు సొంతగా స్థలాలను కలిగి ఉండకుండా వాటిని అద్దె (Rent) కి తీసుకొని కార్యకలాపాలు కొనసాగించుట జరుగుచున్నది. అందువల్ల ఈ కారకాలకు సంబంధించి ముఖ్యాంశం - భూమికి చెల్లించవలసిన ప్రతిఫలం భాటకం యొక్క స్థాయిని బట్టి పరిశ్రమలు ఆయా స్థలాలను ఆకర్షిస్తున్నాయి. భూమికి గల అనేక ఉపయోగాల వల్ల మరియు మెట్రోపాలిటన్ నగరాల్లో పరిశ్రమలకు అవసరమయిన భూమి కొరతగా ఉండటం వల్ల భూమి ధరలు లేదా భాటకం విపరీతంగా పెరుగుచున్నది. స్థలాలను కొనగల సామర్థ్యం గల సంస్థలు మాత్రమే ఆయా ప్రదేశాలలో పరిశ్రమలను స్థాపించుటకు సిద్ధపడుచున్నాయి. పెట్టుబడులు అధిక మొత్తంలో పెట్టలేని చిన్న వ్యవస్థాపకులు వీటి ధరలను చెల్లించలేక వేరే ప్రదేశాలకు అనగా తక్కువ భూమి ధరలు మరియు భాటకం గల ప్రదేశాలకు పయనం సాగిస్తున్నారు. వీటిని ఎదుర్కొనలేని మధ్యతరహా మరియు చిన్నతరహా పరిశ్రమలు గడ్డు పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుంది. అందువల్ల భూమి ధర కూడా పరిశ్రమల స్థల నిర్ణయాన్ని ప్రభావితం చేస్తుంది. గత రెండు మూడు దశాబ్దాల కాలంలో పరిశ్రమల స్థల నిర్ణయంలో బొంబాయి పరిసర ప్రాంతాలు పింప్రి, (Chinchwad) చించ్‌వాడ్, పూనె మొదలయిన ప్రదేశాలు తక్కువ ధర, అనుకూల వాతావరణం నీటిలభ్యత మొదలయిన కారణాల వల్ల పరిశ్రమలు ఎక్కువగా వెలిసాయి. ఇటీవల కాలంలో పరిస్థితులు వీటికి భిన్నంగా ఉన్నాయని చెప్పవచ్చు.

భూమి సంబంధించిన ప్రదేశాలయిన సముద్రతీర ప్రాంతాలవైపు చేపల పరిశ్రమ అభివృద్ధి చెందుతున్నది. చేపలు సముద్రతీర ప్రాంతంలో ఎక్కువ లభించుట వల్ల దీనికి సంబంధించిన పరిశ్రమలు నెలకొల్పబడుచున్నాయి. వనరుల లభ్యత వల్ల పరిశ్రమలు ఆకర్షించుట జరుగుతుందని దీనిని బట్టి చెప్పవచ్చు. సముద్రతీర చేపలు పరిశ్రమ కూడా నీటిపారుదల సౌకర్యాలు, అనువయిన భూమి ప్రదేశాల్లోనే సాధ్యపడుతుంది. అలాగే పేపరు తయారీ పరిశ్రమలు ఎక్కువగా వెదురు కలప విరివిగా లభించు ప్రాంతముల యందు పంచదార పరిశ్రమలు చెరకు పండించు ప్రాంతముల యందు నెలకొల్పబడుట మనం గమనించవచ్చు. ప్రాంతీయంగా లభించే ముడిపదార్థాలు కొరత ఏర్పడితే పరిశ్రమల స్థలనిర్ణయంలో భవిష్యత్‌లో స్థాపించబోవు పరిశ్రమలకు మరియు ప్రస్తుత పరిశ్రమలపైనా ప్రభావం చూపుతుంది. అవి మరో ప్రాంతానికి తరలిపోవచ్చు. అయితే పరిశ్రమలు ఒకే ప్రాంతం నుండి మరో ప్రాంతానికి తరలిపోవడంలో లేదా వేరే ప్రాంతంలో స్థల నిర్ణయం చేయుటలో అనేక అంశాలు దోహదం చేస్తాయి. ఏది ఏమైనప్పటికీ భూమి మరియు భూమికి సంబంధించిన ఇతర కారణాలు, ముడిపదార్థాలు పరిశ్రమల స్థల నిర్ణయంలో ప్రత్యేక పాత్రను కలిగి ఉంటాయి.

పరిశ్రమల స్థల నిర్ణయంలో ప్రభావితం చూపే మరో కారకం శ్రామికుల లభ్యత. ఉత్పత్తి కారకాల్లో శ్రమకు ప్రత్యేకమయిన స్థానం ఉంది. మిగిలిన ఉత్పత్తి కారకాలను సక్రమంగా వినియోగించుటకు మానవ సంబంధ శ్రమ అవసరముంటుంది. ఉత్పత్తి వ్యయాల్లో మార్పులు శ్రామికుల లభ్యతను బట్టి ఉంటుంది. అందువల్ల తక్కువ ధరకు లేదా వేతనాలకు ఎక్కువ సప్లయి గల ప్రాంతాలు పరిశ్రమల స్థలనిర్ణయంలో చెప్పుకోదగిన పాత్రను కలిగి ఉంటాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వ్యవసాయరంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత ఎక్కువగా ఉంటుంది. అనగా మిగులు శ్రామికులు ఎక్కువగా ఉంటారు. శ్రామిక మిగులుగల దేశాల్లో శ్రామికులు తక్కువ వేతన స్థాయి వద్ద లభించితే శ్రమ ఆధారిత పరిశ్రమలు ఆయాదేశాలకు ఇతర దేశాలకు ఆకర్షించబడతాయి. అలాగే దేశీయంగా పరిశ్రమల స్థాపనకు శ్రామిక సప్లయి ఒక కారకంగా పనిచేస్తుంది. శ్రామికుల లభ్యతతో పాటుగా నైపుణ్యం కలిగిన సాంకేతిక నిపుణులు గల శ్రామికులు లభిస్తున్న ప్రదేశాల్లో పరిశ్రమలు స్థాపించబడుటకు అవకాశాలుంటాయి. శ్రామిక జనాభా లభించే ప్రాంతాల్లో వస్తువులకు డిమాండు ఏర్పడుతుంది. పరిశ్రమ ఉత్పత్తులకు డిమాండు గల ప్రదేశాల్లో ఎక్కువగా పరిశ్రమలు స్థాపనకు అనుకూలంగా ఉంటుంది. నైపుణ్యం లేని శ్రామికులు అవసరం లేని పరిశ్రమలు సర్వసాధారణంగా అధిక జనాభా గల ప్రదేశాల్లో స్థాపించబడతాయి. వారికి కొద్దిపాటి శిక్షణతో సమర్థవంతంగా

వినియోగించుటకు అవకాశం ఉంటుంద్. ఇటువంటి సందర్భాలు అభివృద్ధి చెందుతున్న దేశాల్లో కనిపిస్తాయి. ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్, తయారీ రంగం వంటి పరిశ్రమలకు నైపుణ్యం గల శ్రామికుల అవసరం ఉంటుంది. నైపుణ్యం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గల శ్రామికులు నగరాలు / పట్టణాలలోనే లభ్యమవుతారు. అందువల్ల ఈ తరహా పరిశ్రమలకు నగరాలనే ఎన్నుకోవడం జరుగుతుంది. నాణ్యత, నైపుణ్యం కలిగిన శ్రామికులు విరివిగా లభిస్తేనే ఆ ప్రదేశాల్లో పరిశ్రమలు స్థాపించబడతాయి. కొరతగా ఉండరాదు. శ్రామిక అంశంతోపాటు మొత్తం ఉత్పత్తి వ్యయంలో శ్రామికులకు అయ్యే వ్యయం యొక్క నిష్పత్తి (Ratio) కూడా పరిగణనలోకి తీసుకుంటారు. (వెబరు సిద్ధాంతంలో ఈ విషయాన్ని శ్రామిక వ్యయసూచిక labour cost index గా పేర్కొన్నారు).

అయితే ఇటీవల కాలంలో పరిశ్రమల స్థలనిర్ణయం అనునది శ్రామికుల లభ్యత ప్రదేశాల్లోనే ఉండటం లేదు. ప్రకృతి పరంగా ప్రయోజనాలు గల ప్రదేశాల్లో సహజ వనరులు లభించు ప్రదేశాల్లోను శ్రామిక లభ్యతను పరిగణనలోకి తీసుకోకుండా పరిశ్రమలను స్థాపించుట జరుగుచున్నది. అంతేకాక కనీస వేతన చట్టాలు, శ్రామిక భద్రత వంటి అంశాల వల్ల శ్రామికుల లభ్యత విరివిగా ఉన్నప్పటికీ దాని యొక్క ప్రాధాన్యత అంత ఉపయోగంగా కనిపించటం లేదు. అయితే అన్ని విధాలా ఈ విషయం వాస్తవం కాకపోవచ్చు. ఇప్పటికీ కనీస వేతనాలు కూడా పొందలేని శ్రామికులు ఉన్నారు. మార్కెటు అసంపూర్ణతల వల్ల శ్రామిక చట్టాలు పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదని చెప్పవచ్చు. శ్రామిక సప్లయి గల ప్రాంతాల్లోనే పరిశ్రమలు స్థాపిస్తారనే సిద్ధాంతపరమయిన అంశాలు ప్రస్తుతకాలంలో వాస్తవ రూపం దాల్చటం లేదు. ఏదో ఒక ప్రదేశంలో పరిశ్రమలు స్థాపించి వివిధ పద్ధతుల ద్వారా శ్రామికులను (దేశవ్యాప్తంగా గల శ్రామికులను) ఆయా సంస్థలు నియమించుకోవడం జరుగుచున్నది.

పరిశ్రమల స్థాపనకు మూలధనం మరియు విత్తవనరుల అవసరం ఉంటుంది. పరిశ్రమల పరిమాణం వీటిపై ఆధారపడి ఉంటుంది. పరిశ్రమల పరిమాణం వీటిపై ఆధారపడి ఉంటుంది. వ్యవస్థాపకులు నూరుశాతం పెట్టుబడులను స్వయంగా పెట్టలేరు. అందువల్ల వివిధ మార్గాల ద్వారా వనరుల సమీకరణ చేస్తారు. విత్త వనరులు మరియు మూలధనం లభించు ప్రాంతాలకు పరిశ్రమలు పయనించుటకు ఇదొక కారణం. ప్రాంతీయంగా గల వాణిజ్య బ్యాంకులు సంబంధిత సంస్థలలో పెట్టుబడులు పెట్టుట లేదా ఆర్థిక సహాయం అందించుట జరుగుతుంది. సాధారణంగా ఇటువంటివి చిన్నతరహా పరిశ్రమలై ఉంటాయి. భారీపరిశ్రమలు ప్రస్తుత కాలంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సమకూర్చుకోవలసి ఉంటుంది. అందువల్ల వీటికి భారీ స్థాయిలో విత్త వనరులు అవసరముంటుంది. స్థిర వ్యయం మరియు వర్కింగ్ కేపిటల్ లభ్యమగు ప్రదేశాల్లో ఈ పరిశ్రమలు స్థలాన్ని కేటాయించుకుంటాయి. ద్రవ్యవ మార్కెటు అభివృద్ధి చెందిన ప్రాంతాలు, బ్యాంకు వసతులు, మూలధన మార్కెట్లు, స్టాకు ఎక్స్ఛేంజీలు, విత్త సంస్థలు, అనుకూలమైన వడ్డీరేటు వద్ద సులభంగా ద్రవ్యవనరులు లభించుట చేత భారీతరహా పరిశ్రమలు పట్టణ ప్రాంతాల్లో కేంద్రీకృతమవుతాయి. ఇటువంటి అవసరతలు ఎక్కువగా ప్రయివేటు రంగంలో స్థాపించబడే పరిశ్రమలకు ఉంటాయి. ప్రభుత్వరంగ పరిశ్రమల స్థలనిర్ణయ విషయంలో విత్త సంబంధ అంశాలు అంతగా ప్రాధాన్యతను కలిగి ఉండవు. ప్రభుత్వ శాఖ నిర్వాహణ వల్ల ఇతర సంస్థలపై ఆధారపడే శాతం తక్కువ. అయితే ఇటీవల కాలంలో సంస్కరణల పరంపరలో ప్రభుత్వరంగ సంస్థలకు ప్రయివేటు రంగ సంస్థలకు పెద్ద తారతమ్యం కనిపించడం లేదు. ప్రతి సంస్థ వనరుల సమీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అంతేకాక స్థల నిర్ణయంలో ప్రభుత్వ జోక్యం ఉంటుంది. మొత్తం మీద పైన తెలిపిన సౌకర్యాలు గల ప్రదేశాలను పరిశ్రమలు ఎన్నుకొంటాయి.

సులభతరమయిన మార్కెటు అవకాశాలు కూడా పరిశ్రమల స్థలనిర్ణయాన్ని శాసిస్తాయి. పరిశ్రమలు ఉత్పత్తి చేసే వస్తువులు నశ్వరమయినవిగా ఉంటే దీర్ఘకాలం మన్నికను కలిగి ఉండవు. అందువల్ల వాటిని విక్రయించుటకు సమీపంలో మార్కెటు వసతులుండాలి. వస్తువులను మార్కెటుకు తరలించుటకు పట్టు సమయం తక్కువగా ఉండాలి. లేకుంటే వస్తువులు పాడైపోయి నష్టాలకు దారితీస్తుంది. కూరగాయలు, పాలు, రొట్టె, మిఠాయిలు (తినుబండారాలు) (Confectionary) మొ॥నవి

నిల్వచేయుటకు సాధ్యం కాదు. అందువల్ల త్వరితగతిన వాటిని విక్రయించాలి. దానికి సరైన మార్కెటు వసతులు ఉండాలి. ఈ వసతులు ఉంటే పరిశ్రమల స్థాపనకు ఆటంకాలు లేనట్లు భావిస్తారు. మన్నిక గల వస్తువులయినప్పటికీ ఇతర ప్రదేశాల్లో మార్కెటు వసతులు అవసరముంటుంది. మార్కెటు అందుబాటులో ఉండినట్లయితే రవాణా ఛార్జీలు మరియు సమయం ఆదా అవుతుంది. తద్వారా సంస్థలు నష్టాలు లేకుండా లాభాలను పొందుతాయి.

పరిశ్రమల స్థల నిర్ణయంలో ముఖ్యమయిన అంశాల్లో రవాణా సౌకర్యాలు ఒకటి. పరిశ్రమలకు అవసరమయిన ముడిసరుకులు సంపాదించుటకు, అంతిమ వస్తువులను వివిధ మార్కెట్లలో విక్రయించుటకు దేశీయ వినియోగదారుల మార్కెట్లకు మరియు విదేశీ మార్కెట్లకు తరలించుటకు రవాణా సౌకర్యాలు అవసరం ఉంటుంది. ఒక సంస్థ / పరిశ్రమ తయారుచేసిన అంతిమ వస్తువు మరొక సంస్థకు ఉత్పత్తి కారకం కావచ్చు. అందువల్ల ఒక పరిశ్రమ మరొక పరిశ్రమలో అంతర్గత సంబంధాలను కలిగి ఉంటాయి. అంతేకాక దేశంలో భౌగోళికంగా ప్రాంతాల మధ్య సంబంధాలను కలిగి ఉంటాయి. ముడిసరుకులు సప్లయి చేయుట మరియు వినియోగదారులుగా ఒకరికొకరు సంబంధం కలిగి ఉంటారు. సమర్థవంతమయిన, తక్కువ వ్యయం గల రవాణా సౌకర్యాల అనుసంధాలు, వినియోగదారులు, ముడిసరుకులు కలిగిన ప్రాంతలను పరిశ్రమలు ఎంపిక చేసుకుంటాయి.

జల రవాణా, రోడ్డు, రైలు, వాయు రవాణా ఉన్న ప్రదేశాలు పరిశ్రమల స్థాపనకు అనుకూలమయినదిగా భావిస్తారు. ఈ ప్రాంతాలు పరిశ్రమలతో నిండి ఉంటాయి. ముంబాయి, చెన్నై మరియు కలకత్తా ప్రాంతాలు వీటికి ఉదాహరణగా చెప్పవచ్చు. ముంబాయి ప్రాంతంలో ముడిసరుకులు తెచ్చుటకు మరియు అంతిమ వస్తువులు (Final goods) నిర్దిష్ట ప్రాంతాలకు చేరవేయుటకు చౌకైన రవాణా సౌకర్యాలు కలిగి ఉండటం వల్ల పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి. ఉదాహరణకు సముద్రయానం, నౌకాయశ్రమం మరియు రైల్వే లైను ఏర్పాట్లు విశాఖపట్నం నుండి కొత్తగూడెం వరకు ఉండటం వల్ల 'విశాఖ స్టీలు ప్లాంటు నిర్మాణానికి కారణంగా చెప్పవచ్చు. ఈ విధంగా వివిధ ప్రాంతాలను అనుసంధానం చేయబడిన రహదారులు, రవాణా సౌకర్యాలు, అవస్థాపనా సౌకర్యాల వల్ల ఆ ప్రదేశాల్లో పరిశ్రమల స్థాపనకు అవకాశాలుంటాయి.

రవాణా సౌకర్యాలతో పాటుగా అంతిమ వస్తువు ఉత్పత్తి తక్కువ బరువును కోల్పోయే వస్తువులయినట్లయితే ముడిసరుకుల లభ్యత గల ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని పరిశ్రమలు స్థాపిస్తారు. అంతిమ వస్తువులు ఉత్పత్తి అధిక మొత్తంలో ఉండి ఆ వస్తువులు సున్నితంగాను, పెళుచుగా (fragle) ఉంటే అటువంటి వస్తువుల ఉత్పత్తి వినియోగదారుల మార్కెటుకు దగ్గరగా జరుగుతుంది. ఈ విధంగా వస్తువుల నాణ్యత, మన్నిక, వాటిని నిల్వచేయు అవకాశాలు, మార్కెటు పరిస్థితులు, రవాణా సౌకర్యాల ఆవశ్యకతను తెలుపుతాయి. వస్తువు నాశిరకంగాను నిల్వచేయు అవకాశం లేనపుడు నిర్ధారిత మార్కెటుకు చేరుటకు కావలసిన రవాణా సౌకర్యాలుండాలి.

పరిశ్రమల మనుగడకు శక్తి అవసరం. గతంలో శక్తి (Power) ని ప్రధానంగా నీరు (Hydel) సహాయంతోను తరువాత గాలిమరల యంత్రాలు, బొగ్గు ద్వారా పొందేవారు. ఇప్పటికీ శక్తిని వాటి ద్వారా సమకూర్చుకుంటున్నప్పటికీ శక్తిని పొందుటలో అనేక మార్పులు వచ్చాయి. 19వ శతాబ్దిలో బొగ్గు లభ్యమగు ప్రదేశాల్లో సంస్థలు స్థాపించబడినవి. ఎలక్ట్రిసిటి ప్రవేశంతో శక్తి రంగమున నూతన ఒరవడులు ఏర్పడ్డాయి. బొగ్గును ఉత్పత్తి కారకంగా వినియోగించు పరిశ్రమల్లో మినహా మిగిలిన పరిశ్రమల్లో బొగ్గు వాడకం తగ్గింది. ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి కష్టం లేకుండా పంపిణీ చేయుట, ధరలు మొ॥ వాటి విషయంలో విద్యుత్ అనుకూలమయినది. అందువల్ల విద్యుత్ సరఫరా గల ప్రదేశాల్లో పరిశ్రమలు స్థాపించుటకు ముందుకు వస్తారు. అల్యూమినియం సిమెంటు పరిశ్రమలు విద్యుత్‌పైనే ఆధారపడతాయి.

పరిశ్రమల వ్యయాలు తగ్గించుటలో ప్రముఖపాత్రను అవస్థాపనా సౌకర్యాలు కలిగి ఉంటాయి. గతంలో వివరించినట్లుగా రోడ్లు, రవాణా అనుసంధాన కార్యకలాపాలు, నీరు, విద్యుచ్ఛక్తి, సమాచారం, టెలీగ్రాఫ్ సర్వీసులు మొదలగునవి పరిశ్రమల

మనుగడకు అవసరం. అంతేకాక సామాజిక అభివృద్ధి, విద్య, సాంస్కృతిక అంశాల అభివృద్ధి, క్లబ్బులు మొ॥ కూడా అవసరముంటుంది. ఇవన్నీ అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో (నగరాలు / పట్టణాలు) ఉంటాయి. నాశిక్, ఔరంగాబాద్ వంటి ప్రదేశాలు పరిశ్రమలను ఆకర్షించుటకు గల కారణం అవస్థాపనా సౌకర్యాలు లభించుట వల్లనే. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయు నేపధ్యంలో ముందుగా అవస్థాపనా సౌకర్యాలను ప్రభుత్వం కల్పించితే ప్రయివేటు సంస్థలు పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తారు.

చారిత్రాత్మక కారణాల వల్ల కొన్ని ప్రదేశాల్లో పరిశ్రమలు నెలకొల్పుతారు. చరిత్రలో పేరుగాంచిన వ్యక్తుల గుర్తుగా మరియు గతంలో కొందరు స్థాపించిన పరిశ్రమలకు అనుబంధంగా పరిశ్రమలు నెలకొల్పుతారు. సర్ హెన్రిఫోర్డ్ ఆటోమొబైల్ పరిశ్రమ దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు. ఈ పరిశ్రమ స్థాపించిన తరువాత కాలంలో రోడ్లు అనుబంధ పరిశ్రమలు రైల్వే మరియు ఇతర సౌకర్యాలు అభివృద్ధి చెందాయి. ఇలాగునే లంకేశ్వర్ ప్రాంతంలో ఉన్న ఉన్ని పరిశ్రమ మినహా ఎటువంటి కారణాలు లేకుండానే 'కాటన్ టెక్స్‌టైల్స్' పరిశ్రమలు ఏర్పడినవి.

అదేవిధంగా స్వతంత్రానికి ముందు బ్రిటీష్ పాలకులు ఇండియాలో వారి ప్రధాన స్థావరాలు లేదా కేంద్రాల వద్ద అనేక ఆధునిక పరిశ్రమలు స్థాపించబడినవి. పరిశ్రమల స్థాపనకు ఆ ప్రదేశాలప్పటికి అనుకూలంగా లేనప్పటికీ వారి ప్రాబల్యం వల్ల స్థాపించబడినాయి. బ్రిటీష్ పాలకులు పరిశ్రమ స్థాపనకు అవసరమయిన స్థలము ఉచితంగా ఇవ్వడం, రోడ్లు వేయించడం, నామమాత్రపు ధరకు విద్యుత్, పన్నులలో రాయితీ మొ॥ కల్పించి అభివృద్ధి చేసేవారు. ఈ పరిశ్రమలు తర్వాత కాలంలో స్వయం సమృద్ధిని సాధించే విధంగా చర్యలు తీసుకునేవారు. ఇలా వారి పేరున పరిశ్రమలు నెలకొల్పబడేవి.

ఏ ప్రదేశంలో పరిశ్రమ స్థాపించాలనేది వ్యవస్థాపకుని యొక్క ఉద్దేశ్యముపై ఆధారపడి ఉంటుంది. ఈ వ్యవస్థాపకులు దేశ జనాభాలో బహుకొద్ది మంది మాత్రమే ఉంటారు. కొన్ని వర్గాల వారు నాయకత్వ లక్షణాలు, పరిశ్రమలను స్థాపించగల పరిజ్ఞానం కలిగి ఉంటారు. మన దేశంలో ఎక్కువగా మార్వాడిలు, జైనులు, పారిశీ వర్గాల వారు వారి వర్గ ప్రజలతో వారి ప్రదేశాల్లో పరిశ్రమలు స్థాపించు ప్రయత్నాలు చేసేవారు. వీరు ప్రాంతాయాభిమానంతో పరిశ్రమల స్థాపనకు వారి స్వస్థలాల యందే సిద్ధపడేవారు. ఉద్యమిత్వం తక్కువ గల అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఇటువంటి పరిస్థితులు కనిపిస్తాయి. ఇండియాలో స్వతంత్ర్యానంతరం ఇతర కమ్యూనిటి వారు కూడా పరిశ్రమ స్థాపనకు ముందుకు వస్తున్నారు.

వ్యూహాత్మకమయిన పరిగణనలు (Strategic Considerations) కూడా పరిశ్రమ స్థల నిర్ణయాన్ని ప్రభావితం చేస్తాయి. పరిశ్రమలకు రక్షణ కలిగిన ప్రాంతములోనే ఎక్కువగా ఇవి కేంద్రీకృతమవుతాయి. ఉదాహరణకు పొరుగుదేశాలతో గల సంబంధాలు స్నేహపూర్వకంగా ఉంటే సరిహద్దు ప్రాంతాల్లోనూ పరిశ్రమల స్థాపనకు అవకాశాలుంటాయి. కాని పొరుగు దేశాలతో శత్రుభావం వల్ల వేరే రక్షిత ప్రదేశాలకు తరలించవలసి ఉంటుంది. మనదేశంతో పాకిస్తాను మరియు చైనా దేశాలు శత్రుభావం కలిగి ఉండటం వల్ల భారీ, మౌళిక పరిశ్రమల స్థాపనలో ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. రష్యా కూడా తన పరిశ్రమలను సైబీరియా దేశ ప్రభావం వల్ల దేశంలో గల రక్షిత ప్రాంతాల్లోనే పరిశ్రమలు నెలకొల్పుట జరిగింది.

పరిశ్రమల స్థల నిర్ణయం మరో ముఖ్యమైన అంశమైన బహిర్గత ఆదాలు వల్ల కూడా జరుగుతుంది. ఒక పరిశ్రమ పెరుగుదల వల్ల నూతన సంస్థలను ఆకట్టుకొనుట జరుగుతుంది. ఒక సంస్థ కాకుండా పరిశ్రమలో ఉన్న అన్ని సంస్థలు బహిర్గతమైన ఆదాలను పొందుతాయి. ఉదాహరణకు ఒక గనిలోని నీరును తోడి బయటకు పోస్తున్నపుడు ఆ గనిలోని నీరే కాకుండా పక్కన ఉన్న గనిలోని నీరు కూడా వస్తుంది. దాని వల్ల ప్రక్క గనులలో నీరు తోడి బయటకు పోయడానికి అయ్యే ఖర్చు ఆదా అవుతుంది. అలాగే ఒక ప్రదేశంలో పరిశ్రమలను ఏర్పాటు చేయడం వల్ల అక్కడ రవాణా, రోడ్లు, నీటిసౌకర్యం,

విద్యుత్ సప్లయి, బ్యాంకింగ్, మార్కెట్లు మొ॥ ఏర్పడతాయి. ఈ ప్రయోజనాల వ॥ ఇతర సంస్థలు ఆ ప్రదేశాన్ని ఆకర్షించి వాటి ప్రయోజనాలను ఇవి కూడా పొందుతాయి. ఆచార్య మార్షల్, నర్క్స్ మొదలయిన ఆర్థికవేత్తలు బహిర్గత ఆదాలకు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చారు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఇవి అవస్థాపనను నిర్మిస్తాయి. రోడ్లు రవాణా, రైలు రవాణా, జలయానం, విద్యుత్ సప్లయి, ద్రవ్య, మూలధన మార్కెట్లు, బ్యాంకులు, ఇన్సూరెన్సు కంపెనీలు, పరపతి సౌకర్యాలు మార్కెటు వసతులు పెరిగి నూతన పరిశ్రమలు ఆ ప్రదేశాల్లో స్థాపనకు దోహదం చేస్తాయి. పరిశ్రమలు అభివృద్ధి చెందుతూ ఉంటే నూతన సంస్థలు దానిలో ప్రవేశిస్తాయి. అవి సమిష్టిగా చర్యలను చేపట్టి ఒక సంస్థతో మరొకటి సహకరించుకొను వీలుంటుంది. ప్రతి సంస్థ దేనికదే ఒంటరిగా పరిశోధన చేయకుండా అన్ని సంస్థలు కలసి సమిష్టి అభివృద్ధి కోసం, శ్రామిక శిక్షణా కేంద్రాలను స్థాపించుకొని వ్యయాలు తగ్గించుటకు వీలుంటుందని భావించడం వల్ల అనుబంధ పరిశ్రమలతో పాటు నూతన పరిశ్రమలు కూడా ఆ ప్రదేశాల్లో స్థాపించుటకు అవకాశాలుంటాయి. పరిశ్రమ ఒక స్థలంలో స్థిరపడిన తరువాత వస్తు తయారీని ప్రత్యేకమైన దశలుగా విభజిస్తే ప్రతి దశ ఒక సంస్థ చేపడుతుంది. అందుకోసం మరికొన్ని సంస్థలు స్థాపిస్తారు. ముడిసరుకులు ఒక సంస్థ సప్లయి చేస్తే యంత్రసామగ్రిని వేరొక సంస్థ అందిస్తుంది అమ్మకాలను మరొక సంస్థ చూస్తుంది. ఉపవస్తువులను ఇంకొక సంస్థ తయారుచేస్తుంది. ఈ విధంగా ఉత్పత్తికి సంబంధించిన వివిధ దశలను ఒక్కొక్క సంస్థ ప్రత్యేకంగా నిర్వహించవలసి ఉంటుంది. అందువల్ల నూతన సంస్థలు ఆ ప్రాంతంలో స్థాపించవలసి ఉంటుంది. స్థలనిర్ణయంను ఈ విధంగా బహిర్గత ఆదాలు ప్రభావితం చేస్తాయని చెప్పవచ్చును.

పరిశ్రమల స్థలనిర్ణయంలో ప్రభుత్వ విధానాలు అత్యంత ప్రభావాలను కలిగిస్తాయి. దేశాభివృద్ధిలో భాగంగా ప్రాంతీయ అసమానతలు నివారించుటకు నిర్దేశించిన ప్రదేశాల్లో పరిశ్రమలు స్థాపించబడతాయి. ప్రణాళికాబద్ధమయిన ఆర్థిక వ్యవస్థలో పరిశ్రమల స్థాపనలో ప్రభుత్వపాత్ర ఎక్కువగా ఉంటుంది. పూర్తి ప్రణాళికాబద్ధమయిన సోవియట్ యూనియన్, యూరోపియన్ దేశాల్లో పరిశ్రమల స్థాపన ప్రాంతాలవారిగా పంపిణీ జరిగింది. మనదేశంలో కూడా ఇదే మాదిరిగా స్థల కేటాయింపులు జరిగిన సందర్భాలు నేటికీ ఉన్నాయి. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ కలిగిన మనలాంటి దేశాల్లో ప్రభుత్వాలే మౌలిక పాత్రను కలిగి ఉంటాయి. రాజకీయ, రక్షణ మరియు మానవీయ కారణాలు కూడా పరిశ్రమల స్థాపనలో పరిగణిస్తారు.

బొంబాయి, పూనే తదితర ప్రాంతాల్లో భారి పరిశ్రమల స్థాపనకు అవసరమయిన లైసెన్సు మంజూరు విషయంలో సడలింపులు కొనసాగడం తద్వారా పరిశ్రమలు ఆయా ప్రదేశాల్లో కేంద్రీకరింపబడుటలో ప్రభుత్వ విధానాల ప్రమేయం ఉన్న విషయం మనకు తెలిసిన విషయమే. వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు ఉద్యమదారులున్నట్లయితే వారిని ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. రాయితీలు, ఎక్సైజ్ డ్యూటి మినహాయింపులు, అమ్మకం పన్ను తొలగింపు, పన్ను విరామాల్ని ప్రకటించడం వంటి ప్రోత్సాహకాల వల్ల పరిశ్రమలను నిర్దేశించిన స్థలాల్లో స్థాపించుటకు ప్రభుత్వాలు సిద్ధపడుతున్నవి. కొన్ని పరిశ్రమల విషయంలో నామమాత్రపు ధరకు స్థలాన్ని కేటాయించడం, ఫ్యాక్టరీ షెడ్‌లను, నీటి సరఫరా, విద్యుత్‌ను తక్కువ ధరకు ఇవ్వడం రోడ్లు, రైల్వే లైను వేయడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నది. ప్రభుత్వ ప్రోత్సాహక మరియు నిరుత్సాహక విధానాలు పరిశ్రమల స్థలనిర్ణయంపై ప్రభావితం చూపుతాయి.

పైన వివరించిన అంశాలతో పాటు మారుచున్న పరిస్థితుల బట్టి పరిశ్రమల స్థల నిర్ణయాన్ని ప్రభావితం చేసే అంశాలు కూడా మారవచ్చు.

### 3.4 ఇండియాలో స్థల నిర్ణయ క్రమబద్ధీకరణ - నియంత్రణలు :

విశాలమయిన భారతావని విస్తారమయిన వనరులతో ప్రాంతీయ భిన్నత్వాన్ని ఆర్థికంగాను, సాంఘీకముగాను అనేక వ్యత్యాసాలు కలిగి ఉంది. ప్రాంతీయంగా లభించే వనరులను ఉపయోగించి ప్రాంతీయ అసమానతలను నివారించుటకు

అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. పారి(శామికీకరణ ద్వారా ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయవచ్చు. దీనిని గురించి భారతప్రభుత్వం 1947 నుండి పరిశ్రమల స్థాపనకు శ్రద్ధ తీసుకోవడం జరుగుచున్నది. గడిచిన 57 సంవత్సరాల కాలంలో పారిశ్రామిక రంగం నందు అనేక మార్పులు ఏర్పడినవి. దీనికి ప్రధాన కారణాలుగా పరిశ్రమల స్థల నిర్ణయాలను క్రమబద్దీకరించుట మరియు నియంత్రణలు కొనసాగుటయని వివరించవచ్చు.

భౌగోళికంగా దేశం వనరుల లభ్యతలలో ఏకత్వం లేదు. కొన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుటకు పరిస్థితులు అనుకూలంగా ఉంటే మరికొన్ని ప్రదేశాలు అనేక కారణాల వల్ల వెనుకబడినాయి. అందువల్ల ప్రాంతీయాభివృద్ధి కొరకు కొన్ని ప్రదేశాల్లో పరిశ్రమల స్థాపనను నియంత్రించి మరికొన్ని ప్రదేశాల్లో వాటిని ప్రోత్సహించవలసి ఉంటుంది. లేకుంటే ప్రాంతీయ అసమానతలు పెరిగి రాజకీయంగా, భౌగోళికంగా పెను మార్పులు ఏర్పడవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందకపోవడం వల్ల ప్రత్యేక రాష్ట్ర నినాదం వినబడుటను గమనించవచ్చు. ఈ సందర్భంలో ఇండియాలో పరిశ్రమల క్రమబద్దీకరణ, నియంత్రణలను పరిశీలించవలసిన అవసరముంది.

### 3.4.1 సంస్కరణల ముందు కాలంలో పరిశ్రమల స్థల నిర్ణయంలో గల క్రమబద్దీకరణ, నియంత్రణ పరిస్థితులు:

భారత రాజ్యాంగంలో ఆదేశ సూత్రాలులో రాజ్యము (ప్రభుత్వము) యాజమాన్య హక్కులను, ప్రజల సంపదలను కాపాడుతుందని, అంతేగాక ఆర్థిక కేంద్రీకరణ జరగకుండా సమానత్వాన్ని కల్పిస్తుందని వివరించబడినది. 'సామ్యవాద సమాజం' నినాదాన్ని 1955 లో పార్లమెంటు ఆమోదించిన తరువాత జాతీయాదాయాన్ని పెంచుటలో అందరికి సమాన పాత్ర కల్పించబడింది. పరిశ్రమలను నెలకొల్పుటకు పంచవర్ష ప్రణాళికల కాలంలో అనేక చర్యలు తీసుకోబడుచున్నవి. ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచడం, ఉద్యోగావకాశాలను మరింతగా కల్పించడం, పేదలు ఆదాయం సమకూర్చుకునే పథకాలు ప్రవేశపెట్టడం వంటి కార్యక్రమాలలో భాగంగా పరిశ్రమలను దృష్టిలో ఉంచుకోవడం జరిగింది. ఆర్థిక అసమానతలు నివారించు ధ్యేయంతో ఆర్థిక కేంద్రీకరణ జరగకుండా పరిశ్రమల పరిధిని ప్రభుత్వం క్రమబద్దీకరిస్తుంది. వివిధ పారిశ్రామిక తీర్మానాలలో ఈ అంశాలను తెలుసుకోగలము.

మొదటి పారిశ్రామిక తీర్మానంలో పరిశ్రమలను మూడుభాగాలుగా విభజించి కీలకమయిన రంగాలన్నీ ప్రభుత్వ పరిధిలో ఉంచబడినాయి. ప్రయివేటు రంగాన్ని నిర్దేశించిన పరిశ్రమలకే పరిమితం చేయబడినది. ప్రయివేటు రంగంలో స్థాపించే పరిశ్రమలు సామాజిక, ఆర్థికపరమయిన ప్రభుత్వ విధానాలకు లోబడేలా విధానాన్ని రూపొందించారు. గ్రామీణాభివృద్ధి ధ్యేయంగా పరిశ్రమల స్థల నిర్ణయంలో గ్రామీణ ప్రాంతాలకు ప్రాధాన్యతను ఇచ్చారు. 1956 సంవత్సరములో ప్రవేశపెట్టిన పారిశ్రామిక విధానం సామ్యవాద భావనతో కూడినది. ఆర్థిక అసమానతలను నివారించుటకు ఆదాయం, సంపదలు కొంత మంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా పరిశ్రమల స్థల నిర్ణయం, స్థాపనలో ప్రభుత్వ ఆధిపత్యం కొనసాగేలా విధానాలు రూపొందించారు. దీని ద్వారా ప్రయివేటు రంగానికి ప్రోత్సాహం ఇస్తూనే వాటిపై నియంత్రణకు అవకాశం ఉంటుంది. ఆ రోజుల్లో కూడా విదేశీ వత్తిడి ప్రభుత్వానికి ఉంది. ఆ కారణంగా విదేశీ సంస్థలు ప్రయివేటు సంస్థలు ప్రాబల్యాన్ని పూర్తి స్థాయిలో నియంత్రించ సాధ్యం కాలేదు. ప్రభుత్వ పరిస్థితుల దృష్ట్యా ప్రయివేటు సంస్థల సహకారం తప్పనిసరైనది. MRTP చట్టాన్ని సమర్థవంతంగా అమలుచేయుటకు చర్యలు తీసుకోవడం జరిగింది. దేశీయ పరిశ్రమలు వస్తు ఉత్పత్తిలో ముఖ్యంగా టెక్స్‌టైల్స్, జనపనార, తయారీ వస్తువులు, పంచదార, కాగితం తయారీ, సిమెంటులను ఎగుమతులకు తగిన విధంగా నిర్ణయించి ఆయా పరిశ్రమలకు అవకాశాలు కల్పించారు. పరిశ్రమలను పరిశ్రమలకు అనుకూలమయిన ప్రాంతాల్లో స్థాపించుకోవచ్చు. అయితే వీటిపై MRTP చట్టం అమలులో ఉంటుంది.

1977 నాటికి పరిశ్రమల కేంద్రీకరణ పెరగటం వల్ల ఆదే సంవత్సరములో పరిశ్రమల స్థాపనలో జిల్లా స్థాయిని పరిగణనలోకి తీసుకున్నారు. జిల్లాస్థాయిలో పారిశ్రామిక శిక్షణ సంస్థలను నెలకొల్పుటకు విధానాలను రూపొందించారు. ప్రయివేటు సంస్థలకు అవకాశం కల్పిస్తూ దేశ వ్యాప్తంగా మారుమూల ప్రాంతాలలో స్థాపనకు అవసరమయిన ప్రోత్సాహకాలు అందిచారు. మోటారు, ట్రాక్టర్లు, వ్యవసాయ సామగ్రి, ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్, భారీ యంత్ర సామగ్రి, యంత్ర పనిముట్లు ఎరువులు, రసాయనాలు, ఎలక్ట్రో రసాయన పరిశ్రమలు, ఇనుము మినహా ఇతర లోహాలు, రబ్బరు, శక్తి, నూలు ఊలు, పారిశ్రామిక ఆల్కహాలు, నేత పరిశ్రమ, పంచదార, కాగితం, సిమెంటు, న్యూస్ ప్రింట్, విమాన, నౌకాప్రయాణం, ఖనిజాలు, రక్షణకు సంబంధించిన కొన్ని పరిశ్రమలు ప్రభుత్వ అనుమతితో ప్రయివేటురంగంలో స్థాపించుటకు అనుమతినిచ్చారు. మరికొన్ని పరిశ్రమలకు సాధారణ అజమాయిషి మాత్రమే ఉంటుంది. ఈ కాలంలో ప్రభుత్వ నియంత్రణ వల్ల ప్రభుత్వ తప్పుడు, తికమక విధానాల వల్ల వస్త్రపరిశ్రమ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నది. ప్రభుత్వం వస్త్రాల ధరలపై నూలు పంపిణీలపై నియంత్రణలు విధించింది.

1956 తీర్మానంలో ప్రయివేటు పరిశ్రమలను జాతీయం చేసే ప్రస్తావన లేకపోవడం వల్ల ప్రయివేటు రంగంపై నియంత్రణలు ఉన్నప్పటికీ పరిశ్రమల స్థాపనలో ప్రోత్సాహం ఉందని చెప్పవచ్చు. పరిశ్రమలు 3 వర్గాలుగా విభజించినప్పటికీ అవసరాన్ని బట్టి ప్రభుత్వానికి ఏ పరిశ్రమనయినా స్థాపించి నియంత్రించు అధికారం ఉంది. 1970 నూతన పారిశ్రామిక తీర్మానంలో పరిశ్రమ స్థాపనలో కోటిరూపాయలు మించని పరిశ్రమలకు లైసెన్సులు రద్దు చేయడం వల్ల మధ్య తరహా పరిశ్రమల స్థాపనలో ప్రయివేటు రంగం పాత్ర పెరిగింది. తరువాత కాలంలో (1975 తీర్మానం) లైసెన్సు విధానం నుండి 2 రకాల పరిశ్రమలను మినహాయించారు. వీటిని ప్రభుత్వం అనుమతి లేకుండా ఏ ప్రదేశంలోనయినా విస్తరించవచ్చు. నూలు, క్రిమినాశక మందులు, యంత్రపనిముట్లు, పారిశ్రామిక పనిముట్లు, కుట్టు యంత్రాలు మొ॥ వాటికి ఈ సౌకర్యం లభిస్తుంది. అయితే ఈ పరిశ్రమలు ముడిసరుకులు గాని, మూలధన వస్తువులు గాని విదేశాల నుండి దిగుమతి చేసుకోవడంలో ప్రభుత్వ అనుమతి అవసరం.

1977లో ఏర్పడిన నూతన ప్రభుత్వం ఆదే సంవత్సరంలో నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టింది. చిన్న రకం పరిశ్రమలు లక్షరూపాయలు పెట్టుబడి మించని యంత్ర సహాయంతో ఉత్పత్తిని కొనసాగించే పరిశ్రమలను 50 వేలు జనాభా మించని పట్టణాలలో స్థాపించాలని నిర్ణయించారు. ఇతర అంశాలతో నిమిత్తం లేకుండా వాటిని స్థాపించాలి. గ్రామీణ, చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తి క్రమబద్ధీకరణకు ఆధునిక సాంకేతిక సహాయ సంపత్తులు ప్రభుత్వం కల్పిస్తుంది. చిన్న పరిశ్రమలకు కేటాయించిన వాటిలో పెద్ద పరిశ్రమలను అనుమతించరు. 1980 నాటి తీర్మానంలో వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు మరింత ప్రోత్సాహం కల్పించారు. అయితే వాతావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని కొన్ని ప్రదేశాల్లో పరిశ్రమలపై నియంత్రణ కొనసాగించారు. తాజ్‌మహల్ పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలను నియంత్రించాలని సుప్రీంకోర్టు ఆదేశించడం మనకు తెలిసినదే. 1990 నూతన పారిశ్రామిక తీర్మానం వరకు పరిశ్రమలపై ప్రభుత్వ నియంత్రణ, క్రమబద్ధీకరణ కొనసాగిందని చెప్పవచ్చు. సామ్యవాద భావనతో ఒకవైపు ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహిస్తూ పరిశ్రమల స్థాపనలో మరోవైపు నియంత్రణలు కొనసాగాయి. పెరిగిపోతున్న 'వాతావరణ కాలుష్యం' నివారణ 1990 సం॥ నుండి పరిశ్రమల స్థల నిర్ణయంలో ఒక అంశమయింది. 1985-90 మధ్యకాలంలో ప్రభుత్వం నూతన సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేయడం కోసం సడలింపులు కొనసాగించారు. అయినప్పటికీ 1991 వరకు పరిశ్రమల స్థల నిర్ణయంలో ప్రభుత్వం నియంత్రణ ఉందని చెప్పవచ్చు. 1991 లో చేపట్టిన నూతన ఆర్థిక మరియు పారిశ్రామిక సంస్కరణలు, నియంత్రణల నుండి చాలావరకు పరిశ్రమల స్థాపనా నిర్ణయాలు బయటపడినవని చెప్పవచ్చు.

### 3.4.2 సంస్కరణల కాలంలో పరిశ్రమల స్థలనిర్ణయ క్రమబద్ధీకరణ - నియంత్రణలు :

ఆర్థిక వ్యవస్థను నూతన మార్గంలో పయనింపజేయు నేపథ్యంలో సంస్కరణలు ప్రవేశపెట్టిన ఘనత మొదటిగా రాజీవ్ గాంధి (1985-90) కి చెందుతుంది. ఉత్పాదకతలో పెరుగుదల, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉత్పత్తి ప్రక్రియలో మిళితం

చేయుట, పూర్తిస్థాయిలో వనరులను ఉపయోగించుకొని జాతీయాదాయాన్ని పెంచడం దీని యొక్క ప్రధానాశయం. దీనిలో ప్రధానంగా ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహించి ఆ రంగంలో పరిశ్రమల స్థాపనను కొనసాగించుట జరుగుతుంది. పరిశ్రమల స్థాపనకు గల నిబంధనలు క్రమబద్ధీకరించి తద్వారా ప్రయివేటు రంగ సంస్థలపై గల నియంత్రణలును పూర్తిగా తొలగించుట జరుగుతుంది. 1991 నాటికి ఇవి మరింత స్వేచ్ఛను పొందుతూ వచ్చాయి. 1985-90 కాలంలో, FERA మరియు MRTP చట్టాల్లో మార్పులు తేవడం జరిగింది. 1990 పారిశ్రామిక తీర్మానములో పరిశ్రమల స్థాపనలో ప్రాంతీయ పర్యావరణ రక్షణకు ప్రాధాన్యతనిస్తూ పరిశ్రమలకు స్వేచ్ఛ ఇవ్వడం జరిగింది. 1991 పారిశ్రామిక తీర్మానం వల్ల భారతీయ పరిశ్రమలో వినూత్న మార్పులు వచ్చాయి. పరిశ్రమల స్థాపనకు మరియు విస్తరణకు గల ఆటంకాలన్నీ తొలగాయి. MRTP చట్టాన్ని నూరుశాతం మార్పులు తెచ్చి పరిశ్రమల విస్తరణకు ఆటంకాలు లేకుండా చేశారు. లైసెన్సు విధానంలో మార్పులు తెచ్చి 80% మించి పరిశ్రమలకు లైసెన్సులు అవసరం లేకుండా చేసారు. అయితే 100 లక్షలకు మించిన జనాభా గల నగరాలలో పరిశ్రమలను స్థాపించాలంటే లైసెన్సు పొందాల్సి ఉంది. అనగా భారీ జనాభా గల ప్రాంతాల్లో పరిశ్రమలకు కొద్దిపాటి నియంత్రణ ఉంది. పరిశ్రమలు స్థాపించదలచినచో ఆ విషయాన్ని సంబంధిత కార్యాలయంలో తెలియజేయాలి. దేశంలో ఏ ప్రాంతంలోనయినా పరిశ్రమల స్థాపనకు అవకాశం కల్పించారు. గతంలోలా స్థల నిర్ణయంలో ప్రభుత్వానికి గరిష్ట జోక్యం ఉండదు. ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణలో భాగంగా ప్రయివేటురంగ సంస్థలపై కొన్ని ఆంక్షలు విధించి ప్రభుత్వరంగ సంస్థలకు రక్షణ కల్పించేవారు. కాని ఈ సంస్కరణల వల్ల రెండు రంగాల మధ్య తేడా లేకుండా చేసారు. తద్వారా ప్రయివేటు రంగంలో పరిశ్రమల స్థలనియంత్రణలు 99% వరకు తొలగాయి. చిన్నతరహా పరిశ్రమలో పెద్దపరిశ్రమలు 20 నుండి 40 శాతం వరకు భాగస్వామ్యాన్ని కలిగివుండవచ్చు. అనగా గ్రామీణ ప్రాంతాలకు పరిమితం చేసిన సంస్థల్లో భారీసంస్థల ప్రవేశం ఉంటుంది. FERA నిబంధనలు తొలగించుట వల్ల విదేశీ పెట్టుబడులు, విదేశీ సంస్థలు దేశీయంగా భారీస్థాయిలో కార్యకలాపాలు కొనసాగించవచ్చు. FERA నిబంధనలు కూడా పరిశ్రమలపై నియంత్రణను పూర్తి స్థాయిలో ప్రభుత్వం చేయజాలదు. ఏదిఏమైనప్పటికీ నూతన సంస్కరణల వల్ల పరిశ్రమల స్థల నిర్ణయంలో నియంత్రణలు తొలగి దేశంలో ఏ ప్రాంతంలోనయినా పరిశ్రమలు స్థలనిర్ణయాన్ని చేసుకోవచ్చని చెప్పవచ్చును.

### 3.5 ముగింపు :

పరిశ్రమలు దేశాభివృద్ధికి ముఖ్యమయినవని చెప్పబడుచున్నది. ఆర్థిక వ్యవస్థలో మార్పులకు పరిశ్రమ రంగం అభివృద్ధి చెందాలి. విదేశీ వ్యాపార లావాదేవీలు, అంతర్జాతీయంగా దేశప్రతిష్ట వీటి ద్వారా పెంచుకోవచ్చు. పరిశ్రమల స్థాపనకు ఆయా సంస్థలు స్థలనిర్ణయ విషయంలో ప్రభుత్వజోక్యం ఎంతో కొంత ఉండాలి. నూతన సంస్కరణ ముఖ్య ఉద్దేశ్యం ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం కావచ్చు. అయితే దేశీయ పరిస్థితులు పూర్తిస్థాయి సరళీకరణకు అనుకూలంగా లేవు. దాని వల్ల దేశీయంగా పరిశ్రమల స్థాపనకు దేశీయ పెట్టుబడిదారులు, ప్రభుత్వరంగ ఎంటర్‌ప్రైజెస్ అలజడికి లోనయినవి. విదేశీ సంస్థల నుండి దేశీయ సంస్థలు పోటీని ఎదుర్కొనలేకపోయాయి. అయితే కొన్ని సంస్థలు పోటీని ఎదుర్కొని లాభాల్లో పయనిస్తున్నప్పటికీ ప్రయివేటీకరణ ప్రభావం వల్ల వాటి మనుగడ (ప్రభుత్వరంగంలో) ప్రశ్నార్థకంగా మారాయి. అందువల్ల పరిశ్రమల స్థాపనలో ప్రయివేటు రంగంపై వీలయినంతవరకు అవసరం మేరకు నియంత్రణలు కొనసాగాలి. విదేశీ పరిశ్రమలకు లేదా ప్రయివేటు వ్యక్తుల పరిశ్రమలకు నికర లాభాలను 15.4 శాతం వరకు ప్రభుత్వం గ్యారెంటీనిస్తుంది. కాని అదే పరిస్థితి ప్రభుత్వరంగ సంస్థలకు లేదు. అందువల్ల పరిశ్రమల నిర్ణయంలో, దేశీయంగా స్థల నిర్ణయ విషయంలో ప్రయివేటు రంగ సంస్థలే ముందంజలో ఉంటాయి. పరిశ్రమల స్థల నిర్ణయ విషయంలో గ్రామీణ ప్రాంతాలను విస్మరించకూడదు. అలాగే పరిశ్రమలపై నియంత్రణ తొలగిస్తే ఆర్థికకేంద్రీకరణ జరిగే ప్రమాదం ఉంది. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని సంస్కరణల ఫలితాలు అందరికి

అందేలా చూడాలి. ప్రాంతీయ అసమానతల నివారణకు ప్రయివేటురంగం చర్యలు తీసుకోదు. అందువల్ల పరిశ్రమల స్థల నిర్ణయంలో వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని సంస్కరణలు చేసినట్లయితే సంస్కరణలను వ్యతిరేకించు వారు లేకపోవచ్చు.

## 3.6 ముఖ్య పదాలు :

1. పారిశ్రామికీకరణ : ఆధునిక సాంకేతిక పద్ధతులతో పరిశ్రమల విస్తరణ చేసి గరిష్ట ఉత్పత్తిని కొనసాగించు విధాన ప్రక్రియ.
2. స్వేచ్ఛా వ్యాపారవిధానం : ప్రభుత్వ జోక్యం లేని ప్రజల ఆర్థిక వ్యాపార విధానం.
3. సాంకేతిక కారణాలు : భూమి, భూమి నుండి లభించే ఇతర కారణాలు, నీరు, గాలి, మొ॥నవి.
4. పెట్టుబడి సంస్థలు : పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్ని, పెట్టుబడులను అందించు విత్త సంస్థలు.
5. ద్రవ్యమార్కెటు : స్వల్పకాలానికి పరిశ్రమలకు అవసరమైన విత్తవనరులు అందించు ద్రవ్యసంస్థల ప్రదేశం.
6. మూలధన మార్కెటు : పరిశ్రమలకు అవసరమయిన మధ్యకాలిక మరియు దీర్ఘకాలిక రుణాలు అందించు సంస్థల సముదాయ స్థలము.
7. అవస్థాపనా సౌకర్యాలు : విద్య, వైద్య, రోడ్లు, వంతెనలు, నీటివసతి, విద్యుత్, మొదలయిన వసతులు.
8. శ్రామిక వ్యవసూచిక : ఉత్పత్తి వ్యయంలో శ్రామికుల వేతనాలకు అయ్యే వ్యయశాతం.

## 3.7 స్వయం సమీక్షా ప్రశ్నలు :

1. పరిశ్రమల స్థలనిర్ణయాన్ని ప్రభావితం చేయు కారకాలు ఎన్ని రకాలు? వాటిని వివరించండి?
2. పరిశ్రమల స్థలనిర్ణయంలో ప్రభావితం చేసే అంశాలను మరియు అవి ఏవిధంగా ప్రభావితం చేస్తాయో తెల్పండి ?
3. భారతదేశంలో పరిశ్రమల స్థల నిర్ణయంపై గల క్రమబద్ధీకరణ మరియు నియంత్రణలు గురించి వ్రాయండి.
4. పరిశ్రమల స్థలనిర్ణయంలో వ్యూహాత్మక పరిణామాలు మరియు మార్కెటు పరిస్థితుల గురించి క్లుప్తముగా వ్రాయండి.

## 3.8 చదవవలసిన పుస్తకాలు :


1. Sargant Florance : "Industrial Location & Size of Plant", Cambridge University Press.
2. S.C. Kuchal : "The Industrial Economy of India".
3. C.N. Vakil : Economic Consequences of Divided India.
4. Chaudari, M.R : "Industrial Development and Locations".
5. Mehta : "Structure of Indian Industries."

పాఠం - 4

# సమతుల ప్రాంతీయ పారిశ్రామికాభివృద్ధి

## 4.0 లక్ష్యం:

ఈ పాఠం చదివిన తరువాత మీరు ఈ క్రింది విషయాలను తెలుసుకుంటారు.

- ప్రాంతీయాభివృద్ధి భావన
- భారతదేశంలో ప్రాంతీయ అసమానతలు
- ప్రాంతీయ అసమానతలను గుర్తించిన ప్రభుత్వం వాటిని రూపుమాపటానికి రూపొందించిన బహుముఖ విధానం, అవసరమైన సూచనలు.
- ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ విత్త సంస్థలు.

## విషయసూచిక:

**4.1 ఉపోద్ఘాతము**

**4.2 ప్రాంతీయాభివృద్ధి భావన**

**4.3 సమతల ప్రాంతీయాభివృద్ధి-ఆవశ్యకత**

**4.4 భారతదేశంలో ప్రాంతీయ అసమానతలు**

**4.5 ప్రాంతీయాభివృద్ధి-ప్రభుత్వ కృషి**

**4.6 సారాంశము**

**4.7 నమూనా ప్రశ్నలు**

**4.8 చదువదగిన గ్రంథాలు**

## 4.1 ఉపోద్ఘాతము:

సమాఖ్యదేశం అభివృద్ధి చెందాలంటే వివిధ ప్రాంతాలమధ్య సమతౌల్యం ఉండాలి. అయితే అనేక కారణాల వల్ల వివిధ ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందవు. మనదేశాన్ని ఉదాహరణగా తీసుకొంటే వివిధ ప్రాంతాలమధ్య తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నాయి. ప్రజల తలసరి ఆదాయంలో, వివిధ రంగాలలో పనిచేసే వారి మధ్య తేడాలున్నాయి. కొన్ని రాష్ట్రాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెంది యుండగా, మరికొన్ని రాష్ట్రాలు బాగా వెనుకబడి ఉన్నాయి. ఈవిధంగా ఒకదేశంలో అభివృద్ధి చెందిన, వెనుకబడిన ప్రాంతాలు కలిపి ఉండడాన్ని ప్రాంతీయ అసమానతగా చెప్పవచ్చు.

## 4.2 ప్రాంతీయాభివృద్ధి భావన:

ప్రాంతీయాభివృద్ధి భావన U.S.S.R అధినేత స్టాలిన్‌తో ప్రారంభమైంది. శత్రువులనుండి దేశాన్ని కాపాడటానికి అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలని స్టాలిన్ భావించాడు. U.S.S.R లో రక్షణ అంశాలు ప్రాంతీయాభివృద్ధిని ప్రభావితం చేశాయి. జర్మన్ల దాడి ఇంగ్లండ్ పరిశ్రమల వికేంద్రీకరణకు దారి తీసింది. టెన్నిస్ వాలీ అధారిటీ స్థాపనతో అమెరికాలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి మొదలైనది.

సమతుల ప్రాంతీయాభివృద్ధి అంటే అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడం కాదు. ఆ ప్రాంతం యొక్క అభివృద్ధి అవకాశాలను బట్టి, వనరులను పూర్తిగా ఉపయోగించుకోవడానికి వీలుగా కార్యకలాపాలను చేపట్టడాన్ని ప్రాంతీయాభివృద్ధి అంటారు. సమతల ప్రాంతీయాభివృద్ధి అంటే అన్ని ప్రాంతాల ప్రజలయొక్క జీవన ప్రమాణాన్ని పెంచడం. ఈ లక్ష్యాన్ని వ్యవసాయం, పరిశ్రమలు, వాణిజ్యం మొదలైన రంగాలను ప్రాంతాన్ని బట్టి అభివృద్ధి చేయడం ద్వారా సాధించవచ్చును.

## 4.3 సమతల ప్రాంతీయాభివృద్ధి-ఆవశ్యకత:

ఆర్థికంగా వెనుకబడిన దేశాలు సమతల ప్రాంతీయాభివృద్ధిని సాధించడానికి ఈ క్రింది కార్యక్రమాలను నిర్వహించవలసి ఉంటుంది.

1. ప్రతికూల ఫలితాలను తగ్గించడం: అభివృద్ధి చెందుతున్న వెనుకబడిన దేశాలలో ప్రాంతీయ అసమానతలు ఉంటాయి. ప్రాంతీయభివృద్ధిలో ఉండే వ్యతిరేక ఫలితాల వల్ల ఈ అసమానతలు ఇంకా ఎక్కువ అవుతాయి. ఉదాహరణకు ఒక ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడం ప్రారంభం కాగానే కార్మికులు ఆ ప్రాంతానికి వలసపోతారు. వ్యవస్థాపకులు కూడా సంస్థల స్థాపనలో వచ్చే అనేక బహిర్గత ఆదాలవల్ల అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలోనే పరిశ్రమలను స్థాపిస్తారు. వీటినే ప్రతికూల ఫలితాలు అంటారు. వీటిని అరికట్టడం కోసం వెనుకబడిన ప్రాంతాలను కూడా కొన్ని రాయితీలు ఇచ్చి అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది.
2. సత్వర ఆర్థికాభివృద్ధి: ఒకదేశ సత్వర ఆర్థికాభివృద్ధికి అన్ని ప్రాంతాలను వాటి అవకాశాలకనుగుణంగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాలు సమతులంగా అభివృద్ధి చెందినప్పుడే అసమానతల ద్వారా ఏర్పడే ప్రతికూల ఫలితాలను అరికట్టడానికి వీలవుతుంది.
3. ఆర్థిక ప్రక్రియ సక్రమంగా నడవడం: ఆర్థిక కార్యక్రమం సక్రమంగా సాగాలంటే వివిధ ప్రాంతాల అభివృద్ధి మధ్య సమతౌల్యం ఉండాలి. ప్రాంతీయ అసమానతలు అభివృద్ధి చెందిన ప్రాంతాల అభివృద్ధిని తగ్గిస్తాయి. దీనికి కారణం వెనుకబడిన ప్రాంతాల ప్రజలలో కొనుగోలు శక్తి లోపించడమే. అంతేగాక అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందడం వల్ల రవాణా, మరియు ఇతర అవస్థాపనా సౌకర్యాల కొరతను తగ్గిస్తుంది.
4. వనరుల సక్రమ వినియోగం: ప్రతి ప్రాంతంలోని వనరులను సక్రమంగా ఉపయోగించాలంటే అన్ని ప్రాంతాల అభివృద్ధిపై శ్రద్ధ వహించాలి. ఏ ప్రాంతంలోనైనా వనరులు సక్రమంగా వినియోగించకపోతే, అవి దుర్వినియోగానికి గురవుతాయి. పారిశ్రామికీకరణ ద్వారా ఆయా ప్రాంతంలోని ఖనిజ, అటవీమానవ వ్యవసాయ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చు.
5. రాజకీయ స్థిరత్వం: ప్రాంతీయాభివృద్ధి సమతౌల్యంగా ఉన్నప్పుడే దేశంలో రాజకీయస్థిరత్వం ఉంటుంది. ప్రాంతీయ వ్యత్యాసాలు జాతీయ సమైక్యతకు అవరోధం వివిధ రాష్ట్రాలలో వేర్పాటు ఉద్యమాలు చెలరేగటానికి కారణం ప్రాంతీయ అసమానతలే. అదేవిధంగా మనదేశం నుండి పాకిస్తాన్ విడిపోవడానికి, పాకిస్తాన్‌నుండి బంగ్లాదేశ్ విడిపోవడానికి ప్రాంతీయ అసమానతలే కారణమని చెప్పవచ్చు.
6. దేశరక్షణ : శత్రు దేశాలనుండి దేశాన్ని రక్షించుకోవాలంటే ఆర్థికశక్తి కేంద్రీకరణ ఒకేచోట జరగడం మంచిది కాదు. దేశంలోని అన్ని ప్రాంతాలకు పారిశ్రామిక, వర్తక కార్యకలాపాలు విస్తరించి ఉంటే నష్టభయం తక్కువగా ఉంటుంది.
7. సాంఘిక సమస్యల నివారణ : దేశంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధిలో తేడాలుంటే, అభివృద్ధి చెందని ప్రాంతంలోని ప్రజలు తీవ్ర అసంతృప్తికి గురౌతారు. ఇది సమాజంలోని వివిధ వర్గాలమధ్య విభేదాలకు దారి తీస్తుంది. అదేవిధంగా ఒకే ప్రాంతంలో పరిశ్రమలు కేంద్రీకరింపబడితే ఆ ప్రాంతంలో అనేక కాలుష్య సమస్యలు ఏర్పడతాయి. మురికివాడలు, జనాభా పెరుగుతాయి. ఈ పరిస్థితికి మనదేశం ఉదాహరణ.

## 4.4 భారతదేశంలో ప్రాంతీయ అసమానతలు :

భారతదేశంలో వివిధ ప్రాంతాల అభివృద్ధిని పరిశీలిస్తే, ప్రాంతీయ అసమానతలు కనపడతాయి. వివిధ ప్రాంతాల ప్రజల ఆదాయాలను పరిశీలించినా, పరిశ్రమల అభివృద్ధిని చూసినా రాష్ట్రాల మధ్య తేడాలు మనకు తెలుస్తాయి. కొన్ని సూచికల ఆధారంగా మనదేశంలో ప్రాంతీయ అసమానతలు ఏ విధంగా ఉన్నాయో చూద్దాం.

1. తలసరి ఆదాయం : తలసరి ఆదాయం ప్రాతిపదికగా చూస్తే పంజాబ్, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలు మిగిలిన వాటికంటే ఎంతో ముందంజలో ఉన్నాయి. 1960-61లో తలసరి ఆదాయంలో మహారాష్ట్ర ప్రథమస్థానం వహించగా, 1964-65 నాటికి పంజాబ్ ఆ స్థానాన్ని ఆక్రమించింది. పెద్ద రాష్ట్రాలైన బీహార్, ఒరిస్సా, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల తలసరి ఆదాయం జాతీయ సగటు కంటే ఎంతో తక్కువగా ఉంది.

2. **వ్యవసాయ అభివృద్ధి:** కేవలం వ్యవసాయంపై ఆధారపడి ఉన్న రాష్ట్రాల పురోగతిని పరిశీలిస్తే ఈరంగంలో కూడా పంజాబ్, హర్యానాలు మిగిలిన రాష్ట్రాలకంటే ఎక్కువగా అభివృద్ధి చెందాయి. ప్రభుత్వం చేపట్టిన హరిత విప్లవంవల్ల ఈ రాష్ట్రాల వాటా 1964-65లో 7.5శాతం నుండి 1986-87నాటికి 17.శాతానికి పెరిగింది. వ్యవసాయంపై ఆధారపడిన ఇతర రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఒరిస్సా, తమిళనాడులలో వ్యవసాయ భివృద్ధి తక్కువగా ఉంది.

3. **పారిశ్రామికాభివృద్ధి:** పరిశ్రమల రంగంలో కూడా అభివృద్ధి కొన్ని రాష్ట్రాలకే పరిమితమైనది. మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లు పారిశ్రామికంగా అభివృద్ధిని సాధించాయి.ఈ 4 రాష్ట్రాలు దేశంలోని మొత్తం ఉద్యోగాలలో దాదాపు 50శాతాన్ని, చేర్చిన విలువ ఉత్పత్తులలో 60శాతాన్ని సమకూరుస్తున్నాయి. మిగిలిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కలిపి 40శాతాన్ని పారిశ్రామిక ఉత్పత్తికి చేరుస్తున్నాయి. ఇవే ప్రాంతీయ అసమానతలు రవాణా, కమ్యూనికేషన్‌లు, మిగిలిన అవస్థానా సౌకర్యాలలో కొనసాగుతున్నాయి.

4. **పేదరికం:** దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారి శాతం కూడా వివిధ ప్రాంతాలమధ్య అసమానతలను అంచనా వేయడానికి ఉపయోగపడుతుందని ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయం. 1977-78 అంచనాల ఆధారంగా దేశం మొత్తం జనాభాలో 48శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువ ఉన్నారు. రాష్ట్రాలవారీగా చూస్తే ఒరిస్సా, బీహార్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ వంటి 9రాష్ట్రాల శాతం మొత్తం నగటుకంటే ఎక్కువగా ఉంది. ఒక్క ఒరిస్సా రాష్ట్రంలో మొత్తం జనాభాలో 66శాతం మంది నిరుపేదలుగా ఉన్నారు. దీనికి విరుద్ధంగా పంజాబ్‌లో 15, హర్యానాలో 25శాతం పేదవారు ఉన్నారు.

దేశంలో వెనుకబడిన ప్రాంతాలను గుర్తించడానికి ఏర్పాటైన పాండే కమిటీ 6 అంశాల ఆధారంగా వెనుకబడినతనాన్ని గుర్తించింది. అవి 1) తలసరి ఆదాయం 2) పరిశ్రమలు, గనులరంగం నుండి వచ్చిన తలసరి ఆదాయం 3) రిజిస్టరైన ఫ్యాక్టరీలలో ఉన్న కార్మికుల శాతం 4) సాంవత్సరిక సగటు విద్యుచ్ఛక్తి వినియోగం 5) రోడ్ల నిడివి 6) రైల్వేలైను నిడివి. ఈ అంశాలన్నింటి ఆధారంగా కమిటీ ఆంధ్రప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, అస్సాం, జమ్ముకాశ్మీర్, నాగాలండ్ రాష్ట్రాలను వెనుకబడిన రాష్ట్రాలుగా వర్గీకరించింది.

ఏది ఏమైనప్పటికీ ప్రాంతీయ అసమానతలు కొనసాగడం దేశపురోభివృద్ధికి చాలా ప్రమాదం. ఈ ప్రాంతీయ అసమానతలవల్ల దేశంలో పలుచోట్ల జరిగే ఆందోళనలు,అలజడులు తలెత్తుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా, మహారాష్ట్రలో విదర్భ, కర్నాటకలో వెలగాం అలజడులను ఇందుకు ఉదాహరణలుగా చెప్పవచ్చును.

## 4.5 ప్రాంతీయాభివృద్ధి-ప్రభుత్వ కృషి:

అనేక దశాబ్దాలుగా కొనసాగుతున్న ప్రాంతీయ అసమానతలను గుర్తించిన ప్రభుత్వం బహుముఖ విధానం ద్వారా వాటిని రూపుమాపాలని కృషి చేస్తుంది. అవి:

1) వివిధ కమిటీల నియామకం
2) ప్రణాళికలలో పొందుపరచిన అనేక ప్రత్యేక పథకాలు
3) ప్రభుత్వరంగ సంస్థలు
4) ప్రభుత్వ విత్తసంస్థలు

### 4.5.1 కమిటీల నియామకం:

ప్రాంతీయ అసమానతలకు సంబంధించిన విషయాన్ని పరిశీలించడానికి ప్రభుత్వం అనేక కమిటీలను నియమించింది. ఈ కమిటీలు కనుగొన్న విషయాలను తెలుసుకొందాం.

### 4.5.1.1 దత్ కమిటీ:

ఈ కమిటీ ప్రాథమికంగా భారతదేశంలో లైసెన్సింగ్ విధానం ఏవిధంగా అమలు జరుగుతుందో సమీక్షించడానికి జులై 27, 1967న నియమించబడింది. పరిస్థితిని విశ్లేషించిన ప్రాంతీయ అసమానతలను తగ్గించడంలో లైసెన్సింగ్ విధానం ఏమాత్రం

ఉపయోగపడలేదని పేర్కొంది. రాష్ట్రాలవారీగా జారీ అయిన లైసెన్స్‌లను పరిశీలించి,అభివృద్ధి చెందిన రాష్ట్రాలే ఎక్కువ లైసెన్స్‌లను సంపాదించాయని పేర్కొంది. అట్లే లైసెన్స్‌లను అమలు చేయడం వెనుకబడిన ప్రాంతాలకంటే,అభివృద్ధి చెందిన ప్రాంతాలలో మెరుగ్గా ఉందని అభిప్రాయపడింది.

### 4.5.1.2 పాండే కమిటీ:

1968లో ప్రణాళికాసంఘం కార్యదర్శి అయిన బి.డి.పాండే అధ్యక్ష్యతన ప్రణాళికాసంఘం ఒక కమిటీని నియమించింది. దేశంలో వెనుకబడిన ప్రాంతాలను గుర్తించడానికి వీలుగా కొన్ని సూచికలను రూపొందించడం ఈ కమిటీ యొక్క ముఖ్యవిధి. పరిస్థితిని సమీక్షించిన తర్వాత కమిటీ ఆరు ప్రాతిపదికలను గుర్తించింది. అవి 1) తలసరి ఆదాయం 2) పరిశ్రమలు, గనుల గంగం నుండి వచ్చిన తలసరి ఆదాయం 3) రిజిష్టర్ అయిన ఫ్యాక్టరీలలో ఉన్న కార్మికుల శాతం 4) సాంవత్సరిక సగటు విద్యుచ్ఛక్తి వినియోగం 5) రోడ్ల నిడివి 6) రైల్వేలైను నిడివి. ఈ అంశాల ఆధారంగా ఆంధ్రప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, అస్సాం, జమ్ము-కాశ్మీర్, నాగాలాండ్ రాష్ట్రాలను వెనుకబడిన రాష్ట్రాలుగా వర్గీకరించింది.

వెనుకబడిన జిల్లాలను గుర్తించడానికి కమిటీ ఈ క్రింది ప్రాతిపదికలను సూచించింది.

i) పెద్ద నగరాలకు, పెద్ద పారిశ్రామిక స్థావరాలకు సుమారు 50 మైళ్ళ దూరంలో ఉండడం.

ii) తలసరి ఆదాయం రాష్ట్రస్థాయి కన్నా 25శాతంకు పైగా తక్కువ ఉండడం.

iii) వనరుల ఉపయోగానికి, ఉద్యోగావకాశాలకు మించి జనసాంద్రత ఉండడం

పైన చెప్పిన ఆధారాలను కమిటీ వెనుకబడిన రాష్ట్రాలలోని, వెనుకబడిన ప్రాంతాలకే ఉపయోగించాలని సూచించింది.

### 4.5.1.3 వాంఛూ కమిటీ:

పాండే కమిటీ తరువాత పరిశ్రమల మంత్రిత్వశాఖ కార్యదర్శి ఎన్.ఎన్.వాంఛూ అధ్యక్షతన మరొక కమిటీ నియమింపబడింది. వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడానికి ఈ కమిటీ అనేక సూచనలు చేసింది. ఈ ప్రతిపాదనలు ముఖ్యంగా పరిశ్రమలకు విత్తసహాయం చేయడానికి, ఇతర ఆర్థిక అంశాలకు ఉద్దేశించబడినవి. అనుకూలరేట్లపై స్థిరాస్తులు సరఫరా చేయడం, విదేశీమారక ద్రవ్యం కేటాయించడంలో ప్రాధాన్యం చూపడం, అభివృద్ధి రిబేట్ ఐదేళ్ళవరకు ఆదాయం పన్ను, అమ్మకం పన్ను, ఎక్సైజ్‌లనుండి మినహాయించడం, దిగుమతి సుంకాలు లేకుండా చేయడం కమిటీ చేసిన సూచనలో ముఖ్యమైనవి.

### 4.5.1.4 శివరామన్ కమిటీ:

ఆరవ ప్రణాళిక ప్రారంభంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి జాతీయ సంఘాన్ని నియమించటం జరిగింది. ఈ సంఘం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి అనేక సూచనలు చేసింది. ఈ సూచనలు ముఖ్యంగా ఆర్థిక, వ్యవస్థాపరమైన అంశాలకు చెందినవి.

### ఆర్థికపరమైన సూచనలు:

i) ఉప ప్రణాళికా విధానం: కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఒక ఉప ప్రణాళికను తయారుచేయాలి. మొత్తం ప్రణాళికలో వెనుకబడిన ప్రాంతానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి.

ii) ఆర్థిక క్రమశిక్షణ: వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేటాయించిన నిధులు అభివృద్ధి చెందిన ప్రాంతాలకు పోకుండా క్రమశిక్షణ పాటించాలి.

i) ప్రాజెక్టు ఆధారంగా పథకాల అమలు: వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఉద్దేశించబడిన పథకాలు రాష్ట్రాలు నిర్ణయించిన విధంగా ప్రాజుక్టు పద్ధతిపై కొనసాగాలి.

ii) సిబ్బందికి ప్రోత్సాహకాలు: వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిలో ఎదురయ్యే సమస్య సిబ్బంది ఆ ప్రాంతాలకు వెళ్ళడానికి ఇష్టపడకపోవడం ఆయా ప్రాంతాలలో విద్య, వైద్యం, గృహవసతి, రవాణా మొదలైన సౌకర్యాల లోపం వల్ల ఉద్యోగులు విముఖత చూపుతారు. కాబట్టి వారికి ప్రోత్సహకాలు ఇవ్వడం ద్వారా పరిస్థితిని మెరుగుపరచవచ్చు.

ఈ కమిటీ పరిశ్రమల వికేంద్రీకరణకు అనేక సూచనలు చేసింది. ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ, ఇతర ఆర్థిక ప్రోత్సహకాలు ఏమాత్రం ఉపయోగపడడం లేదని, అందుచేత ఎంపిక చేసిన కేంద్రాలలో పారిశ్రామిక అభివృద్ధి అథారిటీ స్థాపించాలని సూచించింది.

**ప్రత్యేక పథకాలు:**

ప్రాంతీయ అసమానతలు తొలగించడానికి వీలుగా ప్రభుత్వం ప్రణాళికల ద్వారా అనేక ప్రత్యేక పథకాలు రూపొందించింది. మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రాంతీయ అసమానతల గూర్చి చర్చించలేదు. తరువాత రెండు ప్రణాళికలు పెరుగుతున్న అసమానతల దృష్ట్యా వెనుకబడిన ప్రాంతాలలో కొన్ని మౌళిక పరిశ్రమలను స్థాపించాలని సంకల్పించాయి. అట్లే కేంద్ర సహాయాన్ని అందించడంలో, కేంద్ర ప్రాజెక్టుల స్థాపనలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు ఇవ్వాలని ప్రభుత్వం ఆశించింది. ఆ తరువాత వచ్చిన ప్రణాళికలలో ఈ క్రింది పథకాలను ప్రవేశపెట్టింది.

1) **కరువు గురయ్యే ప్రాంతాల అభివృద్ధి పథకం:** తరచుగా కరువుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి వాటికి ఆ సమస్యనుండి పరిష్కరించడానికి వీలుగా ఆరవ ప్రణాళిక రూ.175 కోట్లను కేటాయించింది. ఈ పథకం 74జిల్లాలలోని 557 బ్లాకులకు వర్తిస్తుంది. ఈ పథకం కింద ఈ ప్రాంతంలో ఉన్న భూమిని, నీటిని, పశుసంపదను, వృక్ష సంపదను కాపాడి, అవి తరిగిపోకుండా చర్యలు తీసికోవడం జరుగుతుంది. ముఖ్యంగా భూమిలోని తేమ, నీటిస్థాయి తగ్గకుండా చర్యలు తీసుకోబడతాయి.

2) **ఎడారి ప్రాంతాల అభివృద్ధి:** ఎడారిగా మారుతున్న ప్రాంతాలు మరింత ఎడారులుగ మారకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ ప్రాంతాలలో ప్రజల ఉత్పాదకతను తద్వారా వారి ఆదాయాలను పెంచడానికి కృషి జరుగుతుంది. ఈ పథకాన్ని ఉష్ణ, శీతల ప్రాంతాలలో అమలు చేస్తారు. మొక్కలు నాటడం, షెల్టర్లు నిర్మించడం, నీటి హార్వెస్టింగ్ పద్ధతులు, పచ్చిక బయళ్ళ పెంపకం మొదలైన వాటి ద్వారా ఈ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తుంది.

3) **ప్రత్యేక ఏరియా పథకాలు :** కొండ ప్రాంతాల, గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం వివిధ ప్రణాళికల ద్వారా ఈ పథకం కోసం ఎక్కువ ధనాన్ని కేటాయించింది.

## ప్రభుత్వరంగ సంస్థలు :

సమతుల ప్రాంతీయాభివృద్ధి సాధించడానికి ప్రభుత్వ రంగాన్ని ఒక సాధనంగా ప్రభుత్వం ఉపయోగిస్తుంది. కేంద్రరంగంలో స్థాపింపబడే వివిధ ప్రాజెక్టులను ఆయా ప్రాంతాల అభివృద్ధిని బట్టి కేటాయించడం జరుగుతున్నది. సాధారణంగా ఏ రాష్ట్రంలో అయితే ప్రభుత్వరంగ సంస్థలు స్థాపించబడతాయో ఆ రాష్ట్రాలలో వనరులు వినియోగంలోకి రావడం, ఉద్యోగ అవకాశాలు పెరగడం, జీవన స్థాయి మెరుగుపడటం జరుగుతుంది. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం, తన సంస్థల స్థాపనలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది.

## ప్రభుత్వ విత్త సంస్థలు :

ప్రాంతీయాభివృద్ధి సాధించడం కోసం పరపతికున్న ప్రాధాన్యాన్ని గుర్తించిన ప్రభుత్వం విత్త సంస్థల ద్వారా గణనీయమైన సహాయాన్ని అందిస్తున్నది. విత్త సంస్థలు వెనుకబడిన ప్రాంతాలలో నెలకొల్పే పరిశ్రమలకు అనేక రాయితీలు ఇస్తున్నాయి. వడ్డీరేట్లలో రాయితీ, రుణషరతులలో మినహాయింపు, ఉదారంగ రుణాల మంజూరీ తక్కువ వ్యవస్థాపక విధులు, ఎక్కువ రుణ. ఈక్విటీ నిష్పత్తి, రుణాల చెల్లింపు పై మారిటోరియం మొదలైనవి. విత్త సంస్థలు అందిస్తున్నాయి. 1970 దశాబ్దంలో వెనుకబడిన ప్రాంతాలలో స్థాపించదగిన ప్రాజెక్టును గుర్తించడం కోసం సర్వేలు జరిపాయి.

## 4.6 సారాంశము :

ఈ విధంగా నిరంతరం ప్రాజెక్టులను గుర్తించడం కోసం రాష్ట్రస్థాయిలో ప్రత్యేక అధ్యయన కేంద్రాలను భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు ఏర్పాటు చేసింది. కొన్ని ఎంపిక చేసిన పరిశ్రమలు లేని జిల్లాల అభివృద్ధికై ప్రయత్నాలు చేస్తున్నాయి. దేశంలో ఉన్న అన్ని విత్త సంస్థలు కలిసి 1987 మార్చి నాటికి రూ.39,402 కోట్ల రుణాలను మంజూరు చేశాయి. ఈ సంస్థలు మంజూరు చేసిన మొత్తం రుణంలో వెనుకబడిన ప్రాంతాల వాటా 41.9 శాతం. ఈ విధంగా ప్రాంతీయాభివృద్ధిని సాధించడంలో విత్త సంస్థల రుణం ఒక ముఖ్య సాధనంగా ఉపయోగపడుతుంది.

4.7 నమూనా ప్రశ్నలు:

1) సమతల ప్రాంతీయాభివృద్ధి - ఆవశ్యకత గూర్చి వివరింపుము?

2) ప్రాంతీయ అసమానతలను గుర్తించిన ప్రభుత్వం వాటిని రూపుమాపటానికి అనుసరించిన బహుముఖ విధానం, అవసరమైన సూచనలు తెలుపుము?

4.8 చదువదగిన గ్రంథాలు :


1. Robinson E.A.G. structure of competitive Industry
2. Beacham, A. Economics of Industrial organization
3. Sharma T.R. Location of Industries in India
4. Balakrishna R. Regional Planning in India
5. Robinson, E.A.G. Monopoli
6. Govt. of India, Report of the Monopoly Enquiry Committees 1966.
7. Basu, S.K. Industrial Finance in India.


ఆచార్య యమ్. కోటేశ్వరరావు

పాఠం - 5

# పారిశ్రామిక సముదాయాలు

## 5.0 లక్ష్యం :

ఈ పాఠ్యభాగము చదివిన తరువాత ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు

★ పారిశ్రామిక సముదాయాల వృద్ధికి కారణాలు

★ పారిశ్రామిక సముదాయాల రకాలు, స్వరూపాలు

★ భారతదేశంలో పారిశ్రామిక సముదాయాలు

## విషయసూచిక :


5.1. ఉపోద్ఘాతము

5.2. పారిశ్రామిక సముదాయాల వృద్ధికి కారణాలు

5.3. పారిశ్రామిక సముదాయాల రకాలు

5.4. పారిశ్రామిక సముదాయాల స్వరూపాలు

5.5. భారతదేశంలో పారిశ్రామిక సముదాయాలు

5.6. ముగింపు

5.7. నమూనా ప్రశ్నలు

5.8. చదువదగిన గ్రంథాలు


## 5.1 ఉపోద్ఘాతము

'సముదాయము' అనుపదము ఆంగ్ల భాషలోని Combine అను పదమునకు చెందినది. పారిశ్రామిక సంస్థలు ఒకే రకమైన లేదా విభిన్నమైన రకాలైన వస్తువులను ఉత్పత్తి చేస్తూ ఒక క్రమమైన సంబంధము కలిగియుండుటయే పారిశ్రామిక సముదాయము అందురు. అలాంటి సముదాయాలు ప్రపంచంలోను మరియు భారతదేశంలోను కొత్తవేమి కాదు. పారిశ్రామిక సముదాయాల యొక్క ఉనికిని పారిశ్రామిక విప్లవం నాటి నుండి ఏదో ఒక రూపంలో ఉంటూనే ఉన్నాయి. దీనికి ఉదాహరణకు Guild System చెప్పవచ్చు. కొంత మంది పారిశ్రామికవేత్తల పారిశ్రామిక విప్లవ కాలములో అధిక పోటీ కారణంగా లాభాలు ఆర్జించడంలో అనేక ఇబ్బందులు పడటం జరిగింది. తరువాత కాలములో పెట్టుబడిదారులు ఐకమత్యముగా ఉండుట వలన పోటిని నివారించి లాభాలు పొందవచ్చు అనేటి సత్యాన్ని గ్రహించడం జరిగింది. ఆ విధంగా ఉత్పత్తి ధరలపై తగిన నియంత్రణ చేయటం ద్వారా తమపెట్టుబడికి తగిన లాభాలు ఆర్జించడం జరిగింది.

పారిశ్రామిక సముదాయాలను 'హేని' అనే ఆర్థికవేత్త నిర్వచించాడు. పారిశ్రామిక సముదాయాలను ఆంగ్ల భాషలోని 'కంబైన్' మరియు 'కాంబినేషన్' అను పదాలకు చెందినది. J.L. Hanson అని ఆర్థికవేత్త కూడా ఇదే అర్థంలో పారిశ్రామిక సముదాయాలను నిర్వచించినాడు. అదే విధంగా అనేక మంది ఇతర ఆర్థికవేత్తలు పారిశ్రామిక సముదాయాలను నిర్వచించడం జరిగింది. వీరి అభిప్రాయం

ప్రకారం వివిధ పారిశ్రామిక సంస్థల మధ్య వృద్ధ పోటీని కనిష్ఠ స్థాయికి తీసుకువచ్చి ఉత్పత్తి ధరలపై తగిన నియంత్రణ ఏర్పరుస్తూ లాభాలు అత్యధిక స్థాయికి చేర్చటమే ఈ పారిశ్రామిక సముదాయాల యొక్క ప్రధాన బాధ్యత. పారిశ్రామిక సముదాయాల యొక్క వృద్ధికి అనేక ప్రేరకారకులుగా చెప్పవచ్చును. ఈ పారిశ్రామిక సముదాయం వృద్ధికి ప్రేరేపించే కారకాలను ఈ క్రింద వివరించాము.

## 5.2 పారిశ్రామిక సముదాయాల వృద్ధికి కారణాలు :

సాధారణంగా వ్యాపార సంస్థ గరిష్ఠ లాభార్జనే ధ్యేయంగా పెట్టుకుంటుంది. అమలులో ఉన్న ధర వద్ద అమ్మవేలను పంచడం ద్వారా లేదా ఉత్పత్తి, అమ్మకాలపై నియంత్రణను సాధించడం ద్వారా గానీ లాభాలను పొందుతారు. పోటీ మార్కెట్‌లో ఉద్యమదారుడు ధరను ప్రభావితం చేయలేడు. కాబట్టి ఇతను సరిగా అమలులో ఉన్న వేతనాల వద్ద అమ్మకాల స్థాయిని పెంచుకోవలసి ఉంటుంది. అయితే ఇది ఇతర పరిస్థితులు అన్నీ స్థిరంగా పెద్ద తరహా ఉత్పత్తులు జరిగి ఆదాలు లభించుతాయి. దాని వలన మార్కెట్ నందు ఏ ఒక్కరూ ఉత్పత్తి పైగానీ, అమ్మకాలపై గానీ నియంత్రణ సాధింపలేరు. బలమైన పోటీ వలన ఉత్పత్తిదారుల నష్ట భయాల నుండి, అనిశ్చిత్వం నుండి తమను తాము రక్షించుకోవడానికి సంఘానికి కొంత త్యాగం చేయడానికి ముందుకు వస్తారు. ఫలితాలుగా ఉత్పత్తి సంస్థలు సముదాయాలుగా ఏర్పడతాయి. ఉదా॥ కు భారదతేశంలో ఎ.సి. సిమెంటు కంపెనీ, సుగర్ సిండికేట్ మొదలైనవి గతంలో పారిశ్రామిక సముదాయాలుగా ఏర్పడ్డాయి.

**5.2.1. పెద్ద తరహా ఉత్పత్తి వల్ల ఆదాయం :** ఉత్పత్తి స్థాయిని పెంచాలనే భావన ఉత్పత్తి సముదాలను ఏర్పాటుకు ఒక ప్రధాన ప్రేరణగా చెప్పవచ్చు. దానికి ముఖ్యకారణం డిస్కౌంట్లు, రిబేటు, ప్రత్యేక మిగుళ్ళు, మరియు పరిశోధన వంటి ఈ పెద్ద తరహా ఉత్పత్తి సంస్థలకు లభించే ప్రయోజనాలనే పొందడానికి చిన్న సంస్థలు ప్రయత్నం చేస్తాయి. పెద్ద సంస్థలు అధిక మొత్తాలలో కొనుగోలు చేసే ముడి పదార్థాలు, ఇందనాలు మొదలగు వాటిని ఆదాలు, ద్రవ్య పరమైన ఆదాలు, యాజమాన్యపరమైన ఆదాలు, వంటి అనేక రకములైన ఆదాలు దీని వల్ల పొందవచ్చు. ఒక వ్యక్తిగతమైన చిన్న సంస్థ పొందలేమని ఈ ఆదాలను 'సముదాయము' ద్వారా సాధింపవచ్చు. దీని వల్ల సగటు వ్యయాల తగ్గి అధిక లాభాలను పొందే అవకాశం లభిస్తుంది. అంతేగాక శ్రామిక నైపుణ్యాలలో వృద్ధి, సాంకేతిక పరిజ్ఞానంలో వృద్ధి జరిగి నాణ్యత గల వస్తువులను తక్కువ వ్యయానికి ఉత్పత్తి చేయవచ్చు.

**5.2.2. సుంఖాలు :** రక్షణాత్మక సుంకాల విధానము సముదాయాల భావనకు తల్లివంటిది. వివిధ దేశములో అమలు చేయబడిన సుంకాల విధానం దీనికి బలపరుచున్నది. ఈ సుంకాల విధానం వలన విదేశీ పోటీ నుండి రక్షించుకొనవచ్చు. భారతదేశంలో పంచదార పరిశ్రమ జర్మనీలోని ఇనుము మరియు ఉక్కు పరిశ్రమకు 1932 లో రక్షణ కల్పించబడినది. 1937 లో పంచదార సిండికేట్ ఏర్పడినది. ఈ విధంగా ప్రభుత్వం కొన్ని పరిశ్రమలకు రక్షణ, విదేశీ సుంకాలను అధికంగా విధించడం వలన పరిశ్రమల వృద్ధి జరుగుతుంది. ఫలితంగా ఇది అంతర్గత పారిశ్రామిక పోటీ పెరిగి ఏకస్వామ్య పరిస్థితుల మార్కెట్ నందు ఏర్పడతాయి.

**5.2.3. యాజమాన్యపరమైన విప్లవము :** జాయింటు స్టాకు కంపెనీల అభివృద్ధి పారిశ్రామిక సముదాయం వృద్ధికి కారణమయ్యాయి. ఇటువంటి వృద్ధినే సమాజంపై పారిశ్రామిక వృద్ధి అని, పెట్టుబడిలో వృద్ధి అంటాము. జాయింట్ స్టాకు కంపెనీ క్రింద అనేక మంది సభ్యుల వాటాదారులుగా ఏర్పడటం కూడా పారిశ్రామిక సముదాయం అంటారు. అందువల్ల పారిశ్రామిక సముదాయాల అభివృద్ధి జాయింట్ స్టాకు కంపెనీల అభివృద్ధితో ముడిపడివుంది.

**5.2.4. అత్యున్నతమైన ఉత్పత్తి సంస్థ :** ఉత్పత్తి రంగంలో అత్యున్నతమైన స్థాయిని పొందడం పారిశ్రామిక వేత్తల ఆకాంక్ష పెద్ద ఉత్పత్తి సంస్థకు సంఘములో అత్యున్నత గౌరవం గుర్తింపు వుంటుందని దానిని పొందుటకు పారిశ్రామిక సంస్థలు కృషి చేస్తాయి. అందువల్లనే ఈ సంస్థలు సముదాయాలుగా ఏర్పడుటకు ఇష్టపడుతున్నాయి.

**5.2.5. పారిశ్రామిక సామర్థ్యము :** అత్యున్నత స్థాయిని చెందిన సాంకేతిక నైపుణ్యము గల శ్రామికుల సంస్థ తక్కువగా ఉంటుంది ఈ కారణంగా పారిశ్రామిక సంస్థలు సముదాయాలుగా ఏర్పడతాయి. ఉన్నతమైన వ్యవస్థీకరణ సామర్థ్యము, వ్యూహ రచన, వ్యక్తి లేదా వ్యక్తులు యొక్క ఆకాంక్ష వ్యాపార సముదాయాల కల్పనకు, వృద్ధికి దోహదపడతాయి.

**5.2.6. వ్యాపార చక్రాలు :** సాధారణంగా వ్యాపారంలో వచ్చే ఒడిదుడుగులు అయిన ద్రవ్యోల్బణం, ఆర్థిక మాంద్యంలే వ్యాపార సముదాయాల వృద్ధికి కారణమవుతాయి. 1930వ దశకములో సంభవించిన ఆర్థిక మాంద్యం కారణంగా అసమర్థ సంస్థలు ఉత్పత్తి రంగం నుండి నిష్క్రమించగా నైపుణ్యంగల, సమర్థవంతమైన సంస్థలు సముదాయముగా ఏర్పడుటకు మార్గం ఏర్పడింది. అదే విధంగా ఉత్పత్తి సౌభాగ్య దశలో ఉన్నప్పుడు అనిచ్చితికి నష్టభయాన్ని కనిష్ఠ స్థాయికి చేర్చేందుకు సముదాయాలుగా ఏర్పడటం జరిగింది.

**5.2.7. ప్రభుత్వ విధానాలు :** వివిధ ప్రభుత్వ విధానాలైన కోశ విధానం, పారిశ్రామిక విధానం, పన్నుల విధానం, మొదలగు ఆర్థిక విధానాలు కూడా వ్యాపార సముదాయాలు ఏర్పడుటకు ప్రభావితం చేస్తాయి. అంతేకాక తరచూ మారుతున్న ప్రభుత్వ విధానాలు, వ్యాపార వేత్తల్లో తరుచూ పెరుగుతున్న అనిశ్చితి కూడా వ్యాపార సముదాయాల ఏర్పాటుకు కారణమవుతున్నాయి. కొత్త ఉత్పత్తి సంస్థలు ఏర్పాటునకు అనుమతి, లేదా అమలులో ఉన్న ఉత్పత్తి సంస్థ యొక్క విస్తరణకు అనుమతులు కూడా వ్యాపార సముదాయాల ఏర్పాటుకు కారణమవుతున్నాయి.

**5.2.8. క్రమబద్ధీకరణ :** వ్యక్తిగత సంస్థలకు, పరిశ్రమలకు, యాజమాన్యంలో, ముడిసరుకుల కొనుగోలులో, ఉత్పత్తి, అమ్మకాల్లో మరియు పారిశ్రామిక విత్తంలో ఏర్పడే ప్రత్యక్ష మరియు పరోక్ష ప్రయోజనాలను పెంపొందించుటకు ప్రభుత్వం క్రమబద్ధీకరణకు ప్రోత్సహిస్తుంది. 'సార్జంట్‌ఫ్లోరెన్స్' అభిప్రాయ ప్రకారంగా వృథాను నివారించటానికి, సాంకేతిక పరంగా, తర్కపరంగా అసమర్థతను తొలగించుటకు సంస్థల మధ్య ఉమ్మడి చర్య అవసరము వాస్తవానికి పారిశ్రామిక సముదాయానికి క్రమబద్ధీకరణకు తేడా ఏమి లేదు. అందువలనే క్రమబద్ధీకరణను పారిశ్రామిక సముదాయం నుండి వేరుపర్చ లేరు.

## 5.3. పారిశ్రామిక సముదాయాల రకాలు :

పారిశ్రామిక సముదాయాల స్వరూపం తెలుసుకొని ముందుగా పారిశ్రామిక సముదాయాల రకాల గురించి తెలుసుకొనవలెను. పారిశ్రామిక సముదాయాల రకాలను స్థూలంగా నాలుగు రకాలుగా విభజించవచ్చును. అవి. a) Horizontal Combinations (అడ్డరకమైన వస్తు సముదాయాలు), b) Vertical Combinations (నిలువురకమైన వస్తు సముదాయాలు), c) Circular Combinations (వృత్తాకార వస్తు సముదాయాలు), d) Diagonal Combinations (కర్ణ రకమైన (లేదా) మూలకు మూలగా వుండే వస్తు సముదాయాలు)

**5.3.1. Horizontal Combinations :** ఒకే రకమైన వస్తువులను ఉత్పత్తి చేస్తున్న ఉత్పత్తి సంస్థలు ఒకే యాజమాన్యం క్రింద పనిచేస్తూ పెద్ద తరహా ఉత్పత్తి ఆదాలను పొందుతూ గొంతుకోత పోటిని నివారిస్తూ ఆదాల నిర్ణీత స్థాయిలో ఉండే విధంగా చూసే పరిశ్రమలను 'Horizontal Combination' అంటారు. ఉదాహరణకు రెండు లేదా అంతకన్నా వుండే జనపనార పరిశ్రమలు, వస్త్ర పరిశ్రమలు, సిమెంటు పరిశ్రమలు లేదా చిన్న తరహా పరిశ్రమలుగా చెప్పవచ్చు. పెద్ద తరహా ఉత్పత్తి వల్ల ఆదాలు వ్యాపార డిస్కౌంట్లు, రిబేట్లు, ప్రత్యేక మిగుళ్ళు, పరిశోధన ప్రయోజనాలు, మరియు బహిర్గత ఆదాల ద్వారా వచ్చే ప్రయోజనాలు పొందుటకు ఈ Horizontal సముదాయాలు ఏర్పడతాయి. "అందరి కోసం ప్రతి ఒక్కరు ఒక్కరి కోసం అందరు" అనేసూక్తిపై పారిశ్రామిక సముదాయాలు ఏర్పడ్డాయి A.C.C. సిమెంటు కంపెనీ లిమిటెడ్, పంచదార మరియు సిండికేటు భారతదేశంలో Horizontal సముదాయాలకు ఉదాహరణ.

**5.3.2. Vertical Combinations (నిలువు సముదాయాలు) :** ఒక పరిశ్రమలో ముడి పదార్థము సమకూర్చడం నుండి తయారైన వస్తువును మార్కెట్‌కు విడుదల చేసే వరకు గల వివిధ దశల ఒకే యాజమాన్యం ద్వారా జరగడాన్ని Vertical సముదాయాలు అంటారు. ఈ విధంగా జరగడం వల్ల ఒక సంస్థ యొక్క ఉత్పత్తి మరొక సంస్థకు ముడి పదర్థాలుగా వాడటం జరగడం వల్ల మధ్యంతర లాభాలను నివారించవచ్చును.

**5.3.3. Circular Combination. (వృత్తాకార సముదాయాలు) :** పరిశ్రమల అనుబంధ వస్తువులను తయారు చేస్తున్నప్పుడు మరియు అందుకు భిన్నంగా ఇతర రకాలయిన వస్తువులను తయారు చేస్తున్నప్పుడు వాటి స్వభావం, నాణ్యతలో తేడా ఉన్నప్పటికి ఉదాహరణకు రేడియో, ఫ్యాన్లు, హీటర్లు ఇలా ఎలక్ట్రికల్ సామానుల విషయములో ఒకే రకమైన ఉత్పత్తి, ప్రక్రియ మరియు పంపిణీ జరుగుతుందని పరిశ్రమకు ఆదాలు చేకూరతాయి. పారిశ్రామిక శక్తి అనే భావన ద్వారా భారతదేశంలో పారిశ్రామిక సముదాయాలు ఏర్పడ్డాయి. ఇందుకు

ఉదాహరణగా భారతదేశంలో నిర్వహణ ఏజన్సీ పద్ధతిని చెప్పవచ్చు. తద్వారా సంస్థల మధ్య పోటీని నివారించి, వస్తు మార్కెటింగ్ ద్వారా ఆదాలను పెంపొందించుకొంటాయి.

**5.3.4. Diagonal Combinations (కర్ణరూప సముదాయాలు)** : ఈ కర్ణరూప సముదాయాలలో ప్రధాన వస్తువుతో పాటు అనుబంధ వస్తువులు, సేవలు కలసి ఉంటాయి. ఉదాహరణకు రిపేరు పనులు, కంపెని సేవలు, ప్యాకింగులు, ప్రకటనలు మొదలగునవి సేవల అనుసంధానం అనేది ఇటువంటి పారిశ్రామిక సముదాయాలలో సర్వసాధారణంగా ఉంటుంది.

## 5.4. సముదాయాల స్వరూపాలు :

పారిశ్రామిక సముదాయాల స్వరూపాలు అనేక సూత్రాలపై ఆధారపడి ఉంటాయి. Carter అభిప్రాయ ప్రకారం పారిశ్రామిక సముదాయాల స్వరూపం ప్రాథమిక స్థాయిగా మూడు అంశాలను సంతృప్తి పరిచేదై ఉండాలి. ఎ) పారిశ్రామిక సముదాయాలు ప్రారంభంలో దాని యొక్క కాల పరిమితిని నియంత్రించటం బి) సంస్థ యొక్క ఆదిపత్యాన్ని నిర్ణయించడం. దీనికి తోడు పారిశ్రామిక సముదాయాల స్వరూపాన్ని వర్గీకరించటానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. Prof. E. A.G. Robinson అభిప్రాయ ప్రకారం పారిశ్రామిక సముదాయాలు మూడు రకాలు.

1) స్వల్ప కాల స్వరూపాలు (Short term forms)
2) మార్పు చెందుతున్న స్వరూపాలు (transitional Forms)
3) దీర్ఘకాల స్వరూపాలు (Long term forms)

5.4.1. స్వల్పకాల స్వరూపాలు :

1. పెద్ద మనుషుల ఒప్పందాలు
2. ధరల నియంత్రణకు సంఘాలు
3. ఉత్పత్తి నియంత్రణకు సంఘాలు
4. పూలింగు సంఘాలు
5. కాంట్రాక్ట్ కేటాయింపు సంఘాలు

5.4.2. మార్పు చెందుతున్న స్వరూపాలు :

6. అమ్మకాల ఏజన్సీ
7. అమ్మకాల సిండికేట్‌తో పాటు కార్టల్స్ పాల్గొనుట
8. అమ్మకాల సిండికేట్‌తో పాటు కార్టల్స్ పాల్గొనుటతో వ్యత్యాసాలు
9. విత్త పరమైన అంశాలు

5.4.3. దీర్ఘకాల స్వరూపాలు : (10) ఓటింగ్ ట్రస్టు (11) షేర్ల మార్పిడి (12) హోల్డింగు కంపెనీలు 13) కంపెనీల ఒకదానిగా కలవడం (Consolidation or Merger)

పై పారిశ్రామిక సముదాయ స్వరూపాన్ని Haney అనే ఆర్థికవేత్త వివరణలతో వర్గీకరించాడు.

ఎ) Simple సముదాయాలు : భాగస్వామ్య సంస్థలు మరియు జాయింట్ స్టాక్ కంపెనీలు కలిసి ఉన్నందున ఏర్పడే సంఘాలు

బి) Compound సముదాయాలు : ఇ మూడు రకాలుగా ఉండవచ్చు. 1) వివిధ సంఘాలకు చెందిన వ్యక్తుల మధ్య ప్రత్యక్ష అసంఘటిత ఒప్పందాలు ఉదాహరణకు వ్యాపార సంఘాలు, చాంబర్ ఆఫ్ కామర్స్ మొదలగునవి 2) ఫెడరేషన్స్ అనగా సంస్థల మధ్య ఏర్పడే చిన్న ఒప్పందాలు, పూల్స్ మరియు కార్టల్స్

సి) Consolidation : ఎ) పాక్షికంగా ఒకదానికొకటి గట్టిగా చేయడం - ట్రస్టులు హోల్డింగు కంపెనీలు బి) పూర్తిగా ఒకదానికొకటి గట్టిపరచడం వీటినే Merger మరియు Amalgamation అంటారు.

**5.4.4. Small Assosiation :** అరుదుగా దొరికే వనరులను నైపుణ్యవంతులుగా వినియోగించుకుంటూ ఉత్పాదకతపై, పంపిణీపై తగిన పురోగతి సాధించడానికి పారిశ్రామిక సముదాయాల మధ్య సహకారము పొందుతుంది. అన్ని ఉత్పత్తి సంస్థలు వ్యాపార ఉత్పత్తికి తగిన చర్యలు తీసుకుంటాయి. సాధారణంగా ఈ సంఘాలు వ్యాపార సంఘాలుగా, 'చాంబర్ ఆఫ్ కామర్స్'గా అసంఘటిక ఒప్పందాలుగా, కార్మిక సంఘాల రూపాలలో ఉంటాయి.

**5.4.5. వ్యాపార సంఘాలు :** వ్యాపారసంఘాలు లాభార్జన ధ్యేయంగా ఏర్పడినవి కాదు. వీటిలో సభ్యత్వం ఐచ్ఛికమైనది. వ్యాపార సంఘాల ముఖ్య ఉద్దేశం గొంతు కోత పోటీని నియంత్రించడం రెండో ప్రపంచ యుద్ధ కాలములో ఇటువంటి సంఘాలు ఎక్కువగా ఏర్పడ్డాయి. అందుకు ప్రభుత్వం కూడా దోహదపడినది. ఎందువలననగా, వస్తు సప్లైను, ధరలను, నియంత్రించుటలో ఈ సంఘాలు ప్రభుత్వానికి సహాయపడేవి. కలకత్తా వ్యాపారుల సంఘం (1830), మద్రాసు వ్యాపారుల సంఘం (1856), భారతీయ టీ సంఘం (1881) బొంబాయి మిల్లు యజమాని సంగం (1873), భారతీయ జనపనార ఉత్పత్తిదారుల సంఘం (1884) భారతీయ ఖనిజ ఉత్పత్తిదారుల సంఘం (1892) బొంబాయి పంచదార వ్యాపార సంఘం (1990) మొదలగునవి వర్తక సంఘాలకు ఉదాహరణగా చెప్పవచ్చు.

**5.4.6. చాంబర్ ఆఫ్ కామర్స్** : ఇది లాభార్జన ధ్యేయంగా వర్తకం, కామర్స్ రంగాల యొక్క ప్రాధాన్యతను కాపాడుటకు ఏర్పడినటువంటి సంస్థ. భారతదేశములో యూరోపియన్‌లు మొదటిగా 'చాంబర్ ఆఫ్ కామర్స్'గా స్థాపించారు. భారతదేశం ఇంగ్లాండులో ఇది స్వచ్ఛంద సంస్థ కాని ఫ్రాన్స్ దేశంలో ఈ సంస్థలో వ్యాపార ప్రతినిధులతో పాటు ప్రభుత్వ ప్రతినిధులు కూడా ఉంటారు. ఈ సంస్థ యొక్క ప్రధాన ధ్యేయము మరియు విధులు వ్యాపార సంఘానికి పోలికగా ఉంటాయి. అనగా మార్కెట్‌కి సంబంధించిన వివిధ వార్తలను అనగా వర్తకము, కామర్స్ మరియు పరిశ్రమకు సంబంధించిన విషయాలను సేకరించి అందజేయడంలో సహాయకారిగా ఉంటుంది. 'బాంబే చాంబర్ ఆఫ్ కామర్స్'ను ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు.

**5.4.7. పెద్ద మనుషుల ఒప్పందాలు** : వ్యాపారం, కామర్స్ మరియు పరిశ్రమకి సంబంధించిన వివిధ విషయాలను పోటీ పడుతున్న వివిధ ఉత్పత్తి దారుల మధ్య లేదా వ్యాపారుల మధ్య ధరకు సంబంధించిన వివిధ ఒప్పందాలు ఏర్పాటు చేసుకుంటారు. వ్యక్తుల మధ్య జరిగే ఒప్పందాలు అమ్మకాలకు మార్కెట్ విభజనకు, ఉత్పత్తి నియంత్రణకు మరియు ధరల నియంత్రణకు సంబంధించినవై ఉంటాయి. ఈ పెద్ద మనుషుల ఒప్పందాలు అలికిత ఒప్పందాలు.

**5.4.8. కార్మిక సంఘాలు** : భారతీయ కార్మిక చట్టం 1926, Section 2(h) ప్రకారం కార్మిక సంఘాలు శ్రామికులకు, యాజమాన్యముకు మధ్య సంబంధాలను క్రమపద్ధతిలో ఉంచుటకు దోహదపడతాయి. కార్మిక సంఘాలు ముఖ్యంగా కార్మిక శక్తిని సమీకృతం చేసి కార్మికుల యొక్క విధులతో పాటు కార్మిక సంక్షేమం కోసం కార్మిక బేరంఆడే శక్తిని పెంచుకోవడం కోసం ఉపయోగపడతాయి. పారిశ్రామిక విప్లవం మొదటి మరియు రెండవ ప్రపంచ యుద్ధాలు ఈ కార్మిక సంఘాల వృద్ధికి దోహదపడ్డాయి. AITUC, INTUC, HIND MAZDOOR SABHA, మొదలగునవి భారతదేశంలో కార్మిక సంఘాలకి ఉదాహరణగా చెప్పవచ్చు.

**5.4.9. ఫెడరేషన్‌లు :** ఉత్పత్తిదారులు లేదా వ్యాపారస్తుల ఏర్పాటు చేసుకున్న అయిశ్చిత సంఘంలోని పెద్ద మనుషుల ఒప్పందాల లోని ఒడంబడికలోని అమలులో ఏర్పడినటువంటి బలహీనతలను తొలగించుటకు పారిశ్రామిక సముదాయాలలో ఫెడరేషన్‌లు ఏర్పాటు చేస్తారు. ఇలాంటి ఒప్పందాలు 'పూల్స్ మరియు కార్టల్స్' రూపంలో ఉంటాయి.

**5.4.10. Pools :** ఉత్పత్తిదారుల మధ్య అనారోగ్యకరమైన పోటీని నివారించి వస్తుధరను నిర్ణీత స్థాయి వద్ద ఉండేందుకు ఉత్పత్తిదారుల మధ్య కుదిరే ఒప్పందాలు లిఖిత పూర్వకంగా ఉంచే పద్ధతిని Pools అంటారు. ఈ Pools ను హానీ అనే ఆర్థిక వేత్త నిర్వచించినాడు. Pools అనే బాగా అభివృద్ధి చెందిన పారిశ్రామిక సముదాయాల స్వరూపంగా చెప్పవచ్చును. ఉత్పత్తి స్థాయిని నిర్ణయించడంలో సప్లయ్‌ని నియంత్రించడంలో ధరలను ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని అదుపులో వుంచుటకు Pools ను ఉపయోగపడతాయి. Pools అయిదు రకాలుగా వర్గీకరించవచ్చును. అవి ఎ) ఉత్పత్తి Pools బి) మార్కెట్ Pools, సి)ఆదాయ Pools, డి) ట్రాఫిక్ Pools, మరియు ఇ) పెటెంట్ Pools.

5.4.11. కార్టిల్స్ : ఏకస్వామ్యపు పోటీ వ్యవస్థలో కార్టిల్ అనే ఉత్పత్తికి సంబంధించిన విషయాలను క్రమబద్ధీకరించుటకు దోహదపడుతుంది. దీనిని జర్మనీ దేశంలో మొట్టమొదటసారిగా ఉపయోగించారు. కార్టిల్స్ ద్వారా వస్తు ధరలు, ఉత్పత్తి, కోటాలు మార్కెట్లు, ఆదాయ పంపిణీ, మొదలగునవి నిర్ణయిస్తారు. ఒప్పందాలను ఉల్లంగించిన వారిపై అపరాధ రుసుం విధిస్తారు.

కార్టిల్స్‌ను జోన్స్ ప్రాతిపదికగా, జాతీయ ప్రాతిపదికగా మరియు అంతర్జాతీయ ప్రాతిపదికగా కూడా రూపొందిస్తాం. ఇవి ఏ రూపంలో ఉన్నా ఉత్పత్తిదారుడు తనకు కేటాయించిన మేరకు ఉత్పత్తిలో పాల్గొనవచ్చు. పరిమితికి మించి చేసిన ఉత్పత్తికి తగిన అపరాధ రుసుం చెల్లిస్తారు. పరిమితి కంటే తక్కువ ఉత్పత్తి చేస్తే ఆ మేరకు తగిన ఇన్‌డెమ్నిటీస్ పొందుతారు.

5.4.12. ఏకీకరణ : వివిధ యాజమాన్యాల క్రిందనున్న ఉత్పత్తి సంస్థలు ఏకీకరణ ద్వారా పారిశ్రామిక సముదాయాలు అవుతాయి. ఇలాంటి ఏకీకరణ పాక్షిక ఏకీకరణ అయినా కావచ్చు లేదా సంపూర్ణ ఏకీకరణ అయినా కావచ్చు. పాక్షిక ఏకీకరణలో ట్రస్ట్‌లు ప్రధాన పాత్ర వహిస్తాయి. తాత్కాలిక ఏకీకరణలో వ్యాపార సంస్థలు ట్రస్ట్‌లుగా ఏర్పడుతాయి. అమెరికన్ కాటన్ ఆయిల్ ట్రస్ట్ 1884, స్టాండర్డ్ ఆయిల్ ట్రస్ట్ 1879, పంచదార ట్రస్ట్ (1887), నేషనల్ లీడ్ ట్రస్ట్ (1887) మొదలగు వానిని ఉదాహరణగా చెప్పవచ్చు. వీటిలో దాదాపు 70 నుండి 90 శాతం వరకు ఆయా రంగాలలో ట్రస్టుల నియంత్రణ క్రింద ఉంటాయి.

## 5.5. భారతదేశంలో పారిశ్రామిక సముదాయాలు :

పారిశ్రామిక సముదాయాల ఉద్యమం భారత పారిశ్రామిక వ్యవస్థకు కొత్త ఊతాన్ని ఇచ్చింది. అభివృద్ధి చెందిన దేశాలైన అమెరిక, ఇంగ్లండు, కెనడా, జర్మనీ మరియు జపాన్ దేశాలకంటే భారతదేశంలో పారిశ్రామిక సముదాయాల ఉద్యమం తక్కువగానూ, నిదానంగానూ జరిగింది. సముదాయాల వృద్ధి ఎక్కువగా ఉండుటకు అనేక కారణాలు గలవు. ప్రధానంగా ప్రభుత్వ విధానం ముఖ్య కారణంగా చెప్పవచ్చు. ప్రభుత్వ విధానాలు ఆర్థిక శక్తి వికేంద్రీకరణకు దోహదపడటంతో పారిశ్రామిక సముదాయాల వృద్ధి ఆశించిన మేరకు జరగలేదు. అంతేగాక పబ్లిక్ రంగ సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వటంతో ప్రైవేటు రంగ పరిశ్రమల సంఖ్య తగ్గటం, వాటి పరిధి పరిమితం అవ్వటంతో పారిశ్రామిక సముదాయాల వృద్ధి జరగలేదు. సముదాయాల వృద్ధి మందగమనంతో జరగడానికి వివిధ పరిశ్రమల మధ్య సహకారం లోపం కూడా ఒక కారణం. పారిశ్రామిక సంస్థలు ఏకీకరణ తప్ప సముదాయాల యొక్క యితర రూపాలైన పెద్ద మనుషుల ఒప్పందాలు, పూల్సు, కార్టిల్స్ మరియు ట్రస్టులు భారతదేశంలో రూపాంతరం చెందలేదు. అందుకు కారణంగా పారిశ్రామిక సంస్థలు వివిధ స్థాయిలలో ఉండడం పెద్ద వ్యాపార సంస్థలు ఎక్కువ సంఖ్యలో ఉండటం వలన వాటికి ఏకీకరణ కావలసిన అవసరం లేకపోవడం మరొక ముఖ్య కారణం. అంతేగాక మేనేజింగ్ ఏజన్సీ పద్ధతి కూడా పారిశ్రామిక సముదాయాల వృద్ధిని ఆటంకపరచినది.

పై అవరోధాలు ఉన్నప్పటికీ కొన్ని పారిశ్రామిక సంస్థలు సముదాయాలుగా రూపొందాయి. భారతదేశంలో యూరోపియన్లు మొట్టమొదటి సారిగా "చాంబర్ ఆఫ్ కామర్సు"ను కలకత్తాలో 1834లో స్థాపించారు. దీనినే "బెంగాల్ చాంబర్ ఆఫ్ కామర్సు" అంటారు. రెండు సంవత్సరాల తర్వాత బొంబాయి, మద్రాసులలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్థాపించడం జరిగింది. తదుపరి కొచ్చిన్‌లో (1857), కొకండ్ (1868), ది అప్పర్ ఇండియా చాంబర్ ఆఫ్ కామర్సు (1888), ది పంజాబ్ ఛాంబర్ ఆఫ్ కామర్సు (1805), ది అటిసియేషన్ చాంబర్ ఆఫ్ కామర్సు (1920), ది కోయంబత్తూర్ ఛాంబర్ ఆఫ్ కామర్సు (1922) మొదలగునవి ఏర్పాటు చేయబడ్డాయి.

## 5.6 ముగింపు :

భారతదేశంలో పారిశ్రామిక వృద్ధికి చాంబర్ ఆఫ్ కామర్సు స్థాపనకు ప్రత్యక్ష సంబంధం గలదు. చాంబర్ ఆఫ్ కామర్స్‌ల యొక్క ప్రాథమిక దశ సాధారణముగా ప్రాంతీయ స్థాయికే పరిమితమవుతుంది. దేశంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ కామర్సు అండ్ ఇండస్ట్రీ అను కేంద్ర వ్యవస్థ 1926లో న్యూ ఢిల్లీ ప్రధాన కార్యాలయంగా ఏర్పాటు అయినది. ఇవి కంపెనీల చట్టం, 1956 సెక్షన్ 25 క్రింద రిజిస్టరు చేయబడ్డాయి. దీని స్థాపన తర్వాత పారిశ్రామిక వృద్ధి వేగవంతమైనది. తర్వాత సుగర్ సిండికేటు, జూట్ సిండికేటు, సిమెంట్ సిండికేట్ వంటివి కూడా స్థాపింపబడ్డాయి. అయితే వాటి నిర్వాహణలో ఉండే లోపాల వలన విఫలం అయినాయి. ముఖ్యంగా బలహీనంగా ఉండే సంస్థలకు సిండికేటులో ప్రాధాన్యత లేకపోవడం, పెద్ద సంస్థలు నిర్వాహణలో ఉండే ఆదాలను అధికంగా పొందటం వంటి కారణాల వలన ఇవి విఫలం అయ్యాయి. ఏది ఏమయినప్పటికీ చిన్న సంస్థలు అన్నీ కలవడం, లేదా పెద్ద సంస్థలు చిన్న సంస్థలను ఐక్యం చేసుకోవడం వంటి మార్గాల ద్వారా సముదాయాలు ఏర్పడినప్పుడు అది పారిశ్రామిక వృద్ధికి దోహదం చేస్తుంది.

## 5.7. నమూనా ప్రశ్నలు

1. పారిశ్రామిక సముదాయాన్ని నిర్వచించి, సముదాయాల వృద్ధికి గల కారణములను తెల్పుము.
2. పారిశ్రామిక సముదాయాల స్వరూప స్వభావాలను వివరించండి.
3. పారిశ్రామిక సముదాయాల రకాలను వివరించి, భారతదేశంలో పారిశ్రామిక సముదాయాల వృద్ధిని పరిశీలింపుము

## 5.8. చదువదగిన గ్రంథాలు


1. Indian Industrial Economy - K.V. Sivayya & V.B.M. Das
2. Combination Movement in Indian Industry - Mehta M.M.
3. Industrial Combinations - D.H. Mac Gregor
4. The Development of Capatilistic Enterprise - DH. Buchanan


డా॥ యన్. సూర్యనారాయణ

పాఠం - 6

# పారిశ్రామిక విధానం - ఆర్థికశక్తి కేంద్రీకరణ

## 6.0 లక్ష్యం:

ఈ పాఠం చదివిన తురువాత మీరు ఈ క్రింది విషయాలను తెలుసుకొనగలుగ తారు.

- ❖ భారతదేశ పారిశ్రామిక విధానం ఆవిర్భావం.
- ❖ 1980, జులై 28న ప్రవేశ పెట్టిన పారిశ్రామిక భూవిధాన ప్రకటన.
- ❖ 1991 పారిశ్రామిక విధానాల లక్ష్యం.
- ❖ భారతదేశంలో ఆర్థికశక్తి కేంద్రీకృతమవడానికి కారణాలు.

## విషయసూచిక:

6.1 ఉపోద్ఘాతము
6.2 పారిశ్రామిక విధాన తీర్మానం-1948
6.3 పారిశ్రామిక విధాన తీర్మానం-1956
6.4 పారిశ్రామిక విధాన ప్రకటనలు-1973,1977
6.5 పారిశ్రామిక విధాన ప్రకటన-1980
6.6 పారిశ్రామిక విధానం - 1991
6.7 ఆర్థికశక్తి కేంద్రీకరణ
6.7.1 అర్థం
6.7.2 కేంద్రీకరణకు కారణాలు
6.7.3 కేంద్రీకరణ వల్ల ఫలితాలు
6.7.4 భారతదేశంలో ఆర్థికశక్తి కేంద్రీకరణ
6.7.5 ప్రభుత్వం తీసుకున్న చర్యలు
6.7.6 ఎం.ఆర్.టి.పి.చట్టం, 1969
6.7.7 విదేశీ మారక ద్రవ్య క్రమబద్ధీకరణ చట్టం (FERRA)
6.7.8 భారతీయ పోటీ కమీషన్
6.8 సారాంశము
6.9 నమునా ప్రశ్నలు
6.10 చదువదగిన గ్రంథాలు

## 6.1 ఉపోద్ఘాతము:

ఏ దేశ ఆర్థికాభివృద్ధి అయినా ఆ దేశ పారిశ్రామిక అభివృద్ధిపై ఆధారపడి ఉంటుంది. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక పురోగతిని పరిశీలిస్తే వాటి విజయానికి పారిశ్రామిక పురోగతి మూలకారణమని మనకు తెలుస్తుంది. ఆ దేశాలన్నీ ఒక క్రమపద్ధతి ప్రకారం పారిశ్రామిక విధానాలను రూపొందించి అమలు చేశాయి. దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఇతర రంగాల పాత్రను ఖచ్చితంగా నిర్వచించాలంటే పారిశ్రామిక విధానం ఉండటం తప్పనిసరి. అట్లే పరిశ్రమల రంగంలో వివిధ సంస్థలకు ఇవ్వవలసిన ప్రోత్సాహాన్ని, తోడ్పాటును గుర్తించడానికి కూడా ప్రతిదేశం పారిశ్రామిక విధానాన్ని రూపొందించుకోవలసి ఉంటుంది.

భారతదేశాన్ని పరిపాలించిన బ్రిటీషు ప్రభుత్వం అనుసరించిన విధానాలు అంతవరకు ఉన్న పారిశ్రామిక స్వరూపాన్ని దెబ్బతీశాయి. దీనివల్ల వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యం, పరిశ్రమల రంగానికి అతి తక్కువ ప్రాముఖ్యం ఇవ్వబడ్డాయి. మొత్తం మీద మనదేశంలో పారిశ్రామికీకరణ బలహీనమైన పునాదులపై ప్రారంభమైంది.

## 6.2 పారిశ్రామిక విధాన తీర్మానం, 1948:

భారతదేశ పారిశ్రామిక విధానం అనేక తీర్మానాల ద్వారాను, ప్రణాళికా ముసాయిదాల ద్వారాను, చట్టాల ద్వారాను క్రమంగా ఆవిర్భవించింది. ఆయా సమయాలలో భారత ఆర్థికవ్యవస్థ అవసరాలను గుర్తించి ప్రభుత్వం పారిశ్రామిక విధానంలో మార్పులు చేస్తూ వచ్చింది. స్వాతంత్ర్యానంతరం మొట్టమొదటి చర్యగా 1948 ఏప్రిల్ 6న పారిశ్రామిక విధానం తీర్మానాన్ని ప్రకటించింది. ఈ తీర్మానంలోని ముఖ్యాంశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1) **ప్రభుత్వ, ప్రయివేటు రంగాల పాత్ర:** మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా ప్రభుత్వ, ప్రయివేటు రంగాలకు తగిన ప్రాధాన్యం కల్పించారు. నిధుల కొరత, తగిన యంత్రాంగం లేకపోవడం వల్ల, అంతకుముందే ఉన్న రంగాల్లో కొనసాగాలని, కొన్ని కొత్తరంగాలలో ప్రవేశించాలని భావించారు. ప్రయివేటు రంగానికి తగిన లక్ష్యం నిర్దేశం చేసి, కొన్ని నియంత్రణలకు లోబడి అవి అభివృద్ధి చెందేలా అనుమతించారు.

2) **పరిశ్రమల వర్గీకరణ:** పరిశ్రమలను 4 రకాలుగా వర్గీకరించారు.

I. **ప్రభుత్వగుత్త సంస్థలు:** ఆయుధాలు మందుగుండు, అణుశక్తి, రైలు, రవాణాలు ప్రభుత్వ ఆధీనంలో మాత్రమే నడవాలని నిర్ణయించారు.

II. **మౌలిక పరిశ్రమలు:** బొగ్గు, ఇనుము, ఉక్కు, విమానాల తయారీ, ఓడల తయారీ వంటి ఆరు మౌలిక పరిశ్రమలలో కొత్త సంస్థలను ప్రభుత్వమే స్థాపిస్తుంది. ఇంతవరకు ప్రయివేటు రంగంలో ఉన్న సంస్థలు పదేళ్ళపాటు కొనసాగుతాయి. ఆ తరువాత పరిస్థితిని బట్టి ప్రభుత్వం వాటిని జాతీయం చేస్తుంది.

III. **ప్రభుత్వ నియంత్రణ కొనసాగే పరిశ్రమలు:** 18 ప్రధాన పరిశ్రమలను ఏర్పాటు చేయటానికి ప్రభుత్వమే తగిన లక్ష్యనిర్దేశ్యం చేయాలని ఈ పరిశ్రమల అభివృద్ధిపై ప్రభుత్వానికి నియంత్రణ ఉండాలని అభిప్రాయపడ్డారు. ఆటోమొబైల్స్, హెవీకెమికల్స్, హెవీమిషనరీ, ఫెర్టిలైజర్స్, చక్కెర, కాగితం, సిమెంటు, పత్తి, మరియు నూలువస్త్రాలు ఈ పరిధిలోకి వస్తాయి.

IV. **ప్రయివేటు రంగ యాజమాన్యం:**

పైన పేర్కొన్న మూడు జాబితాలలో లేని పరిశ్రమలు అన్నీ ప్రయివేటు పరిశ్రమల రంగంలోకి వస్తాయి. ఈ రంగంలోని పరిశ్రమల ప్రగతి సంతృప్తికరంగా లేకపోతే ప్రభుత్వం ఈ రంగంలో కూడా ప్రవేశించే స్వేచ్ఛ కలిగి ఉంటుంది.

3) **లఘు, కుటీర పరిశ్రమలు:** దేశ ఆర్థికాభివృద్ధిలో లఘు కుటీర పరిశ్రమల ఆవశ్యకతను తీర్మానం గుర్తించింది. ఉపాధి కల్పనకు అవకాశాలున్న ఈ పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందువల్ల ఈ పరిశ్రమలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి కృషి ప్రారంభించింది. ముడి పదార్థాలు, పెట్టుబడి, శిక్షణ పొందిన కార్మికులు, మార్కెటింగ్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల సహకారంతో అనేక పథకాలు చేపట్టింది.

4) **విదేశీ పెట్టుబడి పాత్ర:** దేశ పారిశ్రామికాభివృద్ధికి విదేశీ పెట్టుబడి అవసరమని ప్రభుత్వం గుర్తించింది. అయితే కొంత నియంత్రణ అవసరమన్న అభిప్రాయం ఉంది. విదేశీ వాటా ధనాన్ని అనుమతించిన కంపెనీలలో భారతీయులకు ఎక్కువ ప్రాధాన్యత ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## పారిశ్రామిక లైసెన్స్ విధానం:

పారిశ్రామిక (అభివృద్ధి మరియు నియంత్రణ) చట్టం 1951న ప్రభుత్వం ప్రవేశపెట్టింది. పరిశ్రమల ఏర్పాటు, అభివృద్ధికి దీనిని ఉద్దేశించారు. ప్రైవేటు రంగంలో పరిశ్రమల ఏర్పాటును లైసెన్సింగ్ విధానం ద్వారా నియంత్రించటం దీని ప్రధానలక్ష్యం. లైసెన్సింగ్ విధానం ద్వారా ఆయా పరిశ్రమలను ఎక్కడ పెట్టాలి, ఎంత పరిమాణంలో పెట్టాలి అనే అంశాన్ని నిర్ధారించవచ్చు. ఇండస్ట్రియల్ లైసెన్సింగ్ పద్ధతి ద్వారా పారిశ్రామిక విధానాన్ని అమలు చేశారు. అందువల్ల పారిశ్రామిక విధాన లక్ష్యాలు ఒక్కటే.

## 6.3 పారిశ్రామిక విధాన తీర్మానం(ఐపిఆర్) 1956:

1956 నాటికి ఇండియాలో మొదటి ప్రణాళిక(1951-56) అమలు పూర్తయింది. ప్రభుత్వం సోషలిస్టు సమాజ స్థాపనే తమ

ధ్యేయమని ప్రకటించింది. అందువల్ల పారిశ్రామిక విధానంలో కొన్ని మార్పులు అవసరమయ్యాయి. దీనితో 1956లో ఇండియా తన రెండో పారిశ్రామిక విధాన తీర్మానాన్ని ప్రకటించింది. ఈ తీర్మానంలోని ప్రధాన అంశాలు

1. పరిశ్రమల విభజన: పరిశ్రమలను మూడు తరగతులుగా తీర్మానం విభజించింది. ప్రభుత్వం మాత్రమే స్థాపించగలిగిన పరిశ్రమలు ప్రభుత్వరంగంలో ఉండాలని ఈ తీర్మానం ప్రతిపాదించింది.

i) ప్రభుత్వగుత్తాధిపత్యం: ఐపిఆర్ 1956 షెడ్యూల్ 'ఏ' పేర్కొన్న 18 పరిశ్రమలలో కేవలం ప్రభుత్వ ప్రమేయం ఉండాలని నిర్ణయించారు. భవిష్యత్తులో ఈ పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వమే బాధ్యత వహిస్తుంది. ఈ 18 పరిశ్రమలను మళ్ళీ 5 తరగతులుగా విభజించారు. (1) రక్షణ (2) భారీపరిశ్రమలు (3) ఖనిజాలు (4) రవాణా మరియు కమ్యూనికేషన్స్ (5) విద్యుత్.

ii. మిశ్రమరంగం: ఐపిఆర్ 1956 షెడ్యూల్ 'బి' లో పేర్కొన్న 12 పరిశ్రమలు మిశ్రమ రంగం కిందకు వస్తాయి. క్రమంగా ఈ 12 పరిశ్రమలలోనూ ప్రభుత్వం తన ఆధిపత్యాన్ని పెంచుకుంటుంది. ఈ రంగంలో ప్రభుత్వమే చురుకుగా పరిశ్రమలను ఏర్పాటు చేస్తుంది. ఈ తరగతి పరిశ్రమలలో ప్రయివేటు సంస్థలు కూడా తమ వంతు పాత్రను నిర్వహించవచ్చు.

iii) ప్రైవేటు రంగం: షెడ్యూల్ 'ఏ', షెడ్యూల్ 'బి'లలో లేని పరిశ్రమలను ప్రైవేటు రంగంలో ఏర్పాటు చేసుకోనిస్తారు. ప్రైవేటురంగంలో ఈ పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం కూడా తన వంతు కృషిని చేస్తుంది.

2. కుటీర, గ్రామీణ, లఘు పరిశ్రమలు: ఆర్థికాభివృద్ధిలో ఈ పరిశ్రమలకున్న ప్రాధాన్యం దృష్ట్యా అవసరమైన రాయితీలను కల్పించాలని ఈ తీర్మానం పేర్కొంది. ఈ పరిశ్రమలు స్వావలంబనను సాధించడానికి అనుగుణంగా వీటి సామర్థ్యం పెంచాలని ఈ తీర్మానం ప్రతిపాదించింది.

3. ప్రాంతీయ అసమానతల తగ్గింపు: ముడిపదార్థాలు, విద్యుచ్ఛక్తి, నీటిసరఫరా, రవాణా మొదలైన సౌకర్యాలు కొన్ని ప్రాంతాలలో కేంద్రీకృతమవ్వడంవల్ల అసమానతలు ఏర్పడుతున్నాయి. పారిశ్రామికీకరణ ద్వారా ప్రాంతీయ అసమానతలు తొలగించాలని తీర్మానం ఆశించింది. మిగిలిన ప్రాంతాలలో ఈ సౌకర్యాలు అభివృద్ధిచేయడం ద్వారా అసమానతలు తగ్గించాలని ఈ తీర్మానంలో పేర్కొనడం జరిగింది.

4. సాంకేతిక, నిర్వహణ సిబ్బందిని అభివృద్ధి చేయడం: దేశం పారిశ్రామికంగా అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వం తగిన సంఖ్యలో సాంకేతిక, నిర్వహణ సిబ్బందిని తయారు చేసుకోవాలి. ఈ తీర్మానం విశ్వవిద్యాలయాలు, ఇతరసంస్థలలో శిక్షణా సౌకర్యాలను పెంచాల్సిన అవసరాన్ని పేర్కొంది.

5. పారిశ్రామిక శాంతి: పారిశ్రామిక అభివృద్ధి సాధనలో కార్మికులు, యజమానుల మధ్య సహకారం, సమన్వయం ఎంతైనా అవసరం. దీనిని సాధించడానికి నిర్వహణలో కార్మికులకు తగిన ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా, సరైన సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రభుత్వరంగం మార్గదర్శకంగా ఉండాలని ఈ తీర్మానం సూచించింది.

6. ప్రభుత్వరంగ సంస్థల నిర్వహణ: వర్తక, వాణిజ్య కార్యకలాపాలలో ప్రభుత్వము యొక్క జోక్యం పెరుగుతున్న దృష్ట్యా, ప్రభుత్వ సంస్థల నిర్వహణను గణనీయంగా పెంచవలసిన అవసరం ఉంది. అధికారాన్ని ఇవ్వడం, వ్యాపారాన్ని వాణిజ్యసూత్రాల ఆధారంగా నిర్వచించడం, అభివృద్ధికి నిధులు సమకూర్చడం ప్రభుత్వ సంస్థల బాధ్యతలు అని ఈ తీర్మానం చెప్పింది.

7. విదేశీమూలధనం: జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని విదేశీ మూలధనం అంగీకరించాలని ఈ తీర్మానం ప్రతిపాదించింది. విదేశీ కంపెనీల విషయంలో వాటి విదేశీ మూలధనం 40శాతంకు తగ్గేటట్లు చర్యలు తీసుకొంటుంది. అలాగే వాటి సాంకేతిక విషయాలపై కూడా పరిశీలన జరగాలని ఈ తీర్మానం సూచించింది.

తీర్మానంపై సమీక్ష: పారిశ్రామిక తీర్మానం 1948 కంటే ఈ విధానతీర్మానం (1956) అనేక విషయాలలో విస్తృతమైనది. దేశ పారిశ్రామికాభివృద్ధిని ఏవిధంగా మలచాలని ప్రభుత్వం ఆశిస్తుందో తెలియచేయటం జరిగింది. పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన అనేక అంశాలను, ఈ అంశాల అభివృద్ధి ప్రభుత్వం ఇచ్చే తోడ్పాటును తెలియజేసింది. పారిశ్రామికీకరణలో ప్రభుత్వ, ప్రైవేటురంగాల పాత్రను, వాటిమధ్య ఉండవలసిన సహకారాన్ని విపులంగా చర్చించింది. అందుచేతనే ఈ తీర్మానాన్ని పారిశ్రామిక రాజ్యాంగంగా అభివర్ణించడం జరిగింది.

## 6.4 పారిశ్రామికం విధాన ప్రకటనలు-1973,1977:

1956 పారిశ్రామిక విధానం దాదాపు 15 ఏళ్ళపాటు కొనసాగింది. ఈ కాలంలో పారిశ్రామిక ప్రగతి, లైసెన్సింగ్ విధానంలను గూర్చి అధ్యయనం చేయడానికి ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ ప్రణాళికాసంఘం పరిపాలనా సంస్కరణల సంఘం సూచనల మేరకు 1956 తీర్మానాన్ని స్వల్పంగా 1973లో సవరించడం జరిగింది. ప్రభుత్వం దత్ కమిటీ సూచనలమేరకు 'జాయింట్ సెక్టార్'ను ఏర్పాటు చేయడానికి అంగీకరించింది. ఈ ప్రకటన ప్రైవేటు, విదేశీ సంస్థలకు అనేక రాయితీలు కల్పించింది.

జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త పారిశ్రామిక విధానాన్ని డిసెంబరు 23, 1977న ప్రకటించింది. ఈ తీర్మానం చిన్న పరిశ్రమల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిచ్చింది. చిన్న పరిశ్రమల జాబితాను 180 నుండి 807కు పెంచింది. చిన్న పరిశ్రమల అభివృద్ధికి జిల్లా పారిశ్రామిక కేంద్రాలను నెలకొల్పాలని ఈ తీర్మానం నిర్ణయించింది. పెద్దసంస్థల కార్యకలాపాలను క్రమబద్ధీకరించటానికి అనేక చర్యలు సూచించింది.

## 6.5 పారిశ్రామిక విధాన ప్రకటన 1980:

ప్రభుత్వం జులై 28న ప్రవేశపెట్టిన పారిశ్రామిక విధాన ప్రకటన లైసెన్సింగ్ పద్ధతిని సరళం చేసింది. ఈ ప్రకటనలోని వివరాలు ఇలా ఉన్నాయి.

1. ఆర్థిక, సామాజిక లక్ష్యాలు: ఈ ప్రకటన పారిశ్రామిక అభివృద్ధి యొక్క ఆర్థిక, సామాజిక లక్ష్యాలను స్పష్టం చేసింది. ఉత్పాదక శక్తిని పూర్తిగా వినియోగించుకోవడం ఉత్పాదకత పెంపొందించడం, ఎగుమతులను ప్రోత్సహించడంవంటి ఆర్థిక లక్ష్యాలతో పాటు, ఉద్యోగావకాశాలను ఎక్కువ చేయడం సమతుల ప్రాంతీయ అభివృద్ధిని సాధించడం, వినియోగదారులకు రక్షణ కల్పించడం వంటి సామాజిక ధ్యేయాలను సాధించాలని ప్రకటన పేర్కొంది.
2. ప్రభుత్వ రంగాన్ని పునరుజ్జీవింపచేయడం: ప్రభుత్వరంగ సంస్థల నిర్వహణను మెరుగుపర్చడం కోసం ప్రతి సంస్థయొక్క పనితీరును విశ్లేషించి తగిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రకటన సూచించింది.
3. గ్రామీణ, లఘు పరిశ్రమలు: ఈ ప్రకటన ద్వారా లఘు, గ్రామీణ పరిశ్రమలకు ప్రాతిపదికగా ఉన్న పెట్టుబడి పరిమితులను పెంచి రు.20 లక్షలలోపు ప్లాంట్, యంత్రాలలో పెట్టుబడి ఉన్న ప్రతి సంస్థను చిన్న పరిశ్రమగా నిర్వచించింది. అట్లే ఈ సంస్థలకు ఆర్థిక సహాయాన్ని పెంచాలని భావించింది.
4. ప్రైవేటురంగం: ఆర్థిక శక్తిని కొద్దిమంది చేతిలో కేంద్రీకృతం కాకుండా ఉండే విధంగా ప్రైవేటురంగం తన ప్రాబల్యంను పెంచుకోవచ్చు.
5. కీలకమైన ముడిపదార్థాల స్టాకు: చిన్నతరహా పరిశ్రమలు ఎదుర్కొనే ముడిపదార్థాల కొరతను సమర్థవంతంగా పరిష్కరించడానికి కొంత బఫర్ స్టాక్‌ను ఏర్పాటు చేయడం మంచిదని ఈ తీర్మానం భావించింది.
6. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి: వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చింది. ఈ ప్రాంతాల అభివృద్ధికి కొన్ని రాయితీలను ప్రకటించాలని ఈ ప్రకటన సూచించింది.
7. అధిక ఉత్పాదక శక్తి ఆమోదం: ఉత్పత్తిని అధికం చేయాలనే దృష్టితో ప్రభుత్వం కొన్ని పరిశ్రమలలో ఉన్న అధిక ఉత్పత్తి శక్తిని ఒక క్రమ పద్ధతి ప్రకారం ఆమోదించడానికి ఏర్పాటు చేసింది. దానితో పాటుగా సంస్థలు ప్రతి సంవత్సరం 5 శాతం చొప్పున 5 ఏళ్ళలో 25శాతం వరకు ఉత్పాదకశక్తిని పెంపొందించేందుకు వీలుకల్పించింది.
8. పారిశ్రామిక రుగ్మత : పరిశ్రమలలో ప్రబలి ఉన్న రుగ్మతను పరిష్కరించడానికి సరైన నియంత్రణ విధానాన్ని ప్రవేశ పెట్టాలని ఆశించింది. ఆదాయం పన్ను రాయితీలు,విధానాల ద్వారా ఖాయిలాపడ్డ పరిశ్రమలను, ఆరోగ్యంగా ఉన్న సంస్థలు తీసుకొనే విధంగా చర్యలు తీసుకొంటుంది.
9. సాంకేతిక పరిజ్ఞానం,పరిశోధన,అభివృద్ధి : విదేశీ మార్కెట్లలో పోటీ సామర్థ్యం లోపించడాన్ని గుర్తించిన ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానానికి ప్రాధాన్యాన్ని ఇచ్చింది. సమర్థవంతమైన సంస్థలనుండి కొత్త సంస్థలకు సాంకేతిక పరిజ్ఞానం త్వరగా బదిలీ అయ్యేందుకు ప్రోత్సాహకాలను ప్రభుత్వం కల్పిస్తుంది

10. ఆధునికీకరణ : అనేక పురాతన, చిన్న పరిశ్రమలను ఆధునికీకరించవలసిన అవసరాన్ని ప్రభుత్వం యాజమాన్య దృష్టికి ఈ ప్రకటన ద్వారా తెచ్చింది.

11. వాతావరణ పరిరక్షణ: మొదటిసారిగా ఈ ప్రకటనద్వారా ప్రభుత్వం వాతావరణ కాలుష్యంపై తన ఆందోళనను వ్యక్తం చేసింది. పట్టణాలలో జనసమ్మర్ధం తగ్గించడానికి, వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి పరిశ్రమలు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం కోరింది. పరిశ్రమల వికేంద్రీకరణ ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించాలని ప్రభుత్వం యోచించింది.

## 6.6 పారిశ్రామిక విధానం 1991:

1991లో పారిశ్రామిక విధానంలో సమూలమైన మార్పులు చేశారు. భారతీయ పరిశ్రమల సామర్థ్యం పెంచి ప్రపంచదేశాలతో పోటీపడే విధంగా చేయాలని, అనవసరమైన కంట్రోళ్ళనన్నింటిని తొలగించాలని 1991 పారిశ్రామిక విధానంలో లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. 18 పరిశ్రమలకు తప్ప మిగిలిన పరిశ్రమలకు లైసెన్సింగ్ అవసరం లేకుండా చేశారు. అత్యంత ప్రాధాన్యతా రంగాలలో 51 శాతం విదేశీపెట్టుబడిని అనుమతించారు. విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడానికి విధానాలను సరళం చేశారు. ఎం.ఆర్.టి.పి కంపెనీల ఆస్తుల పరిమితి తొలగించారు. ప్రభుత్వ అనుమతితో ప్రభుత్వరంగానికి కేటాయించిన పరిశ్రమలను ప్రైవేటురంగంలో స్థాపించటానికి అనుమతించారు. ప్రభుత్వరంగ సంస్థలలోని 20శాతం వాటాలను ప్రభుత్వ ద్రవ్య సంస్థలకు,కార్మికులకు జన బాహుళ్యానికి విక్రయించటానికి అనుమతించారు.

### పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం:

1) బొగ్గు, చక్కెర, మోటారుకార్లు, ప్రమాదకర రసాయనాలు వినోదానికి వినియోగించే ఎలక్ట్రానిక్స్, మరియు సెక్యూరిటీ కోసం ఉపయోగించే ఎలక్ట్రానిక్, మరికొన్ని కీలక, పర్యావరణ, సామాజిక రంగాలకు సంబంధించిన 18 పరిశ్రమలకు తప్ప మిగిలిన పరిశ్రమలకు లైసెన్స్ అవసరం లేకుండా చేశారు. ఈ రంగాల్లో ఆయా పరిశ్రమలు ఎంత పెట్టుబడి అయినా పెట్టవచ్చు. 1993 సంవత్సరంలో ఈ 18 పరిశ్రమల్లోను మరో 3 పరిశ్రమలను ఈ జాబితానుండి తొలగించారు.
2) ప్రస్తుతం ఉన్న ఆయా పరిశ్రమలు తమ విస్తరణ పథకాలకు లైసెన్సులు పొందనవసరం లేదు.
3) ప్రస్తుతం ఉన్న రిజిస్ట్రేషన్ పద్ధతిని రద్దుచేశారు.
4) తాము ప్రారంభించే కొత్త ప్రాజెక్టులు, భారీ విస్తరణల గురించి మాత్రం పారిశ్రామికులు ప్రభుత్వానికి తెలియచేయాలి.
5) 10 లక్షల లోపు జనాభా ఉన్న ప్రాంతాలలో ఆయా పరిశ్రమలను ఎక్కడ ఏర్పాటు చేసినా కేంద్ర ప్రభుత్వ అనుమతి అవసరం లేదు.
6) అదనపు పెట్టుబడి అవసరం లేనిచోట్ల కొత్త పరిశ్రమలు గాని, పాత పరిశ్రమలు గాని ప్రభుత్వం ఏర్పాటు చేసిన బ్రాడ్ బాండింగ్ సదుపాయాన్ని వినియోగించవచ్చు.

### విదేశీ పెట్టుబడి:

1) 34 అధిక ప్రాధాన్యత గల పరిశ్రమల్లో విదేశీ కంపెనీలు నేరుగా పెట్టుబడి పెట్టడానికి అనుమతించారు. విదేశాల నుంచి అవసరమైన యంత్ర పరికరాలు దిగుమతి చేసుకోవడానికి ప్రాజెక్టు మొత్తం పెట్టుబడిలో 51 శాతం మించి, అవసరమైనప్పుడు విదేశీ పెట్టుబడిదారులు ఆయా పరిశ్రమల్లో 51 శాతం మించి వాటా కల్గి ఉండటానికి అనుమతించారు.
2) విదేశీ వాటాదారులు పెట్టుబడి పెట్టేటప్పుడు విధిగా సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకురావాలన్న నిబంధనను తొలగించారు.
3) విదేశీ వాటాలు కలిగి ఉన్న యూనిట్ల డివిడెండ్ చెల్లించేటప్పుడు ఆ మొత్తం విదేశీ మారకం ఆర్జనను మించి ఉండరాదు.
4) ఎగుమతుల వ్యాపారంలో ఉన్న ట్రేడింగ్ కంపెనీలలో కూడా విదేశీ కంపెనీలు 51 శాతం వాటాలను కొనుగోలు చేయటానికి అనుమతించారు.
5) కొన్ని నిర్దిష్టరంగాలలో బహుళజాతి కంపెనీలు నేరుగా విదేశీ పెట్టుబడిని సమకూర్చే ప్రతిపాదనలను పరిశీలించడానికి వారితో మంతనాలు జరపడానికి విశేషాధికారాలుగల బోర్డును ఏర్పాటు చేశారు.

### విదేశీ సాంకేతిక పరిజ్ఞానం:

1) 34 అధిక ప్రాధాన్యతా పరిశ్రమల్లో విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకొవడానికి అనుమతిని పూర్తిగా సులభతరం చేశారు. అయితే ఈ సాంకేతిక పరిజ్ఞానానికి చెల్లించే మొత్తం కోటి రూపాయలకు మించరాదు.
2) విదేశీ టెక్నీషియన్లను నియమించేటప్పుడు ప్రభుత్వ అనుమతి అవసరం లేదు. అలాగే దేశీయంగా అభివృద్ధి చేసిన టెక్నాలజీలను విదేశాలలో పరీక్షించటానికి కూడా అనుమతి అవసరం లేదు.

### ప్రభుత్వరంగ సంస్థలు :

1) దేశభద్రతను దృష్టిలో ఉంచుకొని 8 కీలక రంగ పరిశ్రమలను ప్రభుత్వానికి కేటాయించారు. ఆయుధాలు, ఇతర రక్షణ పరికరాలు, అటమిక్ ఎనర్జీ, బొగ్గు, లిగ్నైట్, మినరల్ ఆయిల్స్, ఖనిజాల తవ్వకం, రైల్వే రవాణా వంటి రంగాలు ఇలా కేటాయించిన వాటిలో ఉన్నాయి.
2) కీలకమైన, ఉన్నత సాంకేతిక రంగాలకు, మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వరంగం పెట్టుబడులు పెట్టాలి. ప్రభుత్వరంగానికి కేటాయించిన పరిశ్రమలలో ప్రవేటు రంగాన్ని అనుమతించవచ్చు.
3) ప్రభుత్వరంగ సంస్థల వాటాలలోని కొంత భాగాన్ని మ్యూచువల్ ఫండ్‌లకు, ఆర్థిక సంస్థలకు, ప్రజలకు, కార్మికులకు విక్రయిస్తారు.
4) పునరుజ్జీవం చేయ వీలులేని ప్రభుత రంగ ఖాయిలా సంస్థలను బోర్డ్ ఫర్ ఇండస్ట్రియల్ అండ్ ఫైనాన్షియల్ రీకన్‌స్ట్రక్షన్ (బి.ఐ.ఎఫ్.ఆర్)కు నివేదిస్తారు.
5) ప్రభుత్వ రంగ సంస్థలలో మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ పై సంతకాలు చేసే పద్ధతిని ప్రవేశపెడతారు.

### 6.7 ఆర్థిక శక్తి కేంద్రీకరణ:

దేశం ఆర్థికంగా బలం పుంజుకొంటున్న కొద్దీ, వ్యాపార రంగంలో ఆర్థికశక్తి ఎంతో కేంద్రీకృత మవుతుంది. నిజానికి సమర్థవంతంగా కార్యకలాపాలను నిర్వహించాలంటే భారీ తరహా వ్యవస్థ అవసరం అవుతుంది. రాజ్యాంగంలో పొందు పరచబడిన ఆదేశిక సూత్రాలు దేశంలోని వనరుల ఆధిపత్యం, నియంత్రణ, ప్రజాసంక్షేమ కోసం ఉద్దేశించబడాలని, ఆర్థిక వ్యవస్థ పనితీరు ప్రజల సంక్షేమానికి హాని కలిగించే విధంగా సంపద కేంద్రీకరణకు దారి తీయరాదని పేర్కొన్నాయి. ఈ ఆశయాల సాధనకు 1956 ఆ తరువాత విడుదలైన పారిశ్రామిక ప్రకటనలను తీర్చిదిద్దడం జరిగింది.

### 6.7.1 ఆర్థికశక్తి కేంద్రీకరణ - అర్థం:

ఏదైనా ఒక సంస్థ ఉత్పత్తిని గాని, మార్కెట్‌ను గాని, ఉద్యోగాలను గాని అజమాయిషీ చేసే స్థాయిలో ఉంటే ఆ స్థితిని ఆర్థికశక్తి కేంద్రీకరణ అంటారు. ఉత్పత్తిలో అజమాయిషీ అంటే ఉత్పాదక శక్తిలో ఆ సంస్థకు అధికశాతం వాటా ఉండటం.

### 6.7.2 కేంద్రీకరణకు కారణాలు:

ఆర్థిక శక్తి వివిధ కారణాల వల్ల కేంద్రీకృతమవుతుంది. గుత్త సంస్థల విచారణ సంఘం భారతదేశంలో ఆర్థిక శక్తి కేంద్రీకృతమవడానికి ఈ క్రింద కారణాలను పేర్కొంది.

1) జాయింట్ స్టాక్ కంపెనీల పెరుగుదల : వ్యాపార రంగంలో జాయింట్ స్టాక్ తరహా వ్యవస్థ రూపుదిద్దుకొన్న తర్వాత పెట్టుబడి వ్యాపార రంగంవైపు బాగా ఆకర్షించబడింది. దానికి తోడు సాంకేతికంగా వచ్చిన అభివృద్ధి పరిశ్రల స్థాపనను అధికం చేసింది.
2. అంతర్గత సంబంధాలు : కంపెనీలలో ఉన్న అంతర్గత పెట్టుబడులు, అంతర్గత డైరక్టర్‌షిప్‌లు, సంయోగాలు, సంలీనాలు భారతదేశంలో ఆర్థిక శక్తి కేంద్రీకరణకు దారితీసిన కారణాలలో ప్రముఖమైనవి.
3) మానేజింగ్ ఏజెన్సీ విధానం : 1970కి పూర్వం మన దేశంలో వ్యాపార వ్యవస్థ నిర్వహణలలో మేనేజింగ్ ఏజంట్లు ప్రముఖ పాత్ర వహించేవారు. వారు తమకున్న వ్యాపార పరిజ్ఞానాన్ని అనేక సంస్థలకు అందించడం ద్వారా ఆర్థిక శక్తి కేంద్రీకరణకు తోడ్పడ్డారు.
4) నియంత్రణలు: దేశంలో అమలులో ఉన్న పారిశ్రామిక విధానాలు పెద్ద పరిశ్రమలకు అనుకూలంగా మారాయి. అంటే ఈ నియంత్రణలు ఆర్థికశక్తి కేంద్రీకరణను తగ్గించే చిన్న, మధ్య తరహా సంస్థలకు సహాయం చేయడానికి బదులు, వాటి ప్రవేశాన్ని నిరోధించాయి.

5) విత్త సంస్థల సహాయం: భారీపరిశ్రమలే ఎక్కువగా బ్యాంకుల నుండి, ఇతర ద్రవ్య సంస్థల నుండి రుణ సహాయాన్ని పొందాయి. బ్యాంకులు అనుసరించే "సెక్యూరిటీ లెండింగ్" కూడా భారీ పరిశ్రమలకు అనుకూలంగా మారింది.

6) స్వాభావిక కారణాలు: భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం కాబట్టి వ్యాపార సంస్థలు స్థాపించి, నిర్వహించగలిగిన అవకాశం కొద్దిమందికే ఉండేది. స్వాతంత్ర్యానికి పూర్వం వ్యాపారంలో ఉన్నవారే ఆ తరువాత అవకాశాలను ఉపయోగించుకొని స్థిరపడ్డారు. ఈ విధంగా మన దేశంలో పారిశ్రామిక శక్తి కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమయ్యింది.

## 6.7.3 కేంద్రీకరణ వల్ల ఫలితాయి:

భారతదేశంలో కేంద్రీకరణ 2 రకాల ఫలితాలకు దారితీసింది. 1) అనుకూల ఫలితాలు 2) ప్రతికూల ఫలితాలు.

### 3.1 అనుకూల ఫలితాలు:

ఆర్థిక శక్తి కేంద్రీకరణ వ్యవస్థపై దుష్ఫలితాలను ప్రసరింపచేస్తుందని కొద్దిమంది భావించగా, కొద్దిమంది అనుకూల ఫలితాలు వస్తాయని భావించారు. భారతదేశంలో ఆర్థికశక్తి కేంద్రీకరణ ఆర్థికాభివృద్ధికి దోహదపడిందని గుత్త సంస్థల విచారణ సంఘంలోని అనేక మంది సభ్యులు అభిప్రాయ పడ్డారు. వ్యాపార రంగానికి కావలసిన నిర్వహణా సామర్థ్యాన్ని సాంకేతిక అభివృద్ధిని సమకూర్చడంలో పెద్ద సంస్థలే చొరవ చూపాయని ఈ సంఘం సభ్యులు అభిప్రాయ పడ్డారు.

### 3.2 ప్రతికూల ఫలితాలు:

1) వ్యాపార నియమాలు, వర్తక నిబంధనల వల్ల వినియోగదారులు దోపిడీకి గురిఅయ్యారు.
2) మార్కెట్లో పోటీలేనప్పుడు ఉత్పత్తిదారులు వస్తువుల నాణ్యతను గాని, ఉత్పాదకతను గాని పెంచి ధరను తగ్గించడానికి ప్రయత్నం చేయరు.
3) ఆర్థిక శక్తి కేంద్రీకరణ ఆర్థిక అసమానతలకు దోహదం చేస్తుంది.
4) మన దేశంలో ఈ కేంద్రీకరణ వల్ల లంచగొండితనం పెరిగింది.
5) పెద్ద సంస్థలు, చిన్న సంస్థలు రాకుండా అడ్డుకుంటాయి.
6) గుత్త సంస్థల విచారణ సంఘంలో సభ్యుడైన ఆర్. సి.దత్ అభిప్రాయంలో కేంద్రీకరణ వల్ల అభివృద్ధి తగ్గింది.
7) కేంద్రీకరణ వల్ల పెట్టుబడి దుర్వినియోగం అవుతుంది.
8) కేంద్రీకరణ వల్ల చిన్న తరహా పరిశ్రమలు నశించే ప్రమాదముంది.

## 6.7.4 భారతదేశంలో ఆర్థిక శక్తి కేంద్రీకరణ:

భారతదేశంలో ఆర్థిక శక్తి కేంద్రీకరణను పరిశీలించడానికి ప్రభుత్వం 2 సంఘాలను నియమించింది. 1) మహలనోబిస్ కమిటీ 2) దాస్ గుప్తా కమిటీ.

### 6.7.4.1 మహలనోబిస్ కమిటీ:

ఆర్థికశక్తి కేంద్రీకరణ ధోరణులను, కారణాలను కనిపెట్టడానికి ప్రభుత్వం అక్టోబరు 13, 1960లో ప్రొఫెసర్ పి.సి. మహలనోబిస్ అధ్యక్షతన ఈ కింది విషయాలు పరిశీలించడానికి ఒక సంఘాన్ని నియమించింది.

1) ఒకటి, రెండు పంచవర్ష ప్రణాళికలలో జీవనస్థాయిలలో వచ్చిన తేడాను పరిశీలించడం.
2) ఈ మధ్య కాలంలో ఆదాయం, సంపద పంపిణీలలో వచ్చిన వ్యత్యాసాలను అధ్యయనం చేయడం.
3) ఆర్థిక వ్యవస్థ పనితీరు ఎంతవరకు ఉత్పత్తి వనరుల సంపద పంపిణీలలో కేంద్రీకరణకు దారితీసింది అని తెలుసుకోవడం.

ఈ అంశాలను పరిశీలించిన సంఘం వీటిని అధ్యయనం చేయడానికి సరైన సమాచారం అందుబాటులో లేదని చెప్పింది. అయితే 1951-58ల మధ్య కేంద్రీకరణ జరిగిందని అభిప్రాయ పడింది. భారీ, మధ్య తరహా సంస్థలు బ్యాంకు రుణాలను అధికంగా పొందాయిని తెలిపింది. ఈ విషయాలను కూలంకషంగా పరిశీలించి తగిన చర్యలు తీసికోవడానికి వీలుగా పూర్తికాలం పని చేసే సంస్థను ఏర్పాటు చేయాలని కమిటీ సూచించింది.

### 6.7.4.2 గుత్త సంస్థల విచారణ సంఘం (కె.సి.దాస్ గుప్తా కమిటీ)

మహలనోబిస్ కమిటీ సూచనల మేరకు ప్రభుత్వం ఏప్రిల్ 16, 1964న ఈ కింది అంశాలను అధ్యయనం చేయడానికి కె.సి.దాస్ గుప్తా అధ్యక్షతన మరో సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఆర్థిక శక్తి కేంద్రీకరణ, నియంత్రణపై ఈ సంఘం చేసిన సూచనలకు ఎంతో ప్రాముఖ్యం ఉంది.

1) వ్యవసాయరంగం తప్ప మిగిలిన అన్ని రంగాలలో ఆర్థిక శక్తి కేంద్రకరణ, నియంత్రణ ధోరణులు ఎంతవరకు ఉన్నాయి? అవి ఆర్థిక వ్యవస్థను ఏవిధంగా ప్రభావితం చేస్తున్నాయి అనేది విచారించడం.
2) ఆర్థికశక్తి కేంద్రీకరణకు, గుత్తాధిపత్యాని ;, నిర్బంధ వర్తక విధానాలకు దారితీసిన కారణాలను తెలుసుకోవడం.
3) ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కే ంద్రీకరణను అరికట్టడానికి చట్టపరమైన, ఇతర చర్యలను సూచించడం విచారణ సంఘం తన నివేదికను 1965లో సమర్పించింది.

**వస్తువులలో కేంద్రీకరణ :** వస్తూత్పత్తిలో కే ంద్రీకరణను గుర్తించడానికి 100 వస్తువులను సంఘం ఎంపిక చేసుకొని పరిశీలించింది. వస్తువులలో కేంద్రీకరణలను 3 రకాలుగా ; ర్గీకరించింది. ఏదైనా ఒక వస్తూత్పత్తిలో ముగ్గురు ఉత్పత్తిదారులకు మొత్తం ఉత్పత్తిలో 75 శాతం మించి ఉంటే దానిని ఉన్నత స్థాయి కేంద్రీకరణ అని 60-75 శాతం మధ్య ఉంటే దానిని మధ్యస్థాయి కేంద్రీకరణ అని 50-60 శాతం మధ్య ఉంటే తక్కువస్థాయి కేంద్రీక ణ అని వర్గీకరించింది.

**దేశ వ్యాప్తంగా కేంద్రీకరణ:** ఈ విధమైన ౌ ంద్రీకరణను గుర్తించడానికి సంఘం 2,259 కంపెనీలకు సంబంధించిన సమాచారాన్ని విశ్లేషించింది. ఈ కంపెనీలు మొత్తంలో 8 పెద్ద పారిశ్రామిక గృహాలకు చెందినవి. ఈ మొత్తంలో 8 గృహాలకు చెందిన కంపెనీల అస్తులు రు.5 కోట్లకు మించక పోవడం వ ; సంఘం పరిశీలన నుండి మినహాయించింది. ఇవి పోను 75 గృహాలకు చెందిన 1,536 కంపెనీల సమాచారాన్ని విశ్లేషించగా, దేశం మొత్తం కంపెనీల ఆస్తులలో వీటి వాటా 47 శాతం. చెల్లించిన మూలధనంలో 44శాతం ఉన్నట్లు తేలింది. ఈ సంఘం విశ్లేషించిన ాటికి టాటా గ్రూపు ప్రథమస్థానం, బిర్లా గ్రూపు ద్వితీయ స్థానాన్ని ఆక్రమించాయి.

### 6.7.5 భారతదేశంలో కేంద్రీకరణను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలు:

### 5.1. చట్టపరమైన చర్యలు :

మొదటినుండి ప్రజా సంక్షేమానికి ్యతిరేకంగా పనిచేసే ఆర్థికశక్తి సమీకరణను నిర్మూలించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం పెట్టుకొంది. భారత రాజ్యాంగంలో కూడా ఈ ప్రస్తావన ంది. తరువాత విడుదలైన పారిశ్రామిక విధాన ప్రకటనలు, పంచవర్ష ప్రణాళికలు ఆర్థిక శక్తి కేంద్రీకరణను అరికట్టడానికి అనేక చ ర్యలను ప్రతిపాదించాయి. 1969లో ప్రభుత్వం గుత్త సంస్థల, నిర్బంధ వర్తక విధానాల చట్టాన్ని చేసింది. దీనికి ముందు పరిశ్రమల అభివృద్ధి, క్రమబద్ధీకరణచట్టం, 1951లో కొన్ని నిబంధనలను పొందు పరచింది. ఈ చట్టం ప్రకారం ప్రభుత్వం ఏ సంస్థ యాజమాన్యా న్నైనా, ఎప్పుడైనా చేపట్టవచ్చు.

### 5.2 చిన్న పరిశ్రమలు, నూతన వ్య ఃస్థాపకుల ప్రోత్సాహం:

దేశంలో ఆర్థికశక్తి కేంద్రీకరణను నివారించడానికి వీలుగా చిన్న పరిశ్రమలను, నూతన వ్యవస్థాపకులను ప్రోత్సహించడాన్ని విధానంగా పెట్టుకొంది. 1956, 1980లలో ప్రకటించిన పారిశ్రామిక విధానాలు ఈ విషయాన్ని స్పష్టం చేశాయి.

### 5.3 ప్రభుత్వ, సహకార, ఉమ్మడి రంగాల విస్తరణ :

ప్రవేటు వ్యక్తులు, సంస్థల చేతుల్లో ఆర్థికశక్తి కేంద్రీకరణను అరికట్టేందుకు. వీలుగా ప్రభుత్వంపై మూడు రంగాల విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రభుత్వం 2 లక్ష్యాల సాధనకు పరిశ్రమలను స్థాపించింది. వాటిలో (1) ఆర్థికాభివృద్ధిని వేగిరపరచడం (2) సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా అరికట్టడం. ఈ విధానం వల్ల ప్రస్తుతం ప్రభుత్వం అనేక పరిశ్రమలలో ముందంజలో ఉంది. ప్రవేటు సంస్థలకు పోటీగా భారీ పరిశ్రమలను స్థాపించడం జరిగింది. ఇదే విధంగా సహకార ఉమ్మడి రంగాలను ప్రోత్సహించడానికి కూడా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది.

### 5.4 పన్నుల విధానం :

ప్రభుత్వ పన్నుల విధానం వల్ల కూడా ఆర్థికశక్తి కేంద్రీకరణను తగ్గించేందుకు వీలుంటుంది. పన్నుల ద్వారా వచ్చే నిధులతో ప్రభుత్వం ఆర్థిక సమానత సాధించడానికి వీలయ్యే చర్యలు తీసుకొంటుంది.

### 5.5 ఇతర చర్యలు:

సంస్థల విచారణ సంఘం సూచించిన విధంగా ప్రభుత్వం ఈ దిగువన సూచించిన కొన్ని చర్యలను కూడా తీసుకొంది.

1) దిగుమతులను ఉదారంగా అనుమతించడం.

2) వ్యాపార సంస్థలనుండి విరాళాలు స్వీకరించకుండా ఉండడం.

3) ప్రభుత్వ విభాగాల్లో లంచగొండితనం, అవినీతిని అరికట్టడం.

4) వినియోగదారుల సంఘాలను ప్రోత్సహించడం.

### 6.7.6 ఎం.ఆర్.టి.పి.చట్టం, 1969 (MRTP)

గుత్తసంస్థల విచారణ సంఘం సూచనల మేరకు ప్రభుత్వం డిసెంబర్ 27, 1969న ఎం.ఆర్.టి.పి. చట్టాన్ని చేసింది. ఈ చట్టం జూన్ 1, 1970 నుండి అమలులోనికి వచ్చింది. పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం అమలులో లోపాల వలన పన్నుల వ్యవస్థలోగల లోసుగుల వలన పరిశ్రమలపై అదుపాజ్ఞలు సక్రమంగా అమలు కానందున ఆర్థిక శక్తి కేంద్రీకరణ జరిగింది. పారిశ్రామిక రంగంలో ఈ సమస్యను పరిష్కరించే నిమిత్తం భారత ప్రభుత్వం "ఏకస్వామ్యాల, పరిమితి వ్యాపార పద్ధతుల చట్టాన్ని" 1969లో జారీ చేసింది. ఏకస్వామ్యాల విస్తరణ నిరోధించడం, మార్కెట్లో పోటీ లేకుండా చేసుకొనేందుకు అవలంభించే అక్రమ వ్యాపార పద్ధతులను నిరోధించడం ఈ చట్టం యొక్క ప్రధాన లక్ష్యాలు.

### ఎం.ఆర్.టి.పి. (MRTP) చట్టం లక్ష్యాలు:

1) ఆర్థిక వ్యవస్థ పని చేసే తీరు, ఆర్థిక శక్తి కేంద్రీకరణకు దారితీయకుండా చూడటం.

2) ప్రజా శ్రేయస్సుకు హానికరమైన ఏకస్వామ్యాలను, పరిమిత వ్యాపార పద్ధతులను నియంత్రణ చేయడం.

### MRTP చట్టం పరిధి :

1) ఈ చట్టాన్ని అమలు చేసే బాధ్యత, అధికారాలతో ముగ్గురు సభ్యులు కల MRTP కమీషన్‌ను ప్రభుత్వం నియమించింది. చట్టం లక్ష్యాలను సాధించే నిమిత్తం ఏకస్వామ్య మరియు పరిమిత లేదా అభ్యంతరకర లేదా నిరోధక వ్యాపార పద్ధతులను వేటినైనా విచారణచేసే అధికారం కలిగి ఉంటుంది. దీని తీర్పు తుది తీర్పుగా పరిగణించబడుతుంది.

2.1) ఈ చట్టం మొదట్లో రూ.20 కోట్లు విలువైన ఆస్తులు కలిగిన భాగస్వామ్య సంస్థలకు వర్తించేది. ఈ పరిమితి రూ.100 కోట్లుగా సవరణలో మార్చారు. 1991 లో ఈ పరిమితిని తొలగించారు.

2.2) కోటి రూపాయల ఆస్తి పైగా ఉండి, మొత్తం ఉత్పత్తిలో నాల్గవ వంతున ఉత్పత్తి చేసే ప్రాబల్యం గల సంస్థలకు వర్తిస్తుంది. ఇది కూడా తదుపరి కాలంలో సవరణకు గురైంది.

3. "ఒక సంస్థ స్వయంగా గాని లేదా ఒకటి రెండు సంస్థలతో కలిసిగాని మొత్తం ఉత్పత్తిలో సగం తయారు చేస్తే లేదా పంపిణీ చేస్తే దానిని ఏకస్వామ్య సంస్థగా చెప్పాలి" అనే నిర్వచనాన్ని ఈ చట్టం ఇచ్చింది.

4) పరస్పర సంబంధం కలిగి, ఉమ్మడి సంస్థగా రూపొందే సంస్థలను నియంత్రణ చేయాలి.

5) గుత్తాధిపత్యం లేదా ఏకస్వామ్య పద్ధతులకు, పరిమిత వ్యాపార పద్ధతులకు మధ్య వైవిధ్యాన్ని ఈ చట్టం చూపింది.

మార్కెట్ల అధిపత్యం కలిగిన సంస్థ తన చర్యల ద్వారా మార్కెటు ధరనుకాని, వస్తూత్పత్తిని నియంత్రించడం, పోటీదారులు లేకుండా పరిహరించడం చేస్తే దానిని గుత్తాధిపత్యం పద్ధతిగా తెలుసుకొవాలి.

సంస్థలు ఏ వ్యాపార పద్ధతుల ద్వారానైతే ఇతర పోటీదార్ల పోటీని పరిమితం చేసి, నిరోధించి వక్రీకరించడానికి ఉపయోగిస్తాయో, వాటిని పరిమిత వ్యాపార విధానాలు అని తెలుసుకోవాలి.

ఈ పద్ధతుల సాయంతో సంస్థలు ధరలను విపరీతంగా పెంచి అసాధారణమైన లాభాలను ఆర్జిస్తున్నాయి. పైగా వస్తుకొరతలను సృష్టించడం, వస్తునాణ్యతలను తగ్గించడం వంటి ప్రజా ప్రయోజనాల వ్యతిరేక పద్ధతులను అవలంబిస్తున్నాయి. ఇవి ప్రజా సంక్షేమానికి హాని కలిగిస్తున్నాయి. ఇటువంటి వాటిని గనిపెట్టి ఎవరైనా సరే MRTP కమీషన్ దృష్టికి తీసుకురావచ్చు. MRTP కమీషన్ చేప్పే తీర్పుకు అందరూ కట్టుబడి ఉండాలి.

ఈ చట్టం ప్రకారం పెద్ద పారిశ్రామిక సంస్థలన్నీ కూడా పరిమిత వ్యాపార పద్ధతుల రిజిస్ట్రారు ఆఫీసులో నమోదు చేయించుకోవాలి. అంతేగాక, ఈ సందర్భాలతో ముందు అనుమతిని పొందాలి (a) గణనీయంగా ఉత్పాదకశక్తిని పెంచేటప్పుడు (b) కార్యకలాపాలకు వివిధీకరణ చేపేటప్పుడు (c) పరస్పర సంబంధమున్న సంస్థలను స్థాపించేటప్పుడు (d) ఇతర సంస్థలను కలుపుకోవడం లేదా తాను వీలీనం కావడం (e) ఇతర సంస్థలను పాక్షికంగాగాని లేదా పూర్తిగాకాని కొనేటప్పుడు లేదా స్వాధీన పరచుకొనేటప్పుడు (f) తమ డైరక్టర్లను ఇతర సంస్థల బోర్డులో డైరక్టర్లుగా నియమించేటప్పుడు ముందు అనుమతిని పొందాలి.

సమీక్ష: ఈ చట్టం వచ్చిన కొత్త రోజుల్లో దీనినుండి ఎంతో ఆశించారు. ఏకస్వామ్యులు అదుపులోకి వస్తాయని భావించారు. కాని చట్టంలోని లోసుగులను ఆసరా చేసికొని పెద్దపారిశ్రామిక సంస్థలు తమ ప్రాబల్యం తగ్గకుండా కాపాడుకున్నాయి. పైగా కొన్ని పెద్ద సంస్థలు మరింత బలపడ్డాయి.

అందువలన ప్రభుత్వం కాలక్రమేణ పరిస్థితిని సమీక్షిస్తూ చట్టానికి అనేక సవరణలు చేసింది. ఈ సవరణలు అన్నీ సడలింపులు లాగనే ఉన్నాయి. కఠినంగా వ్యవహరించే తీరు లోపించింది. ఉదాహరణకు ఉత్పాదక శక్తిలోని 25 శాతం దాకా ఉత్పత్తిని అదనంగా విస్తరింపచేయడానికి అనుమతి నివ్వడం, సంబంధిత ఉత్పత్తులను విస్తరించడానికి అవకాశాన్ని కల్పించడం లాంటివి. ఈ చర్యలను పరిశీలిస్తే పారిశ్రామిక అభివృద్ధికి లభించిన ప్రాధాన్యత ఆర్థిక శక్తి కేంద్రీకరణ నివారణకు లభించలేదు. చట్టాన్ని అమలు చేయడంలో కూడా నిర్లిప్తత, అలక్ష్యం, పక్షపాత వైఖరి గోచరిస్తాయి. 1978 సంవత్సరములో 21 పరిశ్రమలను లైసెన్సింగ్ పరిధి నుండి ప్రభుత్వం విముక్తి చేసింది. ఏటా 5 శాతం చొప్పున ఉత్పాదకశక్తిని పెంచుకోవచ్చునని, అనుమతి అవసరం లేదని ప్రకటించింది. 1980లో ఈ సౌకర్యాన్ని మరికొన్ని పరిశ్రమలకు విస్తరింపచేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విదేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సిన సందర్భాలలో FEI A అనుమతించడంతో, MRTP కమీషన్ కూడా అనుమతించింది. ఈ చట్టం నుండి కొన్ని మినహాయింపులను ఇచ్చారు.

1977లో MRTP చట్టం పనితీరును పరిశీలించి, సలహాల నివ్వమని ప్రభుత్వం సచార్ కమిటీని కోరింది. మారుతున్న ఆర్థిక వ్యవస్థ అవసరాల దృష్ట్యా ఎగుమతులను పెంచే ఉద్దేశ్యంతో 1981లో ఈ చట్టం సవరణకు గురైంది. 1984లో కూడా సవరణ చేశారు. ఈ సవరణలు అన్నీకూడా MRTP చట్టాన్ని క్రమేపీ నిర్వీర్యం చేశాయని విమర్శ చెలరేగింది.

1985 సంవత్సరంలో చట్ట పరిధిలోకి వచ్చే సంస్థల ఆస్తుల విలువ రూ.20 కోట్ల నుండి రూ.100 కోట్లకు పెంచడం జరిగింది. 1961లో ఈ పరిమితిని తొలగించారు. పరిమితిని పెంచడానికిగాని, తొలగించడానికి గాని, ప్రభుత్వం చెప్పిన కారణం - పారిశ్రామికాభివృద్ధికి గల అవరోధాలు తొలగించడం. వాస్తవంగా జరిగిందేమిటంటే, పెద్ద పారిశ్రామిక సంస్థలు తమ ఆస్తులను బాగా పెంచుకొన్నాయి. పైగా MRTP చట్టం క్రింద ఎటువంటి ఇబ్బందికి గురికాకుండా ఈ సంస్థలు బలిష్ఠంగా రూపొందాయి.

1991లో ప్రభుత్వం ప్రకటించిన నూతన ఆర్థిక విధానం సరళీకృత విధానాన్ని మూలస్తంభంగా చేసుకొంది. దీనివల్ల MRTP చట్టాన్ని మరోకసారి సవరించడం జరిగింది.

**1991 MRTP చట్టం సవరణ :** 1970లో అమలులోకి వచ్చిన ఈ చట్టాన్ని అనేకసార్లు సవరించింది. దీనిలో 1982, 1984, 1985 సంవత్సరాలలో మార్పులు తెచ్చారు. 1980-90 మధ్య కాలంలోనే ఆర్థిక విధానం సరళీకృతం చేయబడింది. అయితే ఒక విధాన ప్రకటనగా 1991లో నూతన ఆర్థిక విధానం అమలులోకి వచ్చింది.

**1991 సవరణలో గల ముఖ్యాంశాలు :**

1) పారిశ్రామిక వ్యవస్థ పెరుగుతూ, ఆదాయాను పెంచవలసిన అవసరం పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లో పోటీకి నిలబడాలంటే ఉత్పాదకతను, పోటీశక్తిని పెంచుకోవలసిన అవసరం అయ్యే పెట్టుబడులను MRTP చట్టం నిరోధిస్తుందని, ఈ అడ్డంకులను

సడలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇకపైన MRTP చట్టం అక్రమవ్యాపారాలను, నిరోధక మార్కెటు కార్యకలాపాలను అరికట్టేందుకు ఈ చట్టం ఎక్కువగా వాడబడుతుంది.

2) కంపెనీల ఆస్తుల విలువలకు పరిమితిగా నిర్ణయించబడిన రూ.100 కోట్లు అనే నిబంధనను తొలగించారు.

3) కొత్త సంస్థల స్థాపనకు, ఉన్న సంస్థల విస్తరణకు, సంయోగాలకు, విలీనాలకు, స్వాధీన పరచుకోవడానికి, ఇతర సంస్థలలో డైరెక్టర్ల నియామకానికి MRTP కమీషన్ యొక్క ముందు. అనుమతి అవసరంలేదు.

4) సంస్థలో వృద్ధిని స్వేచ్ఛగా వదిలి పెట్టి వాటి ఏకస్వామ్య ధోరణులను, అక్రమణ వ్యాపార పద్ధతులను నియంత్రించేందుకు ఈ చట్టం దృష్టి కేంద్రీకరిస్తుంది.

## 6.7.7 విదేశీమారక ద్రవ్య క్రయబద్ధీకరణ చట్టం (FERRA) :

భారత ప్రభుత్వం 1973వ సంవత్సరంలో ఈ చట్టాన్ని జారీచేసింది. ఈ చట్టం 1974 జనవరి 1వ తేది నుండి అమలు లోకి వచ్చింది. విదేశీ మారక ద్రవ్య వినిమయ రేట్లను ప్రభావితం చేయడానికి ప్రభుత్వం చేసుకొనే జోక్యాన్ని విదేశీ మారక ద్రవ్య నియంత్రణ అంటారు. ఈ మారక వ్యవహారాలలో ప్రభుత్వ. నియంత్రణ లేకపోతే ప్రవేటు వ్యక్తులు, సంస్థలు తమ ఇష్టానుసారం స్వేచ్ఛగా వ్యాపారం చేస్తారు. అయితే ఈ చట్టంలో సడలింపులు ఉత్పత్తిని పెంచడానికి, ఉత్పత్తికి ఆటంకులను, తొలగించడానికి చేయబడ్డాయి. ఈ సడలింపుల వల్ల పెద్ద పారిశ్రామిక సంస్థలు ఎక్కువ లాభపడి, ఆర్థికశక్తి కేంద్రీకరణ పెరుగుతుందని అనే భయాన్ని కొందరు. వ్యక్తం చేస్తున్నారు.

1991 నూతన ఆర్థిక విధాన సంస్కరణల పథకం అమలు తరువాత ఏకస్వామ్యాలు పరిమిత వ్యాపార పద్ధతుల చట్టాన్ని రద్దు చేయాలని కార్పోరేట్ సంస్థలు ఒత్తిడి చేస్తున్నాయి. క్రమబద్ధీకరణ మరియు ప్రపంచ పోటీ పరిస్థితులలో ఈ ఏకస్వామ్యాలు పరిమిత వ్యాపార చట్టం యొక్క ప్రాముఖ్యత లేదనేది వీరి వాదన. వాస్తవానికి పెద్ద సంస్థల కొత్త పోటీ మార్కెట్‌కి నిలబడగలిగినందున పరిమాణం అనేది ఒక్క అవరోధం కాదు. అందుచేత ఏకస్వామ్యాల నియంత్రణ కన్నా పోటీని పెంపొందించటమే అవసరము. ఈ విషయాలను పరిశీలించడం కోసం ప్రభుత్వం 'SVS రాఘవన్' అధ్యక్షతన నిపుణుల కమిటీని నియమించింది. ఈ కమిటీ తన నివేదికను మే 22వ తేదీ 2000 సంవత్సరంలో సమర్పించింది. ఈ నిపుణుల కమిటి నివేదిక ప్రకారం కొత్త పోటి చట్టాన్ని అవసరం అని తెలియజేయగా, ఈ పోటి బిల్లు 2001 ను పార్లమెంట్‌లో డిసెంబరు 2002లో ఆమోదించి, చట్టం చేయబడ్డది. దీనినే "పోటీ చట్టం" 2002 అంటారు.

## 6.7.8 భారతీయ పోటీ కమీషన్:

పోటీ చట్టం 2002 ప్రకారం భారతీయ పోటీ కమీషన్‌ను [Competetion Commission of India] స్థాపించడం జరిగింది. 'సెక్షన్ 18' ప్రకారం ఈ కమీషన్ పోటీ మీద ఏర్పడే చెడ్డ ఫలితాలను తొలగించటం, మార్కెట్‌లో ఆరోగ్యకరమైన పోటీని పెంపొందించటానికి, వినియోగదారుల ప్రయోజనాన్ని కాపాడటం మరియు మార్కెట్లు ఇతర వ్యాపారుల యొక్క వ్యాపార స్వేచ్ఛను కాపాడటానికి తోడ్పడుతుంది.

పోటీ చట్టం 2002 ఈ క్రింది అవసరాల కోసం రూపొందించడం జరిగింది.

### 1) పోటీ వ్యతిరేక వడంబడికలను నిరోధించటం:

పోటీ చట్టం 2002, సెక్షన్ 3 పోటీ వ్యతిరేక వడంబడికలను నిరోధిస్తుంది. సెక్షన్ 3(1) ప్రకారం ఏ వ్యక్తి లేదా వ్యక్తుల సముదాయము , సంస్థ లేదా సంస్థల సముదాయము గాని ఉత్పత్తి, సరఫరా, పంపిణి, నిలవ, వస్తువులపై నియంత్రణ మరియూ సేవలు అందించటంలో వీరి మధ్య ఏర్పరచుకున్న ఒప్పందాలు భారతదేశంలో దుష్ఫలితాలకు దారి తీయరాదు. పోటీ దుష్ఫలితాలకు కారణమయ్యే ఈ ఒప్పందాలు సెక్షన్ 3(2) ప్రకారం చెల్లవు.

**2) అధికార దుర్వినియోగాన్ని నిరోధించటం:**

పోటీచట్టం 2002 సెక్షన్ 4(1) వినియోగదారుల ప్రయోజనాన్ని హరించడం, ఇతర పోటీదారులపై దుష్ఫలితాలకు అధికార దుర్వినియోగ చర్యలను నిరోధిస్తుంది.

**3) పరిశ్రమల సముదాయాల నియంత్రణ:**

పోటీ చట్టం 2002 సెక్షన్ 5 పరిశ్రమల సముదాయాన్ని నిర్వచించగా సెక్షన్ 6 పరిశ్రమల సముదాయాన్ని నియంత్రిస్తుంది. సెక్షన్ 6 కూడా పరిశ్రమల సముదాయాలను నియంత్రిస్తుంది.

**6.8 సారాంశము :**

ఇంతవరకు చర్చించిన దానినిబట్టి ఆర్థిక శక్తి కేంద్రీకరణను నియంత్రించడానికి, ఇతర వర్తక విధానాలను అరికట్టడానికి, ప్రభుత్వం మొదటినుండి ఎన్నో చర్యలను తీసుకుంది. అయితే ఈ చర్యలు సత్ఫలితాలను ఇవ్వలేదని పెద్ద పారిశ్రామిక గృహాలు ఆస్తుల పెరుగుదలను గమనిస్తే మనకు తెలుస్తుంది

చట్టంలో ఉన్న అనేక లోపాల పట్ల, వివిధ నిబంధనలను అమలు చేయటంలో జాప్యం వల్ల ఎం.ఆర్.టి.పి చట్టం ఆశించిన లక్ష్యాలను సాధించలేదు. కాలానుగుణంగా ఈ చట్టంలో అనేక సవరణలు తేవడం జరిగింది.

**6.9 నమూనా ప్రశ్నలు :**

1) భారతదేశంలో పారిశ్రామిక విధానం ఏ విధంగా రూపొందించబడినది?

2) 1956 పారిశ్రామిక విధాన తీర్మానం (IPR) గూర్చి వివరించుము ?

**6.10 చదువదగిన గ్రంథాలు :**


1. Robinson E.A.G. structure of competitive Industry
2. Beacham, A. Economics of Industrial organization
3. Sharma T.R. Location of Industries in India
4. Balakrishna R. Regional Planning in India
5. Robinson, E.A.G. Monopoli
6. Govt. of India, Report o the Monopoly Enquiry Committees 1966.
7. Basu, S.K. Industrial Finance in India.


- ఆచార్య యమ్.కోటేశ్వరరావు.

పాఠం - 7

# పారిశ్రామిక విధానం - ప్రయివేటు పరిశ్రమల పై ప్రభుత్వ క్రమబద్ధీకరణ

పాఠ్య నిర్మాణక్రమం


7.0 లక్ష్యం

7.1 పరిచయము

7.2 పారిశ్రామిక విధానము - ప్రయివేటు రంగం

7.2.1 మిశ్రమ ఆర్థిక వ్యవస్థ - ప్రయివేటు రంగం

7.2.2 ప్రయివేటు రంగం - ప్రాముఖ్యత - అభివృద్ధి

7.3 ప్రయివేటు రంగంలో గల పరిశ్రమలను క్రమబద్ధీకరించవలసిన ఆవశ్యకత

7.4 ప్రయివేటు పరిశ్రమల విషయంలో ప్రభుత్వ జోక్యం - ఆవశ్యకత.

7.5 ప్రయివేటు పరిశ్రమల క్రమబద్ధీకరణలో ప్రభుత్వానికి గల సాధ్యాసాధ్యాలు.

7.5.1 ప్రభుత్వ విత్త విధానం ద్వారా పరిశ్రమల క్రమబద్ధీకరణ

7.5.2 ద్రవ్యం మరియు పరపతి ద్వారా నియంత్రణ

7.5.3 పరిశ్రమలను నియంత్రించుటలో ప్రత్యక్ష చర్యలు పాత్ర.

7.5.4 సంస్థాపరమయిన అంశాల్లో మార్పులు ద్వారా పరిశ్రమలు క్రమబద్ధీకరణ

7.6 పరిశ్రమల నియంత్రణ - పట సహాయ వివరణ

7.7 పరిశ్రమల క్రమబద్ధీకరణలో చట్టపరమయిన చర్యలు.

7.7.1 1948 పారిశ్రామిక తీర్మానం - పరిశ్రమల నియంత్రణ.

7.7.2 1956 పారిశ్రామిక తీర్మానం - పరిశ్రమల నియంత్రణ.

7.7.3 1977 పారిశ్రామిక తీర్మానం - పరిశ్రమల నియంత్రణ.

7.7.4 1980 మరియు 1991 పారిశ్రామిక తీర్మానం - పరిశ్రమల నియంత్రణ

7.8 పరిశ్రమల నియంత్రణ / క్రమబద్ధీకరణ చట్టాలు.

7.8.1 1951 పరిశ్రమల అభివృద్ధి మరియు నియంత్రణ చట్టం

7.8.2 అత్యవసర వస్తువుల చట్టం 1955

7.8.3 కంపెనీల చట్టం 1956

7.8.4 ఏకస్వామ్యాలు మరియు వాణిజ్య పద్ధతుల నియంత్రణ చట్టం (MRTP Act) 1969

7.8.5 విదేశీ మారక నియంత్రణ చట్టం 1973

7.8.6 విదేశీ మారక నిర్వాహణ చట్టం - 1998

7.8.7 పరిశ్రమలను నియంత్రించు ఇతర చట్టాలు

7.9 ఉమ్మడి రంగంలో పరిశ్రమలపై ప్రభుత్వ నియంత్రణ

7.10 ప్రయివేటు పరిశ్రమలు - స్వయం నియంత్రణ

7.11 ముగింపు

7.12 ముఖ్యపదాలు

7.13 స్వయం సమీక్ష ప్రశ్నలు

7.14 చదువవలసిన పుస్తకాలు

## 7.0 లక్ష్యం :

ఈ పాఠ్యభాగము చదువుట వ ్న క్రింది విషయాలను విపులంగా తెలుసుకోగలము

- పారిశ్రామిక విధానము అనగా ి మిటో క్లుప్తవివరణ
- ప్రయివేటు రంగంలో పరిశ్రమల ప్రాముఖ్యత, అభివృద్ధి,
- ప్రయివేటు రంగాన్ని క్రమబద్ధీక ింపవలసిన ఆవశ్యకత మరియు ప్రభుత్వ జోక్యం అవసరం, అవకాశాలు
- ప్రయివేటు రంగాన్ని నియంత్రి ుచు చట్టయేతర చర్యలు
- పరిశ్రమల నియంత్రణకు గల ివిధ చట్టాలు, మరియు పారిశ్రామిక తీర్మానాల ద్వారా నియంత్రణలు.

మొదలయిన అంశాలు ఈ పాఠ్య భాగమున వివరించుట జరిగింది.

## 7.1 పరిచయము :

పారిశ్రామిక విధానం అను భా న చాలా విశాలమయినది. పారిశ్రామికంగ్గా ఒక దేశం అభివృద్ధి చెందటానికి అవసరమయిన సూత్రాలు, విధి విధానాలు, ియమ నిబంధనలు, నియంత్రణ, క్రమబద్ధీకరణ అంతర్గత, బహిర్గతంగా పరిశ్రమలకు అందించే సహాయం, ప్రభుత్వరంగం మరి ు ప్రయివేటు రంగంపై ప్రభుత్వం చేపట్టబోవు అంశాల రూప కల్పనగా పారిశ్రామిక విధానాన్ని వివరించవచ్చును. దేశాభివృద్ధి వ్యవసాయరంగంతోపాటుగా ఇతర రంగాలయిన పారిశ్రామిక రంగము. మరియు సేవల రంగాల యొక్క అభివృద్ధి కూడా అవసరం. ఈనాడు అభివృద్ధి చెందిన దేశాలుగా పరిగణించబడుతున్న దేశాలన్నీ పరిశ్రమల విస్తరణ తద్వారా పారిశ్రామికీక ణ ద్వారా అభివృద్ధి చెందినవిగా పేర్కొనవచ్చు. పరిశ్రమల స్థాపన మరియు విస్తరణ అనునది సాధారణంగా ఏ ఒక్క వర్గం ద్ ారా సాధ్యం కాకపోవచ్చు. అనగా ప్రయివేటు రంగం ద్వారా గాని ప్రభుత్వరంగం ద్వారాగాని అనుకున్న లక్ష్యాలను చేరుకోల ేవచ్చు. మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ఈ రెండు రంగాలు కలసి పనిచేస్తాయి. అయితే సమాజ శ్రేయస్సు దృష్ట్యా ప్రయివేటు ర ంగంపై ప్రభుత్వం అజమాయిషి కొనసాగించవలసి ఉంటుంది. అంటే ఒక వైపు ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వ ప్రమేయాన్ని క నసాగిస్తూనే మరొప్రక్క వాటిని నియంత్రించవలసి ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రయివేటురంగంపై ప్రభుత్వపరమయిన ్రమబద్ధీకరణ మరియు నియంత్రణ గురించి తెలుసుకుందాం.

## 7.2 పారిశ్రామిక విధానం - ప్రయి ేటు రంగం :

పారిశ్రామిక విధానం విశాలమయి న భావనను మరియు పరిశ్రమలకు సంబంధించిన అంశాలు గురించి తెలియజేయు ఆశయాల సముదాయం. దీనిలో ప్రధాన గా పరిశ్రమల విధి విధానాలు, పారిశ్రామిక నిర్వాహణ మరియు ఇతర సూత్రాలు, పరిశ్రమల నియమనిబంధనలు మొదలయి అంశాలను పొందుపరచి పరిశ్రమలపై నియంత్రణ మరియు పారిశ్రామిక రూపకల్పన చేయుటకు అవసరమయిన విధానాలను వివ ించబడుతుంది. వీటితోపాటుగా 'పారిశ్రామిక విధానం' అనే భావనలో కోశపరమయిన మరియు ద్రవ్యపరమయిన విధానాలు, ట రిఫ్ విధానం, శ్రామిక విధానం మరియు ప్రయివేటు రంగం మాత్రమే కాకుండా పబ్లిక్‌రంగంలో గల సంస్థలను గూర్చి, అ తర్గత మరియు బహిర్గతంగా సహాయ సాధ్యాసాధ్యాలు విషయమై ప్రభుత్వ తీరు తెన్నులు కూడా మిళితమై ఉంటాయి. కా ునా పారిశ్రామిక విధానం అనే భావనలో పరిశ్రమలకు సంబంధించిన అన్ని కార్య కలాపాలకు సంబంధించిన విధానాల రూప కల్పనగా పేర్కొనవచ్చు. మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం మరియు ప్రయివేటు రంగాలు కలసి పని చేయవలసిన ఆవశ్యకత ఉంటుంది. అందువల్ల ప్రయివేటు రంగంపై ప్రభుత్వ నియంత్రణ గూర్చి తెలుసుకునే ముందు మిశ్రమ ఆర్థిక వ్యవస్థ - ప్రయివే ు రంగం గురించి తెలుసుకోవడం అవసరం.

### 7.2.1 మిశ్రమ ఆర్థిక వ్యవస్థ - ప్రయివేటురంగం :

భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి పట్ల ఎక్కువ శ్రద్ధ చూపలేదు. పరిశ్రమలను ప్రోత్సహించుటకు తగిన చర్యలు తీసుకోలేదు. అయినప్పటికీ అనేక ఒడుదుడుకుల మధ్య ప్రశంసనీయమైన అభివృద్ధిని సాధించాయని చెప్పవచ్చును. ఈ అభివృద్ధి కొందరు వ్యక్తుల చొరవ, పూనిక, దక్షతల ఫలితంగా జరిగింది. పారిశ్రామికీకరణకు సంబంధించిన వ్యవహారాలను ఉదాహరణకు, వనరుల అన్వేషణ, వినియోగం, మూలధనసేకరణ, మొదలయిన కార్యకలాపాలను నిర్వహించే బాధ్యత, భారం వ్యక్తులు మీద ఉంది. ఈ మాదిరిగా అభివృద్ధి చెందిన పరిశ్రమలు మన పారిశ్రామిక వ్యవస్థలో ప్రధానమైన ప్రయివేటు రంగం రూపొందించాయి.

### 7.2.2 ప్రయివేటు రంగం - ప్రాముఖ్యత అభివృద్ధి :

మన ఆర్థిక వ్యవస్థలో 1947 పూర్వం రైల్వేలు, తంతితపాల, ఆయుధాల ఉత్పత్తి మినహాయిస్తే, ఆర్థిక కార్యకలాపాలన్నీ ప్రయివేటు రంగంలోనే ఉండేవి. ఈ రంగంలో వ్యక్తుల సంస్థల చొరవతోనే పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందటానికి వీలయింది. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ రంగంతోపాటు ప్రయివేటు రంగం కూడా సమానమయిన అభివృద్ధి కార్యకలాపాలలో పాల్గొనడం వల్ల ప్రయివేటు రంగానికి ప్రాముఖ్యం లభించింది. మన ప్రణాళికలో 7 వ ప్రణాళికలో ప్రభుత్వం ప్రయివేటు రంగానికి ఇంతకు పూర్వమిచ్చిన ప్రాముఖ్యాని కన్నా కొంచెం ఎక్కువగా ఇచ్చారు.

స్వాతంత్ర్యానంతరం మనదేశంలో ఆధునిక పద్ధతులలో పరిశ్రమలు నెలకొల్పుకోవడం 1950 నుండి 1960 మధ్యన ప్రారంభమయింది. స్వదేశీపెట్టుబడి వ్యవస్థాపన సామర్థ్యంతో వస్త్రపరిశ్రమ ప్రారంభించబడింది. విదేశీ పెట్టుబడి ప్రోత్సాహంతో జనపనార పరిశ్రమ అభివృద్ధి చెందింది. రైల్వే నిర్మాణ కార్యక్రమంలో మొదటి ప్రపంచ యుద్ధకాలంలో బొగ్గు పరిశ్రమ అభివృద్ధి చెందింది. 1911 లో జమ్‌షడ్‌జీ టాటా ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పాడు. బ్రిటీషువారి కాలంలో మేనేజింగ్ ఏజన్సీలు తోడ్పడినాయి. పరిశ్రమ స్థాపనకు అభివృద్ధికి ప్రభుత్వం నుంచిగాని ఆర్థిక సహాకారం లభించని స్థితిలో ఈ ఏజెన్సీలు ముందుకు వచ్చి పరిశ్రమల అభివృద్ధికి కృషి చేసాయి. ఇవి తగిన మూలధనాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేసి సంస్థలను తమ ఆధీనంలోనే నిర్వహించేవి. ఈ ఏజన్సీలను ఎక్కువగా వినియోగ వస్తు పరిశ్రమల అభివృద్ధికే పాటుపడ్డాయి. బ్రిటిష్ ప్రభుత్వం కల్పించిన విచక్షణాత్మక రక్షణ విధానం వల్ల ఉక్కు, వస్త్రాలు, జనపనార, పంచదార వంటి పరిశ్రమలు త్వరితగతిన అభివృద్ధి చెందాయి. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో కూడా ఈ పరిశ్రమలు ఉత్పత్తులకు గిరాకి పెరిగి, అధిక లాభాలనే గడించగలిగాయి. 1947 లో దేశ విభజన ఫలితంగా కొన్ని పరిశ్రమలకు ముడి పదార్థాల కొరత ఏర్పడి దిగుమతి చేసుకోవలసి వచ్చింది.

ప్రణాళికలను 1951 లో ప్రారంభించారు. ప్రణాళికలను ఆరంభించినప్పుడు పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడేటట్లుగా విధానాలను రూపొందించడం జరిగింది. 1956 నుంచి పారిశ్రామికాభివృద్ధి పట్ల శ్రద్ధ చూపడమయింది. ప్రభుత్వం ప్రయివేటు రంగంలోని పరిశ్రమల అభివృద్ధి కోసం ఆరవ ప్రణాళికలో అధికస్థాయిలో వనరులను కేటాయించారు. ప్రయివేటురంగం, ప్రభుత్వరంగంలోని పరిశ్రమలకు చేదోడు వాదోడుగా ఉండేటట్లు అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వలక్ష్యం. ప్రయివేటు రంగం కూడా జాతీయ ప్రణాళికలక్కు చెందిన విలువలను విస్తృత దృక్పథాన్ని అంగీకరిస్తుందని ప్రభుత్వం భావించింది. అయితే మన ఆర్థిక వ్యవస్థలో పరిశ్రమలను నెలకొల్పి వాటిని సమర్థవంతంగా నిర్వహించగల ఉద్యమదారుల సంఖ్య చాలా తక్కువ. కొందరు వ్యక్తులు, కొన్ని పారిశ్రామిక కుటుంబాలు, పారిశ్రామిక రంగంలో పేరు గడించిన వారి చేతుల్లో యాజమాన్యం కేంద్రీకృతం అయింది. తద్వారా ఆర్థిక కేంద్రీకరణకు దారితీసి ప్రజా సౌకర్యాలకు ఆర్థిక స్పర్థలు సమాజంలో దారితీసాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకోవలసి వచ్చింది.

## 7.3 ప్రయివేటు రంగంలోగల పరిశ్రమలను క్రమబద్దీకరించవలసిన ఆవశ్యకత :

పైన చెప్పినట్లు పారిశ్రామిక సంస్థల యాజమాన్యం మరియు ఆర్థిక కేంద్రీకరణ కొందరి చేతుల్లో కేంద్రీకృతమయింది. పారిశ్రామికల సంస్థల యాజమాన్యం కేంద్రీకృతం కావడానికి ప్రధానంగా క్రింది అంశాలు కారణాలయినాయి.

సంస్థల మధ్య పెట్టుబడి ఒక పారిశ్రామిక సంస్థ మరొక పరిశ్రమ వాటాలను డిబెంచర్లను కొనడం, మేనేజింగ్ ఏజన్సీ అనగా ఉద్యమిత్వం, నిర్వహణ, సామర్థ్యం, మూలధన వసతులు తగినంతగా లేనందున పరిశ్రమలు స్థాపించడంలోను, నిర్వహించడంలోనూ వాటికి మూలధనాన్ని సమకూర్చడంలోనూ, మేనేజింగ్ ఏజంట్లు ప్రముఖ్యమయిన పాత్ర వహించడం జరిగింది. ఒకే వ్యక్తి అనేక పారిశ్రామిక సంస్థలకు డైరెక్టరుగా ఉండటం దీనివల్ల సంస్థల మధ్య పెట్టుబడి ఎక్కువవుతున్నది. లైసెన్సు ఇవ్వడంలో కొన్ని ప్రత్యేక అభిమానాలు చూపడం జరగడం మొ॥వి కేంద్రీకృత ధోరణులకు దారి తీసింది.

భారి పరిశ్రమలు కొన్ని ప్రాంతాలయందే స్థాపించడం వల్ల ప్రాంతీయ అసమానతలు మరింతగా పెరిగాయి. అంతేగాక కొన్ని రకాల పరిశ్రమలయందే వీట పాత్ర పరిమితమవ్వడంవల్ల పారిశ్రామిక అసంపూర్ణతలు ఏర్పడినవి. ప్రాంతీయాభివృద్ధికి ప్రయివేటు రంగం చొరవ తీసుకోలేదు. ఎగుమతులు ద్వారావచ్చే ఆదాయాలు పరిమితంగా ఉంది. ఆర్థికాభివృద్ధిరేటు ప్రయివేటు పరిశ్రమలు ద్వారా సాధించింది తక్కువనే చెప్పాలి. ప్రయివేటు పరిశ్రమలు వనరులను సక్రమంగా వినియోగించలేకపోయాయి. మానవ వనరులను పూర్తిగా వినియోగించుకోలేకపోయింది.

ప్రయివేటురంగం లాభాలు తిరిగి పెట్టుబడులుగా పెట్టుటకంటె వాటాదారులకు డివిడెండ్ల రూపంలో ధనాన్ని అందించుట వల్ల ప్రజలలో అసమానతలు పెరిగాయి. మరోవైపు సామ్యవాద తరహా సమాజం నిర్మాణం ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వాలు భావించాయి. రాజ్యాంగంలో ఈ విషయాన్ని ప్రస్తావించడం, ఆదేశ సూత్రాల అమలు వల్ల ప్రయివేటు రంగంపై నియంత్రణలు అనివార్యమయింది. భారతరాజ్యాంగ నిబంధనల ప్రకారం, ఆదాయ వ్యత్యాసాలను తొలగించి సమసమాజాన్ని స్థాపించి, ఆదాయపంపిణీని సక్రమంగా చేయాలని భావించారు. ప్రభుత్వరంగంలో సంస్థలు నెలకొల్పుట ద్వారా లాభాలను ప్రజలకు పంపిణి చేయుటకు అవకాశముంటుందని భావించి ప్రభుత్వరంగ సంస్థలకు ప్రాధాన్యత కల్పించుట ద్వారా ప్రయివేటు రంగ సంస్థలపై క్రమబద్దీకరణ ప్రక్రియ వేగవంతమయిందని చెప్పవచ్చు. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ ప్రభుత్వరంగ సంస్థల ప్రాముఖ్యాన్ని, సామ్యవాద సమాజ స్థాపనలో దానిపాత్రను ప్రసంగిస్తూ, ఆచార్య వి.కె.ఆర్.వి. రావు ఇలా అన్నారు. "కొన్ని రంగాలలో ఉన్న ఏకస్వామ్య ధోరణులు, కొద్దిమంది ప్రయివేటు రంగం వ్యక్తుల చేతులలో అధిక వనరులు, ఆర్థిక శక్తి కేంద్రీకృతమయినప్పుడు వాటిని ప్రభుత్వమే నడపాలి." కాబట్టి ప్రభుత్వ రంగం రవాణా, శక్తి, ఇంధనం, మౌళిక మూలధన వస్తువులు ఉత్పత్తిలో బాధ్యత వహించాలి.

జాతీయ సంక్షేమం దృష్ట్యా, పేదరికాన్ని తొలగించుటకు, ఆర్థిక వ్యవస్థలో స్వావలంబన సాధించేందుకు, ఆదాయ వ్యత్యాసాలను తగ్గించేందుకు, ఉద్యోగిత అవకాశాలు కల్పించి ప్రాంతీయ అసమానతలు తొలగించి, పారిశ్రామిక రంగాలలో ఆర్థికాభివృద్ధిని సాధించే నిమిత్తం ప్రభుత్వరంగ సంస్థల విస్తరణను కొనసాగిస్తూ ప్రయివేటురంగాన్ని పూర్తిగా విస్మరించకుండా ఆర్థికాభివృద్ధికి అవసరమయిన రీతిలో క్రమబద్దీకరించవలసిన ఆవశ్యకత తప్పనిసరిగా భావించారు.

## 7.4 ప్రయివేటు పరిశ్రమల విషయంలో ప్రభుత్వజోక్యం ఆవశ్యకత :

ప్రతి సమాజం కొన్ని నిర్దిష్ట ఆశయాలను ఏర్పాటు చేసుకుంటుంది. ఉదాహరణకు 1. సంపదలు సమస్థాయిలో పంపకం జరుగుట 2. దేశీయ, విదేశీయ శక్తుల నుండి ప్రజల ఆస్తులను రక్షించుట, 3. సామాజిక పరమయిన వత్తిడి,

అలజడులను తగ్గించుకోవడం, 4. మతము మరియు ఇతర అంశాల్లో స్వేచ్ఛను కలిగి ఉండుట. 5. రాజకీయ అధికారం 6. వాక్ స్వాతంత్ర్యం, విషయాన్ని తెలియజేయుటకు కావలసిన దానిని ఎన్నుకొనుస్వేచ్ఛ, మూలమయిన, ప్రాథమిక వస్తువులు మరియు ఇతర అంశాల్లో సంక్షేమాన్ని సాధించుట మొదలయిన వాటిని సమాజం / రాజ్యం కోరుకుంటుంది. వీటన్నిటిలో ప్రగతిని సాధించుటకు ఆయా ప్రభుత్వాలు ప్రయత్నిస్తుంటాయి. అయితే ఈ ప్రగతి ఒక సమాజానికి మరో సమాజానికి మధ్య మారుతూ ఉంటుంది. అయినా అన్ని సమాజాల్లోనూ ఈ అంశాలన్నీ రాజకీయ తత్వము (Political Ideology) మరియు దిశనిర్దేశం ద్వారా ప్రగతి సాధించవచ్చుని చెప్పవచ్చును. ఈ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని ఆయాదేశాల రాజకీయ పద్ధతులు, సంప్రదాయం, సిద్ధాంతం బట్టి మంచి ఫలితాలు పొందుటకు అవకాశం కలుగుతుంది. ఆర్థికాభివృద్ధి అను భావన అన్ని దేశ ప్రభుత్వాల ధ్యేయం. ఆర్థిక వ్యవస్థలో ప్రజలకు వస్తుసేవలు కావలసిన మొత్తంలో లభ్యమయినట్లయితే వస్తుపరమయిన సంక్షేమం (Material Welfare) తద్వారా, ప్రజా సమూహం అభివృద్ధి వీలవుతుంది. అందరికి వస్తుసేవలు కొరత లేకుండా లభించి, ఎక్కువమందికి ఉద్యోగవకాశాలు లభిస్తే సామాజిక వత్తిడి తగ్గి జాతీయంగా రాజ్యం బలవంతమయినదిగా మారుతుంది. ఎందుకంటె సంపూర్ణ ఉద్యోగిత ప్రజలకు అందించుట ప్రభుత్వాల యొక్క ముఖ్య విధి. రాజకీయ ప్రాభల్యంతోనే సంపూర్ణ ఉద్యోగిత కల్పించుటకు ప్రభుత్వాలకు అవకాశం ఉంది. వస్తు సేవల ఉత్పత్తి అధిక మోతాదులో ఉండి, సక్రమంగా పంపిణి జరగకపోవడం, లేదా వస్తు సేవల నుండి లభించిన ఆదాయాలు సక్రమంగా పంపిణి జరగకపోతే సమాజంలో ప్రజల కొనుగోలు శక్తిలోనూ మరియు సంపద కలిగిన అధికారులు మొదలయిన వారి మధ్య అసమానతలు ఏర్పడతాయి. ఇది రాజకీయ అసమర్థతను మరియు ఇతర వత్తిడిలకు దారి తీస్తుంది.

ధరల స్థిరత్వం, చెల్లింపుల శేషంలో పెరుగుదల, ఉత్పత్తి కారకాలు పంపిణిలో వృద్ధి సామూహిక అవసరాలలో సంతృప్తి. ప్రాంతీయ సమతౌల్యాభివృద్ధి, ప్రయివేటు వినియోగదారుల్లో వృద్ధి, భవిష్యత్ సప్లయిలో భద్రత, జనభాలో నాణ్యతతో కూడిన (జనాభా) వృద్ధి మొదలయిన లక్ష్యాలను ఆధునిక ప్రభుత్వాలు నెరవేర్చవలసి ఉంటుంది. ఉత్పత్తి కారకాల పంపిణి వృద్ధిలో అంతర్జాతీయ పోటి, శ్రామిక గమనశీలత, దేశీయంగా మూలధనం, అంతర్జాతీయంగా శ్రమవిభజన, ప్రోత్సాహం మొ॥ అంశాలు వాటికి తోడవుతున్నాయి. సామూహిక అవసరాలలో సంతృప్తి అనగా సాధారణ పాలన, రక్షణ, విద్య, ఆరోగ్యం, పునఃనిర్మాణ చర్యలు రవాణా మొదలయిన సంతృప్తికరమయిన ప్రగతి సాధించవలసి ఉంటుంది. వీటన్నిటిలో దేనిని ముందుగా నెరవేర్చాలన్నది ఆయా దేశాల రాజకీయ విధానం మరియు ఆలోచనపై ఆధారపడి ఉంటుంది. ఉత్పాదకత వృద్ధిలో విస్తరణ సమాజాల ధ్యేయంగా కనిపిస్తుంది. దీనితోపాటుగా మిగిలిన అంశాల్లో వృద్ధి విజయవంతం చేయుటకు ఆయా దేశాల ప్రభుత్వాలు తగిన విధానాలను రూపొందిస్తారు. పై లక్ష్యాలను ప్రాధాన్యతాక్రమంలో రూపొందించుకొని వివాదాలు సంభవించకుండా జాగ్రత్తపడాలి. ప్రణాళికావిధానం వల్ల వివాదాలు నివారించుకోవచ్చు.

ఆర్థిక వ్యవస్థలో అంతర్గత సంబంధాలు కలిగిన ఆర్థిక, రాజకీయ మరియు సామాజిక సంస్థలు ఉన్నాయి. వీటి పని ఆధారంగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోబడతాయి. ప్రజల అవసరాలు ఆధారంగా వస్తుసేవలను ఉత్పత్తి చేసి అమ్మడం, కొనుగోలు చేయడం, జరుగుతుంది. ఈ విధానంలో గల ఉత్పత్తి, ఆదాయపంపిణి వంటి పరిస్థితులు సమాజం కోరిక మేరకు వారికి అనుగుణంగా జరిగితే సమస్య ఉత్పన్నం కాదు. అటువంటి సందర్భాలలో ప్రభుత్వ జోక్యం చేసుకోవలసిన అవసరం లేదు. అయితే వాస్తవంగా సమాజంలో ఇటువంటి పరిస్థితులు అరుదుగా కనిపిస్తాయి. విరుద్ధమయిన ఆదాయపంపిణి, వస్తుసేవల పంపిణిలో అసమానతలు గోచరిస్తాయి. ప్రయివేటు విధానాలు ప్రజలకు విరుద్ధంగా మారి ప్రజల వ్యక్తిగత శ్రేయస్సును విస్మరించుట వల్ల ప్రయివేటు, పబ్లిక్ మధ్య అంతరం, స్పర్థలు ఏర్పడతాయి. ఇటువంటి పరిస్థితులలో సమాజం మొత్తాన్ని దృష్టిలో ఉంచుకొని సమాజ పరిరక్షణకు ప్రభుత్వం జోక్యం చేసుకోవలసి ఉంటుంది. పరిశ్రమలు ఆర్థికవ్యవస్థ కార్యకలాపాలన్ని

ఒకభాగం కావడం మరియు వీటి కార్యకలాపాలు సమాజంపై విపరీత ప్రభావాలు చూపుతాయి. అందువల్ల అన్ని దేశాల్లోనూ ప్రభుత్వం వీటిని క్రమబద్ధీకరించు ఆవశ్యకతను కలిగి ఉన్నాయి.

ఆర్థిక వ్యవస్థలో విభిన్న మార్కెట్లు కనిపిస్తాయి. అభివృద్ధి చెందుతున్న మనలాంటి దేశాల్లో మార్కెటు అసంపూర్ణతలు ఎక్కువ. సంపూర్ణ పోటీ లక్షణాలు కలిగిన మార్కెట్లయితే ఆర్థికవ్యవస్థ గరిష్ట ఆర్థిక సామార్థ్యాన్ని పొందుతుంది. ఆర్థిక వ్యవస్థలో మార్కెట్లు ఒక ఆర్థిక ఏజెంటుగా వ్యవహరించి వనరులను సక్రమంగా వినియోగించబడతాయి. అయితే ఇటువంటి మార్కెట్లు అరుదుగా కనిపిస్తాయి. కొన్నిసంస్థలే ఆధిపత్యాన్ని చెలాయించడం, మార్కెటు గురించి పూర్తి సమాచారం లేకపోవడం, ఉత్పత్తి కారకాల గమనశీలత కొరత, ఉత్పత్తిలో భిన్నత్వం వంటి అసంపూర్ణ పోటీ పరిస్థితులు ఎక్కువ. ఇవన్నీ ఆర్థిక సమర్థతను తగ్గిస్తాయి. ఇటువంటి పరిస్థితుల్లో వీటిని నియంత్రించి, స్నేహపూర్వకమయిన పోటిని కల్పించి ఆర్థిక వ్యవస్థను క్రమపద్ధతిలో నడిపించుటకు ఆర్థిక యాజమాన్యం కొందరి చేతుల్లోనే కేంద్రీకరణ కాకుండా క్రమబద్ధీకరించుటకు ప్రభుత్వజోక్యం అనివార్యమవుతుంది.

## 7.5 ప్రయివేటు పరిశ్రమల క్రమబద్ధీకరణలో ప్రభుత్వానికి గల సాధ్యాసాధ్యాలు :

ఇండియా మిశ్రమ ఆర్థిక సిద్ధాంతాన్ని అంగీకరించుట వల్ల ప్రయివేటు రంగంలో పరిశ్రమలకు ధనాత్మకమయిన గుర్తుంచుకోతగిన పాత్రను పొందాయి. ప్రభుత్వం ప్రయివేటు రంగ సంస్థల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంది. ప్రభుత్వ రంగంలో అనేమయిన ద్రవ్యసంస్థలను నెలకొల్పి ప్రయివేటురంగంలోగల పరిశ్రమలకు కూడా సహాయమందించుటకు అవకాశం కల్పించారు. వీటిలో భాగంగా IFCI, SFC, ICICI, IDBI, IRBI, LIC, UTI మొదలయిన పారిశ్రామిక విత్త సంస్థలను స్థాపించి రెండు రంగాలకు (పబ్లిక్ మరియు ప్రయివేటు) సహాయాన్ని అందించదలచింది ప్రభుత్వం.

పరిశ్రమలకు అవసరమయిన వివిధ ఆర్థిక అవస్థాపనా సౌకర్యాలయిన రైల్వే, తంతితపాల, విద్యుత్ వంటి సౌకర్యాలను వివిధ ప్రణాళికా కాలాల్లో స్థాపించి పరిశ్రమలకు దీర్ఘకాలంగా ఉపయోగపడేవిధంగా విధానాలు రూపొందించారు. ప్లానింగ్ కమీషన్ కూడా ప్రయివేటు సంస్థ ప్రాధాన్యతను గురించి ప్రణాళిక వ్యక్తిగత లక్ష్యాలను నిర్ణయించి వాటిని భారీస్థాయిలో స్థాపించి వృద్ధిచెందే ప్రయత్నాలు చేసారు. అయితే గతంలో వివరించినట్లు ప్రయివేటు రంగం విస్తరణ, ఆర్థిక కేంద్రీకరణ, ప్రాంతీయ అసమానతలు, ప్రజాశ్రేయస్సులో ఏర్పడ్డ అసమతౌల్యాలు ఆర్థిక వ్యవస్థపై ఆశించిన ఫలితాలు ఇవ్వలేక పోవడంతో ప్రభుత్వం క్రమబద్ధీకరణ చర్యలను తీసుకోవలసి వచ్చింది.

దేశాభివృద్ధికి అవసరమయిన విధానాలను రూపొందించి తద్వారా వివిధ సాధనాలు ఆధారంగా పరిశ్రమలను ఇతర అంశాల్లో ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేస్తుంది. ఇవి ద్రవ్యపరమయిన అంశాలుగాగాని ద్రవ్యేతర అంశాలుగా గాని ఉండవచ్చు. పరిశ్రమల క్రమబద్ధీకరణకు బ్యాంకు రేటు ద్వారా లేదా కొన్ని సందర్భాలలో పరిశ్రమలను జాతీయికరణ చేయుట వంటి సంస్థాగతమైన మార్పులతో ఆర్థిక వ్యవస్థన అభివృద్ధి దిశగా పయనింపజేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. వీటితోపాటు ఆర్థిక వ్యవస్థను పరిశ్రమలను క్రమబద్ధీకరించుటకు ప్రభుత్వం అనేక సాధనాలను ఉపయోగిస్తుంది. వాటిలో ముఖ్యమైనవి.

1. ప్రభుత్వ విత్తము (Public Finance)
2. ద్రవ్యము మరియు రుణ విధానం
3. ప్రత్యక్ష నియంత్రణలు
4. సంస్థాగతమయిన మార్పులు వెంబడి. వీటిని క్లుప్తంగా తెలుసుకుందాం.

### 7.5.1 ప్రభుత్వ విత్తవిధానం ద్వారా, పరిశ్రమల క్రమబద్దీకరణ :

ప్రభుత్వం ఆదాయాల మరియు వ్యయాలు ద్వారా ఆర్థికవ్యవస్థను చాలా వరకు నియంత్రిస్తుంది. కేంద్ర మరియు రాష్ట్రాల వార్షిక బడ్జెట్టులో కేటాయింపులు ద్వారా ఆర్థిక వ్యవస్థను క్రమబద్దీకరిస్తాయి. పెట్టుబడులు, ప్రభుత్వం వస్తుసేవలను కొనుగోలు చేయుట, సబ్సిడీలు మరియు ఇతర ఎంటర్‌ప్రైజ్ మరియు గృహ రంగ మొదలీలు ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నుల రేటులో మార్పులు, కస్టమ్స్ డ్యూటీ, వేతనాలు మరియు జీతాలలో నియంత్రణలు ద్వారా ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను తద్వారా పారిశ్రామిక రంగాన్ని క్రమబద్దీకరిస్తుంది. ఉదాహరణకు ఆల్కహాలు నియంత్రణ సమాజ శ్రేయస్సుకు అవసరమనుకుంటే ఎక్సైజ్ డ్యూటీలను పెంచి వాటి ఉత్పత్తులను నియంత్రిస్తుంది. ప్రయివేటు రంగం పరిశ్రమలవల్ల ఆర్థిక వ్యవస్థకు ప్రతికూల పరిస్థితులు ఏర్పడితే ఆర్థికపరమయిన సాధనాలను ఉపయోగించి పరిశ్రమలను నియంత్రించుట జరుగుతుంది. పరపతి నియంత్రణ సౌకర్యాలను, తగ్గించుట, పన్నులగు పెంచుట దీనికి అనుకూలమయినవి.

### 7.5.2 ద్రవ్యం మరియు పరపతి ద్వారా నియంత్రణ :

ప్రభుత్వం అప్పులు రుణాలు, వడ్డీ రేట్లలో మార్పులు బ్యాంకుల నగదు నిల్వల నిష్పత్తి, రుణాలపై చట్టబద్ధమైన సీలింగ్ విధింపు, పరపతి నియంత్రణలు ద్వారా పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్ని తగ్గిస్తుంది. దీనిమూలంగా పెట్టుబడులను నియంత్రించవచ్చు. కేంద్రబ్యాంకు దేశంలో గల బ్యాంకులు ద్వారా నిధులను కేంద్రీకరణ చేస్తూ ద్రవ్య చలామణిని పరిశ్రమలు చేయకుండా ద్రవ్య వడ్డీరేటును పెంచి నియంత్రిస్తుంది. దానివల్ల ప్రయివేటు పరిశ్రమల విస్తరణను తగ్గించుటకు వీలుంటుంది.

### 7.5.3 పరిశ్రమలను నియంత్రించుటలో ప్రత్యేక చర్యలు పాత్ర :

పరిశ్రమలను క్రమబద్దీకరించుటకు అనేకమయిన ప్రత్యక్ష చర్యలు తీసుకోబడతాయి. ప్రయివేటు పరిశ్రమలకు అవసరమయిన దిగుమతులను దిగుమతి సుంకాలు పెంచుట ద్వారా నియంత్రించడం, ఎగుమతి, దిగుమతులకు సంబంధించిన వ్యాపారాలను క్రమబద్దీకరించడం, విదేశీ మారకపు రేటులో నియంత్రణలు, వస్తుధరల నియంత్రణ, బాటకం నిర్ణయం ద్వారా నియంత్రణ, పరపతిని వడ్డీరేట్లు పెంచుటద్వారా నియంత్రణ, లాభాల డివిడెండ్లు నియంత్రణలు, వస్తువులు, ముడిసరుకుల పంపిణీలపై నియంత్రణలు, విద్యుత్ సరఫరాలో కంట్రోల్స్, పెట్టుబడులను పరిమితం చేయుట ద్వారా నియంత్రణలు, నాణ్యత మరియు పరిమాణాల్లో నిర్ధిష్ట నియమాలు ద్వారా నియంత్రణ, ఉద్యోగస్థాయి, వేతనాల్లో నియంత్రణలు, కోటా విధానం మొదలయినవన్నీ ప్రత్యక్ష చర్యలు. వీటిద్వారా పరిశ్రమలను నియంత్రించుట ప్రభుత్వానికి సులువైన విధానం కూడా.

పరిశ్రమలను నియంత్రించుటలో ప్రత్యక్ష చర్యలు ప్రధానమయినవి. ప్రయివేటు పరిశ్రమల కార్యకలాపాలు ఆర్థిక వ్యవస్థకు, సామాజిక శ్రేయస్సుకు ఆటంకంగాను, ప్రతికూలంగాను ఉన్నప్పుడు ఈ విధానాలు అమలుద్వారా పరిశ్రమలను నియంత్రించుటకు ప్రభుత్వ చర్యలు తీసుకుంటుంది. ప్రయివేటు పరిశ్రమ తమకు అవసరమయిన వస్తువులను విదేశాల నుండి దిగుమతి చేసుకొనుట లేదా దిగుమతులపై దిగుమతి సుంకాలను పెంచుట ద్వారా ప్రయివేటు పరిశ్రమలను ప్రభుత్వం నియంత్రిస్తుంది. తద్వారా ఉత్పత్తి కార్యకలాపాలను నియంత్రిస్తుంది. అంతేకాక దేశీయ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎగుమతులను కూడా క్రమబద్ధం చేస్తుంది. ఎగుమతి సుంకాలను పెంచుటగాని, కొన్ని వస్తువులు ఎగుమతులను పూర్తిస్థాయిలో నిషేదించుటద్వారా గాని నియంత్రణలు కొనసాగిస్తుంది. ప్రయివేటు పరిశ్రమలను క్రమబద్దీకరించుటకు అంతర్జాతీయంగా విస్తరణను నియంత్రించుటకు ఉపయోగించే సాధనాల్లో ముఖ్యమయినది విదేశీ మారకపు రేటు నియంత్రణ. విదేశీ కరెన్సీతో మనదేశ కరెన్సీ విలువను పోల్చినపుడు దేశీయ కరెన్సీ విలువను పెంచుట ద్వారా కొనుగోలు చేయవలసిన వస్తువులకు అవసరమయిన ద్రవ్యం ఎక్కువగా హెచ్చించవలసి ఉంటుంది. తద్వారా ఎగుమతులుగాని దిగుమతులుగాని కంట్రోల్ చేయవచ్చు. వస్తువుల ధరల విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకొని గరిష్టధరను నిర్ణయించి లేదా విదేశీ సంస్థల పరిశ్రమలను నియంత్రించుటకు

దిగుమతి సుంకాలను పెంచి తద్వారా వస్తువు ధరను పెంచు చర్యలు తీసుకుంటుంది. పరిశ్రమలకు అవసరమయిన పరపతి తగ్గించినా లేదా కోటా ఏర్పాటు చేయడం ద్వారా మరియు విద్యుత్ సుంకాలు పెంచడం, విద్యుత్ కోత విధించుట ద్వారా కూడా ప్రయివేటు పరిశ్రమలను నియంత్రించవచ్చు. పెట్టుబడులపై నియంత్రణలు వల్ల ప్రయివేటు పరిశ్రమల విస్తరణను కంట్రోలు చేయవచ్చును.

### 7.5.4 సంస్థాపరమయిన అంశాల్లో మార్పులు ద్వారా పరిశ్రమల క్రమబద్ధీకరణ :


ఆర్థిక వ్యవస్థలో ప్రయివేటు సంస్థల యాజమాన్య నిర్వహణకు సామాజిక అధికారంలోకి మార్చుటద్వారా సాంఘిక శ్రేయస్సు లక్ష్యాన్ని సాధించుట సంస్థాపరమయిన అంశాలలో మార్పుగా చెప్పవచ్చును. దీనితోపాటుగా పన్నులు రూపకల్పనలో మార్పులు, పారిశ్రామిక తీర్మానాలు వంటికూడా పరిశ్రమలను నియంత్రించుటగాని, క్రమబద్ధీకరించుటగాని చేయవచ్చు. ప్రజాప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని ప్రయివేటు పరిశ్రమలను నియంత్రించు అధికారం ప్రభుత్వానికి ఉందని ముందే వివరించాం. ఏకస్వామ్య ప్రభావాలు ఆర్థిక వ్యవస్థకు ప్రతికూల ఫలితాలను కలుగజేస్తాయి. అందువల్ల ఏకస్వామ్య ధోరణులు ప్రబలకుండా ఆర్థిక కేంద్రీకరణకు విధానాలు రూపొందించి పరిశ్రమలను క్రమబద్ధీకరిస్తుంది.

### 7.6 పరిశ్రమల నియంత్రణ - పట సహాయ వివరణ :

ఆర్థిక వ్యవస్థలో ఏకస్వామ్య వ్యవస్థతో నిండిన సంస్థ ఉందని భావిద్దాం. మార్కెటులో ఎటువంటి పోటి లేని ఒకే ఉత్పత్తి దారుడు లేదా సప్లయిదారుడు ఉన్నట్లు భావించాలన్నమాట. ఏకస్వామ్యదారుని ప్రధాన లక్ష్యం లాభాలను గరిష్టం చేసుకోవడం. గరిష్టలాభాలు పొందటానికి సిద్ధాంతపరంగా కొన్ని నిబంధనలు పూర్తిచేయాలి. వాటిలో ముఖ్యంగా -

- ఒకటి, ఉపాంత వ్యయం ఉపాంతరాబడికి సమానం కావాలి MC = MR
- రెండు, ఉపాంత వ్యయరేఖ (mc రేఖ) ఉపాంత రాబడిరేఖ (mR రేఖ) ను దిగువనుండి ఖండించాలి.

ఇది ఆ సంస్థ ఉత్పత్తి పెరుగుదలతోపాటు వ్యయం పెరుగుదలను సూచిస్తుంది. ఈ విషయాలను క్రింది పటం ద్వారా గమనించండి.



పై నిబంధనలు విశ్లేషణను పటంలో గమనించవచ్చు. పటంలో $E_1$ బిందువు వద్ద mc = mR గా చూపడమయింది. $Q_m$ అనునది సంస్థ ఉత్పత్తిని, $P_m$ ఏకస్వామ్యదారుడు గరిష్టలాభాలు పొందుటకు అవకాశం గల వస్తుధరను సూచిస్తుంది. లాభాలను Pm YXZ భాగము చూపుతుంది. సంస్థ మరింతగా ఉత్పత్తిని $Q_m$ కన్నా పెంచాలంటే సగటు వ్యయాలు తగ్గవలసి ఉంటుంది. అయితే $Q_m$ దాటి ఉత్పత్తిని పెంచాలంటే ఇష్టపడదు. ఇటువంటి పరిస్థితుల్లో సామాజిక శ్రేయస్సును పరిగణలోకి తీసుకుంటే, హానికరమయినది ఈ గరిష్టలాభాలను పేర్కొనవచ్చు. ఎందుకంటే ఏకస్వామ్య సంస్థ ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉన్నప్పటికీ సామర్థ్యం మేరకు ఉత్పత్తి చేయడు. సమాజం ఆ సంస్థ ద్వారా తక్కువ ఉత్పత్తులను పొందుటవల్ల ఎక్కువ ధరను చెల్లించవలసి ఉంటుంది. దీనివల్ల సమాజశ్రేయస్సు, సంస్థ పరిస్థితులు మధ్య స్పర్థలు ఏర్పడతాయి. తత్ఫలితంగా సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, ఏకస్వామ్య సంస్థపై క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టవలసి ఉంటుంది. ఈ చర్యలు క్రింది విధంగా ఉండవచ్చు.

1. సంస్థ యొక్క వస్తుధరలుపైగాని, సంస్థ మరియు ఉత్పత్తి పరిమాణ విషయంలో గాని నియంత్రణ చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది. తద్వారా తక్కువ ధరలు నిర్ణయించి సంస్థ సామర్థ్యం మేరకు ఉత్పత్తిని కొనసాగించవలసి ఉంటుంది.
2. సంస్థపై ఎక్కువ పన్నులు భారాన్ని మోపి తద్వారా సంస్థ లాభాలను తగ్గించవచ్చును.
3. సామాజిక అవసరాలు దృష్ట్యా తప్పనిసరైనట్లయితే ఆ సంస్థను ప్రభుత్వం జాతీయం చేస్తుంది.

పై విధంగా ఏకస్వామ్య సంస్థను క్రమబద్ధీకరించుటకు తగిన వ్యూహాన్ని రచిస్తుంది. అయితే ఈ వ్యూహాల్లో దేనిని అమలు పరుస్తారనేది చెప్పడం కష్టం. మంచి చెడ్డలను బేరీజు వేసి ఏది అనుకూలమయితే దానిని ప్రభుత్వం అమలు చేస్తుంది.

ప్రభుత్వం సంస్థను పన్నులు విధింపుద్వారా నియంత్రించదలచిందని భావిస్తాం. ఈ పన్నులు విధింపు వల్ల సంస్థ యొక్క ఉత్పత్తుల సప్లయిపై ఎటువంటి ప్రతికూల ప్రభావం పడకుండా లాభాల మార్జిన్ తగ్గించవలసి ఉంటుంది. ఉత్పత్తి చేసే ప్రతియూనిట్ పై అదనపు సుంకం విధించిగాని ఎక్సైజ్ సుంకాలు పెంచుటవల్ల లాభాలు తగ్గుదల ఉండకపోవచ్చు. కాని ఉత్పత్తి తగ్గుతుంది. దానివల్ల ఉపాంత మరియు సగటువ్యయాలు పెరిగి ఉత్పత్తి ధరలు (price of product) పెరుగుతాయి. అలాకాక యూనిట్ ఉత్పత్తిపై డ్యూటిని స్థిరంగా ఉంచితే సగటు మరియు ఉపాంత వ్యయరేఖలు సమాంతరంగా పైకి కదులుతాయి. దీనిని ($AC^1$) మరియు ($MC^1$) గా చూపాం. ఉపాంత రాబడి (mR) లో ఎటువంటి తగ్గుదల లేకుండా గరిష్ట లాభాలను (నూతన సమతౌల్య బిందువు ($E_2$) వద్ద ) సంస్థ పొందుతుంది. నూతన ఉత్పత్తి ($Q^1_m$) పూర్వపు ఉత్పత్తి ($Q_m$) కన్న తక్కువగా ఉంటుంది. అంతేకాక ($P'_mP'_m$) నూతన ధర ($P_m$) పూర్వపుధర కన్నా ఎక్కువగా ఉంటుంది. నూతన లాభాలను ($P^1m$ $Y^1X^1Z^1$) గాచూడవచ్చు. ఈ లాభాలస్థాయి $P_M$YXZ కన్నా ఎక్కువ. ఈ లాభాల స్థాయివద్ద సమాజానికి లాభం చేకూరదు అందువల్ల సుంకాలు విధింపు ద్వారా ఏకస్వామ్యం సంస్థలపై నియంత్రణ లాభసాటిగా ఉండదు.

నిర్దేశించిన మొత్తాన్ని ఒకేసారి పన్నుల రూపంలో విధించినట్లయితే ఉపాంత వ్యయం పెరుగుదల ప్రభావం ఉండదు. అందువల్ల ఈ పరిస్థితుల్లో గతంలో వలె mC = mR గా ఉంటుంది. పన్ను వేయడంవల్ల ఉత్పత్తుల సప్లయిలో మార్పురాదు. కాని లాభాల్లో తగ్గుదల ఏర్పడుతుంది. ఈ కారణం చేత గత విధానం కన్నా ఈ పద్ధతి కాస్త అనువయినదిగా భావించవచ్చు. అయినప్పటికీ ఇది కూడా ఆచరణ సాధ్యం కాదు. సమాజ తక్కువ ధరలువద్ద ఎక్కువ ఉత్పత్తిని లేదా వస్తురాశిని కోరుకుంటుంది. అంతకన్న ఏదైన మంచి మార్గాన్ని అన్వేషించడం జరుగుతుంది. చాలా సందర్భాలలో, సామాజిక నియంత్రణలు ప్రయివేటు సంస్థలపై విధించినపుడు సంక్షేమ అర్థశాస్త్రంలో తెలిపిన విధంగా వినియోగదారునికి అవసరమయిన వస్తురాసి తక్కువధర వద్ద నాణ్యత కలిగి ఉంటే ఆర్థికశక్తి కేంద్రీకరణ లేకుండా మరియు ఆర్థిక వనరులు పూర్తిస్థాయిలో వినియోగంలో ఉన్నాయని చెప్పవచ్చు. పరిశ్రమలకు సంబంధించి సామాజిక నియంత్రణలు వల్ల సామాజిక ఆశయాలు నెరవేరి నిజమయిన లాభాలు పొందునట్లు

చేయవచ్చు. ప్రభుత్వం / సామాజిక నియంత్రణలు ద్వారా పబ్లిక్ మరియు ప్రయివేట్ ప్రయోజనాలను సంతులితం (Balance) చేయవలసి ఉంటుంది. సమర్ధవంతంగా సంతులితం చేయడం కష్టమయినప్పటికీ రాజకీయ,ఆర్థిక మరియు పాలనా విధానాల్లో పటిష్ఠమయిన చర్యలు తీసుకొనుట ద్వారా సాధ్యంకావచ్చు.

## 7.7 పరిశ్రమల క్రమబద్ధీకరణకు చట్టపరమయిన (విధానాలు) చర్యలు :

పరిశ్రమలను క్రమబద్ధీకరించుటకు ప్రభుత్వాలకు చట్టపరమయిన విధాన రూపకల్పన అవసరముంటుంది. శాసనపరమయిన రూపకల్పనలు ప్రభుత్వ పరిశ్రమల క్రమబద్ధీకరణకు తోడ్పడతాయి. భారత పార్లమెంటు ఎప్పటికప్పుడు (time to time) పరిశ్రమ క్రమబద్ధీకరించవలసిన అవసరం ఏర్పడినపుడు శాసనాలు చేయడం జరుగుతుంది. వీటిని క్లుప్తంగా తెలుసుకుందాం.

### 7.7.1 1948 పారిశ్రామిక తీర్మానం - పరిశ్రమల క్రమబద్ధీకరణ / నియంత్రణ :

పరిశ్రమల అభివృద్ధికి మరియు నియంత్రణకు ఎప్పటికప్పుడు పారిశ్రామిక విధాన తీర్మానాలను చేస్తున్నారు మొదటి పారిశ్రామిక తీర్మానం 1948లో కొన్ని పరిశ్రమల్లో ప్రయివేటు రంగం ప్రవేశానికి కూడా కేటాయించాలి. ప్రభుత్వ రంగానికి రక్షణ ఆయుధాల ఉత్పత్తి, ఆటమిక్ ఎనర్జీ, రైల్వే రవాణా మొదలయినవి పూర్తిగా కేంద్రప్రభుత్వం ఏకస్వామ్య ధోరణి కొనసాగులాగున కేటాయించారు. మరియు జాతీయ ప్రాధాన్యత గల ఆరు పరిశ్రమలు బొగ్గు, ఇనుము, ఉక్కు, ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ, నౌకా నిర్మాణం, టెలిఫోన్లు తయారీ, టెలిగ్రాఫ్ మరియు వైర్‌లెస్ తయారి మొదలైనవి ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయి. అంతేకాక జాతీయ ప్రాధాన్యతకు అవసరమయినట్లయితే ప్రభుత్వం కొత్తగా పరిశ్రమలను నెలకొల్పుతుంది. మిగిలిన పరిశ్రమలను మాత్రం ప్రయివేటు రంగానికి కేటాయించారు.

### 7.72. 1956 పారిశ్రామిక తీర్మానం - పరిశ్రమల నియంత్రణ :

1956 సంవత్సరములో ప్రవేశపెట్టిన నూతన పారిశ్రామిక తీర్మానంలో సామ్యవాద భావనను పరిచయం చేసారు. రాజ్యాంగం అమలులోకి రావడంతో ఆదేశ సూత్రాలు అమలు చేయుట, ప్రణాళికల ధ్యేయాలు మొదలయిన అంశాల,లక్ష్యాలు ఈ తీర్మానంపై ప్రభావితం చూపాయి. ఈ తీర్మానం నందు ప్రధానంగా భారీపరిశ్రమల స్థాపన, ప్రభుత్వ రంగంలో సంస్థల విస్తరణ, మరియు మరోవైపు ప్రయివేటు ఏకస్వామ్యాన్ని నిరోధించి, ఆర్థిక కేంద్రీకరణ జరగకుండా ఆర్థిక సమానత్వం తెచ్చుటకు చర్యలు తీసుకోబడతాయని పేర్కొనడం జరిగింది. కీలకమయిన 17 పరిశ్రమలను ప్రభుత్వ రంగానికి కేటాయించి, ప్రయివేటు రంగాల్లో కొనసాగు పరిశ్రమలను స్పష్టంగా పేర్కొన్నారు. ఉమ్మడిరంగాల్లో (ప్రభుత్వం మరియు ప్రయివేటు రంగం) ప్రభుత్వ అజమాయిషీ కొనసాగుతుంది. (ముందు ముందు ఈ విషయాన్ని ప్రస్తావించడమయినది). ఈ తీర్మానం ప్రకారం సామాజిక, ఆర్థిక లక్ష్యాలను పరిశ్రమలు ద్వారా సాధించబడుతుంది. ప్రభుత్వ మరియు సహకార రంగాలలో భారతీయ పరిశ్రమలు అభివృద్ధి, యంత్ర తయారీ పరిశ్రమలు మరియు విస్తరణల ద్వారా ప్రజలకు ఉద్యోగావకాశాలు మెరుగుపరచి పారిశ్రామికీకరణ సాధించుట ద్వారా ఆర్థికాభివృద్ధిని తీసుకురావాలని భావించారు. ఆదే సమయంలో, ప్రయివేటు ఏకస్వామ్యాలను మరియు వివిధ రంగాల్లో ఆర్థిక స్థోమత కొందరి చేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా ఆర్థిక వ్యవస్థతో ఆదాయ అసమానతలు నివారణకు ప్రయత్నాలు కొనసాగిస్తారు.

సామ్యవాద ధోరణి అవలంబించుటకు మరియు ప్రణాళికాబద్ధమయిన ఆర్థికాభివృద్ధి కొరకు ప్రభుత్వానికి బాధ్యతాయుతమైన పాత్రను కల్పించింది. మౌళిక, భారీ పరిశ్రమలు, వ్యూహాత్మక, ముఖ్యమైన ప్రజల ఉపయోగాలను

అవసరమయిన పరిశ్రమలను ప్రభుత్వరంగాల్లో నెలకొల్పడం జరుగుతుందని తీర్మానించారు. పరిశ్రమలను 3 జాబితాలుగా విభజించారు. ప్రభుత్వ పరిధిలో పరిశ్రమలు మొదటి జాబితాలో 17 పరిశ్రమలను పేర్కొన్నారు. అవి - ఆయుధాలు, మందుగుండు ఇతర రక్షణ పరికరాలు, ఇనుము, ఉక్కు, అణుశక్తి ఉత్పాదన, భారీయంత్రాలు, భారీవిద్యుత్ ఉత్పాదక సంస్థలు, బొగ్గు, బంగారం, వజ్రాలు, సీసం, తగరం, విమానం, రైల్వే తయారీ, రవాణా తంతితపాల, టెలిఫోన్లు తయారీ మొదలగునవి.

ఈ 1956 తీర్మానములో మరికొన్ని ముఖ్యమయిన పరిశ్రమలను గుర్తించింది. వాటిలో ప్రభుత్వ రంగంలో నెలకొల్పవచ్చు. అంతేకాక ప్రయివేటు రంగం కూడా ప్రభుత్వ సహకారం లేకుండా స్థాపించుకోవచ్చు. వీటిని మిశ్రమ యాజమాన్యంలో ఉంచుతారు. వాటిని రెండవజాబితాలో పొందుపరిచారు. అన్నిరకాల ఖనిజాలు, అల్యూమినియం, ఇనుము, కొన్ని ఇతర లోహాలు, యంత్ర పనిముట్లు, ఇనుముతో కూడిన కొన్ని మిశ్రమ లోహాలు రసాయనిక పరిశ్రమలకు కావలసిన మౌళిక, మాధ్యమిక వస్తువులు, రోగ నివారణ మందులు, ఎరువులు, కృత్రిమ రబ్బరు, నేలబొగ్గు, కర్బనీకరణ, రసాయనిక గుజ్జు, రోడ్డు రవాణా, నీటిపై రవాణా మొదలయిన పరిశ్రమలు ప్రభుత్వ ఆధీనంలో కొనసాగుతూ ప్రయివేటు రంగంతో కలిసి ప్రభుత్వ కృషికి అనుబంధంగా, పూరకంగా నెలకొల్పబడే పరిశ్రమలు జాబితాలో పొందుపరిచారు.

మిగిలిన పరిశ్రమలు అనగా మొదటి, రెండవ జాబితాలో పేర్కొనని పరిశ్రమలను ప్రయివేటు రంగానికి కేటాయించారు. వాటిని ప్రయివేటు రంగం చొరవకు, సాహసానికి వదిలివేసారు. ఈ వర్గంలోని ఏ పరిశ్రమనయినా ప్రభుత్వం ప్రారంభించవచ్చు. పంచవర్ష ప్రణాళికలలో ఆశయాలు, పారిశ్రామికీకరణకు అనుగుణముగా ఈ వర్గంలోని పరిశ్రమలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. రవాణా, శక్తి, ఇతర సేవలను సరిపడునంతగా ఈ పరిశ్రమలకు ప్రభుత్వం అందజేస్తుంది. పై విధముగా ప్రయివేటు రంగం అభివృద్ధికి ప్రభుత్వ ప్రమయంతో కూడిన అవకాశాలను కల్పించారు. ఈ మూడు రకాల వర్గీకరణ శాశ్వతమయినది కాదు అవసరాన్నిబట్టి ప్రభుత్వం ఏ పరిశ్రమనయినా ఎప్పుడైనా ప్రారంభించవచ్చు. అదే విధంగా, ప్రయివేటు రంగం జాబితాలోని పరిశ్రమలను కూడా ప్రభుత్వం నెలకొల్పవచ్చు.

ప్రయివేటు రంగంలో నెలకొల్పే పరిశ్రమలు ప్రభుత్వ సామాజిక, ఆర్థిక విధానాలకు, పరిశ్రమల అభివృద్ధి మరియు క్రమబద్ధీకరణ చట్టానికి, ఇతర శాసనాలకు లోబడి పనిచేయవలసి ఉంటుంది. ప్రయివేటు, పబ్లిక్‌రంగ పారిశ్రామికాభివృద్ధి నిర్ణయాల అధికారాన్ని ప్రభుత్వానికి అప్పగించారు.

ఈ తీర్మానంలో పెద్ద ఎత్తున ఉపాధి కల్పించడం జాతీయాదాయాన్ని సమానంగా పంపిణీ చేయడం, వినియోగం, మూలధన వనరులను సమీకరించగలిగే పరిశ్రమలకు తగిన స్థానాన్ని కల్పించారు. దీనిలో భాగంగా కుటీర, చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రోత్సాహం ఇచ్చారు. పరిశ్రమ ఉత్పత్తులపై ఆంక్షలు, పన్నులు విధింపు వంటివి మినహాయిస్తూ ఈ పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది. ఈ విషయలో అన్ని పరిశ్రమలకు అన్ని విధాల ప్రోత్సాహమిచ్చే పారిశ్రామిక క్షేత్రాలను స్థాపించి, శిక్షణ ఇచ్చేవర్క్ షాపులు నిర్వహించడం జరుగుతుంది. సబ్సిడీలు, పెద్ద పరిశ్రమల నుండి రక్షణ, తక్కువ ధరకు ముడిసరుకుల సరఫరా, మార్కెటు వసతులు, నిర్వాహణపరమయిన సాంకేతిక సహాయం, ద్రవ్య సహాయాలు ప్రభుత్వం అందిస్తూ పెద్ద పరిశ్రమలు వీటిలో ప్రవేశించకుండా నియంత్రణలు విధించారు.

1956 పారిశ్రామిక తీర్మానము నందు ప్రాంతీయ అసమానతల నివారణకు ప్రాంతీయాభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చారు. వ్యవసాయం మరియు పారిశ్రామిక రంగాల కార్యకలాపాల మధ్య సంబంధాన్ని వక్కాణించారు.

నిర్వహణాపరమయిన మరియు సాంకేతికపరమయిన నైపుణ్యం గల వ్యక్తులు తయారీచేయుటకు యూనివర్సిటీ స్థాయిలో శిక్షణకు సంబంధించిన విద్యను అందించుట జరుగుతుంది.

### 7.7.3 పారిశ్రామిక తీర్మానం - పరిశ్రమల నియంత్రణ :

1977లో జనతా ప్రభుత్వం మరో నూతన పారిశ్రామిక తీర్మానమును ప్రవేశపెట్టింది. 1956 తీర్మానములో గల లోపాలను దృష్టిలో ఉంచుకోవడం మరియు తీర్మానంలోగల లోపాలను గుర్తించారు. నిరుద్యోగిత పెరిగిపోవడం కొందరి చేతుల్లోనే ఆర్థికశక్తి కేంద్రీకృతమై పోవడం, జాతీయాదాయంలో పెరుగుదల ఊహించని రీతిలో తక్కువస్థాయిలో ఉండటం, పరిశ్రమలు ఖాయిలాపడే సంఖ్య పెరగడం, ప్రాంతీయ అసమానతలు పెరిగిపోవడం వంటి అంశాలు దేశ ఆర్థికవ్యవస్థను అనిశ్చితికి లోనవునట్లు కనుగొన్నారు. నూతన ప్రభుత్వం 1956 తీర్మానము యొక్క రూపాన్ని 8 (structure) మార్చకుండా గ్రామీణ ప్రాంతాలలో మరియు చిన్న పట్టణాలయందు కుటీర మరియు చిన్న పరిశ్రమలను విస్తరించుటకు తీర్మానించారు. సుమారుగా 500 వస్తువులు పైగా ఈ పరిశ్రమలకు ఉత్పత్తి చేయడాన్కి కేటాయించారు. గతంలో 180 వస్తువుల ఉత్పత్తి మాత్రమే వీటిపరిధిలో జరిగేది. తరువాత సంవత్సరములో అనగా ఏప్రిల్ 4, 1978 నుండి 807 వస్తువులు వరకు చేరాయి. రూ. 5 లక్షల విలువ గల మూలధన పెట్టుబడులు గల టిని (Tiny) సెక్టారులను అనుమతించారు. చిన్న పరిశ్రమలు, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించుటలో భాగంగా ద్రవ్య సహాయం మార్కెటు వసతులు, యంత్రాలు మరియు ఇతర సౌకర్యాలను కల్పించారు. జిల్లా స్థాయిలో జిల్లా పారిశ్రామిక కేంద్రాలను ఏర్పరచి గ్రామీణ స్థాయిలో సంస్థలు నెలకొల్పుటకు చర్యలు తీసుకున్నారు. ఈ తీర్మానంలో పెద్ద వ్యాపారవాడలను (Business Houses) MRTP చట్టం పరిధిలో ఉంచి వాటిని కఠినంగా క్రమబద్దీకరణ చర్యలను కొనసాగించారు. ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రాధాన్యతను కల్పిస్తూ, అనేక ముఖ్యాంశాలను ప్రస్తావించారు. విదేశీ సహాయం విదేశీ జాయింట్ వెంచర్స్, ఎగుమతి ప్రోత్సాహం, విదేశీ సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమల స్థలనిర్ణయం, పరిశ్రమలలో శ్రామికుల భాగస్వామ్యం, ధరల విధానం మరియు పరిశ్రమల ఖాయిలా మొదలయిన అంశాలపై ఈ తీర్మానంలో చర్చించడం జరిగింది.

### 7.7.4 1980 పారిశ్రామిక తీర్మానం - పరిశ్రమల క్రమనియంత్రణ :

1980 నూతన పారిశ్రామిక తీర్మానమునందు జాతీయ లక్ష్యాలను నెరవేర్చుటకు మిశ్రమ ఆర్థిక విధానాన్ని బలోపేతం చేయుటకు తీర్మానించారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రాధాన్యతనిస్తూ ప్రయివేటు రంగం మరియు ప్రభుత్వరంగ సంస్థలు అభివృద్ధికి సమతౌల్యంగా (సంతులితంగా) ఉండినట్లు చేస్తూ రాజ్యాంగ ఉద్దేశ్యాలయిన సామ్యవాద రాజ్య భావనను బలోపేతం చేసారు. అంతేకాకుండా ఆర్థికశక్తి వికేంద్రీకరణ చేయుటకు, ప్రాంతీయ స్థాయిలో పరిశ్రమలు స్థాపించుటకు,చిన్న మరియు కుటీర పరిశ్రమలను ప్రోత్సాహిస్తూ, మరో వైపు ప్రయివేటు ఏకస్వామ్యాన్ని తగ్గించుటకు, నిరాశపరుచుటకు చర్యలు తీసుకోవడం జరిగింది.

1980 లో కేంద్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడింది. అందువల్ల పారిశ్రామిక తీర్మానములో కొన్ని మార్పులు చేశారు. కాంగ్రెస్-ఐ ప్రభుత్వం 1956 తీర్మానములో మౌళిక అంశాలను మరలా ప్రవేశపెట్టారు. పరిశ్రమల లైసెన్సు విధానం ద్వారా భారీ వ్యాపార సంస్థలు పెట్టుబడి పెట్టుటకు అవకాశం కల్పించారు. అయితే 1980 దశకంలో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోవడం మరల జనతాప్రభుత్వం ఏర్పాటు కావడం జరిగింది. జనతాదళ్ ప్రభుత్వం 1990లో నూతన పారిశ్రామిక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అయితే ఈ తీర్మానములో నియంత్రణలు స్థానంలో ప్రోత్సాహకాలను ప్రవేశపెట్టారు. లైసెన్సు విధానంలో మార్పులు తెస్తూ విదేశీ సహాయాన్ని పొందునట్లు చేసారు. 1985 - 90 ముద్రకాలాల సంస్కరణ తొలిదశగా పేర్కొనబడింది. 40 శాతం వరకు ఈక్విటీ మూలధనాన్ని విదేశీ పెట్టుబడులు అనుమతించారు. అయితే ఈ తీర్మానం ఎంతోకాలం కొనసాగలేదు. 1991 జూలై 4న నూతన పారిశ్రామిక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

1991 పారిశ్రామిక తీర్మానంలో నియంత్రణలు తొలగిస్తూ ప్రయివేటు పరిశ్రమల స్థాపనకు అవకాశాలను విస్తృతం చేశారు. 1992లో FERA చట్టాన్ని సడలించారు. MRTP ఆంక్షలను తొలగించింది. తద్వారా ప్రయివేటు సంస్థలపై గల నియంత్రణలు ప్రభుత్వం తొలగించింది.

## 7.8 పరిశ్రమల క్రమబద్ధీకరణ చట్టాలు :

### 7.8.1 1951 పారిశ్రామిక నియంత్రణ మరియు అభివృద్ధి చట్టం :

అవసరమయిన రీతిగా పరిశ్రమలను నియంత్రించుటకు ఆయా సందర్భాలలో భారత పార్లమెంటు పారిశ్రామిక తీర్మానాలను, చట్టాలను తీసుకురావడం పరిపాటి. పారిశ్రామిక నియంత్రణ చట్టాలలో ప్రధానమయింది. 1951 పారిశ్రామిక అభివృద్ధి మరియు నియంత్రణ చట్టం. ఈ చట్టం ద్వారా ప్రభుత్వం ప్రయివేటు పరిశ్రమలను నియంత్రించగలుగుతుంది. పెట్టుబడుల స్థాయిని, ధరల నిర్ణయాన్ని, పంపిణీ నియంత్రణలు మొదలయినవి ఈ చట్టంలో ప్రధాన అంశాలయినప్పటికీ లైసెన్సు మంజూరు ముఖ్యమయినది. ఈ చట్టంలో మొదటి షెడ్యూలులో తెలిపిన అన్ని తయారీ వస్తువులకు ఈ చట్టం వర్తిస్తుంది. ఈ షెడ్యూలులో తెలిపిన పరిశ్రమలను "షెడ్యూలు పరిశ్రమ"లుగా పేర్కొన్నారు. వీటిలో 42 పరిశ్రమలను మొదట్లో ప్రస్తావించగా 1956 పారిశ్రామిక తీర్మానం అనంతరం 28 పరిశ్రమలను అదనంగా చేర్చారు. ఈ చట్టం ప్రకారం మొదటి షెడ్యూలుకు సంబంధించిన పరిశ్రమలు స్థాపించదలచిన, ఉన్నటువంటి సంస్థను విస్తరించాలన్నా లేదా సంస్థ సామర్థ్యాన్ని పెంచాలన్నా ముందుగా ప్రభుత్వ అనుమతి పొందవలసి ఉంటుంది. లిఖిత పూర్వక లైసెన్సు (అనుమతి) అనుమతి పొందాలి. పరిశ్రమల స్థల నిర్ణయం, వస్తు తయారీ చేయు రకం, పరిశ్రమల పూర్తిస్థాయి సామర్థ్య వినియోగం పరిశ్రమలకు సంబంధించిన అంశాలు మొదలయినవి కూడా ఈ చట్టం పరిధిలోకి వస్తాయి. అంతే కాకుండా పరిశ్రమ లైసెన్సు మంజూరు చేయుట ద్వారా సంస్థల కాలపరిమితిని కూడా ఈ చట్టం ప్రస్తావించింది. నిర్ణయించిన 15 ఇంజనీరింగ్ పరిశ్రమలను కొన్ని నియమాలకు లోబడి ప్రతి సంవత్సరము 5 నుండి 25 శాతం వరకు లైసెన్సు అనుమతినిస్తుంది. చట్టం పరిధిలోబడి పనిచేసిన కొన్ని పరిశ్రమలకు నిబంధలనలకు లోబడి పనిచేసిన సంస్థలకు కొన్ని వసతులను ప్రభుత్వం కల్పిస్తుంది. చిన్న పరిశ్రమలు మరియు వాటి అనుబంధ పరిశ్రమలు అనగా అరవై లక్షల నుండి 75 లక్షలు (ప్రస్తుతం ఈ విలువ రూ. తత 1 కోటి) విలువగల పెట్టుబడిస్థాయిగల నిబంధనలకు లోబడిన పరిశ్రమలకు అనుమతి (లైసెన్సు) నుండి మినహాయింపు నిచ్చారు. చిన్నతరహా మరియు అనుబంధ పరిశ్రమలు మినహా భూమి, భవనాలు, ప్లాంటు మరియు యంత్ర సామాగ్రి ఏర్పాటుతో క్రొత్త సంస్థను, క్రొత్త ఉత్పత్తులను 75 కోట్లు మించి చేసినట్లయితే లైసెన్సు విషయంలో కఠిన చర్యలు తీసుకొనబడతాయి.

- పరిశ్రమ క్రమబద్దీకరణ / నియంత్రణ మరియు అభివృద్ధి చట్టం 1951 ముఖ్యంగా పరిశ్రమల లైసెన్సు విధానాన్ని వివరిస్తుంది. అయితే నూతన సంస్కరణల వల్ల పరిశ్రమల లైసెన్సు విధానం పూర్తిగా రద్దు చేసారని చెప్పవచ్చును.

### 7.8.2 అత్యవసర వస్తువుల చట్టం - 1955 :

1955 సంవత్సరములో అత్యవసర వస్తు చట్టాన్ని మన పార్లమెంటు ప్రవేశపెట్టింది. ఈ చట్టం ప్రకారం వస్తువుల ధరలను క్రమబద్ధీకరిస్తుంది. అంతేకాక మౌళిక పరిశ్రమలయిన ఇనుము మరియు ఉక్కు, బొగ్గు, ఎరువులు, కాటన్ టెక్స్, టైల్స్ మొదలయిన వస్తు సప్లయిని ప్రభుత్వం ఈ చట్టం ద్వారా నియంత్రించగలుగుతుంది. ముఖ్యంగా అత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా నియంత్రించుట ఈ చట్టం ముఖ్య ఉద్దేశ్యం. ఈ వస్తువులను ఉత్పత్తి చేయు సంస్థలను ఎక్కువధర నిర్ణయించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

### 7.8.3 1956 కంపెనీల చట్టం :

1956 సంవత్సరంలో కంపెనీ చట్టాన్ని రూపొందించారు. ఈ చట్టాన్ని అనుసరించి దేశంలో గల కార్పోరేటు సంస్థలను, ప్రభుత్వం నియంత్రించబడుతుంది. ద్రవ్యపరమయిన మరియు నిర్వహణ యాజమాన్య అధికారం, పరిశ్రమల వృద్ధి మొదలయిన అంశాలు ఈ చట్టపరిధిలోకి వస్తాయి. కాలంతోపాటు సంస్థలుగా పేర్కొనబడుతున్న ప్రయివేటు సంస్థలు ఈ చట్టం పరిధిలోకి వస్తాయి.

### 7.8.4 ఏకస్వామ్యాలు మరియు వాణిజ్య పద్ధతుల నియంత్రణ చట్టం - 1969 :

భారతీయ కంపెనీల చట్టాన్ని 1956లో తయారుచేసిన తరువాత మరలా 1969లో ఏకస్వామ్య పారిశ్రామిక ధోరణులకు సంబంధించిన విషయాలను నిరోధించుటకు ఏకస్వామ్యాలు మరియు వాణిజ్య పద్ధతుల నియంత్రణ చట్టాన్ని 1969లో తయారుచేసారు (Monoplies and Restrictive Trade Practices Act - 1969). ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యం - ప్రయివేటు కార్పోరేటు పారిశ్రామిక సంస్థలను కొందరి చేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా నిరోధించడం మరియు కొన్ని ప్రాంతాలకే పరిమితం కావడాన్ని నిరోధిస్తూ వినియోగదారులకు రక్షణ కల్పించడం జరుగుతుంది. ఏకస్వామ్య ధోరణులను అరికట్టుటకు నివారణా చర్యలు ప్రభుత్వం ఈ చట్టం ద్వారా తీసుకుంటుంది. ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ఏకస్వామ్య ధోరణులను, వాణిజ్య పద్ధతులను పరిశీలించి అవసరమయిన నివారణోపాయాలు ఈ చట్టం ద్వారా ప్రవేశపెట్టారు. ఉత్పత్తి, వాణిజ్య కార్యకలాపాల్లో కొన్ని సంస్థలే ఆధిపత్యాన్ని వహిస్తూ, పోటీ లేకుండా చేసి ఉత్పత్తి, ధరలను పూర్తిగా తమ ఆధీనంలో ఉంచుకోవడాన్ని ఈ చట్టం నిరోధిస్తుంది.

MRTP చట్టం ప్రకారం 20కోట్ల ఆస్తులు గల పరిశ్రమలు తప్పనిసరిగా MRTP కమీషనరీ ఆఫీసు నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. అయితే ఈ మొత్తాన్ని 100 కోట్లు రూపాయలు పెంచుతూ 1985లో నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం ద్వారా 100 కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు పెరుగుట వల్ల ఏకస్వామ్య పరిధి కొంతవరకు పెరిగిందని చెప్పవచ్చు. ఈ చట్టం అనుసరించి పబ్లిక్ నుండి ఏదైనా ఫిర్యాదు వచ్చినా, లేదా అవసరమనుకుంటే తనంతట తానుగా MRTP కమీషన్ ఎంక్వైరీ చేయవచ్చు. విషయ పరిశోధనకు ఈ కమీషన్ చాలా అధికారాలు కలిగి ఉంది. అయితే 1991 పారిశ్రామిక తీర్మానంలో ఈ చట్టపరిధి 100 శాతం మార్పులు తెచ్చారు.

### 7.8.5. విదేశీ మారక నియంత్రణ చట్టం - 1973 :

ఈ చట్టం ద్వారా ప్రయివేటు పారిశ్రామిక సంస్థల విస్తరణను నియంత్రించుటకు అవకాశం ఏర్పడింది. వస్తుసేవల ఎగుమతి మరియు ఇతర విధముగా విదేశీమారక ద్రవ్యము ఆర్జించు వ్యక్తులు, సంస్థలు, కంపెనీలు, దాని అధికారిక విదేశీ మారక డీలర్లయిన బ్యాంకులో జమ కట్టునట్లు దానికి బదులు రూపాయి తీసుకోవలసినది, ఈ చట్టం నిర్దేశించుట వల్ల విదేశీ ఆర్జన ప్రయోజనాలు పరిమితం చేయబడుతుంది. ఎగుమతిదారులు రిజర్వు బ్యాంకు నుండి కోడ్ నెంబరును పొంది తమ ప్రక్రియలో పేర్కొనాలి. ఎగుమతులకు రావలసిన విదేశీమారక ద్రవ్యం ఆరు నెలల్లో రానిపక్షంలో RBI అనుమతి తిరిగి పొందాలి. విదేశీ వ్యాపారులకు కమీషన్ వ్యాపార డిస్కౌంటు RBI అనుమతించిన శాతం వరకు ఇవ్వాలి. దీనివల్ల అక్రమ ఆస్తులను నియంత్రించగలుగుతుంది. దేశీయ అవసరాలకు కాకుండా విదేశాల్లో ఉమ్మడి సంస్థలు నెలకొల్పు భారతీయులు వాటి స్థాపనకు, వాటి ఎగుమతి వస్తుచేయుటకు RBI నుండి అనుమతి పొందాలి. దేశీయ సంపద తరలిపోవుటకు ఈ విధానం ద్వారా నియంత్రిస్తుంది. దేశీయ ప్రవాసీలు ఎదుర్కొనుటకు సాంకేతిక సేవలను, మూలధన వస్తువులను విదేశీ ఋణముల ద్వారా దిగుమతి చేసుకోదలచినట్లయితే RBI అనుమతి పొందాలి. అయితే ఇటీవల FERA లో చాలా సడలింపులు చేసారు. ప్రభుత్వ సరళీకృత విధానమునకు అనుగుణముగా విదేశీ వ్యాపారమును ప్రోత్సహించుటకు విదేశీ మారకద్రవ్యము ఆకర్షించుటకు విదేశీ మారకములో చట్టవిరుద్ధ లావాదేవీలను నివారించుటకు, అధికార జాప్యము నివారణకు సడలింపులు చేసారు. దీని స్థానంలో FEMA చట్టాన్ని 1998లో తీసుకువచ్చారు.

### 7.8.6 విదేశీ మారక నిర్వహణ చట్టం - 2000 :

FERA చట్టంలో వెసులుబాటు వల్ల విదేశీ కరెన్సీలో లావాదేవీలు పెరిగిపోయి కరెంటు అకౌంటు లావాదేవీలకు 100 శాతం ద్రవ్యమార్పిడిని అనుసరించడంవల్ల విదేశీ కరెన్సీ మారక నిల్వలపై ప్రతికూల ప్రభావం ఏర్పడింది. అందువల్ల పారిశ్రామిక సంస్థలను ముఖ్యంగా ప్రయివేటు (విదేశీలతో సహా) సంస్థల లావాదేవీలు మేరకు కొరకు నియంత్రణలు తెచ్చారు. మూలధన

అకౌంటు లావాదేవీలపై పరిమితి విధిస్తూ స్థాయిమేరకే అనుమతి నిచ్చారు. అంతకు మించినట్లయితే RBI అనుమతి తీసుకోవాలి. అయితే ఈ చట్టం FERA చట్టం కన్నా కఠినమయినది కాదు. ప్రయివేటు సంస్థలకు అవసరము మేరకు విదేశీ కరెన్సీ మార్పిడి ప్రభుత్వం అనుమతితో నిబంధనలకు లోబడి RBI ద్వారా ఇవ్వడం జరుగుతుంది.

### 7.8.7 పరిశ్రమలను నియంత్రించు ఇతర చట్టాలు :

చార్టర్ అకౌంట్సు చట్టం (1949), వ్యయం మరియు పని (Cost & Work Accounts Act) అకౌంట్స్ చట్టం 1959, కూడా పరిశ్రమల పనితీరును క్రమబద్ధీకరిస్తాయి. పన్నులకు సంబంధించిన చట్టాలు, ఎగుమతి, దిగుమతి క్రమబద్ధీకరణ చట్టాలు పరిశ్రమలకు వర్తిస్తాయి. మూలధన మార్కెటు ద్వారా ద్రవ్యపరమయిన సహాయాన్ని నిర్బంధం చేయటంవల్ల కూడా పరిశ్రమలపై నియంత్రణ సాధ్యమయిన అంశంగా భావిస్తున్నారు.

## 7.9 ఉమ్మడి రంగంలో పరిశ్రమలపై ప్రభుత్వ నియంత్రణ :

ఉమ్మడి పారిశ్రామిక రంగాన్ని భారతప్రభుత్వం 1970 సంవత్సరములో ప్రవేశపెట్టిన పారిశ్రామిక లైసెన్సు విధానంలో అంగీకరించారు. దీనిప్రకారం 4 అంశాలను పేర్కొన్నారు. అవి 1. ప్రయివేటు రంగానికి అవకాశం కల్పించని వాటికొరకు ఈ విధానం ఏర్పాటు చేశారు. 2. ఉమ్మడి రంగాన్ని ఏర్పాటు చేస్తారు. కాని ప్రభుత్వం విధానాలయిన సామాజిక, ఆర్థిక భావనలకు అనుగుణంగా ఈ సంస్థలు పనిచేయాలి. 3. ఉమ్మడి రంగం అనునది నూతనంగా, మాధ్యమిక ఎంటర్ ప్రైజస్ స్థాపించవలసిన అవసరం ఏర్పడితే వీటిని ఉన్నతి సంస్థలు (Promotion) గా పేర్కొనబడతాయి. మరియు ఉపయోగించబడతాయి. 4) ఉమ్మడిరంగంలో స్థాపించే వివిధ సంస్థలకు ప్రభుత్వం గైడింగ్ రూల్సు (Guiding Rules) నిర్వాహణ వంటి విషయాల్లో ప్రభుత్వ ప్రధాన పాత్ర వహిస్తుంది.

ఉమ్మడి రంగంలో గల ప్రాజెక్టులు సంబంధించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్పోరేషన్లు ప్రయివేటు ఎంటర్‌ప్రైజ్‌లో పనిచేస్తు కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తాయి. వీటి నియమనిబంధనలు, గైడ్ లైన్స్ ఇలా ఉన్నాయి.

ఎ) భారీ పారిశ్రామిక వాడలు (Big industrial houses) లేదా అధిక స్థాయిలో విదేశీ కంపెనీ అయినప్పుడు కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి తీసుకోవాలి.

బి) ఒకవేళ విదేశీ కంపెనీల భాగస్వామ్యమయితే క్రింది విధంగా వాటా కలిగి ఉండాలి.

- 25 శాతం ఈక్విటి రాష్ట్రప్రభుత్వం లేదా రాష్ట్ర కార్పోరేషన్,
- 20 శాతం ఈక్విటి భారతీయ ఎంటర్‌ప్రైజస్‌కు,
- 20 శాతం విదేశీ పెట్టుబడిదారునికి
- 35 శాతం పబ్లిక్ పెట్టుబడులకు ఈక్విటి ఉండాలి.

సి) విదేశీ భాగస్వామ్య సంస్థ కాని పక్షంలో ఈక్విటి ఇలా ఉండాలి.

- 26 శాతం యాజమాన్య ఈక్విటి రాష్ట్ర ప్రభుత్వానికి లేదా పారిశ్రామిక అభివృద్ధి కార్పోరేషన్‌కు,
- 25 శాతం ప్రయివేటు ఎంటర్‌ప్రైజస్‌కు,
- 49 శాతం ఈక్విటీని పబ్లిక్ మరియు విత్త సంస్థలకు కేటాయించాలి.

డి) ఒక్క భాగస్వామ్యం 25 శాతం మించి మూలం ధనాన్ని కేంద్ర ప్రభుత్వంనుండి ముందస్తు అనుమతి లేకుండా అనుమతించబడదు.

మన దేశంలో ఉమ్మడి రంగం అనునది ప్రాథమిక దశలో ఉందని చెప్పవచ్చు . సరైన రక్షణ కల్పించినట్లయితే మరింతగా అభివృద్ధి చెందగలవు.

## 7.10 ప్రయివేటు పరిశ్రమలు - స్వయం నియంత్రణ :

మిశ్రమ ఆర్థిక విధానం కావడం వల్ల మరియు విశాలమయిన దేశం, వివిధ ఆశయాలు, భారీ ఆర్థిక మరియు పారిశ్రామిక వ్యవస్థ కావడంవల్ల ప్రభుత్వమే అన్ని విధాల నియంత్రణలు కొనసాగించడం కష్టం. అందువల్ల ప్రయివేటు సంస్థలు తనంతట తానుగా నైతిక విలువలు దృష్టిలో ఉంచుకొని కొన్ని స్వయం నియంత్రణలు విధించుకుంటున్నాయి. తక్కువ నాణ్యతతో గరిష్టలాభాలు ధ్యేయంగల ఈ సంస్థలు ఇలా నియంత్రణలు విధించుకోవడం నమ్మదగిన విషయం కానప్పటికీ పూర్తిగా వాస్తవం కాదు. ఎందుకంటె అన్ని విషయాల్లోనూ ప్రభుత్వం కల్పించుకోవడానికి అవకాశముండదు. ఉదాహరణకు మెడికల్ వ్యవస్థను పరిశీలించినట్లయితే, మోతాదు, మందు తయారీలో వివిధ మిశ్రమాల కలయిక మొ॥వి. ప్రభుత్వం అన్ని వేళలా నియంత్రించలేదు. అందువల్ల ఆయా సంస్థలే సామాజిక శ్రేయస్సు దృష్ట్యా స్వయం నియంత్రణలు ఏర్పరచుకోవాలి. దీనిలో భాగంగా ప్రజల అభిష్టాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశ్రమలు మనుగడ, పరిమాణం, నాణ్యత విషయాల్లో శ్రద్ధ వహిస్తాయి. వ్యాపార సంస్థలు అసోసియేషన్‌గా ఏర్పడి నియంత్రించుకుంటాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన సంస్థలపై చర్యలు తీసుకుంటాయి. ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఇండియన్ మెడికల్ అసోషియేషన్ మొ॥వి ప్రయివేటు సంస్థల క్రమశిక్షణకై చర్యలు కొనసాగిస్తున్నాయి. వస్తునాణ్యత, ధరలు, సరైన వేతనాలు ఇవ్వడం వంటి అంశాల్లో ఈ అసోషియేషన్లు పనిచేస్తూ క్రమశిక్షణను, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా నియంత్రణలు నిబంధనల మేరకు చేస్తాయి. 1994-95 సంవత్సరములో ఉమ్మడిరంగంలో సుమారుగా 31,916 కోట్ల రూపాయలు ఉత్పాదక మూలధనాల్ని 127 వేలమందికి ఉద్యోగవకాశాలు కల్పించింది. ఈ మొత్తంలో ప్రభుత్వ పరంగా ఉమ్మడిరంగంలో 23,691 కోట్ల రూపాయలు మూలధనం కలిగి ఉండగా ప్రయివేటు ఉమ్మడి రంగంలో 8,225 కోట్ల రూపాయలు, అదే సంవత్సరంలో పబ్లిక్ సెక్టరులో రూ. 1,42,174 కోట్లు, ప్రయివేటు సెక్టారులో రూ. 1,90,850 కోట్లు ఉత్పాదక మూలధనాన్ని కలిగి ఉన్నాయి. ఉద్యోగ కల్పన విషయంలో పబ్లిక్ రంగంలో 2,204 వేలు (సుమారుగా 24.2 శాతం), ప్రయివేటు రంగంలో 6,471 వేలు (71 శాతం) ఉద్యోగవకాశాలు కలిగి ఉన్నారు. తర్వాత కాలంలో వీటిలో మార్పులు సంభవించాయి. ఉమ్మడిరంగంలో నియంత్రణలు కొనసాగడంవల్ల మార్పులు అనివార్యమయినాయి. అయినప్పటికీ ఉమ్మడిరంగంలో ప్రయివేటు రంగమే ప్రభుత్వరంగ సంస్థలుకన్నా అభివృద్ధి చెందాయి.

## 7.11 ముగింపు :

ఈ విధంగా పరిశ్రమలపై నియంత్రణ చేయుటకు ప్రభుత్వానికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను అనేక అధికారాలున్నాయి. పైన తెలిపిన అంశాలు పరిశ్రమల నియంత్రణకు సంబంధించిన కొన్ని అంశాలు మాత్రమే ఏ పరిస్థితుల్లోనయినా సామాజిక శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ప్రయివేటు పరిశ్రమలను నియంత్రించు అవకాశం ఉంది. ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ప్రయివేటు పరిశ్రమలను నియంత్రించుటయేకాక కొనుగోలుదారునిగా కొన్ని వస్తువులను కొని ప్రజలకు అందిస్తుంది. అలాగే కొన్ని వస్తువులను ప్రభుత్వమే ఉత్పత్తి చేసి ప్రయివేటు సంస్థలను ప్రవేశించకుండా చేస్తుంది. ప్రయివేటు సంస్థలను నియంత్రించుటకు పార్లమెంటు అనేక శాసనపరమయిన అధికారాలను ప్రభుత్వానికి కల్పించింది. గడచిన 50సం॥ కాలంలో ప్రయివేటు భారీ పరిశ్రమలను చిన్న తరహా పరిశ్రమల రక్షణకై నియంత్రించి వాటిని ప్రోత్సహించడం జరిగింది. అయితే 1991 ప్రవేశపెట్టిన నూతన పారిశ్రామిక తీర్మానం నియంత్రణల రూపురేఖలను మార్చివేసింది. చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహకాలు కల్పించినప్పటికీ ప్రయివేటు రంగాన్ని నియంత్రించుట సుమారుగా లేదని చెప్పవచ్చు. పబ్లిక్ రంగంలో సంస్థలను స్థాపించుట ద్వారా ప్రయివేటు రంగాన్ని నియంత్రించవచ్చునన్న భావాన్ని వదులుకోవలసి వచ్చింది. ఎందుకంటె పబ్లిక్ రంగంలో ప్రభుత్వం తన వాటాలను విక్రయించుట ద్వారా వాటి నియంత్రణ నుండి ప్రభుత్వం తొలగింది. పబ్లిక్‌రంగంలో కొనసాగిన సుమారు 246 సంస్థలో ఇప్పుడు కేవలం 3 సంస్థలు మాత్రమే పూర్తిస్థాయి పబ్లిక్ ఏకస్వామ్య సంస్థగా ఉన్నాయంటె విషయాన్ని అర్థం చేసుకోవచ్చు. అయినప్పటికీ ప్రయివేటు

సంస్థలను నియంత్రించుటకు ప్రభుత్వానికి అధికారం లేదనికాదు. ప్రపంచీకరణ, ఆర్థి సరళీకరణ, దేశ పరిస్థితులు, మొదలైనవన్నీ ప్రయివేటు రంగం బలపడుటకు దోహదం చేస్తున్నాయి. తద్వారా పారిశ్రామిక ఆర్థి చరిత్రను ఆర్థికవ్యవస్థలో ఒక వలయంగా పరిభ్రమింప చేస్తుంది. అనగా పెట్టుబడిదారీ ప్రయివేటు పరిశ్రమలు - సామ్యవాద రాజ్యస్థాపనలో ప్రభుత్వ యాజమాన్యం - ప్రయివేటు పరిశ్రమలు ఇలా ఒక వలయంగా కొనసాగుతుంది. అయితే మన ఆర్థి వ్యవస్థ మిశ్రమ భావాలు కలిగి ఉండటం వల్ల ప్రయివేటు రంగం వల్ల ప్రతికూల ఫలితాలు మనకు కనిపించవు. ఏది ఏమైనప్పటికీ దేశ శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వం ప్రయివేటు పరిశ్రమలను నియంత్రణ చేయు అధికారం కలిగి ఉండుట శ్రేయస్సుకరమని చెప్పవచ్చు.

## 7.12 ముఖ్య పదాలు :

| | | |
|---|---|---|
| మిశ్రమ ఆర్థిక వ్యవస్థ | : | ప్రభుత్వ మరియు ప్రయివేటు రంగాలు కలసి పనిచేయు ఆర్థిక వ్యవస్థ. |
| శ్రమవిభజన | : | ఒకపనిని వివిధ భాగాలుగా విభజించి వేర్వేరు శ్రామికుల చే నైపుణ్యంతో పని చేయించు విధానం. |
| శ్రామిక గమనశీలత | : | ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి, ఒక పని నుండి వేరేరకం పనికి శ్రామికులు గమనశీలత కలిగి ఉండుట. |
| IFCI | : | Industrial Finance Corporation of India. |
| SFC | : | State Finance Corporation |
| ICICI | : | Industrial Credit & Investment Corporation of India. |
| IDBI | : | Industrial Development Bank of India |
| LIC | : | Life Insurance Corporation of India. |
| ఆర్థిక ఏజెంటు | : | ఆర్థిక కార్యకలాపాలు కొనసాగించు కొందరి వ్యక్తులు, సంస్థలు |

## 7.13 స్వయం మదింపు ప్రశ్నలు :

1. ప్రయివేటు రంగంపై ప్రభుత్వ నియంత్రణల ఆవశ్యకతను వివరించండి ?
2. ప్రయివేటు రంగంపై నియంత్రించుటకు ప్రభుత్వానికి గల సాధ్యాసాధ్యాలను వివరించండి ?
3. వివిధ పారిశ్రామిక తీర్మానాలలో ప్రయివేటు పరిశ్రమలపై గల నియంత్రణలు వ్రాయండి ?
4. పరిశ్రమల నియంత్రణకు గల వివిధ చట్టాల గురించి క్లుప్తంగా వ్రాయండి ?
5. ప్రయివేటు రంగాన్ని నియంత్రించు వివిధ పద్ధతులను వివరించండి ?

## 7.14 చదువవలసిన పుస్తకాలు :


| | | |
|---|---|---|
| 1. Barthwal R.R | : | Industrial Economics |
| 2. S. Martin | : | Industrial Economics |
| 3. Govt. of India | : | Guidelines of Industries |
| 4. J.N. Bhagwathe & Padma Desai | : | India, Planing fo Industrialisation. |
| 5. Datt & Sundaram | : | Indian Economy |
| 6. Kumar Sigh | : | Labour Economics |

పాఠం - 8

# పారిశ్రామిక విత్తం

## 8.0 లక్ష్యం :

ఈ పూర్తి పాఠాన్ని చదివిన తరువాత మీరు ఈ క్రింది అంశాలు తెలుసుకోగలరు.

పారిశ్రామిక విత్తం - వివిధ ఆధారాల ద్వారా పారిశ్రామిక విత్తాన్ని సమకూర్చుకోవడం - స్వల్పకాలిక, దీర్ఘకాలిక విత్త అవసరాలు మరియు వాటి కొరతకు గల కారణాలు చర్చించాము. చివరగా పారిశ్రామిక విత్తం పెంపొందించుటకు తీసుకోవలసిన చర్యలను విపులీకరించడం జరిగింది.

## విషయక్రమం :


8.1 ఉపోద్ఘాతము

8.2 పారిశ్రామిక విత్తం రకాలు

8.2.1 దీర్ఘకాలిక విత్తం

8.2.2 స్వల్పకాలిక విత్తం

8.3 పారిశ్రామిక విత్తం - వివిధ ఆధారాలు

8.3.1 వాటాలు

8.3.2 డిబెంచర్లు (ఋణపత్రాలు)

8.3.3 పబ్లిక్ డిపాజిట్లు

8.3.4 లాభాలను తిరిగి పెట్టుబడి పెట్టడం

8.3.5 మేనేజింగ్ ఏజెంట్లు

8.3.6 వాణిజ్య బ్యాంకులు

8.3.7 దేశీయ బ్యాంకర్లు

8.3.8 ప్రత్యేక ఆర్థిక సహాయసంస్థలు

8.3.9 భీమా సంస్థలు

8.3.10 పెట్టుబడి ట్రస్టులు

8.3.11 రిస్క్ మూలధనం మరియు సాంకేతిక కార్పోరేషన్ (1988)

8.3.12 సాంకేతికాభివృద్ధి మరియు సమాచార కంపెనీ

8.3.13 అవస్థాపనా లీజింగ్ మరియు విత్తసేవలందించు కంపెనీ

8.3.14 క్రిసిల్

8.3.15 ఎగ్జిమ్ బ్యాంకు

8.3.16 విదేశీ మూలధనం

8.3.17 కొనుగోలుదార్ల నుండి అడ్వాన్సులు

8.4 చిన్న పరిశ్రమలకు విత్త సదుపాయాలు

8.4.1 సాంప్రదాయక విత్తమూలాలు

8.4.2 ఆధునిక విత్తమూలాలు

8.5 పారిశ్రామిక విత్త కొరతకు కారణాలు

8.6 పారిశ్రామిక విత్తంను పెంపొందించుటకు తీసుకోవలసిన చర్యలు

8.7 సారాంశము

8.8 నమూనా ప్రశ్నలు

8.9 చదువదగిన గ్రంథాలు


## 8.1 ఉపోద్ఘాతము :

మానవ దేహానికి, జీవించడానికి రక్తం ఎటువంటిదో పరిశ్రమల మనుగడకు విత్తం అటువంటిది. పరిశ్రమలు వస్తువుల ఉత్పత్తికి సంబంధించిన వివిధ రకాలైన కార్యకలాపాల కోసం కోరే ఆర్థిక సహాయాన్ని పారిశ్రామిక విత్తం అంటారు. పరిశ్రమలు చిన్నవైనా లేదా పెద్దవైనా స్వంత పెట్టుబడులను సమకూర్చుకోలేవు. అంతర్గత నిధులు ఏర్పాటు తగినంతగా చేసుకోలేక బహిర్గత విత్తవనరులపై ఆధారపడతాయి గనుక పరిశ్రమలకు అవసరమయ్యే విత్తాన్ని పారిశ్రామిక విత్తం అంటారు.

## 8.2 పారిశ్రామిక విత్తం - రకాలు :

పరిశ్రమలకు కావలసిన విత్తాన్ని ముఖ్యంగా రెండు రకాలుగా విభజించవచ్చు. 1. దీర్ఘకాలిక విత్తం, 2. స్వల్పకాలిక విత్తం.

### 8.2.1 దీర్ఘకాలిక విత్తం :

పరిశ్రమల స్థాపనకు కావలసిన భూమి కొనడం, పరిశ్రమల కట్టడాల నిర్మాణం,యంత్రాలు కొనడం మొదలగు కార్యకలాపాలను చేపట్టడానికి కావలసిన విత్తంను దీర్ఘకాలిక విత్తం అంటారు. దీర్ఘకాలిక విత్త అవసరాలు పెద్దమొత్తంలో వుంటుంది. అందుచేత దీని కోసం పారిశ్రామిక సంస్థలు దీర్ఘకాలిక ఋణాలను, డిపాజిట్లను పొందవలసి ఉంటుంది.

### 8.2.2 స్వల్పకాలిక విత్తం :

స్వల్పకాలిక విత్త అవసరాలు ఉత్పత్తితో ముడిపడి ఉంటుంది. ముడిపదార్థాలు కొనడం, కార్మికులకు వేతనాల చెల్లింపు మొదలైన వాటికోసం పారిశ్రామిక సంస్థలు స్వల్పకాలిక రుణాల ద్వారా విత్తాన్ని సమకూర్చుకొంటాయి.

పైన చెప్పిన రెండు రకాలే కాకుండా, మధ్యకాలిక విత్త అవసరాలు కొన్ని ఉంటాయి. ఇవి ఒక సంవత్సరం కన్నా ఎక్కువ పది సంవత్సరాల కన్నా తక్కువ కాలవ్యవధి గల అవసరాలు. పరిశ్రమలలో విస్తరణ కార్యక్రమాలు చేపట్టడం, పాత యంత్రాలను మార్చడం, సాంకేతిక విజ్ఞానాభివృద్ధి కనుగుణంగా కొత్త యంత్రపు పరికరాలను ఏర్పాటు చేయడం మొదలైన కార్యకలాపాలకు కావలసిన విత్తాన్ని మధ్యకాలిక విత్తం అనవచ్చు. కొంత పాతబడిన పారిశ్రామిక సంస్థల విషయంలో మధ్యకాలిక అవసరాలు ఎక్కువగా ఉంటాయి. మధ్యకాలిక అవసరాలు తీర్చుకోవడానికి పరిశ్రమలు తమ లాభాలలో కొంతభాగాన్ని వినియోగించుకోవచ్చు.

## 8.3 పారిశ్రామిక విత్తం - వివిధ ఆధారాలు :

పరిశ్రమలకు కావలసిన స్వల్పకాలిక, దీర్ఘకాలిక విత్తం ఈ క్రింద పేర్కొన్న మార్గముల ద్వారా సమకూర్చుకొనును. పారిశ్రామిక విత్తం సేకరించుకోవటానికి సాధారణంగా ప్రజలనుంచి వాటాలు, పబ్లిక్ డిపాజిట్లు, డిబెంచర్ల రూపంలో సేకరించుట జరుగుతుంది.

### 8.3.1 వాటాలు :

పెద్ద పరిశ్రమలు ఆయా మూలధనంలో ఎక్కువ భాగాన్ని వాటాలు మూలంగా సమకూర్చుకుంటాయి. స్థిర మూలధనాన్ని సేకరించుకోవటానికి వాటాలను జారీచేయడం పారిశ్రామిక సంస్థలకు అనుకూలమైన పద్ధతి. ప్రజలందరికీ పరిశ్రమలో పెట్టుబడి పెట్టే అవకాశం కల్పించుట కొరకు పారిశ్రామిక సంస్థలు రూ. 10 మూల్యం గల వాటాలను జారీచేస్తున్నాయి. వాటా మూలధనంలో చాలా భాగం సాధారణ వాటాల ద్వారా వస్తుంది. వ్యక్తులే కాకుండా వ్యాపారసంస్థలు, ఆర్థిక సంస్థలు కూడా వాటాలు కొంటాయి. వాటాదార్లు పారిశ్రామిక సంస్థ లాభనష్టాల్లో భాగస్వాములవుతారు.

రిజర్వుబ్యాంకు అంచనాల ప్రకారం మూలధనంలో సుమారు 28 శాతం వాటాల వలన లభిస్తుంది. నూతన సరళీకృత పారిశ్రామిక విధానంలో పారిశ్రామిక కంపెనీల వాటా మూలధనం జారీచేయుటకు స్వేచ్ఛ నిచ్చారు. కంపెనీల వాటాలకు చందాలిచ్చు ప్రవృత్తి కూడా ప్రజలలో ఇటీవల కాలంలో బాగా పెరుగుతుంది. వాటా మూలధనం పరిశ్రమలకు అంతర్గత విత్త ఆధారం. అందుచేత పరిశ్రమలు విత్త విషయంలో స్వావలంబన సాధించుటకు వాటా మూలధనం పెంచుటకు తగు చర్యలు తీసుకోవాల్సి వుంటుంది.

నేడు పారిశ్రామిక సంస్థలు మూలధనం కోసం వాటాలపై కన్నా ఋణాలపై ఎక్కువగా ఆధారపడుతున్నట్లు కనబడుతున్నది. అందుకు ఈ క్రింది కారణాలు పేర్కొనవచ్చును -

1. వాటాలపై డివిడెండు కంటే ఋణాలపై వడ్డీరేటు తక్కువగా ఉండటం
2. వడ్డీని ఆదాయపు పన్ను చెల్లింపు విషయంలో వ్యయంగా పరిగణించడం
3. పరిశ్రమల నిర్వాహకులు వారి ఆధిపత్యాన్ని నిలుపుకోవడం కోసమని చెప్పవచ్చును.

### 8.3.2 డిబెంచర్లు (ఋణపత్రాలు) :

పారిశ్రామిక సంస్థలలో వాటాదారునిగా చేరినప్పుడు పెట్టుబడిదారుడు నష్టం భరించడానికి కూడా సంసిద్ధులుగా వుండవలసి ఉంటుంది. కాని చాలా మంది పెట్టుబడిదారులు అందుకు ఇష్టపడరు. లాభనష్టాలతో ప్రమేయం లేకుండా వీటా స్థిరమైన ఆదాయం పొందగోరే పెట్టుబడిదారుల కర్యం కోసం డిబెంచర్ల పద్ధతి అమలులోకి వచ్చింది. పారిశ్రామిక సంస్థలు డిబెంచర్లు అమ్మడం ద్వారా మూలధనాన్ని సమకూర్చుకుంటాయి. వీటిని కొన్న వారికి నిర్ణీతమైన రేటు ప్రకారం వడ్డీ లభిస్తుంది. పరిశ్రమల మూలధనంలో డిబెంచర్ల వాటా 13 శాతం మాత్రమేనని ఒక అంచనా. దీనినిబట్టి ఎక్కువ ఆదరణ పొందలేదని గ్రహించవలె. ఇందుకుగల కారణాలు :

1. డిబెంచర్లు కొనే అలవాటు ప్రజలలో లేకపోవడం
2. డిబెంచర్ల కనీసపు విలువ ఎక్కువ అందుచేత అవి చిన్న పెట్టుబడిదారుల స్థోమతకు మించినవి కావటం.
3. డిబెంచర్ల కన్నా ప్రభుత్వ సెక్యూరిటీలు కొనుటకు ప్రజలు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు.
4. డిబెంచర్లు ఎక్కువ జారీచేసిన సంస్థలకు బ్యాంకులు ఋణాలు ఇవ్వడానికి వెనుకాడుతున్నాయి.

### 8.3.3. పబ్లిక్ డిపాజిట్లు :

పారిశ్రామిక విత్తం సమకూర్చుకొనేందుకు పారిశ్రామిక సంస్థలు ప్రజల నుంచి డిపాజిట్ల రూపములో నిధులను సమకూర్చుకుంటాయి. వీటి మీద వడ్డీరేటు మార్కెట్ రేటు కన్నా ఒక శాతం ఎకు వగా ఉంటుంది. వస్త్ర, రసాయనాలు, ఇంజనీరింగు పరిశ్రమలలో ఈ విధమైన డిపాజిట్లు కనపడతాయి. మరియు అక్కడ వా టా మూలధనం కన్నా డిపాజిట్లకే ఎక్కువ ప్రాముఖ్యం ఉన్నట్లు గమనించవచ్చు. పారిశ్రామికాభివృద్ధి జరుగుతున్నప్పటికీ పరిశ్రమ లలో పబ్లిక్ డిపాజిట్ల ప్రాధాన్యత అంతగా పెరగలేదు. పారిశ్రామిక సంస్థల వాటా మూలధనంలో ఇవి 4 శాతం మాత్రమే ఉన్నాం వి. దీనికి అనేక కారణాలు గలవు. అవి-

1. ప్రజలు డిపాజిట్ల పెట్టుబడి కన్నా డిబెంచర్లను కొనుటకు ప్రాధాన్యతనిస్తారు. ఎందుకంటే డిబెంచర్లను స్టాక్ ఎక్స్చేంజ్‌లలో విక్రయించవచ్చు. అవసరమైనప్పుడు వీటి హామీపై రుణాలను తీసుకొనవచ్చును.
2. సామాన్య ప్రజలనుండి లభించే డిపాజిట్ విషయంలో అనిశ్చిత స్థితి ఉంటుంది. డిపాజిట్‌లు తీసుకున్న సంస్థలు ఏ మాత్రం ఒడిదుడుకులకు గురైనా, అవుతాయనుకున్నా ప్రజలు తమ డిపాజిట్లను వెనుకకు తీసుకొనటానికి సంస్థల మీద ఒత్తిడిని కలుగజేస్తారు.
3. డిపాజిట్ పరిమాణం, డిపాజిట్ కాలవ్యవధి, వడ్డీ రేట్లపై కొన్ని ప్రభుత్వ నిబంధనలున్నాయి. పైగా వీటిపై చెల్లించిన వడ్డీలో 85 శాతం మాత్రమే ఆదాయ పన్నులో "వ్యాపార వ్యయం క్రింద" అనుమతిస్తారు.

### 8.3.4 లాభాలను తిరిగి పెట్టుబడి పెట్టటం (Plough back Profits) :

పారిశ్రామిక సంస్థలు ఆర్జించిన లాభాలను పూర్తిగా పంచిపెట్టకుండా అందులో కొంత మొత్తాన్ని పరిశ్రమ విస్తరణకు, ఆధునికీకరణకు తిరిగి ఉపయోగిస్తారు. లాభాలను తిరిగి పెట్టుబడి పెట్టడం అనేక విధాలుగా జరుగుతుంది. పారిశ్రామిక సంస్థలు తమ లాభాలనుండి మూలధన నిల్వలను, సాధారణ నిల్వలు, పునర్నిర్మాణ నిధులను, ప్రత్యేక ప్రయోజనాల కోసంగానీ, సొంత నిధులను పెంచుకోవడం కోసం గాని ఏర్పరచుకొంటాయి. ఈ పద్ధతి ఇప్పుడిప్పుడే మనదేశములో ప్రాధాన్యతను సంతరించుకొంటుంది. ఈ పద్ధతి వలన సంస్థలు సొంత నిధులు పెరుగుతాయి కాబట్టి స్వయంవిత్త సహాయం అనీ, పారిశ్రామిక సంస్థలు రుణాల మీద ఆధారపడక, వాటి ఆర్థిక స్థోమత పెంచుకొనుట వలన విస్తరణ కార్యకలాపాలకు, అనుకోకుండా ఏర్పడే ఇబ్బందులను ఎదుర్కొనటానికి ఇవి ఉపయోగపడతాయి. కావున ఇది అంతర్గత విత్త సహాయానికి తోడ్పడుతుంది. అటువంటి సొంత నిధులు మొత్తం మూలధనంలో పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల విషయంలో 25 శాతం వరకు ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలలో 18 శాతం వరకు ఉంటాయి.

### 8.3.5 మేనేజింగ్ ఏజంట్లు :

పరిశ్రమలకు మూలధనం సమకూర్చడంలో మేనేజింగ్ ఏజెంట్లు ప్రధానపాత్ర వహిస్తుండేవారు. ముఖ్యంగా పరిశ్రమలకు అవసరమయ్యే మూలధనాన్ని సమకూర్చిపెట్టేవారు. మూలధన మార్కెటు తగినంతగా అభివృద్ధి చెందకపోవడంవల్ల వీరికి ప్రాధాన్యత ఏర్పడింది. పారిశ్రామిక వాటాలు కొనడం, ఇతరులచే కొనిపించడం, రుణాలివ్వడం, హామీ (Security) గా ఉండి బ్యాంకులచే ఋణాలను ఇప్పించడం వంటి చర్యల ద్వారా మేనేజింగ్ ఏజంట్లు పరిశ్రమలకు మూలధనం సమకూర్చిపెట్టేవారు. పరిశ్రమలకు అన్ని దశలలోను వీరు సహాయపడేవారు. ఈ పద్ధతిలో అనేక లోపాలు తలెత్తడం వలన 1967లో కొన్ని పరిశ్రమలు ఉదా॥ పంచదార, వస్త్ర, జనపనార, సిమెంట్, కాగితం పరిశ్రమలలోను, తరువాత 1970లో పూర్తిగా మేనేజింగ్ ఏజన్సీ పద్ధతిని ప్రభుత్వం రద్దుచేసింది.

### 8.3.6 వాణిజ్య బ్యాంకులు :

వాణిజ్య బ్యాంకులు పరిశ్రమలకు స్వల్పకాలిక ఋణాల నిర్వహణ మూలధనం కొరకు మాత్రమే సమకూరుస్తుండేవి. కాని 5 సం॥ నుండి 7 సం॥ల వరకు కాలవ్యవధి గల 'టర్మ్‌లోన్' లను యంత్రాలనుకొనుగోలు, ఆధునికీకరణ మొదలగు వాటికి ఇస్తున్నాయి. 1987 మార్చి నాటికి వాణిజ్య బ్యాంకుల మొత్తం రుణాలలో 50 శాతం పారిశ్రామిక రుణాలుగా ఉన్నాయి. పారిశ్రామిక సంస్థల వాటాలు, డిబెంచర్లు కొనడం, వాటాలు డిబెంచర్ల హామీపై రుణాలివ్వడం, దీర్ఘకాలిక పరపతిని యిచ్చే ఆర్థిక సహాయసంస్థల వాటాలు, వాటాల జారీకి పూచీ ఇవ్వడం, డిబెంచర్లు కొనడం వంటి చర్యల ద్వారా వాణిజ్య బ్యాంకులు పరోక్షంగా దీర్ఘకాలిక పరపతిని కూడా అందించుచున్నవి.

### 8.3.7 దేశీయ బ్యాంకర్లు :

కొత్త ఆర్థిక సహాయక సంస్థలు వస్తున్నప్పటికీ, దేశీయ బ్యాంకర్లు పరిశ్రమలకు ఋణాలను సమకూరుస్తారు. పరిశ్రమల కష్ట సమయాలలో అనగా స్థిరమూలధనం తక్కువైనప్పుడు, నిర్వహణ, మూలధనం అకస్మాత్తుగా అవసరమైనప్పుడు రుణాలిచ్చి వాటిని ఆదుకుంటూంటారు. అయితే వారు ఇచ్చిన రుణాలపై వడ్డీరేటు చాలా ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఆర్థిక స్థోమత అల్పంగా ఉండే చిన్నతరహా మరియు మధ్యతరహా పరిశ్రమలు వీరిని ఆశ్రయిస్తూ ఉంటాయి. వాణిజ్య బ్యాంకులు, ప్రత్యేక ద్రవ్యసహాయక సంస్థలు పరిశ్రమలకు ఆర్థిక సహాయం చేయడం వలన దేశీయ బ్యాంకర్ల ప్రాముఖ్యత తగ్గింది.

### 8.3.8 ప్రత్యేక ఆర్థిక సహాయసంస్థలు :

స్వాతంత్ర్యానంతరం పరిశ్రమలకు కావలసిన ఆర్థిక అవసరాలు పెరగడం వలన, వాటి ఆర్థిక అవసరాలు సమకూర్చు ఉద్దేశ్యంతో అనేక ప్రత్యేక ఆర్థిక సహాయ సంస్థలను ప్రభుత్వం నెలకొల్పింది. అవి

1. పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ (IFCI) 1948
2. రాష్ట్ర ఆర్థిక సహాయక సంస్థల (SFC) 1951
3. జాతీయ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ (NIDC) 1954
4. పారిశ్రామిక పరపతి పెట్టుబడి సంస్థ (ICICI) 1955
5. పరోక్ష పారిశ్రామిక సహాయ సంస్థ (          ) 1958
6. భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (IDBI) 1964
7. యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (UTI) 1964
8. భారత పారిశ్రామిక పునర్నిర్మాణ బ్యాంకు (IRBI) 1984
9. రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక అభివృద్ధి కార్పోరేషన్ (SIDC) 1960
10. జాతీయ చిన్న పరిశ్రమల కార్పోరేషన్ (NSSIC) 1965
11. భారత చిన్నపరిశ్రమల అభివృద్ధి బ్యాంకు (SIDBI) 1990

ఈ ప్రత్యేక ఆర్థిక సహాయ సంస్థలు మార్చి 1992 - 1993 నాటికి మంజూరుచేసిన మొత్తం ద్రవ్యసహాయం రూ. 1,51,523 కోట్లు.

**8.3.9 భీమా సంస్థలు :**

పరిశ్రమలకు మూలధనాన్ని సమకూర్చుటలో జీవితభీమా సంస్థ గణనీయమైన పాత్ర నిర్వహిస్తున్నది. 1998 మార్చి ఆఖరుకు జీవితభీమా సంస్థ పరిశ్రమలకు అందించిన సహాయం రూ. 12,050 కోట్ల వరకూ ఉంటుంది.

**8.3.10 పెట్టుబడి ట్రస్టులు :**

హిందుస్థాన్ పెట్టుబడి కార్పొరేషన్, న్యూ ఇండియా కార్పొరేషన్, భారత పెట్టుబడి కార్పొరేషన్, మ్యూచువల్ నిధులు మొదలగునవి పరిశ్రమలకు ఆర్థిక సహాయం అందిస్తాయి.

**8.3.11 రిస్క్ మూలధనం మరియు సాంకేతిక కార్పోరేషన్ (1988) :**

నూతన ఉద్యమదారులు, పారిశ్రామిక సంస్థలను నెలకొల్పుటకు వడ్డీ లేకుండా లేదా స్వల్పవడ్డీతో ఋణాలిస్తుంది. అనగా రిస్క్ మూలధనంను ఇస్తుంది. అంతేగాక నూతన సాంకేతిక పరిజ్ఞానం అందజేయుట, పరిశోధన మరియు నవకల్పనలు, జాతీయ అంతర్జాతీయ సలహాదారులను సంప్రదించుటకు తోడ్పడుతుంది.

**8.3.12 సాంకేతికాభివృద్ధి మరియు సమాచార కంపెనీ** (1989 Technology, Development and Industrial Company of India Ltd., (TDICI) :

నూతన సాంకేతిక పద్ధతులతో కూడి సంస్థలను నెలకొల్పుటకు ప్రాజెక్టు ద్రవ్య సహాయం యిస్తుంది. ఉదా ॥ కంప్యూటర్లు, ఎలక్ట్రికల్స్, ఎలక్ట్రానిక్స్, టెలికం, డ్రగ్స్ మొదలగు ప్రాజెక్టులు.

**8.3.13 అవస్థాపన లీజింగ్ మరియు విత్త సేవలందించు కంపెనీ** (Infrastructure Leasing and Financial Services Ltd, 1988) :

శక్తి, రవాణా మొదలగు అవస్థాపనా ప్రాజెక్టుల ద్రవ్యవనరులకు ఈ కంపెనీ తోడ్పడుతుంది. అంతేగాక మర్చెంట్ బాంకింగ్‌లు పనిచేయుట, ప్రభుత్వరంగ సంస్థలు మరియు ప్రైవేటు కార్పోరేటు సంస్థల సెక్యూరిటీలు, డిబెంచర్లు మొదలగు వాటిలో స్టాకు మార్కెట్‌లో వ్యాపారం నిర్వహిస్తుంది.

**8.3.14 క్రెడిట్ రేటింగ్ సమాచార సేవలందించు కంపెనీ** (1988) (The Credit Rating Information Services of India Ltd (CRISIL) :

పారిశ్రామిక కంపెనీల ఆర్థిక పరిస్థితిని మదింపుచేసి సమాచారము అందించుట వాటి పరపతి అవసరములను మదింపుచేయుట మొదలగు కార్యకలాపాల ద్వారా పారిశ్రామిక సంస్థలు పరపతి పొందుటను సులభతరం చేస్తుంది.

**8.3.15 ఎగ్జిమ్ బ్యాంక్** (Exim Bank) :

భారత ఎగుమతి, దిగుమతుల బ్యాంకు. ఎగుమతిదారులకు, ఎగుమతి పరిశ్రమలకు విత్త సహాయాన్ని అందిస్తుంది.

**8.3.16 విదేశీ మూలధనం :**

పారిశ్రామిక సంస్థలకు మరియొక విత్తమార్గమైన విదేశీ మూలధనం దిగువ విధంగా లభిస్తుంది.

1) ప్రపంచ బ్యాంకు లాంటి అంతర్జాతీయ ద్రవ్యసంస్థలు
2) విదేశ ప్రభుత్వాలు
3) విదేశ ప్రైవేటు పెట్టుబడిదారులు

### 8.3.17 కొనుగోలుదారుల నుండి అడ్వాన్సులు :

కొన్ని పరిశ్రమలు తాము ఉత్పత్తి చేసే వస్తువులకు కొనుగోలుదార్ల నుండి కొంత మొత్తాన్ని అడ్వాన్సుగా తీసుకొనుచున్నవి. ఈ మొత్తాలను పెట్టుబడికి ఉపయోగించుచున్నవి.

పైన తెల్పిన విధంగా పారిశ్రామిక సంస్థలు వివిధ మార్గాల ద్వారా తమకు కావలసిన విత్తంను సమకూర్చుకొనుచున్నవి. వీటిని అంతర్గత ఆధారాలు, బహిర్గత ఆధారాలుగా విభజించవచ్చును. వాటా మూలధనం, కంపెనీ తిరిగి పెట్టుబడి పెట్టిన లాభాలు, రిజర్వులు మొదలగునవి అంతర్గత విత్తవనరులు. ఇతర మార్గాల ద్వారా తీసుకున్నవి బహిర్గత వనరులు. రిజర్వుబ్యాంకు అంచనాల ప్రకారం 1997లో అంతర్గత వనరులు మొత్తం వనరులలో 42.60 శాతంకాగా, బహిర్గత వనరులు 57.4 శాతం. కాబట్టి పరిశ్రమలు అంతర్గత వనరులను పెంచుకొనవలసిన అవసరం ఎంతైనా ఉంది.

### 8.4 చిన్న పరిశ్రమలకు విత్త సహాయాలు :

### 8.4.1 సాంప్రదాయక విత్తమూలాలు :

చిన్న పరిశ్రమలకు ముఖ్యమైన సాంప్రదాయక విత్తమూలము వడ్డీ వ్యాపారస్తులు గ్రామాలలో ప్రధాన పాత్ర పోషిస్తారు. అదేవిధంగా దేశీయ బ్యాంకర్లు పట్టణ ప్రాంతాలలో ఉన్న చిన్న పరిశ్రమలకు విత్తం సమకూరుస్తారు. వీరు అధిక వడ్డీలను వసూలు చేయటమే కాకుండా కఠిన తమైన షరతులతో కూడిన ఋణచెల్లింపులు వసూలు చేస్తారు. వారి విత్తంపై ఆధారపడిన పరిశ్రమలు ఆర్థిక ఒడిదుడుకులకు లోనవుతాయి.

### 8.4.2 ఆధునిక విత్తమూలాలు :

ఆధునిక విత్తమూలాలుగా అనేక సంస్థలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైన చిన్నతరహా సంస్థలు రాష్ట్ర విత్త కార్పోరేషన్ 1951లో 18 రాష్ట్రాలలో నెలకొల్పడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో పారిశ్రామికాభివృద్ధి కార్పోరేషన్‌లు రాష్ట్రాలలో గల చిన్న పరిశ్రమలకు విత్త సహాయాన్ని అందిస్తున్నాయి. ఇవియేగాక ఇతర సంస్థలు మరియు స్కీములు జాతీయస్థాయిలో గలవు. ఉదా:- పరపతి గ్యారంటీ స్కీము (1960లో ప్రారంభించబడినది). తదుపరి దీని స్థానే ఏప్రియల్ 1981లో డిపాజిట్ ఇన్సూరెన్స్ మరియు క్రెడిట్ గ్యారంటీ కార్పోరేషన్‌ను ప్రారంభించుట జరిగింది. వెనుకబడిన ప్రాతినిధ్యం వహిస్తున్న వారికి గ్యారంటీగా విత్తాన్ని సమకూర్చడానికి ఈ సంస్థలు పనిచేస్తున్నాయి. వాణిజ్య బ్యాంకులు ఎక్కువగా స్వల్పకాలిక విత్త అవసరాలు తీర్చడానికి ఉపయోగపడుతున్నాయి. గ్రామీణ పరిశ్రమలు మరియు చేతివృత్తులవారికి విత్త సహాయాన్ని గ్రామీణ బ్యాంకుల ద్వారా అందజేయుట జరుగుతుంది.

పారిశ్రామిక విత్తవనరులు గణనీయంగా పెరిగినప్పటికీ ఇంకనూ పారిశ్రామిక విత్తం కొరతగానే ఉంది. పారిశ్రామిక సంస్థలు వాటాలు, డిబెంచర్లు, డిపాజిట్ల మూలంగా తగినంత విత్తవనరులను సమకూర్చుకోలేక పోవుచున్నవి.

### 8.5 పారిశ్రామిక విత్తం కొరతకు ఈ క్రింది కారణాలను పేర్కొనవచ్చు.

1. పొదుపు రేటు తక్కువగా ఉండుట
2. పెట్టుబడి పెట్టే అలవాట్లు తక్కువగా ఉండుట
3. స్టాకు మార్కెట్ అభివృద్ధి చెందకపోవుట
4. వాటా హామీ సంస్థలు, పెట్టుబడి ట్రస్టులు మొదలైనవి అంతగా అభివృద్ధి చెందకపోవుట

5. పరిశ్రమల నిర్వహణలో సమర్థత లోపించుట
6. ప్రభుత్వ చట్టాలు, నిబంధనలు పారిశ్రామిక పెట్టుబడులకు తగినంత ప్రోత్సాహాన్ని ఇవ్వకపోవడం

## 8.6 పారిశ్రామిక విత్తంను పెంపొందించుటకు తీసుకోవలసిన చర్యలు :

1. ప్రజల పొదుపు సమీకరణకు బ్యాంకింగ్ సౌకర్యాలు పెంచుట
2. స్టాక్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌ను అభివృద్ధి పరచాలి. ప్రతి ముఖ్య వాణిజ్య వ్యాపార కేంద్రాలలో స్టాక్ మార్కెట్‌ను నెలకొల్పాలి.
3. పారిశ్రామిక పెట్టుబడులను ప్రోత్సహించేలా చట్టాలను, నిబంధనలను రూపొందించాలి.
4. వాటా హామీ సంస్థలు, పెట్టుబడి ట్రస్టులు మొదలగు వాటిని అభివృద్ధి పరచాలి.
5. ప్రజలకు పారిశ్రామిక పెట్టుబడుల అవకాశాలకు, సంబంధించిన సమాచారమును తెలియజేయాలి.
6. అంతర్గత వనరులను పెంచుకోవాలి
7. పారిశ్రామిక విత్త మూలాలను బహుముఖం చేయాలి. నూతన విత్తసంస్థలు నెలకొల్పుట, ఉన్న సంస్థలను విస్తరించుట మొదలగు చర్యలను తీసుకొనవలెను.

## 8.7 సారాంశము :

పరిశ్రమలకు కావలసిన విత్త అవసరాలు ముఖ్యంగా రెండు విధాలుగా ఉంటాయి. 1) స్వల్పకాలిక అవసరాలు 2) దీర్ఘకాలిక అవసరాలు. దీర్ఘకాలిక విత్తం కోసం పరిశ్రమలు అనేక ఆధారాలపై ఆధారపడి ఉంటాయి. అవి ముఖ్యముగా వాటాలు, డిబెంచర్లు, లాభాలను తిరిగి పెట్టుబడి పెట్టటం, వాణిజ్య బ్యాంకులు, ప్రత్యేక ఆర్థిక సహాయక సంస్థలుగా చెప్పవచ్చు. స్వల్పకాలిక విత్తం కోసం దేశీయ బాంకర్లు, వాణిజ్య బ్యాంకులపై ఆధారపడి ఉంటాయి. అయితే చిన్న పరిశ్రమల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కొన్ని సంస్థలు కృషి చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక కార్పోరేషన్, సహకార సంస్థలు, ప్రైవేటు పరిశ్రమలు అంతగా అభివృద్ధి చెందకపోవుటకు విత్తం ప్రధానపాత్ర పోషిస్తుందనటంలో సందేహం లేదు. పరిశ్రమల స్థాపన పట్టణ ప్రాంతాలపై ఎక్కువ మొగ్గుచూపడం, ఆర్థిక సంస్థలు కూడా ఎక్కువగా పట్టణ ప్రాంతాల వారికే విత్తసహాయం చేయుట వలన పల్లెలు వెనుకబడిపోతున్నాయి. గ్రామీణ పరిశ్రమలకు ప్రత్యేక ప్యాకేజీ పథకాలు, ఆర్థిక సహాయ సంస్థలు గ్రామీణ పరిశ్రమల స్థాపనకు, అభివృద్ధికి విత్తసహాయం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా కలదు. అప్పుడే పారిశ్రామికంగా ఆశించే స్థాయిలో వృద్ధి చెందడానికి అవకాశాలుంటాయి.

## 8.8 నమూనా ప్రశ్నలు :

1. పారిశ్రామిక విత్త అవసరాలను వివరించుము.
2. పారిశ్రామిక విత్తం సమకూర్చుకొను మార్గాలు తెలుపుము.
3. చిన్న పరిశ్రమల పారిశ్రామిక విత్తమార్గాలను వివరించుము.

## 8.9 చదువదగిన గ్రంథాలు :


1. A.N. Agarawal : Indian Economy Problems of Development and Planning (1995), 21st Edition Wiswa P akashan, New Delhi.
2. Ruddar Datt & K.P.M. : Sundharam Indian Economy, 2002) S.Chand &Co.,New Delhi.


డా॥ కె. పరమేశ్వరరావు

పాఠం - 9

# పారిశ్రామిక విత్తం - ప్రభుత్వ పాత్ర

## 9.0 లక్ష్యం

ఈ పాఠ్యభాగము చదివిన తరువాత మీరు ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు

- ★ పారిశ్రామిక విత్తం - ప్రభుత్వ పాత్ర
- ★ భారతదేశంలో పారిశ్రామిక విత్తం ప్రభుత్వ పాత్ర
- ★ దీర్ఘకాలిక ఋణాలిచ్చే ప్రత్యేక ద్రవ్య సహాయక సంస్థల పనితీరును మరియు రాష్ట్ర ద్రవ్య సహాయక వృద్ధి సంస్థల పని తీరును తెల్సుకోవడం, యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా పని తీరును పరిశీలించడం

## విషయసూచిక :


9.1 ఉపోద్ఘాతం
9.2 పారిశ్రామిక విత్తం - ప్రభుత్వ పాత్ర
9.3 భారతదేశంలో పారిశ్రామిక విత్తం - ప్రభుత్వ పాత్ర
9.4 భారత పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ
9.5 భారత పారిశ్రామిక పరపతి మరియు పెట్టుబడుల సంస్థ
9.6 భారత పారిశ్రామిక అభివృద్ధి బాంకు
9.7 పారిశ్రామిక పునర్నిర్మాణ బాంకు / భారత పారిశ్రామిక పెట్టుబడి బాంకు
9.8 రాష్ట్ర ద్రవ్య సహాయక సంస్థలు
9.9 భారత చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి బాంకు
9.10 యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా
9.11 సారాంశము
9.12 ముఖ్యపదాలు
9.13 నమూనా ప్రశ్నలు
9.14 చదువదగిన గ్రంథాలు


## 9.1 ఉపోద్ఘాతము

పరిశ్రమల స్థాపనకు నిర్వహణకు, విస్తరణకు, పునర్నిర్మాణానికి, ఆధునీకరణకు విత్తం ఎంతో అవసరం. చాలినంత విత్తం లేని ఎడల పరిశ్రమలు పటిష్టంగా, సమర్థవంతముగా పనిచేయలేవు. అభివృద్ధి చెందిన దేశాలలో పరిశ్రమలకు ద్రవ్య సహాయం చేయడానికి పారిశ్రామిక బాంకులు నెలకొల్పబడినవి. వాటికి ప్రభుత్వ సహాయం కూడా ఇతోధికముగా లభ్యమగుచున్నది. జర్మనీ, ఫ్రాన్స్ మొదలైన

దేశాలలో పరిశ్రమలకు కావలసిన మూలధనాన్ని వాణిజ్య బాంకులు కూడా అందజేస్తున్నాయి. అయితే స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశంలో పరిశ్రమలకు కావలసిన విత్తం లభించేది కాదు. స్థాపించిన పారిశ్రామిక బాంకులు విజయవంతం కాలేదు. వాణిజ్య బాంకులు పరిశ్రమలకు తగినంత మూలధనాన్ని సమకూర్చే స్థితిలో లేవు, మూలధన మార్కెట్టు అభివృద్ధి చెందలేదు. అందుకే భారతదేశంలో పారిశ్రామికాభివృద్ధి ఆశించినంతగా లేదు. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత వైవిధ్యీకరణ, ఆధునీకరణ, యాంత్రీకరణ, సక్రమ వ్యవస్థీకరణం ఇందుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. విస్తృతమైన పారిశ్రామిక అవస్థాపనా కార్యకలాపాలలో పెరుగుదల తప్పని సరైనది. ఈ పరిస్థితులలో దేశ పారిశ్రామికాభివృద్ధికి, ద్రవ్య సహాయక సంస్థల ఆవశ్యకతలను గుర్తించి, పారిశ్రామిక రుణాలను మంజూరు చేయడానికిగాను వివిధ రకాల ద్రవ్య సహాయక సంస్థలను ప్రభుత్వం స్థాపించడం జరిగింది.

## 9.2 పారిశ్రామిక విత్తం - ప్రభుత్వ పాత్ర

అభివృద్ధి చెందుతున్న దేశాలలో వృద్ధి ప్రేరేపణ శక్తులు బలహీనంగా ఉంటాయి. అలాంటి దేశాలలో అభివృద్ధి ప్రక్రియను త్వరితంగా అభివృద్ధిని సాధించుటకు ప్రభుత్వ ఆర్థిక కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా పాల్గొనవలసిన అవసరముంది. పైగా అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా జరిగేటప్పుడు నిర్దేశించిన లక్ష్యాలు నిర్ణీత కాలంలో సాధించేటట్లు ప్రభుత్వం చూడవలె కాని ప్రైవేటు ఉద్యమదార్లు ఇందుకు సహకరించకపోవచ్చు అటువంటప్పుడు ప్రభుత్వ నియంత్రణ పర్యవేక్షణ లాంటి ప్రభుత్వ జోక్యం అవసరమౌతుంది. అంతేగాక అభివృద్ధి శక్తులను పోషించి, అభివృద్ధి వేగాన్ని పెంచే, కొన్ని కీలక రంగాలు ప్రభుత్వ యాజమాన్యంలో ఉండటం ఎంతైనా అవసరం. ఈ కారణంగా అనేక ఆర్థిక కార్యకలాపాలను ప్రభుత్వమే నిర్వహించడం అనేక దేశాలలో జరుగుతుంది.

### 9.2.1. ప్రభుత్వ ధ్యేయాలు :

1. దేశ పారిశ్రామిక ఆర్థిక ప్రగతికి తోడ్పడటం
2. ఆదాయ, సంపదలను తిరిగి పంపిణీ ప్రోత్సహించడం
3. ఉద్యోగ అవకాశాలను పెంపొందించటం
4. సమతుల్య ప్రాంతీయాభివృద్ధిని ప్రోత్సహించడం
5. నిజమైన ఆర్జనను సంపాదించడటం ద్వారా ఆర్థికాభివృద్ధికి అవసరమైన నిధులను అందించడం

### 9.2.2. సాంఘిక ప్రతిఫలాలు అధికంగా ఉన్న రంగాలు :

కొన్ని మౌళిక ఆర్థిక కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా లభించే లాభాల కన్నా సాంఘిక ప్రతిఫలాలు అధికంగా ఉంటాయి.

ముఖ్యంగా దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో రవాణా, రోడ్లు, విద్యుచ్ఛక్తి, నీటి సరఫరా, బాంకింగ్, ఇన్సూరెన్స్ మొదలైన అవస్థాపనా సౌకర్యాలుండాలి. ఈ సౌకర్యాలను అందజేయుటకు అవసరమైన పెట్టుబడి, సమయం, ప్రతిఫలం దృష్ట్యా ప్రైవేటు వ్యక్తులు రావడం తక్కువగా జరుగుతుంది. కాబట్టి ప్రభుత్వమే వీటిని స్థాపించి నిర్వహించుట జరుగుతుంది. వీటికి విస్తరణ ఫలితాలు, సాంఘిక ప్రతిఫలాలు ఎక్కువగా ఉంటాయి.

**9.2.3. దీర్ఘఫలన కాలము ఉండే పరిశ్రమలు :** దీర్ఘ ఫలనకాలమున్న పరిశ్రమలను ప్రైవేటు ఉద్యమదారులు నెలకొల్పుటకు ముందుకురారు. ప్రైవేటు పెట్టుబడిదారులు తక్షణ లాభాల కోసం చూస్తుంటారు. సాధారణంగా ప్రైవేటు సంస్థలు తమకు త్వరితంగా ఎక్కువ లాభం తెచ్చిపెట్టే వర్తకం, వినియోగ వస్తువుల తయారీ వంటి పరిశ్రమలలో పెట్టుబడి పెడతారు. మూలధన వస్తువుల ఉత్పత్తిపై తగిన శ్రద్ధ వహించారు. ఈ లోపాన్ని అధిగమించడానికి శీఘ్రగతిని పారిశ్రామికీకరణ కోసం, కీలక, మౌళిక పరిశ్రమలను ప్రభుత్వ రంగం నెలకొల్పుతుంది.

**9.2.4. మూలధన కల్పన స్థాయిని పెంచడానికి :** దేశ ఆర్థికాభివృద్ధికి అవసరమయ్యే నిధులను, ప్రభుత్వం సంస్థలను స్థాపించి లాభసాటిగా నడపడం ద్వారా సమకూర్చుకోవచ్చు. సాధారణంగా ప్రభుత్వ సంస్థల లాభాలు తిరిగి ఆర్థికాభివృద్ధికి పెట్టుబడిగా ఉపయోగిస్తారు. ఇది మూలధన కల్పనస్థాయిని పెంచుతుంది.

**9.2.5. సంతులిత ప్రాంతీయాభివృద్ధి :** సాధారణంగా ప్రైవేటు వ్యవస్థాపకులు లాభాన్ని ఆశించి పరిశ్రమలను స్థాపిస్తారు. ఎక్కడైతే ఎక్కువ లాభం వస్తుందని భావిస్తారో ఆ ప్రదేశాలలో తమ సంస్థలను నెలకొల్పుతారు. దీని వలన ప్రాంతీయ అసమానతలు ఏర్పడతాయి. ఈ అసమానతలను రూపు మాపడం కోసం వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి పరచుటకు ప్రభుత్వ రంగం ముందుకు రావలెను.

**9.2.6. ఆర్థిక శక్తి కేంద్రీకరణను అరికట్టడం :** కొద్ది మంది చేతుల్లో సంపద కేంద్రీకృతమవ్వకుండా అరికట్టడం సంక్షేమ ప్రభుత్వాల లక్ష్యం. ప్రభుత్వరంగం విస్తృతంగా సంస్థలను నెలకొల్పడం ద్వారా ప్రైవేటు రంగంలోని గుత్తాధిపత్య ధోరణులను అరికట్టవచ్చు.

**9.2.7. నిరుద్యోగ నిర్మూలన :** నిరుద్యోగ సమస్య అధికంగా గల దేశాలు దానిని తొలగించడానికి ప్రభుత్వ సంస్థల స్థాపన ఒక పరిష్కారమని భావిస్తున్నాయి. ప్రైవేటు సంస్థలతోపాటు ప్రభుత్వ సంస్థల స్థాపన సహజంగానే ఉద్యోగ అవకాశాలు పెంపొందిస్తాయి.

**9.2.8. దేశ రక్షణకు సంబంధించిన పరిశ్రమలు :** ఆయుధ కర్మాగారాలు, విమాన నిర్మాణం, నౌకా నిర్మాణం వంటి దేశ రక్షణకు సంబంధించిన పరిశ్రమలను ప్రభుత్వమే తప్పనిసరిగా నెలకొల్పవలెను. కాబట్టి పారిశ్రామిక విత్తాన్ని ప్రభుత్వ పరిశ్రమల స్థాపనకు వెచ్చించవలె.

**9.2.9. అభిలషణీయమైన విధంగా వనరులు కేటాయించడం :** ప్రైవేటు ఉద్యమదారులు లాభాపేక్షతో వనరులను వృధా చేయవచ్చు. లాభాపేక్షతో వారు ధనికులు కోరే విలాస వస్తువులనే ఉత్పత్తి చేసి, సామాన్య ప్రజలకు అవసరమయ్యే వస్తువుల ఉత్పత్తిని చేపట్టకపోవచ్చు. ఆర్థికాభివృద్ధి వాంఛనీయమైన విధంగా జరిగేటట్లు వనరులు అభిలషణీయమయిన విధంగా ఉపయోగింపబడేటట్లు చేయడానికి ప్రభుత్వ విత్త సహాయం ఎంతైనా అవసరం.

పై కారణాల వలన ప్రభుత్వం పారిశ్రామిక విత్తం యొక్క ఆవశ్యకతను గుర్తించి పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం విత్తం సమకూర్చే విధంగా అనేక సంస్థలను నెలకొల్పింది.

## 9.3 భారతదేశంలో పారిశ్రామిక విత్తం - ప్రభుత్వ పాత్ర :

భారతదేశం స్వాతంత్ర్యం రాక పూర్వం పారిశ్రామిక విధానాన్ని స్వేచ్ఛా వ్యాపారతత్వంతో విడిచిపెట్టుట జరిగింది. పరిశ్రమల స్థాపనలోను, నిర్వహించుటలోను ప్రభుత్వం కొక్కం చేసుకోలేదు. కాని మొదటి యుద్ధం రాగానే పరిశ్రమల యొక్క ఆవశ్యకతను గుర్తెరిగి వాటిని ప్రోత్సహించి నడిపించే బాధ్యత ప్రభుత్వం గుర్తెరిగి దీని కోసం ఇండస్ట్రియల్ కమీషన్ పరిశీలన జరిపి ప్రభుత్వం పరిశ్రమలకు విత్త సహాయం చేయుటలో ఒక విశిష్ట పాత్ర వహించవలెనని సిఫార్సు చేసింది.

1. నేరుగా ఋణాలివ్వడం

2. యంత్రాలు మొదలైన పారిశ్రామిక పరికరాలు కిరాయి - కొనుగోలు పద్ధతిలో సప్లయి చేయడం

3. కొత్త కంపెనీలకు లాభాంశాలకు హామీ పడి వాటాదార్లకు ధైర్యం కల్పించడం

4. పెద్ద సంస్థల వాటాలను, డిబెంచర్లను సెక్యూరిటీలను తీసుకోవడం మొదలైనవన్నీ ప్రభుత్వమే చేయవలెనని ఆ కమీషన్ అభిప్రాయ పడింది. కాని ఈ రిపోర్టుకు ప్రభుత్వం అంతగా ప్రాధాన్యత నివ్వలేదు. కాని పరిశ్రమలకు విచక్షణాత్మక రక్షణను మాత్రం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రము పారిశ్రామికాభివృద్ధికి సహాయం చేయవలసిన ఆవశ్యకతను గ్రహించి కొన్ని శాసనాలు రూపొందించవలసిన

ఆవశ్యకతను గ్రహించి కొన్ని శాసనాలు రూపొందించాయి. అప్పటి రాష్ట్రాలు మద్రాస్, బెంగాల్, బీహారు, ఒరిస్సా, కేంద్ర రాష్ట్రం, పంజాబ్, బొంబాయి, మధ్య రాష్ట్రం, మైసూరు కొన్ని చట్టాలను ప్రవేశపెట్టి, కొంత ఆర్థిక సహాయం చేసినాయి. కాని ఈ సహాయం అంతగా ఉపయోగపడలేదు. ప్రభుత్వ, పారిశ్రామిక శాఖల మధ్య సమన్వయం కుదరక, అనుభవం లేక సమర్థత లోపించి ఈ పద్ధతి నిష్ప్రయోజనకరమైనది.

రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో పారిశ్రామిక సంచలనం చాలా వేగం పుంజుకుంది. ప్రభుత్వం తనకు తోచిన సహాయం చేస్తూ వస్తున్నప్పటికి, సరైన పారిశ్రామిక విధానం స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1948లో రూపొందించి 1956లో సవరించింది. ఈ నూతన విధానంలో ప్రభుత్వమే ఒక పెద్ద పారిశ్రామిక సంస్థగా రూపొందించబడింది. భారీ పరిశ్రమలకు ప్రభుత్వరంగంలోనే నిర్ణయం తీసుకోబడింది. ప్రభుత్వం ప్రత్యక్షంగా పరిశ్రమలను స్థాపించి, నిర్వహించడంతో భారతదేశంలో కొత్త పారిశ్రామిక యుగం ప్రారంభమయింది.

ప్రయివేటు రంగంలో వ్యక్తులు, భాగస్వాములు, కంపెనీలు సహకార సంస్థలు పరిశ్రమలను నడిపించడానికి ప్రభుత్వ సహాయం తప్పనిసరై ఉండేది. ప్రజలలో ధనికులు కొద్ది మంది ఉన్నా పరిశ్రమలను సొంతంగా పెట్టడం తగ్గింది. కంపెనీల ప్రారంభానికి వాటాల రూపాన్న ప్రజా ధనాన్ని సేకరిస్తున్నప్పటికి బ్యాంకులుగాని, ప్రత్యేక సంస్థలు కాని, ప్రభుత్వం కాని సహాయం చేయకుండా నిలబడటం కష్టం. పారిశ్రామిక రంగానికి సహాయం చేయడానికి బాంకులు తగిన విధంగా తయారుకాలేదు. ప్రత్యేక సంస్థలు స్వయంగా ఉత్పన్నం కాగలిగినంత పురోగతి ఈ ఆర్థిక వ్యవస్థ పనిచెయ్యలేదు. కనుక ప్రభుత్వ సహాయం ప్రత్యేక సంస్థల రూపేణ ప్రయివేటు రంగంలో పారిశ్రామికాభివృద్ధికి పాటుపడవలసిన అవసరం ప్రత్యక్షంగా కనబడుతుండేది.

భారతదేశములో ప్రభుత్వ ప్రోత్సాహంతో, రిజర్వు బాంకు సహకారంతో ప్రత్యేక పారిశ్రామిక సంస్థలను స్థాపించడం జరిగింది. వీటిని ప్రత్యేక లక్ష్యాలతో ప్రారంభించారు. ఒక్కొక్క సంస్థ ప్రత్యేక ఆశయాలు, కార్యక్రమ నిర్వహణ, లక్ష్య సాధన మొదలైన వివరాలు విడివిడిగా తెలుసుకోవడం వలన పారిశ్రామిక విత్తం ప్రభుత్వపాత్రను క్షుణ్ణంగా తెలుసుకోగలం.

## 9.4 భారత పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ

స్థాపన : ప్రభుత్వం స్థాపించిన ద్రవ్య సహాయక సంస్థలలో పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ మొట్టమొదటిది. అత్యంత ప్రధానమైనది. భారతదేశానికి స్వాతంత్ర్యము సిద్ధించిన తరువాత పరిశ్రమలకు కావలసిన దీర్ఘకాలిక, మధ్య కాలిక విత్త వనరులను సమకూర్చే నిమిత్తం భారత ప్రభుత్వం పార్లమెంట్‌లో ఒక ప్రత్యేక శాసనం ద్వారా పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థను 1948లో జూలై ఒకటవ తేదీన ప్రారంభించింది.

ఆశయాలు : బ్యాంకింగ్ సంస్థల నుంచి గాని, ప్రజల నుంచి గాని రుణాలను సేకరించలేని పారిశ్రామిక సంస్థలకు దీర్ఘకాలిక, మధ్యకాలిక రుణ సహాయం చేయడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. ఈ సంస్థ సహాయం చేసే పారిశ్రామిక సంస్థలు పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలుగాని, సహకార సంఘాలుకాని కావలెను. ఈ దేశంలోనే రిజిష్టరై ఉండవలె. 1960 నుంచి ప్రభుత్వ రంగంలో ఉన్న పరిశ్రమలు ప్రభుత్వ కంపెనీలు కూడా సహాయాన్ని పొందుతున్నాయి. వస్తువులను తయారు చేయడంలోను, ముడి పదార్థాలను వినియోగించే ప్రక్రియలోను, ఖనిజోత్పాదన, విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడంలోను పాల్గొనే పరిశ్రమలకు ఈ సంస్థ రుణ సహాయం చేస్తుంది. ఇవే గాక నౌకాయానానికి సంబంధించిన పరిశ్రమలు, హోటల్ వ్యాపారానికి సంబంధించిన సంస్థలకు కూడా రుణ సహాయం చేస్తుంది.

విధులు : ఈ సంస్థ విధులను రెండు రకాలుగా విభజించవచ్చు.

1. ద్రవ్య సహాయం చేయడం మరియు
2. వ్యవస్థాపక కార్యకలాపాలు

1. ద్రవ్య సహాయం

ఈ క్రింది విధానాలుగా ద్రవ్య సహాయం చేస్తుంది.

1. 25 సంవత్సరాల కాలపరిమితి మించకుండా పారిశ్రామిక సంస్థలకు రుణాలిస్తుంది.
2. పారిశ్రామిక సంస్థలు తీసుకొనే 25 సంవత్సరాల కాలపరిమితికి మించని ఋణాలకు హామిగా ఉంటుంది.
3. పారిశ్రామిక సంస్థలు జారీ చేసిన వాటాలకు, డిబెంచర్లకు, స్టాకులకు చందా పూచీ ఇవ్వడం
4. చందా పూచీ ఒప్పందం ప్రకారం కొన్ని స్టాకులు, వాటాలు, డిబెంచర్లు మొదలైన పత్రాలను 7 సంవత్సరాల వరకు తన ఆధీనంలో ఉంచుకొనటం.
5. కేంద్ర ప్రభుత్వ అనుమతితో విదేశాల నుండి రుణాలను సేకరించి, పారిశ్రామిక సంస్థలకు రుణాలను మంజూరు చేయడం.
6. ఇతర దేశాల నుండి యంత్రాల దిగుమతి విలంచిత వాయిదా పద్ధతి ప్రకారం జరిగినపుడు ఈ ఏర్పాటుకు హామీ ఇవ్వడం.

**2. వ్యవస్థాపక కార్యకలాపాలు :** ఈ సంస్థ తనకున్న రిజర్వ్ ఫండ్, బెనివెలెంట్ ఫండ్, ప్రభుత్వం కేటాయించిన వ్యత్యాస వడ్డీ ఫండ్ నుంచి ఫైనాన్స్ చేసే వివిధ వ్యవస్థాపన కార్యకలాపాలను చేపట్టింది.

**మూలధన వనరులు :** ఈ సంస్థను రు. 10 కోట్లు అధీకృత మూలధనంతో ప్రారంభించడమైనది. ఇప్పుడు దీనిని రూ. 50 కోట్లకు పెంచారు. మొదట జారీ చేసిన మూలధనంలో రూ. 5 కోట్లు కేంద్ర ప్రభుత్వం, రిజర్వు బాంకు ఒక కోటి వాటాలు తీసుకొని మిగతా మూడు కోట్ల రూపాయలు షెడ్యూలు బాంకులు, సహకార బాంకులు, భీమా సంస్థలు, పెట్టుబడి ట్రస్టులు కొన్నాయి. అవసరాన్ని బట్టి ఈ సంస్థ డిబెంచర్లను అమ్మిగాని, ప్రజలనుంచి డిపాజిట్లను స్వీకరించిగాని, కేంద్ర ప్రభుత్వం, రిజర్వు బాంకుల నుంచి రుణాలు తీసుకొనిగాని తన స్వంత నిధులను పెంపు చేసుకోవచ్చు. 1993 నుంచి ఈ సంస్థ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారింది. అప్పటి నుంచి దీనిని IFCI Limited ఐ.ఎఫ్.సి.ఐ. లిమిటెడ్ అని పిలుస్తారు. ఇప్పుడు విదేశాల నుంచి కూడా రుణాలను సేకరించవచ్చు. ఈ సంస్థ పబ్లిక్, ప్రైవేటు, సహకార జాయింట్ సెక్టారులలో ఉండే పారిశ్రామిక సంస్థలకు ద్రవ్య సహాయం చేస్తుంది.

**నిర్వహణ :** పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థను నిర్వహించడానికి 12 మంది సభ్యులున్న బోర్డు నియమితమైంది. దీనికి ఒక అధ్యక్షుడు, కేంద్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధి బాంకుతో సంప్రదించి బోర్డు డైరెక్టర్లలో 6 గురిని ప్రభుత్వం నియమిస్తుంది. మిగిలిన 6 డైరెక్టర్లను వాటాదారులు ఎన్నుకొంటారు.

పట్టిక - 1,
పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ (IFCI) చేసిన ఆర్థిక సహాయం

(రూ. కోట్లలో)

| కాల పరిమితి | మంజూరు చేసిన మొత్తం | బట్వాడా చేసిన మొత్తం |
|---|---|---|
| 1948-56 | 35.16 | 16.78 |
| 1956-66 | 244.15 | 198.17 |
| 1966-74 | 227.60 | 225.42 |
| 1974-80 | 578.93 | 377.50 |
| 1980-90 | 6886.31 | 4608.24 |
| 1990-2000 | 47083.50 | 33297.80 |

మూలం : IFCI వార్షిక నివేదికలు

పట్టిక - 2

ఐ.ఎఫ్.సి.ఐ. వలన సహాయం పొందిన పరిశ్రమలు

| నెం. | పరిశ్రమ | 1986-87 | % | 1991-92 | % | 1995-96 | % | 1999-2000 | % |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | ఆహార వస్తువులు | 39.77 | 4.96 | 184.1 | 3.92 | 363.9 | 3.53 | 138.2 | 5.80 |
| 2. | టెక్స్‌టైల్ | 69.77 | 8.74 | 406.4 | 16.79 | 734.2 | 4.18 | 451.2 | 19.00 |
| 3. | కాగితం మరియు కాగితపు వస్తువులు | 14.61 | 1.83 | 135.1 | 5.58 | 430.1 | 4.18 | - | - |
| 4. | రబ్బరు, రబ్బరు వస్తువులు | 1.55 | 0.19 | 30.5 | 1.26 | 9.0 | 0.01 | - | - |
| 5. | రసాయనాలు | 93.65 | 11.73 | 421.7 | 17.41 | 2428.0 | 23.57 | 269.6 | 8.8 |
| 6. | రిఫైనరీ మరియు నూనే లభ్యత | - | - | 9.3 | 0.39 | 313.0 | 3.04 | 240.0 | 10.1 |
| 7. | ఎరువులు | 62.36 | 7.81 | 62.6 | 2.59 | 123.2 | 1.20 | - | - |
| 8. | సిమెంటు | 57.77 | 7.23 | 87.0 | 3.60 | 756.3 | 7.34 | 34.7 | 1.5 |
| 9. | (ఎ) ఇనుము - ఉక్కు | 51.74 | 6.48 | 281.2 | 11.61 | 1255.2 | 12.19 | 276.1 | 11.60 |
| | (బి) నాన్-ఫెర్రస్ | 4.79 | 0.60 | 31.4 | 1.30 | 158.5 | 1.54 | 176.8 | 7.40 |
| 10. | | 28.19 | 3.53 | 6.7 | 0.28 | 20.5 | 1.00 | - | - |
| 11. | యంత్రాలు | 19.76 | 2.48 | 50.1 | 2.48 | 460.3 | 4.47 | - | - |
| 12. | విద్యుత్ మరియు ఎలక్ట్రానిక్స్ | 128.4 | 16.09 | 94.8 | 3.92 | 885.5 | 8.63 | - | - |
| 13. | రవాణా | 58.98 | 7.39 | 26.1 | 1.08 | 200.4 | 1.915 | 78.0 | 3.3. |
| 14. | విద్యుత్ ఉత్పత్తి | 37.47 | 4.69 | 264.0 | 10.90 | 688.0 | 6.68 | 57.5 | 2.4 |
| 15. | టెలికమ్యూనికేషన్ | - | - | 65.0 | 0.27 | 259.8 | 2.52 | 53.9 | 2.3 |
| 16. | సేవలు | 17.58 | 2.20 | 156.0 | 4.70 | 619.3 | 5.84 | 63.4 | 2.7 |
| 17. | ఇతర పరిశ్రమలు | 111.89 | 14.02 | 108.7 | 4.49 | 602.1 | 5.85 | 572.8 | 24.1 |
| | | 798.05 | 100.00 | 2421.2 | 100.00 | 10300.3 | 100.00 | 2376.2 | 100.00 |

మూలం : IFCI వార్షిక నివేదికలు

పట్టిక 3

రాష్ట్రాల వారిగా ఐ.ఎఫ్.సి.ఐ మంజూరు చేసిన ఆర్థిక సహాయం(IFCI)

| నెం. | రాష్ట్రం | 1986-87 | | 1991-92 | | 1995-96 | | 1999-2000 |
|---|---|---|---|---|---|---|---|---|
| | | మొత్తం | శాతం | మొత్తం | శాతం | మొత్తం | శాతం | శాతం |
| 1. | ఆంధ్రప్రదేశ్ | 90.33 | 11.32 | 125.6 | 5.19 | 411.7 | 4.29 | 117.80 |
| 2. | అరుణాచల్ ప్రదేశ్ | - | - | - | - | - | - | - |
| 3. | అస్సాం | 5.74 | 0.72 | 18.0 | 0.74 | 116.0 | 1.13 | 0.60 |
| 4. | బీహార్ | 8.51 | 1.07 | 6.4 | 0.26 | 20.8 | 0.20 | 0.41 |
| 5. | గోవా | 4.40 | 0.55 | 16.1 | 0.66 | 63.6 | 0.62 | 0.32 |
| 6. | గుజరాత్ | 113.62 | 14.24 | 315.0 | 13.01 | 2087.4 | 20.27 | 12.32 |
| 7. | హర్యానా | 29.84 | 3.74 | 72.19 | 3.01 | 204.1 | 1.98 | 1.59 |
| 8. | హిమాచల్ ప్రదేశ్ | 6.57 | 0.82 | 89.9 | 3.71 | 33.9 | 0.33 | 3.07 |
| 9. | జమ్మూ & కాశ్మీర్ | 6.51 | 0.82 | 0.2 | 0.01 | - | - | - |
| 10. | కర్ణాటక | 25.39 | 3.18 | 72.4 | 3.00 | 783.6 | 7.61 | 8.42 |
| 11. | కేరళ | 19.04 | 2.39 | 16.8 | 6.94 | 22.4 | 0.22 | 1.84 |
| 12. | మధ్యప్రదేశ్ | 53.73 | 6.73 | 157.7 | 6.51 | 961.9 | 9.34 | 3.06 |
| 13. | మహారాష్ట్ర | 90.55 | 11.35 | 302.9 | 12.51 | 1638.8 | 15.91 | 19.20 |
| 14. | మణిపూర్ | - | - | - | - | - | - | - |
| 15. | మేఘాలయ | 2.51 | 0.31 | 0.1 | - | - | - | - |
| 16. | మిజోరామ్ | - | - | - | - | - | - | - |
| 17. | నాగాలాండ్ | - | - | - | - | - | - | - |
| 18. | ఒరిస్సా | 12.84 | 1.61 | 38.2 | 1.58 | 1176.7 | 1.72 | - |
| 19. | పంజాబ్ | 48.75 | 6.11 | 103.5 | 4.27 | 332.1 | 3.22 | 1.48 |
| 20. | రాజస్థాన్ | 48.08 | 5.40 | 136.7 | 5.65 | 470.1 | 4.56 | 4.50 |
| 21. | సిక్కిమ్ | 0.90 | 0.11 | 0.1 | - | - | - | - |
| 22. | తమిళనాడు | 26.49 | 3.32 | 184.0 | 7.60 | 1031.6 | 10.02 | 15.00 |
| 23. | త్రిపుర | 1.47 | 0.18 | - | - | - | - | - |
| 24. | ఉత్తర ప్రదేశ్ | 178.56 | 22.38 | 217.0 | 8.96 | 967.1 | 9.39 | 4.50 |
| 25. | పశ్చిమ బెంగాల్ | 19.38 | 2.43 | 454.6 | 18.78 | 427.9 | 4.15 | 0.96 |
| 26. | ఢిల్లీ | - | - | 86.6 | 3.58 | 54.5 | 0.53 | 0.87 |
| 27. | కేంద్రపాలిత ప్రాంతాలు | 9.84 | 1.23 | 6.5 | 0.27 | 466.2 | 4.52 | 4.51 |
| | మొత్తం | 798.05 | 100.00 | 2421.2 | 100.00 | 10300.3 | 100.00 | 100.00 |

మూలం : వార్షిక నివేదికలు ఐ.ఎఫ్.సి.ఐ.

పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ ప్రారంభము నుండి ఇప్పటి వరకు మంజూరు చేసిన మొత్తం, బట్వాడా చేసిన మొత్తం పట్టిక 1 ద్వారా విశదమౌతుంది. 1948-2000 వరకు గల కాలపరిమితిలో ఈ సంస్థ చేసిన ఆర్థిక సహాయం పెరుగుతూ వస్తూంది. 1948-56 సంవత్సారాలలో రూ. 35.16 కోట్లు మంజూరుకాగా రూ. 16.78 కోట్లు బట్వాడా చేయుట జరిగింది. అయితే 1990-2000 సంవత్సరాలకు గాను రూ. 47083.50 కోట్లు మంజూరు కాగా బట్వాడా రూ. 33,297.80 కోట్లు చేస్తాయి. అయితే 2000-01 సంవత్సరంలో రూ. 1860 కోట్లు మంజూరు కాగా రూ. 2,120 కోట్లు బట్వాడా చేయడం జరిగింది.

ఈ సంస్థ వలన సహాయం పొందిన పరిశ్రమలను పట్టిక 2 ద్వారా తెలుసుకోగలరు. 1999-2000 సంవత్సరాలకు గాను టెక్స్‌టైల్స్‌కు 19 శాతం కాగా, ఇనుము-ఉక్కుకు 11.6 శాతం, రిఫైనరీలకు 10 శాతం కాగా మిగతావి వివిధ పరిశ్రమలకు ఆర్థికసహాయం ఇవ్వడం జరిగింది.

రాష్ట్రాల వారీగా ఐ.ఎఫ్.సి.ఐ మంజూరు చేసిన సహాయాన్ని పట్టిక 3 ద్వారా చూడవచ్చు. మహారాష్ట్ర, గుజరాత్ మరియు తమిళనాడులలో, అత్యధికంగా సహాయం తీసుకున్న రాష్ట్రం మహారాష్ట్రయే. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, గుజరాత్‌లు 1999-2000 సంవత్సరంలో ఎక్కువ సహాయాన్ని పొందాయి. అయితే ఈ మూడు రాష్ట్రాలు 50 శాతం పైగా ఋణాలు పొందగా మిగిలినది 23 రాష్ట్రాలకు చెందటం గమనార్హం.

ఈ సంస్థ ప్రవేశపెట్టిన నూతన పథకాలు :

1. రిస్క్ మూలధన సహాయపథకమును 1975 లో ప్రారంభించినది. నూతన ఉద్యమదారులకు, సాంకేతిక నిపుణులకు మరియు వృత్తి ప్రావీణ్యులకు పారిశ్రామిక సంస్థలను స్థాపించుటకు వడ్డీ లేకుండా గానీ లేదా నామమాత్రపు వడ్డీకి గాని రుణ సహాయ మందించటం ఈ పథకం ప్రధానోద్దేశం.
2. సరళ ఋణ పథకం క్రింద పంచదార మరియు జనపనార పరిశ్రమల నుండి రుణ పత్రములను పరిశీలించుటకు ఈ సంస్థ లీడ్ సంస్థగా నియమించబడినది.
3. దేశంలో పారిశ్రామిక నిర్వహణ సామర్థ్యమును పెంపొందించుటకు "నిర్వహణ అభివృద్ధి సంస్థ" దానితో ఒక అభివృద్ధి బ్యాంకింగ్ కేంద్రం స్థాపించింది.
4. ఆదర్శ ఉద్యమిత్వమును ప్రోత్సహించుటకు, శిక్షణను ఇచ్చుటకు ఇతర ద్రవ్య సహాయ సంస్థలతో కలసి ఉద్యమిత్వ అభివృద్ధి ఇన్‌స్టిట్యూట్‌ను నెలకొల్పినది. మరియు మర్చెంట్ బాంకింగ్‌ను 1995-96 సంవత్సరం నుండి చేపట్టుట జరిగింది.
5. హోటల్ పరిశ్రమను అభివృద్ధి చేయుట కొరకు హోటల్ అభివృద్ధి నిధిని ఏర్పాటు చేసినది.
6. ఇటీవల కాలంలో ఈ సంస్థ అనేక నూతన కార్యక్రమములను చేపట్టింది. కన్సల్టెన్సీ ఫీ సబ్సిడీ, చిన్న తరహా యూనిట్లకు మార్కెటింగ్ ప్రోత్సాహం కోసం, ఆధునీకరణ, టినీ, చిన్న తరహా మరియు అనుషంగిక యూనిట్లకు ప్రోత్సాహం మరియు చిన్న మరియు మధ్య తరహా యూనిట్లలో కాలుష్య నియంత్రణ చేయుటకు సహాయాన్ని అందిస్తుంది.
7. మర్చంట్ బాంకింగ్ నిర్వహిస్తుంది.
8. స్త్రీలు పరిశ్రమలను స్థాపించుకొనుటకు తక్కువ వడ్డీతో రుణాలిస్తుంది.
9. రిస్క్ మూలధనము మరియు టెక్నాలజీ ఫౌండేషన్‌ను 1998లో ప్రవేశపెట్టి మూడు స్కీములను ప్రారంభించింది. అవి 1. రిస్క్ మూలధనం స్కీము, 2 టెక్నాలజి ప్రమోషన్ స్కీము 3. వెంచర్ మూలధన స్కీము.

## పనితీరుపై విమర్శలు :

భారత పారిశ్రామిక ద్రవ్య సంస్థ పారిశ్రామిక సంస్థలకు శ్లాఘనీయమైన సేవలను, సహాయాన్ని అందజేస్తుంది. నిరుద్యోగ సమస్య తీవ్రతను తగ్గిస్తూ, ప్రాంతీయ ఆర్థిక అసమానతల తొలగింపుకు కొంత వరకు దోహదపడినా ఈ సంస్థపై విమర్శలు లేకపోలేదు.

1. ఈ సంస్థ ఇచ్చిన రుణాలు ఎక్కువ భాగం పెద్ద సంస్థలకే లభించాయి. ఇది ఆర్థిక స్థోమత కేంద్రీకరణకు దోహదం చేస్తుంది.
2. ఈ సంస్థ ఎక్కువగా వినియోగ వస్తు తయారీ పరిశ్రమలకే రుణాలిస్తూ మౌలికమైన భారీ పరిశ్రమలను నిర్లక్ష్యం చేసింది.
3. ఈ సంస్థ ఎక్కువగా అభివృద్ధి చెందిన ప్రాంతాలకు ప్రాధాన్యత నిచ్చి వెనుకబడిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నది.
4. రుణాలను మంజూరు చేయుటలోను, మంజూరు చేసిన రుణాలను చెల్లించుటలో బంధుప్రీతి, పక్షపాతం, అన్యాయం, అక్రమాలు జరుగుతున్నాయి. రుణాలు మంజూరు చేయుటలో ఆలస్యం జరుగుతుంది.
5. పంచవర్ష ప్రణాళికా పరిధిలోలేని పరిశ్రమలకు కూడా ఈ సంస్థ రుణాలను మంజూరు చేస్తుంది.
6. అభివృద్ధి సంస్థగా కాక తనఖా బాంకు లాగ ఈ సంస్థ వ్యవహరించుచున్నది. వాటాలను కొనుటలో, చందా పూచీ విషయంలో ఎక్కువ శ్రద్ధ చూపించుటలేదు.
7. మంజూరు చేసి చెల్లించిన ద్రవ్యాన్ని సంస్థలు సక్రమంగా వినియోగించుచున్నదీ లేనిది ఈ సంస్థ సవ్యంగా పరిశీలించుట లేదు. నియంత్రణ చేయుట లేదు
8. ఈ సంస్థ నిర్వహణ ఖర్చులు అధికం, నిర్వహణ నైపుణ్యంగాను, సమర్థవంతంగాను లేదు.
9. ఈ సంస్థ సమగ్ర పెట్టుబడి విధానాన్ని అవలంబించుట లేదు.

పైన పేర్కొన్న విమర్శలు ఉన్నప్పటి కి, ఈ సంస్థ గణనీయమైన అభివృద్ధిని సాధించి దేశ పారిశ్రామికాభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడుతుందనుటలో సందేహం లేదు.

## 9.5. భారత పారిశ్రామిక పరపతి పెట్టుబడుల సంస్థ (Industrial Credit and Investment Corporation of India) (ICICI) :

స్థాపన : ప్రైవేటు రంగములో పారిశ్రామికాభివృద్ధికి పెట్టుబడులను ప్రోత్సహించి సహాయపడటానికి భారత పారిశ్రామిక పరపతి పెట్టుబడుల సంస్థ 1955 జనవరి 5న స్థాపించబడినది. ఈ సంస్థ భారత ప్రభుత్వం మరియు విదేశీ ప్రైవేటు పెట్టుబడుల సంస్థలచే నడుపబడు ఒక పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ. దీనిని ప్రైవేటు యాజమాన్యంలో, ప్రైవేటు నిర్వహణలో ప్రారంభించడం జరిగింది.

ఆశయాలు :

1. ఈ సంస్థ ప్రైవేటు రంగంలోని సంస్థల స్థాపనకు, విస్తరణకు మరియు ఆధునీకరణకు సహాయం చేయుట
2. విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులను ప్రోత్సహించి పారిశ్రామిక అభివృద్ధి సాధించుట
3. ప్రైవేటు యాజమాన్యంలో పారిశ్రామిక పెట్టుబడులను, విస్తరణ పెట్టుబడి మార్కెట్టులను, స్థాపించి ప్రోత్సహించుట
4. మూలధన మార్కెట్ అభివృద్ధికి దోహదం చేయుట
5. పరిశ్రమలకు అవసరమైన మధ్యకాలిక, దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేయుట
6. పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక సహాయాన్ని అందజేయుట
7. పరిశ్రమలు సేకరించే రుణాలకు హామీ ఇస్తుంది. ఈ సంస్థ ప్రైవేటు రంగంలోని ఏ పరిశ్రమకైననూ ధన సహాయం చేయవచ్చు.

వనరులు : ఈ సంస్థ మొదట రు. 5 కోట్ల వాటాధనంతో ప్రభుత్వమిచ్చిన రు. 7కోట్లతో, ప్రపంచ బ్యాంకు నుంచి తెచ్చిన రూ. 10మి. అప్పుతో ప్రారంభమైనది. ఈ సంస్థ మూలధనాన్ని భారత పెట్టుబడిదారులే కాక, విదేశీ పెట్టుబడిదారులు కూడా సమకూర్చినారు.

ఈ సంస్థ డిబెంచర్లను జారీ చేయవచ్చును. కేంద్ర ప్రభుత్వం నుంచి పారిశ్రామికాభివృద్ధి బాంకు నుంచి, అంతర్జాతీయ ద్రవ్య సంస్థల నుంచి రుణాలు తీసుకొనే హక్కు ఈ సంస్థకు ఉన్నది. ప్రపంచ బాంకు నుంచి, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నుంచి, బ్రిటిష్ ప్రభుత్వం నుంచి ఈ సంస్థ రుణాలను సంపాదించింది.

నిర్వహణ : ఈ సంస్థను నిర్వహించుటకు డైరెక్టర్ల బోర్డు ఉన్నది. ఈ బోర్డులో 9 మంది డైరెక్టర్లు ఉన్నారు. వారిలో విదేశీయులు కూడా ఉన్నారు. వీరు కాకుండా ప్రభుత్వం మరియు డిబెంచరు దారులచే నియమింపబడిన నామినీలు కూడా దీనియందు ఉందురు.

పని చేయు తీరు : ఈ సంస్థ భారతీయ సెక్యూరిటీలను విదేశాల నుంచి సహాయం పొందిన ప్రత్యేక తరహా సంస్థ. ఈ సంస్థ మంజూరు చేసిన మొత్తం, బట్వాడా చేసిన మొత్తం గణనీయంగా పెరుగుతున్నది. ఈ సంస్థ ప్రైవేటు రంగములో పరిశ్రమలను ప్రోత్సహించడానికి గణనీయమైన సేవలు చేస్తుంది. పాత, కొత్త పరిశ్రమలకు ఇతోధికంగా సహాయాన్ని అందజేస్తుంది.

పరిశ్రమల వారీగా చేసిన సహాయాన్ని పొందిన పరిశ్రమలు యంత్రాలు, వస్త్రాలు, రసాయన, సిమ్మెంటు ఎక్కువ భాగం పొందాయి. ప్రాంతాల వారీగా దేశము పడమటి ప్రాంతం, దక్షిణ ప్రాంతాలకు మంజూరు చేసిన, బట్వాడా చేసిన మొత్తాలలో ఎక్కువ భాగం లభించింది.

విలంచిత చెల్లింపులకు హామీ ఇచ్చుటలో ప్రత్యేకమైన శ్రద్ధను ఈ సంస్థ చూపించింది.

చందా పూచీ విషయంలో శ్రద్ధ చూపించి మూలధనం మార్కెట్ అభివృద్ధికి దోహదం చేసింది.

వెనుకబడిన ప్రాంతాలలోని పరిశ్రమలకు ఈ సంస్థ ప్రత్యేకంగా ప్రోత్సాహాన్ని, ధన సహాయాన్ని అందజేసింది.

రసాయనిక పదార్థాలు, ఖనిజ పదార్థాలు పరిశ్రమలకు, సిమ్మెంటు, కార్లు, సైకిల్ పరిశ్రమలకు, కీలక పరిశ్రమలకు ఈ సంస్థ ద్రవ్య సహాయాన్ని అందించినది.

Institute of Financial Management and Research అనే సంస్థను స్థాపించి పరిశ్రమ నిర్వహణలో శిక్షణ యిచ్చుచున్నది.

**పట్టిక 4**

**పారిశ్రామిక పరపతి మరియు పెట్టుబడి సంస్థ (ICICI) 1986-87 నుండి 1999-2000 వరకు చేసిన ఆర్థిక సహాయం**

(రూ. కోట్లు)

| సంవత్సరం | మంజూరు చేసిన మొత్తం | బట్వాడా చేసిన మొత్తం | మంజూరుకు బట్వాడాకు గల శాతం |
|---|---|---|---|
| 1986-87 | 1118.3 | 695.5 | 62.2 |
| 1987-88 | 1231.7 | 771.2 | 62.6 |
| 1988-89 | 1978.1 | 1085.6 | 54.6 |
| 1989-90 | 2850.6 | 1357.1 | 47.6 |
| 1990-91 | 3738.0 | 1967.5 | 52.6 |
| 1991-92 | 4094.9 | 2351.3 | 57.4 |
| 1992-93 | 5771.8 | 3315.2 | 57.4 |
| 1993-94 | 8491.4 | 4413.3 | 51.9 |
| 1994-95 | 14527.9 | 6879.3 | 47.4 |
| 1995-96 | 15214.5 | 7120.4 | 46.8 |
| 1996-97 | 14313.8 | 11180.9 | 78.6 |

| | | | |
|---|---|---|---|
| 1997-98 | 25530.0 | 15810.0 | 64.0 |
| 1998-99 | 34220.0 | 19225.0 | 53.0 |
| 1999-2000 | 43548.0 | 25128.0 | 57.4 |

మూలం : ICICI వార్షిక నివేదికలు

పట్టిక 5

ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంకు వలన సహాయం పొందిన పరిశ్రమలు

(రూ. కోట్లు)

| నెం. | పరిశ్రమ | 1986-87 | | 1991-92 | | 1995-96 | | 1999-2000 | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | మొత్తం | % | మొత్తం | % | మొత్తం | % | మొత్తం | % |
| 1. | ఆహార వస్తువులు | 33.10 | 3.77 | 149.7 | 3.66 | 498.7 | 3.28 | 756.0 | 2.0 |
| 2. | టెక్స్‌టైల్స్ | 80.08 | 9.11 | 524.9 | 12.82 | 1070.8 | 7.04 | 1769.0 | 4.0 |
| 3. | కాగితం మరియు కాగితపు వస్తువులు | 14.77 | 1.68 | 49.9 | 1.22 | 488.7 | 3.21 | 234.0 | 1.0 |
| 4. | రబ్బరు, రబ్బరు వస్తువులు | 19.95 | 2.27 | 85.3 | 2.08 | 85.3 | 0.56 | 240.0 | 1.0 |
| 5. | రసాయనాలు మరియు రసాయన వస్తువులు | 117.52 | 20.08 | 926.5 | 22.63 | 2021.1 | 12.62 | 3522.0 | 8.0 |
| 6. | రిఫైనరీస్ మరియు నూనె లభ్యతే | - | - | - | - | 943.9 | 6.20 | 5108.0 | 12.0 |
| 7. | ఎరువులు | 37.44 | 4.26 | 81.4 | 1.99 | 857.6 | 5.64 | 2711.0 | 6.0 |
| 8. | సిమ్మెంటు | 107.82 | 12.27 | 275.0 | 6.72 | 346.6 | 2.29 | 1030.0 | 2.0 |
| 9. | మూల లోహం | | | | | | | | |
| | ఎ. ఇనుము-ఉక్కు | 71.14 | 8.09 | 289.2 | 7.06 | 398.6 | 2.62 | 1684.0 | 4.0 |
| | బి. నాన్-ఫెర్రస్ | 8.06 | 0.91 | 84.4 | 2.06 | 2.4 | 0.01 | 962.0 | 2.0 |
| 10. | లోహ సంబంధిత వస్తువులు | 6.44 | 0.77 | 62.4 | 1.52 | 1185.9 | 7.79 | 139.0 | - |
| 11. | యంత్రాలు | 37.67 | 4.29 | 302.2 | 7.38 | 602.7 | 3.96 | 832.0 | 2.0 |
| 12. | ఎలక్ట్రిక్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాలు | 90.81 | 10.33 | 373.5 | 9.12 | 1139.7 | 7.49 | 22.27 | 5.0 |
| 13. | రవాణా పరికరాలు | 48.71 | 5.54 | 100.7 | 2.46 | 458.7 | 3.01 | 1654.0 | 4.0 |
| 14. | విద్యుత్ ఉత్పత్తి | 32.44 | 3.69 | 264.7 | 6.47 | 2703.5 | 17.77 | 6965.0 | 15.0 |
| 15. | టెలికమ్యూనికేషన్ | - | - | 14.1 | 0.34 | 355.1 | 2.33 | 2355.0 | 5.0 |
| 16. | సర్వీసెస్ | 23.44 | 2.66 | 98.9 | 2.41 | 297.7 | 10.84 | 9829.0 | 23.0 |
| 17. | ఇతర పరిశ్రమలు | 90.71 | 10.32 | 462.1 | 11.29 | 657.5 | 4.32 | 2031.0 | 4.0 |
| | మొత్తం | 879.71 | 100.00 | 4094.9 | 100.00 | 15214.5 | 100.00 | 43548.0 | 100.00 |

మూలం : ICICI వార్షిక నివేదికలు

పట్టిక 6.

రాష్ట్రాల వారీగా ఐ.సి.ఐ.సి.ఐ మంజూరు చేసిన ఆర్థిక సహాయం

(రూ. కోట్లు)

| రాష్ట్రం | 1986-87 | | 1991-92 | | 1995-96 | | 1999-2000 | |
|---|---|---|---|---|---|---|---|---|
| | మొత్తం | శాతం | మొత్తం | శాతం | మొత్తం | శాతం | మొత్తం | శాతం |
| ఆంధ్రప్రదేశ్ | 61.57 | 7.00 | 176.3 | 4.31 | 1108.2 | 7.28 | 3407.0 | 8.0 |
| అరుణాచల్ ప్రదేశ్ | - | - | - | - | - | - | - | - |
| బీహార్ | 11.95 | 1.27 | 26.5 | 0.65 | 85.5 | 0.56 | 608.0 | 1.0 |
| గుజరాత్ | 140.98 | 16.04 | 595.2 | 14.54 | 2042.5 | 13.42 | 5678.0 | 13.0 |
| హర్యానా | 19.33 | 2.2[illegible] | 73.1 | 1.79 | 256.9 | 1.69 | 960.0 | 2.0 |
| కర్ణాటక | 40.12 | 4.56 | 300.3 | 7.33 | 1760.4 | 11.57 | 2689.0 | 6.0 |
| కేరళ | 7.77 | 0.88 | 41.9 | 1.02 | 191.9 | 1.26 | 162.0 | - |
| మధ్యప్రదేశ్ | 74.86 | 8.51 | 216.3 | 5.28 | 450.4 | 2.96 | 631.0 | 2.0 |
| మహారాష్ట్ర | 153.78 | 17.50 | 1162.8 | 28.40 | 3859.5 | 25.37 | 11755.0 | 27.0 |
| మణిపూర్ | - | - | - | - | - | - | - | - |
| మేఘాలయ | 0.80 | 0.09 | 0.1 | - | - | - | - | - |
| మిజోరామ్ | - | - | - | - | - | - | - | - |
| నాగాలాండ్ | - | - | - | - | - | - | - | - |
| ఒరిస్సా | 16.86 | 1.91 | 49.5 | 1.21 | 87.2 | 0.57 | 2275.0 | 5.0 |
| పంజాబ్ | 46.45 | 5.28 | 27.2 | 0.66 | 73.9 | 0.49 | 436.0 | 1.0 |
| రాజస్థాన్ | 42.78 | 4.87 | 199.7 | 4.88 | 548.3 | 3.60 | 419.0 | 1.0 |
| సిక్కిమ్ | 0.90 | 0.10 | - | - | - | - | - | - |
| తమిళనాడు | 63.77 | 7.25 | 405.4 | 9.90 | 2114.1 | 13.90 | 3802.0 | 9.0 |
| త్రిపుర | 0.46 | 0.05 | - | - | - | - | - | - |
| ఉత్తరప్రదేశ్ | 148.03 | 16.84 | 151.5 | 3.70 | 1054.4 | 6.93 | 2113.0 | 5.0 |
| పశ్చిమబెంగాల్ | 20.40 | 2.32 | 405.1 | 9.90 | 654.3 | 4.30 | 1923.0 | 5.0 |
| ఢిల్లి | - | - | 63.4 | 1.55 | 56.9 | 0.37 | 5739.0 | 13.0 |
| ఇతర రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు | 46.36 | 2.28 | 469.12 | 6.68 | 159.2 | 0.94 | | |
| మొత్తం | 879.00 | 100.00 | 4094.9 | 100.00 | 5214.5 | 100.00 | | |

మూలం : ఐ.సి.ఐ.సి.ఐ. వార్షిక నివేదికలు

పారిశ్రామిక పరపతి మరియు పెట్టుబడి సంస్థ ప్రారంభము నుండి మంజూరు చేసిన మొత్తం, బట్వాడా చేసిన మొత్తము పట్టిక 4 ద్వారా విదితమౌతుంది. 1986-87 సంవత్సరంలో మంజూరు చేసిన మొత్తం రూ. 1118.3 కోట్లు కాగా బట్వాడా చేసిన మొత్తం రూ. 695.5 కోట్లు అయితే ఈ రెండింటి శాతం 62... ఇది 1999-2000 సంవత్సరానికి మంజూరు చేసిన మొత్తం రూ. 43,548 కోట్లు అయితే బట్వాడా చేసిన మొత్తం రూ. 25,128 కోట్లు, మంజూరు బట్వాడాకు గల శాతం 57.4కు తగ్గింది. 2001-02లో మంజూరు చేసిన మొత్తం 36,230 కాగా బట్వాడా చేసింది రుణ 25,330 కోట్లు.

ఈ సంస్థ వలన సహాయం పొందిన పరిశ్రమలు వివిధ రకాలు పట్టిక. 5 తెలియజేస్తుంది. 1999-2000 లో 23 శాతం సర్వీసు రంగానికి, 15 శాతం విద్యుత్ రంగానికి మరియు 12 శాతం రిఫైనరీలకు ఈ సంస్థ సహాయం చేసింది.

ఈ పట్టిక 6 ను బట్టి ఎక్కువ సహాయం బాగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలకే లభించింది. మహారాష్ట్ర 27 శాతం, ఢిల్లీ 13 శాతం, గుజరాత్ 13 శాతం ఆర్థిక సహాయం, 50 శాతం పైగా మంజూరు కాగా మిగతాది 24 రాష్ట్రాలకు చెందటం గమనార్హం.

ICICI లీజింగ్‌ను 1983 నుండి ప్రారంభించింది. దీని ద్వారా కంప్యూటరైజేషన్, ఆధునీకరణ, ఎగుమతుల కొరకు, కాలుష్య నివారణ. లీజింగ్ ద్వారా సహాయం పొందినవి టెక్స్‌టైల్స్, ఇంజనీరింగ్, రసాయనాలు, ఎరువులు, సిమ్మెంటు, పంచదార మొదలైనవి.

ICICI మర్చెంట్ బ్యాంకింగ్ డివిజన్ బాగా పనిచేస్తుంది.

ICICI ఈ క్రింది సంస్థల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసింది. అవి. (1) క్రెడిట్ రేటింగ్ ఇన్ఫర్మేషన్ కంపెనీ లిమిటెడ్ (CRISIL), (2) టెక్నాలజి డెవలప్‌మెంటు కంపెనీ లిమిటెడ్ (TDICI), (3) ప్రోగ్రామ్ ఫర్ ది ఎడ్వాన్స్‌మెంటు ఆఫ్ కమర్షియల్ టెక్నాలజి (PACT) భారతదేశంలోని పారిశ్రామిక సంస్థలు విదేశాల నుంచి మూలధన వస్తువులు తెప్పించుకోడానికి ప్రపంచ బ్యాంకు సహాయంతో ఎంతో కృషి చేస్తుంది.

1977 లో ఈ సంస్థ గృహాల అభివృద్ధి ద్రవ్య సహాయ సంస్థను ప్రోత్సహించింది. మధ్య తరగతి, తక్కువ ఆదాయ వర్గాల వారు, సహకార సంస్థలు తమ సొంత ఇళ్ళు (గృహాలను) నిర్మించుకోడానికి ఈ సంస్థ ఆర్థిక సహాయాన్ని అందజేస్తుంది.

1. ఈ సంస్థ ఎక్కువ రుణాలు మంజూరు చేసి మళ్లీ ఆ మొత్తాలను రద్దు చేసుకున్నాయి.
2. రుణాల కింద స్వదేశీ విత్తం కంటే విదేశీ ద్రవ్యమే ఉంది.
3. ఎక్కువగా అభివృద్ధి చెందిన మహారాష్ట్రకు ఆర్థిక సహాయంలో ఎక్కువ వంతు చేరింది
4. ప్రైవేటు రంగం ఎక్కువ లాభపడింది
5. వెనుకబడిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేశారు.

ఈ సంస్థ సాంకేతిక సహాయ సంస్థను ప్రారంభించింది. 1983 నుంచి లీజింగ్ కార్యకలాపాలను ప్రారంభించింది. మర్చంట్ బ్యాంకింగ్ డివిజన్ విజయవంతంగా ప్రారంభించి పనిచేస్తుంది.

ఈ సంస్థ ప్రైవేటు రంగంలోని సంస్థలకు ప్రశంసనీయమైన సేవలు అందించుచున్నది. మార్చి 2002లో ICICI ని ICICI బ్యాంకుగా ప్రారంభించుట జరిగింది. ICICI ని ఈ బ్యాంకులోకి విలీనం చేయుట జరిగింది. ఇది భారతదేశంలో మొదటి యూనివర్సల్ బ్యాంకు అని చెప్పవచ్చు. ICICI విత్త అభివృద్ధి బ్యాంకు విధులు కనుమరుగయ్యాయి.

## 9.6. భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (Industrial Development Bank of India IDBI) :

భారతదేశములో ఉన్న పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థలన్నింటిని ఒక నిర్దిష్ట లక్ష్యంతో పునర్వ్యవస్థీకరించి, పారిశ్రామికాభివృద్ధిని త్వరితం చేయడం, పటిష్టం చేయడం ఈ సంస్థ ముఖ్యాశయం. దేశంలో మధ్య కాలిక, దీర్ఘ కాలిక రుణాల డిమాండ్‌లకు సప్లయ్‌కి మధ్య ఉన్న అంతరాన్ని దగ్గర పరచడానికి, నిర్దిష్ట వ్యవధిలో ఆర్థిక సహాయాన్ని పరిశ్రమలకు లభింపజేయడానికి, ఈ రంగంలో పని చేస్తున్న వివిధ

సంస్థలకు బాంకులకు మధ్య సామరస్యం, సంవిధానం కలిగే విధంగా ఏర్పాటు చేయడానికి ఒక శిఖర సంస్థ ఆవశ్యకతను దృష్టియందుంచుకొని భారత ప్రభుత్వం 1964 జూలై 1వ తేదీన ఈ బాంకును స్థాపించింది. ఈ బాంకు రిజర్వు బాంకుకు అనుబంధంగా స్థాపించబడింది. దీని మూలధనం అంతటిని రిజర్వు బాంకు సమకూర్చింది. కాని 1975 నుంచి ఈ బాంకు స్వతంత్ర సంస్థ అయింది. ఈ బాంకు మూలధనం అంతయు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంది. 1957లో స్థాపించిన పరోక్ష ధన సహాయక సంస్థ దీనిలో విలీనమైనది.

ఆశయాలు :

1. దీర్ఘకాలిక ఋణాలను మంజూరు చేసే వివిధ ద్రవ్య సహాయక సంస్థల కార్యకలాపాలను సమన్వయం చేయటం
2. ద్రవ్య సహాయక సంస్థలకు దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేసి వాటి ప్రయోజకత్వాన్ని విస్తృతం చేయటం
3. పారిశ్రామిక సంస్థలకు దీర్ఘకాలిక రుణాలు తక్కువ వడ్డీకి ఇవ్వటం
4. కీలక పరిశ్రమల స్థాపనకు, అభివృద్ధికి సహాయపడటం
5. పారిశ్రామిక సంస్థలకు మార్కెటింగ్ విషయాలలోను, సాంకేతిక విషయాలలోను సలహాలు ఇవ్వడం

మూలధన వనరులు : ఈ బ్యాంకు అధీకృత మూలధనం రూ. 400 కోట్లు. ప్రభుత్వం నుండి వడ్డీ లేకుండా 10 కోట్ల రుణాల్ని ఈ బ్యాంకు తీసుకొంది. ప్రభుత్వం నుండి, రిజర్వు బ్యాంకు నుండి, ప్రజల నుండి ఈ బ్యాంకు అప్పు చేయవచ్చు. బాండ్లను, డిబెంచర్లను జారీ చేసి ధనాన్ని సేకరించవచ్చు. విదేశాలలోని సంస్థల నుంచి విదేశీ కరెన్సీ రుణాలు చెయ్యడానికి విదేశాల నుండి గ్రాంట్లూ, రుణాలు సేకరించటానికి ఈ బ్యాంకుకు అధికారం వుంది.

నిర్వహణ : ఈ బాంకు కార్యకలాపాల నిర్వహణ బోర్డు చేతిలో ఉంది. డైరెక్టర్లను కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంకు, ఇతర ద్రవ్య సహాయక సంస్థలు నియమిస్తాయి. ఈ బ్యాంకుకు అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఉంటారు.

దేశంలో ఉన్న ద్రవ్య సహాయక సంస్థలకు, పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు శిఖరం (Apex) వంటిది. ఈ బ్యాంకు ప్రయివేటు రంగంలోను, పబ్లిక్ రంగంలోను వున్న అన్ని తరహా పారిశ్రామిక సంస్థలకు రుణ సహాయం అందించవచ్చు. దీనికి కనిష్ట, గరిష్ట పరిమితులు లేవు. కేంద్ర ప్రభుత్వము అనుమతితో ఎలాంటి వ్యాపారాన్నైనా ఇది చేపట్టవచ్చు. ఈ బాంకు విధులు ముఖ్యముగా రెండు రకాలు.

**1. శీర్ష అభివృద్ధి బ్యాంకు :** అభివృద్ధి సహాయక సంస్థలన్నింటికీ ఇది శీర్ష స్థానంలో ఉండవలెను. నాయకత్వం వహించవలెను. కొన్ని పరిశ్రమలు పెద్ద పెద్ద పరిమాణంలో నెలకొల్పవలెను. వాటికి అత్యధిక పెట్టుబడి కావలెను. అటువంటి పరిశ్రమలకు సహాయం చెయ్యడం ఈ బ్యాంకు విధి. పరిశ్రమలకు ద్రవ్య సహాయం చేసే ఇతర సంస్థలకు పథకాలను పరిశీలించడం, నిధులు సేకరించడంలోనూ ప్రాంతాలను, రిశ్రమలనూ ఎన్నుకోవడంలోనూ మార్గదర్శకంగా ఉండవలె.

**2. సంవిధానం :** వివిధ ఆర్థిక సంస్థల మధ్య సంవిధానం సమకూర్చి అన్నింటి కార్యక్రమాలు ఒకదానితో ఒకటి భేదించకుండా ఏర్పాటు చేసే విధి ఈ బాంకుకు ఉంటుంది. దీని కోసం అన్ని సంస్థలనూ ఒక చోట సమావేశపరచి ఒక విధానాన్ని రూపొందిస్తుంది.

పరోక్ష పారిశ్రామిక సహాయ సంస్థను ఈ బాంకులో విలీనం చెయ్యడం వల్ల ఈ బాంకు కార్యక్రమాలు రెండు విధాలుగా ఉన్నాయి.

1. ప్రత్యక్ష విత్త సహాయం : స్వయంగాగాని, ఇతర సంస్థలతో కలసిగాని, పారిశ్రామిక సంస్థలకు ప్రత్యక్ష సహాయం చెయ్యడం.

2. పరోక్ష విత్త సహాయం : ఆర్థిక సహాయాలు చేసే ఇతర సంస్థలకు, బాంకులకు సహాయం చెయ్యడం

ప్రత్యక్ష విత్త సహాయము : సామాన్యంగా పారిశ్రామిక సంస్థలకు సహాయము క్రింది విధంగా ఉంటాయి.

1. పారిశ్రామిక సంస్థల వాటాలు, స్టాక్స్, బాండ్‌లు, డిబెంచర్‌లు కొనడం
2. అటువంటి వాటికి పూచీలివ్వడం, అందువల్ల ఇతరులు కొనడానికి వీలుగా చెయ్యడం

3. పారిశ్రామిక సంస్థలు ఇతరత్రా తెచ్చుకున్న ఋణాల విషయంలో విలంబిత వాయిదాల చెల్లింపులకు హామీలివ్వడం

4. ఆ సంస్థల ప్రామిసరీనోట్లనూ వాణిజ్య బిల్లులనూ, స్వీకరించడం, డిస్కౌంట్ చెయ్యడం, తిరిగి డిస్కౌంట్ చెయ్యడం

5. దేశ పారిశ్రామికాభివృద్ధి కొరకు మార్కెటింగ్‌లోను, పెట్టుబడిలోను పరిశోధనలు జరపటం, సాంకేతిక ఆర్థిక విషయాలను పరిశీలించి సలహాలు ఇవ్వడం.

ఈ మార్గాలన్నింటిలోనూ అభివృద్ధి బ్యాంకు సహాయాలు చెయ్యవచ్చు.

పట్టిక 7

పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు IDBI చేసిన ఆర్థిక సహాయం

(రూ. కోట్లు)

| కాల పరిమితి | మంజూరు చేసిన మొత్తం | బట్వాడా చేసిన మొత్తం | బట్వాడాకు మంజూరుకుగల శాతం |
|---|---|---|---|
| 1964-70 | 304.8 | 278.8 | 90.3 |
| 1970-75 | 738.6 | 559.5 | 70.1 |
| 1975-80 | 3,364.3 | 2346.2 | 71.2 |
| 1980-85 | 10,251.7 | 7568.5 | 74.2 |
| 1985-90 | 26,555.5 | 19,433.5 | 72.2 |
| 1990-95 | 52,264.1 | 35,772.5 | 68.5 |
| 1995-2000 | 109,230.9 | 69,483.2 | 64.0 |

మూలం : IDBI వార్షిక నివేదికలు

పట్టిక - 8

పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు IDBI వలన సహాయం పొందిన పరిశ్రమలు

| | పరిశ్రమ | 1986-87 | 1991-92 | 1995-96 | 1999-2000 |
|---|---|---|---|---|---|
| | | % | % | % | % |
| 1. | ఆహార వస్తువులు | 4.23 | 4.54 | 2.90 | 3.44 |
| 2. | టెక్స్‌టైల్స్ | 8.12 | 12.41 | 9.15 | 8..30 |
| 3. | కాగితం మరియు కాగితపు వస్తువులు | 1.74 | 4.31 | 5.81 | 1.78 |
| 4. | రబ్బరు, రబ్బరు వస్తువులు | 0.88 | 0.72 | 0.44 | 0.64 |
| 5. | రసాయనాలు | 10.05 | 13.84 | 10.95 | 6.32 |
| 6. | రిఫైనరీస్ మరియు నూనె లభ్యత | - | - | 3.84 | 7.10 |
| 7. | ఎరువులు | 8.91 | 2.96 | 9.97 | 3.80 |
| 8. | సిమ్మెంటు | 3.82 | 3.44 | 6.79 | 3.75 |
| 9 | మూల లోహాలు | | | | |
| | ఎ. ఇనుము - ఉక్కు | 4.03 | 8.97 | 8.41 | 7.50 |
| | బి. నాన్-ఫెర్రస్ | 0.34 | 1.77 | 2.21 | 2.61 |
| 10. | యంత్రాలు | 2.55 | 4.07 | 2.17 | 2.48 |
| 11. | యంత్రాలు | 1.70 | 3.32 | 1.21 | 1.66 |
| 12. | విద్యుత్ పరికరాలు | 6.12 | 6.76 | 8.81 | 3.98 |
| 13. | రవాణా | 3.00 | 3.94 | 2.08 | 4.33 |
| 14. | విద్యుత్ ఉత్పత్తి | 12.68 | 13.36 | 8.51 | 26.30 |
| 15. | సర్వీసెస్ | 18.65 | 8.28 | 8.51 | 5.24 |
| 16. | ఇతర పరిశ్రమలు | 13.17 | 5.32 | 10.59 | 10.76 |
| | | 100.00 | 100.00 | 100.00 | 100.00 |

మూలం : IDBI వార్షిక నివేదికలు

పట్టిక 9

రాష్ట్రాల వారీగా IDBI మంజూరు చేసిన ఆర్థిక సహాయం

| నెం. | రాష్ట్రం | 1986-87 % | 1991-92 % | 1995-96 % | 1999-2000 % |
|---|---|---|---|---|---|
| 1. | ఆంధ్రప్రదేశ్ | 14.5 | 9.06 | 7.59 | 7.21 |
| 2. | అరుణాచల్ ప్రదేశ్ | 0.04 | - | 0.01 | - |
| 3. | అస్సామ్ | 0.93 | 0.50 | 0.36 | 0.18 |
| 4. | బీహార్ | 3.04 | 3.40 | 1.35 | 2.41 |
| 5. | గోవా | 0.86 | 0.94 | 0.45 | 0.65 |
| 6. | గుజరాత్ | 11.06 | 8.92 | 16.08 | 12.02 |
| 7. | హర్యానా | 2.60 | 2.96 | 2.31 | 2.91 |
| 8. | హిమాచల్ ప్రదేశ్ | 1.00 | 1.00 | 2.04 | 0.28 |
| 9. | జమ్మూ & కాశ్మీర్ | 8.30 | 0.08 | 0.13 | - |
| 10. | కర్ణాటక | 5.93 | 6.07 | 8.43 | 10.00 |
| 11. | కేరళ | 2.78 | 2.33 | 0.96 | 1.28 |
| 12. | మధ్య ప్రదేశ్ | 7.02 | 6.85 | 5.92 | 2.84 |
| 13. | మహారాష్ట్ర | 11.89 | 21.78 | 18.36 | 22.58 |
| 14. | మణిపూర్ | 0.16 | - | - | - |
| 15. | మేఘాలయ | 0.29 | 0.09 | - | - |
| 16. | మిజోరామ్ | 0.07 | - | - | - |
| 17. | నాగాలాండ్ | 0.02 | 0.07 | 0.01 | - |
| 18. | ఒరిస్సా | 2.42 | 1.51 | 0.87 | 0.43 |
| 19. | పంజాబ్ | 3.94 | 3.56 | 1.85 | 2.18 |
| 20. | రాజస్థాన్ | 3.86 | 2.38 | 3.37 | 4.03 |
| 21. | సిక్కిమ్ | 0.03 | - | - | - |
| 22. | తమిళనాడు | 7.00 | 11.45 | 8.36 | 11.50 |
| 23. | త్రిపుర | 0.05 | - | - | - |
| 24. | ఉత్తర ప్రదేశ్ | 12.17 | 6.73 | 10.63 | 8.80 |
| 25. | పశ్చిమ బెంగాల్ | 5.32 | 4.77 | 3.65 | 2.48 |
| 26. | ఢిల్లీ | - | 4.75 | 67.35 | 8.07 |
| 27. | కేంద్ర పాలిత ప్రాంతాలు | 2.17 | 0.80 | 0.93 | 0.07 |
| | మొత్తం | 100.00 | 100.00 | 100.00 | 100.00 |

మూలం : IDBI వార్షిక నివేదికలు

పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు చేసిన ఆర్థిక సహాయాన్ని పట్టిక 7 ద్వారా తెలుసుకొందము. ఈ సంస్థ ప్రారంభంలో 1964-70 సంవత్సరాలలో మంజూరు చేసిన మొత్తం రూ. 304.8 కోట్లు కాగా బట్వాడా చేసిన మొత్తము రూ. 278.8 కోట్లు. అయితే మంజూరు చేసిన మొత్తానికి బట్వాడా చేసిన మొత్తం శాతం 90.3 కాగా అది 1995-2000కు 64 శాతంగా తగ్గింది. 1995-2000 సంవత్సరాలకుగాను మంజూరు చేసిన మొత్తం రూ. 109203.9 కోట్లు అయితే బట్వాడా చేసిన మొత్తం రూ. 69,483.2 కోట్లు దీనిని బట్టి మనకు తెలియునదేమనగా మొత్తం పెరుగుతూ వస్తుంది. శాతం మటుకు తగ్గిపోతుంది. దీనికి రెండింటి మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉండుటే కారణం.

పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు వలన ఆర్థిక సహాయం పొందిన పరిశ్రమలను పట్టిక 8 ద్వారా చూడగలం. విద్యుత్ ఉత్పత్తి 1999-2000 గణనీయంగా పెరిగింది. 26.30 శాతం., రాసాయనాలు, ఎరువులు, యంత్రాలు తగ్గుముఖం పట్టాయి.

రాష్ట్రాల వారీగా బ్యాంకు మంజూరు చేసిన ఆర్థిక సహాయం పట్టిక 9 లో చూచినట్లయితే మహారాష్ట్ర, గుజరాత్ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు 50 శాతంపైగా సహాయం పొందాయి మిగతా 50 శాతం 23 రాష్ట్రాలకు పంచవలెను. దీనిని బట్టి మనకు విశదమైనదేమనగా ఈ సంస్థ కొన్ని రాష్ట్రాలకే పరిమితమై ఆర్థిక సహాయము ఇతోదికంగా సహాయము చేస్తుంది.

3. సాంకేతిక, నిర్వహణ విషయాలలో సలహాలనిస్తుంది

4. నూతన పరిశ్రమలను అభివృద్ధి పరచడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతుంది.

కార్యకలాపాలు : పారిశ్రామికాభివృద్ధి బాంకు చాలా సంవత్సరాల నుండి మన దేశ పారిశ్రామికాభివృద్ధికి గణనీయమైన సేవలు చేస్తుంది. ఈ బ్యాంకు కొత్త పరిశ్రమల స్థాపనకు, పాత పరిశ్రమల విస్తరణకు ఆధునీకరణకు ద్రవ్య సహాయం అందచేసింది. తగినంతగా అభివృద్ధి చెందని పరిశ్రమలకు సహాయం చేసే నిమిత్తం ఈ బ్యాంకు "అభివృద్ధి సహాయక నిధిని" స్థాపించింది. చిన్న తరహా పరిశ్రమలకు, దేశ రక్షణకు అవసరమైన కీలకమైన పరిశ్రమలకు ఈ బ్యాంకు ఎక్కువగా సహాయం చేస్తున్నది.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి : వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సర్వేలు జరిపి వివిధ పథకాలు తయారుచేసి వాటి అమలుకు కృషి చేయుచున్నది.

సంతులిత ప్రాంతీయాభివృద్ధికీ పారిశ్రామికాభివృద్ధిని ఇనుమడింపజేయడానికి ఈ సంస్థ కొన్ని ప్రోత్సాహక కార్యకలాపాలను చేపట్టింది.

సరళ ఋణ పథకం : ఈ సంస్థ 1976లో సరళ రుణ (Soft Loan) పథకాన్ని ప్రవేశపెట్టి కొన్ని ఎంపిక చేసిన పరిశ్రమలకు ఉదా : సిమ్మెంటు, వస్త్ర పరిశ్రమ, పంచదార మొదలైన వాటికి కొన్ని రాయితీలతో ఆధునీకరణ కోసం రుణాలిచ్చింది.

పరోక్ష సహాయం : ఈ బ్యాంకు పారిశ్రామిక సంస్థలకు పరోక్షంగా కూడా అంటే ఇతర సంస్థల ద్వారా సహాయపడుతుంది.

1. పారిశ్రామిక ఆర్థిక సంస్థ, రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థలు, ఇతర ఆర్థిక సంస్థలు పరిశ్రమలకిచ్చే 3 నుంచి, 25 సంవత్సరాల కాల వ్యవధి గల రుణాల మీద అభివృద్ధి బ్యాంకు ఆ సంస్థలకు మళ్ళీ రుణాలిస్తుంది.

2. షెడ్యూల్డ్ బ్యాంకులు, రాష్ట్ర సహకార బ్యాంకులు ఇచ్చే 3 నుండి 10 సంవత్సరాల కాల వ్యవధి గల రుణాల మీద, అభివృద్ధి బ్యాంకు ఆ సంస్థలకు మళ్ళీ రుణాలిస్తుంది.

3. షెడ్యూల్డ్ బ్యాంకులు, రాష్ట్ర సహకార బ్యాంకుల ఎగుమతి పరపతి మీద కూడా అభివృద్ధి బ్యాంకు రుణాలు ఇస్తుంది మరియు

4. పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ, రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థలు, ఇతర ఆర్థిక సహాయ సంస్థల వాటాలను, డిబెంచర్లను, బాండ్లను కొని వాటి ఆర్థిక వనరుల అభివృద్ధికి ఈ బ్యాంకు దోహదపడుతుంది. దీని వలన ఆ సంస్థలు పరిశ్రమలకు ఎక్కువగా సహాయం చేసే అవకాశమేర్పడుతుంది.

ప్రత్యేక సహాయం : పరిశ్రమలకు అవసరమైన మూలధనం సాధారణ పద్ధతులలో పొందలేక పోయినప్పుడు వాటికి ఆర్థిక సహాయం అందించే నిమిత్తం 1965లో ఈ బ్యాంకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 26.3 కోట్లు రుణంగా తీసుకొని ఒక అభివృద్ధి సహాయనిధిని ఏర్పాటు చేసి ఋణ సహాయాన్ని ఇస్తుంది.

విదేశీ మారక ద్రవ్య సహాయం : మూలధన వస్తువులు, విదేశీ సాంకేతిక పరిజ్ఞానం దిగుమతులకు విదేశీ కరెన్సీ రుణాలు ఇస్తుంది. విదేశీ మారక ద్రవ్య విలువలలో మార్పులు పరిహారం కోసం విదేశీ మారక ద్రవ్య పరిహార పథకం.

ఇతర సహాయం : ఈ బ్యాంకు ఆర్థిక సహాయాన్నే గాక ఇతర విధములైన సహాయాన్ని కూడా అందిస్తుంది.

1. పెట్టుబడి క్రయ విక్రయ కార్యకలాపాలకు సంబంధించిన పరిశోధనలను చేపడుతుంది.
2. ఆర్థిక, సాంకేతిక పరిశీలనలను నిర్వహించే బాధ్యతను చేపడుతుంది.
3. నూతన పరిశ్రమలను అభివృద్ధి పరచడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతుంది.
4. సాంకేతిక, నిర్వహణ విషయాలలో సలహాలనిస్తుంది.

పారిశ్రామికాభివృద్ధికి ఈ బ్యాంకు గణనీయమైన సహాయం చేస్తుంది.

1. వెనుకబడిన ప్రాంతాలలో ఉన్న చిన్న, మధ్య తరహా సంస్థలకు సరళమైన షరతులపై రుణాలిచ్చే విధానాన్ని రూపొందించింది. ఈ ఋణాలపై వడ్డీ రేట్లు తక్కువ, ఋణాలు తీర్చడానికి గడువు కాలం ఎక్కువ. ఈ విధానాన్ని సవరించి IFCI, ICICI భాగస్వామ్యంలో సరళ ఋణాన్ని రూ. కోట్ల రూపాయల వరకు ఇవ్వనారంభించింది. ఈ సవరించిన విధానం వల్ల ప్రాంతీయ సంతులిత ఆర్థికాభివృద్ధిని సాధించుటకు వీలుపడుతుంది.
2. చిన్న పరిశ్రమలకు, చిన్న రోడ్డు రవాణా ఆపరేటర్లకు రాష్ట్ర ద్రవ్యసహాయ సంస్థలు, వాణిజ్య బ్యాంకులు యిచ్చిన రుణాలపై రీఫైనాన్స్ ఇస్తుంది.
3. సులభ అప్పుల పథకము కింద కొన్ని బ్యాంకులను ఎన్నుకొన్న పారిశ్రామిక పరిశ్రమల సమూహానికి సులభ పద్ధతులపై కొన్ని రాయితీలతో రుణాలు మంజూరు చేస్తుంది. ఈ పరిశ్రమలు ఆధునీకరణలో వెనుకబడకుండా ఉండటానికి పునఃస్థాపన, జీర్ణోద్ధారము చేయడానికి ఈ పథకం ప్రవేశపెట్టబడింది.

పారిశ్రామికాభివృద్ధికి ఈ బ్యాంకు గణనీయంగా దోహదం చేసిందని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఈ బ్యాంకు వెనుకబడిన ప్రాంతాలకు అందించిన సహాయం చాలా తక్కువని చెప్పవచ్చు.

అన్ని రాష్ట్రాలకు ఋణ సహాయం చేసినప్పటికి కేవలం నాల్గు రాష్ట్రాలు ఎక్కువ ప్రయోజనాన్ని ఈ బ్యాంకు ద్వారా పొందాయి. అవి మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, పశ్చిమ బెంగాలు.

పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు మన దేశ పారిశ్రామికాభివృద్ధికి మూలకేంద్రమై నిలువగలదని ఆశిద్దాం.

## 9.7. పారిశ్రామిక పునర్నిర్మాణ బ్యాంకు (Industrial Reconstruction Bank (IRB) :

భారత పారిశ్రామిక పెట్టుబడి బ్యాంకు (Industrial Investment Bank of India) : ఈ సంస్థ 1971 ఏప్రియల్‌లో భారత ప్రభుత్వ కంపెనీల చట్టం క్రింద ప్రారంభించబడింది. కొన్ని పారిశ్రామిక సంస్థలు వ్యాధి గ్రస్తం కావడము (ముడి సరుకుల కొరత, కార్మిక తగాదాలు, తగినంత డిమాండు లేకపోవడము, నిర్వహణ అసమర్ధత, దిగుమతులపై నిర్బంధము) నేడు తరచూ కనబడుతున్నాయి. వాటిని పునర్నిర్మాణము చేయవలసిన అవసరము ఎంతైనా ఉంది. దీనిని 1985 మార్చిలో భారత పారిశ్రామిక పునర్నిర్మాణ బ్యాంకుగా (Industrial Reconstruction Bank of India - IRBI) మార్చడం జరిగింది. ఇది పరిశ్రమల పునరుద్ధరణ, పునరావాసములకు మరియు

పరిశ్రమల అభివృద్ధికి ప్రధానంగా తోడ్పడేది. పరిశ్రమలు మరియు ఆర్థిక పునర్నిర్మాణ బోర్డును స్థాపించడం జరిగింది. తదుపరి పరిశ్రమల పునర్నిర్మాణ బ్యాంకును స్వతహాగా పారిశ్రామిక విత్తం సమకూర్చే సంస్థగా రూపొందించే ఉద్దేశంతో 1997 మార్చిలో 'భారత పారిశ్రామిక పెట్టుబడి బ్యాంకుగా' కంపెనీ చట్టం 1956 ప్రకారం భారత ప్రభుత్వము ఈ బ్యాంకును (Industrial Investment Bank of India) IIBI గా నెలకొల్పడం జరిగింది.

**మూలధనం :** భారత పారిశ్రామిక పెట్టుబడి బ్యాంకు అధీకృత మూలధనం రూ. 200 కోట్లు, చెల్లించిన మూలధనం 50 కోట్లు.

**నిర్వహణ :** ఇది ఒక డైరెక్టర్ల బోర్డుచే నిర్వహించబడుతుంది. భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు నియమించబడిన మేనేజింగ్ డైరెక్టరుతో నిర్వహణ జరుగుతుంది.

**విధులు :** పరిశ్రమలకు పారిశ్రామిక విత్తం సమకూర్చుటలో ప్రత్యేకతను సంతరించుకొంది. వ్యాధిగ్రస్త పారిశ్రామిక సంస్థలలో నూతన సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టి, ఆధునీకరణ చేసి వాటిని పునరుద్ధరించుటయే ఈ సంస్థ యొక్క ప్రధాన కర్తవ్యం.

ద్రవ్య సహాయాన్ని ఈ సంస్థ ఈ క్రింది విధంగా చేస్తుంది.

1. ప్రత్యక్ష రుణాలు మంజూరు చేయుట
2. పూచీలనిచ్చుట
3. సరళ రుణములనిచ్చుట
4. నిర్వహణాధికార బృందములను ఏర్పరచి, పారిశ్రామిక సంస్థల నిర్వహణ ద్వారా ఉన్నత స్థాయికి చేరునట్లు సాయం చేయడం.
5. చిన్న పరిశ్రమలకు రాష్ట్ర సంస్థల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించుట

**అనుషంగిక సేవలు :**

1. ఇతర సంస్థలు ఆ వ్యాధిగ్రస్త సంస్థల విలువ అంచనా వేయుటకు సంప్రదింపులు,సలహా సేవలనందించుట
2. మర్చెంట్ బ్యాంకింగ్ సేవలందించుట
3. పరిశ్రమలకు పరికరములు అద్దె పద్ధతిపై నిచ్చు పథకాన్ని ప్రవేశపెట్టుట

వ్యాధి గ్రస్త పారిశ్రామిక సంస్థల పునర్నిర్మాణంలో ఈ సంస్థ విశేష కృషి చేస్తుంది.

పట్టిక : 9

భారత పారిశ్రామిక పెట్టుబడి బాంకు (IIBI) చేసిన ఆర్థిక సహాయం

(రూ. కోట్లు)

| కాల పరిమితి | మంజూరు చేసిన మొత్తం | బట్వాడా చేసిన మొత్తం | మంజేరు చేసిన మొత్తంలో బట్వాడా చేసిన మొత్తం శాతం |
|---|---|---|---|
| 1971-81 | 99.0 | 84.4 | 84.8 |
| 1981-91 | 1293.7 | 838.4 | 64.8 |
| 1991-99 | 7725.2 | 4875.2 | 63.1 |
| క్యుములేటివ్ మార్చి 1999 వరకు | 8208.4 | 5795.2 | 70.1 |

మూలం : IRB, IIBI వార్షిక నివేదికలు

పట్టిక - 10

ఐ.ఐ.బి.ఐ IIBI వల్ల సహాయం పొందిన పరిశ్రమలు

(రూ. కోట్లు)

| | పరిశ్రమ | 31-3-1994లో మంజూరు చేసిన మొత్తం | శాతం | 31 మార్చి 1999 నాటికి మంజూరు చేసిన మొత్తం | శాతం |
|---|---|---|---|---|---|
| 1. | ఆహార ఉత్పత్తులు | 174.0 | 8.3 | 611.9 | 7.4 |
| 2. | టెక్స్‌టైల్స్ | 454.7 | 21.6 | 1002.0 | 12.2 |
| 3. | కాగితం మరియు కాగితపు వస్తువులు | 101.9 | 4.9 | 224.5 | 2.7 |
| 4. | రబ్బరు మరియు రబ్బరు వస్తువులు | 66.7 | 3.1 | 164.1 | 2.0 |
| 5. | రసాయనాలు మరియు రసాయనిక వస్తువులు | 253.1 | 12.0 | 1206.1 | 14.7 |
| 6. | ఎరువులు | - | - | 310.4 | 3.2 |
| 7. | సిమ్మెంటు | 92.8 | 4.4 | 197.5 | 2.4 |
| 8. | మూల లోహాలు | 239.6 | 11.4 | 864.0 | 10.6 |
| 9. | లోహపు వస్తువులు | 104.2 | 4.8 | 105.5 | 1.3 |
| 10. | యంత్ర సామాగ్రి | 83.3 | 3.7 | 201.6 | 2.4 |
| 11. | విద్యుత్, విద్యుత్ పరికరాలు | 58.4 | 2.8 | 467.0 | 5.6 |
| 12. | రవాణా పరికరాలు | 75.0 | 3.6 | 171.8 | 2.1 |
| 13. | విద్యుత్ ఉత్పత్తి | - | - | 789.3 | 9.6 |
| 14. | సేవలు | - | - | 66.0 | 8.0 |
| 15. | ఇతర పరిశ్రమలు | 436.1 | 19.4 | 1807.8 | 15.8 |
| | మొత్తం | 2139.8 | 100.0 | 8189.5 | 100.0 |

మూలం : IRB / IIBI వార్షిక నివేదికలు

పట్టిక - 11

రాష్ట్రాల వారీగా ఐ.ఐ.బి.ఐ. (IIBI) చేసిన సహాయం

| | రాష్ట్రము | 31, మార్చి 1994లో మంజూరు చేసిన | | 31, మార్చి 1999 నాటికి మంజూరు చేసిన | |
|---|---|---|---|---|---|
| | | మొత్తం | శాతం | మొత్తం | శాతం |
| 1. | ఆంధ్ర ప్రదేశ్ | 134.0 | 6.3 | 463.9 | 5.6 |
| 2. | అస్సామ్ | 6.4 | 0.3 | 48.7 | 0.6 |
| 3. | బీహార్ | 44.7 | 2.1 | 133.6 | 1.6 |
| 4. | గోవా | 15.6 | 0.7 | 125.6 | 1.5 |
| 5. | గుజరాత్ | 244.4 | 11 6 | 1007.3 | 12.8 |
| 6. | హర్యానా | 33.6 | 1.3 | 158.2 | 1.7 |
| 7. | హిమాచల్ ప్రదేశ్ | 19.5 | 0.9 | 45.4 | 0.8 |
| 8. | కర్ణాటక | 63.9 | 3.0 | 469.5 | 5.7 |
| 9. | కేరళ | 35.8 | 1.7 | 91.4 | 1.1 |
| 10. | మధ్యప్రదేశ్ | 87.7 | 4.2 | 457.1 | 5.6 |
| 11. | మహారాష్ట్ర | 406.1 | 19.5 | 1802.3 | 21.9 |
| 12. | ఒరిస్సా | 11.6 | 0.5 | 2400.9 | 2.8 |
| 13. | పంజాబ్ | 15.7 | 0 8 | 157.2 | 1.9 |
| 14. | రాజస్థాన్ | 70.5 | 3 4 | 270.6 | 3.7 |
| 15. | తమిళనాడు | 56.5 | 2 7 | 720.6 | 8.3 |
| 16 | ఉత్తర ప్రదేశ్ | 69.8 | 3.3 | 596.8 | 7.2 |
| 17. | పశ్చిమ బెంగాల్ | 467.5 | 29.0 | 1101.5 | 11.9 |
| 18. | ఇతర రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు | 355.6 | 1[illegible].2 | 288.3 | 3.5 |
| | మొత్తం | 2139.8 | 100.0 | 8189.5 | 100.0 |

మూలం : IRB / IIBI వార్షిక నివేదికలు

ఐ.ఐ.బి.ఐ. చేస్తున్న సహాయాన్ని 1971-1999 వరకు పట్టిక 9 లో చూపడం జరిగింది. 1971-81 కాలానికి రూ. 99 కోట్లు మంజూరు చేయగా రూ. 84.4 కోట్లు బట్వాడా చేయటం జరిగింది. అయితే 1991-99 సంవత్సరాలలో మంజూరు చేసిన సహాయం రూ. 7725.2 కోట్లు కాగా బట్వాడా చేసిన మొత్తం రూ. 4875.2 కోట్లు. మంజూరు చేసిన మొత్తంలో బట్వాడా చేసిన మొత్తాన్ని తీసుకొన్నట్లయితే 1971-81 లో 84.8 శాతం ఉండగా 1991-99లో 63.1 శాతానికి తగ్గింది. ఇదే 31-3-1999 కి మంజూరు చేసిన మొత్తం రూ. 8208 కోట్లు కాగా, 70 శాతాన్ని ఉపయోగించుకొంది.

పట్టిక 10లో వివిధ పరిశ్రమలకు అందజేసిన సహాయాన్ని పరిశీలించినట్లయితే మంజూరైన సహాయంలో అత్యధిక భాగం (64.1 శాతం) ముఖ్యంగా నాలుగు పరిశ్రమలలో కేంద్రీకృతమైనది. టెక్స్‌టైల్స్, రసాయనాలు, మూల లోహాలు మరియు ఇతర పరిశ్రమలు. టెక్స్‌టైల్స్ 1994 సంవత్సరంలో 21.6 శాతం ఉండగా 1999లో అది 12.2 కు తగ్గింది. ఆహార ఉత్పత్తులు, కాగితపు మరియు కాగితపు ఉత్పత్తులు, రబ్బరు మరియు లోహ ఉత్పత్తులపై సంవత్సరాలకు అనగా 1994 కి 1999కి మధ్య తగ్గుదల శాతాన్ని గమనించవచ్చు. విద్యుత్, విద్యుత్ ఉత్పత్తి రంగాలు రసాయనాలలో పెరుగుదల కలదు.

పట్టిక 11 ప్రకారము రాష్ట్రాల వారీగా ఐ.ఐ.బి.ఐ. మంజూరు చేసిన ఆర్థిక సహాయం చూచినట్లయితే పశ్చిమ బెంగాల్‌లో ఎక్కువ భాయిలా పరిశ్రమలు ఉన్నందున 1994 సంవత్సరంలో 29 శాతం ఉంది. అయితే 1999 సంవత్సరంలో అది 12 శాతానికి తగ్గింది. అయితే ఈ కాల పరిధిలో గుజరాత్, మహారాష్ట్ర, ఒరిస్సా, పంజాబ్ మరియు ఉత్తరప్రదేశ్‌లో పెరుగుదలను గమనించవచ్చు.

పై పట్టిక 11 ను బట్టి 1994లో అత్యధిక సహాయం 467.5 (29 శాతం) పశ్చిమ బెంగాల్‌కే దక్కింది. ఇక్కడ ఎక్కువ వ్యాధిగ్రస్త పారిశ్రామిక సంస్థలుండుటే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అయితే బాంకు యొక్క పరిధి భౌగోళిక విస్తరణ దిశలో సాగటం వలన, వివిధ ప్రాంతాలలో ఉన్న నూతన ప్రాజెక్టుల కొరకు ద్రవ్య వనరులు ఇవ్వటం వలన పశ్చిమబెంగాలు యొక్క శాతం 1994లో 29 శాతం ఉండగా అది 1999 నాటికి 12 శాతానికి పడిపోవడం గమనించదగినది. గుజరాత్, మహారాష్ట్ర, ఒరిస్సా, పంజాబ్ మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు బాంకు సహాయం, 1994లో కన్నా 1999 కి పెరగడం గమనార్హం. దీనిని బట్టి మనకు విశదమైనదేమంటే బాంకు యొక్క కార్యక్రమములు బహుముఖంగా విస్తరించాయనుటలో సందేహం లేదు.

ప్రణాళికా ప్రాధాన్యత పరిశ్రమలకు ఈ మధ్య కాలంలో అత్యధిక ద్రవ్యాన్ని కేటాయించుట జరిగింది. అవి రసాయనాలు, ఎరువులు విద్యుత్, ఎలక్ట్రానిక్, విద్యుత్ ఉత్పత్తి సహాయక సంస్థలు మొదలైనవి పెరిగినాయి. అవి 1994లో 15 శాతం ఉండగా 1999 నాటికి అవి 40 శాతంగా పెరిగాయి. ఈ విధంగా IIBI పెట్టుబడి విధానం వలన పరిశ్రమలు పునరుద్ధరణ, పునరావాసాల నుండి ఆ పరిశ్రమల అభివృద్ధికి దోహదం చేస్తుందనుటలో సందేహం లేదు.

## 9.8. రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థలు :

మధ్య, చిన్న తరహా పరిశ్రమలకు అవసరమైన దీర్ఘకాలిక రుణాలను అందించుటకు ఒక ప్రత్యేక ద్రవ్య సహాయక సంస్థ అవసరమని ప్రభుత్వం గుర్తించి, రాష్ట్ర స్థాయిలో నాన్ కార్పోరేషన్ మరియు ఇతర సంస్థలకు ద్రవ్యసహాయం చేయు సంస్థల ఆవశ్యకతను గుర్తెరిగి 1951 సెప్టెంబరు 28న పార్లమెంట్‌లో రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థల చట్టం చేసినారు. దీని ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు వారి రాష్ట్రాలలో రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థలను స్థాపించుకొనవచ్చు. ఈ చట్టం ప్రకారం పంజాబ్‌లో ప్రథమంగా ఈ సంస్థను స్థాపించారు. ప్రస్తుతము ఇవి 18 రాష్ట్రాలలో స్థాపించబడినవి.

ఆశయాలు :

ఈ సంస్థకు ఈ క్రింది ఆశయాలు ఉన్నాయి

1. రాష్ట్రంలోని పరిశ్రమలకు 20 సంవత్సరాల కాల పరిమితి మించకుండా దీర్ఘకాలిక రుణాలు ఇచ్చుట
2. పరిశ్రమలు జారీచేసే వాటాలను, ఋణ పత్రాలను కొనుట లేదా హామీ ఇచ్చుట

3. పరిశ్రమల పెట్టుబడిలో 10వ వంతుగాని, లేదా 10 లక్షలు మించకుండా రుణాలను మంజూరు చేయుట

4. విలంచిత వాయిదాల చెల్లింపుకు హామీ ఇచ్చుట

5. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, పారిశ్రామిక ద్రవ్య సహాయ సంస్థకు ప్రతినిధిగా ఉండుట.

పరిమితి బాధ్యత కంపెనీల వాటాలనుగాని, స్టాక్‌లను గాని ఈ సంస్థలు కొనరాదు అయితే పూచీ దారుగా వ్యవహరించినప్పుడు మాత్రమే వాటిని పొందవచ్చు. పరిశ్రమలకు రాష్ట్ర సహాయం చట్టం క్రింద రాష్ట్ర ప్రభుత్వంకు ఋణాలు మంజూరు చేయుటలోనూ, పంపిణీ లోను ఏజెంటుగా ఉండవచ్చు.

మూలధన వనరులు : ఈ సంస్థల మూలధనం ఆ రాష్ట్ర ప్రభుత్వాలే నిర్ణయిస్తాయి. కాని వీటి అధీకృత మూలధనం రు. /50 లక్షలకు తగ్గకుండా రూ. 5 కోట్లుకు మించకుండా ఉండాలి. ఈ మూలధనాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వు బాంకు, షెడ్యూల్డు బాంకులు, సహకార బాంకులు, భీమా కంపెనీలు 75 శాతం వరకూ సమకూర్చవచ్చు. మిగిలిన 25 శాతం మూలధనాన్ని ప్రజల వాటా ద్వారా సమకూరుస్తారు. ఈ నిష్పత్తిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి నిర్ణయిస్తాయి.

నిర్వహణ : ఈ సంస్థ డైరెక్టర్ల బోర్డుచే నిర్వహింపబడుతుంది. ప్రతి సంస్థకు ఒక మేనేజింగ్ డైరెక్టరు, 9 మంది డైరెక్టర్లతో కలసి ఒక కార్యనిర్వాహకవర్గం ఉంటుంది. ఈ సంస్థ డైరెక్టర్లలో ముగ్గురు రాష్ట్ర ప్రభుత్వాలచే, ఒకరు రిజర్వు బాంకుచే, ఒకరు ఈ సంస్థచే మిగతా నలుగురు ఈ సంస్థ వాటాదారులతో నియమింపబడుదురు. వీరుగాక రాష్ట్ర ప్రభుత్వం, సంస్థ మేనేజింగ్ డైరెక్టరును నియమించును. రిజర్వు బాంకు సలహాతో, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే ఉత్తర్వుల ప్రకారం, ఈ సంస్థలు కార్యకలాపాలను నిర్వహిస్తాయి.

ఈ సంస్థలు పబ్లిక్ కంపెనీలకే కాక ప్రయివేటు లిమిటెడ్ కంపెనీలకు, సొంత భాగస్వామ్య వ్యాపార సంస్థలకు కూడా ఆర్థిక సహాయం అందిస్తాయి. కాని ఇవి మంజూరు చేసే రుణాలు 20 సంవత్సరాల కాల పరిమితికి మించరాదు.

పనితీరు : దేశములో ప్రస్తుతం 18 రాష్ట్ర ద్రవ్య సహాయక సంస్థలు గలవు. ఇవి ముఖ్యముగా రాష్ట్రాలలో గల చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలకు రుణాలను మంజూరు చేస్తున్నాయి. 1975లో ఈ సంస్థలు మంజూరు చేసిన రుణాలు రూ. 437 కోట్లు ఉండగా అవి 1990-91కి రూ. 1860 కోట్లకు పెరిగింది. ఈ సంస్థ ముఖ్యముగా వెనుకబడిన ప్రాంతాలలో మధ్య, చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నాయి. తక్కువ వడ్డీకి అప్పులు, మంజూరు, ఎక్కువ వాయిదాలు, తక్కువ మార్జిన్‌లు, తక్కువ సర్వీసు ఛార్జీలు మొదలైన అనేక పద్ధతుల ద్వారా వెనుకబడిన ప్రాంతాలకు రుణాలను మంజూరు చేస్తున్నాయి. భారతీయ పారిశ్రామికాభివృద్ధి బాంకులు, భారతీయ చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంకుల పథకాలు రాష్ట్ర ద్రవ్య ఆర్థిక సంస్థల ద్వారా నిర్వహించబడుచున్నాయి. మిశ్రమ ఋణపథకం, మహిళా పారిశ్రామికవేత్తల కోసం పథకాలు, నవీనీకరణ పథకాలు, ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్ స్కీములు, నర్సింగ్ హోమ్‌లు, ఆసుపత్రులకు, మాజీ సైనికుల పథకం, సింగిల్ విండో పథకాలు మొదలైనవి భారతీయ పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు యొక్క రెండు నూతన పథకాలు మహిళా ఉద్యమ నిధి పథకం, పర్యాటన సంబంధిత కార్యకలాపాలకు విత్తం సమకూర్చే పథకంలో రాష్ట్ర ద్రవ్య సహాయక సంస్థలు పాల్గొంటున్నాయి.

ఈ సంస్థలు అందించిన ఋణాలలో ఎక్కువ భాగం చిన్న తరహా పరిశ్రమలకు, రోడ్డు రవాణా ఆపరేటర్లకు చెందినాయి. సాంకేతిక నైపుణ్యంగల ఉద్యమదార్లకు ప్రోత్సాహం లభిస్తుంది. వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల స్థాపనకు సులభ ఋణ పద్ధతిని ప్రవేశపెట్టుట జరిగింది.

### పట్టిక - 12

### 1969 నుంచి 1999 వరకు యస్.ఎఫ్.సి. SFC's చేసిన ఆర్థిక సహాయం

| సంవత్సరాలు | మంజూరు చేసిన మొత్తం | బట్వాడా చేసిన మొత్తం | మంజూరు చేసిన మొత్తంలో బట్వాడా చేసిన మొత్తం శాతం |
|---|---|---|---|
| 1969 | 124.2 | 144.8 | 116.6 |
| 1969-1970 | 33 | 22.3 | 68.5 |
| 1970-71 | 49.6 | 33.5 | 67.5 |
| 1971-72 | 64.1 | 39.6 | 61.7 |
| 1972-73 | 78.7 | 44.7 | 56.8 |
| 1973-74 | 103.1 | 54.6 | 53.0 |
| 1974-75 | 141.8 | 79.6 | 56.1 |
| 1975-76 | 155.5 | 98.8 | 63.5 |
| 1976-77 | 163.3 | 105.2 | 64.4 |
| 1977-78 | 65.6 | 108.6 | 65.6 |
| 1978-79 | 00.7 | 134.9 | 67.0 |
| 1979-80 | 63.8 | 184.8 | 70.0 |
| 1980-81 | 77.4 | 248.1 | 65.7 |
| 1981-82 | 501.1 | 315.4 | 62.9 |
| 1982-83 | 90.2 | 404.2 | 68.5 |
| 1983-84 | 44.9 | 435.5 | 67.1 |
| 1984-85 | 43.1 | 497.7 | 66.9 |
| 1985-86 | 1009.1 | 608.5 | 60.3 |
| 1986-87 | 1210.8 | 791.9 | 65.4 |
| 1987-88 | 1284.7 | 938.0 | 73.0 |
| 1988-89 | 1404.7 | 1053.1 | 75.0 |
| 1989-90 | 1543.6 | 1190.2 | 77.1 |
| 1990-91 | 1363.9 | 1270.8 | 68.9 |
| 1991-92 | 2190.3 | 1536.8 | 70.1 |
| 1992-93 | 2015.3 | 1557.4 | 77.4 |
| 1993-94 | 1908.8 | 1563.4 | 61.8 |
| 1994-95 | 2702.4 | 1880.9 | 70.0 |
| 1995-96 | 4188.5 | 2961.1 | 70.0 |
| 1996-97 | 3544.8 | 2782.7 | [illegible].5 |
| 1997-98 | 2528.6 | 2117.6 | [illegible].0 |
| 1998-99 | 1364.5 | 1626.7 | 80.0 |

మూలం : SFCs వార్షిక నివేదికలు

పై పట్టిక 12 లో యస్.ఎఫ్.సి.లు చేసిన ఆర్థిక సహాయాన్ని 1969 నుంచి 1998-9 ' వరుకు మంజూరు చేసిన, బట్వాడా చేసిన మొత్తాలని చూస్తే మంజూరు చేసిన మొత్తాలతో బట్వాడా మొత్తం శాతం పెరుగుతూ వస్తుం(. 1970లో 68.5 ఉండగా 1998-99 లో 80 శాతం అయింది.

పట్టిక - 13

యస్.ఎఫ్.స్కల వలన సహాయం పొందిన పరిశ్రమ ఖ

(రూ. కోట్లలో)

| పరిశ్రమ | మార్చి, 1994 | మార్చి 1' 98 | మార్చి 1999 |
|---|---|---|---|
| ఆహార వస్తువులు | 1,744.6 | 2478 3 | 3,203.5 |
| టెక్స్‌టైల్స్ | 1,639.1 | 2150.4 | 2,916.1 |
| కాగితము మరియు కాగితపు వస్తువులు | 550.5 | 753.2 | 1,014.6 |
| రబ్బరు మరియు రబ్బరు వస్తువులు | 375.5 | 478.3 | 564.6 |
| ఎరువులు | 28.0 | 31.4 | 83.7 |
| రసాయనాలు మరియు రసాయనిక వస్తువులు | 1,850.2 | 2505.0 | 3037.5 |
| సిమ్మెంటు | 307.1 | 344.4 | 402.9 |
| మూల లోహాలు | 520.8 | 839.1 | 975.8 |
| లోహపు వస్తువులు | 1,126.4 | 1610.2 | 2114.4 |
| యంత్రాలు | 528.5 | 648.5 | 791.5 |
| విద్యుత్, విద్యుత్ పరికరాలు | 479.6 | 579.0 | 799.7 |
| రవాణా పరికరాలు | 473.1 | 332.4 | 442.5 |
| విద్యుత్ ఉత్పత్తి | 35.3 | 67.5 | 184.1 |
| సేవలు | 2180.2 | 3667.5 | 4649.0 |
| ఇతరములు | 4482.2 | 6773.4 | 9194.6 |
| మొత్తం | 16,821.3 | 23,258.6 | 30,374.5 |

మూలం : SFC's వార్షిక నివేదికలు.

ఈ సంస్థ పరిశ్రమలకు చేసిన సహాయం పటంలో చూడవచ్చు. ఈ సంస్థ ఎక్కువగా 5 పరిశ్రమలకే సహాయం చేసినట్లు విశదమవుతుంది. అవి ఆహార వస్తువులు, టెక్స్‌టైల్స్, రసాయనాలు, లోహపు వస్తువులు మరియు సేవారంగాలు. వీటి మొత్తములో 50 శాతం 1994లో ఉండగా, మార్చి 1999 లో అవి 54 శాతంకు పెరుగుట గమనార్హము. దీనిని బట్టి విశదమైన;ేమంటే కొన్ని పరిశ్రమలకే పెద్దపీట వేసిందని చెప్పవచ్చు.

పట్టిక - 14

రాష్ట్ర పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ చిన్న తరహా యూనిట్లకు (SFC's) ఇచ్చిన ఆర్థిక సహాయం

(రూ. కోట్లు)

| సంవత్సరం | చిన్న తరహా యూనిట్లు | అన్ని యూనిట్లు | % |
|---|---|---|---|
| 1969-70 | 20.21 | 32.50 | 62.4 |
| 1974-75 | 80.42 | 149.7 | 53.8 |
| 1979-80 | 185.10 | 263.83 | 70.0 |
| 1984-85 | 618.60 | 743.1 | 83.2 |
| 1989-90 | 1263.10 | 1514.2 | 83.4 |
| 1994-95 | 1920.40 | 2702.4 | 71.2 |
| 1997-98 | 1767.90 | 2626.1 | 67.3 |
| 1998-99 | 1365.40 | 1864.5 | 75.6 |

మూలం : SFC's వార్షిక నివేదికలు

రాష్ట్ర పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ చిన్న తరహా యూనిట్లకు ఇచ్చిన సహాయాన్ని పై పటంలో చూస్తే 1969-70 సంవత్సరానికి గాను 62.4 శాతం ఉండగా, అత్యధిక శాతం అనగా 83.4%ను 1989-90 సంవత్సరంలో సహాయం చేయుట జరిగింది. ఈ పెరుగుదల, తగ్గుదలకు ప్రభుత్వ నిర్ణయాలే కారణంగా చెప్పవచ్చు.

రాష్ట్ర విత్త సహాయ సంస్థలు అందిస్తున్న ఆర్థిక సహాయం 1980-81 నాటికి రూ. 250 కోట్లు కాగా, 1990-91 నాటికి రూ. 1270 కోట్లకు పెరిగింది. 2000-2001 సంవత్సరములో రూ. 1981 కోట్లు రుణాలు పంపిణీ చేసింది. దీనిలో 70 శాతం చిన్న పరిశ్రమలకే రుణాలు మంజూరు చేయటం గమనార్హం.

పని తీరుపై విమర్శ : ఈ సంస్థ కార్యకలాపాలు ఈ క్రింది విమర్శలకు గురైనవి

1. మంజూరు చేసిన రుణాలు, వాస్తవంగా చెల్లించే రుణాలకు మధ్య తేడా చాలా అధికంగా ఉన్నది.

2. మంజూరు చేసిన రుణాలను అందించుటలో జాప్యం ఎక్కువగా జరుగుతుంది.

3. విధాన సంబంధిత సమస్యల వలన ఋణాలు వసూలు కాలేకపోవడం

4. ఈ సంస్థ ఆర్జించే లాభాలు, ఖర్చుల కన్నా తక్కువగా ఉండుట వలన ఈ లోటు రాష్ట్ర ప్రభుత్వాలు మోయవలసి వస్తుంది.

ఈ సంస్థలోని లోపాలను సంస్కరించి రాష్ట్రాలలోని చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి ఈ సంస్థలు పాటుపడులాగున చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. ఈ సంస్థలకు అవసరమయ్యే మూలధనాన్ని కేంద్ర, రిజర్వు బాంకులు ప్రత్యక్షంగా సరఫరా చేయాలి. అప్పుడే రాష్ట్రంలోని చిన్న తరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్ని అందించి, పారిశ్రామిక వికేంద్రీకరణకు దోహదం చేసి, పారిశ్రామిక ప్రగతికి ఈ సంస్థలు తోడ్పడగలవు.

## 9.9. భారత చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు (Small Industries Development Bank of India (SIDBI) :

భారతదేశములో చిన్న తరహా పరిశ్రమలు కీలక పాత్ర వహిస్తున్నాయి. వాటికి ద్రవ్య సహాయాన్ని అందించే ఉద్దేశంతో ఈ సంస్థ ఏర్పాటు చేయబడి ఆ తరువాత భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకుకు అనుబంధ సంస్థగా ఏర్పాటు చేయబడింది. ఈ సంస్థ 1989 భారత చిన్న పరిశ్రమల అభివృద్ధి చట్టం ప్రకారం ఏర్పాటు అయినది. ఈ సంస్థ కార్యకలాపాల నిర్వహణ 1990 ఏప్రియల్ 2 నుండి ప్రారంభించబడినది. నేడు ఇవి చిన్న తరహా పరిశ్రమల స్థాపన, ఆర్థిక సహాయం మరియు విస్తృతి, అభివృద్ధికి తోడ్పడడం ఈ బ్యాంకు ధ్యేయం. చిన్న పరిశ్రమల అభివృద్ధికి సహాయం చేసే సంస్థల కార్యకలాపాలను సమన్వయ పరచవలసిన బాధ్యత ఈ బ్యాంకుకు గలదు. చిన్న పరిశ్రమల అభివృద్ధి నిధిని, జాతీయ ఈక్విటీ నిధిని ఈ బాంకు సక్రమంగా వ్యవహరించడానికి కంకణం కట్టుకుంది. దేశంలో ఉన్న చిన్న పరిశ్రమలకు ద్రవ్య సహాయాన్ని అందించడానికి వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సహకార పరపతి సంస్థలు, రాష్ట్ర ద్రవ్యసహాయక సంస్థలను ఉపయోగిస్తుంది.

ద్రవ్య వనరులు : ఈ బ్యాంకు అధీకృత మూలధనము రూ. 250 కోట్లు, దీనిని రూ. 1000 కోట్లు వరకూ పెంచుకొనే అధికారం ఈ బ్యాంకుకు ఉంది. ఈ బ్యాంకు మూలధనాన్ని పారిశ్రామికాభివృద్ధి బ్యాంకులో ఉన్న చిన్న పరిశ్రమల అభివృద్ధి నిధి నుండి బదిలీ చేసారు. రిజర్వు బ్యాంకు, పారిశ్రామికాభివృద్ధి బ్యాంకుల నుండి రుణ సహాయాన్ని పొందవచ్చు. బాండ్లను డిబెంచర్లను జారీచేసి ద్రవ్య వనరులను పెంచుకునే అధికారం ఈ బ్యాంకుకు గలదు.

ప్రభుత్వం యొక్క ప్రధాన ఆశయమైన చిన్న పరిశ్రమలకు నిరవధికమైన ఆర్థిక సహాయం అందించే ఉద్దేశంతో SIDBI ని ప్రారంభించడం జరిగింది. ఈ ధ్యేయమును సాధించడానికి SIDBI ఈ క్రింది పద్ధతులతో ఒక ప్రత్యేక ట్రస్ట్‌ను ఏర్పరచింది.

1. ప్రస్తుతం ఉన్న యూనిట్లలో సాంకేతిక పరమైన అభివృద్ధి మరియు ఆధునీకరణ చేయుటకు
2. ఈ చిన్న తరహా పరిశ్రమలలో తయారయ్యే వస్తువులు మార్కెట్‌లోకి ప్రవేశించుటకు గాను నూతన మార్గాలను అన్వేషించడం
3. గ్రామాల నుండి పట్టణాలకు వలస పోయే వారికోసం, గ్రామాలలో వారికి సాధ్యమైనంత ఎక్కువ ఉద్యోగవకాశాలు కల్పించడానికి, ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉండే పరిశ్రమల స్థాపనకు ఈ ట్రస్ట్ కృషి చేయవలెను.

విధులు : ఈ బ్యాంకు ముఖ్య విధులు

1. చిన్న తరహా పరిశ్రమలకు ద్రవ్య సహాయాన్ని అందిస్తుంది. ఆయా సంస్థలకు రీఫైనాన్స్ చేస్తుంది.
2. చిన్న తరహా పరిశ్రమలకు కావలసిన యంత్రాలు కొనుగోలు, తయారు చేసిన యంత్రాల అమ్మకాలకు సంబంధించిన బిల్లులను డిస్కౌంట్, రీడిస్కౌండ్ చేయుట
3. జాతీయ ఈక్విటీ నిధి, మహిళా ఉద్యమ నిధి, మరియు మహిళా వికాశనిధుల ద్వారా మూలధనాన్ని, ఆర్థిక సహాయాన్ని అందించుట
4. చిన్న తరహా సంస్థల ఎగుమతులను ప్రోత్సహించుటకై ప్రాథమిక ద్రవ్య సహాయ సంస్థలు ఇచ్చే ఋణాలపై రీఫైనాన్స్ అందిస్తుంది.
5. చిన్న తరహా పరిశ్రమలకు లీజింగ్, ఫ్యాక్టరింగ్ మొదలగు సేవలను అందిస్తుంది.
6. చిన్న తరహా పరిశ్రమలకు ముడి పదార్థాలు, తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు, లీజింగ్, అద్దె కొనుగోలు సహాయాన్ని అందించే రాష్ట్ర చిన్న పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్‌కు ద్రవ్యసహాయాన్ని యిస్తుంది.
7. ఉప పట్టణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు మెరుగు పర్చి, ఉద్యోగ అవకాశాలను కల్పించే పరిశ్రమలను ప్రోత్సహించడం.
8. చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తులను దేశంలోనూ, విదేశాలలోను మార్కెటింగు చేసే మార్గాలను సుగమం చేయడం

**బ్యాంకు పని తీరు తెమ్నులు :** ఈ బ్యాంకు ప్రవేశపెట్టిన అనేక పథకాల వలన ఋణసౌకర్యాల నిబంధనలను సరళీకృతం చేసింది.

చిన్న పరిశ్రమలకు కావలసిన ద్రవ్య సహాయాన్ని ఒకే సంస్థ నుండి పొందే పథకాన్నే సింగిల్ విండో పథకం. ఈ పథకం క్రింద పెట్టుబడికి, నిర్వహణ మూలధనం పొందడానికి, స్థిరాస్తులు కొనుగోలుకు రుణ సహాయం పొందవచ్చును. ఉద్యమదార్లు చిన్న పరిశ్రమలను స్థాపించడానికి సహాయం చేసే నిమిత్తం వెంచర్ కాపిటల్ ఫండ్‌ను నెలకొల్పింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుటకే, ఆధునీకరణ కావలసిన పరికరాలు కొనే నిమిత్తం ద్రవ్య సహాయాన్ని అందించడం.

ఈ బాంకు అందజేసిన ద్రవ్యసహాయం ఈ క్రింది పట్టిక 15 ద్వారా తెలుసుకోగలము.

పట్టిక : 15

SIDBI ఆర్థిక సహాయం

(రూ. కోట్లలో)

| | 1990-91 | 1998-99 | 1999-2000 | 2000-01 | 2001-02 |
|---|---|---|---|---|---|
| మంజూరు చేసిన రుణాలు | 2410 | 8,880 | 10,264 | 10,820 | 10,900 |
| బట్వాడా చేసిన రుణాలు | 1840 | 6,280 | 6,964 | 6,440 | 6,790 |

**2001-02** సంవత్సరాలకు గాను మంజూరు చేసిన రుణాలు రూ. 10,900 కోట్లు కాగా బట్వాడా చేసిన మొత్తం రూ. 6,790 కోట్లు. SIDBI ప్రత్యక్ష మరియు పరోక్ష సహాయం చేస్తుంది. అనతి కాలంలోనే ఈ బ్యాంకు చిన్న తరహా సంస్థలకు సహాయం చేయుటలో ప్రముఖ పాత్రను పోషించింది.

## 9.10. యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (Unit Trust of India) :

**స్థాపన :** యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా చట్టం కింద భారత ప్రభుత్వం ఫిబ్రవరి 1964వ సంవత్సరంలో యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాను నెలకొల్పడం జరిగింది. 1964 జూలై 1 నుంచి దీని కార్యక్రమాలు ప్రారంభమైనాయి. ఇది పబ్లిక్ రంగములో స్థాపించబడిన సంస్థ. ఇది ప్రజలలో వారి చిన్న పొదుపు మొత్తాలకు భద్రత కలిగి, లాభదాయకమైన పెట్టుబడులలో పెట్టే అవకాశం ఈ సంస్థ కలిగించింది.

**ఆశయాలు :** ఈ సంస్థ ముఖ్య ఆశయాలు రెండు

1. మధ్యతరగతి, అల్పాదాయ వర్గాలకు పొదుపు అలవాటును పెంచటం ద్వారా పొదుపులను సమీకరించడం
2. త్వరితగతిన జరిగిన పారిశ్రామికీకరణ వలన చేకూరిన లాభాలలో అన్ని వర్గాల ప్రజలను ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములుగా చేయుట.

ఈ ఆశయ సాధనకు యూనిట్ ట్రస్ట్ ఈ క్రింది మార్గాలను ఎంచుకొంది. అవి యూనిట్లు. యూనిట్లను ఎక్కువ మందికి దేశమంతా అమ్మడం, సమీకరించిన పొదుపును ట్రస్ట్ లోని మూలధనంతో చేర్చడం దానిని పారిశ్రామిక సంస్థల సెక్యూరిటీలకు పెట్టుబడి పెట్టడం. యూనిట్ల మీద డివిడెండులను వాటాదారులకు పంచడం మొదలైనవి.

**నిధులు :** యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా రూ. 5 కోట్లు మూలధనంతో ప్రారంభించబడినది. ఇందులో రిజర్వు బాంకు వాటా 2.5 కోట్లు, జీవిత భీమా సంస్థ, స్టేట్ బాంకుల వాటా 1.5 కోట్లు, షెడ్యూల్డ్ బాంకులు ఇతర ఆర్థిక సంస్థలు 1 కోటి రూపాయలకు వాటాదారులుగా ఉన్నారు. దీని నిధులను పెంపొందించుకొనుటకు రిజర్వు బాంకు నుంచి ఇతర ద్రవ్య సహాయక సంస్థల నుంచి రుణాలను తీసుకోవడానికి ఈ సంస్థకు అధికారం ఉన్నది.

**యూనిట్లు :** ఈ యూనిట్ ట్రస్ట్ రూ. 10 ముద్రిత మూల్యం కలిగిన యూనిట్లను ప్రజలకు అమ్ముతుంది. యూనిట్ల అమ్మకం ధర ఎప్పటికప్పుడు ప్రకటితమవుతాయి. పెట్టుబడిదార్లు ఎన్ని యూనిట్లయిననూ కొనవచ్చును. యూనిట్లను కొన్నవారు, వాటిని సంస్థకుగాని, ఇతరులకు గాని అమ్మవచ్చును.

1964 సంవత్సరంలో 1,30,000 మందికి యూనిట్లను అమ్మి రూ. 19 కోట్లను సేకరించింది. యూనిట్ ట్రస్ట్ విత్త వనరులు రెండు రకాలుగా ఉంటాయి. 1. ప్రారంభపు మూలధనం 2. యూనిట్ మూలధనం. 1971 నాటికి యూనిట్ మూలధనం రూ. 92 కోట్లు కాగా 1995 నాటికి రూ. 60 కోట్లుకు చేరింది. 25 మిలియన్ యూనిట్‌దారులుండగా 2000 జూన్ నాటికి సుమారు రూ. 73,000 కోట్లుకు చేరింది. పెట్టుబడి విధానంలో భద్రత, లాభాలను దృష్టియందుంచుకొని ఈ సంస్థ పెట్టుబడులలో 80 శాతం పెద్ద కంపెనీ షేర్లు, ప్రభుత్వ, పారిశ్రామిక డిబెంచర్లు, ప్రత్యేక డిపాజిట్లతో సుమారు 300 సంస్థలలో పెట్టుబడిగా పెట్టింది. మిగిలిన మొత్తం షెడ్యూల్ బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీల రూపంలో ఉంది. తన నిధులలో 5 శాతానికి మించిగానీ, పారిశ్రామిక సంస్థ యొక్క సెక్యూరిటీలలో 10 శాతానికి మించి గాని ఏ ఒక్క సంస్థలోను పెట్టుబడి పెట్టదు. యూనిట్లు అమ్మగా వచ్చిన సొమ్మును మరియు దాని నిధులను పారిశ్రామిక మరియు కార్పోరేట్ సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టును. ఇది ప్రత్యక్ష కొనుగోలు మరియు చందా పూచీ అంగీకరించును.

ఇటీవల కాలంలో భారతదేశములో గ్రామీణ ప్రాంతాలలో యూనిట్ ట్రస్ట్ ప్రత్యేక కృషి వలన పొదుపు పెట్టుబడి సమీకరణ ఎంతో ఎక్కువైంది. చాలా ప్రజాదరణ పొందిన యూనిట్ స్కీమ్‌లు యూనిట్ 64, మాస్టర్ షేరు, మాస్టర్ గైన్ స్కీములు మొదలైనవి.

యూనిట్ల ప్రయోజనాలు :

1. ఈ సంస్థ వివిధ రకాల సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడం వలన పెట్టుబడిదారుల డబ్బుకు భద్రత ఉంటుంది.
2. యూనిట్ దారులకు స్థిరమైన, క్రమబద్ధమైన ఆదాయం లభిస్తుంది.
3. యూనిట్ ద్వారా వచ్చే డివిడెండ్లకు ఆదాయపు పన్ను మినహాయింపు ఉంది.
4. యూనిట్లకు ద్రవ్యత్వం ఎక్కువ.
5. వీటిని అమ్మడం, కొనడం తేలిక. దీనిని మంచి పెట్టుబడిగా ప్రజలు భావిస్తారు.

ఇది చిన్న పెట్టుబడిదారులు గల మూలధన మార్కెట్ కార్పోరేటు రంగానికి మరియు భారత ప్రభుత్వానికి ఎంతో మేలు కూర్చేదిగా నిరూపించుకొంది. చిన్న పెట్టుబడిదార్లు యూనిట్లలో పెట్టుబడి పెట్టి వారి పెట్టుబడిపై సముచిత ప్రతిఫలాన్ని ఆశిస్తారు. జూన్ 1998 నాటికి యూనిట్ ట్రస్ట్‌లో చేరిన మొత్తం సభ్యుల సంఖ్య 25 మిలియన్లు. వారి వాటా మూలధనము రూ. 82,000 కోట్లు.

పొదుపును సమీకరించుటకు యూనిట్ ట్రస్ట్ వివిధ నూతన పథకములను ప్రవేశపెట్టినది. అవి యూనిట్ అభివృద్ధి పథకం, మాస్టర్ ఈక్విటీ పథకం, మాస్టర్ గైన్, పునఃపెట్టుబడి ప్రణాళిక, స్వచ్ఛంద పొదుపు ప్రణాళిక, బాలల బహుమతి ప్రణాళికలను పెట్టి పెట్టుబడిదారులకు అనేక సదుపాయాలను కలుగ చేయుచున్నది.

పట్టిక - 16

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా చేసిన సహాయం

(రూ. కోట్లలో)

| సంవత్సరం | మంజూరు చేసిన మొత్తం | బట్వాడా చేసిన మొత్తం |
|---|---|---|
| 1971-72 నుండి 1980-82 | 248.8 | 184.3 |
| 1980-81 నుండి 1990-91 | 7,868.2 | 5,581.2 |
| 1991-92 నుండి 1997-99 | 42,053.1 | 32,114.0 |
| 1999 మార్చికి మొత్తం | 55,545.1 | 42,507.8 |

మూలం : UTI వార్షిక నివేదికలు

పట్టిక - 17

UTI వలన సహాయం పొందిన పరిశ్రమలు

(శాతంలలో)

| పరిశ్రమ | 1964-65 | 1975-76 | 1987-88 | 1997-98 | 1998-99 |
|---|---|---|---|---|---|
| ఆహార వస్తువులు | 1.7 | 2.3 | 0.4 | 0.5 | 0.2 |
| టెక్స్‌టైల్స్ | 21.3 | 16.5 | 23.6 | 11.5 | 18.6 |
| కాగితం | 4.9 | 3.3 | 4.6 | 1.3 | 0.1 |
| రసాయనాలు మరియు ఎరువులు | 2.9 | 11.3 | 13.5 | 6.0 | 20.8 |
| సిమ్మెంటు | 13.8 | 5.8 | 3.4 | 3.0 | 1.6 |
| లోహాలు మరియు లోహ వస్తువులు | 7.6 | 9.6 | 6.9 | 9.6 | 11.8 |
| యంత్రాలు | 14.1 | 14.7 | 19.2 | - | 2.2 |
| రవాణా మరియు పరికరాలు | 4.7 | 6.9 | 7.3 | 1.7 | 1.6 |
| విద్యుత్ ఉత్పత్తి | 3.2 | 8.5 | 5.6 | 2.2 | 4.7 |
| సేవలు | 5.8 | 1.7 | 0.8 | 50.0 | 27.2 |
| ఇతరములు | 20.0 | 19.4 | 14.7 | 4.1 | 11.2 |
| | 100.0 | 100.0 | 100.0 | 100.0 | 100.0 |

మూలం : UTI వార్షిక నివేదికలు

పట్టిక - 18

రాష్ట్రాల వారిగా యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా సహాయం

మార్చి 31 వరకు

| | రాష్ట్రము | 1981 | 1990 | 1999 |
|---|---|---|---|---|
| 1. | ఆంధ్రప్రదేశ్ | 2.4 | 8.3 | 1.4 |
| 2. | అస్సాం | 0.2 | 0.1 | 0.2 |
| 3. | బీహార్ | 4.1 | 2.4 | 0.4 |
| 4. | గుజరాత్ | 11.7 | 8.8 | 7.4 |
| 5. | హర్యానా | 0.6 | 0.9 | 0.2 |
| 6. | హిమాచల్ ప్రదేశ్ | 0.1 | - | - |
| 7. | జమ్మూ, కాశ్మీర్ | 0.1 | 0.4 | - |

| | | | | |
|---|---|---|---|---|
| 8. | కర్ణాటక | 0.1 | 4.8 | 2.1 |
| 9. | కేరళ | 9.0 | 0.3 | 0.1 |
| 10. | మధ్యప్రదేశ్ | 1.2 | 9.5 | 1.6 |
| 11. | మహారాష్ట్ర | 36.4 | 22.8 | 16.5 |
| 12. | ఒరిస్సా | 1.8 | 3.4 | 0.4 |
| 13. | పంజాబ్ | 1.8 | 1.4 | 0.3 |
| 14. | రాజస్థాన్ | 2.9 | 2.7 | 0.5 |
| 15. | తమిళనాడు | 4.9 | 8.0 | 1.7 |
| 16. | ఉత్తర ప్రదేశ్ | 4.0 | 9.8 | 2.5 |
| 17. | పశ్చిమ బెంగాల్ | 13.2 | 4.7 | 1.5 |
| | ఇతర | 4.4 | 4.7 | 63.2 |
| | మొత్తం | 100.0 | 100.0 | 100.0 |

మూలం : UTI వార్షిక నివేదికలు

ఈ ట్రస్ట్ 1964లో పని ప్రారంభించింది. అప్పటి నుంచి ట్రస్ట్ చేస్తున్న సహాయాన్ని కార్పోరేట్ సెక్టారుకు 1971-1999 వరకు పట్టిక 6లో చూపడం జరిగింది. 1971-81 వరకు ట్రస్ట్ రూ. 249 కోట్లు మంజూరు చేయగా రూ. 184 కోట్లు బట్వాడా చేయుట జరిగింది. 1981-1991లో చేసిన సహాయం అంతకు ముందుచేసిన సహాయానికి 30 రెట్లు అధికంగా ఉంది. అయితే 1991-99 సంవత్సరాలలో చేసిన సహాయం రూ. 42,000 కోట్లు ఉండగా అది అంతకు ముందు సంవత్సరాల కన్నా 5 రెట్లు అధికంగా ఈ దశాబ్దంలో ఉంది. మార్చి 1999 వరకు ట్రస్టు మంజూరు చేసిన మొత్తం, రూ. 55,541 కోట్లు కాగా, బట్వాడా చేసిన మొత్తం రూ. 42,508 కోట్లు. ఇది సుమారు 3/4వ వంతు సహాయాన్ని ఈ ట్రస్ట్ ఉపయోగించుకొంది. ఈ మూడు దశాబ్దాల కాలాలలోను మంజూరు చేసిన మొత్తం, బట్వాడా చేసిన మొత్తం పెరుగుతూ వస్తుందని విశదమౌతుంది.

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా వల్ల ఆర్థిక సమాయం పొందిన వివిధ పరిశ్రమలను పట్టిక 17 తెలియజేస్తుంది. మంజూరైన సహాయంలో అత్యధిక భాగము వస్త్రాలు, రసాయనాలు, లోహాలు, యంత్రాలు మరియు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు 1964-65లో 46 శాతం కాగా, అది 1975-76 సంవత్సరములో 50 శాతం గాను 1983-84లో 63 శాతంగాను పెరిగింది. 1997-98 సంవత్సరంలో మొత్తంలో 50 శాతం సహాయం పొందాయి. అయితే 1998-99లో వస్త్రాలు, లోహాలు మరియు సర్వీసెస్ కలిపి మొత్తంలో 50 శాతం ఈ సంస్థ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. దీనిని బట్టి మనకు విదితమైనది ఏమనగా ప్రణాళికలో నిర్ణయించిన ప్రాధాన్యతలనాధారముగా యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా తన నిధులను మంజూరు చేస్తుంది. ఇది చాలా ప్రజాదరణ పొందిన పెట్టుబడి సంస్థగా పేరు తెచ్చుకొంది. 2000-01 సంవత్సరానికి యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ రంగానికి మంజూరు చేసిన రుణాల మొత్తం రూ. 5970 కోట్ల రూపాయలకు చేరింది.

రాష్ట్రాల వారీగా యూనిట్ ట్రస్ట్ మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని పట్టిక 18 ద్వారా తెలుసుకుందాము. దేశములో వివిధ ప్రాంతాలలో ఉన్న పరిశ్రమలకు ఈ ట్రస్ట్ ఆర్థిక సహాయం చేసి పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడుతుంది. అయితే కొన్ని పారిశ్రామికాభివృద్ధి చెందిన రాష్ట్రాలకు మాత్రమే అత్యధిక సహాయం జరిగింది. పట్టిక ప్రకారం ఐదు రాష్ట్రాలు గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు

మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు మొత్తంలో 70 శాతం సహాయాన్ని పొందగా తకిమా 30 శాతం 16 రాష్ట్రాలకు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు సహాయాన్ని అందించుట జరిగింది. పెద్ద రాష్ట్రాలైన బీహారు, ఉత్తరప్రదేశ్ మరియు మధ్యప్రదేశ్ తక్కువ సహాయాన్ని పొందినాయి. దీనిని బట్టి ఈ ట్రస్ట్ పారిశ్రామికాభివృద్ధి చెందిన రాష్ట్రాలకే ఎక్కువ మొగ్గు చూపిస్తుందని విశదమౌతుంది.

ప్రభుత్వము తీసుకున్న నిర్ణయాల ఆధారంగా దేశములో వెనుకబడి ఉన్న ప్రాంతాలలో పరిశ్రమలను అభివృద్ధి చేయాలని తలచినందున ఈ ట్రస్ట్ సహాయం పారిశ్రామికంగా వెనుకబడిన రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మొత్తం 1981లో 10.3 శాతం ఉండగా అది 1990లో 27.6% శాతంగా పెరుగుదలను మనము పట్టిక 18 ద్వారా గమనించగలము. అయితే అభివృద్ధి పథములో ఉన్న రాష్ట్రాలు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ మరియు పశ్చిమ బెంగాల్‌లో 1981లో 72.3 శాతం ఉండగా అది 1990లో 50.6 శాతానికి తగ్గింది. దీనికి ప్రభుత్వ నిర్ణయాలే ప్రధాన కారణమని చెప్పవచ్చు. దేశములో ఉన్న వివిధ ప్రాంతాల మధ్య అసమానతలను తగ్గించుటలో ఈ ట్రస్ట్ ప్రభుత్వ నిర్ణయాలకు బాసటగా నిలుస్తుంది. ఈ మధ్య కాలంలో మనము ఒక వినూతన మార్పును గమనించవచ్చు. అదేమనగా 31 మార్చి 1999 నాటికి ఈ ట్రస్ట్ మంజూరు చేసిన రుణంలో 60 శాతం కేంద్ర పాలిత ప్రాంతాలకే చెందటం గమనార్హం.

విమర్శలు : యూనిట్ ట్రస్ట్ గణనీయ ప్రగతిని సాధించినప్పటికి అది కొన్ని విమర్శలను ఎదుర్కొంటుంది.

1. యూనిట్లు కొనుగోలు, అమ్మకాల వ్యవహారాలు ముఖ్యముగా పెద్ద పట్టణాలకే పరిమితమగుట. కావున సంస్థ కార్యకలాపాలను దేశ వ్యాప్తంగా విస్తరించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

2. ఈ సంస్థ పెట్టుబడి విధానం సక్రమంగా, సవ్యంగా లేదు. స్థిరాదాయం వచ్చు సెక్యూరిటీలనే ఈ సంస్థ కొనుగోలు చేయుచున్నది. ఈ విధానం అభిలషణీయం కాదు. కావున పెట్టుబడి విధానంలో మార్పు రావాలి.

3. ఈ సంస్థ ఖర్చుల నిమిత్తం, లాభాల్లో 12 శాతం వాడుచున్నారు. ఇతర దేశాలలోని పెట్టుబడి ట్రస్టుల ఖర్చుల నిష్పత్తితో పోల్చిన ఇది చాలా ఎక్కువ. కావున అనవసర ఖర్చులను ఈ సంస్థ తగ్గించుకోవలె.

4. ఈ సంస్థ లభించిన లాభాలలో ఎక్కువ శాతం వాటాదారులకు పంచిపెట్టడం వలన పునఃపెట్టుబడికి కావలసిన ఆర్థిక వనరులు చాలా తక్కువగా ఉన్నాయి. ఈ సంస్థ ఆర్థిక పటిష్టత చాలా తక్కువగా ఉన్నది.

5. యూనిట్‌దారులకు ఈ సంస్థ కార్యకలాపాల గురించి సమగ్రమైన సమాచారం తెలియుటలేదు.

6. యూనిట్‌దారులకు ఈ సంస్థ కార్యకలాపాల గురించి సమగ్రమైన సమాచారం లభ్యం కావటం లేదు.

7. యూనిట్ అమ్మకం ధర విధానంలో గణనీయమైన మార్పు అవసరం. ఈ సంస్థ యూనిట్లను తక్కువ విలువకు అమ్ముట ద్వారా భారీ ఎత్తున పెట్టుబడిదారులను ఆకర్షించవచ్చును.

8. ప్రభుత్వం తన వనరులలో అతి తక్కువ భాగాన్ని ఈ సంస్థలో పెట్టుబడి పెట్టుచున్నది. అధిక పరిమాణంలో పెట్టుబడి పెట్టుట ఆవశ్యకము.

9. యూనిట్ ట్రస్ట్ మీద 'ట్రస్ట్' ప్రజలలో సన్నగిల్లుతుంది. UNIT 65 స్కీమ్ వైఫల్యం, శిశు బహుమాన ప్రణాళిక మొదలైన స్కీములను నిర్వహించలేకపోవుట వలన యూనిట్‌దారులకు డబ్బు వాపసు చేయుట జరిగింది.

పై విమర్శలున్నప్పటికి యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా శ్లాఘనీయమైన అభివృద్ధిని సాధించినదని, భారత పారిశ్రామికాభివృద్ధిలో గణనీయమైన పాత్రను నిర్వహిస్తున్నదని నిస్సందేహంగా చెప్పవచ్చు.

## 9.11. సారాంశము :

పెరుగుతున్న పారిశ్రామిక సంస్థల దీర్ఘకాలిక ద్రవ్య అవసరాలు తీర్చుటకు, క్రొత్త పరిశ్రమలను స్థాపించి మరియు అభివృద్ధి పరచుటకు భారతదేశములో ప్రభుత్వ ప్రోత్సాహముతో, రిజర్వ్ బాంకు సహకారంతో ప్రత్యేక పారిశ్రామిక సంస్థలను స్థాపించడం జరిగింది. వీటిని ప్రత్యేకలక్ష్యాలతో ప్రారంభించారు.

భారత పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ. దీని యొక్క ప్రధానోద్దేశం దేశ పారిశ్రామిక సంస్థలకు దీర్ఘకాలిక, మధ్యకాలిక రుణాలను సత్వరం సమకూర్చుట.

పారిశ్రామిక పరపతి పెట్టుబడుల సంస్థ : ఇది ప్రధానంగా పారిశ్రామిక సంస్థలకు రిస్క్ మూలధనంను సమకూర్చుటకు స్థాపించిన ప్రైవేటు రంగానికే పరిమితమైన సంస్థ.

పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు : దీర్ఘకాలిక మరియు మధ్యకాలిక రుణాలు అందజేయుటలో అత్యున్నత బ్యాంకు (Apex) బ్యాంకుగా దీనిని స్థాపించారు. ఈ సంస్థ ఇతర ద్రవ్య సమాయక సంస్థల కార్యకలాపాలను సమన్వయం చేయును.

భారత పారిశ్రామిక పెట్టుబడి బ్యాంకు (పారిశ్రామిక పునర్నిర్మాణ బ్యాంకు) : ఇది పరిశ్రమల పునరుద్ధరణ, పునరావాసం మరియు పారిశ్రామిక అభివృద్ధి విత్తం సమకూర్చే బ్యాంకు.

రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థలు : రాష్ట్రాలలో పరిశ్రమలకు దీర్ఘకాలిక రుణ సహాయం చేసే సంస్థలు.

భారత చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు : దేశంలో ఉన్న చిన్న తరహా పరిశ్రమలకు ద్రవ్య సహాయం అందించే బాంకు

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా : ప్రజలలో వారి చిన్న పొదుపు మొత్తాలకు భద్రత కలిగి లాభదాయకమైన పెట్టుబడులలో పెట్టే అవకాశం, పారిశ్రామికీకరణ సౌభాగ్యాన్ని అందరు పాలుపంచుకొను విధం దీని ఉద్దేశం. భారతదేశములో పారిశ్రామికాభివృద్ధి మరియు పారిశ్రమల స్థాపన, నిర్వహణలో ప్రభుత్వ పాత్ర అనిర్వచనీయం. వివిధ ప్రాంతాల అభివృద్ధికి, వివిధ ప్రజలు పారిశ్రామిక ప్రగతిలో పాలు పంచుకొనే అవకాశం ప్రభుత్వం కల్పించడం ద్వారా దేశంలో పారిశ్రామికాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుంది.

## 9.12. ముఖ్య పదాలు

1. రీఫైనాన్స్ : ఇతర ఆర్థిక సహాయ సంస్థలు పరిశ్రమలకిచ్చే అప్పులపై ఋణాలు ఇస్తుంది. (ఇచ్చిన ఋణాలను, బాంకు నుండి తిరిగి ఋణం పొందటం)
2. యూనిట్లు : రూ. 10లు ముద్రిత మూల్యం కలిగిన యూనిట్లు (ప్రజలు పొదుపు చేసిన సొమ్మును ప్రాగుచేయడానికి, ఉత్పత్తి రంగంలో వినియోగించడానికి ఉపయోగిస్తారు. యూనిట్ల అమ్మకం ధర ఎప్పటికప్పుడు ప్రకటితమౌతు వస్తుంది.
3. పెట్టుబడి ట్రస్టు : పారిశ్రామిక సంస్థలలో పెట్టుబడి పెట్టుటకు ఏర్పడిన ఒక పెట్టుబడి కంపెనీ.

## 9.13. నమూనా ప్రశ్నలు :

1. భారతదేశములో పరిశ్రమల అభివృద్ధికి కావలసిన విత్తమును సమకూర్చుటలో విత్త సంస్థల యొక్క పాత్రను విమర్శనాత్మకంగా మందింపుము ?
2. భారతదేశ పారిశ్రామికాభివృద్ధిలో విత్త సంస్థల పాత్రను వివరించుము ?
3. పారిశ్రామిక విత్త అవసరాలు - ప్రభుత్వ పాత్రను వివరించుము ?
4. రాష్ట్ర ద్రవ్య సహాయక సంస్థల యొక్క ఉద్దేశాలు, విధులను గూర్చి వివరింపుము ?

5. ప్రైవేటు రంగంలో పరిశ్రమల అభివృద్ధికి పారిశ్రామిక పరపతి మరియు పెట్టుబడి సంస్థ యొక్క పాత్రను వివరించుము ?

6. పారిశ్రామిక విత్త సహాయం అందించుటలో యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యొక్క పాత్రను చర్చించుము ?

## 9.14. చదువదగిన గ్రంథాలు


1. ఆర్.యమ్. శ్రీవాత్సవా, దివ్యానిగమ్, మేనేజ్‌మెంటు ఆఫ్ ఇండియన్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్, హిమాలయ పబ్లిషింగ్ హౌస్, ముంబాయి 2004.

2. రుద్దర్ దత్, కె.పి.యమ్. సుందరం, ఇండియన్ ఎకానమి, యస్. చాంద్ కంపెనీ, న్యూఢిల్లీ 2004.


డా॥ కె. పరమేశ్వరరావు

పాఠం - 10

# భారత పారిశ్రామిక విత్తంలో నూతన అభివృద్ధి పోకడలు

## 10.0 లక్ష్యం

ఈ పాఠ్యభాగం చదివిన తరువాత మీరు ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు

- ☆ దీర్ఘకాలిక విత్తాన్ని సమకూర్చే సంస్థలు
- ☆ ప్రత్యేక విత్త సంస్థలను గూర్చి
- ☆ పెట్టుబడి సంస్థలు ఏ విధంగా విత్త సహాయం చేస్తున్నాయో తెలుసుకోవడం
- ☆ విత్త సహాయంలో రాష్ట్రస్థాయి సంస్థల యొక్క పాత్ర
- ☆ పారిశ్రామిక విత్తంలో నూతన అభివృద్ధి పోకడలు
- ☆ పరిశ్రమలకు పరపతినందించుటలో వివిధ సంస్థలు

విషయసూచిక :


10.1 ఉపోద్ఘాతము

10.2 భారతదేశంలో పారిశ్రామిక విత్త సంస్థలు

10.3 దీర్ఘకాలిక విత్త అవసరాలు - వివిధ సంస్థలు

10.4 పరిశ్రమలకు విత్త సదుపాయాలు

10.5 ప్రత్యేక విత్త సంస్థలు

10.6 విత్త సంస్థలు - వివిధ అభివృద్ధి కార్యక్రమాలు

10.7 పెట్టుబడి సంస్థలు

10.8 ఎగుమతి - దిగుమతి బ్యాంకు

10.9 వివిధ విత్త సేవలు

10.10 పరిశ్రమలకు పరపతినందించే వివిధ ఆర్థిక సంస్థలు

10.11 సారాంశము

10.12 కఠినపదాలు

10.13 నమూనా ప్రశ్నలు

10.14 చదువదగిన గ్రంథాలు

## 10.1 ఉపోద్ఘాతము

ఈ పాఠ్యభాగంలో భారత పారిశ్రామిక దీర్ఘకాలిక విత్త అవసరాలు, వాటిని సమకూర్చే సంస్థలు, పెట్టుబడి సంస్థలు, రాష్ట్రస్థాయి సంస్థల ద్వారా సమకూర్చే విత్త సహాయం. పరిశ్రమలు విత్తం సమకూర్చడంలో నూతన అభివృద్ధి పోకడలు గూర్చి వివరించడమైనది.

## 10.2 భారతదేశంలో పారిశ్రామిక విత్త సంస్థలు :

రెండవ ప్రపంచ యుద్ధము తర్వాత దేశాలలో పారిశ్రామికాభివృద్ధి ఎంతో ప్రభావము చూపింది. అయితే ఉన్న పారిశ్రామిక సంస్థలు పాత యంత్రాలతో ఉత్పత్తి చేయలేక సతమతమౌతున్నాయి. అట్టి పరిస్థితులలో నూతన యంత్రాలను, నూతన ఉత్పత్తి పద్ధతులను పరిశ్రమలలో ప్రవేశపెట్టుటకు, ఖాయిలా పడిన పరిశ్రమలను పునరుద్ధరణ చేయవలసిన ఆవశ్యకత గుర్తెరిగి భారత ప్రభుత్వము పరిశ్రమల అభివృద్ధికి కంకణం కట్టుకొని పెద్ద పారిశ్రామిక సంస్థల విత్త అవసరాలను తీర్చుటకు వివిధ ఆర్థిక సహాయక సంస్థలను ప్రభుత్వం నెలకొల్పింది. అవి : భారత పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ (IFCI) 1948, పారిశ్రామిక పరపతి పెట్టుబడి సంస్థ (ICICI) 1955లో, భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (IDBI) 1964లో, భారత పరిశ్రమల పునర్నిర్మాణ బ్యాంకు (IRBI) 1971లోను, భారత పరిశ్రమల పునర్నిర్మాణ బ్యాంకు (IRBI) 1985లోను, భారత పరిశ్రమల పెట్టుబడుల బ్యాంకు (IIBI) 1997లోగా పేరును మార్చుట జరిగింది. త్వరితగతిని పారిశ్రామికాభివృద్ధి జరుగుటకుగాను రిస్ కేపిటల్ మరియు టెక్నాలజీ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను (RCTF) జనవరి 1988, టెక్నాలజీ అభివృద్ధి మరియు ఇన్ఫర్మేషన్ కంపెనీల లిమిటెడ్ (TDICI) జూలై 1988 ను మరియు టూరిజయం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (TFCI) ఫిబ్రవరి 1, 1989న స్థాపించుట జరిగింది. పారిశ్రామికాభివృద్ధితోపాటు ప్రాంతీయాభివృద్ధి జరగాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రస్థాయిలో ఆర్థిక సంస్థలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్ర ద్రవ్య సహాయక సంస్థలు (SFC's), రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థలు, ఇవియే కాక (SIDC's) పెట్టుబడి సంస్థలు కూడా పారిశ్రామిక అభివృద్ధికి ఇతోధికంగా విత్త సహాయాన్ని అందిస్తున్నాయి. అవి యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా UTI (1964), జీవిత భీమా కార్పొరేషన్ LIC (1956), మరియు జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ GIC (1973, జనరల్ ఇన్సూరెన్స్ చట్టం 1972 ప్రకారం). మరియు ఎగుమతి, దిగుమతుల బ్యాంకు (EXIM BANK) ను 1982లో స్థాపించుట జరిగింది.

## 10.3 దీర్ఘకాలిక విత్త అవసరాలు :

పరిశ్రమలకు దీర్ఘకాలిక విత్తాన్ని సమకూర్చుటలోను, ఉద్యమదారులకు సలహాలు ఇచ్చుటయందు ఆర్థిక సహాయక సంస్థలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. పరిశ్రమల విస్తరణకు, పునర్నిర్మాణానికి, నూతన వెంచర్స్‌ను ప్రారంభించుటయందు, ఆధునీకరణ బహుముఖ అభివృద్ధికి ఆర్థిక సంస్థలు ప్రముఖ పాత్రను పోషించుచున్నాయి. వివిధ అభివృద్ధి పథకాలకు ప్రత్యక్షముగాను, పరోక్షముగాను కూడా తోడ్పడుతున్నాయి.

భారతదేశములో దీర్ఘకాలిక ఋణాలు అందించుటకుగాను ప్రత్యేక సంస్థలు శిఖరాగ్ర సంస్థలుగా పేరొందినవి. అవి IDBI మరియు SIDBI. రీఫైనాన్స్ సదుపాయం ఇతర సంస్థలకు EXIM బ్యాంకు ఎగుమతులు, దిగుమతులను ప్రోత్సహించుచున్నది.

**దీర్ఘకాలిక రుణాలు**

- పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ IFCI (1948)
- పరపతి మరియు పెట్టుబడుల సంస్థ ICICI (1955)
- భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు IDBI (1964)
- భారత పరిశ్రమల పునర్నిర్మాణ బ్యాంకు / భారత పారిశ్రామిక పెట్టుబడి బ్యాంకు } IIBI (1997)
- రాష్ట్ర ద్రవ్య సహాయక సంస్థలు (SFC's) (1951)
- రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థలు (SIDC's) (1960)
- జీవిత భీమా సంస్థలు LIC (1956)
- యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా UTI (1964)
- జనరల్ భీమా కార్పొరేషన్ GIC (1972)
- ఎగ్జిమ్ బ్యాంకు (ఎగుమతులు - దిగుమతులు బ్యాంకు) EXIM (1982)

**10.3.1. పబ్లిక్ సెక్టారు : టెర్మ్ లెండింగ్ సంస్థలు** : భారతదేశంలో స్వాతంత్ర్యానంతరం అభివృద్ధి బ్యాంకులు పారిశ్రామిక విత్తం సమకూర్చుటలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. వీటిని ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చు.

ఎ) భారతదేశ అభివృద్ధి బ్యాంకులు

1. IDBI
2. IFCI
3. ICICI
4. SIDBI
5. IIBI

బి) ప్రత్యేక విత్త సంస్థలు

- RCTC
- TDICI
- TFCI

సి) పెట్టుబడి సంస్థలు

1. UTI
2. LIC
3. GIC

డి) రాష్ట్రస్థాయి సంస్థలు

1. SFC's
2. SIDC's

## 10.4 పరిశ్రమలకు విత్త సదుపాయాలు :

వివిధ ఆర్థిక సంస్థలు పరిశ్రమలకు కల్పిస్తున్న విత్త సదుపాయాలు, పరిశ్రమల అభివృద్ధికి ఏ విధంగా సహాయం చేస్తున్నాయో చూడగలము.

| కల్గించే సదుపాయాలు | | బ్యాంకులు |
|---|---|---|
| Seed మూలధనం | : | ఐ.డి.బి.ఐ, ఐ.ఎఫ్.సి.ఐ, ఐ.సి.టి.సి.ఐ, యస్.టి.డి.బి.ఐ మరియు యస్.ఎఫ్.సీస్ |
| రీఫైనాన్స్ | : | ఐ.డి.బి.ఐ, ఎగ్జిమ్ బ్యాంకు |
| టెర్మ్‌లోనులు | : | ఐ.డి.బి.ఐ, ఐ.ఎఫ్.సి.ఐ, ఐ.ఆర్.బి.ఐ, యస్.ఐ.డి.బి.ఐ, ఎఫ్.సీస్ మరియు ఎగ్జిమ్ బ్యాంకు |
| మెషినరీ లోనులు | : | ఐ.ఎఫ్.సి.ఐ, ఐ.సి.ఐ.సి.ఐ మరియు యస్.ఐ.డి.బి.ఐ. |
| నిర్వహణ మూలధనం | : | బ్యాంకులు, యస్.ఎఫ్.సి |
| సబ్సిడీలు మరియు ఎయిడ్ | : | కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు |

దేశములో పారిశ్రామికీకరణ త్వరిత గతిని సాధించుటకు, పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు ఎపెక్స్ బ్యాంకుగా ఉంటూ ఇతర ద్రవ్య సహాయక సంస్థల కార్యకలాపాలను సమన్వయం చేస్తూ దేశ పారిశ్రామికాభివృద్ధిలో ప్రధానపాత్ర వహిస్తుంది.

1. త్వరితగతిని పారిశ్రామికాభివృద్ధి
2. సంతులిత ప్రాంతీయాభివృద్ధి
3. స్వయం - సహాయకత్వం
4. ఉద్యోగ అవకాశాలను కల్పించుట
5. ఆదాయ - సంపదలను సమానంగా పంచడం

**10.4.1. పారిశ్రామిక విత్త సహాయక సంస్థలు :** పారిశ్రామిక విత్త సహాయ సంస్థలను ఈ క్రింది విధంగా చూడవచ్చు. భారతదేశములో ఉన్న విత్త సంస్థలు, రాష్ట్ర స్థాయిలో ఉన్న విత్త సంస్థలు.

పారిశ్రామిక విత్త సంస్థలు

భారతదేశములో ఉన్న

| విత్త సంస్థలు | పెట్టుబడి సంస్థలు | ప్రత్యేక ఇతర విత్త సంస్థలు | రాష్ట్రస్థాయి విత్త సంస్థలు | |
|---|---|---|---|---|
| IFCI (1948) | LIC (1956) | EXIM BANK (1982) | SFC's (18) | SIDC's (28) |
| ICICI* (1955) | UTI (1964) | | | |
| IDBI (1964) | GIC & Four others (1972) | | | |
| IIBI** (1964) | | | | |
| IDBI (1990) | | | | |

*భారత పారిశ్రామిక పరపతి మరియు పెట్టుబడి సంస్థను 2002లో భారత పారిశ్రామిక పరపతి మరియు పెట్టుబడి బ్యాంకులో విలీనం చేసినారు.

**భారత పరిశ్రమల పునర్నిర్మాణ బ్యాంకు (IRBI) 1985 దీనిని భారత పారిశ్రామిక పెట్టుబడి బ్యాంకుగా 1997లో పేరు మార్చారు.

## 10.5. ప్రత్యేక విత్త సంస్థలు :

భారతదేశములో ఆర్థిక రంగంలో 1980 మధ్య కాలములో నిర్మాణాత్మక మార్పులు చోటు చేసుకున్న నేపధ్యంలో ఆర్థికావశరాలను తీర్చే ఉద్దేశ్యంతో కొత్త సంస్థలు రిస్క్ కేపిటల్, వెంచర్ కేపిటల్, టూరిజం ఫైనాన్స్‌లు మొదలైనవి. ఈ సంస్థలు ఇంకా తొలిదశలోనే ఉన్నాయి. ఈ సంస్థలు గూర్చి క్లుప్తంగా తెలుసుకుందాం.

**10.5.1.** రిస్క్ కేపిటల్ మరియు టెక్నాలజీ కార్పొరేషన్ లిమిటెడ్ : Risk Capital and Technology Corporation Ltd., (RCTC) (IFCI వెంచర్ కేపిట్ ఫండ్స్ IFCF)

మార్చి 1975లో IFCI రిస్క్ కేపిటల్ ఫౌండేషన్‌ను ప్రవేశపెట్టింది. నూతన ఉద్యమదారులకు సాంకేతిక నిపుణులకు, వృత్తిపై ఆధారపడి పరిశ్రమల యొక్క ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి వడ్డీ లేకుండాగాని లేదా తక్కువ వడ్డీకి గాని రుణాలిస్తుంది. రిస్క్ కేపిటల్ ఫౌండేషన్‌ను 1988లో రిస్క్ కేపిటల్ మరియు టెక్నాలజీ కార్పొరేషన్‌గా మార్చడం జరిగింది. ఇది మూడు స్కీముల ద్వారా పారిశ్రామిక రంగానికి ఆర్థిక సహాయం చేస్తుంది. అవి (1) రిస్క్ కేపిటల్ స్కీము, (2) టెక్నాలజి డవలప్‌మెంట్ స్కీమ్, (3) వెంచర్ కేపిటల్ పథకం, (4) ఆర్.సి.టి.సి. టెక్నాలజి విత్తాన్ని అందజేస్తుంది.

1. నూతన టెక్నాలజీలు, వస్తువులు, ప్రాసెస్, మార్కెట్ సేవలు టెక్నాలజి అప్‌గ్రేడేషన్, ఎనర్జీ కన్సర్వేషన్ (శక్తి సంరక్షణ)
2. దేశ, విదేశాల కన్సల్టెన్సీల యొక్క ఖర్చులను
3. వ్యాపార రిసెర్చి మరియు అభివృద్ధి కార్యక్రమాలను స్పాన్సర్ చేయడం.

ఈ సంస్థ రిస్క్ మూలధనాన్ని మార్చి 1998 వరకు సమకూర్చిన విత్తం రూ. 150 కోట్లు నుండి రూ. 300 కోట్ల వరకు, మధ్య మరియు భారీ ప్రాజెక్టుల కోసం (మార్చి 1998) వరకు మంజూరు చేయగా, అది రూ. 100 కోట్లు బట్వాడా చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టులు కొత్త టెక్నాలజి, కొత్త ప్రాజెక్టులవి కావచ్చు. ఇవి వ్యాధి నిరోధక మందులు, రేడియో పేగింగ్ సిస్టమ్, పే ఫోన్లు, కేల్షియం సిలికేటు ఇటుకలు, గ్రానైట్ మరియు మార్బుల్ ప్రాసెసింగ్ యంత్రాలు మొదలైనవి.

రిస్క్ కేపిటల్ టెక్నాలజీ ఫండ్ ద్వారా మంజూరు చేసిన రుణాలు ఎక్కువ రిస్క్‌తో కూడుకున్న టెక్నాలజీ ప్రాజెక్టులు ఆర్టిఫిషియల్ ఇంటలిజన్స్, సాఫ్ట్‌వేర్ త్రీ డైమన్షనల్ కంప్యూటర్ ఎనిమేషన్, సాఫ్ట్ వేర్ ఫర్ లోకల్ ఏరియా నెట్‌వర్క్, డిజిటల్ పాంట్, డిజిటైజర్స్, విద్యారోబోట్స్, హైబ్రిడ్ విత్తనాలు మొదలైనవి.

వెంచర్ కేపిటల్ పథకంలో రిస్క్ కేపిటల్ ఎండ్ టెక్నాలజి ఫౌండేషన్ (RCTF) కంపెనీల అభివృద్ధి మరియు కొత్త టెక్నాలజిల వ్యాపారీకరణ, కొత్త వస్తువులను మరియు సేవలను అందించుటకు గాను సహాయం చేయును. RCTF ను మరల పేరు మార్చారు. ఐ.ఎఫ్.సి.ఐ. వెంచర్ కేపిటల్ ఫండ్స్.

**10.5.2.** టెక్నాలజి అభివృద్ధి మరియు సమాచార కంపెనీ లిమిటెడ్ (TDICI) ఐ.సి.ఐ.సి.ఐ. వెంచర్ (పూర్వము దీనిని TDICI గా పిలిచేవారు)

టెక్నాలజి అభివృద్ధి మరియు సమాచార కంపెనీ ఇండియా లిమిటెడ్‌ను (July1988) టెక్నాలజి వెంచర్ ఆర్థిక సంస్థ మార్చి 2000 సంవత్సరంలో TDICI సుమారు 350 కంపెనీలకు రమారమి రూ. 500 కోట్లు ఆర్థిక సహాయం చేసింది. TDICI సహాయం చేసిన పారిశ్రామిక యూనిట్లు, కంప్యూటర్స్‌కి సంబంధించినవి, రసాయనాలు, పోలిమర్స్, డ్రగ్స్, డయగ్నోస్టిక్స్ మరియు వ్యాక్సినేషన్, బయోటెక్నాలజీ,

ఎలక్ట్రికల్ / ఎలక్ట్రానిక్స్ / టెలికమ్యూనికేషన్, పర్యావరణ ఇంజనీరింగ్, సాంప్రదాయేతర శక్తి (నాన్ కన్వెంక్షనల్ ఎనర్జీ) మొదలైనవి. నేడు దీనిని ICICI వెంచర్ ఫండ్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్. ఐ.సి.ఐ.సి.ఐ వెంచర్ ఫండ్ 2000-01 సంవత్సరంలో మంజూరు చేసిన రుణాలు రూ. 230 కోట్లు కాగా రూ. 190 కోట్లు బట్వాడా చేయడం జరిగింది.

**10.5.3. : టూరిజమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (Tourism Finance Corporation of India - TFCI) (1989):**

ఈ సంస్థ ఫిబ్రవరి 1, 1989 లో పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా కంపెనీల చట్టం ద్వారా IFCI, భారతదేశ ఆర్థిక సంస్థలు మరియు బ్యాంకులు, కలిస్తే చెల్లించిన మూలధనం రూ. 50 కోట్లుతో పర్యాటకరంగ అభివృద్ధికై ప్రత్యేక ఆర్థిక సంస్థగా స్థాపించుట జరిగింది. సాధారణ పర్యాటక ప్రదేశాల అభివృద్ధియే కాక, విదేశీయులను ఆకట్టుకొనే విధంగా కొత్త ప్రాజెక్టులను నెలకొల్పవలె. ఎమ్యూజ్‌మెంటు పార్కులు, రోప్‌వేలు, అద్దెకి కార్లు, నీటి రవాణాలో పెర్రిస్‌ను ఏర్పాటు చేయుట. టి.ఎఫ్.సి.ఐ మార్చి 2000లో మంజూరు చేసిన మొత్తం రూ. 1940 కోట్లు అయితే బట్వాడా చేసిన మొత్తం రూ. 1,150 కోట్లు కాగా, ఈ సంస్థ 2000-01 సంవత్సరానికిగాను మంజూరు చేసిన మొత్తం రూ. 106 కోట్లు అయితే బట్వాడా చేసిన మొత్తం రూ. 61 కోట్లు. ఈ సంస్థ టూరిజమ్ పరిశ్రమకు కావలసిన విత్త సదుపాయాలను టూరిజమ్ అభివృద్ధికి కావలసిన ఇతర కార్యక్రమాలకు కావలసిన వసతులు మరియు సేవలకు గాను ఈ సంస్థ ఆర్థికావసరాలు సమకూరుస్తుంది.

## 10.6. విత్త సంస్థలు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు :

ఆర్థిక సంస్కరణ అమలులోనికి వచ్చిన తరువాత మార్చి 1991 నుండి ప్రభుత్వం పారిశ్రామిక పెట్టుబడి బ్యాంక్ ఆఫ్ ఇండియా పై ఉన్న 60 శాతం రుణాలను వ్యాధిగ్రస్త పరిశ్రమలకు ఇవ్వాలనే నిబంధనను తొలగించి పూర్తిస్థాయి ఆర్థిక బ్యాంకుగా చేయబడింది. ఈ బ్యాంకు వివిధ రకాలైన సర్వీసెస్‌లను అందజేయుటయేకాక, రుణాలను అందజేయుటలోను, చిన్న పరిశ్రమలకు సహాయం చేయుటలోను ఈ సంస్థ విశేష కృషి చేస్తుంది.

ఇటీవల కాలంలో ఐ.ఎఫ్.సి.ఐ. కొత్త అభివృద్ధి పథకాలను ప్రారంభించినది. అవి,

1. మహిళా వ్యవస్థాపకుల వడ్డీ సబ్సిడీ పథకం
2. చిన్న తరహా పరిశ్రమలకు మార్కెటింగ్ సహాయాన్ని అందించేందుకు సంప్రదింపు ఫీజు సబ్సిడీ
3. చిన్న తరహా అనుబంధ సంస్థల ఆధునీకరణ ప్రోత్సాహక పథకం
4. చిన్న మధ్య తరహా సంస్థలలో కాలుష్య నియంత్రణ పథకం
5. చిన్న మధ్య తరహా సంస్థలలో కాలుష్య నియంత్రణ పథకం మొదలైనవి. వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తుంది.

చిన్న తరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్ని అందించడానికి ఐ.డి.బి.ఐ ప్రత్యేక స్థానం ఇస్తుంది. ఇందులో భాగంగానే మే 1986లో రూ. 5 లక్షల వ్యయాన్ని మించకుండా స్థాపించబడిన చిన్న తరహా ఉత్పత్తి పరిశ్రమలకు ఈక్విటీ రూపంలో ఆర్థిక సహాయం అందించేందు కోసం ఈక్విటీ నిధి పథకాన్ని (NEFS) ప్రారంభించింది. ఈ పథకాన్ని ఐ.డి.బి.ఐ జాతీయ బ్యాంకుల ద్వారా అమలు చేస్తుంది.

ఐ.డి.బి.ఐ. సింగిల్ విండో సహాయ పథకాన్ని ప్రవేశపెట్టడం ద్వారా చిన్న తరహా సంస్థలకు టర్మ్ లోన్లు, సౌకర్యాన్ని కలిగిస్తుంది. వివిధ రంగాలలో నిష్ణాతులైన వ్యక్తులతో ఐ.డి.బి.ఐ ఒక వాలంటరీ ఎగ్జిక్యూటివ్ కార్పొరేషన్ సెల్ (VECC) ను ఏర్పర్చింది. దీని ద్వారా చిన్న తరహా పరిశ్రమలకు కావలసిన కన్‌సెల్టెన్సీ సౌకర్యాన్ని కల్పిస్తుంది.

**10.6.1. భారత చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు (SIDBI) :** చిన్న తరహా రంగానికి ఆర్థిక, ఆర్థికేతర సహాయాన్ని పెంపొందింపజేసే ఉద్దేశంతో అక్టోబరు 1989 లో పార్లమెంటు ప్రత్యేక చట్టం ద్వారా సిడ్బి (SIDBI) ఏర్పరచబడింది. ఇది IDBI కి అనుబంధ బ్యాంకుగా (1990 నుండి) పని చేస్తుంది. సిడ్బి అధీకృత మూలధనం రూ. 250 కోట్లు. దీనిని రూ. 1000 కోట్ల వరకు పెంచుకునే అవకాశం వుంది.

విధులు : ఇప్పటికే స్థాపించబడిన యూనిట్ల సాంకేతికతను పెంపొందించడానికి, నవీకరణ చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టడం, స్వదేశీ, విదేశీ మార్కెట్లలో ఎస్.ఎస్.ఐ. యూనిట్లు (SSI)ఉత్పత్తి చేసిన వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యాలను పెంపొందింపచేయడం మరియు సెమీ అర్బన్ ప్రాంతాలలో ఉద్యోగావకాశములను కల్పించగల ఎస్.ఎస్.ఐ. (చిన్న తరహా పరిశ్రమలు) లను అభివృద్ధి చేయడం ద్వారా పట్టణ ప్రాంతాలకు ప్రజల వలసలను నిరోధించడం. సిడ్బి చిన్న తరహా పరిశ్రమలకు తన ఆర్థిక సహాయాన్ని, ఎస్.ఎఫ్.సి, ఎస్.ఐ.డి.సి, వాణిజ్య బ్యాంకుల ద్వారా అందిస్తుంది.

**10.6.2.** రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ **(SIDC) :** రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యం కింద పారిశ్రామికాభివృద్ధి కోసం ఎస్.ఐ.డి.సిలు ప్రారంభించుట జరిగింది. ఇవి అందించే సహాయం, కాలపరిమితి లోన్లు (టర్మ్ లోన్లు), అండర్ రైటింగ్, వాటాలు, డిబెంచర్లలో చందాలు, గ్యారెంటి రూపంలో ఉంటుంది. ఇవే కాకుండా ప్రమోషన్ కార్యకలాపాలైన సాధ్యాసాధ్యాల నివేదికల రూపకల్పన, పారిశ్రామిక సర్వేలు, వ్యవస్థాపకత్వ అభివృద్ధి పథకాలు పారిశ్రామిక వాడల అభివృద్ధి సేవల ప్యాకేజీలైన, సాంకేతిక మార్గదర్శకత్వం, ప్లాంటు స్థల నిర్ణయంలో సహాయం, వివిధ ఏజన్సీలతో సమన్వయ పరచడం మొదలైన సౌకర్యాలను కలిగిస్తుంది. నేడు దేశంలో 28 SIDC లు ఉన్నాయి.

## 10.7. పెట్టుబడి సంస్థలు :

**10.7.1.** యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా **(UTI - 1964) :** మధ్యతరగతి, తక్కువ ఆదాయ వర్గాల ప్రజలలో పొదుపును, పెట్టుబడులుగా పెట్టి అవకాశం కల్పించడం, తద్వారా పెట్టుబడులను పరిశ్రమల అభివృద్ధికి వినియోగించి పారిశ్రామికాభివృద్ధి వలన వచ్చిన లాభాలను, సౌభాగ్యాన్ని అందరికి పంచేటట్లు చేయడం ఈ ట్రస్ట్ యొక్క ప్రధానోద్దేశం.

భారత ప్రభుత్వం UTI చట్టం ద్వారా రెండు స్కీములను ప్రవేశపెట్టింది. అవి UTI-1, UTI-2. UTI : US 64 స్థిరమైన ఆదాయాన్ని చేకూర్చే యూనిట్ స్కీమ్ 64ను రూపొందించింది. ప్రభుత్వం ఈ స్కీమ్‌లో ఉన్న యూనిట్లను బాండ్ల కింద మార్చుకొనే వీలు కల్పించి 6.75 శాతం వడ్డీ రేటును పెట్టుబడి / కొనుగోలుదారులు మే 2003 నుండి పొందుతున్నారు. అయితే UTI-1 స్కీములో 21 స్కీములను ప్రవేశపెట్టి, ప్రభుత్వ హామీగా గల ఎక్కువ ఆదాయాన్ని వచ్చే ఏర్పాట్లు చేయడమైనది. దీని వలన పెట్టుబడి దారులకు భద్రత కల్పించినదై ఉంటుంది. ఈ మధ్య కాలంలో ఈ స్కీమ్ ఒడిదుడుకులకు లోనై పెట్టుబడిదారులకు మనస్థాపం కల్గించింది.

UTI - 2 స్కీమ్ మ్యాచ్యువల్ ఫండ్ స్కీమ్‌తో NAV (Net Asset Values) ఆధారిత స్కీములు - ఈ స్కీమ్‌లు ఏ విధమైన ఒడిదుడుకులు ఎదుర్కొనలేదు. UTI ప్రజల పొదుపులకు నమ్మకంగా, భద్రత కల్పించడంలో ఎంతగానో కృషి చేస్తూంది.

ఇతర పెట్టుబడి సంస్థలు :

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా సేకరించిన పెట్టుబడులను పరిశ్రమల సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టే సంస్థ ఒక్కటే కాకుండా ఇంకా రెండు పెట్టుబడి సంస్థలను ప్రముఖంగా చెప్పవచ్చు. అవి భారత జీవిత భీమా సంస్థ LICI, జనరల్ భీమా కార్పోరేషన్ GIC. ఇవి ఎక్కువగా ప్రజల వద్ద నుండి సేకరించిన భీమా సొమ్మును పెట్టుబడిగా పారిశ్రామిక సెక్యూరిటీలు (వాటాలు, డిబెంచర్లు)ను మార్కెట్టు ద్వారా పెట్టి పారిశ్రామిక సంస్థల దీర్ఘకాల విత్త అవసరాలను తీరుస్తూ పారిశ్రామికాభివృద్ధికి ఎనలేని సేవలు చేస్తున్నాయి.

**10.7.2.** జీవిత భీమా సంస్థ **(LIC) :** అనుకోని సంఘటన జరిగినప్పుడు భీమా చేసిన వ్యక్తికి కొంత సొమ్మును చెల్లించడానికి చేసుకున్న ఒప్పందమే భీమా. అనిశ్చిత పరిస్థితులలోను, నష్టపోయిన సందర్భాలలోను వచ్చిన నష్టాన్ని తగ్గించుట లేక భర్తీ చేయటం అనేది భీమా కలిగించే ఒక సదుపాయం. అంతే కాకుండా నగదును పొదుపు చేసేందుకు అవకాశం కల్పిస్తుంది. ఈ విధంగా పొదుపు చేసిన మొత్తంను పరిశ్రమలలో పెట్టుబడులుగా పెట్టి పారిశ్రామికాభివృద్ధికి తద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది.

భారత ప్రభుత్వం పెట్టుబడితో జీవిత భీమా సంస్థ L.I.C. చట్టం 1956 ప్రకారం ఏర్పడింది. సమాజంలోని వివిధ స్థాయిలలోని ప్రజలకు సాంఘీక భద్రతను కల్పించడం కోసం L.I.C. వైవిధ్యం కలిగిన వివిధ భీమా పాలసీలను ఆఫర్ చేస్తున్నది. దీనిని ప్రీమియం రూపంలో నగదును వసూలు చేస్తూంది. ఈ సంస్థ జాతీయ ప్రణాళికా ప్రాధాన్యతలను ఆధారంగా చేసుకొని తన పెట్టుబడులను

పెడుతుంది. ఈ సంస్థ సేకరించిన మొత్తం నిధుల నుంచి 75 శాతానికి పైగా కేంద్ర, రాష్ట్ర సెక్యూరిటీలలో పెడుతుంది. గృహ నిర్మాణం, పరిశ్రమల సెక్యూరిటీలలో (వాటాలు, డిబెంచర్ల) రూపంలో పెడతారు. కాలపరిమితి లోన్లు, అండర్ రైటింగ్ సౌకర్యం కలుగజేస్తుంది.

**10.7.3. జనరల్ భీమా సంస్థ** (GIC) : ఈ సంస్థ ప్రధానంగా భీమా వ్యాపారం చేయును. మిగులు నిధులతో పెద్ద సంస్థల వాటాలను కొనుగోలు చేయుట ద్వారాను, ఋణ పత్రములు కొనుట ద్వారాను ద్రవ్య సహాయం చేయును.

పట్టిక 10.7.2.1.

LIC మంజూరు చేసిన, బట్వాడా చేసిన ఆర్థిక సహాయం

(రూ. కోట్లలో)

| కాల పరిమితి | మంజూరు చేసిన మొత్తం | బట్వాడా చేసిన మొత్తం |
|---|---|---|
| 1970-71 to 1979-80 | 448.0 | 314.0 |
| 1980-81 to 1989-90 | 3,109.0 | 2,183.0 |
| 1990-91 to 1998-99 | 20,968.4 | 16,853.9 |

జీవిత భీమా సంస్థ పరిశ్రమలకు ఆర్థిక సహాయమును పట్టిక 10.7.2.1. లో చూడగలరు. మంజూరు చేసిన మొత్తం 1970-80 లో రూ. 448.0 కోట్లు ఉండగా బట్వాడా చేసింది రూ. 314.0 కోట్లు అయితే 1990-99 మధ్య కాలంలో మంజూరు చేసిన మొత్తం రూ. 20,968.4 కోట్లు గా పెరిగింది. అయితే బట్వాడా చేసిన మొత్తం రూ. 16,853.9 కోట్లు. దీనిని బట్టి విశదమైనదేమనగా LIC బట్వాడా చేసిన ఆర్థిక సహాయం పెరుగుతూ వస్తుండటం వలన పరిశ్రమలకు విత్త సహకారాన్ని అందించి పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడుతుంది.

పట్టిక 10.7.2.2.

జీవిత భీమా సంస్థ వల్ల సహాయం పొందిన పరిశ్రమలు

| | పరిశ్రమ | 1981 | 1984 | 1998 | 1999 |
|---|---|---|---|---|---|
| 1. | ఆహార వస్తువులు | 7.8 | 1.8 | 1.4 | 1.3 |
| 2. | టెక్స్టైల్స్ | 13.0 | 15.7 | 11.2 | 9.4 |
| 3. | కాగితం మరియు కాగితపు వస్తువులు | 5.7 | 2.5 | 1.8 | 1.4 |
| 4. | రబ్బరు మరియు రబ్బరు వస్తువులు | 2.8 | 1.7 | 1.2 | 0.9 |
| 5. | లోహాలు | 4.4 | 13.3 | 18.4 | 16.1 |
| 6. | యంత్రాలు | 16.8 | 16.5 | 7.5 | 9.0 |
| 7. | ముడి పెట్రోలియం | - | - | 1.3 | 1.5 |
| 8. | ఎలక్ట్రానిక్ | 5.2 | 6.6 | 3.1 | 0.4 |
| 9. | విద్యుత్ ఉత్పత్తి | 11.2 | 7.7 | 4.6 | - |
| 10. | రసాయనాలు మరియు రసాయనిక వస్తువులు | 16.4 | 20.0 | 12.2 | 10.1 |
| 11. | రిఫైనరీస్ మరియు నూనె వెలికితీత | - | - | 4.4 | 3.7 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 12. | సేవలు | 2.1 | 1.9 | 6.2 | 5.0 |
| 13. | ఇతర పరిశ్రమలు | 10.6 | 12.3 | 26.4 | 41.2 |
| | మొత్తం | 100.0 | 100.0 | 100.0 | 100.0 |

జీవిత భీమా సంస్థ వల్ల సహాయం పొందిన పరిశ్రమలను పట్టిక 10.7.2.2 ద్వారా తెలుసుకోగలం. 1981వ సంవత్సరంలో ఆహార వస్తువులు, టెక్స్టైల్స్, యంత్రాలు, రసాయనాలు కలిపి సగముపైగా (50 శాతం) LIC ద్వారా సహాయం పొందగా తదుపరి సంవత్సరాలలో వాటికి అందించిన సహాయం తగ్గుతూ వచ్చింది. అది 30 శాతానికి 1999 కి చేరింది. అంతే లోహాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇతరములు ఎక్కువ శాతా సహాయాన్ని పొందాయి. ప్రణాళికలలో ఇచ్చిన ప్రాధాన్యతల ఆధారంగా LIC పారిశ్రామిక సంస్థలకు ఆర్థిక సహాయం చేస్తుందని విశదమౌతుంది.

**పట్టిక 10.7.2.3.**

**LIC రాష్ట్రాల వారీగా అందించిన పారిశ్రామిక విత్తం**

| | రాష్ట్రము | 1981 | 199[illegible] | 1998 | 1999 |
|---|---|---|---|---|---|
| 1. | ఆంధ్రప్రదేశ్ | 4.6 | 11.9 | 4.0 | 3.8 |
| 2. | అస్సామ్ | 1.5 | 0.5 | 0.3 | 0.3 |
| 3. | బీహార్ | 5.7 | 5.5 | 2.2 | 1.7 |
| 4. | గుజరాత్ | 11.1 | 15.8 | 16.6 | 13.9 |
| 5. | హర్యానా | 0.8 | 0.4 | 0.9 | 0.5 |
| 6. | హిమాచల్ ప్రదేశ్ | 0.3 | 0.1 | - | - |
| 7. | జమ్మూ & కాశ్మీర్ | 0.2 | 0.1 | - | - |
| 8. | కర్ణాటక | 10.9 | 6.5 | 3.9 | 3.3 |
| 9. | కేరళ | 2.1 | 1.1 | - | - |
| 10. | మధ్యప్రదేశ్ | 2.3 | 1.7 | 3.8 | 5.3 |
| 11. | మహారాష్ట్ర | 26.6 | 20.[illegible] | 26.1 | 33.5 |
| 12. | మేఘాలయ | 0.2 | - | - | - |
| 13. | ఒరిస్సా | 2.3 | 2.0 | 2.0 | 2.1 |
| 14. | పంజాబ్ | 1.3 | 1.2 | 0.7 | 0.8 |
| 15. | రాజస్థాన్ | 2.5 | 2.5 | 2.2 | 1.7 |
| 16. | తమిళనాడు | 7.1 | 8.7 | 5.7 | 6.8 |
| 17. | త్రిపుర | - | - | - | - |
| 18. | ఉత్తర ప్రదేశ్ | 7.7 | 5.8 | 4.0 | 3.3 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 19. | పశ్చిమ బెంగాల్ | 11.7 | 9.3. | 7.0 | 6.1 |
| 20. | ఇతర రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు | 1.1 | 6.2 | 20.9 | 16.9 |
| | మొత్తం | 100.0 | 100.0 | 100.0 | 100.0 |

రాష్ట్రాల వారీగా ఎల్.ఐ.సి. మంజూరు చేసిన ఆర్థిక సహాయం పట్టిక 10.7.2.3. ను పరిశీలించినట్లయితే 2/3 వ వంతు కార్పొరేషన్ సహాయం (67.4%) మార్చి 1981 నాటికి ఐదు రాష్ట్రాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందినవే. అవి, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్ మరియు కర్ణాటక అయితే మహారాష్ట్ర అత్యధిక రుణాన్ని పొందింది. మొత్తం సహాయంలో 1/6 వ వంతు సహాయం పొందింది. మిగతా శాతం మొత్తం రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు పొందాయి.

పట్టిక 10.7.3.1.

జి.ఐ.సి. మంజూరు చేసిన, బట్వాడా చేసిన ఆర్థిక సహాయం (కార్పొరేట్ సెక్టారు)

(రూ. కోట్లు)

| కాల పరిమితి | మంజూరు చేసిన మొత్తం | బట్వాడా చేసిన మొత్తం | మంజూరు చేసిన మొత్తంలో బట్వాడా చేసిన మొత్తం శాతం. |
|---|---|---|---|
| 1981-86 | 548.[illegible] | 380.7 | 70.4 |
| 1986-91 | 922.[illegible] | 700.4 | 77.8 |
| 1991-96 | 3601.[illegible] | 2253.5 | 61.1 |
| 1996-99 | 3760.[illegible] | 3455.4 | 94.8 |

పట్టిక 10.7.3.1. జి.టి.సి. మంజూరు చేసిన మొత్తం, బట్వాడా చేసిన మొత్తాన్ని తెల్పుతుంది. 1981-86లో రూ. 548.2 కోట్లు మంజూరు చేయగా అది 1996-99 సంవత్సరాల కాల పరిమితిలో 3760.8కి పెరిగింది. 1996-99 పెరుగుదలను, కార్పొరేటు సెక్టారు ఆర్థిక అవసరాలకనుగుణంగా ఈ సంస్థ ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో లిబరలైజేషన్ వలన 94.8 శాతానికి చేరింది.

పట్టిక 10.7.3.2.

జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ వల్ల సహాయం పొందిన పరిశ్రమలు.

| | పరిశ్రమ | 1992-93 | | 1998-99 | |
|---|---|---|---|---|---|
| | | మొత్తం | శాతం | మొత్తం | శాతం |
| 1. | ఆహార వస్తువులు | 3.9 | 0.9 | 0.2 | - |
| 2. | టెక్స్‌టైల్స్ | 101.0 | 21.8 | 95.0 | 14.8 |
| 3. | కాగితం మరియు కాగితపు వస్తువులు | 17.8 | 3.8 | 1.1 | 0.2 |
| 4. | రబ్బరు మరియు రబ్బరు వస్తువులు | 19.0 | 4.1 | 10.0 | 1.6 |
| 5. | రసాయనాలు మరియు రసాయనిక వస్తువులు | 33.7 | 7.3 | 54.4 | 6.5 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 6. | ఎరువులు | 23.4 | 5.0 | | - |
| 7. | మూల లోహాలు | 103.8 | 22.2 | 95.9 | 14.9 |
| 8. | యంత్రాలు | 58.5 | 11.7 | 7.0 | 1.1 |
| 9. | విద్యుత్ మరియు విద్యుత్ పరికరాలు | 2.6 | 0.4 | 31.2 | 4.8 |
| 10. | రవాణా పరికరాలు | - | - | 16.3 | 2.5 |
| 11. | విద్యుత్ ఉత్పత్తి | - | - | 122.1 | 19.0 |
| 12. | సేవలు | 29.7 | 6.4 | 20.9 | 3.2 |
| 13. | ఇతర పరిశ్రమలు | 65.2 | 16.4 | 190.4 | 29.4 |
| | మొత్తం | 464.1 | 100.0 | 643.6 | 100.00 |

పట్టిక 10.7.3.2. జనరల్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ వివిధ రకాలయిన పరిశ్రమలకు అందించిన ఆర్థిక సహాయాన్ని చూపుతుంది. ప్రణాళికలలో ప్రాధాన్యత ఇచ్చిన పరిశ్రమలకు ఎక్కువ సహాయాన్ని చేస్తుంది. 1992-93 లో రసాయనాలు, ఎరువులు, మూల లోహాలు యంత్రాలు కలిపి 46 శాతం నిధులను ఈ సంస్థ ద్వారా పొందాయి. అయితే 1998-99 లో ప్రణాళిక ప్రాధాన్యతలు మారినందున ఈ సంస్థ రసాయనాలు, విద్యుత్ ఉత్పత్తి, ఇతర పరిశ్రమలకు ఎక్కువ శాతం నిధులు కేటాయించాయి. రబ్బరు, పేపరు పరిశ్రమలకు అందించిన సహాయం బాగా తగ్గింది.

పట్టిక 10.7.3.3.

రాష్ట్రాల వారీగా జి.ఐ.సి. మంజూరు చేసిన ఆర్థిక సహాయం

(రూ. కోట్లలో)

| | | 1992-93 | | 1998-1999 | |
|---|---|---|---|---|---|
| | రాష్ట్రము | మొత్తం | శాతం | మొత్తం | శాతం |
| 1. | ఆంధ్ర ప్రదేశ్ | 5.1 | 1.1 | 22.5 | 3.5 |
| 2 | అరుణాచల్ ప్రదేశ్ | - | - | 1.0 | - |
| 3 | అస్సామ్ | 0.8 | 0.2 | - | 0.2 |
| 4 | గోవా | 0.2 | - | - | - |
| 5. | గుజరాత్ | 90.6 | 19 8 | 94.9 | 14.7 |
| 6. | హర్యానా | 2.5 | 0.5 | 2.5 | 0.4 |
| 7. | హిమాచల్ ప్రదేశ్ | - | - | - | - |
| 8. | జమ్మూ & కాశ్మీర్ | - | - | 4.8 | 0.7 |
| 9. | కర్ణాటక | 9.5 | 1.9 | 11.7 | 1.8 |
| 10. | కేరళ | 3.1 | 0.7 | 0.6 | 0.1 |
| 11. | మధ్యప్రదేశ్ | 6.1 | 1.[illegible] | 3.5 | 0.5 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 12. | మహారాష్ట్ర | 182.8 | 33.6 | 358.7 | 54.3 |
| 13. | ఒరిస్సా | 65.8 | 14.1 | - | - |
| 14. | పంజాబ్ | 1.0 | 0.2 | 37.5 | 5.8 |
| 15. | రాజస్థాన్ | 13.5 | 2.9 | 3.6 | 0.5 |
| 16. | తమిళనాడు | 19.5 | 4.3 | 75.6 | 11.7 |
| 17. | ఉత్తర ప్రదేశ్ | 16.9 | 3.4 | 1.0 | 0.2 |
| 18. | పశ్చిమ బెంగాల్ | 45.2 | 9.8 | 13.2 | 2.1 |
| 19. | ఢిల్లీ | 1.5 | 0.3 | 12.7 | 1.9 |
| 18. | కేంద్రపాలిత ప్రాంతాలు | - | - | 10.0 | 1.6 |
| | మొత్తం | 464.1 | 100.0 | 643.6 | 100.0 |

పట్టిక 10.7.3.3. ద్వారా తెలియునదేమనగా జి.ఐ.సి చేసిన ఆర్థిక సహాయం బాగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలు మహారాష్ట్ర, గుజరాత్ మరియు తమిళనాడుకే చెందడం గమనార్హం. 1992-93 లో 58 శాతం ఉండగా అవి 1998-99 నాటికి 80 శాతం చేరింది. ఒక్క మహారాష్ట్రకే 54 శాతం 1998-99లో ఇవ్వడం జరిగింది.

2002-03 కి గాను LIC మంజూరు చేసిన టెర్మ్ ఫైనాన్స్ మరియు ఆర్థిక సహాయం రూ. 4,340 కోట్లు అయితే 2000-01 సంవత్సరములో రూ. 10,870 కోట్లు కాగా బట్వాడా చేసిన మొత్తం రూ. 6,200 కోట్లు అయితే (2000-01 సంవత్సరంలో రూ. 7,100 కోట్లు) జనరల్ భీమా సంస్థ (GIC) మరియు ఇతరులు 2002-03 సంవత్సరానికిగాను మంజూరు చేసిన మొత్తం రూ. 1,310 కోట్లు కాగా బట్వాడా చేసిన మొత్తం రూ. 1260 కోట్లును పారిశ్రామిక రంగానికి ఇవ్వడం జరిగింది. జీవిత భీమా సంస్థ, జనరల్ భీమా కార్పొరేషన్‌లు పారిశ్రామిక రంగానికి విత్త సహాయం ఋణాల రూపేణా, అండర్ రైటింగ్ మరియు నేరుగా వాటాలు, డిబెంచర్లు మరియు బాండ్ల రూపంలో పెట్టుబడి పెట్టి పరిశ్రమల అభివృద్ధికి ఇతోధికముగా తోడ్పడుతున్నాయి.

10.7.4. మ్యూచ్‌వల్ ఫండ్స్ పెట్టుబడి సంస్థలు : పొదుపు చేసిన వారి నుండి నిధులను సేకరించి వారి లక్ష్యానికి, అవసరాలకు అనుగుణంగా వివిధ పత్రాలలో పెట్టుబడి పెడతాయి. పెట్టుబడుల వల్ల లభించిన ఆదాయాన్ని పత్రాల విలువల పెరుగుదలను యూనిట్‌దార్లకు పంపిణీ చేస్తాయి. వివిధ పథకాల ద్వారా యూనిట్ల వాటాలను పబ్లిక్‌కు అమ్మగా వచ్చిన నిధులను సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడానికి స్థాపించబడిన ట్రస్టునే మ్యూచువల్ ఫండ్ అంటారు. Eg:UTI 1987 లో ప్రభుత్వం బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టాన్ని సవరించి ప్రభుత్వ రంగ బ్యాంకులకు మ్యూచువల్ ఫండ్ సబ్సిడియరీలను స్థాపించే హక్కును ప్రసాదించింది. స్టేట్ బ్యాంకు, కెనరా బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ ఇండియా, మ్యూచువల్ ఫండ్స్‌ని ప్రారంభించినాయి. 1987-92 మధ్య కాలంలో 9 మ్యూచువల్ ఫండ్స్, ప్రభుత్వ రంగ బ్యాంకులు - 7, LIC, GIC - 2 ప్రారంభించినాయి. ప్రభుత్వం 1993లో ఈ పరిశ్రమలో ప్రవేశించడానికి ప్రైవేటు రంగానికి జాయింట్ రంగం (విదేశీ, స్వదేశీ సంస్థల భాగస్వామ్యంతో) అనుమతి ఇచ్చింది. మార్చి 2000 నాటికి UTI తో కలిపి దేశంలో 38 మ్యూచువల్ ఫండ్స్ పని చేస్తున్నాయి, అమలులో ఉన్న పథకాలు 330.

## 10.8. ఎగుమతి - దిగుమతి బ్యాంకు (EXIM BANK)

మన దేశములో అనేక సంస్థలు విదేశీ వ్యాపారానికి విడివిడిగా నిధులు సమకూరుస్తున్నాయి. అయితే వీటి మధ్య సమన్వయం లేదు. దీని కోసం భారతీయ ఎగుమతి, దిగుమతి బ్యాంకును ఏర్పాటు చేసారు. దీనిని ఎగ్జిమ్ బ్యాంకు అని పిలుస్తారు. జనవరి 1, 1982లో ఐ.డి.బి.ఐ. వారి అంతర్జాతీయ విత్తశాఖ కార్యకలాపాలను చూసేందుకు, ఎగుమతిదారులకు, దిగుమతిదారులకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించుట ద్వారా భారత విదేశీ వ్యాపారాన్ని అభివృద్ధి పరచడం కోసం ఎగ్జిమ్ బ్యాంకును స్థాపించడం జరిగింది.

10.8.1. విధులు :

1. దేశంలోను, దేశం వెలుపల వస్తువుల (సేవలు) ఎగుమతి, దిగుమతులకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడం
2. మర్చంట్ బ్యాంకింగ్‌ను చేపట్టడం
3. విదేశాలలోని జాయింట్ వెంచర్లకు ఆర్థిక సహాయం చేయడం
4. ఎగుమతి-దిగుమతి వ్యాపారంలో ఉన్న వారికి సాంకేతిక, పరపతి సహాయాన్ని అందించడం
5. భారతీయ ఎగుమతిదారులకు ముందస్తు సమాచారాన్ని, వ్యాపార సలహా సేవలను అందించడం
6. విదేశీ ప్రభుత్వాలకు, బ్యాంకులకు కొనుగోలుదారులు రుణాలను మరియు లైన్ ఆఫ్ క్రెడిట్‌ను ఇవ్వడం

**10.8.2. మూలధన వనరులు :** బ్యాంకు ఏర్పాటుకు కావలసిన నిధులను ఎక్కువ భాగం భారత ప్రభుత్వమే సమకూర్చింది. ప్రభుత్వంతోపాటు రిజర్వు బ్యాంకు, భారత పారిశ్రామికాభివృద్ధి బాంకులు కూడా కొంత నిధులను సమకూర్చాయి.

**10.8.3. బ్యాంకు కార్యకలాపాల సమీక్ష :** విదేశీ వ్యాపారానికి అనేక సంస్థలు ఆర్థికంగాను, మరి ఏ ఇతర విధంగాను సహాయం చేసినా, వాటి మధ్య ఉండవలసినంత సహకారం ఉండనందున ప్రభుత్వం, ఈ బ్యాంకు ఆ లోపాలను పరిష్కరిస్తుందని ఆశిస్తుంది.

బ్యాంకు స్థాపన జరిగిన నాటి నుండి బ్యాంకు అందించే సహాయాన్ని రెండు విధాలుగా చెప్పవచ్చు. 1. ద్రవ్య సహాయం, 2. ద్రవ్యేతర సహాయం.

1. **ఎగుమతిదారులకు నేరుగా విత్త సహాయం :** ఈ బ్యాంకు చేసే సహాయంలో ప్రత్యక్ష ధనసహాయం ముఖ్యమైనది. ఈ సహాయాన్ని ఇంత వరకు దక్షిణాసియా, సబ్ సహారాన్ ఆఫ్రికా, ఆగ్నేయాసియా మొదలైన ప్రాంతాలలో ఉన్న దేశాలకు మందులు, రబ్బరు, ఉక్కు పరిశ్రమ స్థాపనకు అందించబడుతుంది.
2. **ఎగుమతి సంబంధం ఉన్న సంస్థలకు ధన సహాయం :** ఎగుమతిదారులకు ప్రత్యక్షంగా సహాయం చేయడంతోపాటు, ఎగుమతికి అవకాశాలున్న వస్తువులను ఉత్పత్తి చేసే సంస్థల స్థాపన విషయంలో కూడా తోడ్పడుతుంది. ముఖ్యంగా ఐ.టీ కమ్యూనికేషన్ పరికరాలు కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, సిరమిక్స్, టెక్స్‌టైల్స్, మొదలైన వస్తువుల తయారీ సంస్థలకు ధన సహాయమందించింది.
3. **ఉమ్మడి వ్యాపారులకు పెట్టుబడి :** దీని కింద భారతీయులు విదేశాలలో సాగించే ఉమ్మడి వ్యాపారాలలో పెట్టుబడి కోసం ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది.
4. **షిప్‌మెంట్ ముందర రుణం :** ఎగుమతి చేయబడే వస్తువుల ఉత్పత్తికిగాను బ్యాంకు వారు ముడి సరుకులు కొనుగోలు చేసుకోవడానికి లేదా ఇతర రకాలైన ఉత్పత్తి కారకాలను సంపాదించుకోవడానికి అవసరమయ్యే రుణాన్ని అందిస్తుంది.

విదేశీ ప్రభుత్వాలకు, కంపెనీలకు విత్త సంస్థలకు రుణాలు :

1. **విదేశీ కొనుగోలుదారులకు అప్పు :** ఈ రుణంలో ఎక్కువ భాగాన్ని బాంకు దక్షిణ తూర్పు ఆసియాలో నిర్మించిన సిమ్మెంటు ప్లాంటు నిర్మాణానికి మంజూరు చేసింది.
2. **విదేశీ ప్రభుత్వాలకు, విత్త సంస్థలకు లైన్స్ ఆఫ్ క్రెడిట్ :** ఈ తరగతి సహాయం కింద బాంకు విదేశీ ప్రభుత్వాలకు, విత్త సంస్థలకు పరపతి సౌకర్యాన్ని వరసగా కల్పిస్తుంది. ఈ పథకం కింద ఇంతవరకు టెక్స్‌టైల్ మెషినరీ, టీ మెషినరీ, పవర్ జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ఎక్విప్‌మెంటు, వాహనాలు, యంత్ర పరికరాలు మొదలైనవి కొనడానికి బ్యాంకు అవకాశం కల్పించింది.

3. విదేశీ బ్యాంకులకు రీ లెండింగ్ సౌకర్యం : భారతదేశ ఇంజనీరింగ్, మూలధన వస్తువుల కొనుగోలుకు గాను విదేశీ బాంకులకు ఈ సహాయం ఉద్దేశించబడినది. దీని వల్ల భారతదేశంలో తయారైన వస్తువులను దిగుమతి చేసుకోవడం తేలికవుతుంది.

## 10.9. వివిధ విత్త సేవలు :

భారతదేశంలోని పరిశ్రమలు తమ కార్యకలాపాలకు విత్తాన్ని సమకూర్చుకోవడానికి వాటాలు, డిబెంచర్ల మీద ఎక్కువగా ఆధారపడేది. విత్తాన్ని, సమకూర్చుకోవడంలో ఉన్న అనేక ఇబ్బందుల వలన, ప్రత్యామ్నాయ విత్త వనరుల గురించి పరిశ్రమలు ఎంతగానో ఆలోచించవలసి వచ్చింది. అయితే ఇటీవల కాలంలో కొన్ని ప్రముఖ కంపెనీలు మార్పిడి చేసుకోదగిన డిబెంచర్లు, మార్పిడి చేసుకోదగిన ఆధిక్యపువాటాలు, హక్కుల వాటాలు మొదలైన వాటి జారీ ద్వారా విత్తాన్ని సమకూర్చుకొనేందుకు ప్రయత్నించాయి. ఆ తర్వాత మరికొన్ని కంపెనీలు ఇంకా ముందంజ వేసి వాణిజ్య పత్రాలు, వెంచర్ మూలధనం, లీజ విత్తం, మర్చంట్ బ్యాంకింగ్, పరస్పర నిధుల ద్వారా విత్త సేవలను సంపాదించడానికి ప్రయత్నిస్తున్నాయి.

**10.9.1. వాణిజ్య పత్రం :** వాణిజ్యపత్రం అనేది పరిపక్వతతో కూడిన హామీ లేని ప్రామిసరినోటు. సాధారణంగా 3-6 నెలల కాల వ్యవధి కల్గి ఉంటుంది. దీని వలన కంపెనీలు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లకు స్వల్పకాలిక రుణాలను సమకూర్చుకొనే వీలు కలుగుతుంది.

**10.9.2. వెంచర్ మూలధనం (Venture Capital) :** వెంచర్ మూలధనం అనే పదానికి ఎక్కువ సాంకేతిక పరిజ్ఞానం అవసరమైన కొత్త ఆలోచనలకు, విత్తాన్ని సమకూర్చడానికి ఉపయోగపడే మూలధనం అని అర్థం. ఎక్కువ వడ్డీ రేటు ప్రకారం ప్రతిఫలం వస్తుందనే ఆశతో ఎక్కువ రిస్క్‌గల సంస్థలలో పెట్టుబడి పెట్టడానికి వెంచర్ మూలధనం ప్రాతినిధ్యం వహిస్తుంది.

ఈ సంస్థ నిధులను సమకూర్చడంతో పాటుగా సహాయం చెయ్యబడిన సంస్థకు మార్గదర్శకత్వాన్ని ఇవ్వడంలో ఎక్కువ శ్రద్ధ చూపుతుంది.

సహాయం చెయ్యబడిన సంస్థ యొక్క ఆర్థిక భారం మొదటి రెండు సంవత్సరాలలో ఉపేక్షించదగినదిగా ఉంటుంది. సాధారణంగా వెంచర్ మూలధన సంస్థ సహాయం చెయ్యబడిన సంస్థలోని తన పెట్టుబడిని 3 నుండి 5 సంవత్సరాల తర్వాత సమాప్తి పొందే విధంగా ప్రణాళిక వేసుకుంటుంది. సమాచార, సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధికై ఎంతో ఉపయోగపడతాయి.

**10.9.3. లీజింగ్ :** ఒక ఆస్తిని అద్దెకు ఇచ్చిన వ్యక్తికి, అద్దెకు తీసుకున్న వ్యక్తికి మధ్యగల ఒప్పందానికి లీజు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ ఒప్పందం ప్రకారం అద్దెకిచ్చిన వ్యక్తి తన ఆస్తిని, నిర్ణీత కాల వ్యవధిలో అద్దె చెల్లించే విధంగా అద్దెకు తీసుకున్న వ్యక్తి ఉపయోగించుకునేందుకు అనుమతినిస్తాడు. ఉదా : భూమి, భవనాలు పశువులను లీజుకివ్వడం అనాది నుండి జరుగుతుంది. అయితే పారిశ్రామిక సామాగ్రిని లీజుకివ్వడం అనేది ముఖ్యంగా మన దేశంలో కొత్త సంఘటనే. ఈ విధానం రాబోయే సంవత్సరాలలో మరింత ఎక్కువ ప్రాముఖ్యత, ప్రాధాన్యతను సంతరించుకొనే అవకాశం కలదు.

లీజు ఒప్పందాలు రెండు రకాలు :

1. ఆపరేటింగ్ లీజు, 2. ఫైనాన్షియల్ లీజు

1. ఆపరేటింగ్ లీజును సర్వీసు లీజు అని కూడా అంటారు. ఇది స్వల్పకాలిక లీజు

2. ఫైనాన్షియల్ లీజు లేదా మూలధన లీజు మాధ్యమిక కాలం నుండి దీర్ఘకాలం వరకు, రద్దు చేసుకోవడానికి వీలు లేని ఒక ఏర్పాటు.

లీజు విత్తం మూలధన మార్కెట్టును విస్తృతపరచి వృద్ధి చేస్తుంది.

**10.9.4. మర్చంట్ బ్యాంకింగ్ :** భారతదేశంలో మర్చంట్ బ్యాంకింగ్ యొక్క ఆవశ్యకతను బ్యాంకింగ్ కమీషన్ గుర్తించింది. ఈ కమీషన్ పరిభాషిక పదజాలం ప్రకారం సిండికేషన్ పద్ధతి ద్వారా విత్తాన్ని సమకూర్చడం, ప్రాజెక్టుల అభివృద్ధి, పెట్టుబడి నిర్వహణ; చిన్న - మధ్య పొదుపుదారులకు సలహాలనివ్వడం, వివిధ రకాల నిధులు, ట్రస్టులను అందించడం మొదలైన సేవలను ప్రతిపాదిస్తాయి. ఈ సేవలను విస్తృత ప్రాతిపదిక మీద అందించడాన్ని మర్చంట్ బ్యాంకింగ్ అంటారు.

మర్చంట్ బాంకింగ్ సేవలు :

1. సిండికేషన్ పద్ధతి ద్వారా రుణాలనందించడం
2. ఆర్థిక మరియు నిర్వహణ సలహాలు
3. ప్రాజెక్టు నిర్వహణ సలహాలు
4. పోర్టు పోలియో నిర్వహణ
5. పారిశ్రామిక పునరావాస పథకాలను రూపొందించడం
6. విదేశీ వర్తకానికి విత్తం సమకూర్చుకోవడానికి సూచనలివ్వడం మరియు
7. ప్రవాస భారతీయులు మన దేశంలో పెట్టుబడి పెట్టడానికి అవసరమయ్యే మార్గదర్శక త్వాన్ని ఇవ్వడం.

10.9.4.1. మర్చంట్ బ్యాంకింగ్ విధులు :

1. యంత్రాలు మొదలైన వాటిని దిగుమతి చేసుకోవడానికి విదేశీ మారక ద్రవ్య రూపంలో రుణాలను ఏర్పాటు చేయడం.
2. సంస్థలు తమ కార్యకలాపాల పరిణామాన్ని, తాము ఉపయోగించదలచుకొన్న సాంకేతిక విధాన నిర్ణయంలో సహకరించడం
3. IFCI, IDBI, ICICI, SFC మరియు SIDC వంటి ఆర్థిక సహాయ సంస్థల నుండి ఆర్థిక సహాయాన్ని పొందటానికి దోహదపడటం.
4. మూలధన జారీలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లను నిర్వహించడం, వాటాలు, డిబెంచర్లకు చందా హామీ ఇవ్వడం
5. నూతన పారిశ్రామిక ప్రోజెక్టులను ప్రారంభించడానికి ప్రభుత్వ అనుమతిని సంపాదించడంలో సహాయపడటం
6. ఆర్థిక, సాంకేతిక మరియు ద్రవ్య సంబంధమైన అధ్యయనాలను తయారుచేయుటం
7. పారిశ్రామిక పరిశోధన మరియు అభివృద్ధిపై సూచనలివ్వడం
8. ప్రాజెక్టు ప్రణాళికీకరణ మరియు కంపెనీ న్యాయశాస్త్ర విషయంలో సలహాలనివ్వడం
9. వివిధ కంపెనీలకు సంయోగం మరియు సంలీనం ద్వారా పునఃవ్యవస్థీకరణలో సలహాలనివ్వడం
10. ప్రభుత్వ మరియు పాక్షిక ప్రభుత్వ సంస్థలతో సంబంధాలను నిర్వహించడం

వివిధ మర్చెంటు బ్యాంకులు నెలకొల్పబడినప్పటికి పారిశ్రామిక బ్యాంకులలో 1974 నుంచి భారత పారిశ్రామిక పరపతి, పెట్టుబడుల సంస్థ మర్చంట్ బ్యాంకింగ్ సేవలను అందిస్తుంది.

బ్యాంకులు ప్రోజెక్టు సలహాలు, కార్పొరేటు సలహాలు మూలధన పునఃనిర్మాణం, పోర్టు ఫోలియో నిర్వహణ, ప్రాజెక్టు కన్సల్టెన్సీ, పన్ను ప్రణాళిక మొదలైన వాటిలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని శరవేగంతో అభివృద్ధి చెందుతున్న మూలధన మార్కెట్ మర్చంట్ బ్యాంకింగ్ కార్యకలాపాల అభివృద్ధికి అవకాశాలను కల్పిస్తుంది.

## 10.10. పరిశ్రమలకు పరపతినందించుటలో వివిధ ఆర్థిక సంస్థలు ఏర్పాటు చేసిన విధానము.

1948లో పారిశ్రామిక ఆర్థిక సహాయక సంస్థను (IFCI) నెలకొల్పడం జరిగింది. ఇది పరిశ్రమలకు దీర్ఘకాలిక విత్త అవసరాలను తీరుస్తుంది.

1955లో జాతీయ చిన్న తరహా పరిశ్రమల కార్పొరేషన్ (NSIC) ని స్థాపించడం జరిగింది.

1955లో పారిశ్రామిక పరపతి మరియు పెట్టుబడి సంస్థ (ICICI) ను ప్రపంచ బ్యాంకు మరియు ఇతర విదేశీ సంస్థల ఆర్థిక సహకారంతో, ప్రైవేటు పరిశ్రమల అభివృద్ధి: ప్రత్యేక సంస్థగా స్థాపించడం జరిగింది.

1956 జీవిత భీమా సంస్థలో జాతీయం చేయబడింది. వివిధ రాష్ట్రాలలో రాష్ట్ర ఆర్థిక సంస్థలను స్థాపించడం జరిగింది.

1964 జూలైలో యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాను నెలకొల్పడం జరిగింది

1964 లోనే భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు నెలకొల్పబడింది

1971 లో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ జాతీయం చేయబడింది.

1982లో ఎగుమతి-దిగుమతి బాంకును స్థాపించుట జరిగింది.

1986లో షిప్పింగ్ క్రెడిట్ మరియు ఇన్వెస్టుమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్థాపించారు. తదుపరి దీనిని ICICI లో విలీనం చేసారు.

1988లో సెక్యూరిటీస్ మరియు ఎక్స్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియాను.

1988 జూలైలో టెక్నాలజి డెవలప్‌మెంటు మరియు ఇన్ఫర్మేషన్ కంపెనీ ఆఫ్ ఇండియా (TDICI), ICICI మరియు UTI ద్వారా ప్రారంభించబడింది.

1988 జనవరిలో రిస్క్ కేపిటల్ మరియు టెక్నాలజీ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను (RCTFC), వెంచర్ కేపిటల్ ఫండ్‌ను IFCI ద్వారా ప్రారంభించబడింది.

1989 ఫిబ్రవరిలో టూరిజం ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా TFCI ను ప్రారంభించింది.

1989లో చిన్న పరిశ్రమల అభివృద్ధి బాంకు (SIDBI) ను స్థాపించుట జరిగింది. ఇది ఏప్రియల్ 1990 నుంచి పనిచేయడం ప్రారంభించింది.

1992 లో ఓవర్ ది కౌంటర్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా (OCTCEI)ని ప్రారంభించుట. ఇది చిన్న కంపెనీల ఈక్విటీలను లిస్టు చేయును

1994లో నేషనల్ స్టాక్ ఎక్స్చేంజిను

1995లో నార్త్ - ఈస్టర్న్ డవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను

1996లో నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (NSDC) ప్రథమముగా దేశములో డిపాజిటరీ రిజిష్టర్ అయిన సంస్థ

1997 జనవరి, 10న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీని

పరిశ్రమల పునఃనిర్మాణ బాంకును 1985లో (IRBI) స్థాపించి పూర్తి స్థాయిలో బహుముఖ ఆర్థిక అభివృద్ధి బాంకుగా, భారత పరిశ్రమల పెట్టుబడి బ్యాంకుగా 1997లో మార్పు చేయుట జరిగింది.

ఇన్సూరెన్స్ రంగంలో ప్రైవేటు రంగ సంస్థలకు ప్రాతినిధ్యం అందజేయుట.

## 10.11. సారాంశము :

భారతదేశంలో స్వాతంత్ర్యానంతరం పరిశ్రమలకు విత్తం సమకూర్చుటలో పారిశ్రామిక విత్త సంస్థలు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయనుటలో సందేహం లేదు. దేశంలో పారిశ్రామికీకరణ త్వరితగతిని సాధించుటకు వివిధ కర్యాకలాపాలను చేపట్టుటయేకాక రాష్ట్ర స్థాయిలో పారిశ్రామికీకరణ, ప్రాంతీయాభివృద్ధికి విత్త సంస్థల వినూత్న పథకాల రూపకల్పనే ప్రధానకారణంగా చెప్పవచ్చు. ఆర్థిక సంస్కరణలు అమలు చేసిన నేపథ్యంలో బ్యాంకులు, విదేశీ సంస్థల సహకారంతో పారిశ్రామికాభివృద్ధికి ఇతోధికంగా సహకరిస్తున్నాయి. ఇటీవల కాలంలో

మరిన్ని విత్త సేవల ద్వారా పారిశ్రామికీకరణలో ముందంజ వేయుటకు విత్త సంస్థలు ఎంతో కృషి చేస్తున్నాయి. ఈ మధ్య కాలంలో పారిశ్రామిక ఆర్థిక సంస్థ 'గ్లోబల్ బ్యాంకు'గా రూపాంతరం చెందడం మరికొన్ని బ్యాంకులు కూడా అదే పంథాలోకి రావడం వలన పరిశ్రమలకు ఎంత వరకూ మేలు చేస్తాయో వేచి చూడవలసిందే.

## 10.12. కఠిన పదాలు

1. సింగిల్ విండో పథకం : చిన్న పరిశ్రమలు తమకు కావలసిన వివిధ రకాల ద్రవ్య సహాయాన్ని సంఘటితంగా ఒకే సంస్థ నుండి పొందటం ఈ పథకం ప్రధాన లక్ష్యం.
2. వెంచర్ మూలధనం : ఎక్కువ సాంకేతిక పరిజ్ఞానం అవసరమైన కొత్త ఆలోచనల ఉద్యమదార్లు, చిన్న పరిశ్రమల స్థాపనకు విత్తాన్ని సమకూర్చడం
3. లీజు : ఒక ఆస్థిని అద్దెకు ఇచ్చిన వ్యక్తికి, అద్దెకు తీసుకున్న వ్యక్తికి మధ్యగల ఒప్పందము
4. భీమా : అనేక రకాలుగా సంభవించే నష్టాలకు ఒక భద్రత
5. మ్యూచువల్ ఫండ్స్ : వాటాలను / యూనిట్లను అమ్మి ప్రజల నుండి పొదుపులను సేకరించి వివిధ రకాల కంపెనీల షేర్లు, బాండ్లలో పెట్టుబడి పెట్టి, నిధులను మేనేజ్‌మెంటు చేస్తాయి.

## 10.13. నమూనా ప్రశ్నలు :

1. ఇటీవల కాలములో పారిశ్రామిక విత్త సంస్థలు అందిస్తున్న సేవలను వివరించుము ?
2. భారతదేశములో పారిశ్రామిక విత్త సంస్థలు ఏ విధంగా పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడుతున్నాయో వివరించుము
3. పెట్టుబడి సంస్థలు పరిశ్రమల అభివృద్ధికి ఎట్లు తోడ్పడునో తెల్పండి
4. పరిశ్రమల వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు విత్త సంస్థలు ఎట్లు తోడ్పడునో తెల్పండి
5. ఇటీవల కాలంలో పారిశ్రామిక అభివృద్ధి బాంకులలో వచ్చిన మార్పును విమర్శనాత్మకంగా విశ్లేషించండి
6. పారిశ్రామిక విత్త సహాయం అందించుటలో యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యొక్క పాత్రను చర్చించుము ?

## 10.14. చదువదగిన గ్రంథాలు


1. Ruddar Datt & KPM Sundaram (2004) : Indian Economy, S. Chand & Co., New Delhi
2. R.M. Srivastava & Divya Nigam (2004), : Management of Indian Financial Institutions, Himalaya Publishing House, Mumbai.
3. Vasant Desai (2001), : New Challenges, New initiatives and Financial Intermediaries, Himalaya Publishing House, Mumbai
4. Report on Development Banking in India 1996-97, 1998-99.


డా॥ కె. పరమేశ్వరరావు

పాఠం - 11

# స్వతంత్ర్యానంతరం భారతదేశ పారిశ్రామిక విధానం

పాఠ్య నిర్మాణ క్రమము


11.0 లక్ష్యం

11.1 పరిచయము

11.2 ఇండియాలో పారిశ్రామికీకరణ - పారిశ్రామిక విధానం

11.3 స్వతంత్రానికి ముందు ఇండియాలో పారిశ్రామిక విధానం

11.4 1948 పారిశ్రామిక విధాన తీర్మానం

11.4.1 1948 పారిశ్రామిక తీర్మాన లక్ష్యాలు

11.4.2 1948 పారిశ్రామిక తీర్మానం - సమీక్ష

11.5 పారిశ్రామిక విధాన తీర్మానం - 1956

11.5.1 పారిశ్రామిక తీర్మానం - 1956 లో గల ముఖ్యాంశాలు

11.5.2 పారిశ్రామిక తీర్మానం - 1956 పరిశ్రమల వర్గీకరణ

11.5.3 పారిశ్రామిక తీర్మానం - 1956 లో గల ఇతర అంశాలు

11.5.4 సమీక్ష - విమర్శ

11.6 నూతన పారిశ్రామిక విధానం - 1970

11.7 నూతన పారిశ్రామిక తీర్మానం - 1973

11.8 నూతన పారిశ్రామిక విధానం - 1975

11.9 నూతన పారిశ్రామిక విధానం - 1977

11.10 పారిశ్రామిక విధానం - 1980

11.11 నూతన పారిశ్రామిక విధానం 1990

11.12 నూతన పారిశ్రామిక తీర్మానం 1991

11.12.1 నూతన పారిశ్రామిక విధానంలోని ముఖ్యాంశాలు

11.12.2. పరిశ్రమల స్థాపనకు అవసరమయిన లైసెన్సింగ్ రద్దు

11.12.3. పరిశ్రమల ప్రయివేటీకరణ - నూతన తీర్మానం

11.12.4. ఖాయిలా పరిశ్రమలు - శ్రామిక విధానం

11.12.5. చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం

11.12.6. బహుళ జాతి / విదేశీ పెట్టుబడుల నియంత్రణలో మార్పులు

11.12.7. విదేశీ సాంకేతిక పరిజ్ఞానం దిగుమతులపై ఆంక్షల సడలింపు

11.12.8. M.RTP చట్టం - సవరణలు

11.13 ముగింపు

11.14 ముఖ్య పదాలు

11.15 స్వయం సమీక్షా ప్రశ్నలు

11.16 చదువవలసిన పుస్తకాలు

## 11.0 లక్ష్యం :

ఈ పాఠ్యభాగము చదువుట ద్వారా క్రింది విషయాలను వివరంగా తెలుసుకోగలము.

- ఇండియాలో పారిశ్రామీకీకరణ - పారిశ్రామిక విధానం
- బ్రిటిష్ పాలన కాలంలో పారిశ్రామిక విధానం
- 1948 నుండి 1991 వరకు గల వివిధ పారిశ్రామిక తీర్మానాలు
- ఆయా తీర్మానాలపై సమీక్ష మొదలయినవి.

## 11.1 పరిచయము :

ఏదేశమైనా పారిశ్రామికంగా ప్రగతి సాధించినప్పుడే ఆర్థికంగా అభివృద్ధిని సాధించగలుగుతుందనే చరిత్ర చెబుతున్న సత్యం. వ్యవసాయరంగం ప్రాధాన్యత (జాతీయాదాయ పరంగా) క్రమేపీ తగ్గుతూ పారిశ్రామిక రంగం యొక్క ప్రాధాన్యత పెరుగుతూ ఉన్నట్లయితే ఆదేశాభివృద్ధి వేగవంతమవుతుంది. మనదేశంలో లాగానే వెనుకబడిన దేశాల్లో ఎక్కువగా ఆధారపడి ఉండగా పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందకపోవడం వల్ల వ్యవసాయరంగంపై ఒత్తిడి పెరుగుచున్నది. వ్యవసాయరంగం అభివృద్ధి పారిశ్రామికాభివృద్ధికి దోహదపడాలి. పారిశ్రామికరంగం అభివృద్ధి చెందితే వ్యవసాయ రంగంలోని అనేక ఉత్పత్తులు, పారిశ్రామిక రంగం నుండి డిమాండు ఏర్పడి పరస్పర ఆధార భూతాలుగా మారి ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుటకు అవకాశం ఉంటుంది. అభివృద్ధి చెందిన దేశాల అనుభవాన్నిబట్టి చూస్తే ఆర్థికాభివృద్ధి అనేది పారిశ్రామికాభివృద్ధిపై ఆధారపడి ఉందని నిర్వివాదాంశం. అందువల్ల ఆర్థికాభివృద్ధికి అవసరమయిన పారిశ్రామిక రంగం విస్తరణను, ఆవశ్యకతను వాటిని ప్రభావితం చేయు విధానాలను తెలుసుకొనుట ఎంతైనా అవసరం. మనదేశంలో పరిశ్రమల విషయమై స్వతంత్ర్యానికి ముందే అనేక విధానాలను రూపొందించారు. పారిశ్రామిక భావన మనకు కొత్త విషయం కాదు. కాని వలస సంఖ్య పాలనలో పరిశ్రమల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. స్వతంత్ర్యం పొందాక దేశీయంగా పరిశ్రమల అభివృద్ధికి అనేక విధానాలను రూపొందించారు. వాటిని తెలుసుకొనుటకు ఈ పాఠ్య భాగము కొంతవరకు సహకరిస్తుంది.

## 11.2 ఇండియాలో పారిశ్రామికీకరణ - పారిశ్రామిక విధానం :

దేశం స్వయంపోషకం కావడానికి అన్ని రంగాలు బాగా అభివృద్ధి చెందాలి. తద్వారా ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉండాలి. స్వావలంబన, స్వయం సమృద్ధి, ఆర్థిక ప్రణాళిక ముఖ్యాంశాలుగా ఏర్పరచుకొని కాలగమనంతోబాటు అభివృద్ధి రేటును, వేగాన్ని, పరిమాణాన్ని పెంచడంకోసం ఆధునిక ఆర్థిక వ్యవస్థలు నిరంతరం కృషిచేయాలి. ఆర్థికాభివృద్ధిని సాధించడంలో పారిశ్రామికాభివృద్ధికి అద్వితీయమైన పాత్ర ఉంది. అందువల్ల క్రమబద్ధంగా, శాస్త్రీయ పద్దతులలో పరిశ్రమలను పెంపొందించేందుకు ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు ఒక ప్రత్యేక విధానం అవసరం. ఆ విధానం దేశ, కాల పరిస్థితుల అవసరాలను బట్టి రూపొందించుకోవడం జరగాలి. ఈ విధానాలను పునఃపరిశీలించుకొంటూ, అవసరాల అనుగుణంగా మార్పులు చేసుకుంటూ ముందంజ వేయడానికి పారిశ్రామిక విధానం సహకరిస్తుంది. వీటిని సక్రమంగా అమలు చేయు విధానమే పారిశ్రామిక విధానం. అయితే ఈ విధానం సుగమంగాను సరళంగాను ఉండాలి. అందువల్ల మనదేశ పారిశ్రామిక విధానంలో అనేకమార్పులు జరిగి చాలా పారిశ్రామిక తీర్మానాలు అమలులోనికి వచ్చాయి.

స్వాతంత్ర్యం రాకపూర్వం విదేశీ పాలన కనుగుణంగా పరిశ్రమలు ఉద్భవించ యి తప్పా మనది అంటూ ఒక ప్రత్యేక విధానం లేదు. స్వలాభం కోసం, కొందరు సంస్థలు స్థాపించడం జరిగితే బ్రిటిష్ సార్వభౌమాధికారం వారి సంపదని, అధికారాన్ని

అధికృతని వృద్ధి పరిచే విధంగా మాత్రమే ప్రోత్సహించేది. దేశాభివృద్ధికి పారిశ్రామికాభివృద్ధికి ఒక పథకంగాని లేకుండా ఆకాలం నడిచింది. 1940 సం॥ము వరకు అలాగే జరిగింది. 1940 సంవత్సరములో మాత్రం వైజ్ఞానిక శాస్త్రానికి సంబంధించి ఒక పరిశోధన బోర్డు, ఆ తరువాత ప్రభుత్వ విభాగంగా పునర్నిర్మాణానికో ప్రణాళికా శాఖ మాత్రం వెలిశాయి. 1947 సం॥లో స్వతంత్ర్యానంతరం పరిశ్రమల విధానాన్ని రూపొందించుకోవడం జరిగింది. మన పారిశ్రామిక విధానాలు గురించి చర్చించేముందుగా బ్రిటిష్ పాలనలో పారిశ్రామిక విధానాలు దేశీయంగా ఎలా ఉండేవో తెలుసుకోవడం మంచిది. వాటిని క్లుప్తంగా క్రింది వివరించాము.

## 11.3 స్వతంత్రానికి ముందు దేశ పారిశ్రామిక విధానం :

బ్రిటిష్‌వారు మనదేశాన్ని పాలిస్తున్న కాలంలో దేశంలో గల పరిశ్రమలు ఒడుదుడుకులకు గురయినాయి. బ్రిటిష్ పాలనలో పారిశ్రామిక విధానాలను ప్రవేశపెట్టడం జరిగింది. ఈస్టిండియా కంపెనీ 1609 లో భారతదేశానికి వర్తకం నిమిత్తం ప్రవేశించి అనంతరం దేశీయ తయారీ వస్తువులను ఎగుమతి చేయుటకు శ్రద్ధచూపేది. ఈ నేపధ్యంలో ఎగుమతులకు అవసరమయిన వస్తు ఉత్పత్తి కొరకు చేతి వృత్తివారిని ప్రోత్సహించేవారు. ఇందులో భాగంగా ఆయా తయారి పరిశ్రమలకు విత్త సహాయాన్ని అందించేవారు. 1750 సంవత్సరంలో ఇంగ్లాండులో పారిశ్రామిక తీర్మానం చేయడం జరిగింది. ఈ తీర్మానంలో భారతీయ ఎగుమతులు ఇంగ్లాండ్ తయారీ పరిశ్రమలపై ప్రతికూల ప్రభావం చూపడం వాటి ఎగుమతులపై మన దేశంలో నియంత్రణలు తేవడంతో దేశీయ ఎగుమతి దారులకు వ్యతిరేక ప్రభావాలు ఏర్పడినాయి. కాలగమనంలో 19 వ శతాబ్దినాటికి తయారీ వస్తువులకు బదులుగా ముడి సరుకులకు ఎగుమతి చేయుట ప్రారంభించి దేశీయ పరిశ్రమలను విస్మరించారు. ఈస్టిండియా కంపెనీ పాలనా విధానం వ్యతిరేక ప్రభావాల వల్ల భారతదేశ పాలనాబాధ్యతలను ఈస్టిండియా కంపెనీ నుండి బ్రిటిష్‌రాణికి అప్పగిస్తూ బ్రిటీష్ పార్లమెంటు తీర్మానం చేసింది. ఆరోజుల్లో సాంప్రదాయ ఆర్థికవేత్తల పలుకుబడివల్ల దేశ ఆర్థిక వ్యవస్థలో స్వేచ్ఛా వ్యాపార విధానాలను (Laissez fain ప్రజల ఆర్థిక కార్యకలాపాలలో ప్రభుత్వ జోక్యం చేసుకోకపోవుట) ప్రవేశపెట్టడంతో ఇండియాలో కూడా ఆ విధానాలను కొనసాగించారు. దానిమూలంగా పరిశ్రమలకు ప్రోత్సాహకాన్ని విరమించారు. బ్రిటిష్ పాలనా విధానాలు ఇండియాలో ప్రభావం చూపాయి. 18 వ శతాబ్దినాటికి తయారీరంగం వస్తు పరిశ్రమలు క్షీణించాయి. 19 వ శతాబ్దినాటికి స్వేచ్ఛా ఆర్థికవిధానం (Laissez fain వల్ల పూర్తిస్థాయిలో కొనసాగింది. తద్వారా చేతి వృత్తివారు వ్యవసాయ రంగంవైపు తరలడం వల్ల వ్యవసాయరంగంలో వత్తిడి పెరిగినా వ్యవసాయరంగం క్రమేపీ పుంజుకొని ఆహార ధాన్యాలు, కాటన్, ముడి జనుము, నూనెగింజలు, టి, కాఫీ, మొదలయిన ఉత్పత్తులు పెరిగి ఎగుమతి స్థాయిని చేరాయి. తయారీ వస్తువులను ఇంగ్లాండు తదితర దేశాలనుండి దిగుమతి చేసుకోవలసి వచ్చేది.

19 వ శతాబ్ది చివరభాగంలో దేశీయంగా కరువు కాటకాలు ఏర్పడటంవల్ల మిలియన్ల కొలదీ భారతీయులు చనిపోయారు. ఈ విషయమై 1880 లో కమీషన్‌ను బ్రిటిష్ ప్రభుత్వం నియమించగా ప్రభుత్వం పరిశ్రమలను ఆయా ప్రదేశాల్లో నియమించుట ద్వారా కరువు పరిస్థితుల నుండి బయటపడవచ్చని సూచించింది. 1883 లో ప్రభుత్వ అనుమతి మేరకు కలకత్తాలో 'కలకత్తా వాణిజ్య మ్యూజియం'ను నెలకొల్పారు. 1890 లో మద్రాసులో సాంకేతిక విద్యను విస్తరించడమే కాకుండా ప్రయివేటు వ్యక్తులను పరిశ్రమల స్థాపనకు అనుమతించారు. 1905 లో కర్జన్ ప్రభుత్వం వీటి అవసరతను గుర్తించి పరిశ్రమశాఖను ఏర్పాటు చేసి దేశంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాడు. అయితే ఇది ఎంతో కాలం కొనసాగలేదు. ఇంగ్లాండులో కొనసాగుతున్న స్వేచ్ఛా ఆర్థిక కార్యకలాపాల విధానాల వల్ల 1910 నాటికి దేశంలోగల పరిశ్రమలను ప్రభుత్వం ప్రోత్సహించాడు. అయితే ఇది ఎంతో కాలం కొనసాగలేదు. ఇంగ్లాండులో కొనసాగుతున్న స్వేచ్ఛా ఆర్థిక కార్యకలాపాల విధానాలు వల్ల 1910 నాటికి దేశంలోగల పరిశ్రమలను ప్రభుత్వం ప్రోత్సహకాన్ని విరమించారు. స్వతంత్ర సమరం సమయంలో బ్రిటీష్ ఇండియా వాణిజ్య అంగీకారాలు కూడా బ్రిటిష్ వస్తువులకే అనుకూలంగా ఉండేవి. మొత్తం మీద స్వతంత్రానికి ముందు దేశీయ పరిశ్రమల విషయంలో తెచ్చిన

విధానాలు బ్రిటీష్ వారికే అనవచ్చు. స్వతంత్రనంతరం భారతీయ పరిశ్రమల వృద్ధికి వివిధ పారిశ్రామిక తీర్మానాలను రూపొందించి పరిశ్రమల పునరుజ్జీవానికి నాంది పలికారు.

## స్వతంత్రనంతరం భారతదేశ పారిశ్రామిక విధానాలు

1947 సంవత్సరంలో భారతదేశానికి స్వాతంత్ర్యం రావడంతో మొట్టమొదటిగా భారత ప్రధాని నెహ్రూ, తదితర ప్రముఖులూ దేశాభివృద్ధికి ప్రణాళికాపరమైన అభివృద్ధి పథకాన్ని ఎంపిక చేసారు. వారు పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యతను గుర్తించి ఆర్థికాభివృద్ధికి పారిశ్రామికాభివృద్ధి ప్రథమసోపానంగా తగుచర్యలు ప్రారంభించారు. వాటి ఫలితమే 1948 సంవత్సరపు పారిశ్రామిక తీర్మానం. పారిశ్రామికాభివృద్ధికోసం అనేక అవసరాల దృష్ట్యా ఈ తీర్మానాలు అమలులోకి వచ్చాయి. వాటిని కింద వివరించడం జరిగింది.

## 11.4 1948 సంవత్సరపు పారిశ్రామిక విధాన తీర్మానం :

1948 సంవత్సరం ఏప్రియల్ ఆరవ తేదీన భారత ప్రభుత్వం సమగ్రమయిన, క్రమబద్ధమయిన పారిశ్రామిక విధాన తీర్మానాన్ని ప్రకటించింది. మిశ్రమ ఆర్థిక విధాన వ్యవస్థ కావడంచేత దానికి అనుగుణంగా దీనిని రూపొందించారు. అందులో భాగంగా ఈ తీర్మానంలో ప్రయివేటు రంగానికి మరియు పబ్లిక్ రంగాల పాత్రలను స్పష్టంగా నిర్వచించారు. ప్రయివేటు రంగాన్ని పారిశ్రామికీకరణకు వీలుగా ఉండేలా ప్రభుత్వం కొంత క్రమబద్ధం, నియంత్రణ చేయుటకు ప్రయత్నించింది. వాటిని ప్రణాళికాయుతంగా అమలు చేయతలపెట్టి ఈ పారిశ్రామిక విధానాన్ని రూపొందించి క్రింది లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించారు.

### 11.4.1 1948 పారిశ్రామిక తీర్మాన లక్ష్యాలు :

ఈ తీర్మానమునందు ప్రధానంగా క్రింది లక్ష్యాలను నిర్ణయించారు.

- న్యాయపరమయిన, సమానమైన అవకాశాలు అందరికీ కల్పించబడతాయనే నమ్మకగల సామాజిక వ్యవస్థను రూపొందించుటకు
- దేశంలో అంతర్గతంగా ఉన్న వనరులను పూర్తిగా వినియోగంలోకి తెచ్చి ప్రజల జీవన ప్రమాణాన్ని త్వరగా పెంచడం
- పరిశ్రమల యొక్క ఉత్పత్తి స్థాయిని పెంచుట
- సమాజసేవలో పాల్గొనే అవకాశం అందరికీ ఉద్యోగవకాశాలు కల్పించడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవడం జరిగింది.

## ముఖ్యాంశాలు :

పబ్లిక్ ప్రయివేటు రంగాల పరిధిని స్పష్టం చేస్తూ పరిశ్రమలను నాలుగు రకాలుగా విభజించారు. దేశరక్షణ తత్సంబంధ పరిశ్రమలయిన ఆయుధసామగ్రి, ఆయుధాల ఉత్పత్తి, అణుశక్తి - ఉత్పత్తి నియంత్రణ, రైల్వే రాకపోకలు వాటి నిర్వహణ, యాజమాన్యం మొదలయినవి ప్రభుత్వమే నిర్వహిస్తుంది. బొగ్గు, ఇనుము, ఉక్కు, విమానాల ఉత్పత్తి, నౌక నిర్మాణము, టెలిఫోన్, టెలిగ్రాఫ్ పరికరాల ఉత్పత్తి, ఖనిజనూనెలు, మౌళిక కీలక పరిశ్రమలు మొదలయిన పరిశ్రమలు కొత్త సంస్థలను ప్రభుత్వమే స్థాపిస్తుంది. రేడియోలు ప్రయివేటు రంగంలో ఉంచారు. ఈ పరిశ్రమలో కొన్ని సంస్థలు ప్రస్తుతం ప్రయివేటు రంగాలలో ఉన్నాయి. మరో పది సంవత్సరాలు ఆ రంగంలోనే ఉంటాయి. ఈ తరువాత ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకోవచ్చు.

ప్రయివేటురంగంలో ఉన్న ప్రభుత్వ నియంత్రణకు, నిబంధనలకు లోబడి కొన్ని పరిశ్రమలుంటాయి. ఇందులో కొన్ని మౌలికమైన పరిశ్రమలు కూడా ఉన్నాయి. ఉప్పు, మోటార్లు, కార్లు, ట్రాక్టర్లు వ్యవసాయ సామాగ్రి, ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్ భారీయంత్రసామాగ్రి, యంత్ర పనిముట్లు, ఎరువులు, భారీ రసాయనాలు, ఎలక్ట్రో రసాయనిక పరిశ్రమలు, ఇనుము కాకుండా ఇతర లోహాలు రబ్బరు, శక్తి, నూలు, ఊలు, పారిశ్రామిక ఆల్కహాలు, నేత పరిశ్రమ, పంచదార, కాగితం, సిమెంటు, న్యూస్ ప్రింట్, విమాన నౌకా ప్రయాణం, ఖనిజాలు, కొన్ని రక్షణ పరిశ్రమలు, వీటిని ప్రయివేటురంగం నిర్వహించినా వీటిలో ప్రభుత్వ నియంత్రణ, నిబంధనలకు లోబడి ఉత్పత్తి కొనసాగించవలసి ఉంటుంది. ఇవన్నీ మినహాయించి మిగిలినవన్నీ ప్రయివేటు రంగానికి వదిలివేయబడ్డాయి. వీటిపై ప్రభుత్వానికి సాధారణ అజమాయిషి కొనసాగుతుంది.

కుటీర చిన్న తరహా పరిశ్రమలు భారీ పరిశ్రమలకు సంపూరకంగా స్థాపించడానికి అవి సహకార సంఘాల యాజమాన్యన స్థాపించుటకు అవకాశం కల్పించారు.

వివిధ పరిశ్రమల నిర్వాహకులకు, శ్రామికులకు మధ్య సరైన సంబంధాలు కొనసాగాలని ప్రభుత్వం భావించి తద్వారా పారిశ్రామిక ఉత్పాదకతను అధికం చేయడంతో శ్రామికుల వాటాను పెంచుటకు చర్యలు తీసుకుంటారు. మంచి వేతనాల నిర్ణయాలకు అవసరమయిన చట్టాన్ని తెచ్చుటకు నిర్ణయించింది. 1948 లో కనీస వేతనాల చట్టాన్ని చేసారు.

విదేశీ మూలధనం, సాంకేతిక పరిజ్ఞానం సత్వర పారిశ్రామికీకరణ అవసరమని ప్రభుత్వం భావించింది. దేశ సంక్షేమం, లాభాల దృష్ట్యా విదేశీయుల ధనంపై నిబంధనలు, నియంత్రణలు ఉంటాయి. ఈ పరిశ్రమల యాజమాన్యం, నియంత్రణ, భారతీయుల హస్తగతమై ఉంటుంది. మన దేశ సాంకేతిక నిపుణులకు, నిర్వాహకులకు తర్ఫీదు చేసేందుకు ఈ మూలధనాన్ని ఉపయోగించవలసి ఉంటుంది.

### 11.4.2 1948 పారిశ్రామిక తీర్మానం సమీక్ష :

ప్రభుత్వం క్రమబద్ధమైన, మౌళికమైన పారిశ్రామిక విధానాన్ని రూపొందించడంలో ఇది మొదటిగా చెప్పవచ్చు. దీనిలో పారిశ్రామికాభివృద్ధి తీరు అవగతమవుతుంది. 1956 సంవత్సరపు పారిశ్రామిక తీర్మానానికి ప్రాతిపదిక మనవ్యవస్థ మిశ్రమ ఆర్థిక వ్యవస్థగా పనిచేస్తుందని మొదటిగా స్పష్టం చేయడం జరిగింది. దేశ రక్షణకు, భద్రతకు సంబంధించినవి ఆర్థికాభివృద్ధికి మౌళికమైన, కీలకమయిన పరిశ్రమలు ప్రభుత్వం నిర్వహిస్తుందని దీనివల్ల తెలిసింది. మిగిలిన పరిశ్రమలు ప్రయివేటు రంగంలో ఉంటాయి. కుటీర, చిన్న తరహా పరిశ్రమలను కూడా ప్రభుత్వం విస్మరించలేదు. ప్రణాళికా రచనకు పూర్వం విషయం కనుక పారిశ్రామికీకరణకు సంబంధించిన ప్రభుత్వ వైఖరి తెలియలేదు. 1948 సంవత్సరం పారిశ్రామిక తీర్మానం పరిశ్రమల గురించి ప్రభుత్వ వైఖరి తెలియజేసిందే తప్పా స్పష్టంగాను, నిర్దిష్టంగాను ఆర్థికాభివృద్ధి దృష్ట్యా పారిశ్రామికీకరణాన్ని గురించి, ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయలేదు.

ఈ విధానంలో "జాతీయం చేయడం" ఎప్పుడో పది సంవత్సరాల తరువాత చేస్తుందనడం వల్ల ప్రైవేటు ఉద్యమదార్లు భయపడి తాము నడుపుతున్న పరిశ్రమలపై శ్రద్ధ వహించలేదు. మూలధన నిర్మాణం, నష్టపోయిన పరిశ్రమలను పునరుద్ధరించడం, విస్తరణ కార్యక్రమాల్ని అమలు పర్చడం వంటి కార్యక్రమాల పట్ల ఉత్సుకత కూడా తగ్గిందని ఈ తీర్మాన విషయాలను బట్టి వివరించవచ్చు.

## 11.5 పారిశ్రామిక విధాన తీర్మానం 1956 :

1956 లో మరో పారిశ్రామిక తీర్మానం తీసుకు రావడానికి సుమారుగా 8 సంవత్సరాలు కాలం పట్టింది. 1948 పారిశ్రామిక విధానం మరియు ఆర్థిక విధానాలలో విదేశీ పెట్టుబడులు, భాగస్వామ్యం, ప్రయివేటు సంస్థల / వ్యక్తుల జోక్యం పై

విధాన పరమయిన నియంత్రణ ఉందని చెప్పవచ్చు. ఆ సమయంలో విదేశీ వత్తిడి కొంత వరకు ఉండటంతో మార్పులు చేయుటకు అశక్తిని కనపరచారు. అంతేకాకుండా భారతరాజ్యాంగం అమలులోనికి రావడం ప్రాథమిక హక్కులు మరియు ప్రాథమిక విధులు, ఆదేశిక సూత్రాల ప్రకారం తీర్మానాల్లో మార్పులు అనువార్యమయినాయి. దానితోపాటుగా సామ్యవాద పద్ధతిలో సాంఘిక, ఆర్థిక మార్పులను తెచ్చుటకు పార్లమెంటు కూడా భావించింది. రెండవ ప్రణాళిక ఆరంభం అదే సంవత్సరం కావడంతో ప్రణాళికాబద్ధమయిన పారిశ్రామిక విధానం రూపొందించారని చెప్పవచ్చు. అనుకూల ఉత్సాహపూరితమయిన వాతావరణంలో పారిశ్రామికీకరణ, భారీ, మౌళిక పరిశ్రమల స్థాపనకు కావలసిన ఏర్పాట్ల కోసం రూపొందించుట ఈ తీర్మానంలో ఒక ముఖ్యకారణముగా పేర్కొనుటలో సందేహం లేదు. ఈ తీర్మానంలో క్రింది అంశాలు మిళితమై ఉన్నాయి.

## 11.5.1 పారిశ్రామిక తీర్మానం 1956 లో గల ముఖ్యాంశాలు :

1. ఈ పారిశ్రామీకీకరణకు ప్రత్యేకత ఉందని ముందే తెలిపారు. ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయుటకు పారిశ్రామికీకరణను ఒక అంశంగా పేర్కొన్నారు. అందువల్ల పారిశ్రామీకీకరణ ఈ తీర్మానం ఒక్క విషయంగా చెప్పవచ్చు.
2. పారిశ్రామికీకరణలో భాగంగా ప్రభుత్వరంగాన్ని విస్తరించి భారీ, యంత్ర నిర్మాణ పరిశ్రమలను అభివృద్ధి పరచుట జరుగును
3. పరిశ్రమల విస్తరణ ద్వారా ఉద్యోగవకాశాలు పెంచి, పనిచేసే చోట మంచి వాతావరణాన్ని కల్పించి జీవన ప్రమాణాలను మెరుగుపర్చుట జరుగుతుంది.
4. ప్రజల యొక్క ఆదాయాలు మరియు సంపదలను కేంద్రీకృతం కాకుండా వికేంద్రీకరణకు ఈ పారిశ్రామిక తీర్మానం మార్గాన్ని సుమగం చేసింది.
5. గుత్తాధిపత్యం సంపద కేంద్రీకరణకు నివారణకు వీలయినంతవరకు చర్యలు తీసుకోబడతాయి.
6. కుటీర పరిశ్రమలు, గ్రామీణ, లఘు పరిశ్రమలను స్థాపించి గ్రామస్థాయిలో ఉద్యోగవకాశాలు కల్పించబడతాయి.
7. సమగ్రమయిన అభివృద్ధిలో సాంఘిక, వర్గాల ప్రయోజనాలకు సంబంధించి లక్ష్యాలను సాధించే దిశగా ఈ తీర్మానం దోహదం చేస్తుంది.
8. వీటితోపాటుగా విస్తారమయిన, విశాలమయిన, అభివృద్ధికర సహకార రంగాన్ని నిర్మించి సమర్థవంతంగా వనరులను ఉపయోగంలోకి తేవడం జరుగుతుంది. ఈ ఉద్దేశ్యాలతో 1956 లో పారిశ్రామిక తీర్మానం చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో పరిశ్రమలను క్రింది విధంగా విభజించారు.

## 11.5.2 పారిశ్రామిక తీర్మానం 1956 - పరిశ్రమల వర్గీకరణ :

పరిశ్రమలను విభజించుటలో సామ్యవాద రాజ్యస్థాపన భావనలు మరియు మిశ్రమ ఆర్థిక వ్యవస్థ భావాలను దృష్టిలో ఉంచుకొని వర్గీకరణ చేసారు. అవి 3 రకాలుగా విభజించారు.

1. ప్రభుత్వ ఆధీనంలో మాత్రమే కొనసాగే పరిశ్రమలు. వీటిని మొదటి వర్గంగా పేర్కొన్నారు. ఈ వర్గంలో 17 పరిశ్రమలను పొందుపరిచారు. ప్రభుత్వ రంగంలో ఎక్కువ పరిశ్రమలను నెలకొల్పు విధానాన్ని రూపొందించారు. ఈ పరిశ్రమల జాబితాలో ఆయుధాలు, ముందుగుండు, ఇతర రక్షణ పరికరాలు, ఇనుము, ఉక్కు, అణుశక్తి ఉత్పాదన, భారీ యంత్రాలు, భారీ విద్యుత్ ఉత్పాదక సంస్థలు, ఉక్కు, బొగ్గు, బంగారం, వజ్రాలు, సీసం, తగరం, విమానం, రైల్వేతయారీ, రవాణా, తంతితపాల, టెలిఫోన్ల తయారీ మొదలయినవి చేర్చడం జరిగింది.

2. రెండవ వర్గంగా 12 పరిశ్రమలను పేర్కొన్నారు. ఇవి ప్రభుత్వ ఆధీనంలో నియంత్రణలో ఉండే పరిశ్రమలు, ప్రయివేటు రంగంలో ప్రభుత్వకృషికి అనుబంధంగా, పూరకంగా ఈ పరిశ్రమలు నెలకొల్పదగినవి. ఈ పరిశ్రమల జాబితాలో క్రింద పేర్కొన్న పరిశ్రమలు ఉన్నాయి, అన్ని రకాల ఖనిజాలు, అల్యూమినియం ఇనుము మరియు కొన్ని ఇతర లోహాలు, యంత్ర పనిముట్లు, ఇనుముతో కలిసిన కొన్ని మిశ్రమలోహాలు, రసాయనిక పరిశ్రమలకు కావలసిన మౌళిక, మాధ్యమిక వస్తువులు, రోగనివారణ మందులు, ఎరువులు, రబ్బరు, నేలబొగ్గు, కర్బనీకరణ, రసాయనిక గుజ్జు, రోడ్డురవాణా, నీటిపై చేయు రవాణా మొదలయినవి రెండవ వర్గానికి చెందినవి.

3. మూడవవర్గంగా పేర్కొన్న పరిశ్రమలు మొదటి, రెండు వర్గాలలో పేర్కొన పరిశ్రమలు మినహా మిగిలినవన్నీ ఇందులో ఉంటాయి. ఇవన్నీ ప్రయివేటురంగం ఆధీనంలో కొనసాగుతాయి. ప్రయివేటురంగం చొరవకు, వారి సాహసానికి వదిలి పెట్టడం జరిగింది. విశేషమేమంటె, ఈ పరిశ్రమలను ప్రయివేటు రంగమే ప్రారంభించాలనే నిబంధన లేదు. ఏ పరిశ్రమనయినా ప్రభుత్వం ప్రారంభించవచ్చు. అయితే 2 వ ప్రణాళికలో పేర్కొన్న విధంగా పారిశ్రామీకీకరణకు అనుగుణంగా ఈ వర్గంలోని పరిశ్రమలకు ప్రభుత్వం ప్రోత్సాహమిస్తుంది. దీనిలో భాగంగా రవాణా సౌకర్యాలు, శక్తి, మరియు ఇతర సేవలను చాలినంతగా ప్రభుత్వం అందజేస్తుంది. ఈ విధంగా ప్రయివేటు రంగం అభివృద్ధి పరచుటకు ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పించడం జరుగుతుంది.

## 11.5.3 పారిశ్రామిక తీర్మానం 1956 లోగల ఇతర అంశాలు :

### 1. కుటీర, చిన్న తరహా పరిశ్రమలు :

వినియోగం కాకుండా ఉన్న మూలధన వనరులను సమీకరించగలిగే పరిశ్రమలకు తగ్గిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ఉపాధిఅవకాశాలు కల్పించుటకు ఇది ఒక మార్గంగా భావించారు. జాతీయాదాయాన్ని సమానంగా పంపిణి చేయుటకు గ్రామీణ, చిన్న తరహా పరిశ్రమలను అన్ని విధాలు ప్రోత్సహమిచ్చే పారిశ్రామిక క్షేత్రాలను స్థాపించి, శిక్షణ ఇచ్చే వర్క్ షాపులు నిర్వహించుట ద్వారా వీలుంటుందని భావించారు.

### 2. ప్రాంతీయ అసమానతలు నివారణకు చర్యలు :

పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో అవసరమయిన మేరకు పరిశ్రమలను స్థాపించుట ద్వారా ప్రాంతీయ అసమానతలను నివారించవచ్చునన్న ఆలోచనలో ప్రాంతీయంగా పారిశ్రామిక వ్యవసాయ సమతౌల్యాన్ని సాధించుటకు అవసరమయిన సౌకర్యాలు కల్పించి ప్రజాజీవన ప్రమాణాన్ని పెంచుటకు చర్యలు తీసుకోవడం జరుగును.

### 3. శ్రామికుల సంక్షేమము :

శ్రామికులు పనిచేసే స్థలంలో సౌకర్యాలు కల్పించడం, వారి సామర్థ్యాన్ని పెంచడంవల్ల వాటి అవసరాల ఆవశ్యకతను ఈ తీర్మానం గుర్తించింది. యాజమాన్యానికి, పారిశ్రామికులకు మధ్య సత్సంబందాలు ఉండాలని పేర్కొన్నది. పరిశ్రమల నిర్వాహణలో శ్రామిక భాగస్వామ్యాన్ని కొనసాగించేలా తీర్మానం పేర్కొంది. యాజమాన్య ప్రతినిధులు, శ్రామికుల ప్రతినిధులు కలసి పనిచేయడానికి, వ్యూహాలు ఆలోచించడానికి బోర్డులు, కమిటీలు ఉండాలని ఈ తీర్మానం సిఫారసు చేసింది. ఈ విషయంలో ప్రభుత్వ సంస్థలు మార్గదర్శకంగా ఉండి దారి చూపాలని ప్రోత్సహించింది. శ్రామికులకు ప్రేరణలు కల్పించింది.

చిన్న పరిశ్రమలను, ప్రభుత్వ రంగ పరిశ్రమలను, కుటీర పరిశ్రమలను నడిపించే సాంకేతిక ఇతర అర్హతలుగల సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వడానికి సంబంధించి ఈ తీర్మానం ప్రస్తావించింది. ప్రయివేటు, ప్రభుత్వ రంగ పరిశ్రమలలోనే ఈ సదుపాయాలు తాత్కాలికంగా కలిపించాలని కూడా ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

### 4. ప్రభుత్వ రంగ సంస్థల తీరు :

ప్రభుత్వరంగ సంస్థలను నడిపే మేనేజర్లు త్వరగా నిర్ణయాలు తీసుకోగల సంస్థను నడిపే బాధ్యత స్వీకరించవలసి ఉంటుంది. వీరు సమర్థవంతంగా, స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకొని సంస్థను నడిపించాలి. ఈ సంస్థలను లాభాలతో నడిపించినట్లయితే ప్రభుత్వరంగం మరింతగా విస్తరించు అవకాశం ఉంటుందని ఈ తీర్మానం పేర్కొంది.

### 11.5.4 సమీక్ష - విమర్శ :

ప్రణాళిక లక్ష్యమయిన సామ్యవాద సమాజ స్థాపనకు, ఆర్థిక పురోభివృద్ధికి కావలసిన భారీ పరిశ్రమల స్థాపనకు ఈ తీర్మానం దోహదం చేసింది. ప్రభుత్వరంగానికి అద్వితీయమయిన పాత్రను కల్పించింది. పరిశ్రమల వర్గీకరణ పారిశ్రామిక వ్యవస్థను స్పష్టంగాను, స్థిరంగాను ఉండేలా వివరించింది. పారిశ్రామిక అభివృద్ధికి దోహదం చేయడంలో సహాయం అందించడంలో ప్రభుత్వరంగం, ప్రయివేటు రంగమని విచక్షణ చూపలేదు. అంతేకాకుండా 1948 తీర్మానంలో మాదిరిగా పరిశ్రమలను జాతీయం చేయుట గురించి ప్రస్తావించకపోవడంవల్ల ఈ తీర్మానం 1948 తీర్మానం కన్న మెరుగైనదిగా పేర్కొనవచ్చు.

అయితే ఈ తీర్మానంలో ఎన్నో మంచి లక్షణాలున్నప్పటికి కొందరు పక్షపాతుల విమర్శలకు గురి ఆయింది. ఈ తీర్మానానికి ముందే ఆర్థిక వ్యవస్థ ద్రవ్యవనరుల కొరతను ఎదుర్కొవడం జరిగింది. అందువల్ల ఈ తీర్మాన అంశాలు అమలుపర్చినట్లయితే ఆర్థిక వ్యవస్థ పై మరింతభారం కాగలదని యాలిస్ బ్లాక్ (ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడు) పేర్కొన్నాడు. పరిశ్రమ స్థాపనలో ప్రభుత్వం ఏ గ్రూపులో పరిశ్రమనయిన స్థాపించు అవకాశం ఉండటం వల్ల ప్రయివేటు రంగం నుండి విమర్శలు వచ్చాయి అయినా ఈ తీర్మానం పరిశ్రమల విస్తరణకు అవకాశాన్ని కల్పించిందని చెప్పవచ్చును.

### 11.6 నూతన పారిశ్రామిక విధానం - 1970 :

1970 సం॥లో నూత పారిశ్రామిక.విధానం రూపకల్పనకు ప్రేరణ కల్పించినది దత్ కమిటి సిఫారసులు. ఈ తీర్మానములో గతంలో గల తీర్మాన విషయాలను పరిగణలోనికి తీసుకొని మరొకొన్ని అంశాలను నూతనంగా చేర్చడం జరిగింది. చేర్చిన అంశాల్లో ముఖ్యంగా క్రింది అంశాలు ప్రధానమయినవి. కోర్ రంగంలో వ్యవసాయ ఉత్పాదకాలు, ఇనుము, ఉక్కు, ఇనుముకాని లోహాలు, కోకింగ్ బొగ్గు, పెట్రోలియం, భారీ పారిశ్రామిక యంత్రాలు, నౌకానిర్మాణం, న్యూస్ ప్రింట్, ఎలక్ట్రానిక్స్ అంశాలను చేర్చడం ప్రథమ అంశంగా పేర్కొనవచ్చు. ఈ విధానంలో పెట్టుబడుల ప్రాతిపదికను విపలంగా చర్చించారు. మరో అంశమేమిటంటే పరిశ్రమల స్థాపన పెట్టుబడి విలువను పేర్కొంటూ రూ. 5 కోట్లు పెట్టుబడి మించిన పరిశ్రమలను భారీపరిశ్రమలుగా తెలిపారు. మధ్యరంగంలో కోటి రూపాయల పెట్టుబడికి మించని పరిశ్రమలకు లైసెన్సును తీసివేసారు. కోటి రూపాయలు నుండి 5 కోట్ల రూపాయలు పెట్టుబడి ఉండే పరిశ్రమలు లైసెన్సు పొందాలి. షరతులు గాని వీటికి వర్తించకపోతే వీటిని కూడా లైసెన్స్ అవసరం లేదు. ఆ మినహాయించిన పరిశ్రమలు 20 పెద్ద పారిశ్రామిక సంస్థలలో ఒకటిగా ఉండరాదు. అంతేకాక 10 లక్షలుగాని మొత్తం పెట్టుబడిలో 10 శాతం మించి విదేశీ మారకం కోరరాదు. MRTP చట్టానికి లోబడి ఉండాలి.

ప్రభుత్వ విత్తసంస్థలయిన ఇండస్ట్రియల్ ఫైనాన్సు కార్పోరేషన్ (IFC) , ఇండస్ట్రియల్ డెవలప్మెంటు బ్యాంక్ ఆఫ్ ఇండియా (IDBI) , ఇండస్ట్రియల్ క్రెడిట్ అండ్ ఇన్వెస్ట్మెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (ICICI) జీవిత బీమా సంస్థ (LIC) VTI వంటి సంస్థలు ప్రయివేటు రంగ సంస్థలకు అప్పులు ఇస్తున్నందున ఈ సంస్థల నిర్వాహణలో పాల్గొనవచ్చు. అవసరమైతే ఈ అప్పులు ఈక్విటి వాటాలుగా మార్చవచ్చునని ఈ తీర్మానం పేర్కొన్నది. 20 పెద్ద పరిశ్రమలను గుర్తించి అవి ఏ విధమయిన అనుచిత కార్యాలు చేయకుండా నిలుపుదల చేసింది. మిగిలిన సంస్థలు 2 శాతం వరకు విస్తరణ ఆవకాశం ఇచ్చారు. ఈ పెద్ద

సంస్థలు ఎగుమతి ప్రోత్సాహక కార్యక్రమం క్రింద ఎగుమతి కోసం యూనిట్లు స్థాపించుకోవచ్చు. అది అరవై శాతం ఉత్పత్తిని ఎగుమతికి సిద్ధమైనపుడు మాత్రం ఇది వర్తించేలా చేసారు. 20 పెద్ద సంస్థలు 75 శాతం ఉత్పత్తి ఎగుమతి చేస్తూ 25 శాతం మార్కెటింగ్‌లో చిన్న ఉద్యమదార్లకు పని కలగకుండా ప్రవర్తించాలని సూచించింది.

## 11.7 నూతన పారిశ్రామిక తీర్మానం - 1973 :

ఈ తీర్మానం ప్రధానంగా ప్రభుత్వరంగ సంస్థలను దృష్టిలో ఉంచుకొని చేసారు. ప్రభుత్వరంగం పాత్రను మరింతగా పటిష్టపరించేందుకు, వాటిని స్పష్టం చేయుటకు 1973లో నూతన పారిశ్రామిక తీర్మానాన్ని రూపొందించారు. ఈ తీర్మానం ప్రకారం ప్రభుత్వరంగంలో పనిచేస్తున్న పరిశ్రమల పాత్రలను పెంచుటకు జరుగుతుంది. ప్రభుత్వ ప్రయివేటులో గల ఉమ్మడి రంగంలో, చిన్నతరహా, మధ్యతరహా పెట్టుబడిదార్లకు ప్రభుత్వపరంగా ప్రోత్సాహం ఇస్తారు. పెద్దపరిశ్రమల ఆస్తులు 20 కోట్లు నుండి 35 కోట్లుకు పరిమితిని విధించింది. 19 పరిశ్రమలను గుర్తించి వాటిలో మాత్రమే విదేశీ కంపెనీలు, పారిశ్రామిక సంస్థలు పాల్గొను విధంగా చేసింది. ఈ విధంగా గత తీర్మానాలకు అదనంగా ఈ అంశాలను జతకల్పి ప్రభుత్వరంగానికి ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది.

## 11.8 నూతన పారిశ్రామిక విధానం - 1975 :

పారిశ్రామిక సామర్థ్యాన్ని సమగ్రవంతంగా, సంపూర్ణంగా సద్వినియోగపర్చుటకు 1975వ సం॥లో ఈ విధానాన్ని ఉపకల్పన చేయడం జరిగింది. ఇందులో ముఖ్యాంశాలు :

- మధ్య, చిన్నతరహా పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహమిస్తుంది.
- లైసెన్సులు అనుమతిపత్రాలు సకాలంలో మంజూరు చేస్తుంది. వ్యవస్థాపకుల ఇబ్బందులను ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి, వారికి కావలసిన సహాయం ప్రభుత్వం అందిస్తుంది. ఈ తీర్మానంలో 21 రకాల పరిశ్రమలకు అవకాశం లేకుండా చేసింది. వీటిని పరిమితం లేకుండా విస్తరించుకొనవచ్చును. క్రిమినాశక మందులు, నూలు, యంత్ర పనిముట్లు, పారిశ్రామిక పనిముట్లు, కుట్టుయంత్రాలు మొదలయిన పరిశ్రమలకు ఈ సౌకర్యాన్ని విస్తరించారు. ఇవి ముడిసరుకులుగాని, మూలధన వస్తువులనుగాని విదేశాల నుండి దిగుమతి చేసుకోరాదు. మరో 30 పరిశ్రమలు తమ పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకోవచ్చునని ప్రభుత్వం తెలిపింది. అయితే వీటి ఉత్పత్తిని ఎగుమతులకే పరిమితం చేసి నిర్దేశించడం జరిగిందని చెప్పవచ్చు.

మొత్తం మీద ఈ పారిశ్రామిక విధానంలో చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమలకు మంచి ప్రోత్సాహకం లభించింది. ఆర్థికశక్తి వికేంద్రీకరణ దృష్ట్యా, పెద్ద పరిశ్రమల సంస్థల వృద్ధిని తగ్గించడానికి ఈ తీర్మానంలో ప్రయత్నాలు జరిగాయని తెలుస్తుంది.

## 11.9 నూతన పారిశ్రామిక విధానం - 1977 :

1977లో కాంగ్రెస్ పార్టీ తొలగింపబడి జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. డిశంబరు 23, 1977లో జనతా ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రకటించింది. అంతకుముందు కాంగ్రెస్ పారిశ్రామిక విధానంలోని లోపాలను చక్కగా విశ్లేషించి అభివృద్ధిని ఆటంకపరిచే కారణాలను పేర్కొన్నది. ముఖ్యంగా నిరుద్యోగం, ప్రాంతీయ అసమానతలు, గ్రామీణ,పట్టణ ప్రాంతాల మధ్య అంతరాలు ఏర్పడడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబించిన పారిశ్రామిక విధానాలే కారణమని విమర్శించింది.

చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి, గ్రామీణ, కుటీర పరిశ్రమల ద్వారా స్వయం ఉపాధి కల్పించడం ఈ విధానంలో ముఖ్యలక్షణాలు. అందువల్ల చిన్నపరిశ్రమలను మూడు వర్గాలుగా విభజించారు. అవి 1) స్వయం ఉపాదిని కల్పించే కుటీర,

గృహపరిశ్రమలు 2) చిన్నరకం పరిశ్రమలు (Tiny) లక్ష రూపాయల పెట్టుబడిని మించని యంత్ర సహాయంతో ఉత్పత్తి చేసే పరిశ్రమలు. వీటిని 50 వేల జనాభా మించని పట్టణాలలో స్థాపించాలని నిర్దేశించింది. 3) 10 లక్షల రూపాయల వరకు యంత్రాలు మొదలయిన వాటిపై పెట్టుబడిలో ఉత్పత్తి చేసేవి. ఉపవస్తువుల ఉత్పత్తిపై కూడా పెట్టుబడులు 15 లక్షలకు మించకూడదు. ఈ రకమయిన పరిశ్రమలను 180 నుండి 500 వరకు పెంచడం జరిగింది.

ప్రాంతీయ అసమానతల నివారణకు, ప్రాంతీయ స్థాయిలో ఉద్యోగవకాశాల కల్పనకు చిన్నపరిశ్రమలను, కుటీర పరిశ్రమలను జిల్లా స్థాయిలో స్థాపించి ప్రోత్సహించుటకు జిల్లాస్థాయిలో పారిశ్రామిక కేంద్రం నెలకొల్పి దానిద్వారా చిన్న ఉద్యమదార్లకు అన్నిరకాల సలహాలను ఇవ్వడం జరుగుతుంది. బ్యాంకుల ద్వారా పరిశ్రమల అభివృద్ధికి సహాయం అందిస్తుంది. ఈ సంస్థలు ఉత్పత్తులను ప్రభుత్వరంగం, ప్రభుత్వ శాఖలు కొనుగోలు చేయాలని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమలను పునర్వ్యవస్థీకరించుటలో గ్రామీణ పరిశ్రమల కమీషన్ పరిధిలోకి 22 పరిశ్రమలతోపాటు మరికొన్ని సంస్థలను తెస్తారు. సబ్బులు, పాదరక్షకాలు వీటి ఉత్పత్తులు అధికం చేయడంలో వినియోగదారుల అభిరుచుల మేరకు వీటి ఉత్పత్తులను ప్రోత్సహించుటకు ప్రభుత్వ సహాయం అందిస్తుంది. చేనేత పరిశ్రమలకు ప్రోత్సాహకం ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ, చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తులు క్రమబద్ధం చేయడాన్కి, సాంకేతిక సహాయాన్ని ప్రయత్నం కలుగజేస్తుంది.

చిన్న పరిశ్రమలతోపాటుగా, పెద్దతరహా పరిశ్రమలు.విలాసవస్తువుల ఉత్పత్తులు చేపట్టకుండా అత్యధిక జనాభాకు కావలసిన నిత్యవసర వస్తువులు ఉత్పత్తిని చేసేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. చిన్నపరిశ్రమలకు, వ్యవసాయక అవసరాలను తీర్చే పెద్ద పరిశ్రమలకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని, సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుంది.

ప్రభుత్వ సహాయంతోపాటుగా ఈ తీర్మానంలో సంస్థలు స్వయంశక్తి పొందుటకు కూడా చర్యలు చేపట్టారు. పెద్ద పారిశ్రామిక సంస్థలు కొత్త ప్రాజెక్టులు చేపట్టటానికి కావలసిన విత్తసదుపాయం అనే ఏర్పాటు చేసుకోవలసి వుంటుంది. చిన్నపరిశ్రమలకు కేటాయించిన వాటిలో ఇకముందు వీటి విస్తరణను అనుమతించడం జరగదు. అనుబంధ పరిశ్రమల స్థాపన, నిర్వాహణ, వికేంద్రీకరణ బాధ్యతలు ప్రభుత్వ రంగమే వహించాలి. సాంకేతిక విజ్ఞానాన్ని పెంచుకొని ఇతరులపై ఆధారపడటం తగ్గించుకోవాలి. విదేశీ సహాయం అవసరంలేని పరిశ్రమలలో విదేశీ భాగస్వామ్యం ఆమోదించడం జరుగుతుంది. కాని ప్రభుత్వం నిర్ణయించిన ప్రాధాన్యక్రమాలకు అవి అనుగుణంగా ప్రవర్తించాలి. ఈ సంస్థలలో యాజమాన్య అజమాయిషీని భారతీయులే వహించాలి అని నిబంధనలు కూడా ఈ తీర్మానంలో వివరించబడింది.

ఈ తీర్మానం ప్రకారం చిన్నగ్రామాలు, పట్టణాలలో ఉన్న కుటీర, చిన్నతరహా పరిశ్రమలకు ప్రభుత్వం చేయూతనిచ్చింది. గ్రామీణ ప్రజలకు అత్యధికంగా ఉపాధిని కల్పించే చిన్నతరహా, కుటీరపరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం సహాయాన్ని అందించడమే కాక, ఆయా పరిశ్రమల స్థాపనకు కావలసిన పెట్టుబడి ప్రాతిపదినకు కూడా నిర్ణయించింది. ఈ చిన్నతరహా పరిశ్రమల ఉత్పత్తుల సంఖ్యను పెంచింది. ప్రభుత్వానికి అనుబంధ పరిశ్రమల స్థాపన, నిర్వాహణ, విస్తీర్ణం వంటి బాధ్యతను ఇవ్వడం జరిగింది. ఈవిధంగా గత పారిశ్రామిక తీర్మానాలను దృష్టిలో ఉంచుకొని నూతన విధానాలను రూపొందించారు.

## 11.10 పారిశ్రామిక విధానం - 1980 :

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఈ పారిశ్రామిక తీర్మానం గత అనుభవాలను మరియు గత తీర్మానాలలో గల విషయాలను ఘనసమీక్ష చేసిందని చెప్పవచ్చు. అందులో భాగంగా 195 సంవత్సరములో చేసిన తీర్మానాన్ని ప్రాతపదికగా తీసుకొని జూలై 23, 1980న మరొక తీర్మానం చేసారు. ఈ తీర్మానంలో వివరాలను క్రింది విధంగా ఉన్నాయి.

## 1. ఆర్థిక, సామాజిక లక్ష్యాలు :

ఈ విధానములో ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధి యొక్క ఆర్థిక, సామాజిక లక్ష్యాలను స్పష్టం చేసింది. పరిశ్రమల పూర్తి ఉత్పాదక శక్తి వినియోగించడం, ఉత్పాదకత పెంచడం, ఎగుమతులు పెంచడం వంటి ఆర్థిక లక్ష్యాలతో ముడిపడి ఉన్నాయి. అదేవిధంగా ప్రాంతీయాభివృద్ధిలోని అసమానతలను తొలగించడం, అత్యధిక ప్రజలకు ఉద్యోగానకాశాలు కల్పించడం, వినియోగదారులకు రక్షణ కల్పించడం వంటి సామాజిక ధ్యేయాలను సాధించే ఉద్దేశ్యంతో ప్రకటన వివరించింది.

## 2. ప్రభుత్వరంగం పాత్రను పెంపొందించుట :

పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వ రంగ ప్రాధాన్యతను గుర్తించారు. ఈ రంగం యొక్క పనితీరును మెరుగుపరచుటకు, సంస్థల నిర్వహణను మెరుగుపరచుటకు ప్రతి సంస్థ యొక్క పనితీరును విశ్లేషించి, లోపాలను గుర్తించి తగిన చర్య తీసుకొనుటకు తీర్మానం వివరించింది. పరిశ్రమలలో గుత్తాధిపత్యానికి దారితీయకుండా ఆర్థికశక్తిని సంపదను కొద్దిమంది వ్యక్తుల చేతులలో కేంద్రీకృతం కాకుండా చిన్నతరహా, కుటీర పరిశ్రమలు తన ప్రాబల్యాన్ని పెంచుకోవచ్చు. అనేక పెద్ద పరిశ్రమలలో లైసెన్సులు జారీచేసిన దానికన్నా ఉత్పత్తులు మించిపోతాయి. అధిక ఉత్పత్తిని చేయాలనే దృష్టితో ప్రభుత్వం కొన్ని పరిశ్రమలలో అధిక ఉత్పత్తి శక్తిని ఒక క్రమపద్ధతి ప్రకారం ఆమోదించింది. ప్రతీ సంవత్సరం 5 శాతం చొప్పున 5 సంవత్సరాలలో 25 శాతం వరకు ఉత్పాదక శక్తిని పెంపొందించుటకు వీలు కల్పించింది.

## 3. గ్రామీణ, చిన్నతరహా పరిశ్రమలు :

ఈ ప్రకటన ద్వారా చిన్న, గ్రామీణ పరిశ్రమలను నిర్వాహణ ప్రాతిపదికన పెట్టుబడుల పరిమితులను పెంచింది. 20 లక్షల రూపాయల లోపు ప్లాంటు, యంత్రాలలో పెట్టుబడి ఉన్న ప్రతిసంస్థను చిన్నపరిశ్రమగా నిర్వచించింది. పారిశ్రామికాభివృద్ధి వల్ల ప్రాంతీయ అసమానతలు ఏర్పడ్డాయని ప్రభుత్వం గుర్తించింది. వీటిని అభివృద్ధిపరచడానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కొన్ని రాయితీలను ప్రకటించాలని ప్రకటన వివరించింది. చిన్న పరిశ్రమలు ముడిపదార్థాల కొరతను ఎదుర్కొంటున్నాయి. వీటికి కావలసిన బఫర్ స్టాకు ఏర్పాటు చేయడం మంచిదని ప్రభుత్వం భావించింది. ఈ పనికి ప్రస్తుతం చిన్నపరిశ్రమల అభివృద్ధికి వివిధ సంస్థల సహకారాన్ని కోరడం జరుగుతుంది.

## 4. ఎగుమతుల పరిశ్రమలు :

నూరు శాతం ఉత్పత్తిని ఎగుమతి చేయడం కోసం స్థాపించే సంస్థల విషయంలో ప్రభుత్వం వారి అభ్యర్థనలను పరిశీలిస్తారు. వీలయినంతమేర ఉదారభావం పాటిస్తారు.

## 5. పరిశ్రమల ఆధునీకీకరణ - అభివృద్ధి :

విదేశీ పోటీని తట్టుకొనేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని కల్పించుటలో ప్రభుత్వం ప్రాధాన్యతను కల్పించింది. సమర్థవంతమైన సంస్థల నుంచి క్రొత్త సంస్థలకు సాంకేతిక పరిజ్ఞానం బదిలీ అయ్యేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను అనుమతించాలి. అనేక పరిశ్రమలు అరిగిపోయి, పాతపడిపోయిన పరిశ్రమలను ఆధునికీకరణ ఆవశ్యకతను ప్రభుత్వం యాజమాన్యం దృష్టికి ఈ ప్రకటన తెచ్చింది. చిన్న పరిశ్రమలు అవే వాటి కార్యకలాపాలను ఆధునీకరించుకోవలసినదిగా సూచించింది. సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన, అభివృద్ధి, ఆధునికీకరణపై శ్రద్ధ వహిస్తుంది.

## 6. పర్యావరణ - వాతావరణ పరిరక్షణ :

మొదటిసారిగా ఈ తీర్మానము నందు ప్రభుత్వం వాతావరణ కాలుష్యంపై ఉన ఆందోళన ప్రకటించింది. పట్టణాలలో, జనసామర్ధ్యాన్ని తగ్గించడానికి, వాతావరణ కాలుష్యాన్ని నివారించుటకు పరిశ్రమలు చర్య తీసుకోవాలని, ప్రభుత్వం కోరడం జరిగింది.

ఈ విధాన ప్రకటనలే సామాజిక, ఆర్థిక లక్ష్యాలను విశాల దృక్పధంతో ప్రభుత్వం వివరించింది. చిన్నతరహా, గ్రామపరిశ్రమల అభివృద్ధిలోను, పారిశ్రామిక ఆధునికీకరణ వంటి విషయాలపై ప్రభుత్వం వైఖరిని ప్రకటించడం జరిగింది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కీలక ముడిపదార్థాలను బఫర్ స్టాకు చేయాలని ప్రభుత్వం ప్రకటించి పరిశ్రమల ఆధునీకరణకు తీర్మానం ద్వారా సూచనలివ్వడం జరిగింది.

## 11.11 నూతన పారిశ్రామిక విధానం - 1990 :

జనతాదళ్ ప్రభుత్వము నూతన పారిశ్రామిక విధానాన్ని 1990లో ప్రకటించింది. ఈ తీర్మానంలో ఉద్యోగావకాశాలు కల్పించడం, గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమలను వ్యాప్తిచేయడం చిన్నతరహా పరిశ్రమలను అభివృద్ధిపరచడం ద్వారా ఎగుమతులను పెంచుకోవడం ముఖ్యవిధానాలుగా ప్రకటించబడినాయి. చిన్నతరహా పరిశ్రమల మూలధన పరిమితిని 35 లక్షల రూపాయలు నుండి 60 లక్షల రూపాయలకు పెంచారు. వీటి ఆధునికీరణకు సాంకేతికాభివృద్ధికి శ్రద్ధ తీసుకుంటారు. ఈ పరిశ్రమలకు అవసరమయిన ఆర్థికవనరులను సమకూర్చుకొనేందుకు SIDBI స్థాపించబడింది.

వ్యవసాయరంగంపై ఆధారపడిన పరిశ్రమలను గ్రామీణ, కుటీర పరిశ్రమలకు సహాయపడేందుకు KVIC మరియు KVI అనే బోర్డుల కార్యకలాపాలను కూడా విస్తరించింది. అంతర్జాతీయ మార్కెటులో మన పరిశ్రమలు పోటీ నెదుర్కొనుటకు వీలుగా అనేక అవరోధాలు తొలగించబడినాయి. లైసెన్సుతో నిమిత్తం లేకుండా వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు పెట్టుకొనేందుకు, మూలధన వస్తువులను దిగుమతి చేసుకునేందుకు, ముడిపదార్థాలు మరియు ఉత్పత్తికి అవసరమయిన భాగాల దిగుమతి చేసేందుకు కూడా అనుమతినిచ్చారు.

పరిశ్రమలకవసరమయిన విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకునేందుకు బహుళ జాతి సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకునేందుకు అనుమతినిచ్చారు. విదేశీ పెట్టుబడుల ఈక్విటీని 40 శాతానికి పెంచారు. పరిశ్రమల స్థాపనలో ప్రాంతానికి (స్థలం) పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిచ్చారు. ఎగుమతి చేయు సంస్థలకు ప్రోత్సాహకాలిచ్చారు.

## 11.12 నూతన పారిశ్రామిక తీర్మానము - 1991 :

పారిశ్రామిక తీర్మానాలలో అత్యధికంగా (పరిశ్రమల విషయంలో) ప్రభావితం చూపిన తీర్మానం 1991 నూతన పారిశ్రామిక తీర్మానముగా చెప్పవచ్చును. 1991 సంవత్సరము నాటికి దేశ ఆర్థిక వ్యవస్థలో వచ్చిన సంఘటనలు, మార్పులు ఈ తీర్మానానికి ప్రభావితం చూపింది. 1990 సంవత్సరములో ఆర్థికపరంగా గడ్డుకాలాన్ని చవిచూచింది. విదేశీ నిల్వలు వారానికి సరిపోవునంతగా పడిపోయాయి. ఆ సందర్భంలో అంతర్జాతీయ ద్రవ్యనిధిని సహాయమార్జించిన సమయంలో అనేక సూచనలు చేస్తూ ఆర్థికవ్యవస్థ పునఃనిర్మాణానికి చర్యలు చేయుటలో సలహాలిస్తున్నది. అందులో భాగంగా దేశీయంగా అనేక మార్పులు తీసుకువస్తూ నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ప్రయివేటీకరణ, సరళీకరణ మరియు ప్రపంచీకరణ నినాదాలతో ఆర్థికవ్యవస్థను పురోగమనంలో పయనించే ఏర్పాటు చేయుటకు ప్రయత్నించారు. అందులో భాగంగా 1991 సం॥లో నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించారు. ఈ తీర్మానంలో అనేక నూతన విషయాలను ప్రస్తావించారు. ప్రయివేటీకరణ ప్రధాన అంశంగా ఈ తీర్మానమునందు కనిపిస్తుంది.

1980 సంవత్సరములో ప్రకటించిన నూతన పారిశ్రామిక విధానం తరువాత 1990 సంవత్సరములో మరో తీర్మానం చేసినప్పటికీ 1980 సం॥రము తరువాత చెప్పుకోదగిన తీర్మానంగా 1991 తీర్మానాన్ని చెప్పవచ్చు. అంతర్జాతీయంగాను జాతీయ ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు సంభవించడంవల్ల సరళీకృత ఆర్థికవిధానంవైపు మొగ్గుచూపుచున్నది. ప్రభుత్వ రంగంలో నడుస్తున్న అనేక రంగాలు నష్టాలతో నడుస్తున్నాయి. కాబట్టి ఈ రంగాలను ప్రయివేటుపరం చేయాలని ఆలోచిస్తున్నది. దరిమిలా, శీఘ్రంగా పారిశ్రామికీరణకు లైసెన్సింగ్ విధానాన్ని ఉదారం చేయడం మంచిదని ప్రభుత్వం భావించింది. MRTP మరియు FERA చట్టాలు వర్తించే కంపెనీలకు రాయితీలు ప్రకటించడం, ప్రభుత్వానికి కేటాయించిన వాటిలోకి ప్రయివేటు రంగాన్ని అనుమతించడం, పరిశ్రమలు అదనంగా సృష్టించిన ఉత్పాదక శక్తిని క్రమబద్ధీకరించడం, విదేశాల నుండి సాంకేతిక పరిజ్ఞానాన్ని మూలధనాన్ని ఉదారంగా దిగుమతికి ప్రభుత్వం మరింతగా అనుమతించడం (ఈ ప్రక్రియ 1980లోనే జరిగింది) వంటి చర్యలు చేపట్టింది. కింది అంశాలు ఈ ప్రకటనలో పొందుపరచడం జరిగింది.

### 11.12.1. నూతన పారిశ్రామిక తీర్మానం - 1991, లక్ష్యాలు, విధానం :

ఈ నూతన పారిశ్రామిక విధాన ప్రకటన ఈ క్రింది లక్ష్యాలు ఏర్పాటు చేసుకున్నది.

1. మారుతున్న జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులకు అనుకూలంగా పారిశ్రామిక రంగాన్ని కావలసిన రీతిలో, చట్టబద్ధమయిన పరిపాలన నియంత్రణల నుండి విముక్తిపరచడం.
2. ఉపాధి అవకాశాలు పెంచేటట్లు చేయడం
3. దేశంలోని ఆర్థిక అసమానతలను తొలగించడం
4. పరిశ్రమలు తమ ఉత్పాదకశక్తిని పెంచడం మొదలగునవి.

కాంగ్రెస్ ప్రభుత్వం జూలై 1991లో ప్రకటించిన నూతన పారిశ్రామిక విధానం మన పారిశ్రామిక రంగంలో ప్రప్రథమంగా అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. అనవసర శృంఖలాల నుండి మన పరిశ్రమలకు స్వేచ్ఛ కల్పించి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మన ఆర్థికవ్యవస్థను విలీనం చేయుటకు అనువుగా స్వేచ్ఛా వాతావరణం కల్పించబడింది. ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులను ఆహ్వానించేందుకు వీలుగా అనేక అవరోధాలు తొలగింపబడినాయి. MRTP చట్టంలో ఉన్న నిబంధనలను తొలగించి ఉదార విధానాన్ని ప్రకటించింది. పూర్వం ఉత్పత్తికవసరమైన ముడిపదార్థాలు మూలధనవస్తువులను దిగుమతి చేసుకోవాల్సివస్తే కంట్రోలర్ ఆఫ్ ఇంపోర్ట్సు నుండి అనుమతి పొందవలసివచ్చేది. దీనివలన విపరీతమయిన జాప్యం జరిగి అనవసరంగా వ్యయం పెరిగేది. ఈ రకమయిన అవరోధాలన్నీ తొలగించి పారిశ్రామికవేత్తలకు కాలయాపన జరగకుండా అనేక ప్రోత్సాహకాలను కల్పించింది. ఈ ఉదారవిధానం వలన దీనిని 'సరళీకృత పారిశ్రామిక విధానం' అని కూడా పిలవవచ్చు. నూతన పారిశ్రామిక విధానం ముఖ్యంగా అనేక అంశాల్లో విప్లవాత్మకమయిన మార్పులను పైన తెలిపిన లక్ష్యాలకనుగుణంగా తీసుకురావడం జరిగింది. క్రింది అంశాలు వాటిలో ముఖ్యమయినవి.

### 2. పరిశ్రమల స్థాపనకు అవసరమయిన లైసెన్సింగ్ రద్దు :

పారిశ్రామిక రంగానికి పటిష్టమైన పునాది వేసేందులకు వీలుగా సాంకేతిక నైపుణ్యాన్ని, ఉత్పాదకతను పెంచుకొని అంతర్జాతీయ మార్కెటులో పోటీకి నిలబడే శక్తిని పొందడానికి పరిశ్రమలపై ఉన్న నియంత్రణలు తొలగించబడినాయి. పరిశ్రమలకు లైసెన్సు ఇచ్చేపద్ధతి రద్దు చేయబడింది. రక్షణ సామాగ్రి, హానికరమయిన వస్తువులు, విలాస వస్తువులను తయారుచేసే 18 పరిశ్రమలకు మాత్రమే లైసెన్సింగ్ పద్ధతి కొనసాగుతుంది. దీనితో 80% పారిశ్రామిక రంగం లైసెన్సులు లేకుండానే పరిశ్రమలు

స్థాపించుకోవడానికి అనుమతింపబడినది. అయితే 100 లక్షలకు మించిన జనాభా గల నగరాలలో పరిశ్రమలను స్థాపించాలంటే లైసెన్సు పొందాల్సి ఉంటుంది.

### 3. పరిశ్రమల ప్రయివేటీకరణ - నూతన తీర్మానం :

1956 పారిశ్రామిక విధాన ప్రభుత్వరంగానికి పెద్ద కీలకమైన పాత్ర ఇచ్చినది 17 కీలకమైన భారీపరిశ్రమల స్థాపన అభివృద్ధి ప్రభుత్వ రంగానికి అప్పగించారు. భారీ పరిశ్రమలు, మూలధన వస్తువులను ఉత్పత్తి చేసే పరిశ్రమల స్థాపనకు ప్రయివేటు రంగం సిద్దపడదు. అందువలన తప్పనిసరిగా ప్రభుత్వరంగం ఆ బాధ్యతలను చేపట్టవలసి వచ్చింది. పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు, యూనిట్ ట్రస్టు ఆఫ్ ఇండియా లాంటి ద్రవ్యసంస్థలు స్థాపించడమే కాకుండా బ్యాంకులను ఇన్సూరెన్సు వ్యాపారాన్ని జాతీయం చేసింది. ఈ విధంగా ప్రభుత్వరంగం విస్తృతమయిన పాత్రను నిర్వహిస్తూ ఉండటం వల్ల మొత్తం పెట్టుబడి 1,30,000 కోట్లకు పెరిగింది.

కాలక్రమంలో అనేక ప్రభుత్వ రంగ సంస్థలలో అనేక సమస్యలు తలెత్తాయి. ఉత్పాదకత క్షీణించడం, నిర్వాహణా వ్యయాలు పెరిగిపోవడం, పరిపాలనాసామర్థ్యం క్షీణించడం, ఉత్పత్తి వ్యయాలు విపరీతంగా పెరిగి చాలా సంస్థలు నష్టాలను ఎదుర్కొనడం జరిగింది. ఖాయిలా పరిశ్రమల సమస్య ప్రభుత్వానికి ఎదురైయింది. అందువల్ల ప్రభుత్వానికి పెనుభారంగా మారడంతో ప్రయివేటీకరణ సమస్యకు పరిష్కారంగా భావించారు. దీనిలో భాగంగా కీలకమయిన 8 పరిశ్రమలు తప్ప (2003 మే 9 నాటికి 3 పరిశ్రమలు మాత్రమే) మిగిలిన అన్నీ పరిశ్రమలలోకి ప్రయివేటు రంగం అనుమతించబడింది.

### 4. ఖాయిలా పరిశ్రమలు - శ్రామిక విధానం :

ఖాయిలా పరిశ్రమలు వల్ల ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుంది. అనేక భారీ, మధ్యతరహా, చిన్నతరహా పరిశ్రమలలో కోట్లాది రూపాయలు ఇరుక్కుపోయాయి. 1990 మార్చి ఆఖరుకు 12,000 కోట్లు మూలధనంతో పనిచేస్తున్న 98 సంస్థలు 10వేల కోట్ల రూపాయలు నష్టాలు చవి చూసాయి. ఈ సంస్థలలో సుమారుగా 81,200 మంది శ్రామికులు పనిచేస్తున్నారు. ప్రయివేటు రంగంలో 2.40 లక్షలకు పైగా ఖాయిలా పడిన సంస్థలున్నాయి. రుణాల రూపంలో ఈ సంస్థలలో ఆర్థిక సహాయసంస్థలు మరియు బ్యాంకుల ధనం 7,705 కోట్ల రూపాయలు దాకా ఇరుక్కొని వుంది. ఇందులో 70 శాతం చిన్నతరహా పరిశ్రమల ఆధీనంలోనే ఉన్నది. ఖాయిలా పరిశ్రమల స్థితిగతులను ప్రభుత్వం పరిశీలించి కొన్నింటిని మూసివేయుటకు, కొన్నింటిని తెరిపించుటకు సూచనలిచ్చింది. పునరుద్దరణకు వీలుకాని 50 కేంద్ర ప్రభుత్వ సంస్థలు పునర్నిర్మాణ మండలి పరిశీలనలో ఉంచారు. ప్రయివేటు రంగంలో ఖాయిలా పరిశ్రమలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే విధానానికి స్వస్తి చెప్పారు.

పారిశ్రామిక సంస్థలు మూసివేయడం ఆధునికీకరణ, సాంకేతికాభివృద్ధి వలన ఉపాధి కోల్పోయే శ్రామికులకు సాంఘిక భద్రతా కవచంగా జాతీయ భద్రతానిధిని 1992లో 2, 200 కోట్ల రూపాయలలో ఏర్పాటుచేశారు. ఈ నిధి కార్మికులకు అవసరమయిన శిక్షణ ఇచ్చేందుకు, పునరావాసం కలుగజేయుటకు ఉపయోగిస్తారు. పునర్నిర్మాణంలో కార్మికుల తొలగింపు తప్పనిసరైతే కార్మికుల పునరావాసానికి జాతీయ రెన్యువల్ నిధి ఉపయోగపడుతుంది.

### 5. చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం :

మన పారిశ్రామికాభివృద్ధిలో చిన్నతరహా పరిశ్రమలు పాత్ర గణనీయమయినది. మన ఎగుమతుల్లో దాదాపు 40 శాతం వీటి పాత్ర ఉంది. దాదాపు 120 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. అంతేకాక సబ్సిడీల ద్వారా ప్రభుత్వం పరిశ్రమలకు ఎంతో సహాయం కల్పిస్తుంది. కాని ప్రభుత్వం నుండి సబ్సిడీలు, రాయితీలు పొందడాన్కి అలవాటయిన ఈ పరిశ్రమలు

ఆధునికీకరణకు ఎటువంటి ప్రయత్నం చేయలేదు. సబ్సిడీల దుర్వినియోగం జరిగి పెక్కు సంస్థలు ఖాయిలా పడిన పరిశ్రమల జాబితాలోకి చేరాయి. 1991లో ప్రభుత్వం వీటి పునరుద్దరించుటకు చర్యలు చేపట్టింది. పెద్ద పారిశ్రామిక సంస్థలు, చిన్నతరహా సంస్థల మూలధనంలో 24% వరకు వాటాలు తీసుకునేందుకు వీలుకల్పించారు. ఈ పరిశ్రమలకు సంబంధించిన సర్వీసు సంస్థలను వ్యాపార సంస్థలను చిరుపరిశ్రమలుగా గుర్తించారు. చిన్నపరిశ్రమల బిల్లులు సకాలంలో చెల్లించేందుకు వీలుగా ఒక చట్టాన్ని ప్రతిపాదించాలని నిర్ణయించబడింది. ప్రజలు ఎక్కువగా వినియోగించే వస్తువులను ఒక బ్రాండు పేరు క్రింద మార్కెటింగ్ సదుపాయం కల్పించుటకు చర్యలు తీసుకున్నారు. నేషనల్ ఈక్విటి ఫండ్‌ను 10 లక్షల రూపాయలు వరకు ఈక్విటి సదుపాయం పొందుటకు వీలుగా విస్తరించడం జరిగింది. సింగిల్ ఋణపథకం (సింగిల్ విండో పథకం) 20 లక్షల రూపాయల వరకు మొత్తం పెట్టుబడులలో నడిచే సంస్థలకు వర్తింపజేసారు.

## 6. బహుళ జాతి / విదేశీ పెట్టుబడుల నియంత్రణలో మార్పులు :

దేశీయంగా సంస్థలకు పెట్టుబడులు పెట్టు సామర్థ్యం సన్నగిల్లడంతో విదేశీ సంస్థలకు మరింత వెసులుబాటును కల్పించారు. విదేశీ పెట్టుబడులపై వున్న నియంత్రణలన్నీ తొలగించి విదేశీపెట్టుబడిదారులను, బహుళజాతి సంస్థలను ఆహ్వానించడం ఈ విధానంలో ప్రత్యేక అంశంగా పేర్కొనవచ్చును. అనేక దేశాలు విదేశీ పెట్టుబడులను ఆకర్షించి అభివృద్ధిని సాధించాయి. కాని మనదేశం కేవలం 280 మిలియన్ల డాలర్ల విదేశీ పెట్టుబడిని మాత్రమే ఆకర్షించడం జరిగింది. ఈ నేపధ్యంలో అత్యంత ప్రాధాన్యత గల పారిశ్రామిక సంస్థలలోకి నేరుగా వాటా మూలధనాన్ని (Share Capital) 51 శాతం వరకూ విదేశీ సంస్థలు పెట్టుబడి పెట్టుటకు అవకాశం కల్పించారు. 34 పరిశ్రమలను అత్యధిక ప్రాధాన్యత గల రంగంలో ఉంచారు. వీటిలో విదేశీ పెట్టుబడి, లాభాల పంపకం విషయాలను RBI పర్యవేక్షిస్తుంది. ప్రత్యేక అధికారం గల సంస్థను స్థాపించి అంతర్జాతీయ సంస్థలతో సంప్రదింపులు జరిపి విదేశీ పెట్టుబడులు కొన్ని నిర్ణీత పరిశ్రమలోకి ప్రవహించేటట్లు చూస్తారు.

అంతేకాకుండా పెట్టుబడులను ఆకర్షించుటకు ఆటంకంగా ఉన్న విదేశీమారకద్రవ్య నియంత్రణ చట్టాన్ని (FERA) 1992 సడలించింది. దీని ద్వారా విదేశీ కంపెనీలకు దేశీయ కంపెనీలతో సమానస్థాయిని కల్పించి తద్వారా వాటిని ఆకర్షించుటకు ప్రయత్నించారు. వాటి సొంత ట్రేడ్ మార్కులతో యధేచ్ఛగా వ్యాపారం చేసుకోవచ్చు. 40 శాతం ప్రవాస భారతీయుల పెట్టుబడులున్న ఫెరా కంపెనీలు భారతీయ కంపెనీల ఏజంటుగా వ్యవహరించేందుకు అనుమతించారు. ఫెరా కంపెనీలు స్థిరాస్థి కొనుగోలు వ్యవహారాలు చేసేందుకు అనుమతినిచ్చారు. ప్రవాస భారతీయులు 100 శాతం మూలధనంతో కంపెనీలను స్థాపించుకోవచ్చు.

## 7. విదేశీ సాంకేతిక పరిజ్ఞానం దిగుమతిపై ఆంక్షల సడలింపు :

గతంలో విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొనటంలో అనేక నిర్బంధాలుండేవి. విదేశీ సాంకేతిక సహాయానికి సంబంధించిన అంగీకారాన్ని కుదుర్చుకునే ముందు భారతీయ సంస్థలు ప్రభుత్వ అనుమతిని తప్పనిసరిగా పొందాలి. ప్రభుత్వ జోక్యంవల్ల అనవసర కాలయాపన జరిగి ఉత్పత్తిపై ప్రభావం చూపేది. ఇకనుంచి అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన ఒప్పందాలకు ప్రభుత్వం చాలావరకు స్వేచ్ఛను కల్పించింది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఉపయోగం అవసరం లేకుండా ఒప్పందాలను కుదుర్చుకోగల పరిశ్రమలకు ప్రభుత్వ అనుమతి స్వేచ్ఛగా లభిస్తుంది. ఈ విధానం వల్ల విదేశీ సంస్థలకు, స్వదేశీ సంస్థలకు మధ్య సాంకేతిక సహకారం నిరాటంకంగా ఏ మాత్రం అనిశ్చిత లేకుండా కొనసాగుతుంది. అంతేగాక, విదేశీ సాంకేతిక నిపుణుల సేవలను ఉపయోగించడంలోకాని, దేశంలో అభివృద్ధిపరచిన సాంకేతిక పరిజ్ఞానాన్ని విదేశాలలో పరిరక్షించడానికి ప్రయోగాలు చేయడానికి గాని ప్రభుత్వం అనుమతి అవసరం లేకుండా చేసారు.

**8. MRTP చట్టం - సవరణలు :**

ఆర్థికశక్తి కేంద్రీకృతం కాకుండా 1969లో మన ప్రభుత్వం ఏకస్వామ్య ధోరణులను నివారించుటకు ఈ చట్టం చేసారు. ఈ చట్టం క్రింద ఒక కమీషన్ (సంఘాన్ని) రూపొందించి అమలు చేయు బాధ్యతను అప్పగించారు. 1984 సం॥నుండి రూ. 100 కోట్లు విలువ దాటిన కంపెనీలు విస్తరణ కార్యక్రమం చేపట్టే ముందు మరొక కంపెనీలో విలీనం అవ్వటంగాని, కొనటంగాని చేసే ముందు కేంద్రప్రభుత్వం అనుమతి అవసరముండేది. 1991 పారిశ్రామిక విధానం ఈ ఆంక్షలను ఎత్తివేసింది. గుత్తాధిపత్యాన్ని, అక్రమ వ్యాపార పద్ధతులను అదుపులో ఉంచుటపై ప్రభుత్వం దృష్టిని నిలుపుతుంది. నియోగదార్లు ఫిర్యాదు చేసినపుడు కాని తమంతటతాముగాగాని, MRTP కమీషన్ కంపెనీలపై విచారణ చేయవచ్చు. ఈ చట్టం సంకెళ్ల నుండి కూడా పారిశ్రామిక సంస్థలకు విముక్తి లభించిందని చెప్పవచ్చును.

ఈ విధంగా 1991 పారిశ్రామిక తీర్మానం ఎన్నో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చి ప్రయివేటు రంగానికి ప్రాధాన్యత కల్పిస్తూ ప్రభుత్వరంగం సంస్థలను పోటీ ప్రపంచంలోనికి పయనించు మార్గాలను సూచించింది.

## 11.13 ముగింపు :

సామ్యవాద రాజ్యభావనలు సంపదలను కేంద్రీకృతం కాకుండా చూస్తుంది. సమానతలకు ప్రాధాన్యత నిస్తుంది. ఆర్థిక, సామాజిక పరమయిన అభివృద్ధికి ప్రభుత్వ విధానాలు తోడ్పాటును ఇస్తాయి. ఆ ధ్యేయంతోనే ఆర్థిక, పారిశ్రామిక తీర్మానాలు. 1985లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక సంస్కరణ మొదటిదశ నుండి 1991 నాటివరకు పారిశ్రామిక తీర్మానాల్లో కొత్త ఒరవడి కనిపించింది. 1991 పారిశ్రామిక తీర్మానం పూర్తిస్థాయి ప్రయివేటు రంగ సంస్థల భాగస్వామ్యాన్ని ఆహ్వానించి ప్రభుత్వానికి ఆర్థికంగా భారాన్ని తగ్గించింది. అయితే సామ్యవాద భావన అంశాన్ని విస్మరించింది. విదేశీ పెట్టుబడులు ఆకర్షించడంలో తప్పులేదు గాని బహుళజాతి సంస్థలకు ఇచ్చే ప్రాముఖ్యత పరిధులు దాటింది. ఆర్థిక సార్వభౌమాధికారానికి కూడా ముప్పువాటిల్లు స్థాయికి చేరింది. ఏకస్వామ్యానికి ప్రభుత్వం సోపానాలు వేసింది. తద్వారా ప్రభుత్వాలకు పరిశ్రమలపై పట్టుకోల్పోతున్నది. మరోప్రక్క 1991 తీర్మానం వల్ల ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటుపరం చేయటం వల్ల ప్రజల ఆస్తులు హరించిపోయే ప్రమాదం వుంది. దానివల్ల భావితరాలు విషమ సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుంది. అందువల్ల ప్రజల శ్రేయస్సు దృష్ట్యా, దేశాభివృద్ధిలో ప్రభుత్వం అజమాయిషీ, నిర్వహణ, గుత్తాధిపత్య నివారణ అనునది వెనుకబడిన వర్గాల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని పారిశ్రామిక తీర్మానాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. దేశాభివృద్ధికి పెట్టుబడులు ఎంత అవసరమో అంతమేరకు ప్రభుత్వ భాగస్వామ్యము అవసరముంటుంది. కీన్సు మహాశయుడు పేర్కొనినట్లు ఆర్థికకార్యకలాపాల్లో ప్రభుత్వ జోక్యం ఉండాలి. ఆ దిశలో పారిశ్రామిక తీర్మానాలు తేవలసి ఉంటుంది.

## 11.14 ముఖ్యపదాలు :

| | | |
|---|---|---|
| 1. పారిశ్రామిక విధానం | : | పారిశ్రామిక రంగ విస్తరణ,మార్పులకు అవసరమయిన వాటికొరకు ఏర్పరచుకొను మార్గదర్శక విధానం. |
| 2. స్వేచ్ఛా ఆర్థిక విధానం | : | ప్రభుత్వ నియంత్రణలేని ఆర్థిక కార్యకలాపాల విధానం. |
| 3. పబ్లిక్ సెక్టారు పరిశ్రమలు | : | ప్రభుత్వం ఆధీనంలో కొనసాగు రంగాలు / పరిశ్రమలు |
| 4. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ | : | ప్రభుత్వం మరియు ప్రయివేటు రంగం కలయికతో ఏర్పడిన వ్యవస్థ |

5. గుత్తాధిపత్యం : ఒక్కరు లేదా కొందరు వ్యక్తులు మాత్రమే అధికారం కలిగి ఉండుట

6. జాతీయకరణ : ప్రయివేటు రంగంలో కొనసాగు సంస్థలను ప్రజాప్రయోజనాలకు గాను ప్రభుత్వపరం లేదా ప్రజలకు అంకితం చేయుట. ఇవి ప్రభుత్వంచే నడుపబడతాయి.

7. ప్రయివేటీకరణ : ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సంస్థల నిర్వహణను ప్రయివేటు వ్యక్తులకు అప్పగించుట; మరియు ఆర్థిక కార్యకలాపాల ప్రభుత్వేతర యాజమాన్యం కొనసాగించుటకు ప్రభుత్వం చేసే విధానాలు.

8. MRTP చట్టం : ఆర్థిక వికేంద్రీకరణ లేదా ఏకస్వామ్య ధోరణిలను నివారించుటకు ప్రభుత్వం 1969 ఈ చట్టాన్ని తీసుకువచ్చింది.

9. FERA చట్టం : విదేశీ మారక నియంత్రణ చట్టం.

10. దివాలా పరిశ్రమలు : ఉత్పత్తి కార్యకలాపాలు సాగించుటకు వీలుకాని దివాళా పరిశ్రమలు. నష్టాల్లో కూరికుపోవడంవల్ల మూసివేయుటకు సిద్ధంగా వున్న పరిశ్రమలు.

## 11.15 స్వయం మదింపు ప్రశ్నలు :

1. భారతదేశంలో పారిశ్రామికీకరణ విధానాన్ని వివరింపుము.
2. స్వాతంత్ర్యానికి ముందు పారిశ్రామిక విధానాల చర్యలు ఏమైనా ఉన్నవా ? వివరింపుము.
3. 1956 పారిశ్రామిక తీర్మానంలో గల ముఖ్య అంశాలేమిటో తెల్పండి.
4. 1991 నూతన పారిశ్రామిక విధానంలో గల ముఖ్యాంశా వివరిస్తూ మిగిలిన తీర్మానాలు కన్న 1991 తీర్మానానికి గల ప్రత్యేకత ఏమిటో తెలపండి.

## 11.16 చదువవలసిన పుస్తకాలు :


1. Ruddar Datt & K.P.M. Sundaram : Indian Economy
2. Desai S.S.M. : Industrial Economy of India
3. Mishra & Puri : Industrial Economy of India
4. Fransis Cherunilam : Industrial Economics - Indian Perspective

పాఠం - 12

# భారతదేశ పారిశ్రామిక విధానం - పరిశ్రమల లైసెన్సింగ్‌లో గల భావనలు

**పాఠ్య నిర్మాణ క్రమము :**


12.0 లక్ష్యము

12.1 పరిచయము

12.2 పారిశ్రామిక విధానం - లైసెన్సింగ్ విధాన రూపకల్పన

12.3 స్వతంత్ర్యానికి ముందు పారిశ్రామిక లైసెన్సింగ్

12.4 స్వతంత్ర్య భారత దేశంలో పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం మరియు లక్ష్యాలు

12.5 పారిశ్రామిక లైసెన్సింగ్ - వివిధ కమిటీలు

- 12.5.1 కేంద్ర సలహా సంఘం 1952
- 12.5.2 రెండవ చట్టబద్ధమయిన సంఘం
- 12.5.3 మూడవ చట్టబద్ధ సంఘం
- 12.5.4 హజారీ కమిటి
- 12.5.5 లైసెన్సు పరిశీలనా సంఘం

12.6 పారిశ్రామిక తీర్మానాలు - లైసెన్సింగ్ విధానం

- 12.6.1 నూతన పారిశ్రామిక తీర్మానం - 1970 - లైసెన్సింగ్ విధానం
- 12.6.2 1980 - 1990 మధ్య కాలంలో లైసెన్సింగ్ విధానం
- 12.6.3 1991 నూతన పారిశ్రామిక తీర్మానం - లైసెన్సింగ్ విధానం

12.7 పారిశ్రామిక లైసెన్సింగ్ సంబంధించిన శాసన పరమయిన అంశాలు

12.8 పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం - సమీక్ష, ముగింపు

12.9 ముఖ్యపదాలు

12.10 స్వయం మదింపు ప్రశ్నలు

12.11 చదవవలసిన పుస్తకాలు


## 12.0 లక్ష్యం :

భారతదేశ పారిశ్రామిక విధానము పరిశ్రమల లైసెన్సింగ్ విధానములో గల భావనలు, అను ఈ పాఠ్యభాగము నందు అనేక అంశాలను వివరించాము. వీటిని చదువుట వల్ల క్రింది విషయాలను అవగాహన చేయుట ఆశయమే ఈ భాగము యొక్క ఉద్దేశ్యము.

- మనదేశంలో పరిశ్రమల లైసెన్సింగ్ రూపకల్పన
- లైసెన్సింగ్ విధానానికి సంబంధించిన వివిధ కమీషన్లు గూర్చి వివరణ

- లైసెన్సింగ్ విధానంపై వివిధ పారిశ్రామిక తీర్మానాలలో గల తీరు
- లైసెన్సింగ్ సంబంధించిన శాసనపరమయిన అంశాలు మొ॥నవి.

## 12.1 పరిచయం :

పారిశ్రామిక విధానములో అనేక అంశాలుంటాయని ఆ అంశాలు పెట్టుబడి - ఉత్పత్తులపై ప్రభావం చూపుతాయని ముందు పాఠాల్లో చదివాం. పారిశ్రామిక విధానంలో పరిశ్రమల విస్తరణ ఆర్థికాభివృద్ధికి ఎంత ముఖ్యమో కొన్ని సందర్భాలలో వాటి నియంత్రణ కూడా అంతే ముఖ్యం. పరిశ్రమల స్థితిగతులు, వాటి స్వభావం మరియు పరిధి మొదలయినవి ప్రభుత్వానికి తెలియవలసిన అవసరముంది. ఆర్థికాభివృద్ధికి అవసరమయిన విధానాలు రూపొందించి అమలుపరచు ప్రక్రియ ప్రభుత్వానికి ఉంది. సామాజిక శ్రేయస్సు దృష్ట్యా కొన్ని పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. అందువల్ల ప్రయివేటు రంగంలో పరిశ్రమల స్థాపన మరియు విస్తరణకు స్థలనిర్ణయం, పెట్టుబడుల పరిమాణం, వస్తు ఉత్పత్తి రకం మొదలయిన అంశాల్లో ప్రభుత్వం నుండి లిఖిత పూర్వక అనుమతిని పొందవలసి ఉంటుంది. దీనినే 'లైసెన్సింగ్' అంటారు. ఈ లైసెన్సింగ్‌లో గైకొను వివిధ పద్ధతులను వివరించుట లైసెన్సింగ్ విధానం. ఈ పాఠ్యభాగము నందు పారిశ్రామిక విధానం - లైసెన్సింగ్ విధానంలో గల వివిధ ధర్మాలను, లైసెన్సింగ్ పోకడలన వివరించడమయినది. లైసెన్సింగ్ విధానం ద్వారా పరిశ్రమలపై ప్రభుత్వ నియంత్రణ సాధ్యమవుతుంది. ప్రభుత్వ లైసెన్సింగ్ విధానంలో కాలానుగుణంగా అనేక మార్పులు సంభవించాయి. ప్రారంభంలో వివిధ కమీషన్ల సూచనల మేరకు ప్రయివేటు రంగాన్ని నియంత్రించే విధానం కొనసాగించగా మొదటిదశ ఆర్థిక సంస్కరణలు (1985-90) కాలం నుండి క్రమేపీ సరళీకృత ధోరణు లు అవలంబిస్తూ 1991 నాటికి ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహించు ప్రక్రియగా లైసెన్సింగ్ విధానం రూపుదిద్దుకుంది. ఈ నేపథ్యంలో పారిశ్రామిక విధానం, లైసెన్సింగ్ విధానంలో గల శాసనపరమయిన అంశాలు ధర్మాలను వివరించుట ప్రధాన ధ్యేయంగా ఈ భాగమున తెలిజేయడమయినది.

## 12.2 పారిశ్రామిక విధానం - లైసెన్సింగ్ విధాన రూపకల్పన :

పారిశ్రామిక విధానములో ప్రధానముగా నాలుగు అంశాలు గోచరిస్తాయి. 1) నూతనంగా భారీ మరియు మధ్యతరహా పరిశ్రమలను స్థాపించుట మరియు విస్తరించుటను క్రమబద్ధీకరించుటకు గల ప్రభుత్వం నియంత్రించు లైసెన్సింగ్ (అనుమతి) విధానం 2) ఏకస్వామ్య పరిశ్రమల విధానాన్ని, ఆర్థిక కేంద్రీకరణను నివారించుట మరియు పరిశ్రమల వికేంద్రీకరణ, చిన్నతరహా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు కల్పించుటలో అమలుపరచు లైసెన్సింగ్ విధానం, 3) విదేశీ సాంకేతిక పరిజ్ఞానం, మూలధనం మొ॥ అంశాల దిగుమతి విషయానికి సంబంధించిన విధానాలు 4) ద్రవ్యపరమయిన, కోశ సంబంధ అంశాల ద్వారా పరిశ్రమలకు సహకారము అందించుట లేదా నిరుత్సాహపరచుట తదితర అంశాలు పారిశ్రామిక విధానములో పొందుపరచబడినాయి.

వీటి ఆధారంగా భారతీయ పారిశ్రామిక రంగం ఎంతమేరకు తమ సామర్థ్యాన్ని పెంచుకోగలిగాయి, వాటి తీరుతెన్నులును పరిశీలించు వీలుంటుంది. పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం గురించి తెలుసుకునే ముందు భారతీయ పారిశ్రామిక విధానాల్లో గల ముఖ్య అంశాలను క్లుప్తంగా తెలుసుకుందాం.

1948 లో పారిశ్రామిక తీర్మానాన్ని ప్రకటించినప్పటికీ 1956 పారిశ్రామిక తీర్మానంలో గల అంశాలు పరిశ్రమలను ప్రభావితం చేశాయి. భారీ యంత్ర తయారీ పరిశ్రమలు నెలకొల్పుట, భారీస్థాయిలో సహకార రంగాన్ని ఏర్పాటుచేయడం జరిగింది. పబ్లిక్ సెక్టారు విస్తరణ, ప్రయివేటు రంగంలో యాజమాన్య, నిర్వాహణను ప్రోత్సహించుట వంటి అంశాలు ఈ తీర్మానమున తెలిపారు. భారతీయ పరిశ్రమల ఏర్పాటు, విస్తరణ విషయంలో 1991 తీర్మానం విశేషమయిన ప్రభావాలకు

దారితీసింది. లైసెన్సింగ్ విధానంలో నినూత్న పంథాను ఏర్పరచినారు. 1951 లో అనగా మొదటి పారిశ్రామిక తీర్మానం తరువాత 1956 పారిశ్రామిక తీర్మానం ప్రారంబానికి ముందు ప్రారంభమయిన లైసెన్సింగ్ విధానంలో గల మార్పులు పరిశీలిద్దాం.

## 12.3 స్వతంత్రానికి ముందు పారిశ్రామిక లైసెన్సింగ్ :

బ్రిటీష్ పాలనలో పరిశ్రమల స్థాపన విషయంలో బ్రిటీష్ పాలనా విభాగం ఇండియాలో ఎటువంటి చొరవను చూపలేదు. ప్రపంచమంతటా స్వేచ్ఛావ్యాపార ఆర్థిక కార్యకలాపాల ధోరణులు వల్ల ప్రభుత్వ జోక్యం పరిశ్రమల విషయంలో పట్టించుకోలేదు. అయితే లాభసాటి పరిశ్రమలను స్థాపించినారు. మరో ప్రక్క ప్రయివేటు రంగంలో కొందరి పాలకుల వ్యక్తిగత అభిరుచుల మేరకు నిర్దేశించిన ప్రదేశాల్లో పరిశ్రమలు స్థాపింపజేయుటకు ప్రోత్సాహకాలందించారు. అంతేకాకుండా బ్రిటన్ నుండి ఇండియాకు దిగుమతి అయ్యే వస్తువులను దేశీయంగా (ఇండియాలో) ఉత్పత్తి చేయుటకు శ్రద్ధ చూపలేదు. అంతేగాని ప్రత్యేకించి లైసెన్సు విధానమంటూ అవలంబించలేదని చెప్పవచ్చు. బ్రిటీష్ ప్రాంతీయ పాలకుల అనుమతి 'నోటిమాట' మాత్రముగా కొన్ని సందర్భాల్లో ఉన్నాయనడంలో అతిశయోక్తి లేదు.

## 12.4 స్వతంత్ర భారతదేశంలో పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం - లక్ష్యాలు :

స్వాతంత్ర్యం పొందిన తరువాత భారతదేశంలో పరిశ్రమల విస్తరణకు విశేషమయిన కృషి చేసారని మనకు తెలుసు. ఆ కృషిలో భాగంగా లైసెన్సింగ్ విధానం ఆవిర్భవించింది. లైసెన్సింగ్ విధానం యొక్క లక్ష్యాలు (Objectives) మరియు ఇతర అంశాలు దిగువన తెలిపిన విధంగా ఉన్నాయి.

### పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం యొక్క లక్ష్యాలు :

పారిశ్రామిక విధానంలో ముఖ్యంగా మనదేశంలో మిశ్రమ ఆర్థిక విధానాలను అవలంభించుట వల్ల ప్రయివేటు మరియు ప్రభుత్వ రంగాలకు అనువయిన "మధ్యే మార్గాన్ని" అనుసరించు విధానాలు రూపొందించవలసి ఉంటుంది. వాటి రూపకల్పనలో ప్రభుత్వ అనుమతి ద్వారా పరిశ్రమల స్థాపన ప్రక్రియ ఫలవంతమయినదిగా ఉండాలి. ఈ విధానం లైసెన్సింగ్ విధానం వల్ల మిశ్రమ ఆర్థిక విధానంలో పరిశ్రమల ప్రగతి మరియు లోపాల పరిష్కారాలను తెలుసుకొనువీలుంటుంది.

పరిశ్రమల లైసెన్సింగ్ విధానం ప్రభుత్వానికి ఒక సాధనం (Instrument) లాంటిది. ప్రభుత్వం నుండి పరిశ్రమల స్థాపనకు లిఖిత పూర్వకంగా అనుమతిని పొందటమే లైసెన్సింగ్. దీనిలో పరిశ్రమల స్థాపన, విస్తరణ, పరిశ్రమ ఉత్పత్తి, ధరల నిర్ణయం, మొదలయిన అంశాలు పొందుపరచి ఉండటం వల్ల వాటిని నియంత్రించుటకు ప్రభుత్వానికి వీలుంటుంది. ఈ అనుమతి పత్రము ద్వారా పరిశ్రమలను ఎక్కడ, ఏ ప్రాంతంలో స్థాపించాలి, ఏ వస్తువులను ఉత్పత్తి చేయాలి, పరిశ్రమ యూనిట్ సామర్థ్యానికి సంబంధించిన అంశాలు, పరిశ్రమల నిర్వాహణ కాలపరిమితి మొదలయిన అంశాలు పేర్కొనబడి ఉంటాయి. వీటి ద్వారా పరిశ్రమలను క్రమబద్ధీకరించుట ప్రధాన లక్ష్యం. ప్రభుత్వం పారిశ్రామిక తీర్మానానికి ప్రత్యేకతను కల్పించుటలో ఈ విధానం ప్రధానమయినది.

## 12.5 పారిశ్రామిక లైసెన్సింగ్ - వివిధ (కమీషన్లు) కమిటీలు :

1948 సంవత్సరములో ప్రయివేటు పరిశ్రమల క్రమబద్ధీకరణ, నియంత్రణ ప్రస్తావన వచ్చింది. దానికి అనుగుణంగా చట్టాన్ని తయారుచేసారు. ఈ చట్టం అమలులో ఏర్పడిన లోపాల వల్ల, పరిశ్రమల క్రమబద్ధీకరణకు సరైన సూచనలు చేయుటకు ప్రభుత్వం వివిధ కమిటీలను నియమించింది.

### 12.5.1 కేంద్ర సలహా సంఘం - 1952 :

కొన్ని చట్టబద్ధమయిన సలహా సంఘాలను లైసెన్సింగ్ విధానం ద్వారా పరిశ్రమల క్రమబద్ధీకరణకు అవసరమయిన సలహాల కొరకు మరియు లోపాలు గుర్తించుటకు ఏర్పాటుచేసారు. ఈ కేంద్ర సలహా సంఘాన్ని ప్రభుత్వం 1952 సంవత్సరములో నియమించింది. ఈ సంఘం ప్రధానంగా పరిశ్రమలకు సలహాలను ఇవ్వడం, ఆ పరిశ్రమలు పారిశ్రామికీకరణకు ఏవిధంగా తోడ్పడుతున్నదీ మొ॥నవి ప్రభుత్వానికి తెలియజేస్తుంది. జాబితాలోని పరిశ్రమలను గురించి ప్రభుత్వానికి సలహాలు ఇవ్వవలసి ఉంటుంది. ఈ సలహా సంఘం అప్పటి పరిస్థితుల ఆధారంగా తన సలహాలను ప్రభుత్వానికి అందించింది. ఈ సంఘం ప్రధానంగా ప్రభుత్వం చేపట్టవలసిన విధానాలను రూపొందించింది.

### 12.5.2 రెండవ చట్టబద్ధమయిన సంఘం :

పరిశ్రమల విషయమై సూచనల కొరకు ప్రభుత్వం 1952 లో ఏర్పాటుచేసిన సంఘం అనంతరం మరో సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది. రెండో చట్టబద్ధమయిన సంఘం అభివృద్ధి కౌన్సిల్ ఈ సంఘ ప్రయివేటు సంస్థలకు 'వాది' వలే పనిచేస్తుంది. సంస్థల అభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి అనేక సలహాలను ఇస్తుంది.

### 12.5.3 మూడవ చట్టబద్ధమయిన సంఘం :

ఈ సంఘం ద్వారా పరిశ్రమల నియంత్రణకు అవసరమయిన విధానాలను రూపొందించు అవకాశం ఏర్పడింది. దీనిని చట్టబద్ధమయిన సంఘం లైసెన్సు కమిటిగా పేర్కొన్నారు. ఈ సంఘం యొక్క పరిధి మొదటి రెండవ సంఘాల కంటే ఎక్కువ. అంతేగాక ఈ సంఘంలో నిష్ణాతులయిన ప్రణాళికా సంఘం భాగస్వాములుగా ఉంటారు. అంతేగాక ఆయా మంత్రిత్వ శాఖల ప్రజాప్రతినిధులు కూడా ఇందులో ఉంటారు.

ఈ సంఘం యొక్క ప్రధాన లక్ష్యాలేమనగా ప్రణాళికలో పేర్కొన్న విధంగా వివిధ పరిశ్రమలను గుర్తించి ప్రాధాన్య క్రమంలో క్రొత్త పరిశ్రమలకు లైసెన్సులను ఇస్తుంది. అంతేకాకుండా పరిశ్రమలను విస్తరించదలచుకొన్న వాటికి కూడా ఈ కమిటి అనుమతిని మంజూరు చేస్తుంది. ఈ కమిటి సూచనలు, సలహాలు మరియు నియమ నిబంధనల ద్వారా పరిశ్రమలకు లైసెన్సును మంజూరు చేస్తుంది.

అయితే పైన చెప్పిన మూడు చట్టబద్ధమయిన సంస్థలు కూడా విమర్శలను ఎదుర్కొన్నాయి. ఈ మూడు కమిటీలకు లైసెన్సింగ్ విధానం ప్రధాన అంశం అయినప్పటికీ వాటి విషయంలో ఏర్పడిన ఆరోపణల వల్ల విచారణా సంఘాలను ఏర్పాటు చేయవలసిన అగత్యం ఏర్పడింది.

### 12.5.4 డా॥ ఆర్.కె. హజరీ కమిటి :

మూడవ చట్టబద్ధమయిన లైసెన్సింగ్ కమిటి నిర్ణయాలలో, లైసెన్సింగ్ మంజూరి విషయంలోను అనేక లోపాలను హజరీ కమిటి ఎత్తిచూపింది. ఈ కమిటీలో డా॥ ఆర్.కె. హజరీతోపాటు ఆచార్య సుబిమల్ దత్‌లు కూడా సభ్యులుగా ఉన్నారు. 1951 సంవత్సరంలో గల పనితీరును పరిశీలించుటకు ఈ కమిటీని 1966 సంవత్సరం జూలై నెలలో ఏర్పాటు చేసారు. ఈ కమిటి క్రింది అంశాలను గుర్తించింది.

లైసెన్సింగ్ కమిటి, లైసెన్సింగ్ జారీ చేయుటలో ప్లానింగ్ (ప్రణాళికా) సంఘం యొక్క సలహాలను పాటించకుండా లైసెన్సులు జారిచేయడం జరిగిందని కనుగొన్నారు. బిర్లాలు మొదలయిన పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు ఒకేరకమయిన వస్తు

ఉత్పత్తిని అనేక దరఖాస్తులు పెట్టి ఏదో ఒక దానికి ప్రభుత్వం నుండి అనుమతి తెచ్చుకొనేవారు. దీనివల్ల వేరే వ్యక్తులు వాటిలో ప్రవేశాన్ని కోల్పోయేవారు. వీలయినన్ని కొత్త లైసెన్సులు వారే సంపాదించుకొనుటలో సఫలీకృతులయ్యేవారు. అయితే వీరు లైసెన్సులు తీసుకోవడమే తప్ప పొందిన అన్ని లైసెన్సులకు సంబంధించిన సంస్థలను ప్రారంభించలేదు. ఆ విధంగా లైసెన్సులు నిరుపయోగమవడం, వేరే వ్యక్తులకు వాటిలో అవకాశం లేకుండా చేయడం జరిగింది. మరో ప్రక్క కొన్ని సంస్థలు సామర్థ్యం లేకపోయినా లైసెన్సులను పొందటం జరిగింది. మరికొన్ని దరఖాస్తులు కేవలం లైసెన్సులు పొందడం కోసం పెట్టినవి తప్ప వాస్తవానికి ఆ పేరు గల సంస్థలే లేవు. ఈ లైసెన్సులు ఆ కమిటికి చేరిన కాలిక ప్రమాణాన్ని బట్టి వరుసగా లైసెన్సులు జారీచేయడం జరిగిందని చెప్పవచ్చు. మొదటిసారిగా దరఖాస్తులు పెట్టడానికి అనువుగా కొన్ని పారిశ్రామిక సంస్థలు తమ ఆఫీసులు ఢిల్లీలో స్థాపించడం జరిగింది. మొత్తం మీద ప్రాంతీయ అసమానతలు ఎంతమాత్రము ఈ విధానం వల్ల తొలగిపోలేదు.

### 12.5.5 లైసెన్సు పరిశీలనా సంఘం - 1967 :

1967 సంవత్సరములో లైసెన్సుల జారీచట్టానికి సంబంధించి పరిశీలించవలసినదిగా ఆచార్య సుబిమల్‌గత్‌ను నియమించింది. ఈ కమీషన్ అధ్యక్షుడుగా నియమితులయిన సుబిమత్‌దత్‌కు గతంలో హాజరీ కమిటీలో పనిచేసిన అనుభవం ఉంది. ఈయనతో పాటుగా ఈ కమిటిలో డా॥ ఆర్.కె. పరంజిపే, శ్రీ మోహన్ కుమారమంగళం కూడా సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటి 1969 లో తన నివేదికను సమర్పించింది. ఈ కమిటీలో గల ముఖ్యాంశాలు ఇట్లా ఉన్నాయి -

1. అయిదు కోట్లు అంతకన్న ఎక్కువగా ఆస్తులున్న 73 పారిశ్రామిక సంస్థలు సుమారు 1125 చిన్న సంస్థలు కూడా నడిపించాయి.
2. పైన తెలిపిన సంస్థల్లో 20 సంస్థలు ఒక్కొక్కటి 35 కోట్ల రూపాయలు ఆస్థి కలవి.
3. వస్తువుల వారిగా ఇవ్వబడిన్న లైసెన్సుల క్రమంలో 51 వస్తువుల తయారీ విషయంలో 50 శాతం పైగా పెద్ద పరిశ్రమలే పొందాయి.
4. 1956-66 సంవత్సరాల కాలంలో అనగా 10 సంవత్సరాల మధ్య ఇచ్చిన లైసెన్సుల్లో 31 శాతం నిరుపయోగమయినాయి. అవి వాడలేదు. కనీసం వాటిని (సంస్థలు) ప్రారంభించలేదు.
5. పారిశ్రామికవేత్త సంస్థల ద్వారా లభించిన సహాయంలో సగం పైగా ఈ పెద్ద సంస్థలే పొందాయి.

లైసెన్సుల పరిశీలనా సంఘంపై అంశాలను కనుగొనడం జరిగింది. అంతేకాకుండా ఈ కమిటి కొన్ని సలహాలను కూడా సూచించింది. వాటిలో ప్రధానమయిన సలహాలు క్రింది విధంగా ఉన్నాయి.

1. లైసెన్సులను ప్రధాన (కోర్) రంగ పరిశ్రమలకే ఇవ్వడం జరుగుతుంది. వాటిని వ్యక్తిగతంగా స్థాపించే వ్యవస్థాపకులను ఇవ్వబడుతుందేకాని పెద్ద పారిశ్రామిక సంస్థలకు ఇవ్వబడవు.
2. ప్రధాన రంగంలో (కోర్ సెక్టరు) మౌలిక పరిశ్రమలు:, దేశవసరాల వస్తువుల పరిశ్రమలు ఉంటాయి విదేశీ సహాయం పొందిన సంస్థలు వీటిలో కొన్ని ఎన్నుకోవచ్చు.
3. చిన్న సెక్టరులో తప్పనిసరిగా అభివృద్ధి చేయవలసిన వినియోగదార్లకు అత్యంత ఉపయుక్తమైన వస్తు పరిశ్రమలుండాలి. వీటికి సరళంగా లైసెన్సులివ్వవచ్చును.
4. మధ్య సెక్టరులో లైసెన్సులు పెద్ద సంస్థలు అంటే 35 కోట్ల రూపాయలు విలువ గల ఆస్తులు మించిన సంస్థలకు ఇవ్వరాదని సూచించారు.
5. ఉమ్మడి రంగంలో ప్రభుత్వం ప్రయివేటు రంగం వారితో కలసి సంస్థలు నడపవచ్చునని కమిటి అభిప్రాయపడింది.

ఈ కమిటి సూచనలు మరియు కనుగొన్న అంశాలు పారిశ్రామిక విధానంలో ప్రభావితం చూపాయి. అభివృద్ధి చెందిన రాష్ట్రాలయినా పశ్చిమబెంగాల్, గుజరాత్ మరియు తమిళనాడు రాష్ట్రాలే సుమారుగా 62 శాతం వరకు పరిశ్రమలు కలిగి ఉన్నాయి. అందువల్ల లైసెన్సింగ్ విధానం ప్రాంతీయ అసమానతల నివారణ గాని, వెనుకబడిన రాష్ట్రాల అభివృద్ధికి గాని ఉపయోగపడేదిగా లేవని వివరించింది. అంతేకాకుండా విదేశీ సహాయం విషయంలో లైసెన్సింగ్ (అనుమతి) పొందినవి వినియోగవస్తువులు కాకుండా అత్యవసరం కాని వస్తువులను ఉత్పత్తి చేయడాన్ని ఈ కమిటి గుర్తించింది. విదేశీ సంస్థలకు అనుమతించిన 720 వస్తు ఉత్పత్తుల్లో 70 మాత్రము వినియోగవస్తువులు. వీటిని ప్రభుత్వం అనుమతించింది. రిఫ్రిజిరేటర్లు, రేడియో, కెమెరాలు, ట్రాన్సుమీటర్లు, సబ్బులు, బాల్ పెన్నులు, లౌడ్ స్పీకర్లు మొ॥నవి. ఈ కమిటి వీటిని ప్రోత్సహించింది. వీటితోపాటు దేశీయంగా పబ్లిక్ సెక్టారు పెట్టుబడి సంస్థలయిన LIC, UTI సంస్థల నుండి భారీ పరిశ్రమలు 43 శాతం వనరులు వీటి నుండే సమకూర్చుకోవడం జరిగింది. వీటిని దృష్టిలో పెట్టుకొని పై సూచనలను ఈ కమిటి తెలిపింది.

## 12.6 పారిశ్రామిక తీర్మానాలు - లైసెన్సింగ్ విధానం :

### 12.6.1 నూతన పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం - 1970 :

1970 సంవత్సరములో నూతన పారిశ్రామిక లైసెన్సింగ్ విధానాన్ని ప్రకటించింది. లైసెన్సింగ్ పరిశీలన్యా సంఘం యొక్క సూచనలను ప్రభుత్వం అంగీకరించడమే కాకుండా కమిటి ప్రధాన పరిశ్రమలుగా గుర్తించినవి ప్రభుత్వాలు అమలుచేసింది. ఇవన్నీ 1956 సంవత్సరంలో ప్రకటించిన పారిశ్రామిక తీర్మానంలో గల షెడ్యూలు 'A' లో కలవి పరిస్థితులు కనుగుణంగా ఎప్పటికప్పటికి మార్పులు చేయబడతాయి. ఈ పరిశ్రమలు తప్ప మిగిలిన పరిశ్రమల యందు విదేశీ లేదా ప్రయివేటు రంగాన్ని అనుమతించబడుతుంది. ఉమ్మడిరంగాన్ని కూడా దత్ కమిటి సూచనలు మేరకు ఏర్పాటు చేయుట జరిగింది. 1977 సంవత్సరంలో మరో పారిశ్రామిక లైసెన్సింగ్ విధానాన్ని ప్రభుత్వం ప్రకటించింది. ఈ విధానంలో కూడా 1951 పారిశ్రామిక అభివృద్ధి మరియు క్రమబద్ధీకరణ చట్టం అనుగుణంగా చర్యలు గైకొన్నారు. పారిశ్రామిక అభివృద్ధి కౌన్సిల్ ఏర్పాటు ఈ విధానంలో ప్రధానమయింది.

### 12.6.2 1980 తరువాత లైసెన్సింగ్ విధానంలో ఏర్పడిన పరిణామాలు (1980 సం॥ నుండి 1990 వరకు) :

మొదటి ఆర్థిక సంస్కరణల కాలం ప్రారంభానికి ముందు వరకు పరిశ్రమల లైసెన్సు విధానం ప్రధానంగా ప్రయివేటు రంగాన్ని క్రమబద్ధీకరించేదిగా ఉండేది. అయితే 1980 నుండి కూడా లైసెన్సింగ్ విధాంలో మార్పు కనిపించాయి. సరళీకృత విధానాలు లైసెన్సు జారీలో చోటు చేసుకున్నాయి. 1980 సం॥లో ప్రవేశపెట్టిన పారిశ్రామిక తీర్మానంలో సరళీకృత భావనల్లో భాగంగా భారీ పరిశ్రమలకు నియంత్రణ ధోరణులు సరళతరం చేయనారంభించారు. MRTP చట్టం మరియు FERA చట్టాల్లో మార్పులు తీసుకువచ్చారు (ఈ చట్టాలు గురించి మరింత విపులంగా ముందుముందు చదువుతారు). వీటిలో ముఖ్యాంశాలు గమనించినట్లయితే మనకు లైసెన్సింగ్ సరళత గూర్చి తెలుస్తుంది.

1. సంస్థ ఉత్పాదక శక్తిని పెంచి తరహానుసరించి ప్రతిఫలాలు పొందునట్లు సంస్థల విస్తరణను 49 శాతం వరకు ఆధునీకరణకు అనుమతినివ్వడం జరిగింది. 1986 జనవరిలో వెనుకబడిన ప్రాంతాల్లో స్థాపించుటకు అనుకూలంగా 23 పరిశ్రమలకు లైసెన్సు విధానం నుండి తొలగించారు.
2. కొన్ని రకాల వస్తువులను ఉత్పత్తులను ప్రోత్సహించుటకు తయారీదారులను ప్రోత్సహించడం జరిగింది. యంత్ర పరికరాలు, రెండు చక్రాల మోటారు వాహనాలు, 4 చక్రాల వాహనాలు, కాగితం, మరియు కాగితంగుజ్జు, రసాయనాలు,

ఫార్మస్యూటికల్స్, పెట్రో రసాయనాలు మరియు ఎరువుల తయారీ, యంత్ర పరిశ్రమలు మరియు వినోదము కల్గించు ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు వీటిలో ముఖ్యమైనవి.

3. పరిశ్రమల యొక్క ఆస్తుల విలువను పెంచు అవకాశం కల్పించుటకు MRTP చట్టాన్ని మార్పులు చేసారు. దీని ద్వారా 20 కోట్ల రూపాయలు విలువ గల ఆస్తుల స్థాయిని 100 కోట్లకు పెంచుకొనునట్లు సవరణ చేసారు. దీని ఫలితంగా 112 కంపెనీలు MRTP చట్ట పరిధి నుండి బయటపడ్డాయి. అంతేకాకుండా ప్రభుత్వం కూడా MRTP మరియు FERA చట్టపరిధిల నుండి 49 పరిశ్రమలను మినహాయిస్తున్నట్లు ప్రకటించింది. MRTP మరియు FERA యొక్క సెక్షను 22 A లో ఈ పరిశ్రమల గూర్చి వివరించబడింది. దీని ప్రకారం 50 కోట్ల రూపాయలు విలువ గల పరిశ్రమలకు లైసెన్సింగ్ కొరకు కేబినెట్ కమిటి క్లియరెన్సు ఉంటే సరిపోతుంది. గతంలో ఈ పరిధిలో గల ఆస్తుల విలువ 20 కోట్ల రూపాయలు.

4. కేంద్రం ప్రకటించిన పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాల్లో స్థాపించు పరిశ్రమలు 1951 పారిశ్రామిక అభివృద్ధి, నియంత్రణ చట్టం పరిధి నుండి మరియు MRTP మరియు FERA చట్టం పరిధి నుండి 50 కోట్ల రూపాయలు ఆస్తి విలువ గల పరిశ్రమలను మినహాయించారు. ఈ ప్రాంతాలు మినహా మిగిలిన ప్రాంతాల్లో స్థాపన గూర్చి అనుమతిని తీసుకోవాలి. మొత్తం మీద తప్పనిసరిగా లైసెన్సింగ్ పొందవలసిన 56 (యాభై ఆరు) పరిశ్రమల సంఖ్యను 26 కి కుదించారు.

5. పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు అనేక ప్రోత్సాహకాలు కల్పించారు. ఈ పరిశ్రమలకు ఆదాయపన్ను సెక్షను 80 HH ప్రకారం పన్నురాయితీని 20% లాభాలు మినహాయించబడుతుంది. ఈ రాయితీ 10 సంవత్సరాలు కొనసాగుతుంది. అంతేకాక సెక్షను 80-I ఆదాయపన్ను చట్టం ప్రకారం నూతనంగా స్థాపించే పరిశ్రమలకు 25% లాభాలు మినహాయింపులో ఆదాయపన్ను రాయితి 8 సం॥లు వరకు కొనసాగుతుంది. ఈ రెండు సెక్షన్లు వెనుకబడిన ప్రాంతాల్లో పారిశ్రామికీకరణకు వీలు కల్పించింది.

### 12.6.3 నూతన పారిశ్రామిక విధానం - లైసెన్సింగ్ విధానంలో పోకడలు :

1980 పారిశ్రామిక విధానం తరువాత చెప్పుకోదగినది జూలై 24, 1991 న ప్రభుత్వం ప్రకటించిన నూతన పారిశ్రామిక విధానం. ఈ మధ్యకాలంలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు సంభవించాయి. దేశం సరళీకృత ఆర్థిక విధానం వైపు మొగ్గు చూపుతుంది. అనేక రంగాలను ప్రయివేటుపరం చేయడానికి ప్రభుత్వం ఉద్యుక్తమవుతుంది. నిజానికి సత్వర పారిశ్రామికీకరణకు గాను లైసెన్సింగ్ విధానాన్ని సరళీకృతం చేయడం, MRTP, FERA చట్టాలు వర్తించే కంపెనీలకు రాయితీలు ప్రకటించడం, ప్రభుత్వ రంగం కోసం కేటాయించిన పరిశ్రమల స్థాపనలో ప్రయివేటు రంగాన్ని అనుమతించడం, పరిశ్రమలు అదనంగా సృష్టించిన ఉత్పాదక శక్తిని క్రమబద్ధీకరించడం, విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని, మూలధనాన్ని సరళమయిన పద్ధతులలో అందుబాటులోకి తేవడం వంటి అనేక చర్యలను ప్రభుత్వం 1985లోనే చేపట్టింది. వీటన్నింటిని క్రోడీకరిస్తూ ప్రభుత్వం ఈ కొత్త విధానాన్ని ప్రకటించింది. ఈ విధాన ప్రకటన మొత్తానికి లైసెన్సింగ్ విధానం చుట్టూ పరిభ్రమించిందని చెప్పవచ్చు. ఈ ప్రకటనలో గల వివరాలు క్రింది తెల్పబడినాయి.

1. మారుచున్న జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా పారిశ్రామిక రంగాన్ని అవసరమయిన, చట్టబద్ధమయిన, పరిపాలన నియంత్రణల నుండి విముక్తి చేయడం,
2. ఉద్యోగావకాశాలు పెరిగేటట్లు చేయడం,

3. దేశంలోని ఆర్థిక అసమానతలను తొలగించడం,
4. పరిశ్రమలు తమ శక్తి కొలది పెరిగేటట్లు చేయడం,
5. లైసెన్సింగ్ పధానాన్ని రద్దు చేయడం,
6. ప్రభుత్వ రంగాన్ని కుదించడం,
7. పరిశ్రమల స్థలనిర్ణయంపై ఆంక్షలను తొలగించడం,
8. మూలధన వస్తువుల దిగుమతి సులభతరం చేయడం,
9. విదేశీ పెట్టుబడిని అనుమతించడం,
10. విదేశీ సాంకేతిక ఒప్పందాలను ప్రోత్సహించడం,
11. MRTP, FERA చట్టాలకు సవరణలు ప్రతిపాదించడం.

పై ఉద్దేశ్యాలను గమనించినట్లయితే, 2 మరియు 3వ అంశాలు మినహా మిగిలినవన్నీ లైసెన్సుకు సంబంధించినవే. అందువల్ల 1991 పారిశ్రామిక తీర్మానం యొక్క ముఖ్య ఉద్దేశ్యం లైసెన్సు విధానంలో సమూల మార్పులుగా చెప్పవచ్చును.

## పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం - 1991 :

నూతన పారిశ్రామిక విధానం (1991) లో ప్రధానంగా 5 అంశాలు ఉన్నాయి. అవి 1. పారిశ్రామిక లైసెన్సింగ్ 2. విదేశీ పెట్టుబడి 3. విదేశీ సాంకేతిక విధానం 4. పబ్లిక్ సెక్టరు విధానం మరియు 5. MRTP చట్టం. పారిశ్రామిక లైసెన్సింగ్ గురించి తెలుసుకుందాం.

ప్రభుత్వం యొక్క పాత్రను పరిశ్రమల విషయంలో కుదించు నేపథ్యంలో లైసెన్సు విధానం ఒక సాధనంగా ఉపయోగించుకోవడం జరిగింది. ఈ తీర్మానంలో ప్రవేశపెట్టిన అనుమతి మంజూరి విషయాన్ని పరిశీలించినట్లయితే పరిశ్రమల స్థాపనకు అవసరమయిన విధానాలు, సలహాలు మరియు సహాయం అందించుట మరియు ప్రభుత్వం యొక్క అజమాయిషి లేని విధంగా ప్రయివేటు పరిశ్రమలకు స్వేచ్ఛను ప్రసాదించారు.

సామాజిక అంశాలు, వ్యూహాత్మకమయిన, అత్యవసరమయిన ప్రమాదకర రసాయనాలు, పరిశ్రమల అనుబంధ లిస్టు-II లో తెలిపిన పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు మినహా మిగిలిన అన్నిరకాల పరిశ్రమల యొక్క లైసెన్సును రద్దుచేసారు. కొన్నిరకాల పరిశ్రమల స్థాపనకు లైసెన్సు తప్పనిసరి చేసారు.

## లైసెన్సు పొందవలసిన పరిశ్రమలు :

1. బొగ్గు మరియు లిగ్నైట్, 2. పెట్రోలియం (క్రూడాయిల్ మినహాయించి) మరియు దాని అనుబంధ ఉత్పత్తులు, 3. ఆల్కహాలిక్ తయారీ సంస్థలు, 4. పంచదార, 5. జంతు సంబంధ క్రొవ్వులు, నూనెలు, 6. సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులు, 7. ఆస్‌బెస్టాస్ మరియు దాని ఆధార ఉత్పత్తులు, 8. ప్లై వుడ్ మరియు దాని అనుబంధ ఉత్పత్తులు, ఫైబర్ బోర్డు మొ॥నవి, 9. ముడితోలు, చర్మాలు మరియు వాటి సంబంధించినవి, 10. శుద్ధిచేసిన చర్మాల వస్తువులు, 11. మోటారు కార్లు, 12. కొన్ని రకాల కాగితం, న్యూస్ ప్రింట్ ఉత్పత్తులు, 13. ఎలక్ట్రానిక్స్, వాయుసంబంధ, రక్షణ పరికరాలు, 14. కొన్ని రకాల పరిశ్రమల ఉత్పత్తులు, తుపాకి మందు మొ॥నవి., 15. ప్రమాదకర రసాయనాలు, 16. మందులు (డ్రగ్స్) మరియు ఫార్మస్యూటికల్స్ (డ్రగ్స్ విధానం ప్రకారం), ఎలక్ట్రానిక్స్ పరికరాలు (VCRs, Color TVs, CD ప్లేయర్లు, టేపురికార్డులు, మొ॥నవి), 18. తెలుపు వస్తువులు (White goods) (అనగా గృహసంబంధమయిన రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మిషన్లు, ఎయిర్ కండిషనర్లు మొ॥నవి) మొదలగు

వాటికి లైసెన్సు పొందవలసి ఉంటుంది. అయితే చిన్న పరిశ్రమలుగా, పైన పేర్కొన్న వస్తువులు ఉత్పత్తి చేయు చిన్నతరహా పరిశ్రమలు తప్పనిసరిగా లైసెన్సు పొందనవసరం లేదు.

పరిశ్రమల షెడ్యూలు లిస్టు - I లో తెలిపినట్లు రక్షణ మరియు వ్యూహాత్మక సంబంధమయిన పరిశ్రమలు పబ్లిక్ సెక్టారులో కొనసాగుతాయి. లైసెన్సు విధానంలో క్రింది పరిశ్రమలను పబ్లిక్ రంగానికి కేటాయించారు.

1. సైనిక, రక్షణ సంబంధ ఉత్పత్తులు యుద్ధపరికరాలు, 2. ఆటమిక్ ఎనర్జి, 3. బొగ్గు మరియు లిగ్నైటు, 4. ఖనిజ నూనెలు, 5. గనుల ఇనుపధాతువు, మాంగనీసు, క్రోము, జిప్సం, సల్ఫర్, బంగారం, వజ్రాలు, 6. కాపర్, తగరము, జింక్, మొ॥నవి, 7. ఆటమిక్ ఎనర్జికి సంబంధించిన ఉత్పత్తులు, 8. రైల్వే రవాణా మొ॥నవి. ఈ ఎనిమిది పరిశ్రమలను పబ్లిక్ రంగానికి కేటాయించారు. విదేశీ / దిగుమతి వస్తువులు అవసరమయిన పరిశ్రమల స్థాపనకు, విదేశీ మారకద్రవ్యం అవసరమయిన పరిశ్రమలు విదేశీ సంస్థల ఈక్విటీని సంపాదించగలిగితే, సంస్థ విలువలో 25 శాతం మించని మరియు 2 కోట్ల రూపాయలు మించని పై పరిశ్రమలకు ఆటోమెటిక్‌గా, ఎటువంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వ అనుమతి లభిస్తుంది. ఇతర పరిస్థితుల్లో అనగా విదేశీ మూలధన వస్తువుల క్లియరెన్సును SIA (Secretariat of Industrial Approvals) అనుమతిస్తుంది. విదేశీ మారక నిల్వలు ఆధారంగా పారిశ్రామిక అభివృద్ధిశాఖ పర్యవేక్షణలో ఈ విధానం కొనసాగుతుంది. పరిశ్రమల స్థలనిర్ణయంలో మిలియన్ జనాభా కలిగిన పట్టణాల్లో మినహా మరియు, తప్పనిసరిగా లైసెన్సు పొందవలసిన పరిశ్రమలు మినహా మిగిలిన వాటి స్థాపనకు కేంద్రప్రభుత్వం నుండి అంగీకారం పొందనవసరం లేదు. 1 మిలియన్ జనాభా కలిగిన పట్టణాల్లో, పర్యావరణానికి హానికాని పరిశ్రమలు పట్టణానికి 25 కి.మి. దూరంలో స్థాపించవలసి ఉంటుంది. వీటిలో కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, ఎలక్ట్రానిక్స్ మొ॥నవి ఉన్నాయి.

ఈ విధంగా ఈ పారిశ్రామిక తీర్మానము నందు పరిశ్రమలను విభజించి లైసెన్సు అవసరం లేకుండా స్థాపించు పరిశ్రమల సంఖ్యను పెంచారు. అయితే ఈ విధానంలో ప్రకటించిన విధానముగా తరువాత కాలంలో కొనసాగలేదు. 1998 మే, 8 నాటికి రిజర్వు లిస్టులో పరిశ్రమల సంఖ్య 3 కి పడిపోయింది. ఆటమిక్ ఎనర్జి, ఆటమిక్ ఎనర్జీకి సంబంధించిన ఖనిజాలు మరియు రైల్వే ట్రాన్సుపోర్టుల యందు మినహా మిగిలిన అన్ని రంగాల యందు ప్రైవేటు యాజమాన్యం ప్రవేశాన్ని లైసెన్సింగ్ విధానం అనుమతించింది. పారిశ్రామిక రంగానికి పటిష్టమైన పునాది వేసేందుకు వీలుగా సాంకేతిక నైపుణ్యాన్ని, ఉత్పాదకతను పెంచుకొని అంతర్జాతీయ మార్కెటులో పోటీకి నిలబడే శక్తి పొందటానికి పరిశ్రమలపై ఉన్న నియంత్రణలు తొలగించబడినాయి. పరిశ్రమలకు ఇచ్చే లైసెన్సు పద్ధతి రద్దు చేయబడింది. సుమారుగా 90 శాతం పారిశ్రామికరంగం లైసెన్సులు లేకుండానే పరిశ్రమలు స్థాపించుకోవడానికి అనుమతించబడింది.

### 12.7 పారిశ్రామిక లైసెన్సింగ్ సంబంధించిన శాసనపరమైన అంశాలు :

పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం విజయవంతమగుటకు అవసరమయిన అధికారాలను చట్టం ద్వారా ప్రభుత్వానికి పార్లమెంటు సంక్రమింపజేసింది. వాటి ఆధారంగా పారిశ్రామిక విధానాలను విజయవంతంగా అమలుచేయవీలయింది. వీటికి సంబంధించి ప్రధానంగా 4 చట్టాలున్నాయి. (7వ పాఠము నందు వీటి గురించి వివరించడమయినది).

1. పారిశ్రామిక అభివృద్ధి మరియు క్రమబద్ధీకరణ చట్టం - 1951
2. MRTP చట్టం - 1969
3. విదేశీ మారక నియంత్రణ చట్టం 1973
4. విదేశీ మారక నిర్వహణ చట్టం FEMA - 2000

లైసెన్సింగ్ విధానాన్ని సఫలీకృతం చేయుటలో ఈ చట్టాలు దోహదం చేసాయి. వీటి గురించి క్లుప్తంగా వివరించాము.

అవసరమయిన రీతిలో పరిశ్రమలను నియంత్రించుటకు భారతపార్లమెంటు పారిశ్రామిక అభివృద్ధి మరియు నియంత్రణ చట్టాన్ని 1951లో చేసింది. ఈ చట్టం ప్రకారం పరిశ్రమల మొదటి షెడ్యూలు నందు తెలిపిన పరిశ్రమలు స్థాపించదలచినట్లయితే లేదా ఉన్నటువంటి సంస్థను విస్తరించాలన్నా లేదా సంస్థ సామర్థ్యాన్ని పెంచాలన్నా ముందుగా ప్రభుత్వం అనుమతి పొందవలసి ఉంటుంది. ఈ అనుమతి లిఖిత పూర్వకంగా ఉండాలి. ఈ లైసెన్సు (అనుమతి) లో వస్తు తయారీ రకం, పరిశ్రమల సామర్థ్యపు వినియోగం, మొదలయిన అంశాల గూర్చి వివరంగా తెలియజేయబడుతుంది. ఈ చట్టం అనుసరించి పనిచేసిన సంస్థలు కొన్నింటికి ప్రభుత్వం వసతులను కల్పిస్తుంది. అరవై లక్షల నుండి 75 లక్షలు (ప్రస్తుతం 1 కోటి రూపాయలు) పరిశ్రమలు లేదా సంస్థలను ఈ చట్టం నుండి మినహాయించారు. 75 కోట్లు మించి ఆదాయాలు గల పరిశ్రమలను ప్రత్యేక దృష్టితో పర్యవేక్షిస్తూ లైసెన్సులను కఠినతరం చేసారు.

పరిశ్రమలను సంబంధించి 1955లో అత్యవసర చట్టాన్ని ప్రవేశపెట్టి కొన్నిరకాల వస్తువుల ఉత్పత్తిని, సప్లయిని మరియు ధరలను నియంత్రిస్తుంది. అందులో ప్రధానమయినవి - ఇనుము, ఉక్కు, బొగ్గు, ఎరువులు మొ॥నవి. అదేవిధంగా 1956 సంవత్సరములో కంపెనీల చట్టాన్ని రూపొందించి కార్పొరేటు సంస్థలను నియంత్రించుటకు ప్రయత్నించారు. కార్పొరేటు సంస్థలుగా పేర్కొనబడుతున్న ప్రయివేటు సంస్థల నియంత్రణ ఈ చట్ట పరిధిలోకి వస్తాయి.

భారతీయ కంపెనీల చట్టాన్ని 1956లో తయారుచేసిన తరువాత మరలా 1969లో ఏకస్వామ్య పారిశ్రామిక ధోరణులకు సంబంధించిన విషయాలను నిరోధించుటకు ఏకస్వామ్యాలు మరియు వాణిజ్య పద్ధతుల నియంత్రణ చట్టాన్ని 1969లో తయారుచేసారు. దీనినే MRTP చట్టం - 1969 (Monopolies and Restrictives Trade Practies Act -1969) గా వ్యవహరించారు. ఈ చట్టం ద్వారా ప్రయివేటు కార్పొరేటు పారిశ్రామిక సంస్థలను కొందరి చేతుల్లో కేంద్రీకృతం కాకుండా నిరోధించుట, పరిశ్రమల కేంద్రీకరణను అరికట్టుట జరుగుతుంది. 20 కోట్లు ఆస్తులు గల పరిశ్రమలు MRTP కమీషనర్ ఆఫీసు నందు రిజిస్ట్రేషన్ చేయాలి. అయితే ఈ మొత్తాన్ని 100 కోట్లకు పెంచుతూ 1985లో నిర్ణయించారు. 1991 సంవత్సరంలో ఈ చట్టం నందు పూర్తి స్థాయి మార్పులను తెస్తూ, దీని పరిధిని తగ్గించారు. పరిశ్రమలపై గల నియంత్రణ అధికారాలు తొలగిపోయి ఏదైనా ఫిర్యాదు వచ్చినా లేదా అవసరమనుకుంటె కమీషన్ తనంతటతానుగా ఎంక్వైరి చేయవచ్చు. ఈ చట్టాన్ని 100 శాతం మార్పులు చేసి ప్రయివేటు పెట్టుబడులను ఆహ్వానించారు. తద్వారా ఏకస్వామ్య నిరోధించుటకు వీలయిన లైసెన్సింగ్ విధానం పరిధి కూడా తగ్గిపోయింది.

1973 సంవత్సరములో విదేశీమారక నియంత్రణ చట్టాన్ని ప్రవేశపెట్టి విదేశీ మారకాన్ని నియంత్రించుట ద్వారా పారిశ్రామిక సంస్థల విస్తరణను అపదలిచారు. వస్తు సేవల ఎగుమతి మరియు ఇతర విధములుగా విదేశీమారక ద్రవ్యము ఆర్జించు వ్యక్తులు, సంస్థలు, కంపెనీలు, దాని అధికారిక విదేశీ మారక డీలర్లయిన బ్యాంకులలో జమ చేయునట్లు, దానికి బదులుగా రూపాయి తీసుకోవడం విదేశీద్రవ్యం అవసరమయితే పరిమిత స్థాయిలో అందించడం ద్వారా పరిశ్రమల విస్తరణను క్రమబద్ధీకరిస్తూ విదేశీ ద్రవ్యాన్ని పొదుపుగా వినియోగించు ఏర్పాటు చేస్తారు. విదేశాల్లో ఉమ్మడి సంస్థలు నెలకొల్పు భారతీయులు వాటి స్థాపనకు, వాటి వస్తు ఎగుమతిచేయుటకు RBI నుండి అనుమతి పొందాలి. దేశీయ ప్రవాహాలు ఎదుర్కొనుటకు సాంకేతిక సేవలను, వస్తు మూలధన వస్తువులను, విదేశీ రుణముల ద్వారా దిగుమతి చేసుకోదలచినట్లయితే RBI అనుమతి పొందాలి. మొత్తం మీద ఈ చట్టం విదేశీ సంస్థల ప్రవాహాన్ని దేశీయ సంస్థలు అంతర్జాతీయ ఎగుమతి దిగుమతి పరిస్థితులను క్రమబద్ధీకరించుటకు అవసరమయిన అధికారాలను ప్రభుత్వానికి కల్పించింది. ఈ విధానం వల్ల విదేశీ నిల్వలు 1998 నాటికి బాగా పెరిగాయి.

అయితే ఇటీవల కాలంలో FERA చట్టానికి అనేక మార్పులు తెస్తూ దాని స్థానంలో విదేశీమారక నిర్వాహణా చట్టం (FEMA) 2000 ను ఆమోదించారు. దీని వల్ల విదేశీ వ్యాపారాన్ని ప్రోత్సహించుట కు, వ్యాపార చెల్లింపులకు అవసరమయిన విదేశీమారకాన్ని సక్రమంగా నిర్వహించుటకు అవకాశం ఏర్పడుతుంది. ప్రభుత్వం నిర్దేశించిన మొత్తాలను మించి కరెంటు అకౌంటు లావాదేవీలు నిర్వాహణకు విదేశీద్రవ్యం అవసరముంటే RBI అనుమతి తీసుకోవాలి. ప్రస్తుతం కరెంటు అకౌంటు లావాదేవీలకు 100 శాతం మార్పిడిని అనుమతించారు. కొన్ని రకాలు కరెంటు అకౌంటు లావాదేవీలు (సుమారుగా 7 అంశాల్లో లాటరీ, నిషేదిత మ్యెగ్జైనులు (Magazines) మొ॥) నిర్వహణకు పరిమితులు విధించారు. ఈ చట్టం ప్రవాస భారతీయులకు కొన్ని మినహాయింపులు ఇచ్చింది. గతంలో, ఇతర దేశాల్లో నివశించిన భారతీయులు ప్రస్తుతం ఇండియాలో ఉంటే, అవసరమనుకుంటే ఆస్తులను మళ్లీ విదేశాలకు తీసుకువెళ్లవచ్చు. ఇతర దేశాల్లో నివసిస్తున్న భారతీయులను దేశీయంగా షేర్లు, సెక్యూరిటీలు, ఆస్తులు కలిగి ఉండవచ్చు. దేశీయంగా కరెంటు అకౌంటు ఏర్పాటు చేసుకొని అవసరమయినపుడు లావాదేవీలు జరుపుకోవచ్చు. ఈ విధంగా ఈ చట్టం FERA కంటే కఠినమయినది కాదు. పరిశ్రమల క్రమబద్ధీకరణ అను విషయంలో లైసెన్సు విధానాన్ని ఈ చట్టం మరింత సులభతరం చేసిందని చెప్పవచ్చు.

పై విధముగా భారతీయ పారిశ్రామిక విధానంలో పరిశ్రమల రక్షణకు, దేశీయ సంస్థలను క్రమబద్ధీకరించుటకు లైసెన్సింగ్ విధానం ఎంతో సహకరించింది. అయితే 1991 నూతన పారిశ్రామిక విధానం వల్ల లైసెన్సు విధాన రూపురేఖలు మారిపోయాయి. ఒక్కమాటలో చెప్పాలంటే లైసెన్సు విధానం రద్దయిందని చెప్పవచ్చు.

## 12.8 పారిశ్రామిక లైసెన్సు విధానం సమీక్ష - ముగింపు :

1948 పారిశ్రామిక తీర్మానాన్ని అమలుపరచుటకు లైసెన్సింగ్ విధానం గురించి ప్రస్తావనకు వచ్చింది. లైసెన్సింగ్ విధానాన్ని చట్టబద్ధం చేయుటలో 1951 పారిశ్రామిక అభివృద్ధి మరియు నియంత్రణల చట్టాన్ని రూపొందించారు. దీని అనంతరం 1969లో MRTP చట్టం, 1973లో విదేశీమారక నియంత్రణ చట్టాన్ని రూపొందించి పరిశ్రమల విస్తరణ, అభివృద్ధిని క్రమబద్ధీకరించారు. పరిశ్రమలు స్థాపన ద్వారా ఆర్థికాభివృద్ధి ధ్యేయంగా ఈ చట్టాలను అమలుపరుచుట జరిగింది. (70వ) డబ్బైయవ దశకం వరకు పారిశ్రామిక రంగాన్ని ఆయా కాలాలకు అనుగుణంగా కాలానుగుణంగా పరిశ్రమల విస్తరణ, ప్రయివేటు రంగం క్రమబద్ధీకరణను దృష్టిలో ఉంచుకొని లైసెన్సు విధానం అమలుపరిచారు. దీని ద్వారా కఠిన నిర్ణయాలు కూడా తీసుకోవడం జరిగింది. కొన్ని సందర్భాలలో లైసెన్సు లభించడం కూడా కష్టమయిన పరిస్థితులు ఉన్నాయి. దీనికి కారణం సామ్యవాద రాజ్య భావనలు, పబ్లిక్ సెక్టారును అభివృద్ధి చేయడం, సామాజిక శ్రేయస్సు మొదలయిన భావాలను ప్రభుత్వాలు కలిగిఉండటమే, 1970 నుండి పారిశ్రామిక రంగంలో సరళీకృత భావనలు ప్రవేశించాయి. నాటి నుండి 1985 వరకు ఒక విధమైన సరళీకృత విధానాన్ని పాటిస్తే, 1985 నుండి నూతన ఆర్థిక సంస్కరణల మొదటి దశగా ప్రయత్నాలు జరిగాయి. దీనివల్ల లైసెన్సింగ్ విధానంలో సరళీకృత అంశాలు చోటు చేసుకున్నాయి. 1991 పారిశ్రామిక తీర్మానం అమలుపరుచుట వల్ల ఆర్థిక వ్యవస్థలో పారిశ్రామిక రంగానికి సంబంధించిన చట్టాలన్నీ నిర్వీర్యమయినాయి. పరిశ్రమలు స్వేచ్ఛా వాయువులు పీల్చు అవకాశాన్ని కల్పించారు. దీనికి గల కారణాలను ప్రభుత్వం ఇలా పేర్కొంది. పారిశ్రామిక చట్టాలన్నీ పరిశ్రమలకు రక్షణ కల్పించుటకు సంబంధించినవి కావడం వల్ల ఆ దేశీయ పరిశ్రమల ఉత్పత్తి, నాణ్యత విషయంలో అంతర్జాతీయ సంస్థలకు దీటుగా ఎదగలేకపోయాయి. అంతేకాక రక్షణ విధానం మనకు ఖర్చుతోనూ, మరింత భారంగాను తయారయింది. సంస్థలు కూడా అధిక వ్యయం, తక్కువ నాణ్యత వల్ల అంతర్జాతీయంగా పోటిని ఎదుర్కొనలేకపోయాయి. రక్షణ విధానం మన పరిశ్రమలకు ఒక జైలుగా మారి పరిశ్రమలను బంధించినట్లయింది. పులిని బోనులో బంధించితే కొన్నాళ్లకు దాని కండరాలు కుచించి, దృఢత్వాన్ని కోల్పోయినట్లే మన పరిశ్రమలు కూడా అలాగే తయారయినాయని భావించింది. అలాగున సాలెగూడులో పెనవేసుకొనిన

(Convaluted cob web) పారిశ్రామి ఆర్థిక వ్యవస్థను క్రమేపీ స్వేచ్ఛను కల్పించి పోటీతత్వాన్ని, ఉత్తేజమయిన స్వయం ప్రతిపత్తి కలిగిన నిర్వహణను, స్వేచ్ఛను కల్పించుటకు లైసెన్సింగ్ విధానాన్ని రద్దుచేయడం జరిగిందని భావించవలసి ఉంటుంది. ప్రపంచీకరణ, సరళీకృత, ప్రయివేటీకరణలో ఈ విధానం తప్పని సరైనప్పటికీ దేశ పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే మన పరిశ్రమలు ప్రారంభదశలో ఉన్నాయి (initial stage). వాటిని పూర్తిగా ప్రభుత్వం వదిలివేయడం సమంజసం కాదు. మన అవసరాలు పరిస్థితులు దృష్టిలో ఉంచుకోవాలి.

## 12.9 ముఖ్య పదాలు :

| | | |
|---|---|---|
| లైసెన్సింగ్ | : | పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం నుండి లిఖితపూర్వక అనుమతి |
| ద్రవ్యపర చర్యలు | : | పరిశ్రమలకు ద్రవ్యాన్ని అందించుట, ద్రవ్య సరఫరాలో మార్పులు ద్వారా పరిశ్రమలను నియంత్రించు చర్యలు. |
| కోశ విధాన చర్యలు | : | ప్రభుత్వం పన్నులు, ఆదాయం, వ్యయం, రుణం, రుణ నిర్వహణ పద్ధతులు ద్వారా పరిశ్రమలపై తీసుకొను చర్యలు. |
| చట్టబద్ధమయిన చర్యలు | : | పార్లమెంటు శాసనం చేయుట ద్వారా తీసుకొను చర్యలు |
| కోర్ సెక్టారులు | : | పరిశ్రమలలో ప్రధానమయిన మౌళిక, కీలక రంగ పరిశ్రమలు |
| MRTP Act | : | పారిశ్రామిక రంగంలో ఏకస్వామ్యాన్ని, వ్యాపార కేంద్రీకరణను నిరోధించు చట్టం |
| FERA | : | విదేశీమారక నియంత్రణ చట్టం |
| FAMA | : | విదేశీమారక నిర్వాహణా చట్టం |
| Convoluted Cob-web | : | సాలెగూడులో పెనవేసుకోబడి ఉండుట |

## 12.10 స్వయం సమీక్ష ప్రశ్నలు :

1. భారతీయ పారిశ్రామిక విధానంలో లైసెన్సింగ్ విధానం తీరుతెన్నులను వివరించుము.
2. పారిశ్రామిక లైసెన్సు విధానము నందు గల శాసనపరమయిన అంశాలను వివరించండి.
3. 1980 సం॥ నుండి 1990 సం॥ వరకు గల పారిశ్రామిక లైసెన్సు విధానాలు వ్రాయండి.
4. "1991 నూతన పారిశ్రామిక విధానం వల్ల లైసెన్సింగ్ విధానం కనుమరుగైనది" చర్చించండి.

## 12.11 చదువవలసిన పుస్తకాలు


1. Datt & Sundaram : Indian Economy
2. Kumar Singh : Labour Economics
3. I.C. Dhingra : Indian Industrial Economy
4. Barthwal R.R. : Industrial Economy
5. Govt. of India : Guidelines of Industries


- ప్రొ॥ పి. కృష్ణబాబు

పాఠం - 13

# పంచవర్ష ప్రణాళికల కాలంలో పారిశ్రామిక ప్రగతి

## 13.0 లక్ష్యం :

ఈ పూర్తి పాఠాన్ని చదివిన తరువాత మీరు ఈ క్రింది విషయాలను పూర్తిగా అవగాహన చేసుకోవచ్చు.

## విషయక్రమం :


13.1 ప్రాముఖ్యత

13.2 ఆవశ్యకత

13.2.1 అల్పస్థాయి సమతౌల్య స్థంబన తొలగింపు

13.2.2 సాంకేతిక పరిజ్ఞానము పెంపొందించుట

13.2.3 పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి అధికము

13.2.4 జీవన ప్రమాణము మెరుగుదల

13.2.5 వాతావరణ కల్పన

13.2.6 విదేశీ వ్యాపారంలో సంతులనం

13.2.7 స్వయం పోషకత్వము

13.2.8 ధనాత్మక ఉత్పాదకత

13.3 మొదటి పంచవర్ష ప్రణాళిక (ఏప్రియల్ 1951 - మార్చి 1956)

13.3.1 పెట్టుబడి

13.3.2 ఫలితము

13.4 రెండవ పంచవర్ష ప్రణాళిక (ఏప్రియల్ 1956 - మార్చి 1961)

13.4.1 విజయాలు

13.4.2 విమర్శ

13.4.3 శక్తికి మించిన ప్రణాళిక

13.4.4 భారీపరిశ్రమల కిచ్చిన ప్రాధాన్యం సమంజసం కాదు

13.4.5 ప్రమేయాలు కొన్ని వాస్తవానికి విరుద్ధమైనవిగా ఉన్నాయి

13.4.6 వ్యవసాయాభివృద్ధి పట్ల శ్రద్ధ చూపకపోవటం లోపం

13.4.7 విదేశీ మారక నిల్వల సమస్యలు

13.5 మూడవ పంచవర్ష ప్రణాళిక (ఏప్రియల్ 1961 - మార్చి 1966)

13.5.1 విమర్శ

13.6 వార్షిక ప్రణాళికలు (1966 - 1969)

13.6.1 మొదటి పంచవర్ష ప్రణాళిక (ఏప్రియల్ 1966 - మార్చి 1967)

13.6.2 రెండవ పంచవర్ష ప్రణాళిక (ఏప్రియల్ 1967 - మార్చి 1968)
13.6.3 మూడవ పంచవర్ష ప్రణాళిక (ఏప్రియల్ 1968 - మార్చి 1969)
13.7 నాల్గవ పంచవర్ష ప్రణాళిక (ఏప్రియల్ 1969 - మార్చి 1974)
13.7.1 వృద్ధిరేటు పడిపోవుటకు కారణాలు
13.8 ఐదవ పంచవర్ష ప్రణాళిక ఏప్రియల్ 1974 - మార్చి 1979)
13.8.1 లక్ష్యము
13.9 ఆరవ పంచవర్ష ప్రణాళిక 1980 - 1985)
13.9.1 లోపాలు
13.10 ఏడవ పంచవర్ష ప్రణాళిక 1985 - 1990)
13.10.1 లక్ష్యాలు
13.10.2 ప్రణాళిక పరిమాణం
13.10.3 పారిశ్రామికాభివృద్ధి
13.10.4 పారిశ్రామిక రంగంలో సాధించిన ప్రగతి
13.11 ఎనిమిదో పంచవర్ష ప్రణాళిక (1992 - 97)
13.11.1 లక్ష్యాలు
13.12 తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక (1997 - 2001)
13.12.1 లక్ష్యాలు
13.13 పదవ పంచవర్ష ప్రణాళిక (2002 - 2007
13.13.1 లక్ష్యాలు
13.14 నమూనా ప్రశ్నలు
13.15 చదువవలసిన గ్రంథాలు

## 13.1 ప్రాముఖ్యత :

ఏ దేశమైన అభివృద్ధి చెందాలంటే పారిశ్రామిక ప్రగతి అత్యవసరము. సహజ వనరులను, మానవ వనరులను సద్వినియోగ పరచుకోవాలంటే కేవలం వ్యవసాయరంగం ద్వారానే సాధ్యం కాదు. కాబట్టి పారిశ్రామికీకరణ కూడా ఆర్థికాభివృద్ధికి మార్గదర్శకంగా తీసుకొనవలెను. ప్రణాళికా కాలంలో ఆర్థికాభివృద్ధికి అత్యధికమైన స్థానం కల్పించబడెను. అభివృద్ధి చెందిన దేశములను పరిశీలించిన యెడల పారిశ్రామికాభివృద్ధి ద్వారా అనతి కాలంలో అభివృద్ధి సాధించబడినవి. అభివృద్ధి చెందుతున్న (భారతదేశం లాంటి) దేశాలు ముఖ్యముగా ప్రాథమిక రంగమైన వ్యవసాయ రంగంపై ఆధారపడినవి. కాలక్రమేణ వ్యవసాయ రంగమునుండి పారిశ్రామిక రంగమునకు వనరులు తరలించి తద్వారా అత్యధిక ప్రాముఖ్యత కల్పించి ఆర్థికాభివృద్ధిని సాధించడము జరిగినది.

## 13.2 ఆవశ్యకత :

భారతదేశంలాంటి దేశములకు పారిశ్రామికీకరణ అభివృద్ధి ఆవశ్యకత ఎంతగానో అవసరము.

### 13.2.1 అల్పస్థాయి సమతౌల్య స్తంభన తొలగింపు :

జీవన ప్రమాణము, పొదుపు పెట్టుబడి, తలసరి ఉత్పత్తి ఆదాయముల అల్పస్థాయి సమతౌల్య స్తంభన నుండి బయటపడుటకు పారిశ్రామికీకరణ ఎంతో అవసరము.

### 13.2.2 సాంకేతిక పరిజ్ఞానము పెంపొందించుట :

ప్రాథమిక రంగమైన వ్యవసాయరంగము పై ఆధారపడిన జనాభా ఒత్తిడిని తగ్గించుటకు పరిశ్రమలను స్థాపించి వ్యవసాయ రంగంలోని మిగులు శ్రామికులను పరిశ్రమలకు తరలించవచ్చును. వ్యవసాయ రంగంలో ఉండే క్షీణ ప్రతిఫలాలను అరికట్టేందుకు పారిశ్రామికీకరణ పాత్ర కీలకమైనది. యంత్రాలు, యంత్ర పరికరాలు వాడుట వలన ఉత్పాదక ఉద్యోగితలను పెంచవచ్చును. వ్యవసాయ రంగములో పనిచేసిన నైపుణ్యము లేని శ్రామికులకు పారిశ్రామిక రంగమునకు తరలించి సాంకేతిక పరిజ్ఞానమును పెంపొందించి నైపుణ్యము గల కార్మికులుగా తీర్చిదిద్ది వారి జీవన ప్రమాణము పెంపొందించుటకు అవకాశములు మెండుగా ఏర్పడును.

### 13.2.3 పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి అధికము :

వ్యవసాయరంగ ఫలన కాలము స్వల్పము. పారిశ్రామికరంగంలో ఉత్పత్తి అధికము. యంత్రాలను ఉపయోగించుకొంటూ అత్యధికమైన ఉత్పత్తి ఏర్పడుటకు అవకాశము కలదు. పారిశ్రామికీకరణ ద్వారా ఆదాలు సంభవించును. ఈ ఆదాలు అంతర్గత, బహిర్గత ఆదాలుగా కూడా పరిగణించవచ్చును. పరిశ్రమలను ఉపయోగించుట వలన దీర్ఘకాలంగా ఉత్పత్తిని చేస్తూనే ఉంటాయి.

### 13.2.4 జీవన ప్రమాణము మెరుగుదల :

సగటున వెనుకబడిన దేశాలన్నీ వ్యవసాయ రంగంపై ఆధారపడినవే అని అనేక విధాలుగా నిరూపించబడినది. ముఖ్యముగా వ్యవసాయరంగంలోని సాలుసరి పనిదినములు తక్కువ కారణముగా వ్యవసాయరంగం ఋతుపవనాలపై ఆధారపడుట వలనవ్యవసాయ కూలీలకు కూడా ఆదాయం స్వల్పంగా ఉండి వారియొక్క కనీస అవసరములు నెరవేరవు. ఈ తరుణంలో పరిశ్రమలు స్థాపించిన యెడల సంవత్సరమంతయు జీవన భృతి కల్పించి కార్మికుల బ్రతుకులలోను వారి సంతానములోను నూతనోత్సాహము పెంపొందించి వారి జీవన ప్రమాణము మెరుగుదల చేయుటకు లవకాశము కలదు.

### 13.3.5 వాతావరణ కల్పన :

ఆర్థికాభివృద్ధికి అనువైన వాతావరణాన్ని పరిశ్రమలు కల్పించగలవు. ఆధునిక సాంకేతిక, దృక్పథాలను పెంచి ప్రజలలో వృద్ధి కాముకతను ప్రేరేపిస్తుంది.

### 13.2.6 విదేశీ వ్యాపారంలో సంతులనం :

అభివృద్ధి చెందిన దేశాలనుండి వ్యవసాయరంగ వస్తువులకు, ప్రాథమిక ఉత్పత్తులకు డిమాండ్ కాలక్రమేణా తగ్గుతుంది. అందువలన మన వర్తక నిబంధనలకు ప్రతికూల వాతావరణ మేర్పడుచున్నది. దానిని అధిగమించవలయుననిన తప్పనిసరిగా పారిశ్రామికీకరణ ఎంతో అవసరం.

### 13.2.7 స్వయం పోషకత్వము :

పారిశ్రామిక రంగంలో పెట్టుబడుల ప్రవృత్తి, ఎక్కువ స్వయం పోషకమైన ఆర్థిక వ్యవస్థను సాధించుటకు పారిశ్రామికీకరణ ఎంతో అవసరం.

### 13.2.8 ధనాత్మక ఉత్పాదకత :

వ్యవసాయ రంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగం తాండవిల్లుచున్నది. ఈ తరుణంలో వ్యవసాయ రంగంలో నున్న మిగులు శ్రామికులను పారిశ్రామిక రంగమునకు తరలించాలి. ఎందువలననగా వ్యవసాయ రంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగుల ఉత్పాదకత శూన్యంగా ఉంటుంది. వీరిని పారిశ్రామిక రంగమునకు తరలించిన యెడల ధనాత్మక ఉత్పాదక శ్రామికులవుతారు.

పై విషయములను చర్చించిన తర్వాత మనదేశంలో పారిశ్రామిక ఆవశ్యకత ఎంత అవసరమో నిరూపించడమైనది.

### పంచవర్ష ప్రణాళికలు - పారిశ్రామికాభివృద్ధి :

### 13.3 మొదటి పంచవర్ష ప్రణాళిక (ఏప్రియల్ 1951 - మార్చి 1956) :

మొదట పంచవర్ష ప్రణాళికను ప్రారంభించే సమయానికి భారతదేశం స్వతంత్ర దేశమయి మూడు సంవత్సరాలయింది. అంతవరకు పర ప్రభుత్వ పాలనలో ఉన్న దేశం స్వతంత్రంగా ఆర్థికాభివృద్ధికి సమగ్రమైన ప్రణాళికలు తయారుచేయడం, దేశాన్ని త్వరితగతిని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడం, పారిశ్రామికీకరణకు పటిష్టమైన వ్యవసాయరంగం అవసరమనే సత్యాన్ని గ్రహించడం వల్లనే మొదట ప్రణాళికలో వ్యవసాయ రంగానికి మొత్తము పెట్టుబడిలో 42% కేటాయించటము జరిగినది. తత్ఫలితంగా దేశ వ్యవసాయోత్పత్తి 18% పెరిగింది. ఈ కాలంలో వినియోగ వస్తూత్పత్తి రంగము మౌలిక సేవలగు శక్తి, నీటిపారుదల,దేశ విభజన వలన ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించడం, జాతీయాదాయాన్ని ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచడం మొదలగు కార్యక్రమాల మీద శ్రద్ధ వహించడం. ముఖ్యమైన పరిశ్రమలు వస్త్రపరిశ్రమ, పంచదార, సబ్బులు, తోలు వస్తువులు, కాగితము మొదలగునవి ప్రారంభించబడినవి. పారిశ్రామిక ఉత్పత్తులు, మధ్య తరహా ఉత్పత్తులు, బొగ్గు, సిమెంటు, శక్తి, రసాయనాలు మొదలగునవి ఈ ప్రణాళికలో ప్రారంభించబడినవి కాని వాని ఉత్పత్తి అనుకున్నంత సాధించలేదు. మూలధన వస్తువులకు ఈ ప్రణాళిక ప్రారంభము మాత్రమే. ఈ ప్రణాళికలో ప్రభుత్వరంగము ఆధ్వర్యంలో సింద్రీ ఎరువుల కర్మాగారము, చిత్తరంజన్, లోకోమోటివ్ పరిశ్రమ, టెలిఫోన్ పరిశ్రమ, రైల్వే పెట్టెల తయారీ, హిందూస్థాన్ షిప్‌యార్డ్, పెన్సిలిన్ ఫ్యాక్టరీ నిర్మాణము ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ సిమెంట్ ఫ్యాక్టరీ మొదలగునవి స్థాపించబడినవి.

**Index Numbers of Industrial Production**

**(Base Year 1950 - 51 = 100)**

| Group | 1955 - 56 |
|---|---|
| General Index | 139 |
| Cotton Textiles | 128 |
| Iron and Steel | 122 |
| Machinery (all Types) | 192 |
| Chemicals | 179 |

భారతదేశములో 1946 - 50 వస్త్రపరిశ్రమ విలువ రు. 4 కోట్లు కాగా 19:1 - 56 నాటికి రూ 11 కోట్లకు పెరిగినది. సిమెంట్ పరిశ్రమ ఉత్పత్తి బాగా పెరిగినది. ఎలక్ట్రికల్ మోటారు మరియు ట్రాన్స్‌ఫా ర్మర్‌లు 1950 - 51లో రు. 1.5 కోట్లు కాగా 1955 -56 నాటికి రూ. 4.5 కోట్లుకు పెరిగినది. సాధారణ పారిశ్రామిక ఉత్పత్తి 19:5 - 56 నాటికి 39% పెరిగినది. సాలీనా పారిశ్రామికాభివృద్ధి దాదాపు 8%కు పెరిగినది.

### 13.3.1 పెట్టుబడి :

ప్రభుత్వ రంగంలో రు. 94 కోట్లు ప్రణాళికలో పెట్టుబడి జరిగినది. ము ాయిదాలో రూ. 60 కోట్లు అనుకున్నారు. ప్రైవేటు రంగంలో సరాసరి వ్యయము రూ. 463 కోట్లు ఈ ప్రణాళికలలో స్థిర మూలధనము రూ. 340 కోట్లు. కొత్త పరిశ్రమలు స్థాపించుటకు సాలీన 1951 - 52, 1952 - 53 సం॥లో 53 కోట్లు కాగా 1 )53 - 54 లో రూ. 44 కోట్లు, 1954 - 55 సం॥లో రూ.50 కోట్లు 1955-56 సం॥ లో రూ. 85 కోట్లు పెట్టుబడి జరిగినది. ఈ కాలంలో విశాఖపట్నంలో నూనెశుద్ధి కర్మాగారము స్థాపించిరి. ఇవియే కాకుండా అల్యూమినియం, జిప్సమ్, సల్ఫర్, కెమికల్స్, మొదలగునవి స్థాపించడము జరిగినది.

### 13.3.2 ఫలితము :

ఈ కాలంలో పారిశ్రామిక ఉత్పత్తి సాలుసరి పెరుగుదల రేటు దాదాపు 8%. ఋతుపవనాలు అనుకూలముగా ఉండటము, పరిశ్రమల్లో అదనపు ఉత్పాదకశక్తి ఉండటం, విదేశీ మారక నిల్వలు పుష్కల ంగా ఉండటము మొదలగు కారణములచేత పెద్ద సమస్యలేవీ ఉత్పన్నం కాలేరు.

## 13.4 రెండవ పంచవర్ష ప్రణాళిక (ఏప్రియల్ 1956 - మార్చి 1961) :

రెండవ పంచవర్ష ప్రణాళిక ఆచార్య మహలనోబిస్ నాలుగు రంగముల నమూనా ప్రాతిపదికగా రూపొందించబడినది. భారతదేశ ఆర్థిక వ్యవస్థను నాలుగు రంగములుగా విభజించిరి.

1) మూలధన వస్తు రంగము
2) పారిశ్రామిక వినియోగ వస్తూత్పత్తి రంగము
3) కుటీర మరియు చిన్నతరహా పరిశ్రమలలో ఉత్పత్తియగు వినియోగవస్తు రంగము
4) సేవల రంగము

పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తిని కూడా పెంచి స్థిర పారంపర్య వృద్ధిని సాధించే ధ్యేయము. శీఘ్ర ఆర్థికాభివృద్ధికి మహలనోబిస్ ఒక వ్యూహాన్ని సూచించాడు. జాతీయాదాయంలో ఎక్కువ పెరుగుదలను సాధించి ప్రజల జీవన స్థాయిని పెంచడం, త్వరితగతిన పారిశ్రామికీకరణ సాధించి ముఖ్యంగా భారీ మౌళిక పరిశ్రమల అభివృద్ధి సాధించడం ద్వారా విస్తృత ఉద్యోగావకాశాలు సాధించాలని, వివిధ తరగతుల మధ్య ఆదాయ వ్యత్యాసాలను తగ్గించాలని, జాతీయాదాయాన్ని 25% తలసరి ఆదాయాన్ని 18% పెంచాలన్నదే ఈ వ్యూహం లక్ష్యము. ఈ ప్రణాళికలో మొదట అంచనా వేయబడిన వ్యయము రూ. 4800 కోట్లు. కాని వాస్తవ వ్యయము రూ. 4672 కోట్లు కాగా, పారిశ్రామిక గనులకు రూ. 938 కోట్లు అనగా ప్రణాళికా పెట్టుబడిలో 20.1% కేటాయించడము జరిగినది. ఈ వ్యయము కాక ప్రైవేటు రంగంలో వ్యయం రూ. 3100 కోట్లు.

ఈ ప్రణాళికను మహలనోబిస్ ప్రముఖంగా అభివృద్ధి చెందుతున్న దేశముకు ముఖ్యంగా మూలధన సాంద్రత గల పరిశ్రమల స్థాపనా ముఖ్య ఉద్దేశ్యము. భవిష్యత్ వాటిపై ఆధారపడి ఉంటుంది. యంత్ర నిర్మాణ పరిశ్రమలు భవిష్యత్‌కు

పునాదులు. ఈ కారణము వలననే ప్రభుత్వ రంగంలో ఒక మిలియన్ టన్నుల ఉత్పత్తి ధ్యేయంగా రూర్కెలా, భిలాయ్, దుర్గాపూర్‌లలో ఉక్కు పరిశ్రమలు స్థాపించబడినాయి. ఇంకా రసాయనాలు, ఎలక్ట్రానిక్ యంత్ర పరికరాలు తయారుచేసే భారీపరిశ్రమలు కూడా స్థాపించారు.

**Break - Up of Anticipated Investment in the Large - Scale Industries During 1956 - 61**

(Rs. in Crores)

| Industry | Private Sector including new investment of NIDC | Private Sector | Total |
|---|---|---|---|
| Producer goods | 463 | 296 | 759 |
| Industrial Machinery and Capital goods | 84 | 72 | 156 |
| Consumer goods | 12 | 167 | 179 |
| Total | 559 | 535 | 1094 |

**Source :** Government of India, Second Five Year Plan, p. 416.

**13.4.1 విజయాలు :**

1) జాతీయాదాయం 1950 - 51 ధరలలో రూ. 14,500 కోట్లకు పెరిగింది.

2) తలసరి ఆదాయం 1950 - 51 ధరలలో రూ. 330 కి పెరిగింది.

3) పారిశ్రామికోత్పత్తి సాధారణ సూచీ సంఖ్య సాలీన 7.7 పెరిగింది.
ఆనేక కొత్త పారిశ్రామిక వస్తువుల ఉత్పత్తి పెరిగింది. పారిశ్రామికోత్పత్తి ఎక్కువగా దేశంలో లభించే వస్తువులతో జరుగుతుంది.

4) చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపబడింది. చిన్నతరహా పరిశ్రమలకు పరపతి, సాంకేతిక సహాయము, ముడిపదార్థములు అందచేయుటకు ప్రత్యేక సంస్థలు నెలకొల్పబడినవి. 60 పారిశ్రామిక క్షేత్రాలు (Industrial Estates), 54 విస్తరణ కేంద్రాలు (Extension Centres) నెలకొల్పబడినవి. 1000 చిన్న తరహా పరిశ్రమలు స్థాపించడము జరిగినవి. వినియోగ వస్తువుల కొరతను నివారించేందులకు ఈ చిన్న తరహా పరిశ్రమలు ఎంతగానో తోడ్పడినాయి.

**Over all Investment Break-up During Second Plan**

(Rs. in Crores)

| | Forecast Under II Plan | Current Assessment |
|---|---|---|
| Metalurgical Industries | | |
| Iron and Steel, Alluminium and Ferro Manganese | 502.5 | 770.0 |
| Engineering Industries (heavy and light) | 150.0 | 175.0 |
| Chemical Industries | 132.0 | 140.0 |

| | | |
|---|---|---|
| Cement, Electric Porcelain and Refractories | 93.0 | 60.0 |
| Petroleum Refining | 10.0 | 30.0 |
| Paper, News print and security paper | 54.0 | 40.0 |
| Sugar | 51.0 | 56.0 |
| Cotton, Jute, Woollen and silk yarn and cloth | 36.3 | 50.0 |
| Yarn and staple fibre | 24.0 | 34.0 |
| Others | 41.5 | 115.0 |
| Replacement and modernisation | 150.0 | 150.0 |
| | 1244.3 | 1620.0 |

**Source** : Government of India, Third Five Year Plan, p. 456

### 13.4.2 విమర్శ :

రెండవ ప్రణాళికా కాలంలో పారిశ్రామిక రంగానికి మన ప్రభుత్వము పెద్దపీట వేసినా అనేక విమర్శలకు గురిఅయినది.

### 13.4.3 శక్తికి మించిన ప్రణాళిక :

రెండవ ప్రణాళిక మన శక్తికి మించి ఉన్నదని అభిప్రాయపడినారు. మనకు లభించగల వనరులు ప్రణాళికలో నిర్దేశించిన పెట్టుబడులు సరిపోవు.

### 13.4.4 భారీ పరిశ్రమల కిచ్చిన ప్రాధాన్యం సమంజసం కాదు :

భారీపరిశ్రమల ఉత్పత్తులు సకాలంలో అందకపోవుటవలన పెట్టుబడిలో పెనుమార్పులు సంభవించాయి. ద్రవ్యోల్బన ఒత్తిడులకు అవకాశమేర్పడును. భారీ పరిశ్రమలన్నీ ఒకేసారి స్థాపించుట ద్వారా విహూత్నమైన సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చినది.

### 13.4.5 ప్రమేయాలు కొన్ని వాస్తవానికి విరుద్ధమైనవిగా ఉన్నాయి :

జనాభా పెరుగుదల 1.25% ఉంటుందని ప్రణాళికా సంఘంవారు అంచనా వేసారు. కాని వాస్తవంగా జనాభా పెరుగులరేటు 2.15% అనగా అనుకున్న దానికంటే 0.9% పెరిగినది. మూలధన ఉత్పత్తి నిష్పత్తులు 2.3:1 అనే ప్రమేయంపై ప్రణాళిక రచింపబడింది. కాని ఈ నిష్పత్తి సాధింపబడలేదు. వాస్తవిక నిష్పత్తి 3.8:1 అయినందున జాతీయాదాయం ఆశించినంతగా పెరగలేదు. అందుచేత ప్రణాళికా సంఘంవారి అంచనాలు తారుమారయినాయి.

### 13.4.6 వ్యవసాయాభివృద్ధి పట్ల శ్రద్ధ చూపకపోవటం లోపం :

వ్యవసాయ రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడలేదు. ఆహారధాన్యాల కొరత ఏర్పడింది. వాటి ధరలు పెరిగాయి. పారిశ్రామిక ముడిపదార్థాలు తగిన పరిమాణంలో లభించలేదు.

## 13.5 విదేశ మారక నిల్వల సమస్యలు :

పారిశ్రామిక ముడిపదార్థాలను ఆహారధాన్యాలను కూడి దిగుమతి చేసుకోవలసి వచ్చినందున విదేశీ మారక నిల్వలు రూ. 700 కోట్లకు తగ్గాయి.

రెండవ పంచవర్ష ప్రణాళికలో కొన్ని లోపాలున్నా మొత్తం మీద ఈ ప్రణాళికలో ఆర్థికాభివృద్ధిని పెద్దపెట్టున సాధించుటకు గట్టి కృషి జరిగింది. అంతేకాక ఈ ప్రణాళికా వైఫల్యాన్ని గురించి విమర్శించినప్పుడే అప్పుడు ఏర్పడిన కొన్ని అసాధారణ పరిస్థితులను దృష్టిలో నుంచుకొనవలయును. సూయజ్ కాలువ మూతపడటము, ఋతుపవనాలు సరిగా లేకపోవడం, ద్రవ్యోల్బణ పరిస్థితులుండటం మొదలగు కారణములు వలన ఈ ప్రణాళికలో అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయి.

## మూడవ పంచవర్ష ప్రణాళిక (ఏప్రియల్ 1961 - మార్చి 1966) :

ఈ ప్రణాళిక కొన్ని ఆశయములను దృష్టిలో పెట్టుకొని రూపొందించబడినది.

1) ఆర్థిక వ్యవస్థను స్వావలంబనగలదిగా (Self - reliant), స్వయం పోషకమైనదిగాను (Self Generating) చేయడం

2) రానున్న 10 -15 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత లక్ష్యాలను నిర్ణయించడం. అనగా దీర్ఘకాలిక దృక్పథంతో ప్రస్తుత ప్రణాళికను తయారుచేయడం.

3) గత రెండు పంచవర్ష ప్రణాళికల అనుభవాన్ని పురస్కరించుకొని వ్యవసాయ రంగాన్ని పటిష్టం చేయుటం.

4) సంఘటితమైన పారిశ్రామిక వ్యవస్థను నిర్మించడం

5) ఆర్థిక వ్యవస్థ అంతటిలోను ఉత్పాదక స్థాయిని పెంచడం

6) స్థానిక వనరులను గరిష్ఠ స్థాయిలో ఉపయోగించుకొనడం, ఉద్యోగ అవకాశములను విస్తృతపరచడం.

మూడవ పంచవర్ష ప్రణాళిక మొత్తం వ్యయం రూ. 8,777 కోట్లు. ఈ మొత్తంలో పారిశ్రామిక రంగానికి రూ. 1,726 కోట్లు అనగా 20.1% వ్యయం చేయడం జరిగినది.

**Break-up of Anticipated Investment in the Third Five Year Plan**

(Rs. in Crores)

| | Public Sector | | Private Sector | | Total | Foreign |
|---|---|---|---|---|---|---|
| | Total | Foreign exchange | Total | Foreign exchange | Public and Private | Foreign exchange Component |
| New Investment in Industrial development | 1330 | 660 | 1125 | 450 | 2455 | 1110 |
| Replacement | - | - | 150 | 50 | 150 | 50 |
| Total | 1330 | 660 | 1275 | 500 | 2605 | 1160 |

**Source** : Government of India, Third Five year plan. p. 459

మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రభుత్వ రంగంలో ఇనుము, ఉక్కు పరిశ్రమలు, యంత్ర పరికరాలు, భారీ ఎలక్ట్రికల్ సామాగ్రి, ఎరువులు, రసాయనాలు, అత్యవసరమైన మందులు స్థాపించి తర్వాత ప్రణాళికకు కూడా అనుసంధానము చేయబడినవి. ఈ ప్రణాళికలో స్వావలంబనమే ధ్యేయంగా నిర్ణయించడము వలన పారిశ్రామిక ఉత్పత్తి 1960 - 61లో 194 సూచిక కాగా 1965 - 66 నాటికి 329కి పెరిగినది.

**Percentage Increase in Industrial Output During 1962 to 1965 - 66**

| Year | % Increase |
|---|---|
| 1961 - 62 | 8.2 |
| 1962 - 63 | 9.6 |
| 1963 - 64 | 9.2 |
| 1964 - 65 | 8.8 |
| 1965 - 66 | 5.3 |

**Source :** Government of India, Fourth Five Year Plan p. 296

పారిశ్రామికాభివృద్ధి మొదట నాలుగు సంవత్సరములు ప్రోత్సాహకరముగా ఉన్నది. 1962 - 63 నుండి క్రమేణ క్షీణత ఏర్పడినది. మూడవ ప్రణాళికాంతానికి భూపాల్ భారీ ఎలక్ట్రికల్ పరిశ్రమ రూ. 10 కోట్ల ఉత్పత్తిని సాధించింది. హెచ్.యం.టి. వారి ఆధ్వర్యంలో 3 యూనిట్‌లు, పంజాబ్, కాలయశ్రీ, హైదరాబాద్‌లలో 1963, 1964 1965 సంవత్సరములలో స్థాపించబడినవి. జకొస్లొవేకియా సహాయంతో జూన్ 1966లో విశాఖ పట్టణంలో BHPV (Bharat Heavy Plate and Vessels) స్థాపించడము జరిగినది. సిమెంట్ పరిశ్రమలో ఉత్పత్తి తగ్గినది. కాగితపు పరిశ్రమ 3,50,000 టన్నులు మరియు 2,30,000 టన్నుల నుండి 5,50,000 టన్నులు మరియు 3,00,000 టన్నుల వరకు పెరిగినది. అనుకున్న విధముగా పెరుగుదల కన్పించలేదు. హైదరాబాద్‌లో మందులు మరియు ఫార్మాస్యూటికల్ కంపెనీలు స్థాపించబడినవి.

ఈ ప్రణాళికా కాలంలో అనేక పారిశ్రామిక విధానాలలో మార్పులు సంభవించినవి. జులై 1964లో ఏర్పడిన యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా మధ్య మరియు దిగువ తరగతులకు కావలసిన మూలధనమును కల్పించినది. ఈ కాలంలోనే IDBI కొత్త పరిశ్రమలకు విత్తము సమకూర్చినది. పారిశ్రామిక చట్టము 1964లో పరిశ్రమలకు రూ. 10 లక్షల నుండి 25 లక్షలకు ఆర్థిక సహాయము అందించినది. నూలవస్త్రాలు పంచదార, ఎరువులు మరియు స్టీలు ఉత్పత్తులు బాగా తగ్గినవి.

### 13.5.1 విమర్శ :

ఈ కాలంలో ఏర్పడిన కొన్ని అసాధారణ పరిస్థితులను దృష్టిలో నుంచుకొనవలయును.

1) మూడు సంవత్సరాలపాటు దేశంలో అనావృష్టి సంభవించినది.
2) ప్రణాళిక రెండవ సంవత్సరములోను చివరి సంవత్సరములోను మనదేశం యుద్ధంలో పాల్గొనవలసి వచ్చినది. దేశ రక్షణకు వనరులు తరలించవలసి వచ్చింది.
3) విదేశీ సహాయము సకాలంలో అందలేదు. మూడవ ప్రణాళిక ముగిసే నాటికి అవసరమయిన పటిష్టత మన ఆర్థిక వ్యవస్థలో కొరవడిందని చెప్పవచ్చు.

## 13.6 వార్షిక ప్రణాళికలు (1966 - 1969) :

### 13.6.1 మొదటి వార్షిక ప్రణాళిక (ఏప్రియల్ 1966 - మార్చి 1967) :

1966 - 67 వార్షిక ప్రణాళికలో పారిశ్రామిక రంగమునకు రూ. 478 కోట్లు కేటాయించడం జరిగినది. ఈ కాలంలో ఎక్కువ కేంద్ర ప్రభుత్వమే చొరవ చూపి అత్యవసరమైన వస్తూత్పత్తికే ప్రాధాన్యత ఇవ్వడము జరిగినది. మూడవ ప్రణాళికలో

పారిశ్రామికాభివృద్ధి 7.1% ఉండగా 1966 - 67 సం॥లో 2.8% పారిశ్రామికాభివృద్ధి జరిగినది. 1965 - 66 జనపనార ఉత్పత్తి 1.30 మిలియన్ టన్నులు కాగా, 1966 67లో 1.12 మిలియన్ టన్నులకు తగ్గినది. వస్త్రములు 4,401 మిలియన్ మీటర్ల నుంచి 4202 మిలియన్ మీటర్లకు తగ్గినది. పంచదార ఉత్పత్తి కూడా 3.5 మిలియన్ టన్నుల నుండి 2.15 మిలియన్ టన్నులకు తగ్గినది. ఈ సాంవత్సరిక ప్రణాళికలో ఉక్కు, బొగ్గు, వస్త్ర, కాగితము, పంచదార పరిశ్రమ, యంత్ర పరికరాలు, విద్యుత్ మోటార్లు, ఎరువులు, కాస్టిక్ సోడా, సిమెంట్ మొదలగు పరిశ్రమలలో అనుకున్న ఉత్పత్తులు సాధించలేకపోయాము. ఈ వార్షిక ప్రణాళికలో వ్యవసాయ రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడము జరిగినది.

### 13.6.2 2వ వార్షిక ప్రణాళిక (ఏప్రియల్ 1967 - 1968) :

మొదట వార్షిక ప్రణాళకలో పారిశ్రామిక ఉత్పత్తులు 2.87కాగా, ఈ వార్షిక ప్రణాళికలో 2% మాత్రమే. ఈ ప్రణాళికలో తిరుచురాపల్లిలో High Pressure Boiler Plant స్థాపించబడింది. ప్రైవేటు రంగంలో అనేకమైన పరిశ్రమలు స్థాపించబడినవి. ఉదా : అల్యూమినియం, ట్రాక్టర్లు, కేబల్స్, రసాయనములు ద్రవరూపంలో లేని బ్యాటరీలు, ఎరువులు, కాస్టిక్‌సోడా, సిమెంట్, ప్లాస్టిక్ మొదలగునవి. 1967 - 68 సం॥లో ఆర్థిక పరిస్థితి కొంత మెరుగైనది.

### 13.6.3 3వ వార్షిక ప్రణాళిక (ఏప్రియల్ 1968 - మార్చి 1969) :

ఈ వార్షిక ప్రణాళికలో కొత్త పథకాలను ప్రారంభించడము జరిగినది. ఈ కాలంలో ఎరువులు, పారిశ్రామిక ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యము ఇవ్వడము జరిగినది. ఈ కారణముగా తెగుళ్ళను రూపుమాపు మందులు, ఎరువులు, ట్రాక్టర్లుకు ప్రాధాన్యత ఇచ్చుటవల్ల వ్యవసాయరంగ ఉత్పత్తి అధికమైనది. వినియోగ వస్తువుల పారిశ్రామికాభివృద్ధి కూడా జరిగినది. 1968 - 69 సం॥లో 5 నుండి 6% పారిశ్రామిక ఉత్పత్తి జరిగినది. కాగితపు పరిశ్రమలో (13.7%), సిగరెట్లు (11.1%) యంత్రాలు (11.8%), మోటారు వాహనాలు (10.2%) ఈ పరిశ్రమలే కాకుండా ముఖ్యమైన ఐదు భారీపరిశ్రమలు క్రిందట వార్షిక ప్రణాళికలకంటే అధికోత్పత్తిని సాధించినవి. అవి Hydrogenated Oils, non-ferrous basic metal industry, electricity, petroleum products మరియు టైర్లు, ట్యూబులు ఈ పరిశ్రమలు ఉత్పత్తి సాధించినవి. మనదేశ ముడిపదార్థాలకు విదేశాలలో మంచి గిరాకీ పెరిగినది. 1967 - 68 కంటే పారిశ్రామికాభివృద్ధిలో మంచి మార్పులు సంభవించాయి.

## 13.7 నాల్గవ పంచవర్ష ప్రణాళిక (ఏప్రియల్ 1969 - మార్చి 1974) :

నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో అభివృద్ధి కోసం ఖర్చు చేయదలచినవి. మొత్తం రూ. 24,882 కోట్లు వానిలో ప్రభుత్వ రంగం వాటా రూ. 15,902 కోట్లు ప్రయివేటు రంగం వాటా రూ. 8990 కోట్లు. ప్రభుత్వ రంగంలో పారిశ్రామికీకరణకు రూ. 3,050 కోట్లు అనగా (19.17%) ఖర్చు చేయటము జరిగినది. పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమంలో రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు, ట్రాక్టర్లు, డీజిల్ ఇంజన్లు మొదలైనవాటి ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వటం జరిగినవి. పారిశ్రామిక రంగంలో పెరుగుదల రేటు 8% శాతం ఉండాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగినది. కాని ప్రణాళికాంతానికి పారిశ్రామికోత్పత్తి వృద్ధిరేటు 3% మించలేదు. 1973 - 74 నాటికి పరిస్థితి మరింత దిగజారిపోయింది. వృద్ధిరేటు కేవలం 2.5% మొత్తానికే సాధ్యమైంది. ఈ ఈ ప్రణాళికా కాలంలో ప్రభుత్వ పారిశ్రామికాభివృద్ధి రేటులో ఉక్కు, నాన్ ఫెర్రస్‌మెటల్, ఎరువులు, పెట్రోకెమికల్స్, పెట్రోలియం అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడము జరిగినది. ప్రయివేటు సహకార రంగములో సిమెంట్, కాగితము, పంచదార, పారిశ్రామిక యంత్రములు నెలకొల్పబడినవి.

| కాలము | పారిశ్రామిక పెరుగుదల శాతము |
|---|---|
| 1969 - 70 | 6.8 |
| 1970 - 71 | 3.7 |
| 1971 - 72 | 4.5 |
| 1972 - 73 | 5.0 |
| 1973 - 74 | 5.3 |

అనేక పరిశ్రమలలో అనూహ్యమైన పెరుగుదల ఏర్పడినది. కొన్ని ముఖ్యమైన పరిశ్రమలలో అనగా ఉక్కు, ఎరువులు, అనుకున్నంత ఉత్పత్తి జరగలేదు.

**Outlay and Estimated Expenditure in the Fourth Plan**

(Rs. in Crores)

| | Approved Outlay | Estimated Expenditure |
|---|---|---|
| Iron and Steel | 1,053 | 867 |
| Non - Ferrous metals | 248 | 209 |
| Fertilisers | 493 | 378 |
| Petroleum exploration and refining | 303 | 307 |
| Petro-chemicals | 77 | 82 |
| Coal | 110 | 89 |
| Iron - Ore | 88 | 80 |

**Source :** Govt. of India, Draft Fifth Five Year Plan, 1974-79, Vol. 2p- 132

1970 జూన్‌లో MRTP చట్టము పర్యవసానమే ఆర్థిక అధికారము ప్రభుత్వరంగములో విస్తరిల్లిన ఆర్థిక సంస్థలు. చిన్నతరహా పరిశ్రమలలో 177 రకాల ఉత్పత్తుల అభివృద్ధికి అవకాశము కల్పించబడెను. వెనుకబడిన జిల్లాలకు 14.7 సబ్సిడీలు కేంద్రప్రభుత్వము పారిశ్రామికాభివృద్ధికి ప్రకటించడము జరిగినది.

### 13.7.1 నాల్గవ ప్రణాళికలో వృద్ధిరేటు పడిపోవుటకు కారణాలు :

1) ఉన్న ఉత్పత్తి శక్తిని పూర్తిగా వినియోగించడానికి అవరోధాలు ఏర్పడటము.

2) ఉత్పత్తి శక్తిని పెంచడానికి ఏర్పడిన అవరోధాలు. మొదట కారణానికి సంబంధించి

ఎ) డిమాండ్ కొరతగా నుండటము

బి) ముడిసరుకులు కాంపోనెంట్‌ల విడిభాగాలు కొరతగాను, సప్లయి చాలినంతగా లేకపోవడం

సి) పరిశ్రమలకు అవసరమైన విద్యుచ్ఛక్తి సప్లయి సరిగా లేకపోవటం

ప్రధాన కారణాలు, ముఖ్యంగా చెప్పాలంటే నాల్గవ ప్రణాళికాంతానికి దేశ ఆర్థికవ్యవస్థ అనేక ఇబ్బందులకు గురైంది.

## 13.8 ఐదవ పంచవర్ష ప్రణాళిక (ఏప్రియల్ 1974 - మార్చి 1979) :

ఐదవ పంచవర్ష ప్రణాళికా ముసాయిదాను ప్లానింగ్ కమీషన్ డిసెంబరు 8, 1973, కేంద్ర ప్రణాళికా మంత్రులు డి.పి.ధర్ ఆధ్వర్యంలో జరిగినది. ఒకే సారి ప్రణాళికను రూపొందించాల్సింది పోయి సాంవత్సరిక ప్రణాళికను తయారుచేయాలనే నిర్ణయానికి రావలసి వచ్చింది. అందువల్లనే ప్రణాళికలను తయారు చేయడమైనది. ఈ ప్రణాళికలోని పథకాలను 1974 నుంచి అమలు చేయడం ఆరంభమైనది.

ఐదవ పంచవర్ష ప్రణాళికలో మొత్తము పెట్టుబడి రూ. 53,250 కోట్లు. ఈ ప్రణాళిక వృద్ధి రేటు 5.5% అంచనా. భారతదేశ ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలిక ప్రణాళికాభివృద్ధి. దీనిలో ప్రధాన అంశాలు 1) పేదరిక నిర్మూలన, 2) ఆర్థిక స్వావలంబన. దారిద్ర్యానికి ప్రధానకారణాలు అల్పాభివృద్ధి అసమానతలేనని గుర్తించడమైనది. ఆర్థికాభివృద్ధిని గణనీయంగా పెంచాలనే కృతనిశ్చయంతో ఐదో ప్రణాళిక ప్రారంభమైనది. దారిద్ర్యానికి మరోకారణమైన ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు ఈ ప్రణాళిక అనువైన పథకాలు రూపొందించింది. ఈ అసమానతలు తగ్గితే తప్ప సామ్యవాదరీతి సమాజం సాధ్యం కాదని గుర్తించింది.

### 13.8.1 లక్ష్యము :

ఈ ప్రణాళికా దీర్ఘకాల అభివృద్ధిని (1971 - 75 నుండి 1985 - 86) దృష్టిలో ఉంచుకొని జనన, మరణాల నిర్మూలనము, నగరీకరణ విధానాలను, శ్రామిక సామర్థ్యము పెంపుదలను, బహిర్గత రంగాల అభివృద్ధి మొదలగు వాటి ద్వారా పేదరిక నిర్మూలన తొలగించి ప్రతి సంవత్సరము 6.2% స్వావలంబనం ద్వారా ఆర్థికాభివృద్ధికి సాధించవలెననే లక్ష్యము. సాంవత్సరిక పారిశ్రామికాభివృద్ధి 8.1% గా ఉద్దేశించడము జరిగినది. దాని పర్యవసానమే 1) ప్రముఖ పారిశ్రామిక రంగాలలో అనూహ్యమైన అభివృద్ధి 2) ఎగుమతుల ప్రోత్సాహము, 3) అధిక వినియోగ వస్తువుల ఉత్పత్తి 4)గ్రామీణ చిన్నతరహా పరిశ్రమలకు ప్రోత్సాహకారం. 5) వెనుకబడిన ప్రాంతాలకు ప్రోత్సాహకారం, 6) సాంకేతిక పారిశ్రామికాభివృద్ధికి అధిక ప్రోత్సాహము కల్పించుట. 1974-75 టోకుధరల సూచీ 307.1 కాగా 1975 - 76 నాటికి 282.9కి తగ్గుముఖం పట్టినది.

ఈ కాలంలో ద్రవ్యోల్బణ పరిస్థితుల అవగాహనకు, చెల్లింపుల విషయంలో అనూహ్యమైన ప్రతికూలములు ఏర్పడడము. దానికి కారణము నిరంతర ధరల పెరుగుదల, చమురు దిగుమతులు. ఈ విషయంలో అనేక కష్టాలను ఎదుర్కొనవలసి వచ్చినది. ఆహార ధాన్యాలు, ప్రజోపయోగకరమైన వస్తువులు అధిక సంఖ్యలో దిగుమతి చేసుకోవలసి వచ్చింది. ఈ కాలంలో చమురు ధరలు నాలుగు రెట్లు అధికమైనవి. ఎగుమతులు పెరిగినవి కాని దిగుమతులు అధికమైనవి. 1972-73 సం॥లో వ్యాపారం 103.4 కోట్ల మిగులు కాగా 1973-74 సం॥ లోటు రూ. 432 కోట్లు. 1974-75 సం॥లో 1,190కోట్లు లోటు. ఈ విధానము అయిదవ పంచవర్ష ప్రణాళికకు దుష్పరిణామము.

జాతీయాభివృద్ధి మండలి 1976 సెప్టెంబరు 24న రూ. 69,303 కోట్లతో రివైజ్డ్ బడ్జెట్ సమర్పించడమైనది.

ప్రభుత్వ రంగము తన నిధులను ఈ క్రింది పరిశ్రమలకు కేటాయించటము జరిగినది

**Break up of Central Investment in Important Grot ps of Industries in Public Sector During the Fifth Pl n**

(Rs. in crores)

| Industry | Outlay |
|---|---|
| Steel | 1,675 |
| Fertilisers | 1,535 |
| Coal (Including Lignite) | 1,1,47 |
| Oil exploration, refining and distribution | 1,575 |
| Petro Chemicals | 349 |
| Machinery and Engineering Industries | 365 |
| Non - Ferrous metals | 468 |
| Iron Ore (Including Kudre mukh Project) | 513 |
| Paper and News Print | 203 |
| Cement | 102 |
| Textiles | 104 |
| Ship Building | 147 |

**Source** : Government of India, Planning Commission, Fifth five Year plan, 1974 - 79, p. 61.

ఐదో ప్రణాళికలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంను ప్రవేశపెట్టడం జరిగినది. ఈ విధానము ద్వారా అట్టడుగు వర్గాలకు నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండడము జరిగినది. వానియెడల కృత్రిమ కొరత ఏర్పరచబడి ధరలు అధికమైనవిగా సృష్టించబడుచుండెను. ఈ PDS ద్వారా ఆహారధాన్యాలు, వస్త్రాలు, నూనెలు, కిరోసిన్ వంటివి సమర్థంగా పంపిణీ జరిగేటట్లు ఐదో ప్రణాళికా చర్యలు తీసుకొంది. ఈ కాలంలోనే 20సూత్రాల ఆర్థిక పథకం ప్రవేశపెట్టడము జరిగింది.

## 13.9 ఆరవ పంచవర్ష ప్రణాళిక (1980 - 1985) :

ఆరవ పంచవర్ష ప్రణాళిక సాలుసరి అభివృద్ధిరేటు 4.7% నిర్ణయించడము జరిగినది. ఈ ప్రణాళిక మొత్తము పెట్టుబడి రూ. 1,16,240 కోట్లు రూపాయలు. దీనిలో ప్రభుత్వ రంగములో రూ. 69,380 కోట్లు. ప్రైవేటు రంగం వాటా రూ. 46,880 కోట్లు. చరణ్‌సింగ్ ఆధ్వర్యంలో ఈ ప్రణాళికలో కొంత మార్పుచేయడము జరిగినది. ఈ కాలంలో పారిశ్రామికాభివృద్ధి ఒకేవిధముగా పెరుగుట లేదు. గడిచిన మూడు దశాబ్దాలను పరిగణంలోనికి తీసుకుంటే ప్రణాళికల ద్వారా ఏమి సాధించాం, సాధించాల్సినది ఎంత, ఆ ప్రణాళికల వ్యూహంలోని గుణదోషములను సింహావలోకనం చేయడం వల్ల ఆరో ప్రణాళికా లక్ష్యాలను నిర్దేశించడం కొంత సులభమవుతుంది.

ప్రణాళికలు ప్రారంభించినప్పటినుండి 1980 వరకు కొన్ని అనుకూల ధోరణులు కన్పిస్తున్నాయి.

1) స్వాతంత్ర్యానికి పూర్వము స్తబ్దంగా వున్న భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రణాళికా ప్రక్రియవల్ల చైతన్యవంతమయినది.

2) ఆర్థికాభివృద్ధికి అవసరమైన పారిశ్రామిక - భారీ కీలక పరిశ్రమల ప్రాతిపదిక ఏర్పడటం జరిగినది.

3) ఆర్థిక, సామాజిక, అవస్థాపన నిర్మాణం జరిగింది. ముఖ్యంగా విద్య, ఆరోగ్య రంగాలలోను, సామూహిక సేవల అభివృద్ధిలోను గణనీయమైన ప్రగతిని సాధించడం జరిగింది.

4) స్వావలంబనము లేదా ఆహారం, వివిధ వినియోగ వస్తువుల మూలధన పరిశ్రమల విషయంలో స్వయం సంపూర్ణతను సాధించగలిగాం.

5) దేశంలో మూలధన కల్పనకు తగిన ప్రోత్సాహం కల్పించి, విదేశీ సహాయాలపై ఆధారపడటాన్ని చెప్పుకోతగినంతగా తగ్గించటం సాధ్యమైంది.

6) అశాంతి, మౌళిక మానవ హక్కుల ఉల్లంఘనతో సతమతమవుతున్న ఈనాటి ప్రపంచంలో మనదేశంలో మానవహక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలను సాధించి పటిష్టం చేయగలిగాం.

పై ప్రయోజనాలు సాధించినప్పటికి కొన్ని లోటుపాట్లు కనిపిస్తూనే ఉండటం గమనార్హం.

### 13.9.1 లోపాలు :

1) అసంఖ్యాకంగా ఉన్న భారతదేశ జనాభాలో అధికశాతం ప్రజలు దారిద్ర్యంలోనే మగ్గుతున్నారు.
2) వృద్ధి రేటు చాలినంతంగా లేకపోవటం
3) ఆదాయ సంపదలో అసమానతలు, నానాటికి పెరుగుతూనే ఉండటం
4) సామాజిక వ్యవస్థలో ఎటువంటి మార్పు లేకపోవటం
5) లక్ష్యాలకు సాధించిన ఫలితాలకు పొంతన లేకపోవటం
6) అవినీతి, లంచగొండితనం సర్వత్రా వ్యాపించి ఉండటం
7) లక్ష్య సాధనలోని వైఫల్యాలవల్ల ప్రజలలో నిరాశావాదం బలపడడం.

పైన పేర్కొనిన లోపాలు ఉన్నప్పటికి వాటిని సరిదిద్దడానికి కృషి ప్రారంభించాలని నిర్ణయించడం జరిగింది. దారిద్ర్య నిర్మూలన, స్వావలంబన సాధన అనే మౌళిక లక్ష్యాలుగా ఆరో పంచవర్ష ప్రణాళికను రూపొందించడం జరిగింది

ఆరవ పంచవర్ష ప్రణాళికా కాలంలో సరాసరి 5% వృద్ధిరేటు నిర్ణయించగా, అధికశాతము పెరుగుదల 5.3% సాలుసరి నిర్ణయము జరిగినది. మొత్తము పెట్టుబడి రూ. 1,72,210 కోట్లు అనగా ప్రభుత్వ రంగము రూ. 97,500 కోట్లు, ప్రయివేటు రంగం 74,710 కోట్లు.

#### ప్రభుత్వ పెట్టుబడి వివిధ రంగాలకు కేటాయింపు

(రూ. కోట్లలో)

| | | | |
|---|---|---|---|
| 1 | వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ప్రత్యేక ప్రాంతాల అభివృద్ధి | 12,538.80 | % 12.9 |
| 2. | నీటిపారుదల | 12,560.03 | 12.5 |
| 3. | పరిశ్రమలు, ఖనిజాలు | 15,017.57 | 15.4 |
| 4. | శక్తి | 26,535.44 | 27.2 |
| 5. | రవాణా, వార్తా సౌకర్యాలు | 15,546.25 | 15.9 |
| 6. | సాంఘిక సేవలు | 14,035.26 | 14.4 |
| 7. | సాంకేతిక విజ్ఞాన శాస్త్రము మరియు ఇతరములు | - - - | - - - |
| | | 97,500.00 | 100.00 |

శక్తి వనరుల కొరత, రవాణా సౌకర్యాల కొరత వలన పారిశ్రామికోత్పత్తి కొంతవరకు కుంటుపడింది. అందుచేత విద్యుచ్ఛక్తి, బొగ్గు మొదలగు శక్తివనరుల అభివృద్ధికి ద్వితీయ స్థానమిచ్చారు.

**ప్రణాళికా వనరులు :**

ప్రభుత్వరంగ ప్రణాళికా పెట్టుబడికి కావలసిన వనరులు దిగువ విధంగా సేకరించారు.

| | | |
|---|---|---|
| 1) | పన్నులు | రూ. 35780 కోట్లు |
| 2) | విదేశీ సహాయం | రూ. 9920 కోట్లు |
| 3) | చిన్న పొదుపు మొత్తాలు, ప్రావిడెంటు ఫండు | రూ. 29665 కోట్లు |
| 4) | లోటు బడ్జెట్ | రూ. 5000 కోట్లు |

**Gross Investment in Different Sectors During the Sixth Plan - 1980 - 85**

*(Rs. in crores at 1979 - 80 prices)*

| Sector | Investment (At Market Prices) |
|---|---|
| Agriculture | 322, 242 |
| Foresty and Logging | 478 |
| Fishing | 748 |
| Mining and Quarying | 6575 |
| Manufacturing | 45515 |
| Construction | 1760 |
| Electricity, Gas and Water Supply | 25,554 |
| Railways | 4724 |
| Other Transport | 11,330 |
| Communication | 2902 |
| Trade, Storage and Warehousing | 7299 |
| Banking and Insurance | 260 |
| Real Estate and Ownership of Dwellings | 16437 |
| Other services (including Public Administration and Research) | 4886 |

**Source** : Government of India, Planning Commission, Sixth five year plan 1980 - 85, p.35)

పారిశ్రామిక, వ్యవసాయ, రవాణా మొదలగు రంగాల మధ్య సారూప్యం వలన ఆరవ పంచవర్ష ప్రణాళికా కాలంలో కీలకమైన వృద్ధిని అభివృద్ధిపరచాయి.

1) ఆరవ పంచవర్ష ప్రణాళికా ముఖ్యలక్ష్యము పేదరిక నిర్మూలన. పేదరికపు దిగువనున్నవారికి ప్రత్యేకమైన సాంకేతిక అభివృద్ధిపరిచే కార్యక్రమము చేపట్టడము జరిగినది.

2) వనరులను సమర్థంగా వినియోగించి ఉత్పాదకతను పెంచడం

3) సాంకేతిక రంగంలో స్వావలంబన సాధించడం

4) శక్తివనరులను పరిరక్షించడం, ఉన్న శక్తివనరులను పొదుపుగా వాడుకొనడం ద్వారా దేశీయ వనరులను అభివృద్ధి చేయడం

5) ఆర్థికంగా సామూహికంగా బలహీన వర్గాల జీవితాలను మెరుగుపరచడం

6) ప్రజా విధానాల ఫలితాలను జనబాహుళ్యానికి న్యాయమైన విధంగా పంపిణీ అయ్యేట్లు ప్రయత్నించడం
7) ఆదాయ సంపదలలోని అసమానతలు నిర్మూలించడం
8) సాంకేతిక రంగంలో సాధించిన ఫలితాలను దేశంలో వివిధ ప్రాంతాల అభివృద్ధికి న్యాయసమ్మతమైన రీతిలో పంపిణీ చేసి ప్రాంతీయాభివృద్ధిలోని అసమానతలను తొలగించడం
9) నానాటికి పెరిగిపోతున్న జనాభావృద్ధిని అరికట్టడానికి చిన్నకుటుంబ ప్రమాణాన్ని ఐచ్ఛికంగా జనం ఆచరించేటట్లు ప్రోత్సహించడం

పై లక్ష్యాలను సాధించడానికి ఆరో ప్రణాళిక కొన్ని వ్యూహాలను సిఫారసు చేసింది.

1) వ్యవసాయ పారిశ్రామిక రంగాలకు సంబంధించిన అవస్థాపనను ఏకకాలంలో పటిష్టం చేయడానికి చర్యలు తీసుకోవడం
2) ఉపాధి అవకాశాలను ముఖ్యంగా గ్రామప్రాంతాలలోను, అసంఘటిత రంగంలోను పెంచడానికి ప్రత్యేకమైన నిర్దిష్టమైన పథకాలను అమలుచేయడం
3) పరస్పర సంబంధమున్న సమస్యల పరిష్కారానికి విడివిడిగా చర్యలు తీసుకొనే బదులు సంఘటిత చర్యలు తీసుకోవడం
4) వివిధ రంగాలలో జరిగే కార్యక్రమాల అమలు వివరాలను తెలుసుకోవడం ద్వారా నిర్వహణను సమర్థవంతంగా కొనసాగించడం

## సమీక్ష :

1979 - 80 సం॥లో ఏర్పడిన అనావృష్టి పరిస్థితిలో ఆరో ప్రణాళిక ప్రారంభించడం జరిగింది. భారతదేశంలో గడ్డు పరిస్థితులు నెలకొని వున్న సమయమది. దేశంలో 1974 - 75 లో ఉన్న తీవ్ర ద్రవ్యోల్బణం 1979 - 80 నాటికి కూడా కొనసాగుతూనే ఉంది. దాని ఫలితంగా మనదేశం దిగుమతులు ధరలు - ముఖ్యంగా నూనె మీద వస్తువుల పైన విపరీతంగా పెరిగాయి. ఈ పరిస్థితిలో భారతదేశం ఆరో ప్రణాళికను ప్రారంభించి కొంతవరకు విజయం సాధించిందనే చెప్పాలి.
వివిధ రంగాలలో ఈ ప్రణాళిక కాలంలో సాధించిన ప్రగతి :

### 1) వ్యవసాయ రంగం :

వ్యవసాయ రంగంలో 152 టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యం కాని దానిని సాధించడము జరిగినది. ఈ విధమైన పద్ధతినే పంచదార విషయంలో అభివృద్ధిని సాధించాము. అధిక దిగుబడి వంగడాలు వేసిన భూవిస్తీర్ణము 1979 - 80 లో 35 మీ. హె॥ల నుంచి 56 మీ॥హె॥ లకు పెంచడమైనది. రసాయనిక ఎరువుల వాడకం గతంలో 5.8 మీ॥టల నుంచి 1984 - 85 నాటికి 8.4 మీ॥ట లకు పెరిగింది.

### 2) పారిశ్రామిక రంగం :

ఆరో ప్రణాళికలో పారిశ్రామిక రంగానికి రూ. 20,407 కోట్లు బొగ్గు మరియు పెట్రోలియంతో సహా కేటాయించగా ఇందులో కేంద్రప్రభుత్వము రూ. 19,018 కోట్లు, రాష్ట్రప్రభుత్వము రూ. 1389 కోట్లు కేటాయించడము జరిగింది. ఆరవ పంచవర్ష ప్రణాళికా కాలంలో వివిధ పరిశ్రమలకు నిధుల కేటాయింపులు :

## Outlays of Central Sector in Selected Industries

| Industry | Rs.in Crores |
|---|---|
| Steel | 3,613 |
| Petroleum | 4,300 |
| Coal | 2,870 |
| Fertilizers | 2,367 |
| Heavy Engineering | 704 |
| Iron Ore | 223 |
| Non-Ferrous Metals | 1,262 |
| Petro Chemicals | 962 |
| Paper and News Print | 340 |
| Cement | 421 |
| Drugs and Pharmaceuticals | 145 |
| Textiles | 102 |
| Electronics | 165 |

**Source :** Government of India, Planning Commission, Sixth five yea plan, 1980 - 85 p. 270.

పారిశ్రామిక రంగంలో సంవత్సరానికి 8 నుండి 9 శాతం వృద్ధిరేటు సాధించటం లక్ష్యంగా నిర్ణయించబడింది. ఉత్పాదకత వస్తు పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక కృషి జరుగుతుంది. శక్తి రవాణా కొరతలు తగ్గించుటకు కృషి జరుగుచున్నది. శక్తి రవాణా కొరతలు తగ్గించుటకు కృషి జరుగుతుంది. ఉక్కు ఉత్పత్తి 11.7 మిలియన్ టన్నులు, సిమెంట్ 34 మిలియన్ టన్నులుగ నిర్ణయించబడింది.

1. నిర్ణయించిన 5.2% అభివృద్ధి రేటు సాధించబడినది. వివిధ రంగాల అభివృద్ధి రేటు దిగువ విధంగానున్నది. వ్యవసాయం 3.8, పరిశ్రమలు 6.9, సేవల రంగము 5.5.
2. జాతీయ ఆదాయం 1970 - 71 ధరలలో రూ. 57,243 కోట్లకు తలసరి ఆదాయం రూ. 774కు పెరిగింది. ప్రస్తుత ధరల (Current Prices) ప్రకారం జాతీయ ఆదాయం రూ. 77,408 కోట్లు, తలసరి ఆదాయం రూ. 2354కు పెరిగింది.
3. పొదుపు రేటు 28.3% నకు పెరిగింది
4. పేదరికపు గీత దిగువనున్న ప్రజలు 47% నుండి 35% తగ్గించడమైనది.
5. కనీస అవసరాల కార్యక్రమంలో నిర్ణయించిన లక్ష్యాలు సాధించబడినవి.

ఆర్థికాభివృద్ధి స్వావలంబనము, సాంఘిక న్యాయము అనే ప్రణాళికా లక్ష్యాలు సాధించుటలో ఆరవ ప్రణాళిక మరికొంత ప్రగతి సాధించుటకు తోడ్పడినది. ఇంతవరకు ప్రణాళికలో 3 నుండి 3.5% అభివృద్ధినే సాధించగలిగాము. దీనినే రాజ్‌క్రిష్ణ "హిందూరేట్" (Hindu Rate) అని వ్యాఖ్యానించారు. కాని ఆరవ ప్రణాళికలో మొట్టమొదటిసారిగా దీనిని అధిగమించి 5.2% అభివృద్ధిరేటు సాధించగలిగాము. పేదరిక ప్రజల శాతము 35 కు తగ్గించగలిగాము. 34 మిలియన్ల మందికి ఉద్యోగిత కల్పించగలిగాము.

## 13.10 ఏడవ పంచవర్ష ప్రణాళిక (1985 - 1990) :

### 13.10.1 లక్ష్యాలు :

1) గరిష్ఠ స్థాయిలో ఉత్పాదకత గలిగిన ఉపాధి కల్పన
2) ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధి సాధించుట, వాటి వినిమయ స్థాయి పెంచుట
3) అవస్థాపనలో ఇబ్బందులు, కొరతను నివారించుట
4) మొత్తం ఆర్థిక రంగంలో సామర్థ్య వినియోగం, ఉత్పాదకత మెరుగుపరచుట

పారిశ్రామిక ఉత్పాదనతతో పాటు సగటు మనిషికి కావలసిన వేతన వస్తువుల (Wage Goods) ఉత్పత్తికి అత్యంత ప్రాముఖ్యత నిచ్చాము. అలాగే స్వదేశీ మార్కెట్‌లోనేగాక విదేశీ మార్కెట్‌లో కూడా మంచి డిమాండ్ కల వస్తువులను తయారుచేసే పరిశ్రమలకు ప్రాధాన్యతనిచ్చాము. ఎగుమతులను పెంచి తద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించుటకు కూడా అవిరామ కృషి జరిగింది. అధికంగా శక్తి, ఇంధన లను సప్లయి చేయడం, సనాతన పరిశ్రమలను ఆధునికంగా చేయటం, ఖాయిలా పడిన పరిశ్రమలను పునరుద్ధరించడం, అవస్థాపనకు సదుపాయాలను మెరుగుపరచడం, ఎగుమతిచేసే పరిశ్రమలపై ప్రత్యేక శ్రద్ధ కనపరచడం లాంటి ముఖ్యమైన మార్పులెన్నో వచ్చాయి.

### 13.10.2 ప్రణాళిక పరిమాణం :

1980 - 82 ధరల ప్రకారం ప్రభుత్వరంగ వ్యయం రూ. 1,80,000 కోట్లు, ప్రయివేటురంగ వ్యయం రూ. 1,68,148 కోట్లు.

### 13.10.3 పారిశ్రామికాభివృద్ధి :

ఈ ప్రణాళికా కాలంలో సాంవత్సరి వృద్ధిరేటు 8%గా నిర్ణయించడము జరిగినది. ఎలక్ట్రానిక్స్, కోశ విధానములకు ప్రభుత్వము ప్రత్యేకమైన రాయితీలను ప్రకటించింది. పారిశ్రామికవేత్తలకు అనేక మౌళిక సదుపాయాలను కల్పించినవి. ఈ ప్రణాళికా కాలంలో వివిధ పరిశ్రమలకు కేటాయించిన నిధులు.

**Industry - wise Outlay of the Seventh Five Year Plan**

| Sl.No. | Ministry / Department | Seventh plan outlay (Rs. in Crores) |
|---|---|---|
| 1. | Department of Steel | 6420.13 |
| 2. | Department of Mines | 2050.00 |
| 3. | Ministry of Petroleum & Natural Gas | 307.70 |
| 4. | Department of Fertilizers | 2025.75 |
| 5. | Department of Agriculture and Co-operation (Fertiliser Project) | 635.00 |
| 6. | Department of Chemicals and Petro chemicals | 706.55 |
| 7. | Department of Public Enterprises | 1654.80 |
| 8. | Department of Industrial Development | 335.20 |
| 9. | Department of Surface Transport | 130.00 |

| | | |
|---|---|---|
| 10. | Department of Electronics | 471.00 |
| 11. | Department of Atomic Energy | 1075.00 |
| 12. | Department of Revenue | 2.00 |
| 13. | Department of Economic Affiairs (Mints & Pressers) | 275.00 |
| 14. | Department of Economic Affiars (Banking Division) | 850.00 |
| 15. | Ministry of Civil Supplies | 30.00 |
| 16. | Ministry of Commerce & Others | 80.00 |
| 17. | Ministry of Textiles | 180.00 |
| 18. | Department of Science and Industrial Research | 15.00 |
| 19. | Department of Supply | 15.00 |
| 20. | Department of Ocean Development | 10.00 |
| | Total | 17268.13 |

**Source** : Planning Commission, Seventh Five Year Plan, Vol. II, Government of India, New Delhi, p.196

విదేశ వ్యాపారరంగంలో సాధించ తలపెట్టిన లక్ష్యాలు క్రింది విధంగా ఉన్నాయి. మన దేశ ఎగుమతుల వలన 1984-85 లోని రూ. 9962 కోట్ల నుంచి 1989 - 90 నాటికి 13,831 కోట్లవుతుందని, ఇతర దేశాల నుండి మనం దిగుమతి చేసుకొనే వస్తువుల విలువ 1984-85 నాటికి రూ. 15,600 కోట్ల నుంచి 1989-90 నాటికి 20,[illegible]94 కోట్లు చేరుకుంటుందని అంచనా. మొత్తం ప్రణాళికా కాలానికి దిగుమతుల చెల్లింపుల బిల్లు రూ. 95,400 కోట్లుందని అంచనా వేయడమైనది. దీనివల్ల వ్యాపారం లోటు 34,700 ఉంటుందని, అదృశ్య అంశాలు (Invisible Items) ద్వారా లభించే నికర మొత్తాలను తీసివేసాక కూడా లోటు రూ. 20,000/- లు ఉంటుందని (1985-90) అంచనా. ఈ లోటును భర్తీ చేయడానికి IMF, IDA, IBRD ల నుంచి రుణాలు తీసుకోవడం అనివార్యమవుతుందని పేర్కొన్నారు.

### 13.10.4 పారిశ్రామిక రంగంలో సాధించిన ప్రగతి :

పారిశ్రామిక రంగంలో లక్ష్యము 8.3% వృద్ధిరేటు కాగా సాధించిన వృద్ధిరేటు 8.1% ఉంది. అంటే లక్ష్యాన్ని దాదాపు సాధించడం జరిగిందనే చెప్పాలి. కానీ ఎన్నో ముఖ్యమైన వస్తువుల ఉత్పత్తికి సంబంధించి లోటు కనిపిస్తుంది. ఉదాహరణకు క్రూడ్ఆయిల్ ఉత్పత్తి లక్ష్యము 3.6% కాగా 3.3% మాత్రమే సాధించడమైనది. అట్లాగే ఇనుప ఖనిజం, జనపనార ఉత్పత్తులు సిమెంట్, ఉక్కు, విద్యుత్ మోటార్లు, వాణిజ్య వాహనాలు మొదలైనవాటి విషయంలో కూడా లోటు కనిపిస్తుంది. కానీ మానవ నిర్మితమైన ఫైబర్స్, నత్రజని ఎరువులు,యంత్ర పరికరాలు మొదలైన వాటికి సంబంధించి లక్ష్యాలను అధిగమించడం జరిగిందనే చెప్పవచ్చు.

**7వ ప్రణాళికా కాలంలో విదేశీ చెల్లింపుల వివరాలు**

| | 1985-86 | 1986-87 | 1987-88 | 1988-89 | 1989-90 | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| Exports | 11,578 | 13,315 | 16,396 | 20,347 | 28,229 | 90,165 |
| Imports | 21,164 | 22,669 | 25,692 | 34,202 | 40,642 | 1,44,369 |
| Balance | -9,586 | -9,354 | -9,296 | -13,555 | -12,413 | -54,204 |
| Invisible terms (Net) | +3,658 | +3,524 | +3,003 | +3,145 | +2580 | +15,891 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| Current Account Balance of payments | -5956 | -5830 | -6293 | -10,410 | -9824 | -38313 |
| CAD as of % of GDP | -2.3 | -2.0 | -1.9 | -3.0 | -2.5 | |

**Source** : Compiled from Reserve Bank of India Bulletin, May 1992, Economic Survey (1991 - 92)

ఏడవ ప్రణాళికా కాలంలో దిగుమతుల విలువ రూ. 1,44,369 కోట్లు ఉండగా ఎగుమతుల విలువ రూ. 90,165 కోట్లు మాత్రమే ఉండటంవల్ల రూ. 54,204 కోట్లు లోటు ఏర్పడింది. ఈ చెల్లింపుల లోటు పూడ్చడానికి ప్రభుత్వం దిగుమతుల డిమాండ్ తగ్గించడానికి, ఎగుమతులను పెంచడానికి చర్యలు ప్రతిపాదించింది. కాని సరళీకృత ఆర్థిక విధానాలు నిర్ణయాలు చెయడంతో దిగుమతులను అదుపుచేయడంగాని, ఎగుమతులను పెంచడంగాని సాధ్యం కాలేదు. ఎగుమతి ప్రోత్సాహక పథకాలు ఫలప్రదం కాలేదు.

మొత్తం మీద ఏడవ పంచవర్ష ప్రణాళిక పారిశ్రామిక రంగంలో అభివృద్ధిని సాధించింది. లైసెన్సు విధానములో మార్పులు తీసుకురావటము వెనుకబడిన ప్రాంతాలలో 72 పారిశ్రామిక సంస్థలను నెలకొల్పినది.

### 13.11 ఎనిమిదో పంచవర్ష ప్రణాళిక (1992 - 97) :

1989, 1991 మధ్యకాలంలో దేశరాజకీయ వ్యవస్థలో ఏర్పడిన మార్పుల ఫలితంగా ఎనిమిదో ప్రణాళికకు తుదిరూపం ఇవ్వడం జరగలేదు. 1989 సెప్టెంబరు నెలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిదో ప్రణాళికను తయారుచేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ స్థానంలో జనతాదళ్ అధికారంలోకి వచ్చాక శ్రీరామకృష్ణ హెగ్డేను ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షునిగా నియమించడం, అతని నేతృత్వంలో 8వ ప్రణాళికను రూపొందించి 1990 జూన్ 19న జాతీయాభివృద్ధి మండలి ఆమోదం పొందింది. కానీ రాజకీయ అస్థిరత మరోమారు తలెత్తి జనతా ప్రభుత్వము పతనమై శ్రీ చంద్రశేఖర్ ప్రభుత్వము అధికారంలోకి రావటము, శ్రీ మోహన్ ధారియును ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించడం, అతడు ప్రణాళికకు ఒక స్వరూపం ఇచ్చి ఇవ్వకముందే ప్రభుత్వము పడిపోయి ఎన్నికలు జరిగి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పడటంతో ఎనిమిదో ప్రణాళిక స్వరూపాన్ని, లక్ష్యాలను గురించి పునరాలోచించడం మొదలైంది. శ్రీ ప్రణబ్ ముఖర్జీ నేతృత్వంలో రూపుదిద్దుకున్న ఎనిమిదో ప్రణాళిక 1992 నుండి 5 సంవత్సరాలపాటు 1997 వరకు ఉంటుందట్లు ప్రకటించటం జరిగింది. ఈ ప్రణాళిక 23, 1992 జాతీయ అభివృద్ధి మండలి ఆమోదం పొందింది.

ఈ ప్రణాళికా కాలంలో ప్రభుత్వ పారిశ్రామిక రంగం రూ. 40,673.43 కోట్లు కేటాయించటం జరిగింది. దానిలో కేంద్రప్రభుత్వము వాటా 35,150 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ. 5,523.43 కోట్లు కేటాయించడం జరిగింది.

**Minstry / Department - wise outlays for**
**Central Industrial and Mineral Projects for the Eighth Plan (1992 - 97)**

(Rs. in Crores)

| Sl.No. | Ministry / Department | Outlay |
|---|---|---|
| 1. | Department of Steel | 14579 |
| 2. | Department of Mines | 2083 |
| 3. | Department of Fertilizers | 5484 |

| | | |
|---|---|---|
| 4. | Chemical and Petro Chemicals | 2402 |
| 5. | Surface Transport | 152 |
| 6. | Electronics | 588 |
| 7. | Textiles | 177 |
| 8. | Department of Atomic Energy | 1300 |
| 9. | Department of Heavy Industry | 2771 |
| 10. | Department of Industrial Development | 1162 |
| 11. | Department of Economic Affairs (Banking Division) | 1400 |
| 12. | Petroleum & Natural Gas | 2552 |
| 13. | Supply | 13 |
| 14. | Commerce | 127 |
| 15. | Planning Commission (NIC) | 300 |
| 16. | Civil Suppliers | 21 |
| 17. | Scientific and Industrial Research | 19 |
| 18. | Ocean Development | 15 |
| 19. | Bio Technology | 5 |
| | **Total** | **35,150** |

**Source** : Government of India, Planning Commission, Eighth Five Year Plan, (1992- 97) Vol. II, New Delhi, p. 125

అనేక రకాలైన పారిశ్రామిక, కోశ, వ్యాపార, విదేశీ పెట్టుబడి రంగాల సంస్కరణలు, మార్పులు ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రణాళిక పరిమాణాత్మక లక్ష్యాలను, నిర్ణయించుకున్నాక ఈ ప్రణాళికా రచనను ఎక్కువగా "సూచనప్రాయంగా" (Indicate) చేసారు.

### 13.11.1 లక్ష్యాలు :

1) 1991 నూతన పారిశ్రామిక విధాన తీర్మానంలో ప్రభుత్వ, ప్రయివేటు రంగాలు పాత్రలను సమీక్షించడానికి, ప్రభుత్వరంగ వైఫల్యాల దృష్ట్యా వానికి భిన్నమైన పాత్రలను నిర్దేశించాలని నిర్ణయించింది ప్రభుత్వము. ప్రభుత్వ రంగం ఎంత విస్తరింపజేసినా కూడా, ఎంత ప్రాధాన్యత ఇచ్చిన కూడా పనితీరు పూర్తిగా అసంతృప్తిగా తయారై, వృద్ధి ప్రక్రియను పోషించగల వనరులు తగినంతగా కల్పించడంలో ఘోరంగా విఫలమైంది. ప్రయివేటు రంగానికి అనవసరమైన నియమ నిబంధనలను శృంఖలాబద్ధం చేసి దాని వృద్ధిని అరికట్టారు. అందుకని, పబ్లిక్ రంగాన్ని ఇటుపైన కుదింపజేసి ప్రయివేటు రంగాన్ని దాని శక్త్యానుసారం స్వేచ్ఛగా ఎదగనివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. తత్ఫలితంగా సరళీకృత ఆర్థిక విధానం తోడ్పడుతుంది. ప్రయివేటు రంగం ఈ ప్రణాళికా కాలంలో గణనీయమైన అభివృద్ధిని సాధిస్తుంది. నిర్వహణ సామర్థ్యాలను సాంకేతిక పరిజ్ఞానం విత్త మార్కెట్ రంగాల్లో ఎంతో ముందంజవేసింది. దానికి విదేశీ ప్రపంచపు పెట్టుబడులు కూడా చేతులు కలిపే, ప్రపంచ వ్యాప్తీకరణకు తోడ్పడుతుంది. కాబట్టి ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో ఇటుపైన ప్రయివేటు రంగం ఎక్కువ ప్రధానమైన పాత్రను నిర్వహిస్తుందన్నమాట. అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ శక్తిని పెంచుకుంటుంది. తన వ్యాపార వ్యవహారాలను పటిష్టంగా నిర్వహించడం ఆరంభించింది. ఈ మార్పు ఎంతో హర్షించదగినది.

2) అంతర్జాతీయ ప్రామాణికాలతో పోల్చితే, మనదేశంలో వైయక్తిక కంపెనీల పరిమాణం చాలా అల్పంగా ఉంది. వాటి సైజు, విస్తరణ, సంయోగాలు, సంలీనాలు సహాయంతో పెరుగుతుందని ఆశించవచ్చు.

3) ఈ శతాబ్దాంతానికి సంపూర్ణ విద్యకు దాదాపు సంపూర్ణోద్యోగిత సాధించడం

4) నూతన పారిశ్రామిక విధానం ద్వారా ప్రపంచ వ్యవస్థతో సంఘటితం కావడానికి మన పారిశ్రామిక వ్యవస్థకు అవకాశాలు పెరిగాయి. ఏ వస్తువుల ఉత్పత్తి తక్కువ (అనార్థికంగా) గా ఉంటుందో వాటిని దిగుమతి చేసుకోవడం. తయారైన కొన్ని వస్తువులను ప్రత్యేకంగా ఎగుమతి చేయడం జరుగుతాయి.

5) మనదేశంలో ఉన్న పెట్టుబడిదార్లకు ఈ నూతన పారిశ్రామిక విధానం ద్వారా విదేశాలలో వాళ్ళతో కలిసి సంస్థలను స్థాపించే అవకాశాలు పెరిగాయి.

ఈ లక్ష్యాల కోసం పబ్లిక్ రంగంలో పారిశ్రామిక మరియు ఖనిజాల కార్యక్రమాలకు గాను ప్రభుత్వం సుమారు రూ. 40,670 కోట్లను కేటాయించింది. మూలధన వస్తు తయారీ పరిశ్రమలో మనం విదేశాలతో పోలిస్తే సాంకేతికపరంగా, నాణ్యత, ఉత్పాదకాల పరంగాను ఎంతో వెనుకబడి ఉన్నాము. ఈ కారణం మూలంగానే పరిశ్రమల విషయంలో విదేశీ పెట్టుబడిదార్లతో చేతులు కలపడం శ్రేయస్కరం.

ఎనిమిదవ ప్రణాళిక స్టీలు పరిశ్రమకు రూ. 14,580 కోట్లను, భారీయంత్రముల పరిశ్రమలకు రూ. 2,770 కోట్లను కేటాయించారు. ఈ రెండింటినీ కలిపితే మొత్తము పెట్టుబడిలో 42% ఉంటుంది. ఈ విధమైన పెట్టుబడిని కేటాయించడానికి కారణము సాంకేతిక స్థాయిని పెంచడం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లేకపోవడమే ధ్యేయము.

ఈ ప్రణాళికా కాలంలో సిమెంటు ఉత్పత్తికి కూడా ప్రాధాన్యత కలదు.. 1996-97 సంవత్సరములో 5 మిలియన్ టన్నుల సిమెంటు ఎగుమతి చేయాలని నిర్ణయించింది. మైనింగ్ మరియు క్వారీయింగ్ పరిశ్రమలలో 8.1 శాతము వృద్ధిరేటును, మేన్యుఫ్యాక్చరింగ్ పరిశ్రమలలో 7.44 శాతం వృద్ధిరేటును, విద్యుచ్ఛక్తి రంగంలో 8.2 శాతం వృద్ధిరేటును లక్ష్యాలుగా నిర్ణయించింది.

పారిశ్రామిక ప్రగతి సాలుసరిగ 8% పెరగగలదని ఎనిమిదో ప్రణాళిక అంచనా వేసింది. ఈ క్రింది పట్టికలో కొన్ని ఎంపిక చేసిన వస్తువుల ఉత్పత్తి లక్ష్యాలను చూపడమైంది.

| వ.సంఖ్య | యూనిట్ | ఉత్పత్తి | 5 సంవత్సరములలో 1991-92 | 1996-96 | సాలుసరి పెరుగుదల % | సగటు పెరుగుదల % |
|---|---|---|---|---|---|---|
| 1) | బొగ్గు | మి.ట. | 229.2 | 30.8 | 34.3 | 6.00 |
| 2) | క్రూడ్ ఆయిల్ | మి.ట. | 30.3 | 50.0 | 65.0 | 10.5 |
| 3) | ఇనుప ఖనిజం | మి.ట. | 56.5 | 72.0 | 27.4 | 4.9 |
| 4) | పంచదార | మి.ట. | 12.00 | 15.5 | 29.2 | 5.2 |
| 5) | బట్ట | బిలియన్ మీటర్ | 18.30 | 24.7 | 35.0 | 6.2 |
| 6) | పెట్రోలియం ఉత్పత్తులు | మి.ట. | 49.2 | 61.6 | 25.2 | 4.6 |
| 7) | ఎరువులు (N+P+K) | మి.ట. | 9.8 | 12.8 | 30.6 | 5.5 |
| 8) | సిమెంట్ | మి.ట. | 53.0 | 76.0 | 43.3 | 7.4 |
| 9) | తయారైన ఉక్కు | మి.ట. | 14.5 | 22.8 | 57.2 | 9.4 |
| 10) | అల్యూమినియం | మి.ట. | 514.2 | 656.0 | 27.6 | 5.0 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 11) రాగి (శుద్ధి చేసినది) | మి.ట. | 45.5 | 55.0 | 20.4 | 3.9 |
| 12) తుత్తునాగం (జింక్) | మి.ట. | 102.0 | 154.0 | 51.0 | 8.7 |
| 13) సీసం | మి.ట. | 48.4 | 96.0 | 98.3 | 14.6 |
| 14) విద్యుచ్ఛక్తి | బి.కి.వోల్ట్స్ | 311.2 | 448.0 | 44.0 | 7.6 |
| 15) రైల్వే ట్రాఫిక్ | మి.ట. | 363.8 | 443.4 | 22.1 | 4.1 |

ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (Industrial Output Index, IIP) 1991-92లో కేవలం 0.6గా ఉన్నది. 1992 - 93లో 2.3%, 1993-94లో 4.1%, 1994-95లో 8.0%గా పెరిగింది. 1990లో ప్రారంభించిన నూతన ఆర్థిక విధాన సంస్కరణలు సత్ఫలితాలనిస్తున్నాయని ఈ వృద్ధిరేటు నిరూపిస్తుంది. మూలధన వస్తు రంగంలో ఎంతో వెనుకబడి ఉన్న ఈ ప్రణాళికా కాలంలో 21.7% వృద్ధితో ప్రథమస్థానంలో నిలిచాము. వినియోగ వస్తూత్పత్తి రంగంలో కూడా IIP తయారీలో 28.8% భారాన్ని కలిగిఉండే ఆరు ప్రధాన అవస్థాపనా పరిశ్రమలు - విద్యుచ్ఛక్తి, బొగ్గు, ఇనుము - ఉక్కు, సిమెంట్, క్రూడ్‌ఆయిల్ రిఫైనరీ ప్రాజెక్టులు 1994లో 8% వృద్ధిరేటును సాధించాయి. పెట్టుబడి వాతావరణం చాలా ప్రోత్సాహకరంగా ఉంది. కొన్ని రంగాలు నిరాశాజనకంగా ఉన్నాయి. ఉదా : కాటన్, వస్త్రాలు, జనపనార, ప్రాథమిక సాధనాలు నాలుగు రంగాలు మాత్రమే. ఈ ప్రణాళిక చివరకు మన పారిశ్రామిక వ్యవస్థ ఒక మంచి మలుపు తిరిగిందని భావించవచ్చు.

## 13.12 తొమ్మిదవ పంచవర్ష ప్రణాళిక (1997 - 2001) :

ఈ ప్రణాళిక ఏప్రియల్ 1, 1997 నుండి అమలులోకి వచ్చినది. ఈ ప్రణాళిక ముసాయిదాను అనేకమార్పులు చేసి ఫిబ్రవరి 19, 1999 లో ప్రారంభించి అప్పటి ప్రధానమంత్రి దీనిని ఏప్రియల్ 5, 1999న ప్రారంభించిరి.

### 13.12.1 లక్ష్యాలు :

1) వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి, నిరుద్యోగ నిర్మూలన, పేదరిక నిర్మూలన
2) నిలకడ ధరలలో అభివృద్ధిని సాధించుట
3) సమాజంలో అట్టడుగు వర్గాల వారికి సంపూర్ణ అహారమందించుట
4) కనీస తాగునీటి సౌకర్యము, ప్రాథమిక ఆరోగ్య సౌకర్యాలు, ప్రాథమిక విద్య, అందరికీ గృహవసతి కల్పించుట
5) జనాభా నియంత్రణ
6) షెడ్యూలు జాతులు, షెడ్యూల్ తెగలు, వెనుకబడిన తరగతుల వారికి సాంఘిక ఆర్థిక భద్రత కల్పించుట
7) ప్రజా ప్రమేయంతో నిరంతర అభివృద్ధిని సాధించుట
8) పంచాయితీలలోను, సహకార రంగంలోను, సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులలో ప్రజల యొక్క అభివృద్ధిని సాధించుట
9) స్వావలంబనము సాధించుట

ఈ ప్రణాళికా కాలంలో సాలుసరి జాతీయోత్పత్తి 6.5% వృద్ధిరేటును నిర్ణయించారు. 1996-97 ధరలలో ప్రభుత్వరంగము రూ. 8,59,200 కోట్లు పెట్టుబడిని నిర్ణయించారు. కేంద్ర ప్రణాళిక 57% రాష్ట్ర మరియు కేంద్రపాలిత ప్రాంతాలు 43% నిర్ణయించడమైనది.

**Ministry / Department - wise outlays for Central Industrial and Mineral Projects for Ninth Plan (1997 - 2002)**

| Sl.No. | Ministry / Department | Eighth plan outlay | outlay | Ninth plan Period 1997-2002 | | (Rs. In Crores) IEBR |
|---|---|---|---|---|---|---|
| | | | | GBs | DBS | |
| A. | Industry and minerals : | | | | | |
| 1. | Steel | 14579.00 | 16232.50 | 85.50 | 85.50 | 16147.00 |
| 2. | Mines | 2083.00 | 7753.96 | 844.96 | 686.05 | 699.00 |
| 3. | Fertilizers | 5484.00 | 11013.38 | 800 | - | 9970.00 |
| 4. | Petroleum and Natural Gas | 2552.00 | 4386.62 | - | - | 4386.62 |
| 5. | Chemical and petrochemicals | 2402.00 | 7176.65 | 171.00 | 171.00 | 7005.65 |
| 6. | Industrial policy and promotion | 109.00 | 570.00 | 570.00 | 570.00 | - |
| 7. | Industrial Development | 1053.00 | 1353.75 | 13 53.75 | 1353.75 | - |
| 8. | Heavy Industry | 2771.00 | 2027.00 | 551.00 | 551.00 | 1476.00 |
| 9. | Surface Transport | 152.00 | 161.80 | 161.80 | 161.80 | - |
| 10. | Electronics | 588.00 | 897.37 | 542.37 | 542.37 | 355.00 |
| 11. | Atomic Energy | 1300.00 | 807.50 | 807.50 | 807.50 | - |
| 12. | Sugar and Edible oils | - | 1.80 | 1.80 | 1.80 | - |
| 13. | Consumer Affairs | - | 28.37 | 28.37 | 28.37 | - |
| 14. | Bio-Technology | 5.00 | 7.00 | 7.00 | 7.00 | - |
| 15. | Economic Affairs | 1400.00 | - | - | - | - |
| 16. | Textiles | 177.00 | 144.51 | 144.51 | 144.51 | - |
| 17. | DSIR | 19.00 | 22.50 | 22.50 | 22.50 | - |
| 18. | Supply | 13.00 | 22.19 | 22.19 | 22.19 | - |
| 19. | Commerce | 127.00 | 893.75 | 859.75 | 859.75 | 34.00 |
| 20. | Planning (NIC) | 300.00 | - | - | - | - |
| 21. | Ocean Development | 15.00 | 84.23 | 84.23 | 84.23 | |
| | BVSI Sector : | | | | | |
| 1. | SSI & RI | 1629.55 | 4303.85 | 3786.85 | 3786.35 | 517.00 |
| 2. | Textiles (VST) | 1157.00 | 1270.00 | 1270.00 | 1270.00 | - |
| 3. | Food processing Industry | 143.00 | 235.04 | 235.04 | 235.04 | - |

**Source** : Ninth Five year plan 1997 - 2002 Vol. I & II

## 13.13 పదవ పంచవర్ష ప్రణాళిక (2002 - 2007) :

ఈ ప్రణాళిక కాలము 2002 - 2007 జాతీయ అభివృద్ధి మండలిచే ఆమోదింపబడినది.

### 13.13.1 లక్ష్యాలు :

1) స్థూల జాతీయోత్పత్తిలో 8 శాతము వృద్ధిరేటు
2) 5 సంవత్సరములలో 5 కోట్ల ఉద్యోగ అవకాశాలు
3) పేదరికం నిష్పత్తిని ఐదు సంవత్సరములలో 5 శాతం తగ్గించాలి.
4) నిర్మాణంలో చివరిదశలో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి, ప్రభుత్వ ఆస్తుల ఆధునీకరణకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. వాటి తర్వాతే క్రొత్త ప్రాజెక్టులు
5) సరిగా పనిచేయని ప్రభుత్వరంగ సంస్థల సత్వర ప్రైవేటీకరణ
6) ప్రణాళికా వ్యయం కోసం ఏటా రూ. 16 వేల కోట్ల పెట్టుబడులు ఉపసంహరణ ద్వారా సేకరించాలి
7) ఎరువుల సబ్సిడీని క్రమక్రమంగా తగ్గించాలి. పెట్రోలియం సబ్సిడీ ఎత్తివేయాలి
8) పనికి ఆహార పథకాన్ని, ప్రజాపంపిణీ వ్యవస్థలను పటిష్టము చేయడం ద్వార తిండిగింజల సబ్సిడీని పేదలకు అందేటట్లు చూడాలి.
9) ప్రభుత్వ జీతభత్యాల ఖర్చుపై అదుపు
10) 2003 కల్లా అర్హత కలిగిన పిల్లలందరూ బడిలో ఉండేట్లు 2007 కల్లా వారంతా ఐదుళ్ళవిద్య నేర్చుకొనేటట్లు చూడడం
11) ఈ దశాబ్దంలో జనాభా వృద్ధిరేటు 16.2%కు తగ్గించాలి.
12) అక్షరాస్యతను ఐదేళ్ళలో 75%కు పెంచాలి
13) అటవీ నిష్పత్తిని 25% నుంచి 33%కు పెంచాలి
14) అన్ని గ్రామాలకు సమృద్ధిగా మంచినీరు
15) దేశీయ పన్నుల విధానాన్ని హేతుబద్ధం చేయడం
16) పన్నుల స్థూల జాతీయోత్పత్తి నిష్పత్తిని పెంచాలి.
17) ఖర్చుకు తగ్గట్టుగా ప్రజల సేవలపై యూజర్‌ఛార్జీలు పెంపు
18) ఉద్యోగుల సంఖ్య తగ్గింపు, తొలగించిన ఉద్యోగులకు స్వయం ఉపాధి బకాయిలు చెల్లింపు, పెన్షన్ వ్యవహారాలు చూసేందుకు ప్రత్యేక సంస్థ ఏర్పాటు
19) విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేయడం ద్వారా అంతర్గత వనరులను పెంచుకోవాలి
20) పెట్టుబడుల చట్టాలను సరళతరం చేయాలి
21) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ప్రోత్సాహం - ఏడాదికి 750 కోట్లు డాలర్ల లక్ష్యం.
22) కార్పోరేట్ పన్నులో మినహాయింపులు ఎత్తివేయాలి
23) రైల్వే ఛార్జీల ఖరారుకు స్వతంత్ర వ్యవస్థ.

2001 - 2002 ధరలలో పదవ పంచవర్ష ప్రణాళిక పెట్టుబడి రూ. 15,92,300 కోట్లు కాగా, కేంద్రము యొక్క వాటా రూ. 9,21,291 కోట్లు రాష్ట్రాలుమరియు కేంద్రపాలిత ప్రాంతాలకు రూ. 6,71,009 కోట్లు.

**Public Sector Outlay by Major Heads of Development in Tenth Plan (2002 - 2007)**
**(Rs. in Crores at 2001 - 2002 Prices)**

| Sl.No. | Sector | Ninth Plan Realisation | Percentage to total | Tenth plan outlay | % to total |
|---|---|---|---|---|---|
| | (1) | (2) | (3) | (4) | (5) |
| 1. | Agriculture and Allied Activities | 37329 | 4.0 | 58933 | 3.9 |
| 2. | Irrigation and Flood Control | 69830 | 7.4 | 1,03,315 | 6.8 |
| 3. | Rural Development | 88965 | 9.4 | 1,21,928 | 8.0 |
| 4. | Special Area programmes | 5,408 | 0.6 | 20,879 | 1.4 |
| 5. | Energy | 2,19,243 | 23.3 | 4,03,927 | 26.5 |
| 6. | Industry and minerals | 44695 | 4.7 | 58939 | 3.9 |
| 7. | Transport | 1,43,249 | 15.2 | 2,25,977 | 14.8 |
| 8. | Communications | 92836 | 9.9 | 98968 | 6.5 |
| 9. | Science, Technology and Environment | 15667 | 1.7 | 30424 | 2.0 |
| 10. | General Economic Services | 13734 | 1.4 | 38630 | 2.5 |
| 11. | Social Services | 1,94,529 | 20.7 | 3,47,391 | 22.8 |
| 12. | General Services | 15,646 | 1.7 | 16,328 | 1.1 |
| | Total | 9,41,041 | 100.00 | 15,25,639 | 100.00 |

**Source** : Tenth five year plan 2002 - 2007 volume - I, Annexure 3-A, p.87.

పదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో పారిశ్రామికాభివృద్ధి సాలీనా 10 శాతము. పారిశ్రామికోత్పత్తి 2002 - 2003లో 6శాతము సాధించినది. కానీ సాలీన 10 శాతము పారిశ్రామికాభివృద్ధికి కీలకమైన నిర్ణయాలను తీసుకొని అభివృద్ధి సాధించాలి. ఈ ప్రణాళికా కాలంలో ప్రైవేటు పారిశ్రామికాభివృద్ధికి అధిక ప్రాముఖ్యత కల్పించారు. పదవ పంచవర్ష ప్రణాళికలో ఇంధనమునకు అధిక ప్రాధాన్యత నిచ్చారు. ఇంధనము కెపాసిటి 41,110 M.W. దీనిలో 22832 M.W. (55.6 శాతము) కేంద్రరంగము, 11157 M.W. (27.1 శాతము) రాష్ట్రముల మిగిలినవి 7,121 M.W. శాతము ప్రైవేయిటు రంగము నుండి ఉత్పత్తిని ప్రాధాన్యత నిచ్చారు.

## 13.14 నమూనా ప్రశ్నలు :

1. మొదటి పంచవర్ష ప్రణాళికను వివరించండి.
2. రెండవ పంచవర్ష ప్రణాళికను వివరించండి.
3. మూడవ పంచవర్ష ప్రణాళికను వివరించండి.
4. నాల్గవ, ఐదవ, ఆరవ పంచవర్ష ప్రణాళికలు వివరించండి.
5. ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదవ పంచవర్ష ప్రణాళికను వివరించండి.

## 13.15 చదువదగిన గ్రంథాలు


1. R. Bala Krishna, : "Regional Planning in India", (B ınglore Printing and Publishing Co., Ltd.., Bangalorɛ ), 1948.
2. M.M. Mehta, : "Structure of Indian Industries" (Popular Book Depot, Bombay) 1961.
3. M.M. Mehta : "Theory of Location - A critical Ar alytical Study" (Allahabad), 1948.
4. Barthwal, R.R. : "Industrial Economics" (Wiley E ıstern Limited), New Delhi. (1984).
5. Sandesara, J.C. : "Industrial Policy and Planning, 1947-91". Sage Publications, New Delhi ( 992).
6. S.C. Kuchhal : "The Industrial Economy of Indi ı", Chaitanya Publishing House, Allahabad. (1989).
7. K.V. Sivayya & V.B.M. Das : "Indian Industrial Economy" (S. Chand & Company Ltd., New Delhi), 2001.


- డా॥ ఎస్. సూర్యనారాయణ

పాఠం - 14

# పారిశ్రామికీకరణ - దిగుమతి ప్రతిస్థాపనం

## 14.0 లక్ష్యం :

ఏ దేశ ఆర్థికాభివృద్ధికైనా వాణిజ్యాన్ని ఒక ఇంజనుగా పేర్కొనవచ్చును. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరచాలంటే వివిధ అభివృద్ధి కార్యక్రమములను అమలు పరచవలసి ఉంది. దేశ ప్రజల యొక్క సంక్షేమాన్ని సాధించడానికి పారిశ్రామికీకరణ ద్వారా వివిధ పరిశ్రమలను స్థాపించి ప్రాథమిక రంగంలోనున్న మిగులు ప్రచ్ఛన్న శ్రామికులకు ఉద్యోగ అవకాశములు కల్పించి, ప్రజల జీవనోపాధిని వృద్ధిపరచాలి.

**విషయక్రమం :**


**14.0** లక్ష్యం

**14.1** పరిచయం

**14.2** ఆవశ్యకత

- **14.2.1** విదేశీ మారకద్రవ్యాన్ని పొదుపుచేయుట
- **14.2.2** స్వావలంబన సాధించుట.
- **14.2.3** దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ ద్వారా దేశీయ పొదుపు పెట్టుబడులు పెంచుట
- **14.2.4** భౌతిక నియంత్రణలు
- **14.2.5** ఉద్యోగ అవకాశాలు పెరుగుట
- **14.2.6** సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి
- **14.2.7** స్వదేశములో లభ్యమగు వనరులను పూర్తిగా ఉపయోగించాలి
- **14.2.8** ఎగుమతుల పెరుగుదల
- **14.2.9** దిగుమతులలో నున్న అనిశ్చితత్వమును తొలగింపచేయుట
- **14.2.10** దీర్ఘకాలములో స్వయం సమృద్ధిని సాధించుట
- **14.2.11** దిగుమతుల నిషేధము
- **14.2.12** గుణక వేగత్వరణ ప్రభావములు పెరుగుతాయి
- **14.2.13** స్వదేశీ పరిశ్రమలకు రక్షణ
- **14.2.14** ధరల స్థాయిని అదుపులో ఉంచుట

**14.3** మన ఆర్థిక వ్యవస్థలో దిగుమతి ప్రత్యామ్నాయం ఎంతవరకు సాధ్యపడుతుంది

**14.4** దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ ప్రయోజనాలు

**14.5** మనదేశంలో సాధించిన ఫలితాలు

14.6 దిగుమతి ప్రత్యామ్నాయ విధానంలో లోపాలు
14.6.1 విదేశీ మారక ద్రవ్యం ఆదా కాదు
14.6.2 పరిశ్రమల ఉత్పత్తి సామర్థ్యము
14.6.3 ఉద్యోగిత పెరగకపోవుట
14.6.4 భిన్నాభిప్రాయం
14.6.5 వినియోగదారులకు అసంతృప్తి
14.6.6 ఉత్పాదకశక్తి పూర్తిగా ఉపయోగింపబడకపోవచ్చు
14.6.7 విదేశీ పోటీ నివారణ చెడు ఫలితాలు
14.6.8 వనరులు అభిలషణీయంగా కేటాయింపబడవు
14.6.9 ఆడంబర వినియోగం పెరుగుదల
14.6.10 అధిక దుర్వినియోగం
14.7 కమిటీలు
14.7.1 ముదలియర్ కమిటి
14.7.2 అబిద్ హుసెన్ కమిటి
14.8 సారాంశం
14.9 నమూనా ప్రశ్నలు
14.10 చదువదగిన గ్రంథాలు

## 14.1 పరిచయం :

పారిశ్రామికీకరణ సాధించడానికి అవసరమైన యంత్రాలు, పనిముట్లు, ముడిసరుకులు, సాంకేతిక పరిజ్ఞానము మొదలైన ఉత్పత్తి సాధనాలను అభివృద్ధి చెందిన దేశాలనుండి దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. అంతేకాక అనేక వినియోగ వస్తువులకు సైతం మనం విదేశాల మీదే ఆధారపడుతున్నాము. ఆ విధంగా ప్రతి వస్తువును, విదేశాల నుండే దిగుమతి చేసుకుంటే స్వదేశీ ఉత్పత్తులకు డిమాండ్ నశించి ఉత్పత్తిదారులు నిరుత్సాహపడతారు.

## 14.2 ఆవశ్యకత :

స్వదేశంలో పారిశ్రామికీకరణను ప్రోత్సాహించాలంటే, దిగుమతులను అరికట్టి వాటి స్థానంలో మన స్వదేశీ ఉత్పత్తులను అమ్మాలి తద్వారా స్వదేశీ పరిశ్రమలకు రక్షణ కల్పించి ప్రోత్సహించినట్లవుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశములు దిగుమతి ప్రత్యామ్నాయీకరణ విధానమును అవలంబించవలెననే పలువురు ఆర్థికవేత్తల అభిప్రాయము ఈ దిగువ కారణముల వలన సమర్థించబడుచున్నది.

### 14.2.1 విదేశీ మారకద్రవ్యాన్ని పొదుపు చేయుట :

దిగుమతి ప్రత్యామ్నాయ విధానము ద్వారా ద్రవ్యాన్ని పొదుపు చేసేందుకు అవకాశం కలదు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఎగుమతుల పెరుగుదలకన్నా దిగుమతుల పెరుగుదల ఎక్కువగా ఉంటుంది. ఈ దేశాల ఎగుమతులు ప్రధానంగా

ప్రాథమిక ఉత్పత్తులు కాబట్టి వీటి ఎగుమతుల వల్లన దిగుమతులకు కావలసినంత విదేశీ మారకద్రవ్యం లభించదు. అందుచేత పారిశ్రామిక వస్తువులను దిగుమతి చేసుకొనేందుకు బదులు దేశంలోనే ఉత్పత్తి చేసుకోవలె.

### 14.2.2 స్వావలంబన సాధించుట :

స్వయం సమృద్ధిని సాధించాలంటే మూలధన వస్తువులు ఎంతో అవసరము. పారిశ్రామికీకరణకు కావలసిన అత్యవసర వస్తువులను దిగుమతి చేసుకొని, ఆ దిగుమతి చెల్లింపులకు మన ఎగుమతుల ద్వారా వచ్చిన విదేశీ మారకద్రవ్యాన్ని వినియోగించి సర్దుబాటు చేసుకోవాలి. కాబట్టి స్వావలంబన సాధించేందులకు దిగుమతులను నియంత్రించనవసరము లేదు. మన అవసరాల మేరకు దిగుమతి చేసుకున్న వస్తువులను ఎగుమతుల ద్వారా వచ్చిన విదేశీ మారక ద్రవ్యంతో సర్దుబాటు చేసుకొనేందులకు వీలుండాలి.

### 14.2.3 దిగుమతుల ప్రత్యామ్నాయాకరణ ద్వారా దేశీయ పొదుపు, పెట్టుబడులు పెంచుట :

దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ పరిశ్రమల అభివృద్ధి వలన పారిశ్రామికవేత్తల లాభములు పెరుగుతాయి. పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయి. పారిశ్రామికీకరణ ద్వారా ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తాయి. మూలధన సంయమనం పెరుగుతుంది.

### 14.2.4 భౌతిక నియంత్రణలు :

దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ మార్పు ఉద్దేశ్యము దిగుమతులను వీలైనంతవరకు అరికట్టుటే కాబట్టి దిగుమతి సుంకాలను విధించటం, కొన్ని వస్తువుల యొక్క దిగుమతులు పూర్తిగా నిషేధించటం, కోటా విధానాన్ని అవలంభించటం, లైసెన్సు విధానాన్ని కఠినతరం చేయడం ద్వారా కొంతవరకు ఫలితం సాధించవచ్చు.

### 14.2.5 ఈ విధానము వలన పరిశ్రమలు అభివృద్ధిచెంది ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి :

అభివృద్ధి చెందుతున్న దేశములలో నెలకొనియున్న నిరుద్యోగిత, అల్ప ఉద్యోగిత, ప్రచ్ఛన్న నిరుద్యోగిత నివారించవచ్చు. పైగా పెరుగుతున్న జనాభాకు ఉద్యోగ అవకాశములు కల్పించవచ్చు.

### 14.2.6 సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి :

దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ వలన దేశీయ పెట్టుబడుల సహకారంతో సాధించిన విదేశ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానము లభ్యమవుతుంది. ఈ విధానము ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది.

### 14.2.7 స్వదేశములో లభ్యమగు వనరులను పూర్తిగా ఉపయోగించాలి :

సంక్షిప్త లేదా నిగూఢమైన వనరులను ఉత్పాదక రంగములకు తరలించవచ్చు. దిగుమతి చేసుకున్న వస్తువులను దేశములో ఉత్పత్తి చేసుకొనుటకు అవకాశములు, వనరుల తులనాత్మక ప్రయోజనములున్నప్పటికీ, విదేశీ పోటీ వలన వాటిని స్థాపించుటకు అవకాశములుండవు. దిగుమతులను నిషేధించుట వలన లేదా రక్షణ కల్పించుట వలన ఆ పరిశ్రమలు దేశములో అభివృద్ధి అవుతాయి. ఉన్నటువంటి, అప్పటివరకు వినియోగించని వనరుల పూర్తి వినియోగం సంభవిస్తుంది.

**14.2.8 ఎగుమతుల పెరుగుదల :**

అభివృద్ధి చెందుతున్న దేశాలలో మొదటిసారిగా ప్రాథమిక ఉత్పత్తులకు ప్రాధాన్యమిచ్చినా కాలక్రమేణా మూలధన వస్తువులను ఉత్పత్తి చేసి దీర్ఘకాలములో ఎగుమతుల పెరుగుదలకు అవకాశములు ఏర్పడవచ్చును.

**14.2.9 దిగుమతులలో నున్న అనిశ్చిత తత్వమును తొలగింపజేయుట :**

దిగుమతుల ధరలలో, లభ్యమగు కాలములో అనిశ్చితత్వము ఉండవచ్చు. దీని వలన ప్రణాళికా లక్ష్యములు సాధించుట కష్టమవుతుంది. దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ ఈ విధానమును తొలగిస్తుంది. ఉదా : ఇటీవల కాలంలో పెట్రోలియం దిగుమతుల ధరలు మరియు అనిశ్చితత్వం వలన భారతదేశం అనేక సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చినది.

**14.2.10 ఈ విధానం వలన దీర్ఘకాలంలో స్వయం సమృద్ధిని సాధించుట :**

ఈ విధానం వలన విదేశములపై ఆధారపడుట తగ్గుతుంది. విదేశమారక ద్రవ్యంలో చాలా పొదుపు ఏర్పడుతుంది. అనుకున్న ప్రణాళికా లక్ష్యాలను సాధించవచ్చు.

**14.2.11 దిగుమతుల నిషేధము :**

దిగుమతులను తగ్గించడానికి ప్రభుత్వము ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని కొన్ని చర్యలను తీసుకొనవలెను. విదేశీ మారకద్రవ్యాన్ని పొదుపు చేయాలంటే అవసరంకాని వస్తువుల దిగుమతులను నిషేధించాలి. ఇంక మిగిలిన వస్తువుల విషయానికి వస్తే, అధిక సుంకాలు విధించి వాటి దిగుమతులను కావలసిన మేరకు తగ్గించవచ్చు. ఈ విధానము మన దేశంలో రెండో ప్రణాళికా కాలంలో అధిక సుంకాలను ప్రారంభములో విధించింది.

**14.2.12 గుణక వేగత్వరణ ప్రభావములు పెరుగుతాయి :**

వ్యవసాయ రంగమునకన్నా పారిశ్రామికాభివృద్ధి వలన ప్రజల యొక్క ఆదాయములు, జీవన ప్రమాణములు పెరుగుతాయి. తదనుగుణంగా గుణ, వేగత్వరణ ప్రభావములు పెరుగుతాయి.

**14.2.13 స్వదేశీ పరిశ్రమలకు రక్షణ :**

రెండవ ప్రణాళికా కాలం నుండి మౌలిక, మూలధన వస్తువుల దిగుమతుల మీద ఎంతగానో ఆధారపడినాము. భారీ పరిశ్రమల స్థాపనకు కావలసిన పారిశ్రామిక సాంకేతిక పరిజ్ఞానము, పరిశోధన యంత్ర పరికరాలు మనకు లేని సందర్భంలో విధిగా దిగుమతి చేసుకోవలసి యుంటుంది. ఈ కారణము వలన విదేశీ దిగుమతుల మీద ఆధారపడటం వలన స్వదేశీ పరిశ్రమలకు ముప్పు వాటిల్లుతుందనే ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వము 1990 వరకు అనేక విధాలుగా మన పరిశ్రమలకు రక్షణ కల్పించినది.

**14.2.14 ధరల స్థాయిని అదుపులో ఉంచుట :**

దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ వలన అవసరమయిన వస్తువుల కొరతను నివారించి ధరల స్థాయిని అదుపులో ఉంచుట సాధ్యమవుతుంది.

### 14.3 మన ఆర్థిక వ్యవస్థలో దిగ మతి ప్రత్యామ్నాయం ఎంత వరకు సాధ్యపడుతుంది :

దిగుమతి ప్రత్యామ్నాయ విధానం మన దేశ ఆర్థికాభివృద్ధికి ఎంతో అవసరం. మనదేశంలో అనేక సహజ వనరులు, శ్రామికులు నిరుపయోగంగా ఉన్నం( ఎన ఈ వనరులను సక్రమంగా వినియోగించుకొని తద్వారా పారిశ్రామికాభివృద్ధిని సాధించవచ్చును. అంతేకాక పేదరికం ( ొలగించుకొని జాతీయాదాయాన్ని కూడా పెంచుకొనేందుకు అవకాశం కలదు. ముఖ్యంగా ఆర్థికాభివృద్ధి ప్రారంభదశలో దిగుమతుల ను నియంత్రించి స్వదేశీ ఉత్పత్తులకు ప్రోత్సాహం ఇవ్వాలి. అప్పుడే మన పారిశ్రామికాభివృద్ధి సాధ్యపడుతుంది. అదేవిధంగా స్వదేశీ ఉత్పత్తిదారులను విదేశీ ఉత్పత్తుల పోటీ నుండి రక్షించేందులకు ప్రభుత్వం విధిగా కొన్ని నియంత్రణలను విధించాలి.

ఆహారపదార్థాలు, పారిశ్రామిక రంగంలో తయారైన మూలధన వినియోగ వస్తువులు, రక్షణ సామాగ్రి మొదలగునవి స్వయంగా తయారుచేసుకొనుట ఎంతో అవసరం. ఈ విధంగా ఎల్లకాలం దిగుమతుల మీదే ఆధారపడకుండా దిగుమతులకు ప్రత్యామ్నాయాలను మన దేశంలోనే త యారు చేసుకోగలిగితే స్వావలంబనను త్వరలో సాధించవచ్చును.

దిగుమతుల ప్రత్యామ్నాయ వి( నమును ఆచార్య గున్నార్‌మిర్డాల్, ఛెనరీ మొదలగు ఆర్థికవేత్తలు సమర్థించారు. అభివృద్ధి చెందిన దేశముల ఆర్థిక చరిత్ర కూడా ఈ విధాన ప్రయోజనమును తెల్పుచున్నదని ఆచార్య ఛెనరీ అంటాడు. దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ వలన ఆ దేశము ఆర్థికాభివృద్ధిలో పరిశ్రమల భాగము పెరుగుటయేకాక పరిశ్రమల పెరుగుదల శాతంలో ఎక్కువ భాగం దిగుమతి ప్రత్యామ్నాయ ీకరణ ఆధారిత పరిశ్రమలుగా నున్నవని వివరించారు.

### 14.4 దిగుమతుల ప్రత్యమ్నాయ ీకరణ ప్రయోజనాలు :

1. దిగుమతులు తగ్గిస్తూ విదేశీ ; ్యాపారంలో లోటును తగ్గించవచ్చు.
2. దేశంలో దీర్ఘకాలిక పారిశ్రామి: ాభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. తద్వారా స్వయం సమృద్ధికి దారితీస్తుంది.
3. దీనివల్ల, నూతన విదేశీ పెట్టు ుడులు జరిగి నూతనంగా పరిశ్రమల స్థాపనకు మార్గం ఏర్పడుతుంది. ఆ తరువాత మార్కెటు విస్తీర్ణత పెరుగుతు ంది.
4. పారిశ్రామికీకరణ జరిగినందు ల్ల దేశీయ పొదుపు, పెట్టుబడిరేటు పెరుగుతుంది
5. మిగులు జనాభా ఉన్న అభివృ ద్ధి చెందుతన్న దేశాలకు ఉపాధికల్పన జరుగుతుంది.
6. ఈ విధానం ద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పెట్టుబడులు జరిగి, ఆధునాత సాంకేతిక పరిజ్ఞానం, పారిశ్రామి క వ్యూహాల ద్వారా లాభాలు పెరుగుతాయి.

### 14.5 మనదేశంలో సాధించిన ఫ లితాలు :

పారిశ్రామిక రంగ ప్రగతితో పాటు అన్ని రకాల పారిశ్రామిక ఉత్పత్తులను కూడా మనదేశంలోనే తయారు చేయగలుగుతున్నాము. తద్వారా చా ా వస్తువులలో స్వయం సమృద్ధిని సాధించగలిగాము. అందువల్లనే స్వాతంత్ర్యానికి పూర్వం మన పారిశ్రామిక రంగ ఉత్పత్తి వృద్ధిరేటు కేవలం 0.2% మాత్రమే ఉన్నప్పటికీ, నేడు దాదాపు 7%కు పెంచగలిగాము.

పూర్వకాలం నుండి మనం దిగ ుమతి చేసుకుంటున్న సనాతన దిగుమతులు నేడు చాలావరకు తగ్గాయి. నేడు మన ఉత్పత్తులలో ముడిపదార్థాలు, ఇంటర్మీ( యట్ వస్తువులు కలిపి దాదాపు 70% ఉన్నాయి. కాబట్టి చాలా వస్తువులలో మనం స్వయం సమృద్ధి సాధించగలిగినట్లు తెలి యుచున్నది.

క్రమేపీ మన ఎగుమతులలో కూడా గణనీయమైన మార్పులు వచ్చాయి. మనం సాధించిన పారిశ్రామికాభివృద్ధి ఫలితంగా నేడు అనేక వస్తువులలో మనం స్వయం సమృద్ధి సాధించగల్గటమే కాక అనేక రకాల వస్తువులను, అనేక దేశాలకు ఎగుమతి చేయగల స్థాయికి ఎదిగాము.

1966 వ సంవత్సరము ప్రభుత్వం ద్రవ్యమూల్య హీనీకరణ విధానాన్ని అనుసరించింది. తరువాత దిగుమతులపై ఆంక్షలను సడలించడం జరిగినది. ఈ కారణంగా ఎగుమతులకు డిమాండ్ పెరిగింది. ఈ ఎగుమతుల ఉత్పత్తులను పెంచడానికి ఆయా పరిశ్రమలకు కావలసిన ముడిపదార్థాలు, యంత్రాలను దిగుమతి చేసుకోవడానికి అనుమతి లభించింది.

1977 - 78 వ సంవత్సరంలో దిగుమతులను మరింత సరళీకృతం చేసారు. ఈ దిగుమతి ప్రతిస్థాపన విధానం, దిగుమతులపై ఆంక్షల విధానాలు వర్తక చెల్లింపుల శేషం లోటును తగ్గించటంలో ఏమాత్రం శక్తివంతంగా పనిచేయలేదు. కాబట్టి ఎగుమతి ప్రోత్సాహక విధానం ద్వారానే లోటును తగ్గించడం సాధ్యమవుతుందని ప్రభుత్వం గ్రహించింది. కాబట్టి ఎగుమతులను ప్రోత్సహించే పరిశ్రమలకు కావలసిన వస్తువులను దిగుమతి చేసుకోవడానికి ప్రభుత్వము అనుమతి ఇచ్చింది. ఈ దిగుమతులను జరపడానికి స్వేచ్ఛ వర్తక మండలాలను ఏర్పాటు చేసారు. 1985వ సంవత్సరములో విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్, వాణిజ్య మంత్రిగా ఉన్నప్పుడు ఎగుమతుల దిగుమతుల విధానాన్ని ప్రకటించడం జరిగింది. ప్రభుత్వం ఈ విధానాన్ని మూడు సంవత్సరాలకు వర్తిస్తుందని ప్రకటించింది. దిగుమతి ప్రతిస్థాపనం విషయంలో దిగుమతుల ఆంక్షల విధానాన్ని ఇంకా సరళం చేసి, ఉత్పత్తులను మరింతగా వృద్ధిపరచే నూతన విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ విధానంలో తోలువస్తువులు, ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్స్ వస్తువులు జనపనార, వస్త్రాలు, చమురు రంగాలలో సేవలను ప్రోత్సహించడం జరిగింది. 1985లో ప్రకటించిన విధానంలో కొన్ని స్వల్ప మార్పులు చేస్తూ, 1988లో ప్రకటించిన విధానంలో కొన్ని స్వల్ప మార్పులు చేస్తూ 1988లో దిగుమతి - ఎగుమతి విధానాన్ని ప్రకటించడమైనది. ఈ విధానంలో ప్రాణరక్షణ కల్పించే సామాగ్రి, మందులు, ఔషధాలు వంటి వాటిని దిగుమతి చేసుకునేందుకు ప్రోత్సాహం లభించింది. పూర్తిగా విదేశీ దిగుమతులపై ఆధారపడకుండా, కొన్ని రకాల దిగుమతుల మీద ఆంక్షలు విధించి, స్వదేశీ పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పించడం జరిగింది.

### 14.6 దిగుమతి ప్రత్యామ్నాయ విధానంలో లోపాలు :

#### 14.6.1 విదేశీమారక ద్రవ్యం ఆదా కాదు :

దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ విదేశీ మారక ద్రవ్యమును ఆదా చేయవచ్చుననే లక్ష్యంతో ప్రారంభించబడినది. కానీ వాస్తవంగా విదేశీ మారకద్రవ్యం ఆదా చేయుటకు బదులు దాని ఆవశ్యకత పెరగవచ్చు. అభివృద్ధి చెందుతున్న లేదా అల్పాభివృద్ధి చెందిన దేశములలో దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ పరిశ్రమలు స్థాపించుటకు మూలధన వస్తువులు, పారిశ్రామిక ముడిపదార్థాలు, సాంకేతిక పరిజ్ఞానము మొదలగునవి లభించవు. వాటిని దిగుమతి చేసుకొనవలె. అనగా దిగుమతి ప్రత్యామ్నాయీకరణ పరిశ్రమల స్థాపనకు కావలసిన పునాదులు దిగుమతుల ద్వారా వేయవలసి వస్తుంది. అందువలన దిగుమతులు తగ్గడానికి బదులు దిగుమతులు పెరిగాయి. కొన్ని పరిస్థితులలో ప్రత్యామ్నాయీకరణ వలన ఉత్పత్తి చేసిన వస్తువుల విలువకన్నా దిగుమతుల విలువ ఎక్కువ కావచ్చు.

#### 14.6.2 పరిశ్రమల ఉత్పత్తి సామర్థ్యము :

ఈ విధానంలో అభివృద్ధి చెందుతున్న దేశాల వినియోగ వస్తూత్పత్తికి కావలసిన వస్తువులను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటాయి. ఈ దేశాలకున్న స్వల్ప సాంకేతిక పరిజ్ఞానంతో పరిశ్రమలను స్థాపించవచ్చు. ఈ కారణంగా విదేశీ వస్తువులకు

డిమాండ్ పెరుగుతుంది కాని స్వదేశ వస్తువులకు డిమాండ్ పెరగదని హర్ష్‌మాన్ వివరించాడు. ఈ విధానం ద్వారా దిగుమతులపై ఆధారపడటం, తగ్గటానికి బదులు భారం మరింత పెరుగుతుంది. కావలసినంత విదేశీ మారక ద్రవ్యం లేనందువల్ల ముడిపదార్థాలు, మూలధనం, విడిభాగాలు దిగుమతి చేసుకోవటం కష్టమవుతుంది. దీనితో పరిశ్రమల ఉత్పత్తి సామర్థ్యము పడిపోయి, నిరుద్యోగిత పెరిగి, ఆదాయాలు పడిపోతాయి.

### 14.6.3 దిగుమతి ప్రత్యామ్నాయికరణ వలన ఉద్యోగిత పెరగకపోవచ్చు :

ఈ విధానం అభివృద్ధి చెందుతున్న దేశములలో మిగులు శ్రామికులకు ఉద్యోగిత కల్పిస్తుందని, ఉద్యోగిత పెంచుతుందని అభిప్రాయం. వాస్తవ పరిస్థితులను పరిశీలించిన యెడల అది వాస్తవం కాదు. అభివృద్ధి చెందుతున్న దేశములలో పెరుగుతున్న జనాభాకు తగినంత ఉద్యోగిత దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ కల్పించలేకపోయింది. 1960-70 కాలంలో 'చిలీ' దేశంలో ఉత్పత్తి సాలుసరి 5.5 శాతం వంతున పెరగగా ఉద్యోగిత 1.4 శాతం వంతున మాత్రమే పెరిగినది. దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ ద్వారా పారిశ్రామికీకరణ మిగులు శ్రామికులకు ఉద్యోగిత కల్పిస్తుందన్న అభిప్రాయం వాస్తవంకాదు. జనాభా పెరుగుదల రేటుకన్నా పారిశ్రామికీకరణ పెరుగుదల రేటు తక్కువగా ఉంటుంది.

### 14.6.4 ఛినారే అభిప్రాయము

అధిక దిగుమతుల వల్ల దేశంలో పారిశ్రామిక ఉత్పత్తులు పెరుగుతాయి. ముడిపదార్థాలు, మాధ్యమిక వస్తువులు, మూలధన వస్తువుల దిగుమతుల కారణంగా, స్వదేశీ పరిశ్రమలు వస్తాయి. దీనితో దేశంలో అల్ప వినియోగంలో ఉన్న వనరులు వినియోగంలోకి వచ్చి వివిధ వస్తువులకు డిమాండ్ పెరిగి ఉద్యమదార్లు ఆర్థిక వ్యవస్థలో కార్యక్రమాలు చేపడతారు. కాని ఈ పరిస్థితులలో దిగుమతి ప్రతిస్థాపనం వల్ల పారిశ్రామికీకరణ జరుగుతుందనేది అభివృద్ధి చెందుతున్న దేశాలలో సరైనది కాదని ఈ ఆర్థికశాస్త్రవేత్త అభిప్రాయం.

### 14.6.5 వినియోగదారులకు అసంతృప్తి :

వినియోగదారులు కేవలం స్వదేశీ ఉత్పత్తులతోనే సంతృప్తి పడవలసి వస్తుంది. కాబట్టి వినియోగదారుని అభిరుచికి తగినట్లు అనేక రకాల వస్తువులు లభ్యం కావు. ఈ కారణముగా వినియోగదారులకు అసంతృప్తిగా ఉంటుంది.

### 14.6.6 ఉత్పాదకశక్తి పూర్తిగా ఉపయోగింపబడకపోవచ్చు :

విదేశీ మారక కొరత వలన దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ పరిశ్రమలకు కావలసిన మూలధన వస్తువులు మొదలగు దిగుమతులు సాధ్యంకాకపోవచ్చు. అటువంటి పరిస్థితులలో ఉత్పాదక శక్తి పూర్తిగా ఉపయోగింపబడదు. దీనివలన నిరుద్యోగము, పని నిలుపుదల మొదలగునవి సంభవించవచ్చును. ఆదాయములు తగ్గుతాయి.

### 14.6.7 విదేశీ పోటీ నివారణ చెడు ఫలితములు :

దిగుమతుల ప్రత్యామ్నాయీకరణమును ప్రోత్సహించుటకు అనుసరించు "రక్షణ విధానము" విదేశ పోటీని తొలగిస్తుంది. దీనివలన వస్తు నాణ్యతను పెంచుటకు, ఉత్పత్తి వ్యయములు తగ్గించుటకు దేశీయ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకములు నశిస్తాయి. ఉత్పత్తి వ్యయాల పెరుగుదల పారిశ్రామిక మరియు ఇతర రంగముల ధరలను పెంచుతుంది. ఎగుమతులు తగ్గుతాయి కాబట్టి దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ అభివృద్ధి చెందుతున్న దేశముల ఎగుమతులను పెంచుటలో విఫలమయినదని Prof. Prebisch తెలియజేసెను.

**14.6.8 వనరులు అభిలషణీయంగా కేటాయింపబడవు :**

అభివృద్ధిచెందుతున్న దేశములు స్వయం సమృద్ధిని సాధించుటకు తక్కువ సామర్థ్యము గల మరియు తక్కువ ప్రాధాన్యత కల పరిశ్రమలకు రక్షణ కల్పించినవి. ఈ విధానం తక్కువ సామర్థ్యం గల మరియు ఉత్పత్తి వ్యయములు ఎక్కువగా గల పరిశ్రమలకు రక్షణ కల్పించినది. ఈ విధానం తక్కువ సామర్థ్యము గల మరియు ఉత్పత్తి వ్యయములు ఎక్కువగాగల పరిశ్రమల స్థాపన ప్రోత్సహించినది. పారిశ్రామిక ఉత్పాదకతపై ప్రతికూల ప్రభావము కలుగజేసినది.

**14.6.9 ఆడంబర వినియోగం పెరుగుదల : తద్వారా దిగుమతుల పెరుగుదల :**

దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ విధానం పట్టణ ప్రజల మరియు అధిక ఆదాయ వర్గముల ఆదాయములను పెంచుతుంది. వీరి వినియోగము అనుకరణ ప్రభావము కలిగి ఉంటుంది. విదేశ వస్తువులకు డిమాండ్ పెరిగి దిగుమతులు పెరగవచ్చు. కాబట్టి దిగుమతులు తగ్గుటకు బదులు పెరుగుతాయి.

**14.6.10 అధిక దుర్వినియోగం :**

దిగుమతి ప్రత్యామ్నాయీకరణ విధానంలో అనవసర వస్తూత్పత్తులపై 1954-55 లోను, 1963-64 సం॥ల మధ్యకాలంలో సుమారు రూ. 800 కోట్లు దుర్వినియోగం జరిగింది. ఈ రీతిలోనే లాటిన్ అమెరికాలో విదేశీ మారక ద్రవ్యం దుర్వినియోగం జరిగింది.

**పట్టిక - 1**

**ప్రణాళికా కాలంలో ఎగుమతుల మరియు దిగుమతుల విలువలు**

(US # Million)

| Year | Exports | Imports | Trade Balance | Rate of Change | |
|---|---|---|---|---|---|
| | | | | Exports | Imports |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| 1950-51 | 1269 | 1273 | -4 | 24.9 | -1.5 |
| 1960-61 | 1346 | 2353 | -1007 | 0.3 | 16.7 |
| 1970-71 | 2031 | 2162 | -131 | 8.8 | 3.5 |
| 1979-80 | 7497 | 11321 | -3374 | 13.9 | 36.4 |
| 1980-81 | 8486 | 15869 | -7383 | 6.8 | 40.2 |
| 1985-86 | 8904 | 16067 | -7162 | -9.9 | 11.5 |
| 1989-90 | 16612 | 21219 | -4607 | 18.9 | 8.8 |
| 1990-91 | 18143 | 24075 | -5932 | 9.2 | 13.5 |
| 1991-92 | 17865 | 19411 | -1546 | -1.5 | -19.4 |
| 1992-93 | 18537 | 21882 | -3345 | 3.8 | 12.7 |
| 1993-94 | 22238 | 23306 | -1068 | 20.0 | 6.5 |
| 1994-95 | 26330 | 28654 | -2324 | 18.4 | 22.9 |
| 1995-96 | 31797 | 36678 | -4881 | 20.8 | 28.0 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1996-97 | 33470 | 39133 | -5663 | 5.3 | 6.7 |
| 1997-98 | 35006 | 41484 | -6478 | 4.6 | 6.0 |
| 1998-99 | 33218 | 42389 | -9171 | -5.1 | 2.2 |
| 1999-2000 | 36822 | 49671 | -12849 | 10.8 | 17.2 |
| 2000-2001 | 44560 | 50536 | -5976 | 21.0 | 1.7 |
| 2001-2002 | 43827 | 51413 | -7586 | -1.6 | 1.7 |
| 2002-2003 | 52234 | 61286 | -9052 | 19.2 | 19.2 |

**Source** : Government of India, Economic Survey 2002 - 2003, Statement 7.1(B) P.S.-79, and Reserve Bank of India, Annual Report, 2002 - 03 (Mumbai, 2003)
Appendix Table VI.6, p.318

పై పట్టికలో భారతదేశము యొక్క ఎగుమతుల దిగుమతుల విలువలను తెలియపరచడమైనది. ప్రణాళికాకాలంలో ఎగుమతులు దిగుమతులు క్రమేపీ పెరుగుతూ ఉన్నది. ప్రణాళికా కాలంలో ఎగుమతులు 1950-51లో 1269 $ మిలియన్లు కాగా, 1980-81లో 8486 $ మిలియన్లు కాగా 2002-2003 నాటికి 52234 $ మిలియన్లు. ఇదే కాలంలో దిగుమతులు 1293 $ మిలియన్లు నుండి 15869 $ మిలియన్లు ఇంకా 61286 $ మిలియన్లుగా తెలియజేయడమైనది.

**Table - 2**

**Annual Compound Growth Rate in Index numbers of Industrial Productivity 1951 to 1980**

| Use Based or Functional Classification | 1951 to 1955 (4 years) | 1955 to 1960 | 1960 to 1965 | 1965 to 1976 (Fifth plan average) | 1974 to 1979 | 1979 to 1980 |
|---|---|---|---|---|---|---|
| 1. Basic Goods | 4.7 | 12.1 | 10.4 | 6.5 | 8.4 | -0.5 |
| 2. Capital Goods | 9.8 | 13.1 | 19.6 | 2.6 | 5.7 | -2.3 |
| 3. Intermediate Goods | 7.8 | 6.3 | 6.9 | 3.0 | 4.3 | 1.9 |
| 4. Consumer Goods | 4.8 | 4.4 | 4.9 | 3.4 | 5.5 | -4.4 |
| a) Durable | - | - | - | 6.2 | 6.8 | 5.6 |
| b) Non - durable | - | - | - | 2.8 | 5.4 | -6.1 |
| 5. General Index | 5.7 | 7.2 | 9.0 | 4.1 | 6.1 | -1.6 |

**Source :** S.L. Shetty "Structural Retrogression in the Indian Economy since the mid - 1960's "Economic and Political weekly special supplement 1978, Table 4 p.9 and Govt. of India Handbook of Industrial statistics 1992, Table 50 p.150 and Table 54 p. 155.

పట్టిక - 2 ప్రకారము భారతదేశములో 1980వ సంవత్సరము వరకు సాలీన పారిశ్రామికాభివృద్ధి పెరుగుదల వివరించడమైనది. 1960 - 65లో అభివృద్ధి 9.0 శాతము కాగా, 1965 - 76 నకు 4.1 శాతమైనది. పారిశ్రామికాభివృద్ధి లోటు 1976-77 సంIIలో 10.6 శాతము పెరుగుదల కన్పించినది. కాని 1979 - 80 నాటికి పారిశ్రామికాభివృద్ధి 1.6 శాతముగా గుర్తిండమైనది.

**Table - 3**

**The period of Industrial Recovery (1981 - 1991)**

**Rate of Growth of Industrial production (use based) during (1981 - 1991)**

| Use based of Functional Classification | 1981 - 85 | 1985 - 90 | 1990 - 91 |
|---|---|---|---|
| 1) Basic Goods | 8.7 | 7.4 | 3.8 |
| 2) Capital Goods | 6.2 | 14.8 | 17.4 |
| 3) Intermediate Goods | 6.0 | 6.4 | 6.1 |
| 4) Consumer Goods | 5.1 | 7.3 | 10.4 |
| a) Durables | 14.3 | 11.6 | 14.8 |
| b) Non-durables | 3.8 | 6.4 | 9.4 |
| General Index | 6.4 | 8.5 | 8.3 |

**Source :** Computed from Government of India, Hand Book of Industrial Statistics, 1992, Table 50, p.50 and Table 54, p.155

పైన వివరించిన పారిశ్రామికాభివృద్ధి 1981-85లో సాలీనా 6.4 శాతము కాగా, ఏడవ పంచవర్ష ప్రణాళికా కాలములో సాలీనా 8.5 పారిశ్రామిక వృద్ధి జరిగినది. 1990 - 91 సం॥లో ఈ వృద్ధిరేటు 8.3 శాతమైనది.

**Table - 4**

**Average Annual Growth rate of Industrial production (Use - Based) in Pre-Reform and post Reform Decade**

| Use Based or Functional classification | 1980 - 81 to 1991 - 92 | Eighth plan 1992-93 to 1996 - 97 | Ninth plan 1997 - 98 to 2001 - 02 | 2000-01 | 2001-02 | 2002-03 |
|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| 1) Basic Goods | 7.4 | 6.8 | 4.1 | 3.7 | 2.6 | 4.8 |
| 2) Capital Goods | 9.4 | 8.9 | 4.7 | 1.8 | -3.4 | 10.5 |
| 3) Intermediate Goods | 4.9 | 8.5 | 5.8 | 4.7 | 1.5 | 3.9 |
| 4) Consumer Goods | 6.0 | 6.6 | 5.5 | 8.0 | 6.0 | 7.1 |
| a) Durables | 10.8 | 13.4 | 10.7 | 14.5 | 11.5 | -6.3 |
| b) Non-durables | 5.3 | 4.8 | 3.8 | 5.8 | 4.1 | 12.0 |
| General Index | 7.8 | 7.4 | 5.0 | 5.0 | 2.7 | 5.8 |

* Simple average of the annual growth rate.

**Source :** i) For Column, ii) Government of India, Economic Survey 2000-01, Box 71 p. 130, (ii) for Column, iii) Reserve Bank of India, Hand book Statistics on Indian Economy, 2000 Table 199, p.409, (iii) For Columns (5) and (6) Government of India Economic Survey 2002 - 03 Table 7.3 p. 131, and (iv) For Column (7) Reserve Bank of India, Report on Currency and Finance, 2002 - 03, (Mumbai 2004) Table 2.15 p.13.

## 14.7 కమిటీలు :

### 14.7.1 ముదలియర్ కమిటి :

భారత ప్రభుత్వము ముదలియర్‌ను దిగుమతి విధానమును గూర్చి 1962 సం॥లో కమిటీగా నియమించినది. ఈ కమిటి అభివృద్ధి మరియు నిర్వహణ విదేశ వ్యాపారములోను, విదేశ దిగుమతి చేయబడి ముడిపదార్థములు, పరికరములు గూర్చి క్రొత్త పారిశ్రామిక వ్యవస్థను నెలకొల్పుటకు, విద్యుచ్ఛక్తి, రవాణా మొదలగు వాటి విషయంలో ప్రభుత్వంనకు తగిన సలహాలను ఈ కమిటీ సూచించినది. ఈ కమిటీ సూచించిన సూచనలు సలహాలను ప్రభుత్వము అంగీకరించింది.

### 14.7.2 అబిద్ హుసేన్ కమిటీ :

దిగుమతి ప్రత్యామ్నాయ ఆవశ్యకత గురించి అబిద్ హుసేన్ కమిటీ ప్రతిపాదించిన ప్రతిపాదనలు

1) రక్షణ (Protection) తాత్కాలికంగా మాత్రమే ఉండాలి. కాని శాశ్వతంగా కొనసాగించకూడదు
2) నిజంగా దిగుమతులు అవసరం గల పరిశ్రమలకు మాత్రమే లైసెన్సులనివ్వాలి.
3) ప్రభుత్వరక్షణ కల్పించాలనుకున్న పరిశ్రమలకు వాటి కాళ్ళమీద అవి నిలబడగలిగే స్థితిని చేరేవరకు చేయూతనివ్వాలి.
4) రక్షణ విధాన పన్నులు, కోటాల రూపంలో వుంటే చాలావరకు దిగుమతి ప్రత్యామ్నాయ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయవచ్చు..

### 14.8 సారాంశము :

దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ మరియు ఎగుమతుల విస్తరణ విధానముల బాగోగులను గూర్చి భిన్నాభిప్రాయములున్నవి. దిగుమతుల ప్రత్యామ్నాయం దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థను స్వశక్తిపై నడిపించడానికి చాలా అవసరం అని చెప్పవచ్చును. మన సరళీకృత ఆర్థిక విధానంలో ప్రభుత్వం దిగుమతి ప్రత్యామ్నాయ విధానాన్ని కొంతవరకు నడిపించినప్పటికీ అభివృద్ధి చెందుతున్న మనదేశానికి ఈ వ్యూహం ఎంతో అవసరము. మన దేశానికి ఈ విధానము అనేక ప్రయోజనములు చేకూర్చినది. ఆర్థిక స్వావలంబనమునకు గట్టి పునాదులు కల్పించినది. దిగుమతి ప్రత్యామ్నాయీకరణ అసమర్థ పరిశ్రమలకు, ఎక్కువ వ్యయములు గల పరిశ్రమలను, అభిలషణీయ రక్షణను సృష్టించని యెడల దానివలన కొన్ని ప్రయోజనములు లభించుట అనే మాట వాస్తవమే. అభివృద్ధి చెందుతున్న దేశములు ఎగుమతులు విస్తరణ మరియు దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ విధానములను సమ్మిళితం చేసి వాటి ఆర్థికాభివృద్ధి రేటును పెంచుకొనవలసినదిగా పలువురు ఆర్థికవేత్తల అభిప్రాయము. దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ ద్వారా ఎగుమతుల విస్తరణ వ్యూహమును అవలంబించవలె (Export promotion via Import substitution) అయితే దిగుమతులు విచక్షణారహితముగా మరియు ప్రణాళికారహితంగా ఉండకూడదు.

### 14.9 నమూనా ప్రశ్నలు :

1. పారిశ్రామిక ఆవశ్యకత గూర్చి తెలుపుము.
2. పారిశ్రామిక రంగం మనదేశంలో సాధించిన ఫలితాల్ని తెలుపుము?

### 14.10 చదువదగిన గ్రంథాలు :


1. R. Bala Krishna, : "Regional Planning in India", (Banglore Printing and Publishing Co., Ltd.., Bangalore), 1948.
2. M.M. Mehta, : "Structure of Indian Industries" (Popular Book Depot, Bombay), 1961.
3. M.M. Mehta : "Theory of Location - A critical Analytical Study" (Allahabad), 1948.
4. Barthwal, R.R. : "Industrial Economics" (Wiley Eastern Limited), New Delhi. (1984).
5. Sandesara, J.C. : "Industrial Policy and Planning, 1947-91" Sage Publications, New Delhi (1992).
6. S.C. Kuchhal : "The Industrial Economy of India", Chaitanya Publishing House, Allahabad. (1989).
7. K.V. Sivayya & V.B.M. Das : "Indian Industrial Economy" (S. Chand & Company Ltd., New Delhi), 2001.


- డా॥ యస్. సూర్యనారాయణ

పాఠం - 15

# ప్రభుత్వరంగ సంస్థల ఆవశ్యకత

## 15.0 లక్ష్యం:

ఈ పాఠం చదివిన తరువాత మీరు ఈ క్రింది విషయములను తెలుసుకోగలుగుతారు.

- ❖ స్వేచ్ఛా వాణిజ్య విధానం.
- ❖ ప్రముఖులు ప్రభుత్వ రంగానికి ఇచ్చిన నిర్వచనాలు.
- ❖ ప్రభుత్వ రంగ సంస్థలలో రకాలు.
- ❖ ప్రభుత్వ రంగం యొక్క ధ్యేయాలు.

## విషయసూచిక:


15.1 ఉపోద్ఘాతము
15.2 ప్రభుత్వరంగం అంటే ఏమిటి?
15.3 ప్రభుత్వరంగ సంస్థలలో రకాలు
15.4 ప్రభుత్వరంగ స్థాపన సహేతుకత
15.5 ప్రభుత్వ రంగం ధ్యేయాలు
15.6 ప్రభుత్వ సంస్థల వ్యవస్థాపద్ధతులు
15.7 సారాంశము
15.8 నమునా ప్రశ్నలు
15.9 చదువదగిన గ్రంథాలు


## 15.1 ఉపోద్ఘాతము:

పారిశ్రామిక విప్లవం తరువాత ప్రపంచంలోని పలుదేశాల్లో స్వేచ్ఛా వాణిజ్య విధానం కొనసాగింది. దీనినే లెసెజ్ఫేర్ (Laissez faire) పద్ధతిగా పిలవడం జరిగింది. ఈ కాలంలో వ్యాపారం పై ప్రభుత్వం ఏ ఆంక్షలు విధించకూడదని, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి మాత్రమే ప్రభుత్వ పాత్ర పరిమితం అయివుండాలని గట్టిగా భావించేవారు. అయితే 20వ శతాబ్దం ప్రారంభం నుండి స్వేచ్ఛా వాణిజ్య విధానంలోని లోపాలు బహిర్గతమయ్యాయి. 1930లో ఏర్పడిన ఆర్థిక మాంద్యం ఈ సిద్ధాంతాని పూర్తిగా మార్చివేసింది. 1936లో జె.ఎం.కీన్స్ తన రచనల ద్వారా ఆర్థిక వ్యవస్థను చక్కబరచాలంటే ప్రభుత్వ జోక్యం తప్పనిసరి అని ప్రచారం చేసాడు. ఆ విధంగా మొదలైన ప్రభుత్వ రంగ పాత్ర ప్రస్తుతం అనేక దేశాలకు వ్యాపించింది. నేడు ఆర్థిక కార్యకలాపాల్లో ప్రభుత్వం జోక్యం చేసికోని దేశం లేదనడం అతిశయోక్తికాదు.

అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు ఆర్థికాభివృధికి ప్రభుత్వ రంగం ఒక చక్కని సాధనమని నమ్మాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రభుత్వరంగ పాత్ర ప్రముఖంగా వుంది. సిద్ధాంత పరంగా చూసినా అనేక మంది గ్రంధకర్తలు ప్రభుత్వ రంగం ఈ దేశాలకు తప్పని సరని వాదించడం జరిగింది. ఎ.హెచ్.హన్సన్ ఉద్దేశ్యంలో ఆర్థికంగా అభివృద్ధి చెందాలనుకొనే ప్రతిదేశం ప్రభుత్వరంగాన్ని ఆశ్రయించాల్సిందే. ఆయన మాటల్లో చెప్పాలంటే, "ప్రణాళిక లేని ప్రభుత్వరంగం కొంతవరకైనా అభివృద్ధిని సాధించగలుగుతుంది. అయితే ప్రభుత్వ రంగం లేని ప్రణాళిక కాగితాలకే పరిమితమవుతుంది." (Public enterprise without a plan can achieve something; a plan without public enterprise is likely to remain on paper)

## 15.2 ప్రభుత్వరంగం అంటే ఏమిటి?:

ప్రభుత్వం ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక కార్యకలాపాలు చేపట్టడం వల్ల దేనిని ప్రభుత్వ రంగంగా గుర్తించాలో నిర్ణయించడం కష్టం. కొంత మంది ప్రముఖులు ప్రభుత్వ రంగానికి ఇచ్చిన నిర్వచనాలను పరిశీలిద్దాం.

ఎస్.ఎస్.ఖేరా: ఆర్థిక, వాణిజ్య, పారిశ్రామిక కార్యకలాపాలను కేంద్ర ప్రభుత్వం, లేదా రాష్ట్రప్రభుత్వం, లేదా రెండూ కలసిగాని లేదా ప్రవేటు రంగంతో కలసి నిర్వహించడమే ప్రభుత్వరంగం.

ఎ.హెచ్.హాన్సన్: పారిశ్రామిక, వ్యవసాయ, విత్త, వాణిజ్య సంస్థలలో ప్రభుత్వ యాజమాన్యం నిర్వహణే ప్రభుత్వ రంగం.

ఎన్సైక్లోపెడియా బ్రిటానికా: ప్రజలకు వస్తువులు, సేవలు సరఫరా చేసే సంస్థలపై ప్రభుత్వానికి యాజమాన్యం ఉండడాన్ని ప్రభుత్వరంగం అంటారు. ఈ వస్తుసేవలను ప్రవేటు సంస్థలు కూడా లాభం కోసం పంపిణీ చేయవచ్చు అంటే లాభాపేక్ష లేకుండా చేపట్టిన వస్తు సేవల ఉత్పత్తి సరఫరాలే ప్రభుత్వ రంగ సంస్థలు.

ఎన్.ఎన్.మాల్యా: ప్రభుత్వ రంగ సంస్థలు అంటే స్వయం ప్రతిపత్తి పూర్తిగా లేదా పాక్షికంగా కలిగి వుండి, ప్రభుత్వ యాజమాన్యం. నియంత్రణలతో వాణిజ్య, పారిశ్రామిక కార్యకలాపాలను చేపట్టే సంస్థలు.

**ప్రభుత్వ రంగం లక్షణాలు:**

ఈ నిర్వచనాలను పరిశీలిస్తే ప్రభుత్వ రంగానికి కొన్ని ముఖ్యలక్షణాలుంటాయని గ్రహించవచ్చు. వాటిని ఈ క్రింద పరిశీలిద్దాం.

1) **ప్రభుత్వ యాజమాన్యం :** ప్రభుత్వ సంస్థలు ప్రభుత్వ అధీనంలో ఉంటాయి. కేంద్ర, రాష్ట్ర లేదా స్థానిక ప్రభుత్వాలు ఈ సంస్థలను స్థాపిస్తాయి. కంపెనీల చట్టం, 1956 ప్రకారం ఏ సంస్థలోనైనా మూలధనంలో 51 శాతం లేదా ఎక్కువ వాటా ప్రభుత్వానికి ఉంటే, దానిని ప్రభుత్వరంగ సంస్థగా పరిగణిస్తారు.

2. **ప్రభుత్వ నిర్వహణ:** ఈ సంస్థల్లో ప్రభుత్వం పెట్టుబడితో పాటు నిర్వహణను కూడ చేపడుతుంది. కొన్ని సందర్భాలలో నిర్వహణను ప్రవేటు సంస్థలకు అప్పగించవచ్చు. అంతమాత్రాన దాన్ని ప్రవేటు సంస్థగా పరిగణించరాదు.

3. **ప్రజలకు జవాబుదారీగా ఉండటం :** ప్రభుత్వ రంగ సంస్థలు ప్రజాధనంతో స్థాపించబడతాయి. కాబట్టి అవి ప్రజలకే జవాబుదారీగా వుంటాయి. శాసనసభ, పార్లమెంటులు ప్రజల తరుపున ఈ సంస్థల పనితీరును సమీక్షిస్తాయి.

4. **సేవాలక్ష్యం :** ప్రభుత్వ సంస్థలు ముఖ్యంగా ప్రజలకు సేవలను అందించడమే లక్ష్యంగా ఏర్పడతాయి. ఐతే వాణిజ్య లక్ష్యాలతో ఏర్పడిన సంస్థలు కూడా మన దేశంలో అనేకం వున్నాయి.

5. **విస్తృత కార్యకలాపాలు :** సాధారణంగా ప్రభుత్వ సంస్థలు అనేకరకాలైన కార్యకలాపాలను చేపడతాయి. వ్యవసాయం, వాణిజ్యం, అంతర్జాతీయ వర్తకం మొదలైన రంగాల అభివృద్ధికి కృషి చేస్తాయి. మన దేశంలో ప్రభుత్వరంగ సంస్థలు నిర్మాణం, మార్కెటింగ్, విత్తం, ప్రజోపయోగ రంగాలలో విస్తృతమైన కార్యకలాపాలను చేపడుతున్నాయి.

6. **లాభార్జనా ధ్యేయం :** సాధారణంగా ప్రభుత్వ సంస్థలు లాభాన్ని ఆర్జించడం ధ్యేయంగా పెట్టుకోవు. అవి అందించే వస్తు సేవల ధరలు వ్యయానికి సమానంగా ఉండేటట్లు చూడటం జరుగుతుంది. కొన్ని సంస్థలు వాటి వస్తుసేవలను వ్యయం కంటే తక్కువ ధరలకే ప్రజలకు అందిస్తాయి. అందుచేతే ప్రభుత్వ సంస్థలు లాభాన్ని ఆర్జించడాన్ని కూడా ముఖ్యధ్యేయంగా పెట్టుకోవాలని అనేక మంది సూచిస్తున్నారు.

7. **స్వయంప్రతిపత్తి :** ప్రభుత్వ సంస్థల ముఖ్యలక్షణం వాటికి స్వయంప్రతిపత్తి ఉండటం. ప్రభుత్వం వీటికి స్థాపించినప్పటికీ నిర్వహణలో వీటికి పూర్తి స్వేచ్ఛవుంది. స్వయం ప్రతిపత్తిని కల్పించడం కోసం ఈ ప్రభుత్వ సంస్థలను కంపెనీలు, కార్పోరేషన్లుగా స్థాపిస్తున్నారు.

## 15.3 ప్రభుత్వరంగ సంస్థలలో రకాలు:

యాజమాన్యం దృష్ట్యా చూస్తే మన దేశంలో రెండు రకాల ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయని చెప్పవచ్చు.

1) కేంద్ర ప్రభుత్వ సంస్థలు 2) రాష్ట్రప్రభుత్వ సంస్థలు.

### 15.3.1 కేంద్ర ప్రభుత్వ సంస్థలు:

దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడం కోసం కేంద్ర ప్రభుత్వంచే స్థాపించబడి, నిర్వహించబడుచున్న సంస్థలనే కేంద్ర ప్రభుత్వ సంస్థలు అంటారు. హెచ్.ఎం.టి, బి.హెచ్.ఇ.ఎల్, ఐ.డి.పి.ఎల్, ఎన్.టి.సి, మారుతి ఉద్యోగ్ మొదలైనవి కొన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థలు. 1987 మార్చి మాసాంతానికి దేశంలో 225 కేంద్ర ప్రభుత్వ సంస్థలు రూ॥ 61,603 కోట్ల పెట్టుబడితో పనిచేస్తున్నాయి. ఇవిగాక రైల్వేలు, తంతితపాల, రక్షణ సంస్థలు మొదలైన సంస్థలను డిపార్టుమెంటల్ పద్ధతి పై కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది.

### 15.3.2 రాష్ట్రప్రభుత్వ సంస్థలు :

కేంద్ర ప్రభుత్వం వలె దేశంలోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ప్రభుత్వ సంస్థలను స్థాపించాయి. అయితే వివిధ రాష్ట్రప్రభుత్వాలు స్థాపించిన సంస్థలు ఎన్ని, వాటిలో పెట్టిన పెట్టుబడి ఎంత? అనే విషయాలపై ఖచ్చితమైన సమాచారం లేదు. నిపుణుల అంచనా ప్రకారం దాదాపు 700 సంస్థలు రూ.30,000 కోట్లు పెట్టుబడితో ఉండవచ్చు. ఎకనామిక్స్ టైమ్స్ ఈ సంస్థల సంఖ్య 1000 వరకు ఉండవచ్చని అంచనా వేసింది. ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., ఎ.పి.ఎస్.ఇ.బి., ఎ.పి.ఎస్.ఎఫ్.సి., ఎ.పి.ఎస్.టి.సి, ఎ.పి.ఇ.ఎల్ మొదలైన సంస్థలు మన రాష్ట్ర ప్రభుత్వంచే స్థాపించబడిన కొన్ని ప్రభుత్వరంగ సంస్థలు.

### 15.4 ప్రభుత్వ రంగ స్థాపన - సహేతుకత:

ప్రస్తుతం ప్రతి ఆర్థిక వ్యవస్థలోను ప్రభుత్వజోక్యం ఏదో ఒక రూపంలో ఉంటుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రభుత్వరంగ సంస్థలు ప్రముఖ పాత్ర వహిస్తుండగా, అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలో సైతం ప్రభుత్వ సంస్థలు పనిచేస్తున్నాయి. ఈ విధంగా వివిధ దేశాలలో ప్రభుత్వ రంగం ఏర్పడటానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటిని గురించి కొంత విపులంగా తెలుసుకొందాం.

### 15.4.1 ప్రణాళిక ప్రక్రియకు తోడ్పాటు:

ఆధునిక ప్రభుత్వాలు ప్రణాళికాబద్ధమైనవి. ఈ ఉద్దేశ్యం నెరవేర్చాలంటే ప్రభుత్వ రంగం ఎంతైనా అవసరం. ఇంతకు ముందు చెప్పినట్లు హ్యాసన్ ఉద్దేశ్యంలో ప్రణాళికాబద్ధమైన కృషికి ప్రభుత్వరంగం తోడ్పాటు తప్పనిసరి. ప్రభుత్వరంగం పాత్రలేని ప్రణాళిక కాగితాలకే పరిమితమౌతుంది.

### 15.4.2 అవస్థాపనను సృష్టించడం:

దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో రోడ్లు, రవాణా విద్యుచ్ఛక్తి, నీటి సరఫరా, బ్యాంకింగ్, ఇన్స్యూరెన్సు మొదలైన అవస్థాపన సౌకర్యాలు ఉండాలి. ఈ సౌకర్యాలను అందించడానికి అవసరమయ్యే పెట్టుబడి, సమయం, ప్రతిఫలం దృష్ట్యా ప్రవేటు వ్యక్తులు ముందుకు రావడం తక్కువగా జరుగుతుంది. కాబటి ప్రభుత్వమే వాటిని స్థాపించి నిర్వహించడం జరుగుతుంది.

### 15.4.3 సమతుల ప్రాంతీయాభివృద్ధి:

సాధారణంగా ప్రవేటు వ్యవస్థాపకులు లాభాన్ని ఆశించి పరిశ్రమలను స్థాపిస్తారు. ఎక్కడైతే ఎక్కువ లాభం వస్తుందని భావిస్తారో ఆ ప్రదేశంలో తమ సంస్థలను నెలకొల్పుతారు. అందువల్ల అనేక దేశాలలో ప్రాంతీయ అసమానతలు గోచరించాయి. ఈ అసమానతలను రూపుమాపడం కోసం ప్రభుత్వాలు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వరంగం ద్వారా కృషి చేస్తున్నాయి.

### 15.4.4 కీలక, మౌలిక పరిశ్రమల స్థాపన:

శీఘ్రగతిన పారిశ్రామికీకరణకు తోడ్పడే కీలక, మౌలిక పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వరంగాన్ని ఆశ్రయించడం జరుగుతుంది. సాధారణంగా ప్రవేటు సంస్థలు తమకు త్వరితంగా ఎక్కువ లాభం వచ్చే వర్తకం, వినియోగవస్తువుల తయారీ వంటి పరిశ్రమలలో పెట్టుబడి పెడతారు. మూలధన వస్తువుల ఉత్పత్తిపై తగిన శ్రద్ధ వహించరు. ఈ లోపాన్ని అధిగమించడానికి ప్రభుత్వ రంగం బాగా ఉపకరిస్తుంది.

### 15.4.5 సామ్యవాద ఆర్థిక వ్యవస్థ ఏర్పాటు:

20వ శతాబ్దంలో సామ్యవాద సిద్ధాంతం ఎక్కువగా వ్యాప్తి చెందింది. రష్యాలో 1917లో జరిగిన విప్లవం తరువాత సామ్యవాద ఆర్థిక వ్యవస్థ ఏర్పడింది. ఇదే విధంగా ఎన్నో తూర్పు యూరప్ దేశాలు సామ్యవాద ఆర్థిక వ్యవస్థను అనుసరించాయి. ఈ దేశాలన్నింటిలో ప్రభుత్వమే అన్ని పరిశ్రమలను నెలకొల్పి నిర్వహిస్తుంది. ఈ వ్యవస్థలే కాకుండా మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ఎన్నుకొన్న ఇండియా లాంటి దేశాలు కూడా ప్రభుత్వ రంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చాయి.

### 15.4.6 ఆర్థిక శక్తి కేంద్రీకరణను అరికట్టడం:

కొద్దిమంది చేతుల్లో సంపద కేంద్రీకృతమవకుండా అరికట్టడం సంక్షేమ ప్రభుత్వాల లక్ష్యం. ఈ లక్ష్యాన్ని సాధించడానికి సంపదపై ఆదాయాలపై పన్ను విధించే వీలున్నా, ప్రభుత్వ రంగ సంస్థల స్థాపన ద్వారా ఆర్థికశక్తి కేంద్రీకరణను అరికట్టడం సులభమని పలువురు నిపుణుల అభిప్రాయం.

### 15.4.7 రక్షణ అవసరాలను తీర్చడం:

అనేక కారణాల దృష్ట్యా దేశరక్షణకు సంబంధించిన పరిశ్రమలను తప్పనిసరిగా ప్రభుత్వమే చేపట్టాలి. ఇందుకోసం ప్రభుత్వరంగ సంస్థలను స్థాపించడం తప్పనిసరి.

### 15.4.8 ఆదర్శ యాజమానిగా రూపొందడం:

పారిశ్రామిక రంగంలో కార్మిక సంక్షేమానికి పాటుపడి ఆదర్శ యజమానిగా ఉండాలంటే ప్రభుత్వ సంస్థలు ఉపయోగ పడతాయి. సాధారణంగా ప్రవేటు సంస్థల యజమానులు కార్మికుల శ్రమను దోచుకోవడానికి, ఉద్యోగ భద్రత లేకుండా చేయడానికి, అనారోగ్య పరిస్థితులకు కారణమవుతారు. కార్మికులను ఈ పరిస్థితి నుండి కాపాడాలంటే ప్రభుత్వమే వ్యాపార కార్యకలాపాలు చేపట్టడం అవసరం.

### 15.4.9 ప్రభుత్వ విధానాల అమలు:

ప్రభుత్వ విధానాల సమర్థవంతమైన అమలు కోసంగాను ఈ మధ్య ప్రభుత్వ సంస్థలను ఎక్కువగా నెలకొల్పడం జరుగుతుంది. ప్రయివేటు సంస్థల సామర్థ్యం, చిత్తశుద్ధిపై నమ్మకం లేకపోవడం వల్ల ప్రభుత్వమే నిర్ణయాల అమలుకు, ఈ సంస్థల ద్వార కృషి చేస్తోంది.

### 15.4.10 అభివృద్ధికి అవసరమైన ద్రవ్య నిధులను సమకూర్చడం:

దేశ ఆర్థికాభివృద్ధికి అవసరమైన ద్రవ్య నిధులను ప్రభుత్వ సంస్థలను స్థాపించి లాభసాటిగా నడపడం ద్వారా సమకూర్చుకోవచ్చు అని అనేక ప్రభుత్వాలు భావిస్తున్నాయి. ప్రజలపై పన్నులను అధికం చేయడంకంటే ఇది ఉత్తమ మార్గమని అనేక మంది అభిప్రాయం. అంతే గాకుండా ఈ సంస్థల ద్వారా వచ్చిన నిధులు ప్రజాసదుపాయాలు సమకూర్చడానికి ఉపయోగపడతాయి. అదే ప్రవేటు సంస్థలైతే లాభాలను తమ పురోగతికే మళ్ళించుకోవడం జరుగుతుంది.

### 15.4.11 ఉద్యోగ అవకాశాలను పెంచడం:

నిరుద్యోగ సమస్య అధికంగా ఉన్న దేశాలు దానిని తొలగించడానికి ప్రభుత్వ సంస్థల స్థాపన ఒక పరిష్కారమని భావిస్తున్నాయి. ప్రవేటు సంస్థలతో పాటు ప్రభుత్వ సంస్థల స్థాపన సహజంగానే ఉద్యోగ అవకాలను పెంపొందిస్తుంది. దీనివల్ల దేశంలో జాతీయదాయం పెరుగుతుంది.

### 15.4.12 ప్రజా సంక్షేమం:

ప్రైవేటు రంగంలోని సంస్థలకు ముఖ్య ఆశయం లాభార్జన కాబట్టి ఏ పరిశ్రమలో అధిక లాభాలువస్తే ఆరంగంలో పెట్టుబడి పెట్టడం జరుగుతుంది. ఈ పరిశ్రమలు దేశానికి అవసరమా, కాదా అనే పరీక్షణ ఉండదు. అలాగే వనరుల వినియోగంలో దుబారా ఉంటుంది. ఈ ధోరణులన్నింటిని అరికట్టి ప్రజల శ్రేయస్సుకు పాటుపడాలంటే ప్రభుత్వరంగాన్ని ఆశ్రయించడం మంచిది.

## 15.5 ప్రభుత్వరంగం ధ్యేయాలు:

వివిధ దేశాలలో ప్రభుత్వ రంగం ఏఏ కారణాలవల్ల అవతరించిదనేది మనం గమనించాలి. అయితే ప్రభుత్వరంగం యొక్క ధ్యేయాలు ఏమిటి అనే దానిపై భిన్నాభిప్రాయాలున్నాయి. కొద్దిమంది లాభార్జనను ప్రభుత్వ సంస్థల ధ్యేయంగా పేర్కొంటే మరికొంత మంది సమాజ సేవను ముఖ్యధ్యేయంగా పేర్కొనడం జరిగింది. కొంత మంది ఈ రెండింటికి మధ్యమార్గంగా ప్రభుత్వ సంస్థలు రెండు ధ్యేయాలను సమన్వయం చేయాలని చెప్పడం జరిగింది. ఏది ఏమైనప్పటికి ప్రభుత్వ సంస్థల ధ్యేయాలను రెండు రకాలుగా చెప్పవచ్చును.

### 15.5.1 ఆర్థిక ధ్యేయాలు:

ప్రభుత్వ సంస్థలు సాధించవలసిన ఆర్థిక ధ్యేయాలలో ఈ క్రిందివి ముఖ్యమైనవి.

1. ప్రణాళికాబద్ధమైన ఆర్థిక ప్రగతికి తోడ్పడటం.
2. ఆర్థిక పెరుగుదల రేటు పెరగడానికి కృషిచేయడం.
3. ప్రణాళికలను అమలుపర్చడానికి కావలసిన నిధులను సమకూర్చడం.
4. ప్రవేటు సంస్థలు చేపట్టని, పారిశ్రామికీకరణకు కావలసిన కార్యకలాపాలను చేపట్టడం.
5. విదేశీ మారక ద్రవ్యం బయటిపోకుండా కాపాడటం.
6. ఆదర్శ యజమానిగా కార్మికులకు సేవలందించడం.
7. ప్రజలకు అవసరమైన నిత్యవసర వస్తువులను సరసమైన ధరలకు సరఫరా చేయడం.

### 15.5.2 ఆర్థికేతర ధ్యేయాలు:

ఆర్థికేతర ధ్యేయాలను రెండు రకాలుగా విభజించవచ్చు. అవి సామాజిక ధ్యేయాలు, రాజకీయ ధ్యేయాలు.

#### 15.5.2.1 సామాజిక ధ్యేయాలు:

1) సమతుల ప్రాంతీయాభివృద్ధిని సాధించడం.
2) ప్రవేటు రంగంలోని పరిశ్రమలు ఖాయిలాపడకుండా కాపాడడం.
3) ఆదాయ, సంపదలలో వ్యత్యాసం పెరగకుండా చూడడం.
4) ఆర్థికశక్తి కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవకుండా చూడడం.
5) వెనుకబడిన వర్గాల ప్రయోజనా అభివృద్ధికి కృషి చేయడం.
6) యజమానులకు, ఉద్యోగులకు మధ్య సత్సంబంధాలు నెలకొనేటట్లు చూడడం.
7) చిన్న, అనుబంధ పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడటం.

#### 15.5.2.2 రాజకీయ ధ్యేయాలు:

1) ఆర్థిక వ్యవస్థా సిద్ధాంతానికి అనుగుణంగా కృషి చేయడం.
2) సామ్యవాద దేశాలతో వర్తక, వాణిజ్య సంబంధాలు పెంచుకోవడం.

### 15.5.3 భారతదేశంలో ప్రభుత్వ సంస్థల ధ్యేయాలు:

భారతదేశంలో ప్రభుత్వ సంస్థల ముఖ్య ధ్యేయం ఉన్నత శిఖరాలందుకొంటున్న ఆర్థిక వ్యవస్థపై నియంత్రణ సాధించడం అని చెప్పడం జరిగింది. పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ బ్యూరో భారతదేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల ధ్యేయాలను స్థూలంగా ఈ క్రింది విధంగా పేర్కొంది.

1) దేశ పారిశ్రామిక ఆర్థిక ప్రగతికి తోడ్పడటం.
2) నిజమైన ఆర్జనను సంపాదించడం ద్వారా ఆర్థికాభివృద్ధికి అవసరమైన నిధులను అందించడం.
3) ఆదాయ సంపదల పంపిణీని ప్రోత్సహించడం
4) ఉద్యోగ అవకాశాలు పెంచడం
5) సమతల ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహించడం
6) చిన్న అనుబంధ పరిశ్రమల అభివృద్ధికి సహాయపడటం.
7) దిగుమతులను అరికట్టడం ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడం.

## 15.6 ప్రభుత్వ సంస్థల వ్యవస్థా పద్ధతులు:

ప్రభుత్వ సంస్థలను ఏ వ్యవస్థా పద్ధతిపై నిర్వహించాలనేది ప్రతి ప్రభుత్వం ఎదుర్కొనే ప్రధాన సమస్య.

ఏ సంస్థకైనా సమర్థవంతంగా నిర్వహించడంలో వ్యవస్థా పద్ధతి ప్రముఖ పాత్ర వహిస్తుంది. కాబట్టి ప్రభుత్వ సంస్థల విజయానికి సరైన వ్యవస్థా పద్ధతిని ఎంచుకోవలసిన అవసరం ఉంది. భారతదేశంలోని ప్రభుత్వ సంస్థలను ఈ క్రింది నాలుగు వ్యవస్థా పద్ధతులపై ఏర్పాటు చేశారు.

1. ప్రభుత్వ డిపార్టుమెంటు
2. పబ్లిక్ కార్పోరేషన్
3. జాయింట్ స్టాక్ కంపెనీ
4. హోల్డింగ్ కంపెనీ.

## 15.6.1 ప్రభుత్వ డిపార్టుమెంటు:

ప్రభుత్వ డిపార్టుమెంటు ద్వారా ప్రభుత్వ సంస్థలను నిర్వహించడమనేది పురాతనమైన పద్ధతి. నిజానికి ప్రభుత్వరంగం భావన పుట్టిన కాలంలో పరిపాలనా కార్యక్రమాలు నిర్వహించడానికి, ప్రభుత్వ సంస్థలును నిర్వహించడానికి మధ్య అంత తేడా చూపించలేదు. రైల్వేలు, తంతి తపాలా, రక్షణ ఫ్యాక్టరీలు, అణుశక్తి ఉత్పత్తి మొదలైనవి ఈ పద్ధతిపైనే నేటికీ కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ప్రజా ఉపయోగ సంస్థలను నిర్వహించడానికి ఈ పద్ధతి సరైనది.

### లక్షణాలు:

1934లో ఐక్యరాజ్య సమితి రంగూన్‌లో నిర్వహించిన సదస్సు డిపార్టుమెంటు సంస్థల ముఖ్య లక్షణాలను క్రింది విధంగా వివరించింది.

1) డిపార్టుమెంటు సంస్థకు కావలసిన ద్రవ్యవనరులు ట్రెజరీ నుండి సంవత్సరపు కేటాయింపుల ద్వారా లభ్యమౌతాయి. సంస్థ ఆదాయము మొత్తాన్ని లేదా అధిక భాగాన్ని తిరిగి ట్రెజరీకే ఇవ్వడం జరుగుతుంది.
2) ప్రభుత్వ ఇతర కార్యకలాపాలకు వర్తించే బడ్జెట్ ఎకౌంటింగ్, ఆడిట్ కంట్రోళ్ళు డిపార్టుమెంట్ సంస్థకు కూడా వర్తిస్తాయి.
3) డిపార్టుమెంటు సంస్థ శాశ్వత సిబ్బంది సివిల్ ఉద్యోగులై ఉంటారు. వారిని నియమించడానికి అనుసరించే పద్ధతులు వాని ఉద్యోగ నియమాలు సాధారణంగా ప్రభుత్వ ఇతర సివిల్ ఉద్యోగులకు వర్తించే వాటి వలె ఉంటాయి.
4) సంస్థ ప్రభుత్వ డిపార్టుమెంటు ఉపవిభాగంగా ఏర్పాటు చేయబడుతుంది. అందువల్ల ఆ డిపార్టుమెంటు ప్రధాన అధికారి ప్రత్యక్ష అజమాయిషీ క్రింద సంస్థ నిర్వహణ జరుగుతుంది.
5) డిపార్టుమెంటు సంస్థ ప్రభుత్వ రక్షణను అనుభవిస్తుంది. కాబట్టి ప్రభుత్వ అనుమతి లేనిదే దావా వేయడానికి వీలుండదు. కార్పోరేట్ సంస్థలకు వలె డిపార్టుమెంట్ సంస్థకు ప్రత్యేక ఉనికి ఉండదు. ప్రభుత్వ యంత్రాంగంలో ఒక అంతర్భాగంగా ఉంటుంది.

## 15.6.2 పబ్లిక్ కార్పోరేషన్:

డిపార్టుమెంటు ద్వారా ప్రభుత్వ సంస్థలను నిర్వహించడంలో జరిగే లోపాలవల్ల, నిర్వహణలో అధికారులకు తగినంత స్వేచ్ఛ కల్పించడం కోసం పబ్లిక్ కార్పోరేషన్ వ్యవస్థా పద్ధతిని ఎంచుకోవడం జరిగింది. " ప్రభుత్వ వాణిజ్య పారిశ్రామిక సంస్థల నిర్వహణకు అవసరమైన అధిక పరిమాణంలో స్వేచ్ఛ, ధైర్యం, చొరవను అందచేసి, ప్రభుత్వ డిపార్టుమెంటు వ్యవస్థలో ఉండే అతి జాగ్రత్తను దూరం చేయవలసిన ఆవశ్యకత పబ్లిక్ కార్పోరేషన్ ఏర్పాటుకు గల కారణం" అని ప్రొఫెసర్ రాబ్సన్ అభిప్రాయ పడ్డాడు. రిజర్వు బ్యాంకు, స్టేట్‌బ్యాంకు, ఎల్.ఐ.సి., యూనిట్‌ట్రస్ట్, దామోదర్ వ్యాలి కార్పోరేషన్, ఎయిర్ ఇండియా, ఎలక్ట్రిసిటి బోర్డులు, ట్రాన్స్‌పోర్టు కార్పోరేషన్లు, భూమి అభివృద్ధి బ్యాంకులు, కేంద్ర, రాష్ట్రరంగాలలోని ప్రభుత్వ కార్పోరేషన్లకు ఉదాహరణలు.

నిర్దిష్ట విధులు, బాధ్యతలలో ప్రత్యేక చట్టం ద్వారా పబ్లిక్ కార్పోరేషన్‌ను సృష్టిస్తారు. దీనికి నిర్వహణలో స్వయం ప్రతిపత్తి ఉంటుంది. ఒక వైపు ఇది ప్రత్యేక శాసనం ద్వారా సంక్రమించిన అధికారాలతో, హక్కులతో రక్షింపబడుతూ, వేరొక వైపు ప్రవేటు సంస్థలలో ఉండే సరళత్వాన్ని, చొరవను నిర్వహణలో అనుభవిస్తుంది.

### లక్షణాలు:

1954లో ఐక్యరాజ్యసమితిచే ఏర్పాటు చేయబడిన సదస్సు క్రింది వాటిని పబ్లిక్ కార్పోరేషను గల ప్రత్యేక లక్షణాలుగా

పేర్కొన్నది.

1. ప్రభుత్వానికి సంస్థపై పూర్తిగా యాజమన్యం ఉంటుంది.
2. సంస్థ అధికారాలను, విధులను మేనేజ్‌మెంట్ పద్ధతులను, ప్రభుత్వ డిపార్టుమెంటుతో, మంత్రులతో సంస్థకు గల సంబంధాన్ని నిర్వచిస్తూ ప్రత్యేక చట్టాన్ని రూపొందించడం వల్ల పబ్లిక్ కార్పోరేషనును నెలకొల్పడం జరిగింది.
3. కార్పోరేట్ సంస్థగా పబ్లిక్ కార్పోరేషన్‌కు ప్రత్యేక ఉనికి ఉంటుంది. కార్పోరేషన్ తన పేర తో దావా వేయవచ్చు. వేయబడవచ్చు. ఆస్తిని అనుభవించవచ్చును.
4. కార్పోరేషన్ కొన్ని సందర్భాలలో తప్పిస్తే, తనకు కావలసిన నిధులను స్వయంగా స్వీకరించవచ్చు. కావలసిన నిధులను ప్రభుత్వ ట్రెజరీ నుండి అప్పుగా పొందవచ్చు. సేవలను, సరకును అమ్మగా వచ్చిన రాబడిని తిరిగి ఉపయోగించుకొనే అధికారం కార్పోరేషనుకు ఉంటుంది.
5. సాధారణ ప్రభుత్వ నిధుల వినియోగానికి వర్తించే నియమ నిబంధనలు కార్పోరేషన్‌కు వర్తించవు. డిపార్టుమెంటు సంస్థకు వర్తించే బడ్జెట్, ఆడిట్, అకౌంటింగ్ సూత్రాలు, నిబంధనలు కార్పోరేషన్‌కు వర్తించవు.
6. స్వయంగా నిర్ణయించిన ఉద్యోగ నియమాలతో కార్పోరేషన్ తనకు కావలసిన సిబ్బందిని నియమించుకోవచ్చు. ప్రభుత్వ డిపార్టుమెంటు సంస్థలోని సివిల్ సర్వెంట్లకు వర్తించే నియమాలు వీరికి వర్తించవు.

### 15.6.3 జాయింట్ స్టాక్ కంపెనీ :

పై రెండూ వ్యవస్థాపద్ధతులకంటే జాయింట్ స్టాక్ కంపెనీ ప్రభుత్వ సంస్థల నిర్వహణకు సరైనదని అనేకమంది నిపుణులు భావిస్తున్నారు. నిజానికి అనేక దేశాలలో పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలు చేపడుతున్న సంస్థలను కంపెనీలుగా స్థాపించడం జరిగింది. కంపెనీ నిర్మాణంలో ఉన్నప్పుడు ప్రభుత్వ డిపార్టుమెంటుగా కొనసాగిన అనేక సంస్థలను ఆ తరువాత కంపెనీలుగా మార్చారు. దేశంలో అమలులో ఉన్న కంపెనీల చట్టం ప్రకారం ఈ సంస్థలను స్థాపించడం జరుగుతుంది. దేశంలో కంపెనీ న్యాయ శాస్త్రం ప్రకారం స్థాపించబడి, సంస్థలో అధిక లేదా పూర్తిగా కాని వాటాలు కలిగి ఉండడం ద్వారా నియంత్రణ ప్రభుత్వం చేతుల్లో ఉండేదానిని ప్రభుత్వ కంపెనీగా హన్‌సన్ నిర్వచించాడు. భారత కంపెనీల చట్టం, 1956 ప్రకారం కేంద్ర పభుత్వం, లేదా రాష్ట్రప్రభుత్వం లేదా కొంత కేంద్ర ప్రభుత్వం, కొంత రాష్ట్రప్రభుత్వాల వాటా ఒక కంపెనీ మూలధనంతో 51 శాతానికి తగ్గకుండా ఉన్నట్లయితే దానిని ప్రభుత్వ కంపెనీ అంటారు.

ప్రభుత్వ కంపెనీకి ద్రవ్య విషయాలలో స్వేచ్ఛ, నిర్వహణలో స్వయంప్రతిపత్తి ఉంటుంది. అయితే ప్రభుత్వానికి తగినంతగా దీనిపై కంట్రోలు ఉంటుంది. కంపెనీల చట్ట ప్రకారం కంపెనీ ప్రవేటు కంపెనీగా గాకాని, పబ్లిక్ కంపెనీగాకాని నమోదు చేయవచ్చు. ప్రభుత్వ సంస్థకు పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ కంటే ప్రవేటు లిమిటెడ్ కంపెనీ తగినదిగా ఉంది. అందుచేతనే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఏర్పాటు చేసిన అనేక సంస్థలు ప్రవేటు కంపెనీలుగా కొనసాగుతున్నాయి. హిందుస్థాన్ స్టీల్స్ హిందూస్థాన్ యాంటిబయాటిక్స్. బి.హెచ్.ఇ.ఎల్, హిందుస్థాన్ కేబుల్స్ మొదలైన పెద్ద సంస్థలన్ని ప్రవేటు లిమిటెడ్ కంపెనీలే. మన దేశంలో ఉన్న ప్రభుత్వ సంస్థలలో కంపెనీలే అధిక శాతం.

### లక్షణాలు:

అధిక సంఖ్యలో ఉన్న ఈ ప్రభుత్వ కంపెనీల లక్షణాలను పరిశీలిద్దాం.

1. కార్పోరేషన్ వలె కంపెనీకి ప్రత్యేక అస్థిత్వం ఉంది. చట్టం ప్రకారం సాధారణ మానవులవలె అదితన పేర కార్యకలాపాలను కొనసాగించవచ్చు.
2. మూలధనంతో అధిక శాతం అంటే కనీసం 51 శాతం ప్రభుత్వానికి ఉంటుంది.
3. కంపెనీని స్థాపించడానికి పార్లమెంటు లేదా అసెంబ్లీ అనుమతి అవసరం లేదు. ప్రభుత్వం తన కార్యనిర్వాహక అధికారాలను ఉపయోగించి సృష్టించవచ్చు.
4. సంస్థనిర్వహణ అది రూపొందించుకొన్న సంస్థాపన పత్రం, నియమావళికి లోబడి ఉంటుంది.

5. సిబ్బందిని కంపెనీ తన నియమ్మ బంధనలకు లోబడి స్వేచ్ఛగా నియమించుకొవచ్చు.
6. ప్రభుత్వ కంపెనీ తనకు కావలసిన నిధులను ఏ ఆధారం నుండైనా మార్కెటు ద్వారా పొందవచ్చు. ప్రభుత్వ ఖజానాపై ఇవి ఆధారపడవలసిన అవసరం లేదు.
7. ప్రభుత్వ డిపార్టుమెంట్లుకు వర్తించే అకౌంటింగ్ ఆడిటింగ్ నిబంధనలు కంపెనీలకు వర్తించవు. ప్రవేటు కంపెనీలవలె అర్హతగల ఆడిటర్లను కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్ సూచనపై సొంతంగా నియమించుకొవచ్చు.
8. కంపెనీ పార్లమెంటు లేదా అసెంబ్లీకి మాత్రమే జవాబు దారీ వహిస్తుంది.
9. వాటాదారులు ఎన్నుకోబడిన స్వయం ప్రతిపత్తి కలిగిన బోర్డు కంపెనీ వ్యవహారాలను చూస్తుంది.

## 15.6.4 హోల్డింగ్ కంపెనీ:

ప్రభుత్వం తన అధ్వర్యంలో ఉన్న సంస్థలకు మరింత స్వయం ప్రతిపత్తిని కలిగించే ఉద్దేశ్యంతో హోల్డింగ్ కంపెనీలను ఏర్పాటు చేస్తుంది. ఒక పరిశ్రమలోని వివిధ సంస్థలను ఒకే యాజమాన్యం క్రిందకు తీసుకురావడం ద్వారా ఈ కంపెనీ స్థాపన జరుగుతుంది. ప్రొఫెసర్ హనీ ఉద్దేశ్యంలో అనేక కార్పొరేషన్లు సమ్మేళనం చేసే ఉద్దేశ్యంతో రూపొందే వ్యవస్థే హోల్డింగ్ కంపెనీ. కంపెనీల చట్టం 1956, సెక్షన్ 4 ప్రకారం ఇతర కంపెనీలపై యాజమన్య లేదా నిర్వహణ అధికారం కలిగిన కంపెనీని హోల్డింగ్ కంపెనీ అంటారు. సాధారణంగా నియంత్రణాధికారం ఇతర కంపెనీల్లో మెజారిటీ వాటాలను కొనడం ద్వారా గాని లేదా మెజారిటీ డైరెక్టర్ల నియామకం ద్వారా కాని వస్తుంది. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా, జనరల్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్లు మన దేశంలోని ప్రభుత్వ రంగ హోల్డింగ్ కంపెనీలకు ఉదాహరణలు.

## 15.7 సారాంశము:

1991లో మన దేశంలో నూతన ఆర్థిక సంస్కరణలను అమలు పరచటం ప్రారంభమయినప్పటి నుండి, డిస్ ఇన్వెస్ట్మెంటు విధానం, ప్రయివేటీకరణ విధానాలు అమలువరచడం జరిగింది. తద్వారా పేదరికం, నిరుద్యోగం, సాంఘిక అశాంతి పెరగడం సాంఘిక భద్రత కొరవడటం, దేశీయ వ్యవసాయ ఉత్పత్తులను గిట్టుబాటు ధరలు లభ్యం కాకపోవడం వంటి దుష్ఫలితాలు పెరిగినట్లు వివిధ సర్వేలు, గణాంకాలు ఋజువు పరుస్తున్నాయి. పై సమస్యల పరిష్కారానికి భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రభుత్వ రంగ సంస్థల యొక్క ప్రాధాన్యత, ఆవశ్యకత ఎంతైనా వున్నది.

## 15.8 నమూనా ప్రశ్నలు :

1) ప్రభుత్వరంగం అంటే ఏమిటి? ప్రముఖులు ప్రభుత్వ రంగాన్ని ఏ విధంగా నిర్వచించారు?
2) ప్రభుత్వ రంగం యొక్క ధ్యేయములను వివరంగా వివరించుము?

## 15.9 చదువదగిన గ్రంథాలు :


1. Robinson E.A.G structure of competitive Industry
2. Beacham, A. Economics of Industrial organization
3. Sharma T.R. Location of Industries in India
4. Balakrishna R. Regional Planning in India
5. Robinson, E.A.G. Monopoli
6. Govt. of India, Report of the Monopoly Enquiry Committees 1966.
7. Basu, S.K. Industrial Finance in India.


ఆచార్య యమ్.కోటేశ్వరరావు.

పాఠం - 16

# భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థల పనితీరు

## 16.0 లక్ష్యం:

ఈ పాఠం చదివిన తరువాత మీరు ఈ క్రింది విషయములను తెలుసుకొనగలుగు గారు.

- ❖ వివిధ ప్రణాళికల్లో ప్రభుత్వ రంగ సంస్థల వాటా.
- ❖ భారతదేశంలో ప్రభుత్వ రంగ సంస్థల సమస్యలు.
- ❖ ప్రభుత్వ రంగ సంస్థల పనితీరు మదింపు చేసివాటిని మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు.
- ❖ పెట్టుబడుల ఉపసంహరణకు ప్రభుత్వం చేపట్టిన చర్యలు.

## విషయసూచిక:


16.0 ఉపోద్ఘాతము

16.1 వివిధ ప్రణాళికలో ప్రభుత్వరంగ వాటా

16.2 ప్రభుత్వరంగ సంస్థల పనితీరు

16.3 ప్రభుత్వరంగ సంస్థల సమస్యలు

16.4 ప్రభుత్వం తీసుకొన్న చర్యలు.

16.5 ప్రభుత్వ చేపట్టవలసిన చర్యలు

16.6 ప్రభుత్వరంగ సంస్థల సంస్కరణల విధానం

16.7 సారాంశము.

16.8 నమూనా ప్రశ్నలు.

16.9 చదువదగిన గ్రంథాలు.


## 16.1 ఉపోద్ఘాతము:

రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలు ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటుకు స్ఫూర్తినిచ్చాయి. ప్రభుత్వ ఆర్థిక విధానాలు, ఉమ్మడి సమాజవనరులు అందరికి అందుబాటులో ఉండేలా చూడాలని. ఆర్థిక వ్యవస్థ పనితీరు కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా జాగ్రత్త పడాలని ఆదేశిక సూత్రాలు నిర్దేశిస్తున్నాయి. 1948, 1956 సంవత్సరాలలో ప్రభుత్వం ప్రకటించిన పేర్కొంటున్నాయి. ఆ సంస్థల అభివృద్ధికి విధానపరమైన అంశాలు ఈ తీర్మానాల్లో ఉన్నాయి. ప్రభుత్వం అనుసరించిన ప్రణాళిక పద్ధతి మిశ్రమ ఆర్థిక విధానం ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటుకు దోహదం చేసింది.

కేంద్ర ప్రభుత్వ సంస్థలు సంఖ్యాపరంగాను, పెట్టుబడి పరంగాను తామరతంపరగా అభివృద్ధి చెందాయి. 1951 వ సంవత్సరంలో వీటి సంఖ్య 5, ఉండగా 1996-97 నాటికి వీటి సంఖ్య 236కు పెరిగింది. 1951లో వీటిపై పెట్టుబడి 20 కోట్లు. 1969-70 సంవత్సరం నాటికి ఈ పెట్టుబడి రూ.4,301 కోట్లకు పెరిగింది. 1995-96 నాటికి ఈ పెట్టుబడి రూ. 2,02,020 కోట్లకు పెరిగిపోయింది.

## 16.1 వివిధ ప్రణాళికల్లో ప్రభుత్వరంగ సంస్థల వాటా:

వివిధ పంచవర్ష ప్రణాళికల్లో ప్రభుత్వ రంగ సంస్థల వాటా ఈ విధంగా ఉంది. మొదటి ప్రణాళికలో 46 శాతం, రెండవ ప్రణాళికలో 54 శాతం, మూడవ ప్రణాళికలో 58.6 శాతం, నాలుగో ప్రణాళికలో 60.3 శాతం, ఐదో ప్రణాళికలో 66 శాతం, ఏడో ప్రణాళికలో 51 శాతం. ఈ మొత్తాన్ని ఎనిమిదో ప్రణాళికలో 45 శాతానికి తగ్గించిన ఇది వాస్తవానికి 34.3 శాతానికి మాత్రమే పరిమితమయింది. తొమ్మిదో ప్రణాళికలో ఈ మొత్తానికి 33 శాతానికి తగ్గించగా వాస్తవానికి ఇది 29.5 శాతానికి దిగజారింది.

## 16.2 ప్రభుత్వరంగ సంస్థల పని తీరు:

ప్రభుత్వరంగ సంస్థల పనితీరును సమీక్షించటం వివాదాలకు తెర తీయటమే. ప్రభుత్వరంగ సంస్థల పనితీరును ఆర్థిక ఫలితాలను బట్టి కాకుండా సామాజిక ఆర్థిక ప్రభావాన్ని బట్టి పరిగణించాలని కొందరు వాదిస్తున్నారు. ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటు లక్ష్యాల ఆధారంగా ఈ లక్ష్యసాధనలో ఆ సంస్థలు ఏ మేరకు విజయం సాధించాయో పరిశీలిద్దాం. 1998-99 ఆర్థిక సర్వేను బట్టి ఎం.ఓ.యు సంతకం చేసిన 108 యూనిట్లలో 45 అద్భుతంగా, 25 చాలాబాగా, 13 బాగా, 22 పర్వాలేదనిపించగా, 3 యూనిట్ల పని తీరు అసంతృప్తిగా ఉంది. ప్రభుత్వ రంగ సంస్థల యొక్క పనితీరును Table -1 ద్వారా విశ్లేషించవచ్చు.

Table -1

Expansion and Performance of Central Public Sector Enterprises

| | 1980-81 | 1990-91 | 2000-01 | 2001-02 |
|---|---|---|---|---|
| Running enterprises (No) | 163 | 236 | 234 | 230 |
| | Rs.Croses | | | |
| Capital employed | 18,207 | 1,02,084 | 3,31,401 | 3,90,261 |
| Turn Over | 28,635 | 1,18,676 | 4,58,237 | 4,78,728 |
| Grass Profit | 1,418 | 11,102 | 48,767 | 63,257 |
| Net Profit | -203 | 2,272 | 15,653 | 26,045 |
| Gross Profit to the Capital employed(%) | 708 | 10.9 | 14.7 | 16.2 |
| Gross Profit to Turnover(%) | 5.0 | 9.4 | 10.6 | 13.2 |
| Net Profit to the Capital employed(%) | -1.1 | 2.2 | 4.7 | 6.7 |

**Source :** Tata Service Ltd., Statistical out line of India 2003 - 04 , (Mumbai, 2004) Table 123, p.105.

భారతదేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు దేశ ఆర్థిక పురోగవృద్ధికి కీలకమైన పాత్ర వహిస్తాయి. ముఖ్యంగా ఉత్పత్తి తరహాకి సంబంధించి, సాంకేతిక పరిజ్ఞాన శక్తికి మరియు మానవ మూలధన నిల్వలకు సంబంధించి ప్రముఖమైన పాత్రను వహిస్తాయి. దాదాపు 1,000కి పైగా గల ప్రభుత్వ రంగ సంస్థల్లో 800కు పైగా ప్రభుత్వ రంగ సంస్థలను రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయి. మిగిలినవి కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నాయి. ఉదాహరణకు భారతీయ రైల్వేలు, పోస్ట్ ఆఫీస్ మరియు కేంద్ర సమాచార సంస్థలు, విత్త సంస్థలు (SBI, IDBI etc) మరియు ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లు (eg:- The Steel Authority of India Coal India. Air India, Indian Airlines and The National Thermal Power Corporation) ప్రభుత్వ రంగ సంస్థల యొక్క పనితీరు ఈ క్రింది విధంగా చెప్పవచ్చును.

### 16.2.1 మూలధన కల్పన:

మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రారంభకాలంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు అయిదు (5) మాత్రమే ఉండి వాటి పెట్టుబడి 29 కోట్లుగా ఉండేవి. 1980-81 నాటికి ప్రభుత్వ రంగ సంస్థల సంఖ్య 163కి, 2001-02 నాటికి 230కి చేరింది. అదేవిధంగా ఈ సంస్థలలో పెట్టుబడి 1980-81 నాటికి 18,207 కోట్లుగాను, 2001-02 నాటికి 3,90,261 కోట్లకు చేరింది. ఈ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల యొక్క స్థూల అమ్మకాలు 1980-81లో 28,635 కోట్లు వుండగా 2001-02 నాటికి 4,78,728 కోట్లకు చేరుకుంది. 2001-02 నాటికి

పెట్టిన మొత్తం పెట్టుబడిలో 60.8% శాతం పెట్టుబడిని వస్తువు ఉత్పత్తికి, మరియూ అమ్మకాలకు ఉపయోగించగా, 36% సేవల సంస్థలలో పెట్టడం జరిగింది. వస్తు ఉత్పత్తి మరియు అమ్మకాలకి సంబంధించి 4 ముఖ్య సంస్థలను గుర్తించవచ్చు. అవి విద్యుచ్ఛక్తి(14.2%), పెట్రోలు(11.3%), బొగ్గు మరియు లిగ్నైట్ (8.4%) మరియు రసాయన ఎరువులు (7.4%), అదేవిధంగా సేవల సంస్థలకు సంబంధించి అతిముఖ్యమైనది విత్తసేవలు (17.8%). మొత్తం జాతీయ ఉత్పత్తిలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల యొక్క వాటాకెక్కువగాను, మరియు వృద్ధికి కీలకమైన పాత్ర వహిస్తున్న ఉత్పత్తులను బొగ్గు మరియు లిగ్నైట్, పెట్రోలియం మరియూ లెడ్ మరియూ జింక్‌గాను గుర్తించవచ్చు.

## 16.2.2 జాతీయ ఆదాయంలో ప్రభుత్వరంగం వాటా:

గడచిన నాలుగు దశాబ్దాలలో జాతీయాదాయంలో ప్రభుత్వరంగ వాటా క్రమేపీ పెరుగుతూ వచ్చింది. 1950-51లో 7.5 శాతం ఉన్న ప్రభుత్వరంగం వాటా 1982-83 నాటికి 23.8కు చేరింది. మొత్తం ప్రభుత్వం సంస్థలలో పారిశ్రామిక వాణిజ్య రంగాలకు చెందిన సంస్థల వాటా అధికంగా ఉంది.

## 16.2.3 ఉద్యోగ అవకాశాలు పెంపొందించడం:

ప్రభుత్వ విభాగాలు, రక్షణసంస్థలు, ప్రభుత్వరంగ సంస్థలతో కలిపి 1987 చివరినాటికి మొత్తం 180 లక్షల మందికి ఉపాధి సౌకర్యం లభించింది. మొత్తం వ్యవస్థీకృత ఉద్యోగాలలో 71 శాతాన్ని ప్రభుత్వ రంగమే కల్పిస్తోంది. ముఖ్యంగా రవాణా, విద్యుచ్ఛక్తి, కమ్యూనికేషన్లు, గ్యాస్ నీరు, నిర్మాణం మొదలైన పరిశ్రమలలో ఉన్న ఉద్యోగాలలో దాదాపు 95శాతం ప్రభుత్వరంగం నుండే ఉత్పన్నం అవుతున్నాయి. ప్రభుత్వరంగ సంస్థలు సిబ్బంది సౌకర్యాల కల్పనకు భారీమొత్తాన్ని వ్యయం చేసి ఆదర్శ యజమానిగా ప్రయివేటు యాజమాన్యాలకు మార్గదర్శకత్వం వహిస్తూ ఉన్నాయి. ప్రభుత్వరంగ సిబ్బంది తలసరి వార్షిక ఆదాయం 24,500 రూపాయలు.

## 16.2.4 ఎగుమతుల రంగంలో కృషి:

చెల్లింపుల శేషంలో భారతదేశం ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితిని అధిగమించేందుకు వీలుగా ఎగుమతుల ద్వారా ఆర్జనను పెంపు చేసే బాధ్యతను ప్రభుత్వరంగ సంస్థలు నిర్వహించాయి. 1982-83లో ప్రభుత్వరంగ సంస్థల ఎగుమతులు రు.4,747 కోట్లు ఉన్నాయి. 1994-95 నాటికి రు. 5,831 కోట్లకు పెరిగాయి. ఇండస్ట్రియల్ బాయిలర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, యంత్ర పరికరాలు దుక్క ఇనుము, రైలు కోచ్‌లు, ఉక్కు , విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల పరికరాలు ఎగుమతి అయ్యాయి. ఇవికాక ఓడల మరమత్తు, కన్సల్టెన్సీ ద్వారా కూడా విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించడం జరిగింది.

## 16.2.5 అంతర్గత వనరుల సమీకరణ:

సంవత్సరాల వారీగా ప్రభుత్వసంస్థలు సమీకరిస్తున్న అంతర్గత నిధుల పరిమాణం పెరుగుతుంది. ఈ నిధులలో తరుగుదల, రద్దు చేయబడిన రిబేటు, సంస్థలలో అట్టిపెట్టుకున్న లాభాలు చేరిఉంటాయి. ఏడో ప్రణాళికాకాలంలో ప్రభుత్వరంగ సంస్థలు రూ॥ 37,718 కోట్ల రూపాయలను అంతర్గత వనరుల ద్వారా సమీకరించుకొన్నాయి. 1991-92 సంవత్సరంలో ఇలా సమీకరించిన మొత్తం రూ॥ 11,373 కోట్లు. ఈ నిధులలో ఎక్కువ భాగం తరుగుదల నుండి సమీకరించగా ఆ తరువాత స్థానాన్ని అట్టిపెట్టుకొన్న నిధులు ఆక్రమిస్తున్నాయి.

## 16.2.6 ఖజానాకు నిధులు మళ్ళింపు:

డివిడెండ్లు, ఆదాయం పన్ను, ఎక్సైజ్ డ్యూటీ కస్టమ్స్ డ్యూటీ, ఇతర డ్యూటీల ద్వారా ప్రభుత్వ సంస్థలు పెద్ద మొత్తంలో ఖజానాకు నిధులను మళ్ళిస్తున్నాయి.

## 16.2.7 సమతుల ప్రాంతీయాభివృద్ధి:

సాధారణంగా వనరులు సులభంగా దొరికే ప్రాంతాలలో పరిశ్రమలు కేంద్రీకృతం కావడంవల్ల ప్రాంతీయ అసమానతలు ఏర్పడతాయి. ఈ ప్రాంతీయ అసమానతలు తొలగించడానికి 1956లో కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక విధాన తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.

ప్రభుత్వరంగ సంస్థల స్థాపన ద్వారా స ుతుల ప్రాంతీయాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యక్ష చర్యలు తీసుకుంది. ఉద్యోగావకాశాలను ఎక్కువ చేయడం, వనరులను సమీ ్రించడం, చిన్న అనుబంధ పరిశ్రమలు సమతలంగా పెరగడం, అవస్థాపనా సౌకర్యాలను ఎక్కువ చేయడం వంటి చర్యలను ిపట్టింది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికై అనేక ప్రోత్సాహకాలను, సబ్సిడీలను మంజూరు చేసింది.

### 16.2.8 అనుబంధ సంస్థల అ వృద్ధి:

సత్వరం పారిశ్రామికాభివృద్ధి ాధించడం కోసం చిన్న, అనుబంధ పరిశ్రమల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది. ప్రభుత్వరంగ సంస్థలు, ప్రయివేటు ప ిశ్రమలు అనుబంధ పరిశ్రమలు ఏర్పడటానికి దోహదం చేశాయి. కేంద్రరంగంలో అనుబంధ సంస్థల అభివృద్ధిని ప్రభుత్వ సంస్థలు ఏవిధంగా పాటుపడాలి అనే దానిపై 1971,74,78లలో మార్గదర్శక సూత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ చర్యల వల్ల అనుబంధ సంస్థల సంఖ్య పెరిగింది. 1973-74 సంవత్సరంలో ప్రభుత్వ రంగ సంస్థలకు అనుబంధంగా ఉన్న ప్రవేటు సంస్థల ంఖ్య 169 అయితే 1984-85 నాటికి వాటి సంఖ్య 1,648కి పెరిగింది.

### 16.2.9 పరిశోధన అభివృద్ధిపై ఖర్చు:

పారిశ్రామిక రంగంలో పరిశ ధనయొక్క ప్రాముఖ్యాన్ని ప్రభుత్వరంగ సంస్థలు గుర్తించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి. 1980-87లో పరిశోధన అభివృద్ధిపై ఖ ర్చు రు.178.28 కోట్లు. ఎన్నో ప్రయివేటు సంస్థలతో పోలిస్తే ప్రభుత్వసంస్థలు ఈ రంగంలో చేస్తున్న కృషి ప్రశంసనీయమైందని చె ్పవచ్చు.

### 16.2.10 నిర్వహణాభివృద్ధి:

వ్యాపార సంస్థల నిర్వహణ ' ఉన్నత ప్రమాణాలు నెలకొల్పేందుకు మానవ వనరుల అభివృద్ధికై ప్రభుత్వ సంస్థలు కృషి చేశాయి. ఈ సంస్థలలో పని చేసే నిర ్వహకుల సామర్థ్యం మెరుగుపరచడం కోసం ప్రభుత్వం శిక్షణ ఏర్పాట్లు చేసింది.

### 16.2.11 దిగుమతులకు ప్రత్యామ్నాయాలు:

దిగుమతి చేసుకునే వస్తువుల స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువులను ఉత్పత్తి చేయడం ద్వారా ప్రభుత్వరంగ సంస్థలు విదేశీ మారక నిల్వలను ఆదా చేయగలిగాయి. ఈ విషయంలో బి.హెచ్.ఇ.ఎల్; బి.ఇ.ఎల్; హెచ్.ఎల్; ఐ.ఒ.ఉల్.ఒ; యన్.జి.సి మొదలగు వాటి సేవలు ఎనలేనివి.

**ఆర్థికశక్తి కేంద్రీకరణ:**

ఆర్థికశక్తి కొద్దిమంది చేతిలో ంద్రీకృతం కాకుండా ప్రభుత్వరంగసంస్థలు క్రింది మార్గాలద్వారా తోడ్పడ్డాయి.

1) ఈ సంస్థల లాభాలు ప్రభుత్వంచే ామాజంలోని బలహీనవర్గాల సంక్షేమం నిమిత్తం ఉపయోగించడం ద్వారా.

2) ప్రయివేటురంగంతో పోల్చినపుడు ి క్కువస్థాయి కార్మికులకు కూడా మంచి వేతనాలు అందివ్వడం, ఇతర సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రభుత్వరంగ సంస్థలు ఉపయో గపడుతున్నాయి.

### 16.2.12 సాంకేతికాభివృద్ధి:

విదేశి సాంకేతిక పద్ధతులను అనుసరించి స్వదేశీ సాంకేతిక పద్ధతులను అభివృద్ధి చేయడంలో ఈ సంస్థలు బాగా కృషి చేశాయి. 1989-90 సంవత్సరంలో ప ిశోధన, వికాస కార్యకలాపాలకు ప్రభుత్వరంగ సంస్థలు 302 కోట్ల రూపాయలు వ్యయం చేశాయి.

### సామాజిక ప్రభావం:

భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభ ుత్వరంగ సంస్థలు అత్యంత కీలకమైన ప్రభావాన్ని నెరపడంవల్ల ఆర్థిక అధికారం కొద్దిమంది చేతిలో కేంద్రీకృతం కావడంలేదు. సోష ిస్టు సమాజ స్థాపనకు ఇది దోహదం చేసింది. ప్రభుత్వరంగం తన ఉత్పత్తుల ధరలను తక్కువ చేసి పారిశ్రామికీకరణను ప్రోత్సహించిం ి. అలాగే సమాజంలోని వివిధ వర్గాలకు వినియోగ వస్తువులను చౌకగా అందజేసింది.

## 16.3 ప్రభుత్వరంగ సంస్థల సమస్యలు:

భారతదేశంలో ప్రభుత్వరంగం ఎంతో కాలంనుంచి పనిచేస్తున్న అది ఇప్పటికి ప్రముఖశక్తిగా మారలేదు. ఇవి అందజేసే వస్తువులు, సర్వీసులు అధికవ్యయం తో కూడుకున్నందున భారతీయ ఆర్థికవ్యవస్థ అధిక వ్యయ ఆర్థిక వ్యవస్థగా మారింది. ఈ అధిక ధరలవల్ల భారతీయ వస్తువులు విదేశీ మార్కెట్లో పోటికి నిలబడలేకపోయాయి. ఈ అధిక ధరలవల్ల ధరలను స్థిరంగా ఉంచాలని,వినియోగ వస్తువులను ప్రజలకు చౌకగా అందచేయాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ప్రభుత్వరంగ సంస్థలు అంతర్గత వనరుల ద్వారా భారీమొత్తాలను సమీకరించి దేశ ఆర్థికవ్యవస్థలో అభివృద్ధికి ఊతం ఇవ్వాల్సిన కృషిలో పూర్తిగా విఫలం అయ్యాయి. 1991-92లో 102 ప్రభుత్వరంగ సంస్థలు రూ॥ 3,674 కోట్ల నికర నష్టానికి గురయ్యాయి.

ప్రభుత్వరంగసంస్థల ఏర్పాటులో సోషలిస్టు సమాజ స్థాపన కూడా ప్రధానలక్ష్యం ఉత్పత్తి సాధనాలపై ప్రజల అదుపు ఉండాలని, ఉపాధి కలగాలని, ఆదాయపు పంపిణీ సమంగా జరగాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. ఈ మూడు లక్ష్యాలలో ఉత్పత్తి సాధనాలపై ప్రజల ఆధిపత్యం లక్ష్యాన్ని మాత్రమే ప్రభుత్వరంగ సంస్థలు సాధించగలిగాయి. ఉపాధి కల్పన లక్ష్యం భారీపెట్టుబడులు అవసరమైన పరిశ్రమలను ఏర్పాటు చేయటంవల్ల నెరవేరలేదు. 47శాతం ఉపాధి కల్పన పాలనాపరమైన శాఖలలోనూ మరియు సామాజిక సేవలు అందించడంలోను జరిగింది. ప్రభుత్వరంగ సంస్థలు తమ సిబ్బందికి మంచి జీతభత్యాలు, వసతులు కల్పించడం ద్వారా పేదరికం మధ్యలో సంపద దీవులను సృష్టించబడ్డాయి. అలాగే పరిశోధన వికాసరంగంలో వాటి పనితీరు అసంతృప్తికరంగాఉంది. ప్రభుత్వ సంస్థలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలను విపులంగా చర్చిద్దాం.

### 16.3.1 విపరీతమైన నష్టాలు:

భారతదేశ ప్రభుత్వ సంస్థల ప్రముఖ లక్షణం నిరంతరం విపరీతమైన నష్టాలు పొందడం. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేస్తున్న సంస్థలలో లాభాలుతో నడుస్తున్న సంస్థలను వేళ్ళ మీద లెక్కగట్టవచ్చు. 1980-81 సంవత్సరం వరకు కేంద్ర ప్రభుత్వ సంస్థలు మొత్తం మీద అనేక సంవత్సరాలలో నష్టాలను పొందాయి. రాష్ట్ర ప్రభుత్వాలచే నడపబడుచున్న విద్యుచ్ఛక్తి బోర్డు, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలు అనేక సంవత్సరాలుగా నష్టాలు పొందుతున్నాయి.

### 16.3.2 ఉత్పాదక శక్త పూర్తిగా వినియోగించుకోకపోవడం:

భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో కొరతగా ఉన్న వనరులనుపయోగించి సృష్టించిన ఉత్పాదక శక్తిని పూర్తిగా ఉపయోగించవలసిన అవసరం ఉంది. అయినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థాపించిన అనేక సంస్థలలో ఉత్పాదక శక్తి నిరుపయోగంగా ఉండి పోతుంది. మొత్తం సంస్థలలో దాదాపు సగం సంస్థల ఉత్పాదకశక్తి వినియోగం 75 శాతం దాటడం లేదు. సంస్థల వారీగా పరిశీలిస్తే ఉత్పాదక శక్తి వినియోగం 40 శాతం కూడా దాటని అనేక సంస్థలు ఉన్నాయి.

### 16.3.3 ప్రాజెక్టుల అమలులో లోపాలు:

అనేక ప్రభుత్వ సంస్థల ప్రాజెక్టుల అమలు లోపభూయిష్టంగా ఉంది. సరైన ప్రాజెక్టు నివేదికలను తయారు చేయడం. అవకాశాలను పరిశీలించడం, వాటికి అధునాతన పద్ధతుల ఆధారంగా పరీక్షించడం జరగలేదు. ఈ సంస్థలు తయారు చేసిన ప్రాజెక్టు నివేదికలు అనేక లోపాలతో నిండి ఉన్నాయని కమిటి ఆన్ పబ్లిక్ అండర్ టేకింగ్స్, సి.ఎ.జి తమ నివేదికలలో ఎన్నో సార్లు వెల్లడించారు. ప్రాజెక్టు ముసాయిదాల తయారీలోనే కాకుండా వాటి అమలు లోకూడా ప్రభుత్వ సంస్థలు శ్రద్ధ వహించడంలేదు. తత్ఫలితంగా ప్రాజెక్టుల అమలులో జాప్యం విపరీతంగా ఉంటోంది. దీని మూలంగా వ్యయం కూడా విపరీతంగా పెరుగుతోంది. ప్రభుత్వరంగంలో అమలుకు ఒక నిర్దుష్ట విధానం, మంత్రిత్వశాఖ ఉన్నా ప్రాజెక్టుల అమలులో జాప్యం, అధిక వ్యయం నివారింపబడలేదు.

### 16.3.4 అస్తవ్యస్త ధరల విధానం:

ప్రభుత్వరంగ సంస్థలు ఉత్పత్తి చేసిన వస్తుసేవల దర నిర్ణయంలో అనేక లోపాలున్నాయి. వ్యయాన్ని సరిగ్గా లెక్క గట్టకపోవడం, దాని ఆధారంగా ధరను నిర్ణయించడం, లాభాపేక్షతో ధరను నిర్ణయించకపోవడం మొదలైనవి. నిజానికి ప్రభుత్వానికి ఒక ధరల విధానం అంటూ ఏదీలేదు. సందర్భాను సారంగా వస్తువుల ధరలను నిర్ణయించడంవల్ల అనేక ప్రభుత్వ సంస్థలు విపరీతంగా

నష్టాలకు గురయ్యాయి. ఈ ధరలను నిర్ణయించడంలో ఇతర రంగాలపై వాటి ప్రభావాన్ని ప్రభుత్వం లెక్కలోకి తీసుకోవడం లేదు. నిజానికి ప్రభుత్వ సంస్థలు ఉత్పత్తి చేసే ఇనుము, ఉక్కు, బొగ్గు, పెట్రోలియం వంటి అనేక వస్తువులు మాధ్యమిక వస్తువులు. వాటిని ఉపయోగించి మిగిలిన పరిశ్రమలు ఉత్పత్తిని కొనసాగిస్తాయి. వీటిధరలు ఎక్కువగా ఉంటే మొత్తం పారిశ్రామిక ఉత్పత్తుల ధరలు అధికమౌతాయి. అయినప్పటి ప్రభుత్వం ఈ వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతూపోతోంది. అంతర్జాతీయ మార్కెట్లో తక్కువగా ఉన్నా, అంతవరకూ పెరుగుతున్న పెట్రోలియం ధరలు ప్రభుత్వ అస్తవ్యస్త విధానానికి ఉదాహరణ. వనరుల సమీకరణ పేరుతో ప్రభుత్వం ఆ వస్తువుల ధరల యొక్క ప్రభావం మొత్తం ఆర్థిక వ్యవస్థపై ఎంత తీవ్రంగా ఉంటుందో పరిగణించడం లేదు.

### 16.3.5 బాధ్యత వహించక పోవడం:

ప్రభుత్వరంగ సంస్థల అత్యున్నతాధికారులను తరచుగా బదిలీ చేయడం వల్ల ఎవరికీ సంస్థలపై బాధ్యత లేకుండా పోయింది. దానివల్ల అసమర్థత పెరిగి వృధా వ్యయం, అధిక వ్యయం మొదలైంది.

### 16.3.6 రాజకీయ జోక్యం :

ప్రభుత్వరంగ సంస్థల రోజువారి కార్యకలాపాల్లో రాజకీయ నాయకుల జోక్యం ఎక్కువైంది. ఒత్తిడి వర్గాల నుంచి, గ్రూపులనుంచి వచ్చిన ఒత్తుడులకు లొంగి రాజకీయ నాయకులు నిర్ణయాలు చేసేవారు. వ్యాపార నియమాలను అనుగుణంగా నిర్వహించాల్సిన ప్రభుత్వరంగ సంస్థలు ఈ ఒత్తిళ్ళ వల్ల దెబ్బతిన్నాయి. నిర్ణయాలు జాప్యం చేయడం లేక మార్చుకోవడం పలుమార్లు రాజకీయ ఒత్తిళ్ళ వల్లనే జరిగాయి. రాజకీయ వ్యక్తిగత కారణాలతో బదిలీలు జరుగుతుంటాయి. అనేక నెలల పాటు ప్రధాన ఎగ్జిక్యూటివ్ పదవిని ఖాళీగా ఉంచే ప్రమాదకర పరిస్థితులు కూడా ఏర్పాడ్డాయి. ఇటువంటి పరిస్థితులలో స్థల నిర్ణయా, యంత్రాలకొనుగోలు, టెక్నాలజీ వాడకం, సిబ్బంది నియామకం వంటి కీలక నిర్ణయాల్లో జాప్యం జరుగుతుంది. దీనికి తోడు యంత్రాంగం సమర్థత లోపించడం వల్ల పరిస్థితి మరింత దిగజారింది.

### 16.3.7 జాప్యం:

రాజకీయ జోక్యంతోపాటు నిర్ణయాలలో జాప్యం అనివార్యమౌతుంది. ఈ జాప్యాల వల్ల ప్రాజెక్టు వ్యయం అపారంగా పెరిగిపోయింది. పథకాల అమలు శాఖ చేసిన సమీక్ష ప్రకారం 134 ప్రభుత్వరంగా సంస్థల వ్యయం 17,088 కోట్లరూపాయలు పెరగడానికి కేవలం జాప్యమే కారణం. కొన్ని ప్రాజెక్టుల వ్యయం ఇలా భారీగా పెరిగిపోవటం వల్ల ప్రతిపాదించిన అనేక ఇతర ప్రాజెక్టులను ఆపి వేయాల్సి వచ్చింది.

### 16.3.8 ఖాయిలా పరిశ్రమల స్వాధీనం:

ఖాయిలా పరిశ్రమలు మూతపడి సిబ్బంది నిరుద్యోగులు కాకుండా చూసేందుకు ప్రభుత్వరంగ సంస్థలు వాటిని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం ఒత్తిడి చేసింది. ఇటువంటి యూనిట్లను స్వాధీనం చేసుకోవడం ప్రభుత్వరంగానికి భారంగా మారింది. 1994 నాటికి దేశంలో 2.6 లక్షల ఖాయిలా పారిశ్రామిక యూనిట్లు ఉన్నాయి. వీటికి బ్యాంకులు రూ.11,533 కోట్లు ఋణం ఇచ్చాయి. ఈ సంస్థలు ఉత్పత్తి చేసిన వస్తువులు అమ్మకంకాని పరిస్థితుల్లో నిర్వహణ వ్యయం పెరిగిపోతోంది. టెక్నాలజీ పాతబడింది. కార్మిక సమస్యలు తలెత్తుతున్నాయి. సమ్మెలు లాకౌట్ల వల్ల ప్రభుత్వ రంగ సంస్థల సామర్థ్యం మరింత తగ్గింది.

### 16.3.9 అధిక సిబ్బంది:

ఉపాధికల్పన, సామాజిక ప్రయోజనం పేరుతో ప్రభుత్వం అయోమయంలో పడిపోవడంతో ప్రభుత్వ రంగ సంస్థల్లో సిబ్బంది సంఖ్య అవసరమైన దానికంటే ఎక్కువైంది. దానితో సామర్థ్యం లోపించి క్రమశిక్షణ తగ్గి ఉత్పాదకత అడుగంటి పోయింది. చరమూల ధనం నిర్వహణలో సమర్థత లోపించడం; సిరాస్తుల నిర్వహణలనే గాక మెటీరియల్స్, ఋణగ్రస్తులు, నగదు వంటి చరాస్తుల నిర్వహణలో కూడా ప్రభుత్వ సంస్థలు ఘోరంగా విఫలమయ్యాయి. చాలా కంపెనీలలో చరమూలధనం 60 శాతం పైబడి ఉన్నా దాని నిర్వహణపై శ్రద్ధ వహించక పోవడం శోచనీయం. ఇన్వెంటరీ కావలసిన దానికాన్నా ఎక్కువ ఉండటం, దాని నిర్వహణ లో కనీస పద్ధతులను ఉపయోగించకపోవడం, పరపతి విధానం సమర్థవంతంగా లేకపోవడం, నగదు నిల్వలను వృధాగా ఉంచుకోవడం

చలమూలధన నిర్వహణ ప్రభుత్వ సంస్థలకున్న కొన్ని సమస్యలు.

### 16.3.10 బ్యూరోక్రాటిక్ విధానాలు:

ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేయడంలోను, వాటిని నిర్వహించడంలోను, ప్రవర్తనా వైఖరులను నిర్దేశించడంలోను, నిర్ణయాత్మక శక్తులను గుర్తించడంలోను ప్రభుత్వాన్ని నమూనాగా తీసికొని ప్రభుత్వరంగ సంస్థలు పనిచేయనారంభించాయి. ఆ సంస్కృతి పరిశ్రమలకు ఏమాత్రం పని చేయదు. కఠిన నిభంధనలు తద్వారా జాప్యానికి బాధ్యత వహించక పోవడానికి పేరొందిన అధికార యంత్రాంగం అటువంటి వైఖరినే ప్రభుత్వరంగ పరిశ్రమల్లో ప్రవేశపెట్టింది.

### 16.3.11 స్వయం ప్రతిపత్తి:

ఏ వ్యవస్థాస్వరూపంతో ప్రభుత్వ సంస్థలు ఏర్పాటు చేసిన అవసరమైనంత స్వయం ప్రతిపత్తి ఈ సంస్థలకు ఉండటం లేదు. వాణిజ్య పరంగా సంస్థలను నిర్వహించే అవకాశం నిర్వహకులకు లేదు. ప్రతి చిన్న విషయానికి ఆమోదం పేరుతో ప్రభుత్వం నిర్వహకుల అధికారాన్ని హరించి వేస్తుంది. దీనివల్ల నిర్ణయాలు తీసికోవడం చాలా జాప్యం అవుతుంది. 1951లో ఏర్పడిన గోస్వామికమిటీ, 1955లో ఎస్టిమేట్స్ కమిటీ, 1978లో సదార్ కమిటీలు ఇదే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చాయి. అయినప్పటికీ పరిస్థితిలో పెద్దమార్పు వచ్చిన సూచనలు కానరావు.

## 16.4 ప్రభుత్వం తీసుకొన్న చర్యలు:

కమీషన్లు, కమిటీల ఏర్పాటు: ప్రభుత్వ రంగ సంస్థల పనితీరు మదింపు చేసి వాటిని మెరుగుపరచడానికి మార్గాలను సూచించాల్సిందిగా ప్రభుత్వం కమీషన్లను, కమిటీలను నియమించింది. ఫజల్ కమిటీ, ఎల్.కె.ఝా నాయకత్వంలోని ఎకనామిక్స్ ఎడ్మినిస్ట్రేషన్ రిఫామ్స్ కమీషన్, అర్జున్‌సేన్ గుప్తా కమిటీలను ప్రభుత్వం ఇటీవల కాలంలో ఏర్పాటు చేసింది. ఇవి అనేక సిఫార్సులను చేశాయి.

అర్జున్ సేన్ గుప్తా కమిటీ చేసిన కొన్ని సిఫార్సులను ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. కీలకరంగాల్లో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను నిర్వహించడానికి హోల్డింగ్ కంపెనీని ఏర్పాటు చేయాలని ఈ కమిటీ అభిప్రాయపడింది. చీఫ్ ఎగ్జిక్యూటివ్‌ల కాలపరిమితిని ఐదుసంవత్సరాలకు పెంచాలని, రోజూ వారీ కార్యకలాపాల్లో రాజకీయజోక్యం ఉండరాదని కమిటీ పేర్కొంది.

ప్రభుత్వరంగ పరిశ్రమల శాఖను 1985లో ఏర్పాటు చేశారు. ఈ సంస్థల నిర్వహణలో వ్యవస్థాపరమైన మార్పులు చేయాలని భావించారు. ఇంజనీరింగ్, ఇతర భారీ పరిశ్రమల రంగంలోని 37 ప్రభుత్వరంగ యూనిట్లను ఈ శాఖ పరిధిలోకి తీసుకువచ్చారు. ఈ చర్య తర్వాత వాటి పనితీరు కొద్దిగా మెరుగుపడింది.

ఇటీవల కాలంలో ప్రభుత్వరంగ సంస్థలు ఇంధనం ఆదా, ఉత్పాదకత పెరుగుదల, వాణిజ్య కార్యకలాపాలను పెంచడం అమ్మకాల తర్వాత సేవలను అందించడం, కంప్యూటర్ల వాడకం సమీక్ష పద్ధతులను మెరుగువరచడం వంటి చర్యలను తీసుకొంటున్నాయి.

ప్రభుత్వరంగ సంస్థలకు స్వయం ప్రతిపత్తి ఇచ్చేందుకు వీలుగా స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, కుద్రేముక్ ఐరన్ ఓర్ ప్రాజెక్టులతో ప్రభుత్వం మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ సంతకాలు చేసింది. బాధ్యతను నిర్ధారించడం, ప్రభుత్వ రంగ సంస్థల వాటాలను విక్రయించడం వంటి చర్యలకు ఇటీవల కాలంలో ఊతం లభించింది.

ప్రభుత్వరంగ సంస్థల వాటాల విక్రయం ప్రభుత్వరంగ సంస్థలలో ప్రభుత్వం తనకున్న వాటాలను మ్యూచువల్ ఫండ్‌లకు, ప్రజలకు విక్రయించడాన్ని ప్రభుత్వరంగ సంస్థల వాటాల విక్రయం లేక పబ్లిక్ సెక్టర్ డిస్ఇన్వెస్ట్‌మెంట్ అని పేర్కొనవచ్చు.

లక్ష్యాలు:

ఈ క్రింది లక్ష్యాల సాధనకోసం ప్రభుత్వరంగ సంస్థలలో వాటాలను విక్రయించాలని నిర్ణయించారు.

1. జాతీయపునరుజ్జీవ నిధికి (NRF) నిధులు సమీకరించడం, ప్రభుత్వరంగ సంస్థలను ఆధునీకరించడం.
2. ప్రభుత్వరంగ వాటాలను విస్తృతంగా ప్రజలపరం చేయడం. ఈ విధంగా ప్రజలకు భాధ్యత వహించేలా చూడటం.
3. విద్య, ఆరోగ్యం వంటి సామాజిక రంగాలలో పెట్టుబడులకై నిధులకై నిధులను సమీకరించడం.

ప్రభుత్వరంగ సంస్థలలో తన వాటాలను నాలుగు శాతం మించి విక్రయించనని ప్రభుత్వం ప్రకటించింది. 1956 కంపెనీల చట్టం ప్రకారం ప్రభుత్వ కంపెనీలలో 49 శాతం మేరకు ప్రజలు పాల్గొనవచ్చు. ప్రభుత్వం చట్టపరమైన పరిమితికి మించి తన వాటాలను విక్రయించదలచుకోలేదు.

ప్రభుత్వ వాటాల ఉపసంహరణకు అనుసరించిన పద్ధతిపై వివాదం చెలరేగింది. ఈ విషయంలో ప్రభుత్వం అనుసరించిన విధి - విధానాల వల్ల సర్కారు ఖజానాకు 3600 కోట్ల రూపాయలకు నష్టం వాటిల్లిందని సిఎజి(కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) తన నివేదికలో పేర్కొన్నారు. వాటాల ఉపసంహరణ అంశాన్ని పరిశీలించి తగు సిఫార్సులు చేసేందుకు 1992 ఫిబ్రవరిలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. రంగరాజన్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిటీ 1993 జూన్ లో తన నివేదికను సమర్పించింది.

**రంగరాజన్ కమిటీ సిఫార్సులు వాటాల ఉపసంహరణ పరిధి:**

49 శాతానికి మించి వాటాల ఉపసంహరణ సమ్మతం కాని ప్రభుత్వరంగ సంస్థలు మినహా మిగతా రంగాల నుంచి తన వాటాల మొత్తాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి. అయితే అసాధారణ సందర్భాల్లో మాత్రం నిర్దిష్ట కారణాలను అనుసరించి 26 శాతం వరకు ఈక్విటీని ఈ సంస్థలో ప్రభుత్వం అట్టిపెట్టుకోవచ్చు.

### 16.4.1 ఉపసంహరించిన వాటాల అమ్మకం :

ప్రభుత్వరంగ సంస్థల నుంచి ఉపసంహరించుకున్న వాటాలను మ్యూచువల్ ఫండ్స్, పిఎస్‌యులు ఉద్యోగులు, సాధారణ ప్రజానీకానికే కాకుండా విదేశీ పెట్టుబడి దారులకు, ఎన్.ఆర్.ఐలకు కూడా అమ్ముకోవచ్చు. మధ్యవర్తులుగా వ్యవహరించిన మర్చంట్ బ్యాంకర్లను, స్టాక్ బ్రోకర్లను మాత్రం ప్రభుత్వం తన చర్యకు లక్ష్యంగా చేసుకోరాదు. మొత్తం ఈక్విటీలో ఐదుశాతం కార్మికుల కోసం ప్రాధాన్యతా పద్ధతిపై రిజర్వుచేయాలి. అయితే వారిలో ఒక్కొక్కరికి 200కు మించి షేర్లు అమ్మరాదు.

### 16.4.2 షేర్లను విలువకట్టడం:

లాభదాయకత కలిగిన పిఎస్‌యుల షేర్లను నిర్ణీత ధరలపై పెట్టుబడిదారులకు నేరుగా అమ్మడం ఆదర్శనీయ పద్ధతి. లేదా మొదటిసారి వాటాల ఉపసంహరణ జరుగుతున్న ఇతర పి.ఎస్.యుల షేర్లను ముందుగానే ఒక నిర్ణయానికి వచ్చేసిన క్లైంట్లకు వేలం పాటల ద్వారా అమ్మాలి.

### 16.4.3 నిధులు వినియోగం:

ప్రభుత్వ వాటాల అమ్మకం ద్వారా వచ్చే నిధుల్లో పదిశాతాన్ని పిఎస్‌యులకు రాయితీలపై రుణంగా ఇవ్వాలి. కొంత భాగాన్ని ఆరోగ్యం, ఉపాధి కల్పన వంటి సామాజిక రంగాలపై వెచ్చించాలి. జాతీయ పునరావాస నిధికి సమకూర్చే వనరులకు ఇది అదనం. వాటాల ఉపసంహరణకు సంబంధించి యావత్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు చట్టబద్ధమైన స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయాలి.

ఈ సిఫార్సులపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి చర్య తీసుకోలేదు.

పెట్టుబడులు ఉపసంహరణ కమీషన్ సిఫార్సులు జి.వి. రామకృష్ణ సారధ్యంలోని డిజిన్వెస్ట్‌మెంట్ కమీషన్ 1997 ఫిబ్రవరి, ఏప్రిల్, మే, ఆగష్టు నెలల్లో సమర్పించిన నాలుగు నివేదికల్లోని ముఖ్యాంశాలు.

1) నేషనల్ రెన్యూవల్ ఫండ్ విలీనం ద్వారా, ఆర్థిక మంత్రిత్వశాఖ పరిధిలో డిజిన్వెస్ట్‌మెంట్ ఫండ్ ఏర్పాటు చేయాలి.
2) డిజిన్వెస్ట్‌మెంట్ ద్వారా వచ్చిన నిధులను ఈ ఫండ్‌లో జమ చేయాలి.
3) మంచిధరకు అమ్మడానికి వీలయ్యే విధంగా కొన్ని పి.ఎస్.యులను పటిష్టపర్చాలి.
4) ఎన్నికైన డైరక్టర్లు ఉండాలనే నిబంధనతో పి.ఎస్.యులకు కార్పోరేట్ పాలనఉండాలి.
5) పి.ఎస్.యుల పనితీరు ప్రాతిపదికన వాటికి అధికారాలు ఇవ్వాలి.
6) కీలకం, కీలకం కాని పి.ఎస్.యులను వర్గీకరించాలి. (ఉదాహరణకు కీలకమైన పి.ఎస్.యు, ఓ.ఎన్.జి.సి కీలకం కాని పి.ఎస్.యులు మోడరన్‌ఫుడ్, ఐటిడిసి మొదలగునవి.
7) కీలకవర్గంలోని పి.ఎస్.యుల నుంచి 49శాతం, కీలకం కాని పి.ఎస్.యుల నుంచి 74శాతం పెట్టుబడులను ఉపసంహరించాలి. కీలకమైన పి.ఎస్.యులలో డిజిన్వెస్ట్‌మెంట్ స్థాయిని ప్రతి ఏటా సమీక్షించాలి.

8) మోడరన్‌ఫుడ్ ఇండస్ట్రీస్ నుంచి పెట్టుబడులను పూర్తిగా ఉపసంహరించాలి.

9) ఇండియా టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వంటి పి.ఎస్.యులనుంచి పెట్టుబడులను 74శాతం ఉపసంహరించాలి.

10) గ్యాస్ అథార్టీ ఆఫ్ ఇండియా లిమిటెడ్(గెయిల్) వంటి సంస్థలనుంచి పెట్టుబడులను 49శాతం ఉపసంహరించాలి. దీనివల్ల పి.ఎస్.యుల యజమాన్యంపై ప్రభుత్వానికి పూర్తి అదుపు కొనసాగుతుంది.

11) పవన్‌హన్స్ హెలికాప్టర్స్ లిమిటెడ్(పి.హెచ్.ఎల్)ను, ఈ కంపెనిని ప్రధానంగా వినియోగించుకుంటున్న ఓ.ఎన్.జి.సి.కి అనుబంధ కంపెనీగా మార్చాలి. కేంద్రంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం తన కనీస ఉమ్మడి పథకం లో హామీ ఇచ్చిన విధంగా 1996 ఆగస్ట్ 7వ తేదీన డిజిన్వెస్ట్‌మెంట్ కమీషన్‌ను నెలకొల్పింది.

## 16.5 ప్రభుత్వం చేపట్టిన చర్యలు:

నాలుగు ప్రభుత్వ రంగ సంస్థలు- మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్ (ఎం.టి.ఎన్.ఎల్), గెయిల్, కంటెయినర్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(కాంకార్) ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐ.ఓ.సి) నుంచి పెట్టుబడుల ఉపసంహరణను ప్రభుత్వం ఆమోదించినదని ఆర్థిక మంత్రి పి. చిదంబరం 1997 ఆగష్టు 7న లోక్‌సభకు తెలిపారు. డిజిన్వెస్ట్‌మెంట్ ద్వారా ఎక్కువ కోట్లు సమీకరించగలమని ఆర్థికమంత్రి విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

**డిజిన్వెస్ట్‌మెంట్ పథకం - పూర్వ చరిత్ర:**

ఈ పథకం 1991-92లోనే ప్రారంభమయినది. ఈ పథకం వల్ల 1996 మార్చివరకు రు.10,000 కోట్లు కంటే తక్కువే సమకూరింది. 1995-96లో డిజిన్వెస్ట్‌మెంట్‌కు తీవ్ర విఘాతం తగిలింది. ఆ సంవత్సరం డిజిన్వెస్ట్‌మెంట్ ద్వారా రూ.7,000 కోట్లు సమీకరించాలన్నది లక్ష్యం. కాగా కేవలం రూ.375 కోట్లు మాత్రమే సమకూరాయి.ప్రభుత్వం చేపట్టిన డిజిన్వెస్ట్‌మెంట్ ప్రక్రియకు మార్కెట్లో విశ్వాసం కొరవడడమే ఇందుకు కారణం. మార్కెటు పరిస్థితులు ప్రతికూలంగా ఉండడంతోపాటు ప్రభుత్వవిధానం కూడా స్పష్టంగా లేకపోవడం కొన్ని అపార్థాలకు దారి తీసింది. షేర్లను మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు నిర్ణయించారని, ఫలితంగా ప్రభుత్వఖజానాకు నష్టం వాటిల్లిందనీ ఆరోపణలు వచ్చాయి. ప్లానింగ్ కమీషన్ మాజీ సభ్యుడు జి.వి. రామకృష్ణ అధ్యక్షతన ఐదుగురు సభ్యులతో కూడిన డిజిన్వెస్ట్‌మెంట్ కమీషన్‌ను యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం 1996 ఆగస్ట్ 7న ఏర్పాటు చేసింది. ప్రభుత్వ రంగ సంస్థలనుంచి పెట్టుబడుల ఉపసంహరణలకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడం ఈ కమీషన్ స్థాపనలోని ఉద్దేశ్యం.

**కమీషన్ ఏడవ నివేదిక:**

1999 మార్చి 26న పెట్టుబడుల ఉపసంహరణ కమీషన్ తన ఏడవ నివేదికలో నాలుగు ప్రభుత్వ సంస్థలలో 51శాతం వరకు ఈక్విటీని విక్రయించవచ్చని సిఫార్సు చేసింది. అవి ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావన్‌కోర్ లిమిటెడ్, హిందుస్థాన్ లేటెక్స్ లిమిటెడ్, నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్, ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ ఇండియన్ పెట్రో కెమికల్స్ లిమిటెడ్‌లో 25శాతం ఈక్విటీని,నేషనల్ అల్యూమినియం కార్పొరేషన్‌లో 30శాతం ఈక్విటీని విక్రయించాలని సిఫార్స్ చేసింది.

**పెట్టుబడుల ఉపసంహరణ కమీషన్ అధికారాల తొలగింపు:**

1998 జనవరి 27న పెట్టుబడుల ఉపసంహరణ కమీషన్‌ను సలహా సంఘంగా పరిమితం చేస్తూ దానికి ఉన్న పర్యవేక్షక, సమీక్షాత్మక అధికారాలను తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో పెట్టుబడుల ఉపసంహరణకు సంబంధించి ఈ కమీషన్ ఇకపై సలహాలను మాత్రమే ఇవ్వగలదు.

**అధికారాల పునరుద్ధరణకై పెట్టుబడుల ఉపసంహరణ కమీషన్ వినతి:**

1998 మార్చి 27న పెట్టుబడుల ఉపసంహరణ కమీషన్ మొత్తం ఉపసంహరణ ప్రక్రియను సమీక్షించి పర్యవేక్షించే అధికారాలను తనకు ఇవ్వాలని కేంద్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వాన్ని కోరింది. కొత్త ప్రభుత్వానికి ఇచ్చిన తొలి నివేదికలో కమీషన్ చేసిన సిఫార్సులను అధికారులు సవరించరాదని, క్యాబినెట్ ముందు ఉంచాలని కమీషన్ను కోరింది. క్యాబినెట్ సమావేశాలకు కమీషన్ చైర్మన్‌ను ఆహ్వానించాలని కూడా కోరింది.

## 16.6 ప్రభుత్వరంగ సంస్థల సంస్కరణ విధానం:

**ప్రధాన అంశాలు:**

1) ప్రభుత్వ రంగ సంస్థల స్వయంప్రతిపత్తిని పటిష్టపరచడం

2) ప్రభుత్వరంగ సంస్థల వాటాలను పాక్షికంగా విక్రయించటం

3) సామాజిక అంశాలకు ప్రాధాన్యత లేని పరిశ్రమలలో ప్రయివేటు రంగం పోటీని ప్రోత్సహించడం

4) డివిడెండ్ల చెల్లింపును పెంచి ప్రభుత్వం పెట్టుబడికి తగిన ఆదాయం వచ్చేలా చూడటం

**నూతన పారిశ్రామిక విధానం-ప్రభుత్వరంగ సంస్థలు:** నూతన పారిశ్రామిక విధానంలో ప్రభుత్వరంగ సంస్థలకి సంబంధించి నాలుగు ప్రధాన నిర్ణయాలు చేశారు.

1. ప్రభుత్వరంగ సంస్థలకు రిజర్వుచేసిన రంగాలను 17నుంచి 8కి కుదించారు.

2. ఎంపిక చేసిన కొన్ని సంస్థల్లో వాటాల విక్రయం

3. ఖాయిలా విషయంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలను సమానంగా చూస్తారు.

4. మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్‌పై సంతకాలు చేసే పద్ధతి ద్వారా ప్రభుత్వరంగ సంస్థల పని తీరును మెరుగు పరుస్తారు.

**నవరత్నాలకు స్వయం ప్రతిపత్తి :**

నవరత్నాలకు (9 ప్రభుత్వరంగ సంస్థలు) ప్రభుత్వ కంట్రోలునుంచి విముక్తి కలిగించి, వాటిని అంతర్జాతీయ సంస్థలుగా రూపొందించేందుకు కేంద్ర పరిశ్రమల మంత్రి మురసోలి మారన్ 1997 జులైలో ఈ సంస్థలకు కల్పించిన 6 రకాల స్వేచ్ఛలు

1) ద్రవ్య పరిమితి లేకుండా మూలధన వ్యయాన్ని భరించడం

2) వనరులను సొంతంగా సమీకరించుకోవడం

3) ఇండియాలోకానీ, విదేశాలలో కాని ఉమ్మడిరంగ ప్రాజెక్టులను, అనుబంధ కంపెనీలను నెలకొల్పడం

4) టెక్నాలజీని సమకూర్చుకోవడం

5) సంస్థాగత వ్యవహారాలను పునర్వ్యవస్థీకరించుకోవడం

6) మానవ వనరుల అభివృద్ధికి సంబంధించిన విధానాలను రూపొందించి అమలు చేయడం

**ప్రభుత్వ రంగంలో స్వయం ప్రతిపత్తి-జవాబుదారి:**

ప్రభుత్వరంగంలో స్వయంప్రతిపత్తి అంటే యాజమాన్యానికి స్వయంగా ఆలోచించుకొనే స్వేచ్ఛ, ప్రణాళికలను స్వయంగా రచించుకొనే స్వాతంత్ర్యం, కార్యాచరణ మార్గాన్ని రూపొందించుకొనే అవకాశం. స్వయంప్రతిపత్తి వల్ల పరిపాలనా రంగంలో సౌలభ్యం ఏర్పడుతుంది.

**స్వయం ప్రతిపత్తి అవసరం:**

ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించడం, వ్యాపార సంస్థలు నిర్వహించటం భిన్నమైనవి. వ్యాపార సంస్థలను వ్యాపార సూత్రాలకు అనుగుణంగా నిర్వహించాల్సి ఉంటుంది. సకాలంలో త్వరితగతిన నిర్ణయాలు చేయాల్సి ఉంటుంది. కార్మికులను క్రమశిక్షణతో పని చేయించాలి. బాగా పని చేసేవారిని ప్రోత్సహించాలి. ఈ సూత్రాల ఆధారంగా ఆయా సంస్థలను నిర్వహించటానికి యాజమాన్యానికి కొంత స్వయం ప్రతిపత్తి అవసరం.

**జవాబుదారీ:**

సంస్థలను నిర్వహించటానికి ప్రభుత్వం విధించిన నిబంధనలను, పరిమితులను, ఆంక్షలను పాటించడాన్ని జవాబుదారీ అంటారు. ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టిన పెట్టుబడి సద్వినియోగం అయ్యేలా చూసేందుకు చట్ట సభలు పెట్టిన నియంత్రణలకు అనుగుణంగా సంస్థలను నిర్వహించడాన్ని కూడా జవాబుదారీ అంటారు.

స్వయం ప్రతిపత్తికి, జవాబుదారీకి మధ్య ఉన్న సంబంధంపై కొంత అయోమయం ఉంది. నిజానికి ప్రభుత్వరంగంలో స్వయం ప్రతిపత్తి అంతా జవాబుదారీ మీద ఆధారపడి ఉంటుంది.

**జవాబుదారీ ఆవశ్యకత:**

ప్రభుత్వరంగ సంస్థల్లో భారీగా ప్రజానిధులను పెట్టుబడి పెడతారు. ప్రజాసంక్షేమానికి అవసరమైన కొన్ని లక్ష్యల సాధనకు ఈ పెట్టుబడిని పెడతారు. ప్రజానిధులను, ప్రజాసంక్షేమాన్ని కాపాడటానికి చట్టసభలద్వారా ప్రగనియంత్రణ తప్పదు.

**సిబ్బందికి వాటాలు ఇచ్చే పథకం:**

ప్రభుత్వరంగ సంస్థలలో పని చేసే సిబ్బంది సరసమైన రేట్లకు ఆయా సంస్థల షేర్లను కొనుగోలు చేయడానికి ప్రోత్సహించే రెండుపథకాలను ప్రభుత్వం ప్రకటించింది.

**మొదటి పథకం:**

ఇది స్వచ్ఛందమైనది. దీనిని 'ఎంప్లాయీస్ స్టాక్ ఆప్షన్ స్కీమ్' అంటారు. కంపెనీకి, సిబ్బందికి ఈ పథకంలో ఎటువంటి నిర్బంధంలేదు. ఐదు సంవత్సరాల పాటు డబ్బు ఆదా చేసి సిబ్బంది తమ కంపెనీ షేర్లు కొనుగోలు చేయవచ్చు. ప్రతి సంవత్సరం కొన్ని ప్రత్యేక డిబెంచర్ల చొప్పున ఐదు సంవత్సరాలపాటు సిబ్బంది ఈ విధంగా కొనుగోలు చేయవచ్చు.

**రెండవ పథకం:**

ఈ పథకం ప్రకారం కొత్తగా కంపెనీలు జారీ చేసిన పబ్లిక్ ఇష్యూలో ఐదు శాతం సిబ్బందికి ప్రాధాన్యతాక్రమంపై రిజర్వు చేస్తారు.

## 16.7 సారాంశము:

దేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేశారు. ఆర్థిక వ్యవస్థలో వాటికి స్పష్టమైన పాత్ర ఉంది. వీటిని నెరవేర్చడానికి ఖచ్చితమైన లక్ష్యాలున్నాయి. వాటి పాత్ర, లక్ష్యాలు మారుతున్న కాలంతో పాటు మారవచ్చు. నూతన పాత్రను, లక్ష్యాలను నెరవేర్చటానికి ప్రభుత్వరంగ సంస్థలను ఉత్సాహపరచాలి. స్వయం ప్రతిపత్తి, వాణిజ్య సంస్కృతి, పోటీని తట్టుకొనే లక్షణం, సామర్థ్యం పెంచటం ద్వారా ప్రభుత్వరంగ సంస్థలను పునరుజ్జీవింప చేయవచ్చు.

## 16.8 నమూనా ప్రశ్నలు :

1) ప్రభుత్వ రంగ సంస్థలు పనితీరు సమీక్షించి, వాటి గురించి వివరణాత్మకంగా వ్రాయము?

2) ప్రభుత్వ రంగ సంస్థల పనితీరు మదింపు చేయటానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరింపుము?

## 16.9 చదువదగిన గ్రంథాలు:


1. Robinson E.A.G. structure of competitive Industry
2. Beacham, A. Economics of Industrial organization
3. Sharma T.R. Location of Industries in India
4. Balakrishna R. Regional Planning in India
5. Robinson, E.A.G. Monopoli
6. Govt. of India, Report of the Monopoly Enquiry Committees 1966.
7. Basu, S.K. Industrial Finance in India.


- ఆచార్య యమ్.కోటేశ్వరరావు

(కత్తిరించి పంపవలెను)

## అధ్యాపకులు, విద్యార్థుల సలహాలు, సూచనలు :

అధ్యాపకులు, విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్‌కు సంబంధించిన సలహాలు, సూచనలు, ముద్రణ దోషాలు తెలియపరచినచో, పునర్ముద్రణలో తగు చర్యలు తీసుకొనగలము. తెలియపరచవలసిన చిరునామా : డిప్యూటీ డైరెక్టర్, దూరవిద్యా కేంద్రం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ - 522 510.

| Course | Year | Paper No. & Title |
| --- | --- | --- |
| M.A. Economics | Second Year | Paper - V (A) : Industrial Economics |

(కత్తిరించి పంపవలెను)

(కత్తిరించి పంపవలెను)

(కత్తిరించి పంపవలెను)